గీతాజ్ఞాన సేవాసమాజ పుష్పం

భాగవత కథలు

(1 - 9 స్కంధాలు)

కామరాజుగడ్డ రామచంద్రరావు

గీతాజ్ఞాన సేవా సమాజము
మాధవ నగర్, హైద్రాబాదు - 500 659

వెల : రు. 50/-

గ్రంథం పేరు : భాగవత కథలు (1 - 9 స్కం.)

రచయిత పేరు : కామరాజుగడ్డ రామచంద్రరావు

ప్రతులు : 1000

ప్రచురణ తేదీ : డిశంబరు 1993

ముద్రాపకులు : సునీతా ఆర్ట్ ప్రింటర్స్

ముఖచిత్ర రచన : శ్రీ శీలా వీర్రాజు

వెల : రు. 50/-

ప్రతులకు :

1. కె. రామచంద్రరావు
194/2 RT, సైదాబాదు కాలనీ,
హైద్రాబాద్ - 500 659.

2. గీతాజ్ఞాన సేవాసమాజం
మాధవ నగర్, హైద్రాబాద్ - 500 659.

3. కె. రామచంద్రరావు
C/o. శ్రీ యద్దనపూడి సుబ్బారావు,
2-2-1144/24, న్యూ నల్లకుంట,
హైదరాబాద్ - 500 044.

అంకితం

శ్రీ కృష్ణ పరమాత్మకు



యోగీశ్వరేశ్వరుడు

తవస్మిత వదనమ్ కృపావలోకనమ్
అమరిన సుఖదమ్ మను పవిత్రోషితమ్
తవ మృదు చరణే వసామి సతతమ్
మే దదభో తవసన్నిధిమ్ ఏవ

—డా॥ రామచంద్రరావు

భాగవత కథలు

విషయ సూచిక

ప్రథమ స్కంధము

అభినందన

డా॥ ఆర్. శ్రీహరి
ఆంధ్ర సారస్వత పరిషత్
హైదరాబాద్

వేదకల్ప వృక్ష విగళితమై శుక
ముఖ సుధాద్రవమున మొనసియున్న
భాగవతపురాణ ఫల రసాస్వాదన
పదవిఁగనుఁడు రసిక భావవిదులు.

భాగవతం వేద కల్పవృక్ష విగళితమైన ఫలం. ఆ ఫలాన్ని మొదట వ్యాసుడు శుకముఖంలో నిహితం చేసినాడు. అమృత ద్రవ సమ్మతమైన ఆ ఫలం శుకముఖం నుండి భూమిపై రాలింది. తద్రసాన్ని అనుభవించేవారికి పరమానందం కరతలామలకం.

భాగవతం పరమానందమూలమే కాక గొప్ప మోక్షశాస్త్రం కూడా. భాగవతాన్ని పఠించినా, విన్నా మోక్షం లభిస్తుందని విజ్ఞుల అభిప్రాయం.

నిగమములు వేయుఁజదివిన
సుగమంబులు గావు ముక్తి సుభగత్వంబుల్
సుగమంబు భాగవతమను
నిగమంబు పఠింప ముక్తినివసనము బుధా!

వేదవ్యాసుడు సంస్కృతంలో రచించిన భాగవత పురాణాన్ని పోతన మృదుమధురమైన శైలిలో తెనిగించి తెలుగు నాటి భాగవతానికి మహోన్నతమైన స్థానాన్ని, బహుళప్రచారాన్ని కలిగించినాడు. పోతన భాగవతంలోని కొన్నైనా పద్యాలు రాని తెలుగువాడు ఉండడంటే అతిశయోక్తి కాదు.

ఐతే ఈ రోజుల్లో వ్యాసుని భాగవతాన్ని కానీ, పోతన భాగవతాన్ని కానీ సొంతం చదివి ఆస్వాదించే అవకాశం, సమయం నేటి పాఠకులకు తక్కువ. అందుకోసం శ్రీ కామరాజు గడ్డ రామచంద్రరావుగారు 'భాగవత కథలు' అనే ఈ గ్రంథాన్ని సులభశైలిలో రచించి మహాభాగవత జిజ్ఞాసువులకు మహోపకారం చేసినారు.

రామచంద్రరావుగారు భాగవతంలోని కథలను రమణీయంగా చెప్పుకుపోవడమే కాక ఆయా కథల చివర వాటి పరమార్థాన్ని వివరించడం కూడా కనిపిస్తుంది. కథా రచన దృష్టితో పాటు వారికున్న విమర్శన దృష్టిని ఇది తెలియజేస్తుంది.

రామచంద్రరావుగారు ఆయా కథలను చెపుతూ మధ్యలో సందర్భానుగుణంగా వ్యాసుడు చెప్పిన శ్లోకాలను, పోతన చెప్పిన పద్యాలను ఉదాహరించడం ఎంతో బాగుంది. దీనివల్ల గ్రంథానికి గౌరవం ఏర్పడడమే కాక వ్యాస భాగవతాన్ని, పోతన భాగవతాన్ని చదువుతున్నామన్న సంతృప్తి పాఠకునికి కలుగుతుంది. అంతేకాక, ఆయా సందర్భాల్లో ఆయా పాత్రలు చేసిన స్తుతులుగల వ్యాసభారత శ్లోకాలను ఉదాహరించడంవల్ల పాఠకుడు వాటిని తగిన సందర్భాల్లో మననం చేసుకొని ఆనందాన్ని, అను

భూతిని పొందటానికి అవకాశం కలుగుతుంది. ఉదాహరణకు కొన్ని గమనించండి.

1. శుకుడు పరమాత్మను ధ్యానం చేయడం. 73, 74 పుటలు.

2. చతుశ్శ్లోకీ భాగవతం 87 పుట.

3. రుద్రగీత 185, 186 పు.

ఇంతకు పూర్వం శ్రీ రామచంద్రరావుగారు 'మహాభారత కథ'లను సరళమైన శైలిలో రచించి, అందులో 'అంచితమైన ధర్మచయమంతయు' చెప్పినారు. ప్రస్తుతం ఈ గ్రంథంలో 'విష్ణు కథ తేటపడఁజెప్పి' వేదవ్యాసులవలె కొంత తీర్చుకున్నారు. అందుకు వారిని మనసారా అభినందిస్తూ, వారి లేఖిని నుండి 'రామాయణ కథలు' కూడా రావాలని కోరుతున్నాను.

8-11-1993 ఆర్. శ్రీహరి

ముందుమాట

[illegible] ప్రశస్తిని ఎఱుగని వారుండరు. అయితే భాగవతా [illegible] వైరాగ్య ప్రసాదించి మోక్షాన్నిస్తుంది." ఇంకేసాధనా [illegible] శ్రవణమే సాధనగా చేయాలని ఈ మాటల [illegible]

[illegible] భాగం (10 నుంచి 12 స్కంధాలు) [illegible] మొదటి భాగ ప్రచురణమే ఇప్పటి [illegible] అలస్యమైంది.

[illegible] సుడు [illegible] లో గొప్ప అమరికను [illegible] దాన్ని [illegible] అవగాహన చేసుకోవడానికే [illegible]

[illegible] శుకమహర్షి పరీక్షిత్తుకు భాగవతాన్ని విని [illegible] పరీక్షిత్తువంటి శ్రోతా ఉండాలని దీని [illegible] ప్రథమ స్కంధంలో చెప్పి, రెండో [illegible] రూప వర్ణనం, మూడో స్కంధంలో సృష్టిని [illegible] చెప్పాడు. చివరకు స్త్రీ పురుషుల్ని [illegible] కారణమైన మాయానుభూతిని మనిషి [illegible]

ఇక చతుర్థ స్కంధంలో, పుట్టిన మనిషి ధర్మార్థకామ మోక్షాల్ని ఎలా గడించాలో చెప్తూ, వరసగా కర్దముని కథా (ధర్మం) ధ్రువుని కథా (అర్థం) పృథువు కథా (కామం) ప్రచేతసుల కథా (మోక్షం) చెప్పారు. అ సాధనలో వచ్చే చిక్కుల్ని పంచమ స్కంధంలో విడదీస్తూ భరతుడి కథనూ - అవధూత లక్షణాల్ని చెపుతూ ఋషభుడి కథనూ చెప్పారు.

షష్ఠస్కంధంలో కామాదుల్ని కలిగిన మనిషికి శరణ్యం భగవన్నామోచ్చారణమంటూ అజామీళుని కథనూ వృత్రాసుర వధనూ నారాయణ కవచంతో సహా వ్యాసుడు విశదీకరించాడు. మరి, వాసనలుంటాయి కదా అంటే - ప్రహ్లాదుడిలా సద్వాసనలూ హిరణ్యకశిపునిలా దుష్టవాసనలూ కలిగి ఉండవచ్చు. సద్వాసనల్ని సంతరించితే ప్రహ్లాదునిలా ఉన్నతి పొందవచ్చునన్నారు ఏడవ స్కంధంలో. దానికి సాధన "వర్ణాశ్రమ ధర్మాచరణమే"నని కూడ చెప్పారు.

అయితే దుష్టవాసనల్నెలా పోగొట్టాలన్నప్పుడు - గజేంద్రునిలా భగవంతుని ధ్యానించడం, ధన విక్రమాలున్న వాళ్ళు బలి చక్రవర్తిలా దానం చేయ గల్గడం, చివరకు శరణాగతిని సత్యదేవునిలా పొందడం-వీటివల్ల కలుగుతుందని అష్టమ స్కంధంలో చెప్పారు.

శాస్త్రార్థాలనూ సూక్ష్మ విషయాలనూ గ్రహించి ఆ ప్రకారం జీవితం నడపాలంటూ సూర్య వంశపు రాజుల కథలనూ ఉపనిషద్విషయ సేకరణ చెయ్యాలని చంద్ర వంశపు రాజుల కథలనూ నవమ స్కంధంలో చెప్పారు.

ఈ కథలన్నీ సాధనను ఒకటి తర్వాత ఒకటిగా చెప్పేవే ఇందులోని సాధనకైన అభివృద్ధి క్రమం పరించి తెలియవలసిందే జ్ఞాన భక్తిని సంతరించడానికి భాగవతం చక్కని గ్రంథం దశమ స్కంధంలోని శ్రీకృష్ణ పరమాత్మ యొక్క రాసలీలలోని అంతరార్థం గ్రహించడానికి భాగవత కథలు వరసగా వినితీరాలి.

ఈ గ్రంథం అచ్చువేసి యిచ్చినట్టి సునీతా ఆర్టు ప్రింటర్సు యజమాని శ్రీ శేషగిరిరావుగారికి కృతజ్ఞుణ్ణి. ఆరాధన అనే మాస పత్రికలో అచ్చువేయగానే కాపీలు తీసి ఇచ్చి వారు నాకు మహోప కారం చేశారు. వారికి నా ధన్యవాదాలు. చివరి కొన్ని పేజీలు శ్రీ సద్భావనా ఆర్టు ప్రింటర్సు వారు వేసి యిచ్చారు. వారికి నా ధన్యవాదాలు.

ఆచార్య డా॥ ఆర్. శ్రీహరిగారికి హృదయ పూర్వక ధన్యవాదాలు. వారికి [illegible] విశ్వవిద్యాలయంలో శాఖాధిపతిగా, ఆచార్యులుగా గల అసంఖ్యాకమైన పనులూ సారస్వత పరిషత్‌కు సంబంధించిన పనులూ వ్యాసంగపు పత్రికకు చెందిన పనులూ ఉన్నప్పటికీ గ్రంథం సాంతం చదివి, తమ అమూల్యమైన అభిప్రాయాన్ని అందజేసినందుకు నా అనంత ధన్యవాదాలు.

ఈ ప్రచురణ శ్రీ గీతా జ్ఞాన సేవా సమాజము వారి ద్వారా ప్రచురింపగలిగాను. ఆ సమాజ అధ్యక్షులయిన శ్రీ తురగా సోమ సుందరంగారికి నా నమస్కారాలు.

8-11-93 డా॥ రామచంద్రరావు

భాగవత కథలు

ప్రథమ స్కంధము

1. ఉపక్రమణిక

ఎదురుగా ఉన్నవాటిని కంటితో ఎన్నో చూస్తాము. చూసినదాన్ని దృశ్యమంటాం. తరువాత మళ్ళీ అదృశ్యాన్ని ఎప్పుడో జ్ఞాపకం తెచ్చుకొంటాం. ఈ తెచ్చుకోవటం ఉంటేనే ఆ జ్ఞాపకం కలిగేది. మిగతా సమయాల్లో అది ఎక్కడో మనసులో ఒక మూల ఉంటుంది కామాల్ను! పూర్వం కళ్ళతో చూచిన దృశ్యం మళ్ళీ జ్ఞాపకంలో అవుపడినా అది కళ్ళకుకాదు-అవుపడేది! మనసుకు !! ఎంతచిత్రమైన అమరిక-ఇది! దృశ్యం దృష్టిలోనే ఇమిడి ఉందన్నమాట !

చూసేది కన్ను. కన్పడింది దృశ్యం. జరిగినపని చూడటం. దృశ్యం నిల్చేది మనసులో - ద్రష్టలోననవచ్చు. దృక్ దృశ్యం ద్రష్ట అనే విభజనం తెలియదు. అన్నీ [illegible]- అనిపిస్తుంది. మిగతా ఇంద్రియాలుకూడ విభాలుగా పనిచేస్తుంటాయి! కథలు వింటాం. జ్ఞాపకంలోకి తెచ్చుకొంటాం, క్రొత్త విషయాలు తెలిసికొంటూ ఉంటాం.

క్రొత్త విషయాల్ని వినే కుతూహలం వల్లనే కథల్ని వినాలనిపిస్తుంది. కేవలం విషయాలు ఒక వంద ఎవరైనా చెప్తే గ్రహించి జ్ఞాపకం పెట్టుకోగలమా? సాధారణంగా కుదరదు. ఆ విషయాల్లో ఒకదానికీ ఇంకోదానికీగల

సంబంధం చెప్తే, ధర్మం చెప్పితే దాన్ని తేలికగా జ్ఞాపకం పెట్టుకోగలం. ఆ సంబంధంలోని సామరస్యమే కథ! అందుకే పిల్లలకూ పెద్దలకూ కూడ కథలంటే ఇష్టం!!

అది పల్లెటూరు. ఇంగ్లీషు చదువులకు పట్నం వెళ్ళి ఉండి సెలవులకు తిరిగి మావూరు చేరేవాళ్ళం. సాయంత్రం 6 గం. అయ్యేటప్పటికి బాబాయి చుట్టూచేరి కథలూ శాస్త్రాలూ చెప్పమంటూ మారాంచేసే వాళ్ళం. ఆరుబయట నులకమంచాలమీద తొమ్మిదయేవరకూ ఎన్నో కథలు చెప్పించుకొని వినేవాళ్ళం. క్రిందటి సెలవుల్లో భారతకథలన్నీ చెప్పించుకొన్నాం. ఈ సెలవుల్లో భాగవత కథలన్నీ చెప్పమన్నాం.

బాబాయి చెప్పడం ఆరంభించాడు :

"నాయనలారా! వినడం రెండురకాలు. కేవలం చెవులతో వినడం-తరువాత మర్చిపోవడం అది ఒక రకం. అలాగాక మనసుతో బుద్ధితో శరీరంతో చెప్పిన విషయాలు తెలిసి పాటించాలని- వినటం ఇంకోరకం. ఈ పద్ధతిలో వినమ్రులై ఆసక్తితో వినాలి!!

ఎంత చేసికొన్న వారికి అంత ఉపయోగం!

2. భాగవతానికి భక్తి ప్రధానం

భాగవతం వ్రాసింది భక్తి పథం తెలుపడానికి. తెలుగులో బమ్మెర పోతన చక్కని పద్యాల్లో దానిని రచించాడు. "శ్రీకైవల్య పదంబు చేరుటకునై చింతించెదన్" - అంటూ భాగవత రచనను ఆరంభించాడు.

....లోక రక్షైకారంభకు, భక్తపాలన కళా సంరభకున్ దానవోద్రేక స్థంభకు మౌళిలోల విలస ద్దృగ్జాల సంభూత నా నా కంజాత భవాండ కుంభకు మహానందాంగనాడింభకున్।

మహానందాంగనకు పిల్లవాడట! కేవలం ఆనందానికే మూర్తి కట్టినవాడని అర్థం !! వటపత్రశాయి!!! శ్రీకృష్ణుడు! లోకరక్ష చేసినవాడు! భక్తుల్ని రకరకాలుగా సంరక్షింప కలిగినవాడు! దుష్టుల ఉద్రేకాల్ని స్థంభింప చేసినవాడు మనసులో అనుకొని కంటితో చూచిన మాత్రాన నానా భూతోత్పత్తినీ చేయకలిగిన మహాత్ముడు. అలాటివాణ్ణి పోతన్న శరణువేడి రచనకుపక్రమించాడు.

'రచన' అంటేనే మున్ముందుగా ఇష్టదేవతల్ని స్తుతించటం భారతీయ కవుల పూర్వ సంప్రదాయం.

అలా ఎందుకు చేయాలి అనిపిస్తుంది మనకు - ఎందుకంటే మనను ఎప్పుడూ ఎన్నో విషయాల్ని ఆస్వాదిస్తూ ఉంటుంది. పరి పరి విధాలై పోతూ ఉంటుంది. ఒకానొక విషయం స్థిరంగా తాను చెప్పాల్సినపుడు మనోబుద్ధులు ఏకాగ్రతను పొందాల్సిన అవసరం కలుగుతుంది. ఏకాగ్రత కావాలంటే ఎక్కడెక్కడో తిరుగుతున్న మనసును వెనక్కులాక్కురావాలి. దానికి సాధనమే దైవస్తుతి చేయటం. ఆ రచయితలకు ఈ కీలకం తెలుసు కనుకనే ముందుగా దైవస్తుతి చేస్తారు.

వ్యాసమహర్షి కూడ మొదటి శ్లోకంలో ప్రార్థన ఇలా చేశాడు.

"జన్మాద్యస్య యతోఽన్వయాదితరతశ్చార్థేష్వ
భిజ్ఞస్స్వరాట్
తేనే బ్రహ్మహృదాయ ఆదికవయే ముహ్యంతి యత్సూరయః
తేజోవారి మృదాం యథా వినిమయో
యత్ర త్రిసర్గోఽమృషా ధామ్నా
స్వేన సదా నిరస్తకుహకం సత్యం పరం ధీమహి"

"తన స్థితికి ఇంకే ఆధారం అక్కర్లేనివాడు-స్వకాంతి చేత ప్రకాశించేవాడు - జ్ఞానమెరిగినవాడు - వేద విషయాల మోహం లేనట్టివాడు-నిష్కపటుడైనవాడు సంకల్పమాత్రం చేత బ్రహ్మకు జ్ఞానం తెల్పినవాడు - సత్యాఽసత్యం కాని మాయ ఎవరిని ఆశ్రయం పొందిందో అట్టి అతీతుడు! అతడ్ని ధ్యానించుదా" మంటున్నాడు వ్యాసమహర్షి.

"సత్యం పరం ధీమహి" అంటే చైతన్యాన్ని ధ్యానింపుమని బోధ. జడాన్ని ధ్యానింపుమనికాదు. కనుపడేది జడం లేదా రూపం. దానికి పేరు ఉంటుంది. పేరు చెప్తే మనసులో రూపం అపుపడుతుంది, అది చేతనాన్ని తెలుపాలి. ఎఱుక కలుగజేయాలి. స్నేహితుడి పేరువిని కేవలం అతడి ఆకారం చూస్తాము అనుకోవద్దు. అతడికిగల చైతన్యం - స్వభావంతో సహా జీవంతో సహా రూపం చూస్తాం. అదే ధ్యానం!

నోరు నామం చెప్తే మనసు చేతనాన్ని స్మరిస్తుంది. కాకి అనంగానే నల్లని పక్షి అవగతమయినట్లు. దాని స్వభావమ మనసులో కదలాడుతున్నట్లున్నా, అందుకే సర్వకాలాల్లో నామం చేయమనటం! నామం చేస్తున్నప్పుడు మనసును విషయాల వైపు పోనీరాదు. ఆ చైతన్యం మీదనే ఉంచాలి.

నామం అంటూ విగ్రహాన్ని చూస్తూ చైతన్యాన్ని జ్ఞాపకం చేసికోవాలి, నోటితో అన్న నామం చెవికి తగిలితేనన్నా ఎక్కడికోపోయిన మనసు తిరిగి దోవకు రావాలి. నామజపం ఉద్దేశ్యమె అది.

ఐతే ఒక అనుమానం రావటం కద్దు. అదేవుణ్ణి ఎందుకు ధ్యానించాలి. ఊరికే మనసుసు కూడదీస్తే చాలదా అనిపిస్తుంది. సత్యం పరం ధీమహి అనేటంత భావాన్ని (Concept) ధ్యానించాల్సిన పనేమిటి? అని - ఎందుకనంటే మనం పాపమధ్యమంలో ఉన్నాముగనుక-అని సమాధానం. ఆ పాపం నుంచి తప్పుకోడానికి ఈ భావాన్ని ఆశ్రయించాలి. అలా పాప మధ్యమంలో లేకపోయినట్లయితే ఆ ధ్యానం అక్కరలేకపోను.

పాపమంటే?- పాపమంటే పరమాత్మని భజించుతూ వాని ఆలోచనల్లోనే ఉండటం మన కర్తవ్యమై ఉండంగా అసత్యమైన ఆలోచనలు చేస్తూ ఉండటం పాపం. భగవత్పరమైన, ధర్మపరమైన కర్తవ్యం చేయవలసి ఉండగా ఇంద్రియ పరమైన పనుల్లో మునుగటం పాపం. ప్రపంచ-సంసార-సంబంధమైన ఆలోచనల్ని భగవత్పరంగా చేయకపోవటం పాపం. అందుకే ఆ పాప మధ్యమం నుంచి బయటకు రావాలంటే ఆ పరమాత్మని ధ్యాన్యం చేయాలి.

సంసార చింతనం చేయకుండా ఉంటేచాలదా అని తిరిగి శంకవస్తుంది. భగవచ్చింతనం కానిదంతా సంసార చింతే. అలా ఏ చింతా లేకుండా ఉండలేము కదా! మనసు అలా నిలువదు. దానికి ఆలంబనం కావాలి. ఆ ఆలంబనం

సంసార విషయం కాకూడదు. ఇంకేముంది? అసత్ కానిది?–సత్ ఒకటే. అదే ఆ భావం. భగవంతుడనే భావం. భగవంతుడనే ఆ భావం అనుసంధానం చేస్తే పాపానికి మనసు దూరంగా ఉంటుంది గనుక మనసు శుద్ధి అవుతుంది. అప్పుడే భాగవత జీవితారంభం. అది ధ్యానయోగం. దాని గురించే మొదలు ఈ పరవడి.

పోతన నిఖిల భువన ప్రధాన దేవతలకు వందనం చేశాడు. విఘ్నేశుని, సరస్వతిని, దుర్గను, లక్ష్మిని స్మరించాడు. వాల్మీకిని, వ్యాసుని, శుకుని, బాణుని, మయూరుని, కాళిదాసును, భారవిని, మాఘుని, నన్నయను, తిక్కనను తలచి చైతన్యానికి నమస్కరించాడు. అంటే సత్యం పరం అయినదాన్ని ధ్యానించాడు. రచన చేసి రామచంద్రమూర్తికి అంకిత మిచ్చాడు.

భగవంతుడు ప్రపంచంలో అవతరించి చేసిన పనుల్ని వర్ణించేదే గదా భాగవతం–ఆపనులు ఒకానొక మనిషి చేశాడన్నప్పుడు కూడ అదే వర్ణనం పుస్తకంలోకి వస్తుందే! ఆ పనుల వర్ణనం విన్నప్పుడు తిరిగి ప్రపంచపరమైన ఊహాతే మనసులో నిలుస్తవేమో! అలాటప్పుడు ప్రయోజన ముంటుందా అని శంక రావచ్చు. పనుల్లో 'క్రియలు' వేరు లీలలువేరు. స్వార్థం, సక్తి, అహంకారంతో చేసిన పనులు క్రియలు. ఈశ్వరుడు స్వార్థం లేకుండా, అభిమానం లేకుండా చేసిన పనులు కేవలం క్రియలు కావు–లీలలు. వాటిని "లీల" లుగా గ్రహించగలిగితేతప్ప భాగవతాన్నికూడ ఒక నవలగా చదివితే ప్రయోజనం కలుగదు. భగవంతుడు ఏలాటి మనస్

స్థితితో ఆ పనులు చేశాడనేది ఎరిగినప్పుడే అవి లీలలని తెలిసినవై సంసార విషయాలకు మనసును దూరంచేసి భక్తికలుగ జేస్తవి.

3. తెలుగు భాగవతపు అంకితం

పోతన శ్రీరామచంద్రునికి భక్తుడు! ఆయనకు ఆ భగవానుడే దర్శనమిచ్చి భాగవతం వ్రాయమన్నాడట. తనకు అంకితం చేయమన్నాడట. భవబంధాలు తెగిపోతవని కూడ చెప్పాడట. అందుకే పోతన్నకు భాగవతమంటే గొప్ప విలువ ఉన్నది-ఆయన మహానందోదధిలో మునిగి ఇలా వ్రాశాడు :

పలికెడిది భాగవతమట
పలికించెడివాడు రామభద్రుండట నే
పలికిన భవహరమగునట
పలికెద వేఱొండుగాథ పలుకగనేలా,

నన్నయ, తిక్కనాదికవులు, తనకోసమే-వ్యాసుని భాగవతం తెలుగుచేయకుండా వదిలారని హృదయాన్ని అర్థిం చేసికొన్నాడు. శ్రీరామచంద్రుణ్ణి హృదయంలో ధ్యానిస్తూ షష్ఠ్యంతాల్లో శ్రీకృష్ణ పరమాత్మ లీలల్ని వర్ణించాడు. చూడండి శ్రీరాముని ధ్యానిస్తూ,—

నందగోకుల విహారికి, గోపవనితంబినీ మనోహారికి, ఘోర నీరద విముక్త శిలాహత గోపగోపికా పాలికి, కాళి

యోరగ విశాల ఫణావళి నర్తన క్రియారంతకు, భూసురేంద్ర మృత సందన ప్రాణదాయికి, రుక్మిణీ మనస్థాయికి, గోపికా నివహమందిర యాయికి, శేషశాయికిన్ అన్నాడు.

శ్రీకృష్ణ లీలలన్నీ శ్రీరామునివేనన్న తాదాత్మ్యతను పొంది స్తుతించాడు పోతన. బుద్ధిస్థాయిలో భక్తి తారస్థాయికి పోయిందాయనకని తెలియాలి మనం! ఎన్ని పేర్లు చెప్తున్నా అనుసంధానం 'సత్యం' 'పరం' అనే ఆ పరమాత్మయందే కలుగుతున్నది.

4. భాగవతమంటే

భాగవతమంటే భక్తిని కలిగించేదని తెలియాలి, 'భ' భక్తికి, 'గ' జ్ఞానానికి, 'వ' వైరాగ్యానికి, 'త' తత్వదార్థంలో లీనమై మోక్షమందడానికినని జ్ఞాపకం పెట్టుకోవచ్చు. 'సత్యం పరం ధీమహి' అనే సూత్రాన్ని తెలియపలికేదని అర్థం. అదే గాయత్రి మంత్ర పరమార్థం! ఈ మంత్రార్థ విస్తరణాన్నీ వృత్రాసుర వధావృత్తాంతాన్ని ఎక్కడ చెప్తారో అదే భాగవతమన్నారు.

సత్యం పరం ధీమహి అనే సూత్రార్థం పోతన ఇలా వ్రాశాడు :

విశ్వజన్మస్థితి విలయంబు లెవ్వని వలన నేర్పడు-ననువర్తనమున, వ్యావర్తనమున, కార్యములం దభిజ్ఞుడై తాన రాజగుచు చిత్తమునఁజేసి- వేదంబులజునకు విదితముల్ గావించె నెవ్వడు-బుధులు మోహింతు రెవ్వనికి-నెండమావుల

నీటగాచాదుల నన్యోన్యబుద్ధి దానడరునట్లు త్రిగుణసృష్టి
యందు దీపించి సత్యము భంగి దోచు స్వభానిరస్తకుహకు
డెవ్వడతనిగోరి చింతించెదననము సత్యపరుని ననుదినంబు.
34

ఈ విశ్వం ప్రపంచం పుట్టడానికి ఉండటానికి నశించడానికి కారణమేదో దాన్ని, ఏ [illegible] పనిచేయాలి అని మొదట అనుకొన్న క్షణాన ఏదైతే చిత్తమనే పేర ఊహిస్తుందో దాన్ని, ఆ సాధించబడే పనికి తానే రాజు అని తలచి తదనువర్తనుడై ఉండేవాణ్ణి, బ్రహ్మకు క్షణంలో వేదవిజ్ఞానాన్ని కలుగజేసిన శక్తిని, ఎండమావుల్లో నీళ్ళు ఆ నీళ్ళల్లో చెట్ల నీడలూ అన్నీ అన్యోన్య బుద్ధితో అవుపడేటట్లుగా సత్త్వ రజస్తమో గుణాల్ని సృష్టించి కలిపి చూపి ఇది నిజమేనన్నట్లు కార్య కారణాలఅన్యోన్యం ద్వారా తెలుపుతున్న శక్తిని, తనకు సంబంధంలేనట్లు అనిపిస్తున్న దానిని-ఆయన్ను తెలియటమే సత్యం పరం ధీమహి అనే దాని అర్థమట!

5. భాగవత శ్రవణం

భాగవత కథలను వినేముందు ఇది వినండి-అన్నాడు బాబాయి. "భాగవతాన్ని భక్తితో వినాలి. అప్పుడే ఈశ్వరుడు మనసుకు చిక్కేది! మిగతా ఏ శాస్త్రాలు విన్నా ఇలా ఈశ్వరుడు మనసుకెక్కటం కాదు. మహాతత్త్వ బుద్ధితో భగవంతునెఱుగడం భాగవత శ్రవణంవల్ల కలుగుతుంది. మహాతత్త్వ బుద్ధి అంటే, మంచి హృదయంతో ఈశ్వరుని మనసు

లో చేర్చి ఉంచుకొనటమే. తాపత్రయాల్ని వదలి ఆ స్థితిని సంతరించాలి. సమస్తమూ ఆ పరమే అయికూడ ఏదీ తాను కానిదై ఉంటున్నదేదో దాన్ని ఎరుగడం ఈ భాగవతాస్వాదన ద్వారా కలుగుతుంది.

6 కథ

నైమిశారణ్యమని ఉత్తర హిందూస్థానంలో ఒక మహారణ్యముండేది. అది ఫలపుష్ప శోభితమైంది. అక్కడ శౌనకుడు గౌతముడు మొదలయిన ఎందరో మహర్షులు వసిస్తూ యజ్ఞయాగాదుల్ని చేస్తూ సత్కథా కాలక్షేపాలు నడుపుతూ ఉండేవారు, వారు సత్రయాగం చేసారు. ఆ యాగంలో భాగంగా విష్ణు కథాగానం చేశారు. ఆ సందర్భంలో "సూతు" డనే ఒక పురాణవేత్తను అర్చించి ఇలా ప్రార్థించారు :

"మహాశయా! ఎన్నో పురాణాల్ని మీరు మాకు ఇంతకు ముందు వినిపించారు. ఇప్పుడు ఒక విషయం చెప్పండి. మర్త్యులకు అచలస్థిర కళ్యాణమైనదేది? ఆ కల్యాణము అచలమై సర్వసౌఖ్యాస్థమై సతతమూ ఉండేదై ఉండాలి. అలవాటుగా నిలిచి ఉండాలి. ఆత్మకు శాంతి ఉండాలి. అలాంటి అచలస్థిర కళ్యాణ మెలా కలుగుతుందో చెప్పాల్సింది" అన్నారు.

ఈ ప్రశ్నను ఎన్నో పురాణాల నింతకుముందు చెప్పిన సూతుని శౌనకాది మహా ఋషులు అడిగారంటే ఇన్నాళ్ళుగా వింటున్న వాళ్ళకు దానికి సమాధానం తెలీక పోయిందేమి అనుకోవద్దు. ఆ సమాధానం వాళ్ళకు తెలియనే తెలుసు.

అప్పుడే-వారడుగుతారు - "శ్రీకృష్ణుని కథలన్నీ మాకు చెప్పాలిస్సింది. అవి వినడంవల్ల అన్ని భూతాలకూ సుఖ వృద్ధి కలుగుతుంది. సంసారబంధం నమసిపోతుంది. మృత్యువు పారిపోతుంది నిర్మలమైన సిద్ధి కలుగుతుంది. దేవకీ వసుదేవులకు జన్మించిన ఆ శ్రీకృష్ణుని చరిత్రం చెప్ప వయ్యా!" అంటారు.

ఆయన కథలు వినడమే అచలస్థిర కళ్యాణమని వారికి తెలుసు. వారి నమ్మకం కూడాను. ఆ సంగతే మనకూ తెలిసినా, మనం మాత్రం శౌనకాదుల్లాగా అలా వినడానికి పూనుకోము! అంతే తేడా-వారికీ మనకూ!

ఇంకా వారంటూరు - కలికాలం రాబోతోంది, అందు కని దీర్ఘసత్ర యాగం చేసి అందులో అంతర్భాగంగా విష్ణు కథల్ని వినాలనే పట్టుదలతో వేచి ఉన్నాం. సముద్రపు పాయను దాటటానికి జనులు పడవ నడిపేవాణ్ణి పొందినట్లుగా మాకు నీవు దొరికావు మహాత్మా! ఇప్పుడు మాకు కలిగిన సందేహమేమంటే-"ధర్మరాశిని భరించిన శ్రీకృష్ణుడు నిర్యాణ మొందాడు కదా! ఆయన ఆత్మపదం చేరిం తర్వాత ధర్మాన్ని ఎవరు వహించి రక్షించారు?" అది చెప్పండి అన్నారు.

7 ఫలం

సూతమహర్షి అప్పుడు శుకమహర్షిని ధ్యానించి నారాయ ణునకు, నరునకు, భారతికి, వ్యాసునికి, నారదునికి నమస్కారం చేసి ఈ భవ బంధాల్ని త్రెంపగలిగే ఆ భాగవతం చెప్తాను. వినండి' అన్నాడు.

"నాయనలారా! మనుష్యులైనవారికి పరమధర్మ మేమిటో చెప్తాను - దేనికారణాన శ్రీ కృష్ణుని గూర్చిన సంప్రశ్నం కలుగుతుందో అదే పరమధర్మం - విఘ్నం లేనట్టిన్నీ, కారణం కూడ అక్కర్లేనట్టిన్నీ హరిభక్తి ఏ రూపంలో కలుగుతుందో - అదే పురుషులకు పరమధర్మం. శ్రీకృష్ణునిపై భక్తివల్ల వైరాగ్యం, విజ్ఞానం కూడ కలుగుతయి. నారాయణుడి కథకానట్టి ఇతర వినికికైన కర్మయే దైనా వట్టి వ్యర్థం! హరికథామృతాస్వాదనచేత చిత్తం ద్రవించాలి. అలా చిత్తం ద్రవించటంగాని పులకాంకురాలు కావడం గాని ఎవరికి కలుగవో అతడు ఉపనిషత్తులు విన్నా చిత్తడి కథలు విన్నా ఒకటే ఫలం. అవి దూరంగా ఉంచేవేనని అర్థం. చిత్తడి కథలు విన్నప్పుడు పులకలొస్తే ఫరవాలేదా అని శంక!! ఇంద్రియ విషయకమైన భావం కాక నిష్కల్మషమైన ప్రియము, ఆర్ద్రిత, వాత్సల్యము భక్తివంటి సందర్భాల్లో అలా కలిగితే మేలే! దానిని అలా తెలియండి. ఇంద్రియ విషయాలు విని మూర్ఛపోతే వట్టి వ్యర్థమది!! పరమ ధర్మమని నేను చెప్పిన దీని ఫలం ఏమిటీ అంటారు! ఈ కనుపడే ప్రపంచంలోదేదీ కాదు. ఎందుకనంటే అది వ్యక్తికి అంతరాంతరమైనట్టిది. అయినా ఇంద్రియ ప్రీతికాదు విషయ భోగాల్ని కోరేవాడికే ఇంద్రియ ప్రీతి ఫలం కాదు. అది సంపూర్తి అయేదే కాదుగదా! పైగా దుఃఖమే ఫలం అవుతుంది. ఎంతకాలం జీవిస్తాడో అంతే కాలానికి ఫలం ఎప్పుడైనా!

అందుకనే తత్త్వ జిజ్ఞాస ముఖ్యం.

కేవలం తెలియడం చాలదు. ధర్మం తెలియడం మాత్రమే తత్త్వ జిజ్ఞాస అనుకొంటారు కొందరు. కాదు. అద్వయమైన జ్ఞాన తత్త్వమే తత్త్వం. బుధులకె అది తెలుసు. వేదాంత శ్రవణం చేయాలి కర్తవ్యంగా. భగవంతుడు జ్ఞాన వైరాగ్యాలతో చేరిన భక్తిని అనుగ్రహించాలి. అలా అనుగ్రహింప బడినవాళ్ళే ఆత్మయందు పరమాత్మను చూస్తారు.

ధర్మానికి ఫలం భక్తి. భక్తికి వేరే ఫలంలేదు. తీవ్ర భక్తే దానికి ఫలం. భక్తునికి భక్తికాని వేవీ రుచింపవు. ఎందుకనంటే శ్రీకృష్ణుడు వాని హృదయంలో నిల్చి అశుభాలు అణచివేస్తాడు కనుక. భక్తుని చిత్తం సత్త్వ గుణంతో సంపూర్ణమై ప్రసన్నమవుతుంది. సంగం వదలుతుంది. ఈశ్వర జ్ఞాన సిద్ధి కలుగుతుంది. ఈశ్వరుడు గోచరిస్తే అహంకారం నశిస్తుంది. సంశయ విచ్ఛేదమవుతుంది. సంశయాలు నశిస్తే కర్మలు నిశ్శేషంగా నశిస్తయి.

(తచ్ఛ్రద్ధ ధానా మునయోః జ్ఞాన వైరాగ్య యుక్తయా
పశ్యం చాత్మని చాత్మానం భక్త్యాశ్రుత గ్రహీతయా)

వేదాంత శ్రవణంవల్ల జ్ఞానం, వైరాగ్యం కలిగితే, శ్రద్ధాళువులు భక్తిని చేర్చుకొనటంచేత ఆత్మను క్షేత్రజ్ఞునిలో చూస్తారు. అందుకే ధర్మంవల్ల కలిగే ఫలం హరి ఆరాధనం! భగవదారాధన ప్రాప్తిస్తే-

(భిద్యతే హృదయగ్రంథి శ్ఛిద్యంతే సర్వసంశయాః
క్షీయంతే చాస్య కర్మాణి దృష్ట ఏవాత్మ నీశ్వరే)!

కర్మక్షయం అయినదై తనయందే ఈశ్వర దర్శన మవుతుంది!

8. భగవంతుడు

కట్టె, ధూమం మంట ఇవన్నీచేరి ఒక్కటై ఉంటయి మండుతున్నప్పుడు, కాని కట్టెకంటె ధూమం ధూమంకంటె ఈ మూటిని కలుపుకొన్న మంట విశేషమైందని మనకు తెలుసు. అలాగే తమస్సు కంటె రజస్సు, రజస్సుకంటె సత్త్వం విశిష్టమైనవి. సత్త్వ శుద్ధుడైన భగవంతుడ్ని మునులు కొల్చేవారు. అందుకే వారు సంగరహితులైనారు, భగవ త్తత్వ విజ్ఞానం పొందారు. మోక్షమిచ్చేవాడు కనుక నారాయణుడు సేవ్యుడు.

ఈ నారాయణుడే గుణాల్ని ఉపయోగించి తానాలోచించిందంతా సృష్టింపబడినట్లు తలుస్తూ ఆమేర విజ్ఞాన విజృంభితుడై జీవుడనబడుతున్నాడు. తానైతే శుద్ధుడే అగ్ని దారువుతో కూడినట్లు ఆయన గుణమయ భావాలతో చేరి తన్మాత్రలు పట్టించి ప్రాణుల్ని కల్పించుతవి. ఆయన ఆ ప్రాణుల గుణాల్ని తాను అనుభవిస్తూ ఉంటాడు. అదే ప్రపంచమైంది.

ఈ స్థితి కాని అతడి స్థితి యోగ నిద్రాస్థితి. ఆ స్థితిలో ఉన్నవాణ్ణే నారాయణమూర్తి అంటాం. ఇతడే సకలావతారాలకూగని.

9. భగవంతుని అవతారాలు

అవతరణ అనంగానే దిగిపోయినది, అని అర్థం స్ఫురిస్తుంది. కాని భగవంతునికి నమస్కారం చేయడానికి పైకెత్తిన చేతుల్ని పాదాల్ని స్పృశించడం కోసం దింపినంత మాత్రాన రసంలో మార్పొలారాదో అలాగే అవతరించిన వర

మాత్మకూ అదృశ్యమైయున్న పరమాత్మకూ తేడా ఇద మిత్థంగా యేదీ ఉండదు. ఈ సూత్రాన్ని అనుసరించే క్రీస్తునూ మేరీనీ దేవుడుగా కొందరు భజిస్తున్నా పవిత్రమైన ఆదేశాల్ని మహమ్మదు చెప్పాడని వ్రాసి వాటిని భగత్స మంగా గౌరవిస్తున్నా గుళ్ళో విగ్రహ రూపంలోనూ అవతార పురుషుడుగా ఉద్భవించి ఉన్నట్టి విష్ణ్వాది రూపుల్ని అర్చిం చినా అది భక్తే కాదనడం ఉండదు. ఉండరాదు.

భగవంతుడు ఎన్నోసార్లు అవతారాలెత్తినా 21 అవతా రాలు ప్రత్యేకంగా భాగవతంలో పేర్కొన్నారు. మొదటిది బ్రహ్మ. నిర్గుణ స్వరూపుడైన వానినుండి పద్మం పుట్టి అందులోనుంచీ బ్రహ్మ కలిగాడు. ఈ బ్రహ్మ ఎన్నోసార్లు ఆ (మొదటి) పరమాత్మను ధ్యానించడం తపసు చేయడం తనకొచ్చిన కష్టాలూ, దేవతలకూ భూదేవికి వచ్చిన కష్టాలు చెప్పుకొని ఆయనసుంచీ ప్రత్యుపాయాలు తెలియడం జరి గింది. ఆ ప్రకారం దేవతలచేత కర్మలు చేయించి కష్టాల్ని గట్టెక్కించడం ఉంది. ఆ బ్రహ్మ కూడ భగవదవతారమే. అలాగే వరాహమూర్తి, నారదుడు, నరనారాయణులు, కపి లుడు, దత్తదేవుడు, యజ్ఞుడు, ఉరుక్రముడు పృథువు,మీనావ తారుడు, కమలావతారుడు, ధన్వంతరి, మోహిని, నరసిం హుడు, వామనుడు, భార్గవరాముడు, వ్యాసుడు, శ్రీరాముడు రామకృష్ణులు - వీరి రూపాల్లో కూడ భగవంతు డవతరిం చాడు. కల్కి అవతారం ఇంకా రావలసి ఉంది.

"ఇందరూ దేవుళ్ళా?" ఇదీ సర్వసామాన్య సందేహం. ఒకొక్క పేరు ఒకొక్క మనిషికి పెట్టటమనే అలవాటు మన

వ్యావహారికంలో ఉండటంచేత రెండుపేర్లు చెప్తే ఆ ఇద్దరు వేర్వేరు మనుష్యులని అర్థం చేసికొంటూ ఉంటాం. కాని ఒకే నటుడు ఎన్నో పాత్రల్ని ధరించి రంగస్థలంమీదకు వస్తుంటే అతడు ఫలాని నటుడేగాని క్రొత్తవాడు కాదనే అలవాటూ మనకుంది. ఈ సూత్రాన్ని భగవంతుడికి వర్తింపజేస్తారు సనాతన ధర్మపరులు. అందుకు ఒప్పుకోరు కొందరు. మొగటివారుకూడా, అంటే ధర్మపరులు కూడ భగవంతుళ్ళెంతో మంది అని అనరు. ఇతర్లు మాత్రం అలా అని ధర్మపరుల్ని ఎగతాళి చేస్తారు. ఎగతాళిగనుక వారూ చాలామంది దేవుళ్ళున్నారని నమ్మనివారే. ఎవరి సంస్కారం వారిది. ఒకరిని ఇంకొకరు మార్చకలిగిందిలేదు. ఎవరికి వారే సంస్కృతిని గడించాలి. పోతన అంటాడు ఇరవయి ఒక్క అవతారాలనేమిటి! సరస్సులోనుంచి వెళ్ళిపోయే కాలువల్లోని నీరంతా సరసి నీరేనన్నట్లు.

సరసింబాసిన బాఱు కాలువల యోజన్ విష్ణునందైన శ్రీ
కర నానా ప్రకటావతారము లసంఖ్యాతంబు లుర్వీశులున్
సురలున్ బ్రాహ్మణ సంయమీంద్రులు మహర్షుల్ విష్ణు
వంశాంసజున్
హరికృష్ణుండు బలానుజన్మడెడలేదా విష్ణుడా నేర్పడన్ 64

రాజులూ దేవతలూ బ్రాహ్మణులూ సంయమీంద్రులు లనవారందరూ దేవుని అవతారాలే! ఈ కీలకం హృదయానికి తెలియాలి. అప్పటిదాకా దాన్ని గూర్చి ఆలోచించటం అవసరమనిపిస్తుంది.

ఐతే ఈ అవతారాలెందుకు తలుచుకోవాలీ అంటే భగవంతుడవతరించి సంసారాన్ని తరింపజేయడమెలా జరిగిందో ఆ కథనం భక్తితో వింటే అలా విన్నవాడు సంసార దుఃఖ రాసిని వదలిపోతాడు అన్నాడు సూతమహర్షి.

నిజానికి జీవుడూ దేవుడే : సర్వత్ర ఉండేవాడు భగవంతుడు. ఈ కనుపడే ప్రపంచం, కనుపడని జీవుడూ కూడ భగవంతుడే. ఆకాశం అంతా ఒకటే అయినా ప్రత్యేకంగా గమనిస్తే మేఘంవేరూ, ఆకాశం వేరూగా ఎలా తెలుస్తుందో అలాగే జీవుడు మాయ అనే ద్వైదీవిధమయిన ఆలోచనవల్ల తాను వేరుగా తనకు స్థావరమయిన శరీరం వేరుగా చూస్తాడు.

ఐనా అంతా కలిపి 'నేను' ఆంటాడు. భగివంతుణ్ణి మాత్రం అలా అర్థం చేసుకోవడానికి శంకిస్తాడు. కొంత సాధన చేస్తేగాని నిలువదేమో ఆ భావం.

ఈ కనుపడే స్థూల శరీరమే కాదు-కనుపడని గుణమయ శరీరంకూడ ఆ జీవుడే 'నేను' అంటాడు. క్రొత్త జన్మ వచ్చింది అనుకొంటూ పాత జన్మను మర్చిపోతాడు. ఇది అవిద్య. ఇలాటి అవిద్యలో ఉంటున్న మనకు - మరి వేయి పేర్లు భగవంతుడివి వింటే వేయి మందా దేవుళ్ళ! అనిపించ కేంచేస్తుంది!

పాత జన్మలోని శరీరంగాని క్రొత్తజన్మలోని శరీరంగాని, జీవుడుగాని, 'నేను' అనే వస్తువుగానీ అంతా భగవంతుడేనని అనుభూతి చేసిన క్షణాన జీవుడు బ్రహ్మతో ఐక్యం అయినట్లు కూడ అనుభూతి చేస్తాడు. అదే దర్శనం.

దేవుడే ఈ జీవుడైతే, జీవుడే బ్రహ్మమయితే ఈ జన్మలన్నీ అబద్ధమా అనిపిస్తుంది. అవును అని సమాధానం! కవులు మరి మాటల్లో ఇది జన్మ అది కర్మ ఇది అనుభూతి అది సంబంధమని చెప్పిన మాటల సంగతేమిటి? అదంతా అబద్ధమా అనిపిస్తుంది. చెప్పేటప్పుడు వినేవానికి తెలిసిందేదో అది చెప్తూనే ఆ పై విషయం చెప్పాలి. అప్పుడే తెలివిడి కలుగుతుంది. ఏమీ తెలియని వారికి చెప్పే విధమేమిటి? వాన ఎలా కురుస్తుందని పసివాడడిగితే ఎవరో కుండల్లో పై నుంచీ నీళ్ళు కుమ్మరించి జల్లుతారని చెప్పక ఏం చెప్పాలి? కుతర్కవాదం చేస్తే మాత్రం పై విషయం ఎన్నడూ తెలిసే అవకాశం కలుగదు. విషయం తెలియాలంటే ఉపాయమేమంటే-

ఇంచుక మాయలేక మదినెప్పుడు బాయని భక్తితోడ వ
ర్తించుచు నెవ్వడేని హరి దివ్యపదాంబుజ గంధరాశి సే
వించు నతండెఱుంగు నరవిందభవాదులకైన దుర్లభో
దంచితమైన యా హరి యుదారమహాద్భుత కర్మ
మార్గముల్ (71)

అ నీరు కుమ్మరించే దేవతలు ఎవరోనని యోచించే స్థితికి రావాలి పిల్లవాడు! పిల్లవాడు అబద్ధాన్ని త్రోసేసి హైడ్రోజెన్ కలిసి నీరై భూమ్యాకర్షణ కారణంగా క్రిందకు పడుతోంది వర్షం అని ఎరిగినప్పుడు ఆ కదలని ప్రాణ వాయువులే దేవతలని సమన్వయించుకోవాలి. అలా నమ్మనూవచ్చు నమ్మకనూపోవచ్చు. ఎవరి సంస్కారం వారిదే ఎప్పుడూ! కాని తెలియాలని చెప్పే కవుల బాణీ-వారి వారి బాణీయే.

తరుగని భక్తితో హరిని సేవించితే జన్మ కర్మల విషయం అవగత మవుతుందని చెప్తున్నాడు భాగవత కారకుడు!!

ఇలా చెప్పి సూతుడంటున్నాడు: మీరు ధన్యులు, మీ మనసులు హరి చింతనంలో నిలిచి ఉండటం గొప్పస్థితి అని.

10. భాగవత రచన

ఈ భాగవత మహా పురాణం వేదవ్యాస మహర్షి వ్రాశాడు. తను వ్రాసి తన పుత్రుడైన శ్రీ శుకునిచేత చదివించాడు. పరీక్షిన్మహారాజు శాపదష్టుడై ఏడు రోజుల్లో మరణం ఉన్నదని ఎరిగి విరక్తి నందివున్న సమయంలో శ్రీ శుకుడు ఆ భాగవత కథను ఆయనకు చెప్పాడు. ఆ భాగవత కథలే శ్రీకృష్ణ నిర్యాణానంతరం ఈ భూమిపై సూర్యునిలా మార్గదర్శకమై ఉంటున్నాయి. శ్రీకృష్ణుని తరువాత ధర్మమార్గ దర్శనమిస్తున్నదీ భాగవత పురాణమేననేది జ్ఞాపకముంచుకోవాల్సిన సంగతి.

శ్రీ శుకుడు సర్వసంగ పరిత్యాగి. సర్వ ప్రపంచంలోనూ తానై ప్రతిఫలించినవాడు. అతడ్ని పిలుస్తూ వ్యాసుడు వెంటనంటిన క్షణాన వృక్షాలన్నీ 'ఓ' అని పలికి సర్వత్ర ఆయన నిల్చిఉన్న స్థితిని తెలియజెప్పినయి. ఆయన వ్యాసుని కంటె పైస్థితి కెక్కినవాడు. ఆయన వెళుతుంటే స్త్రీలు వివస్త్రలై స్నానం చేస్తున్నవారై వ్యాసుడు వచ్చే సమయానికి సంభ్రమలై అంశుకాలందుకొంటారు. ఇదేమిటి! వయసులోనున్న వాడౌస్తే ఉపేక్ష చేసి వృద్ధుడౌస్తే వలువలకోసం

పరుగిడుతారన్నాడాయన. వాళ్ళు- "ఆయన యువకుడనీ మేము యువతులమనీ అవి గుడ్డలనీ ఇవి శరీరాలనే తేడా లేకుండా సర్వత్ర భగవంతుడ్ని దర్శించాడాయన - ఇంత అంతరం ఆయనకూ మనకూ ఉందిగదా స్వామీ!" అన్నారు. అలాంటి శ్రీ శుకుని ముఖతః వెలువడ్డ ఈ భాగవత కథ ధర్మాన్ని నిలబెట్టటానికి ఉపయోగించింది - శ్రీకృష్ణ నిర్యాణం తరువాత కూడ! ఆ శ్రీ శుకునియందూ శ్రీకృష్ణునందూ మనసు ప్రసరించి ధన్యత నందాలి. అప్పుడే భాగవత శ్రవణం సుగమమవుతుంది.

వ్యాస మహర్షి నిరంతర యజ్ఞానుష్ఠానికిగాను యజ్ఞ కర్మలు హితమని తెలిపి వేదాలను నాల్గుగా విభజించాడు. భారతం వ్రాసి పంచమ వేదంగా చేశాడు. ఋగ్ యజుస్సామాధర్వణాలను పైల, వైశంపాయన, జైమిని సుమంతులనే వారికి బోధించి పురాణేతి హాసాలను మా తండ్రియైన రోమహర్షణునికి బోధించాడు అని సూత మహర్షి అంటున్నాడు. వీరి ద్వారా ఆయా ధర్మాలు ప్రచారమయినయి. వేదాలు గూఢమైన అర్థం కలిగి అందరకూ తెలియని స్థితిలో ఉండేవని, కేవల త్రిగుణాత్మకులమేను అనుకొని వారు వీటిని పఠింపరు. వారి శ్రేయస్సుకోసమే భారతం వ్రాశాడు వేద వ్యాసుడు. ఐనా ఆయనకేదో మనసులో కొరవగా ఉంది. ఏదో చెప్పలేదు - ఏదో చెప్పలేదనే చింత ఉండిపోయింది-

ఒకసారి ఆయన వద్దకు నారదమహర్షివస్తే ఆయన్ను ఈ విషయమై సంప్రశ్నం చేశాడు. "గురు శాసనంచేత వేదాలు విభజించి, ధర్మం సర్వులకూ తెలిసేట్లుగా భారతాది

పురాణాలెన్నో రచించినా - నా శరీరంలో విభుడై యున్న జీవుడు మాత్రం స్వస్వరూపాన్ని పొందలేనివాడుగానే నిల్చి ఉన్నాడు ఎంత శోచనీయమైన విషయం - 'అసంపన్న ఇవా భాతి బ్రహ్మవర్చస్య సత్తమః' అసంపన్నతగానే ఉన్న దేమి?' భగవంతునికి పరమహంసలయిన ప్రజలకూ హిత మయిన భాగవత ధర్మాలు నేను సరిగా చెప్పినట్లు లేదు! అదేనా - నా పొరపాటు?" అన్నాడు.

నారద మహర్షి చెప్తాడప్పుడు: ధర్మాలు పాటించాలి. అందులో ఇరుక్కుపోయి విష్ణుయశస్తవం చేయడం మానేయ కూడదు. నీ పాఠకులు పరమేశ్వరుని వైపు గమించే విధంగా భాగవతం తెలియజెప్పు.

నైష్కర్మ్యమప్యచ్యుత భావ వర్జితమ్-
నశోభతే జ్ఞాన మలం నిరంజనం
కుతఃపునశ్శశ్వద భద్రమీశ్వరే
నచార్పితం కర్మయదప్య కారణమ్

(అధ్యా 5 శ్లో. 12)

నైష్కర్మ్యమైనా అచ్యుత భావంతో కూడకపోతె పాషండం అయిపోతుంది. కామనతో చేసినా కామన లేకుండా చేసినా కర్మవల్ల కలిగే ప్రయోజనం శూన్యం కావచ్చు.

అందుకని "ఆయన చేష్టలను" వర్ణించి పాఠకుల్లో భక్తిని కలిగించవయ్యా-అన్నాడు నారద మహర్షి. ఇంకా ఇలా అన్నాడు: వ్యాసమునీ! మనసులో కొంత కొంత అశాంతీ ఎప్పుడు కలుగుతుందంటే శ్రీహరి నామస్తుతి చేయనప్పుడు కలుగుతుంది. అందుకే నీకు శాంతి కలుగటల్లేదని తెలిసికొన్నాను.

హరినామస్తుతి లేని కావ్యము విచిత్రార్థాన్వితం బయ్యు శ్రీ
కరమై యుండదయోగ్య దుర్మలిన వత్కాకోలగర్తాకృతిన్.
-96

అంతేకాదు. కేవలం జ్ఞానం ఎందుకూ కొఱగాదు.
కర్మతోకూడి భక్తితో కలిసి ఉండాలి జ్ఞానం! కర్మను ఈశ్వ
రార్పణం చేసినపుడే జ్ఞానం రాణిస్తుంది. నీవు ధర్మాలు చెప్పి
భారతం వ్రాసినా కామ కర్మలపై ప్రేమకలవారు ఆ కామ్య
కర్మలనే ధర్మాలుగా చేస్తూ తత్త్వజ్ఞానాన్ని మర్చిపోవడం
చేస్తారు. అందుకు వారియందు భక్తిని కలిగించటమే ప్రత్యు
పాయం. అందుచేత నీవిప్పుడు భాగవత కథలు వ్రాయా
ల్సింది! అన్నాడు నారదుడు.

ప్రపంచంలో తెలిసినవారూ, తెలియనివారూ - అని
ఉంటారు. తెలిసినవారు కర్మలుమాని హరిస్వరూపా న్నె
రుగజూస్తారు. ఎఱుకలేనివారు ఎరిగే విధంగా నీవు ఈశ్వర
లీలల్ని చెప్పు. హరిసేవ చేసే జీవుడు నీచజన్మలో పుట్టికూడ
ఇతరులవలె సంసారంలో చిక్కుకోడు. 'హరి' అంటె
విష్ణువు. ఆయనతప్ప ప్రపంచంలో ఇంకేదీ లేనేలేదు. ఏది
చూచినా అది శ్రీహరేనని తెలియటం నిజమైన జ్ఞానం.

నేను ఏమీ ఎఱుగనివాణ్ణి కొంత ఎఱుక నెలాగ్రహిం
చానో చెప్తాను. విను :

నారదుని పూర్వజన్మ కథనం

"నేను పూర్వజన్మలో దాసీపుత్రుణ్ణి. మా అమ్మ వేద
సంపన్నుల గృహంలో పనిచేస్తూఉండేది. అక్కడ చాతుర్మా
స్యాలకుగాను కొందరు ఋషులు వచ్చి ఉన్నారొకప్పుడు.

ఆ ఋషులకు సేవచేయడానికి నన్ను పెట్టారు, అదే నాకు దైవీప్రకృతిని ఇచ్చింది.

ఆ మునులు అన్నిటా సమదృష్టికలిగినవారు ఎక్కడ చూచినా పరమేశ్వరుని మనసులో తలచి చేతుల్తో ఆ చోటుకు నమస్కరించేవారు, క్షణక్షణానికీ అలా ఏకాగ్రమైన మన నుసు పొంది నమస్కరించటం నాకు అకర్షణీయమైనదయింది మనసు ఆటవస్తువులమీదకు వెళ్ళేదికాదు. ఎక్కువ మాట్లాదే వాణ్ణికాను. వారికి నాపై ఎంతో అనుగ్రహం కలిగింది. వారు అన్నమాటలు గ్రహించి అనుజ్ఞాతుడై జీర్ణంచేసికొన్నాను. తర్కించలేదు. అందువల్లనే పాపవినిర్ముక్తుణ్ణయినాను. వారిని సేవించటాన్నే ప్రేమించి బ్రతుకు నడుపుతూ వారి అనుగ్రహం పొందాను. మనసు లౌకికంవైపునకేపోకుండ బ్రాహ్మణులయినవారి సేవచేస్తుంటే ఆ పరమాత్మ భజనంలో ఇష్టం కలిగింది. అనుదీనంవదనశించి దైవీప్రకృతి పెంపొందింది.

ఆ మహామునుల అనుగ్రహంతో శ్రీకృష్ణుని కథల్ని విన్నాను. ఆయన దివ్యలీలలు దర్శనమవుతుండేవి. వాటిపై అనురాగం పెరిగింది. ఈ ప్రపంచమంతా ఆ పరమాత్మ స్వరూపమేనన్నట్లుగా ఆయన దృష్టికి తగిలేవాడు దేన్ని నేను చూసినా! ఈ స్థూల సూక్ష్మ శరీరాలు కల్పన అయిన ఈ అజ్ఞాన భావాలు-యథార్థాలు కావని గ్రహిస్తూ ఉండేవాణ్ణి.

ఆ మునులు అక్కడ నాల్గు మాసాలున్నారు. నా పరిస్థితిని గమనిస్తూ ఉండేవారు. వెళ్తూ వెళ్తూ నాకు భాగవత జ్ఞానాన్ని ఉపదేశించి వెళ్ళిపోయినారు. దానివల్ల నాకు ఈ సర్వ ప్రపంచం వాసుదేవుని మాయా ప్రభావమని తెలిసింది. ఇది తెలియటమేకాదు. మనసునుంచి ఆ భావం కనీసం

మరుపుగానైనా పోయేదికాదు. సర్వ కర్మలూ ఆ నారాయణునికి వేసనని తెలుస్తుంటే త్రివిధ తాపాలూ నన్నేం చేయలేకపోయినాయి. అప్పుడనుకొన్నాను- కర్మచేసి బొందలోనూ పడచ్చు ఆ కర్మ 'నాదే' ననుకొంటూ!! అది భగవంతుడిదనుకొంటూ మాయనూదాటచ్చు అని! ఇదే మాయఅని తెలిసింది. భక్తితో చేసినకర్మే జ్ఞానకారణ మవుతుందనేది పరమార్థమైన విషయం ! అణిమాది సిద్ధులుకూడ కలిగినయి అజ్ఞానంవల్ల.

కలిగిన జ్ఞానం స్థిరమై నిలువాలి. సందేహాలతో నిలువరాదు. అది నిలిస్తేనే నిత్య నైమిత్తిక కర్మలుచేస్తూ శ్రీకృష్ణ గుణ కీర్తనం చేస్తూ సంతులు మనుతారు. "వాసుదేవాయ, ప్రద్యుమ్నాయ అనిరుద్ధాయ సంకర్షణాయ ధీమహి" అని నిర్గుణ స్వరూపాన్నికూడ ఆ ధోరణిలోనే ధ్యానించకలుగుతారు. కనుక వ్యాసమునీ! నీవుకూడ ఆ పరమాత్ముని కీర్తిని చెప్పుమయ్యా !

వ్యాసుడు మళ్ళీ అడుగుతాడు: "నీవు వృద్ధాప్యంవచ్చే వరకూ నీ ఆ జీవితం ఎలాగడిపావు" అని. బాల్యావస్థను మింగివేసిన కాలం నీకు కలిగిన ఆ స్మృతిని ఎలా నాశం చేయకుండా ఉన్నదీ అని ఆయన సందేహం !!

అవును. ఆ తరువాతకూడ గురువులు చెప్పినదాన్నే అనుసంధానం చేస్తుండేవాణ్ణి. ఈ ప్రపంచం నన్నేంచేయలేదా అనా? నీ సందేహం!అమ్మ-పాపం-తాను అస్వతంత్రురాలు గనుక నాకు యోగక్షేమాలు కావాలనే ఎల్లప్పుడూ కోరుతూఉండేది. కాని అస్వతంత్రురాలు కనుకనే అంతవాణ్ణిగా తాను చేయలేకపోయింది. ఒకరోజున ఆమె పాము కరచి చచ్చిపోయింది. భక్తులకు భగవంతుడు సుఖం కోరుతాడన్నట్లు నాకు బంధం వదిలింది. తరువాత దుఃఖమేదన్నా ఉంటే అదీ వదిలింది. నేను ఉత్తరానికి (దేవునివైపునకు) ప్రయాణించాను. ఎన్నోచోట్లుతిరిగి నడచివెళ్ళాను.

కొండలు - పొలాలు - వనాలు - నదులు - సరస్సులు దాటి నడచి నడచి శ్రమతో వెళ్ళి ఒకచోట స్నానంచేసి అచ మించి శ్రమ తీర్చుకొని ఏకాంతంగా కూర్చొని గురుపులను విన్నప్పటి మనస్సుతో హృదయ పరమాత్మను వారు చెప్పిన విధంగా ధ్యానించాను. నా హృదయంలో నారాయణుడు ప్రత్యక్షమైనాడు. ఆనందాశ్రువులతో ఆయన పద సరోజాల్ని మనసులో గిలించి అవ్యక్త స్థితిలో చేరిపోయాను. "అయ్యో ఆ మహానుభావుడేడీ అగుపడడే" అనే స్థితికి తిరిగి వచ్చాను. అప్పుడు కొన్ని మాటలు వినవచ్చినయి. ఏమనంటే-

"కుమారా! అరిషడ్వర్గాలను జయించిన మునులు మాత్రమే నన్ను చూడగలుగుతారు. నీకు నాపైనున్న కాంక్ష కారణంగా నీ ఆలోచనల్లో నా నిజ మూర్తిని కనుపరచాను. నీ దోషాలన్నీ నశించిపోతయి ఇక. తరువాతి జన్మలో తగిన శరీరంపొంది శుద్ధ సాత్త్వికుల్లో అగ్రగణ్యుడవై సృష్టి లయ మయ్యే వరకూ బ్రతుకగలవుగాక" అనే ఆశీర్వాదం వినపడింది. అంతట-

నామా న్యనంతస్య గత త్రపః పఠన్
గుహ్యాని భద్రాణి కృతాని చ స్మరన్
గాం పర్యటం స్తుష్ట మనాగతస్పృహః
కాలం ప్రతీక్షన్ విమదో విమత్సరః

నేను అనంతుడైన ఆయన నామాల్ని పఠిస్తూ, ప్రాకృత బుద్ధికి అవగాహనమైన ఆయన లీలల్ని స్మరిస్తూ ఉన్నాను. భగవల్లీలలన్నీ ప్రపంచంలో చూడాలని మాత్రమే సంచరిస్తు న్నాను. మదమత్సరాలు లేకుండా లజ్జారహితుడనై సంతు

ష్ఠితో నిర్మముడనై తిరుగుతున్నాను, ఈ శరీర పతనవేళ ఎప్పుడా అని ప్రతీక్షిస్తూ ఉన్నాను.

తరువాత మృత్యువెప్పుడో వచ్చింది. అది అంధకారం పోగొట్టే మెరుపులా తోచింది. శుద్ధ సత్త్వమయిన భాగవత దేహంలో చేరాను. ప్రళయకాలం రాంగానే ఆ వటపత్రశాయి నారాయణుని ఉచ్ఛ్వాసంతో ఆయనలోనికి వెళ్ళిపోయి వేయి సంవత్సరాలున్నాను. తిరిగి బ్రహ్మ కమలంలో పుట్టిం తర్వాత ఆయన సృష్టి నారంభించినప్పుడు మరీచ్యాదులతో పాటు పుట్టాను. ఈ వీణ తనంత తానుగా పలికే స్వరాలతో పాటుగా విష్ణు కీర్తిని స్తుతించడమే నా పని! నేను కీర్తిస్తే ఆ మూర్తి నాకు దర్శనమవుతాడు. సంసార సముద్రంలో ఉన్న వాళ్ళకు విష్ణుగుణ వర్ణనం, తెప్పవంటిది!

యమ నియమాది యోగముల నాత్మ నియంత్రిత
మయ్యు గామరో
షముల ప్రచోదితంబయగు - శాంతి వహింపదు,
విష్ణుసేవచే
గ్రమమున శాంతి గైకొనిన కైవడి-నాదు శరీరజన్మక
ర్మముల రహస్యమెల్ల ముని మండన చెప్పితి నీవు
కోరినన్ (132)

అని నారదుడు వెళ్ళిపోయినాడు.

12. వ్యాసుని సమాధి స్థితి

నారదుడు మ్రోయిస్తున్న వీణానాదం ఇంకా వ్యాస మహ ర్షికి వినిపిస్తూనే ఉంది - ఒక్కడే ఉన్నాడు. నారాయణ

మూర్తి హృదయంలో దర్శనమిస్తున్నాడు. ఆయనతోపాటు మాయకూడ వ్యాసునకు దర్శనమిచ్చింది. తను - తనకు వేరై వుండి-ఏదో చెప్పాల్సింది "తాను" చెప్పలేదని పడ్డ బాధ ఎంతటి మాయ! అనుకొన్నాడు.

ఓహో జీవుడు తానే భగవంతుడైనా ఈ మాయను తెలిసికోలేక అనుభవిస్తూ మోహితుడైపోతున్నాడు! తానే కర్తనని భోక్తనని సతమతమవుతున్నాడు!! ఆ మాయ ఇప్పుడింత స్పష్టంగా తనకు దర్శన మయింది. ఆ మాయను తప్పింపజేసి తాను నారాయణమూర్తిని చూశాడు. తాను ఆయనకు వేరైన ఎవరో జీవుడుగా తోచలేదు. మాయను చూస్తేనే తాను వేరనే మోహం కలుగుతోంది. అనగా తాను వేరు అని అనుభూతి చేసే అలవాటే మాయ! మాయ అనేది అంతకంటె ఇంకేమిటి? అన్నప్రతిలో నర్సు ఇంతసేపు ఎత్తుకొన్న పిల్లవాడు తనవాడనిపించలేదు. ఆమె ఫలాని ఆయన కొడుకు అని అంటే తన కొడుకని చెప్తేచాలు ఎంత ప్రేమ! ఇంతకంటె ఏమిటి మాయ!

మాయను చూసినప్పుడల్లా ఈ మోహం కలుగుతునే ఉంది. అందుకని మహర్షి వెంటనే కీలకం గ్రహించాడు. తన ఎదుట నారాయణమూర్తీ మాయా కూడ దర్శనమిచ్చారు కదా! ఆ నారాయణమూర్తి నొక్కణ్ణే చూస్తుంటే చాలు- మాయ అవరించదు. అని తెలిసికొన్నాడు. అందుకని, మాయ విరగడ కావాలంటే ఆ నారాయణమూర్తిపై భక్తి ఒక్కటే దోవ అనుకొన్నాడు. అదే నారదుడు చెప్పిందికూడ. తానూ భగవద్గీతలో వ్రాశాడు ఎప్పుడో- మామేవ యే ప్రపద్యంతే మాయామేతాం తరం తితే- అని.

వెంటనే వ్యాస మహర్షి భాగవత రచన కుపక్రమిం చాడు.

అలా వ్రాసి తన కుమారుడైన శ్రీశుకునిచేత దానిని చదివించాడు వ్యాసుడు"-అన్నాడు సూతుడు. వెంటనే శౌనకుడు ప్రశ్నిస్తాడు.

"శుకుడు గొప్ప జ్ఞానికదా- అతడికి భాగవతం ఎందుకు? సూతుడు సమాధానం చెప్పాడు: "భక్తిపూర్ణమైంది కనుక !! భక్తిలోని సుఖం మాయలేని సుఖం కనుక. భక్తి చదువడానికి ఎరుగడానికి వేరే కారణమక్కరలేదు. అయినా-

నిగమములు వేయు చదివిన
సుగమంబులు గావు ముక్తి శుభగత్వంబుల్
సుగమంబు భాగవతమ్మను
నిగమంబు పఠింప ముక్తి నివననము బుధా !

ధీరులూ నిరపేక్షులూ ఆత్మారాములూ అయిన మునులు ఆ హరిభజనం నిష్కారణంగా చేస్తుంటారు. దానికి కారణం ఆ నారాయణుడు అలాంటివాడై యుండటమే. అదేకారణంచేత శుకుడు భాగవతం పఠించాడు" అన్నాడు శౌనకుడు.

భాగవతం పఠించితే భక్తి కలుగుతుందా- భక్తి కలిగితేనే భాగవతాన్ని పఠిస్తాడా అని శంక కలుగుతుంటుంది. భక్తి ఉన్నదా లేదాఅనే తర్కం వదలి చదువడాని కారంభించమే కర్తవ్యం. విత్తు ముందా చెట్టు ముందా అన్న సమయంలో లాగానే భాగవత శ్రవణం చేసి దాన్ని తెలియడం ముఖ్యం అనిపిస్తుంది.

13. భాగవత ప్రచార విషయం

వ్యాస మహర్షి భాగవతం వ్రాయడానికి- ప్రేరకుడు నారదుడు. భాగవతానికి భక్తి ప్రధానం. భక్తి ప్రేమ స్వరూపం. నారదుడు వక్త. వ్యాసుడు శ్రోత. భక్తి స్వరూపం ప్రేమేనని జ్ఞాపకం చేసి, నారదుడు ఆ తరువాతనే భాగవత ప్రశస్తి చేశాడు. ఈ బోధను వ్యాసుడు శ్రద్ధతో విని సమాధిపొంది అందులో భాగవత కథ లెరిగి అ తరువాత భాగవతం వ్రాశాడు. ఎంత మందినో తరింప జేస్తున్నాడు.

రచన అయిం తర్వాత దానికి ప్రచారం కావాల్సి వచ్చింది. అందుకు శుకుడే తగినవాడు. ఆతడు తన కుమారుడేగాని నిర్గుణోపాసకు డతశు. భాగవతము సగుణోపాసనను వివరించేది! ఆత్మలో ఆత్మను చూచి రమించే శుకుని ఎలా అకర్షించటం! కాని, ఆత్మ రతుడైన శ్రీశుకునకు సర్వత్రా పరమాత్మే స్ఫురిస్తాడు కనుక దివ్య మంగళ విగ్రహుడైన శ్రీ కృష్ణుని చూచి పరమాత్మతో తాదాత్మ్యం కాకేం చేస్తాడు అని విచారించాడు వ్యాసుడు.

వెంటనే భాగవతంలోని, రెండు శ్లోకాలు శిష్యులకు చెప్పి వాటిని శుకునకు వినిపింపు మన్నాడు. అతడాకర్షితుడైతే మీ తండ్రి భాగవతం వ్రాశాడని చెప్పి తీసికొని రమ్మన్నాడు.

శిష్యులు ఆజ్ఞను శిరసావహించి శుకునకు శ్లోకం వినిపించారు.

బర్హాపీడం నటవర వపుః కర్ణయోః కర్ణికారం
బిభ్రద్వాసః కనక కపిశం వైజయంతీ చ మాలాం

రంధ్రాన్ వేణో రధరసుధ యాపూరయన్
గోపబృందైః
బృందారణ్యం స్వపదరధణం ప్రావిశద్గీత కీర్తిః
దశమస్కంం-అధ్యా. 21-శ్లోక

ఈ వర్ణించిన రూపం శ్రీ శుకుని మనసులో చేరి పరవశత్వం కలుగ చేసింది. ఆయన సమాధిగతుడవడానికి క్షణ మాత్రం పట్టలేదు. ఓహో ఇది సగుణమా ? నిర్గుణమా అని అతడు ఇక నాలోచింపలేదు. ఆ రూపాన్ని అనుసంధానం చేయాలనే అనుకొన్నాడు. ఐతే శ్రీకృష్ణునకు పూజలు చేసి వెన్నపెట్టాలంటే ఎలాగ ? అనుకొన్నాడు. సగుణుడైన దేవుణ్ణి దేవుడుగా తలచి తినడానికి పెట్టకపోతె అర్చన పరిపూర్తి ఎలా ? ఆ క్షణాన రెండో శ్లోకం వినిపించింది .

అహో బకోయం స్తన కాల కూటం జింఘాంస యాపా
పయదప్య సాధ్వీ

లేభేగతిం ధాత్ర్యుచితం తతూఽన్యం కం వాద
యాలుం శరణం వ్రజేమ.
దశమస్కం- 2 వ అధ్యా-శ్లో. 23.

"శ్రీకృష్ణుని చంపడానికి విషం పూసిన పాలిండ్లతో వచ్చిన పూతననే 'పూత' గా చేసి మోక్షమిచ్చాడు శ్రీకృష్ణుడు భగవంతుడుగాక ఇంకెవడలా చేయగలడు ? అంతటి దయాళువింకెవరూ లేరు" ఈ బోధతో శ్రీ శుక మహర్షి నిశ్చయానికి వచ్చాడు. మన మనసు. ఆకర్షిస్తున్న స్వామిని చేరితే చాలు. ఆయన కేలాంటి వెన్నలూ పెట్టక్కర్లేదు అనుకొన్నాడు.

వెంటనే ఆ శ్లోకాలు ఎక్కడ ఎవరు వ్రాశారో తెలిసికొని వ్యాసు నాశ్రయించడానికి బయులుదేరాడు.

శ్రీ శుకుని వైరాగ్యం వ్యాసుని మించినట్టిది. వ్యాసుడు ప్రపంచానికి చెప్పాలని భాగవతం వ్రాశాడు. శుకుడు ఎవరి కోసమో దానిని వినలేదు, తన కోసమే విన్నాడు, పరీక్షితుకు చెప్పాడు కదా అనిపిస్తుంది. శ్రీశుకుని మేధలో పుష్కలించి ఉన్న సమయంలో పరీక్షితు వైరాగ్యస్థితిలో ఉన్నవాడై తనకు చెప్పుమంటే తనలోని కథను చెప్పాడు. అందుకే ఉత్తమ వక్త, పరీక్షితు ఉత్తమ శ్రోత- అంటున్నాడు సూతుడు.

పరీక్షితు ఎందువల్ల ఉత్తమ శ్రోత అనాలి అనిపిస్తుంది. అతడు పంచ శుద్ధులు కలవాడు. పితృశుద్ధి, మాతృశుద్ధి, వంశశుద్ధి, అన్నశుద్ధి, ఆత్మశుద్ధి అనే శుద్ధులు కల్గినవాడు. ఆయన సత్కథను వినండి.

14. పరీక్షిజ్జననము

కౌరవ పాండవ సంగ్రామ లో దుర్యోధనుడు పడిపోయిం తరువాత అశ్వత్థామ వచ్చి అతడికి సంతోషం కలుగ జేస్తానని చెప్పి హఠాత్తుగా పాండవ శిబిరంలో రాత్రి వేళ జొరబడుతాడు. అక్కడున్న వీరుల నందర్నీ చంపేస్తాడు. పాండవులు మాత్రం అక్కడ లేరు. లోకమంతా ఈ పనిని గర్హించింది.

ద్రౌపది విపరీతంగా దుఃఖిస్తోంది. ఆమె ఏడుపు నాప గలిగే వాళ్ళు లేరు. అప్పుడర్జునుడంటాడు—"అలా ఏడవడం

ధర్మమా? "అని. ఎంత ఆశ్చర్యకరమైన ప్రశ్న! బిడ్డలు చస్తే విడువడం ధర్మం కాదా? కాని, అదికాదు అర్జునుని భావం. అది లోకధర్మం కావచ్చుకాని ధర్మసూత్ర అంతర్యం మాత్రం కాదని అతడి అర్థం! వీరమాత ద్రౌపది అశ్వత్థామ తన బిడ్డను చంపాడు గనుక అతడ్ని నిర్జించటం కర్తవ్య మని అతని మాట! దుఃఖసమయాల్లో కర్తవ్య మాలోచించి పనికి జొరటమే ధర్మం. అందుకేతాను వెంటనే అశ్వత్థామను చంపే యత్నం చేస్తానన్నాడు. శ్రీకృష్ణునితో సహా యుద్ధానికి వెళ్ళిపోయినాడు.

అశ్వత్థామ పారిపోయి పారిపోయి ఇక తన గుర్రాలందుకు పనికిరావని తెలిసికొన్నాడు. వెనకనుంచి మహావీరుడు అర్జునుడు శ్రీకృష్ణ సహాయుడై వస్తున్నాడు. అశ్వత్థామ వెంటనే బ్రహ్మ శిరోనామకాస్త్రం ప్రయోగించి వదిలాడు. అది భూమ్యాకాశాల్ని కలిపే కాంతితో వస్తోంది. ఏం చెయ్యాలి? పారిపోయినా ఎచ్చి కాల్చటం తథ్యం. ఆ అస్త్రం, అలాటిది. పారిపోయేవాడు నిర్వీర్యుడు. నిల్చేవాడు వీరుడు. చావడం ఎవరికైనా తప్పదేమో! నిల్చి చేసేదేమిటి? భగవద్భజనమే కర్తవ్యం! అర్జునుడు శ్రీకృష్ణునిపై సర్వమూ వదలి, "కృష్ణా! సంసారాగ్నిలో ఎలప్పుడూ మాడుతునే ఉన్నాం, ఆ అగ్నినైతే నిన్ను ప్రబోధించినప్పుడు మాయగా చూపి అణచివేస్తావు. ఇప్పుడిదేమిటీ తేజస్సు! మీదికొస్తోంది. తెలియజెప్పు" అన్నాడు.

శ్రీకృష్ణుడు "అది బ్రహ్మాస్త్రమయ్యా! దాన్ని ఉపసంహరించటం కూడ ఈ అశ్వత్థామకు చేతకాదు. ముందు

నీవు కూడ బ్రహ్మాస్త్రం వేసి దాన్ని నిరోధించు. రక్షణకు పలసిన కర్తవ్యం దొరికింది అర్జునుడికి. తానూ బ్రహ్మాస్త్రం వదిలాడు. రెండు బ్రహ్మాస్త్రాలూ ఎదుర్కొని ప్రజానాశనం చేస్తున్నాయి. వెంటనే శ్రీకృష్ణుడు ఆ రెంటినీ నీవే ఉపసంహరించు అన్నాడు. అర్జునుడలా చేశాడు. కర్తవ్యబోధ భక్తివల్ల అర్జునునకు కలిగింది. అందుకే సర్వ సందర్భాల్లోనూ భక్తి చేయు మనటం !!

"అర్జునుడు అశ్వత్థామను కట్టి తెచ్చాడు. ద్రౌపది ఎదుట బెట్టాడు. చంపేస్తానంటాడు. శ్రీకృష్ణుడు ఎంతో చమత్కారంగా ఆ పనినుంచి అర్జునుణ్ణి తప్పిస్తాడు. ఆయన బోధ కోసమే మనం భాగపతం చదువాల్సిందనిపిస్తుంటుంది. ఆయనన్నాడు :

అర్జునా ! వీడు బ్రాహ్మణుడన్న పంకతో వీణ్ణి కాపాడాల్సిన అవసరమేదీ లేదు. పసివాళ్ళనూ నిద్రించేవాళ్ళనూ అస్త్రపాటవం లేనివాళ్ళనూ రాత్రిపూట క్రూరుడై చంపాడు. వీడు బ్రాహ్మణుడేమిటి !" అంటాడు. గుణకర్మ విభాగికమైన వర్ణం ప్రధానమని బోధ. బ్రాహ్మణ జన్మమైనంత మాత్రాన చంపటం మాననక్కర్లేదంటున్నాడు. అతడు చేసిన పని బ్రాహ్మణుడు చేయదగిన పనికాదు అనేది అర్జునుడి మేధ కెక్కించి ఇప్పుడు అర్జునుడు చేయబోయే వధ కూడ అలాటిదేను అని తెలుపాలని ఆశిస్తున్నాడు. అర్జునుడు బ్రాహ్మణుడే !— క్షత్రియ జన్మమైతేనేమి గాక ! బ్రాహ్మణుడలా ప్రవర్తింపరాదని బోధ "ఈ అశ్వత్థామ ప్రాణభయం చేత పారిపోతున్న చవట ! వాణ్ణి తెచ్చాం మనం ! ఎవరెవరు

చంపబడరాని వాళ్లో జ్ఞాపకం చేసికొను అని పెద్ద జాబితా ఇస్తూ అందులో "భగ్నుడై పరచినవాని" అనేది కూడ స్పష్టంగా చెప్పాడు పరమాత్మ! అంతే.

అర్జునుడు అశ్వత్థామను చంపడం మానేశాడు. ఆ సమయంలో నేను బ్రాహ్మణబుద్ధి కలవాణ్ణి కనుక చంప[illegible] మానేస్తున్నాను అనుకోలేదు. అశ్వత్థామ బ్రాహ్మణుడే కనుక తాను చంపరాదనుకొన్నాడు. అతిశయం లేని సంస్కృతి అతనిది.

ద్రౌపది అశ్వత్థామతో అంటుంది. "గురుపుత్రా! [illegible] పనికి లక్షణం, నీవు పుత్రాకృతిలో నున్న [illegible]త్తయినా కరుణ లేకుండా చంపావా బిడ్డల్ని! [illegible] తెలిసి నీ తల్లి ఎంత దురపిల్లుతోందో [illegible]! ఇతడ్ని ప్రాణాలు పోకముందే వదిలివేయండి" అంది. ద్రౌపదిలో తల్లి ప్రేమను అశ్వత్థామ [illegible] కథ వినేవాళ్లు మాత్రం తప్పకుండా చూడాలి [illegible] ఆశయం. అన్నాడు బాబాయి ముక్కు నీరు ఎగపీలుస్తూ.

భీముడు "అయ్- చంపేస్తాను వీణ్ణి" అంటాడు. [illegible] చేతులు కలవాడై ఆ పని చేయకుండా ఆపు[illegible] పనిని ఆపుచేయడానికి ప్రత్యేక రూపం [illegible] శ్రీకృష్ణుని అలవాటు. అతడంటున్నాడు- "వేదం [illegible]- "బ్రాహ్మణ్ణి చంపరాదనీ!"- అని ఇలా [illegible] పోతన వ్రాశాడు. వేదంలో చెప్పిన యథా[illegible] మాటలు చెప్పి వాటి అర్థం ప్రస్తుతానికి వర్తింపక

పోయినా వర్తించినట్లు చెప్పటమే అ నరనమాడటం (హ్యూమన్) అని తెలియాలి.

అర్జునుడు శ్రీకృష్ణుని సంప్రదించి అశ్వత్థామ శిరోజాలు తరిగి అందులో సహజమైయున్న మణిని తీసి ధర్మరాజు కిస్తాడు. అశ్వత్థామ గబ్బు చెప వెళ్ళిపోయినాడు. దుష్కీర్తి పొందాడు. చివరకు పోతన "చంపదగిన కర్మంబు చేసినా జంపదగదు విప్రజాతి బతికి" అని వేద ధర్మాన్ని తిరిగి ప్రతి పాదిస్తాడు. వేదాన్ని ఎలా అర్థం చేసికొనాలో అలాగే దీనినీ అర్థం చేసికొనుమని బోధ. అధిపతియైనవాడు ఇక్కడ అర్జునుడు సత్త్వగుణ సంపన్నుడై యుండాలి క్రూర కర్మను చేయరాదు అని చెప్పడం.

తరువాత కొన్నాళ్ళు జరిగిపోయింది. ధర్మరాజు చని పోయినవాళ్ళకు ఉత్తర క్రియలు జరిపి భీష్ముని వద్ద ధర్మాలు నేర్చి పరిపాలనం శాంతంగా చేస్తున్నాడు. అర్జుని కోడలూ అభిమన్యుని భార్య అయిన ఉత్తర పదో నెల గర్భం ధరించి ఉన్నది. అశ్వత్థామ తాను బ్రహ్మాస్త్రం వదలినపుడు అపాం డవం చేయుందే ఆ అస్త్రం ఊరుకోదని హెచ్చరించాడు. ఆ అస్త్రం శ్రీకృష్ణుని మహిమచేత పాండవుల్ని అప్పటికి ఏమీ చేయలేకపోయింది. కాని, ఇప్పుడు ఉత్తరా గర్భంలో ఉన్న కౌరవ వంశాంకురమైన పిల్లవానిని చంపడానికి వస్తోంది.

అశ్వత్థామ అపాండవం కావాలనే అస్త్రం వదిలాడని ఉత్తరకు తెలుసు, దాన్నుంచీ రక్షిస్తానని శ్రీకృష్ణుడెప్పుడో వాగ్దానం కూడ చేశాడు. ఇప్పుడు ఉత్తర కా అస్త్ర ప్రభావం అనుభూతి అవుతున్నట్లుంది. అది ఆమె శరీరానికి కలిగిన

కాడు. మనసు మరిగిపోయినప్పటి ఘోష. భర్త మహా వీరుడుగా చచ్చిపోయినాడు. బంధువులంతా చచ్చిపోయినారు. ఈ పుట్టబోయేవాడొక్కడూ పాండవుల వంశానికి మిగలాలి. ఈ అస్త్రమయితే తన గర్భస్థ శిశువుపైకి వస్తున్నట్లు తెలుస్తున్నది ఉత్తరకు.

ఇలాంటి స్థితిలో కర్తవ్యమేమిటి? ఉత్తర శ్రీకృష్ణుని ప్రార్థించింది – "నీ పద పద్మంబులెగాని యొండెరుగ" నంటోంది. తన ఈ బాధను పోగొట్ట కలిగింది ఆయన పద పద్మాలేగాని ఇంకేవీ తనకు తెలీదుట. ఇంకేదీ కీలకం కాదుట. శ్రీకృష్ణుడీమె భక్తికి కరిగిపోయినాడు. పోతన అంటాడు—

తన సేవారతి చింతగాని పరచింతా లేశమున్ లేని స
జ్జనులం బ్రోచు తనూజులన్ మనుపు వాత్సల్యంబుతో
ద్రోణనం
దను బ్రహ్మాస్త్రము నడ్డబెట్ట బనిచెన్ దైత్యారి
సర్వారి సా
ధన నిర్వక్రము రక్షితాఖిల సుధాంధశ్చక్రమున్
జక్రమున్

చక్రాయుధానికి సుదర్శనమని పేరు. అది ఎవరిపై ప్రయోగింపబడిందో వారికి మంచి దర్శనము కలుగుతుంది. బ్రహ్మశిరోనామకాస్త్రం భౌతికంగా పూర్వమే ఉపసంహరింపబడినా దాని ప్రభావం ఇంకా ఉంది. ఆ మిగిలింది భౌతికమైన ప్రభావం కాదేమో. ఉత్తర అదేదో తనపైకి వస్తున్నట్లు చెప్పలేదు. సుదర్శన చక్రం ఉత్తర భయభ్రాంత

ఉన్నాడు. గద త్రిప్పుతున్నాడు. అస్త్ర ప్రభావాన కలిగే అగ్నిని అణగజేయడం ఆశ్చర్యంతో గమనించాడు పరీక్షిత్తు. అస్త్ర ప్రభావాన్ని అణచివేసి హఠాత్తుగా ఆ పురుషుడంతర్ధాన మయినాడు.

తరువాత శుభ సమయాన ఎప్పుడో పరీక్షిత్తు జనించాడు. బ్రాహ్మణులు వచ్చి దానములంది విష్ణువుచేత రక్షింపబడిన వాడుగనుక "విష్ణురాతు"డని అతడికి పేరు పెట్టారు.

పరీక్షిత్తు వంశ ప్రతిష్ఠ వారి ప్రవర్తి ఎలాటివో అతడి జన్మమేలాటిదో ఎఱుగటంవల్ల అతడు ఉత్తమ శ్రోత కావడం ఎలా అయిందో తెలియవచ్చు.

15. కుంతీ స్తవము

భగవంతుడు ఐహికంగానూ ఆధ్యాత్మికంగానూ ఉద్ధతి సేయగలిగినవాడు. ఆయన సుదర్శన చక్రం భౌతికంగా అస్త్రాన్ని నశింపు చేసిందంటే- గొప్పవిషయం అనడమటుంచండి. ఉత్తర మనసుకు మాయ తొలగింది ఆయనవల్ల! పరీక్షిత్తు మనసుకు మాయాప్రభావం తొలగింది ఆయన మూర్తి అగుపడిన మీదట! ఇంతటితో ఆగలేదు. పుట్టబోయే వానిమీద అనక్తి పెట్టుకొని ఎన్నో కష్టాల్ని అనుభవించిన కుంతి మనసు కోమలమై సౌమ్యమై భక్తిపూర్ణమై పోయింది ఆమె ద్వారకకు తిరోన్ముఖుడైన శ్రీకృష్ణుని స్తుతిచేస్తుంది. ఆమె స్తుతి భాగవతంలో మొదటిది! శ్రీకృష్ణుడు ద్వారకకు వెళ్లానికి ప్రయత్నిస్తున్న సమయంలో-

కుంతి స్తుతిస్తున్నది:-

ఓ మహాపురుషా! స్వామీ! ఈశ్వరా! ప్రకృతికి పరుడవై లోపలా బయటాకూడ ఆవరించి నీ వుంటూ మాకు ప్రకృతినే చూపి ఊరుకొంటున్నవాడా! అజ్ఞురాలనైన నేను నీకు నమస్కరిస్తున్నాను. నాటకం చూస్తూ నటుణ్ని ఎరుగక పాత్రలో తాదాత్మ్యం పొందుతున్న వాళ్ళె పరమహంసవైన నిన్ను చూడలేక పోతారుకదా! ఐనా ఈ క్షణాన నాకు తెలుస్తోంది, దుష్టుడైన కంసుడి బంధనలో చిరకాలమున్న దేవకిని ఎలా ముక్తినందించావో అలాగే నా బిడ్డల్నీ నన్నూ రక్షించావు! విషాన్నుంచి....

విషాన్ మహాగ్నే పురుషా దదర్శనాత్
అ సత్సభాయాం వనవాస కృచ్ఛ్రతః
మృధే మృధే నేక మహీరథాస్త్రతః
ద్రౌణ్యస్త్ర తశ్చాస్మహ రేఽ భిరక్షితాః 24

అగ్నినుంచి, అసత్సభనుంచీ వనవాస క్లేశం నుంచీ అన్నిటినుంచీ రక్షించావు. అనేక మహా రథాస్త్రాలనుంచీ రక్షించావు. చివరి కిప్పుడు ద్రౌణి అస్త్రం నుంచీ మనుమణ్ని రక్షించావు. మునిశాపం కలిగించాలని చేసిన ప్రయత్నాల్ని వమ్ముచేసి అయన్ను నీళ్ళతో తృప్తి పరచి మమల్ని రక్షించావు. ఓహో! ప్రభో! మాకు విపత్తులు వచ్చినప్పుడల్లా నిన్ను ప్రార్థించుతూ ఉంటున్నాం! అప్పుడల్లా నీవు మాకు శరణమిచ్చి జన్మ రాహిత్యమైన నీ దర్శన మిస్తున్నావయ్యా! ప్రభో ఆ విపత్తుల్ని మాకు రాకుండా చేసి నీ దర్శనాన్ని దూరం చెయ్యద్దు స్వామీ! రక్షించు.

ప్రభో! నీ ఇచ్ఛ ఏమో మాకు తెలీదు. మాతోపాటు నీవూ మనుష్యుల్లాగే రాగాన్నీ ద్వేషాన్నీ అనుకరించుతావు. ఐతే ఎవరియందూ రాగం గాని ద్వేషంగాని నిజంగా నీకు లేవుకదా! ప్రభో! నీతల్లి చిన్నప్పుడు తాడుపెట్టి "కొడతాను" "కట్టుతాను" అంటుంటే, కాటుక కళ్ళతో, నిరుపాయం వెలి గక్కే దృష్టితో, ముఖం వంచి ఏడుపుతో ఎలా నుంచున్నా వయ్యా! ఇక నన్ను భ్రమలో పడేయటానికి ఏంకేంకావాలి స్వామీ!

కొందరంటారు-దేవకీ వసుదేవులు యాచించడంచేత వారి వరం చెల్లించాలని శ్రీకృష్ణుడుగా వారికి పుట్టావని. ఇంకా కొందరు ధర్మరాజు కీర్తిని వ్యాపింపజేయటానికి యదు కులంలో పుట్టావంటారు. భూ భారమణుస్తానని బ్రహ్మకు చెప్పి అందుకోసం ఇలా పుట్టావని ఇంకా కొందరంటారు. నాకనిపిస్తోంది- ఇలా పుట్టి చేసిన పుణ్యకర్మల్ని శ్రవణం చేసి మననం చేయటానికి వీలు కల్పించి అజ్ఞానులకు ఆత్మ జ్ఞానం కలిగించటానికే అవతరించావు మహానుభావా నీవు!

శృణ్వంతి గాయంతి గృణంత్య భీక్ష్ణశః
స్మరంతి నందంతి తవేహితం జనాః
తయేవ పశ్యంత్య చిరేణ తావకం
భవప్రవాహో పరమం పదాంబుజమ్ శ్లో॥37.

ప్రజలు నీ కథలు వింటారు. పాడుతారు.... భవప్రవా హాన్ని దాటుతారు. అందుకు పుట్టావు నువ్వు.

స్వామీ! మమ్మల్ని వదలి ద్వారకకు వెళ్తానంటున్నావా! నీవువెళ్తే ఈ భూమి కూడ ఇప్పటిలా శోభించదు. ఈ జన

ప్రభో! నీ ఇచ్ఛ ఏమో మాకు తెలీదు. మాతోపాటు నీవూ మనుష్యుల్లాగే రాగాన్నీ ద్వేషాన్నీ అనుకరించుతావు. ఐతే ఎవరియందూ రాగం గాని ద్వేషంగాని నిజంగా నీకు లేవుకదా! ప్రభో! నీ తల్లి చిన్నప్పుడు తాడుపెట్టి "కొడతాను" "కట్టుతాను" అంటుంటే, కాటుక కళ్ళతో, నిరుపాయం వెలి గ్రక్కే దృష్టితో, ముఖం వంచి ఏడుపుతో ఎలా నుంచున్నా వయ్యా! ఇక నన్ను భ్రమలో పడేయటానికి కింకేం కావాలి స్వామీ!

కొందరంటారు-దేవకీ వసుదేవులు యాచించడంచేత వారి వరం చెల్లించాలని శ్రీకృష్ణుడుగా వారికి పుట్టావని. ఇంకా కొందరు ధర్మరాజు కీర్తిని వ్యాపింపజేయటానికి యదు కులంలో పుట్టావంటారు. భూ భారమణుస్తానని బ్రహ్మకు చెప్పి అందుకోసం ఇలా పుట్టావని ఇంకా కొందరంటారు. నాకనిపిస్తోంది- ఇలా పుట్టి చేసిన పుణ్యకర్మల్ని శ్రవణం చేసి మననం చేయటానికి వీలు కల్పించి అజ్ఞానులకు ఆత్మ జ్ఞానం కలిగించటానికే అవతరించావు మహానుభావా నీవు!

శృణ్వంతి గాయంతి గృణంత్య భీక్ష్ణశః
స్మరంతి నందంతి తవేహితం జనాః
తయేవ పశ్యంత్య చిరేణ తావకం
భవప్రవాహో పరమం పదాంబుజమ్ శ్లో॥37.

ప్రజలు నీ కథలు వింటారు. పాడుతారు.... భవప్రవా హాన్ని దాటుతారు. అందుకు పుట్టావు నువ్వు.

స్వామీ! మమ్మల్ని వదలి ద్వారకకు వెళ్ళాసంటున్నావా! నీవువెళ్తే ఈ భూమి కూడ ఇప్పటిలా శోభించదు. ఈ జన

దానికి మెరుగు పెట్టించాలని శ్రీకృష్ణుడు ధర్మరాజుని భీష్ముని అంపశయ్య దగ్గరకు తీసికొనిపోయి బుద్ధులు చెప్పించి, కర్తవ్యం చేయడానికి ఆయన్ని తయారు చేస్తాడు.

ఉత్తరాయణ పుణ్యకాలం వచ్చేదాకా బుద్ధికయిన ఈ బోధ జరుగుతునే ఉంది. భీష్ముడు శ్రీకృష్ణుణ్ణి ఎదురుగ పెట్టుకొని చూస్తూ పరమాత్మ నాకు దర్శన మిస్తున్నాడన్న అనుభూతి నందాడు. ఉత్తరాయణం రాగానే ఆలోచనలన్నీ మానేశాడు. 'చిత్తము మనీషాయత్తముం జేసి దృగ్జాలంబున్ హరిమోముపై బరపి తత్కారుణ్య దృష్టిన్ విశీర్ణామలీభూత శరవ్యథానిచయుడై మోదించి భీష్ముండు సంశీలం బొప్పను తించె కల్మషగజశ్రేణీహరిన్ శ్రీహరిన్' ప. 213.

బుద్ధి సరియైన దోవలో ఉండి పరమేశ్వరునితో అనుభూతి పొందటం సాధన. భీష్ముడు చేసిన స్తుతి భాగవతంలో రెండోది. ఆ స్తుతి చేసి, శ్రీకృష్ణునే హృదయాన నిలిపి శ్వాసపీల్చి వాసుదేవ బ్రహ్మంలో కలిసిపోయినాడు భీష్ముడు. ఈ కథకూడ పరీక్షితు వంశ శుద్ధిగా చెప్పిందే.

17. అవతార ప్రయోజన పరిపూర్తి

కురు వంశంలో క్రోధామాయలనే అగ్ని పుట్టింది. నర్వులూ అందులో తగలబడిపోయినారు. శ్రీకృష్ణుడు ఉత్తరా గర్భ రక్షణం చేసి వంశనాశనం కాకుండా చేశాడు.

ధర్మరాజు భీష్ముడి బోధ విన్న తరువాత 'జగత్తు స్వతంత్రం కాదనీ- కేవలం కాలాధీనమైంది మాత్రమేననీ-

జేయడానికి ఉదయించిన పరమాత్మ అంటున్నారు. ఈయ
వల్ల యదుకులం శ్లాఘితమైంది. మధురానగరం పుణ్యత
మైంది. ద్వారకావాసు లీయన చిఱునవ్వు దర్శన
ము చేస్తున్నాయనాతంటున్నారు.

ఇంకా వారంటున్నారు. "ఏతాః పరం స్త్రీత్వమపా
పేశలం నిరస్తశౌచం బత సాధు కుర్వతే". అస్వతంత్రమూ
శుచిరహితమూ అయిన స్త్రీత్వాన్ని ఆయన స్త్రీలు పవిత్రం
చేశారన్నారు. శ్రీకృష్ణుడు గోపికాస్త్రీలందరికీ మోక్షం ప్రసా
దించాడు కదా!

శ్రీకృష్ణుడు అలా వీడ్కోలు పొంది ద్వారక చేరాడు
ద్వారకావాసులంతా వచ్చి ఆయన పాదపద్మాలకు నమస్క
రించారు. "నీవే తల్లివి కృష్ణా! నీవే తండ్రివి! ప్రేమస్మిత
స్నిగ్ధమైన నీ మోహనమైన ఆననాన్ని మేం చూడగలుగు
తున్నామంటే నీవీ మాయాధిష్ఠ శరీరం పొందటంవల్ల గదా!
మా అదృష్టం పండింది!!" అన్నారు. వసుదేవాదులు ఎన్న
అంబాకీంతో వచ్చి స్వాగతమిచ్చారు!

శ్రీకృష్ణుడు బాల్యంలో సత్త్వగుణులైన గోవుల్ని
గోపికల్ని ఉద్ధరించి శుద్ధసత్త్వానికి, నిర్గుణ స్థితికి తీసికొని
పోయి జీవన్ముక్తి కలిగించాడు. జీవిత మధ్యకాలంలో
మధురావాసులకు ధర్మాఽధర్మ ప్రవర్తన తెల్పి ధర్మపరుల
చేసి ఉద్ధరణ కలిగించాడు. చివరకు కురుక్షేత్రంలో యుద్ధం
నడిపి అజ్ఞానులూ మూఢులూ అయిన వారికి కూడ తమోగుణం
వదిలించి ముక్తి నిచ్చి ఉద్ధరించాడు. అవతార ప్రయోజనం
సత్త్వరజస్తమో గుణులందరికీ సన్మార్గం చూపడమే.

ఇప్పటికి అలా అవతార ప్రయోజనం పూర్తిఅయింది. ఇక అవతార సమాప్తి చెప్తాడు. ధర్మరాజాదుల స్వర్గారోహణ కథ కూడ చెప్తాడు సూతుడు శౌనకాదులకు. ముందుగా గాంధారీ ధృతరాష్ట్రులు ఆశ్రమం మార్పుచేసి రాజ్యం వదలి వానప్రస్థులుగా వెళ్ళటం చెప్తున్నాడు.

18. ఆచరణ వేదాంతము

ఎప్పుడో కృష్ణదాయబార సమయంలో తీర్థయాత్రల కని వెళ్ళిపోయిన విదురుడు ధర్మరాజుకు మనుమడైన పరీక్షిత్తు జన్మించిం తర్వాత తిరిగి వచ్చాడు. బంధువులు ఆకర్షితులై ఆదరించి పలుకరించారు. ధర్మరాజు అయన తనకు చిన్నప్పటినుంచీ చేసిన సహాయాలన్నీ ప్రియంగా చెప్పి సంతోషపడుతాడు. ఏ ఏ దేశాలు తిరిగివచ్చారో చెప్పమనీ యాదవులు కులాసగా నున్నారా అనీ అడుగుతాడు.

విదురుడు తాను మైత్రేయుని కలిసి భక్తిభావాన్ని అనుసంధానం చేయడం సందేహ విముక్తుడు కావటం మాత్రం హృద్యంగా చెప్తాడు. భక్తి అనేది కలిగితే సందేహాలు తీరినట్లే అనేదొక మహత్తరమైన సూత్రం. ఆచరణ వేదాంతానికి బహుశ ఆధారం కూడ ననవచ్చు.

ధృతరాష్ట్రి గాంధారుల్ని కూడ విదురుడు కలిసి ముచ్చటలాడుతాడు. ఏకాంతంగా ఒక సమయాన ధృతరాష్ట్రిని కలిసి ఇలా అంటాడు: "అన్నా! మనం పెద్దవాళ్ల మయినాం. ఏ క్షణానో ప్రియమైన ప్రాణాల్నీ ధనాల్నీ,

ప్రాణాన్ని మనసుంచీ వేఱుచేసి యముడు తీసుకుపోతాడు వృద్ధతు, బోసినోరు ఆకలి లేకపోవటం, రోగం, ఫలం అన్నీ రానే వచ్చినయి. భీముడు ఇంత పిండం పడేస్తే తింటూ గడుపుతుంటే కాలం ఈడ్చుకుపోతుందెప్పుడో. అలా వీటన్నిటి నుంచీ వేరుచేసి తీసుకుపోకముందే వాటిని విడివిడిగా దర్శించ గలగాలి అదే ధీరత్వం. ఆచరణ వేదాంతమున్నూ. భగవంతుడైన విష్ణువును హృదయంలోనిలిపి ఉత్తర దిశకు అంటే భగవంతుని వైపునకు వెళ్ళిపోవాలి. అలా స్నేహం-ఈ గృహం గూర్చి తెంపుకోవటమే ఆచరణ వేదాంతం.

ధృతరాష్ట్రుడు పూర్వమే సనత్కుమారుని బోధలు విన్న దగ్గరున్నుంచీ సత్త్వగుణాన్ని నెమ్మది నెమ్మదిగా తనలో పెంచుకొన్నవాడు. భగవద్గీతను సంజయుని ద్వారా విన్న వాడు కనుక గాంధారీ సహితుడై విదురునితో కలిసి ఎవ్వరికీ చెప్పకుండా హిమాలయం వైపుకు వెళ్ళిపోతాడు. భక్తిని జ్ఞానాన్ని పెంచుకొంటున్నాడు.

తెల్లవారంగానే ధర్మరాజు పెత్తండ్రికి పాదాభివందనం చేయాలని వస్తే పెత్తండ్రీ పెత్తతల్లీ విదురుడూ కూడ అగు పళ్ళేదు. సంజయుడు వాళ్ళు తమను వదలి వెళ్ళిపోయారని దుఃఖిస్తూ చెప్పాడు. తానూ వారిని కలవాలని వెళ్ళిపోయి నాడు. ఇక ఎవరూ వారి సంగతి చెప్పేవారు లేరు.

ఆయ ననుకొన్నాడు: ఎక్కడో అడవుల్లో తాము చేయ బోయే పనిని ఇక్కడే చేయరాదా అని! వారేమి చేసినా ఇక్కడ అభ్యంతర పెట్టే వాళ్ళు లేరుగదా! అన్నాడు. దానికి సమాధానం కూడ ఆయన అన్నట్లు" అడివైతేనేం ఆ కరమైతే

శరీరాన్ని వదలివేస్తాడు. యోగాగ్ని పుట్టించి దాన్ని దహించి వేస్తాడు. గాంధారీ ఆ అగ్నిలో ప్రవేశిస్తుంది. వీళ్ళేమయినా కని సిపడితే ఏమవుతారో కూడ చెప్పాను.

దుష్టనాశనం చేయడానికి పరమాత్మే శ్రీకృష్ణుడై జన్మించి, వచ్చిన పని అయిందిగదా అని ఇక యాదవ కుల క్షయం కోసం యోచిస్తున్నాడు, ఆయన యీ భూమిమీద ఎంత కాలం ఉంటాడో మీరూ అవరకే ఉండండి. తరువాత మీ సంగతి చూసుకోండి" అని నారద తుంబురులు వెళ్ళిపోయినారు.

మళ్ళీ కొన్నాళ్ళయింది. ధర్మరాజుకు దుశ్శకునాలు తోచినయి. ప్రజల్లో అన్యాయం ప్రబలడం, గమనిస్తూ శ్రీకృష్ణుడు భౌతిక శరీరం వదలి వెళ్లాడా? అని శంకించాడు. ఏడు నెలల క్రిందట ద్వారకకు వెళ్ళిన అర్జునుడు అప్పుడే వచ్చాడు దుఃఖంతో ముఖం వ్రేలవైచుకొని వచ్చి నమస్కరిస్తాడు. ధర్మరాజు మనసులో నిశ్చయం అయింది. ఏం జరిగి ఉంటుందో! అయినా అడిగాడు "ఎందుకలా దుఃఖంలో ఉన్నావు నాయనా యాదవులూ శ్రీకృష్ణబలరాములూ కులాసాగ ఉన్నారా?" అని అర్జునుడు, "మన సారథి, మన సచివుడు మనవియ్యము మన సఖుండు మన బాంధవుడున్ మన విభుడు గురుడు దేవత మనలను దిగనాడి చనియె మనుజాధీశా!" (355) అంటాడు. "ఆయన వెళ్ళిపోయినాడు. యాదవులంతా ఎప్పుడో నశించారు. ద్వారక సముద్రంలో మునిగి పోయింది. నేను నిర్వీర్యుడనైనాను" అని వాపోయాడు. శ్రీకృష్ణుడు తనకు క్షణక్షణానా ఇచ్చిన బలం, కీర్తి, జీవనం సర్వం జ్ఞాపకం చేసికొంటున్నాడు.

ద్వారకలో ఎవరెవరిన్ని గూర్చి నీవు క్షేమ మడిగావో వారంతా మదిరను త్రాగి ఎదుటి వారెవరో తెలీక ఒకరి నొకరు కొట్టి చంపుకొన్నారు". అన్నాడు- "ఇలా జీవులు ఒకరి నొకరు చంపుకోవటం గౌరవించుకోవటం ఆయన లీల" అన్నాడు. నారదుడు ధర్మరాజుకు చెప్పిన బోధ అర్జునునకు స్ఫురిస్తోంది. "ఆ పరమాత్మ నామ కీర్తనం చేస్తూ, పిలుస్తూ ఇలా ఊరుకొని ఉండిపోవటమే గమ్యం అనిపిస్తోంది" అన్నాడు.

వాసుదేవాంఘ్ర్యనుధ్యాన పరిబృంహితరంహసా
భక్త్యా నిర్మథితా శేష కషాయ ధిషణోఽర్జునః.

'వాసుదేవుని పదపద్మాల నిరంతర ధ్యానం వల్ల పెరిగిన భక్తివల్ల సమస్త కామక్రోధాలూ అర్జునునిలో నశిం చిన వంటాడు వ్యాసమహర్షి. తాను భగవంతునినుంచి విన్న భగవద్గీతా జ్ఞానం అర్జునునకుపయోగించింది. శోకరహితుడై నాడు. ఈ స్థితికి రావడమే ఆచరణ వేదాంతం.

యుధిష్ఠిరుడు మనుమడైన పరీక్షితుకు రాజ్య పట్టాభి షేకం చేసి, సర్వాన్నీ వదలివేశాడు. నార చీరలు ధరించి, నిరాహారియై మౌనియై శిరోముండనం చేసికొని జడుడిలా ఉన్మత్తునిలా పిశాచిలా ఉత్తర దిశకు వెళ్ళిపోయాడు. తమ్ములూ ద్రౌపదీ ఆయన్ను అలాంటి మనసులతోనే అనుస రించి వెళ్ళారు.

ధర్మరాజు ఇంద్రియాలను మనసులో లయింపజేశాడు. అనగా ఇంద్రియాలు ఆయన్ను మా సంతృప్తికేదైనా చేయ

రాదా అని అడుగటల్లేదని అర్థం. మనసును ప్రాణంలో లయింప జేశాడు. అంటే మనసు అంతరింద్రియంగా క్రొత్త కోరికల నాలోచించడంలేదు. ప్రాణాన్ని అపానంలో అపానాన్ని మృత్యువులో మృత్యువును పంచభూతాల్లో లయింప జేశాడు.అంటే ప్రాణాయామంచేస్తూ నిశ్వసించి ఇక ఉచ్ఛ్వాస మానేశాడన్న మాట. ఇక "నాపంచభూతాలూ త్రిగుణాల్లోనూ త్రిగుణాలు అవిద్యలోనూ" అవిద్య జీవునిలోనూ జీవుడు పర బ్రహ్మలోనూ వరుసగా ఐక్యం అయినారు. ఇదంతా జ్ఞాన సమాధి నందటానికి మార్గం!

ఇలా సూతుడు పరీక్షితు పూర్వీకుల కథనం శౌనకాదులకు చెప్పి-అలాంటి వానికున్న మనః స్థితిని మనం సంతరించి భాగవతం వినాలి అన్నాడు. అలా వింటేనే ఆచరణ వేదాంతం కలుగుతుంది. లేకపోతే శుష్క వేదాంత శ్రవణమే అది!!

19. పరీక్షితు కథ

పరీక్షితు సద్గుణ సంపన్నుడై భూమిని పరిపాలించాడు. ఆయనకు జనమేజయాది నల్గురు పుత్రులున్నారు. ధర్మదేవత ఒక వృషభ రూపంలో ఆయన రాజ్యంలో తిరుగాడేది భూమి గో రూపంలో ఉండి ధర్మానికి సన్నిహితమై ఉండేది. ఒకసారి పరీక్షితు ఒకానొక రూపంలో కలి ఆ గోవునూ ఆ వృషభాన్నీ కాలితో తన్నడం చూశాడు. వెంటనే అతడ్ని శిక్షించాడు. కలి భయపడి ఆయన్ను శరణు వేడుతాడు. అర్జునుడి శరణాగత రక్షకత్వం తలచి పరీక్షితు కలికి శరణిచ్చాడు. దేశ బహిష్కారం చేస్తానన్నాడు. అప్పుడుక లి

"ప్రభూ! సర్వత్ర నీవే నాకు దర్శనమిస్తున్నావు నేనెక్కడికిపోను?" అనడంచేత అతడికి నాల్గు స్థానాలు మాత్రం చెప్పి ఆ చోట్ల ఉండుమన్నాడు. అవేమిటంటే ద్యూతమాడే చోటు, మద్యం త్రాగే చోటు, స్త్రీ పురుషులు సంగమించే చోటు, హింస చేసేచోట్లు. ఇవన్నీ గాక ఇంకో ఏర్పాటు కూడ చేయాల్సిందని కలి కోరడంచేత పై వాటితోపాటు పరీక్షిత్తు సువర్ణంలోనూ నీవు ఉండటానికి అవకాశముంటుందిగాక అని అనుగ్రహించాడు

అలా అవకాశాన్ని పొందిన కలి తన ప్రభావాన్ని పరీక్షిత్తు పాలించినన్నాళ్ళు ప్రజ్వలింప చేయలేదు. అణగి ఉన్నాడు. అర్థాత్తు ఆ తర్వాత స్వార్థం, కపటం, మోసం పెరిగినయి. అందుకు కారణం మతేనని సూచన. అంతకు పూర్వం లేక కలి ఏమయిపోయినాడని శంక. అంతకు పూర్వం శ్రీకృష్ణుడు మానవ స్వరూపంతో భూమిపై నుండి సత్త్వగుణులకు శుద్ధసత్త్వాన్ని కలిగించి రాజసులను ధర్మాత్ములుగా చేసి అజ్ఞాన పూర్ణులైన రాజకీయులకు శిక్షగా నాశం కలిగించే వాడు గనుక కలి విజృంభించలేదు. అందుచే విష్ణ్వంశతో రాజుండి, దండ శాసనుడై విజృంభించే కపటాన్ని కోరికలనూ ఖండిస్తూ ఉండాలి. పరీక్షిత్తు దీనిని నిర్వహించాడు.

ఈ కలి, ఏ కుటుంబంలో భగవంతుని కీర్తిస్తుంటారో అక్కడ ఉండడని నమ్మకం! భగవంతుని పేరుతో దుర్మార్గం చేసే వారెవరో నిజంగా భగవంతుని కీర్తించేవారెవరో తెలియని స్థితికి ప్రపంచం ఇప్పుడు ఎక్కిందంటే-మరి-అది కూడ ఆ కలి ప్రభావమే సనాలి కదా అనిపిస్తుంది! అందుకే అందరకూ ఈ కలి బాధాకరుడై చింతలు కలుగజేస్తున్నాడు.

కలి, కాముడే!- కోరిక! కోరికలు వదిలెయ్యాలని మతం చెప్పినా బుద్ధుడు చెప్పినా "కోరికలు వదలా"లనే కోరిక ఉందిగదా అనే భావం చెప్పి కామునే ఆరాధించటం ప్రజలకు అలవాటయిపోయింది. అందుకే హిందూ ధర్మంలో కామాన్ని ఒక "పరిమితిలో" ఉంచి వేయుమంటారు. ఐతే పరమాత్మను చేరాలనే కోరికను మాత్రం అన్ని కోరికల కంటే ఎక్కువైనదిగా చేయుమన్నారనేది మరువరాదు.

పరీక్షితుకు కూడ అభిమానం కారణంగా ముని మెడలో చచ్చిన పాముని వేసి వెళ్ళిపోవటం కలిగింది. తాను చాల దాహంతో బాధపడుతూ వెళ్ళి మౌనియైన మునిని తీర్థమర్థించాడు. మౌని సమాధిలో ఉన్నాడు. ఆ అభ్యర్థనను వినలేదు. తాను కలిని నిర్జించిన మహారాజు. తనను పలిపించుకొనక ఈ ముని తన్ను అవమానించినట్లేనని భావించాడు పరీక్షితు. అందుకని ఆ చచ్చిన పామును మెడపై విసరి వెళ్ళిపోయినాడు. ఆ ముని శమీకుడు. అతని కొడుకు శృంగి.

శృంగికి ఎవరో చెప్పారు- "మీ తండ్రి మెడలో రాజు మృత సర్పాన్ని వేశాడని. వెంటనే శృంగి పరీక్షితును శపించాడు. ఆ క్షణంనుంచీ "ఏడు రోజుల్లో తక్షక విషాగ్ని వల్ల పరీక్షితు చస్తాడుగాక" అని! తీరా ఇంటికి వచ్చి తండ్రి మెడలో ఆ పాము శరీరం చూచి గోలపెట్టి ఏడ్చాడు శృంగి. ఆ ఏడ్పుకు శమీకుడు సమాధి వదలి లేచి సంగతులు తెలిసి కొంటాడు.

"అయ్యో సత్పురుషుడైన రాజును శపించి ఎంత పాపం చేశావు నాయనా! అని. రాజుకు ఆ సంగతిని కబురంపజేసి ముక్తి మార్గం అనుసరించాల్సిం"దని చెప్పి పంపుమంటాడు.

పరీక్షన్మహారాజుకు తాను ఇంటికి వెళ్ళంగానే తన పొరపాటు తనకు తెలిసింది. కిరీటం తలనుంచి తీయంగానే మనసు మారింది. అభిమానంవల్ల తాను మహాత్ముడైనవానికి అవజ్ఞ చేసినందుకు దుఃఖపడ్డాడు. అంతలోనే శాపం సంగతి కూడ తెలిసింది. "మంచిపనైంది" అనుకొని, ఏడు రోజుల్లో చనిపోతానని తెలిస్తే మనిషి చేయాల్సిన ప్రయత్నమేదో దానికై వెతికాడు. అప్పుడు వేదాంతం చదివి, విని, పరమేశ్వరునిలో ఐక్యం కావడమా? భక్తి చేయడమా? నా కర్మ అని దుఃఖిస్తూ ఉండి పోవడమా ఏది చేయాలి. భగవత్కథలను వింటే అది సులభము. వేదాంతం నేర్చుకుని దాని పర్యవసానం, పరమేశ్వరునిపై భక్తి పెంపొందించుకొని వానితో ఐక్యం కావడమె. కర్మ మార్గం అనుసరించితే అనాసక్తితో చేస్తూ ఉంటాడు గనుక ఆగామి కర్మ వృద్ధి పొందదుగాక. సంచిత కర్మ ఎప్పటికి తీరేది! అందుచేత కర్మజ్ఞాన మార్గాల కంటె భక్తి మార్గమే త్వరలో అదనుకు వస్తుందని ఋషులు అంటారు అని తలచాడు:

భక్తి అంటే చక్క భజనలు-విగ్రహాన్ని పూజ చేసి ఊరుకోవడంకాదు. కొబ్బరి కాయలు కొట్టడమూ కాదు. అంత దృష్టితో తనలోనున్న భగవంతుడే ఆ విగ్రహంలో ఆ చక్కలలో ఆ నాట్యంలో - ఆమాటకొస్తే-సర్వత్ర - ఉన్నాడని తెలిసి అంత భావనా పటిమతో భగవంతునియందు తాదాత్మ్యం పొందాలి. ఈ స్థితులను గూర్చిన కథలే శ్రీ కృష్ణభగవానుని కథలు. అవి భాగవతంలో కూర్చబడి ఉన్నాయి. వాటిని విని పించి ఏడు రోజులలో పరీక్షిత్తుకు శ్రీ శుకులవారు మోక్షం ఇప్పించాడు. అదే భాగవత పురాణం.

ఇలా శౌనకాది మునులకు సూత మహర్షి చెప్పనారంభించాడు.

20 పరీక్షిత్తు ప్రాయోపవేశం

పరీక్షిత్తు తల్లి గర్భంలోనున్న సమయం నుంచీ భగవద్భక్తుడు. ప్రథమ స్కంధ మంతటిలోనూ పరీక్షిత్తు శుద్ధమైన మనస్సును ఎలా సంతరించి పెట్టుకున్నాడో వర్ణించాడు వ్యాస మహర్షి. శ్రోతకు కావలసిన సర్వ శుభలక్షణాలూ పరీక్షిత్తుకు ఎలా ఉన్నాయో విశదీకరించాడు. తాతల దగ్గర్నుంచీ వంశస్థులంతా భగవద్భక్తులే. పంచవిధమైనశుద్ధులు ఆయనకు అలా కలిగినయి.

శృంగి శాపం విని తాను తిరిగి శాపం పెట్టలేదు. అతడు భక్తితో మనో వికారాలను నియంత్రించుకొని ఉన్నవాడు. కామాదుల్ని గెల్చాడు. తక్షక విషం కారణంగా తాను ఏడు రోజుల తరువాత చనిపోవడం నిశ్చయమని తెలిసి ఉన్నాడు. ఫలాని సమయాన చావడం ఖాయం అని మనకయినా తెలిస్తే ఏంచేస్తాం? బ్రతికే ఈ కొద్ది రోజుల్లో క్రొత్త వ్యావహారికాలేవీ ఇక పెట్టుకోము. చేసిన వ్యవహారాలేవో అవి అయిపోయినయి- తానే చేశాననుకొన్నా - ఇంకెవళ్ళో ఇలా చేశారనుకొన్నా-లేదు-భగవంతుడే ఇలా చేశాడనుకొన్నాసరే! ఇక ఇప్పుడేం చేయాలి అని ఆలోచించి సుఖాన్ని సంతరించుకోవాలని చూస్తాము. ఐతే శరీరం మేలుకాదు చూచేది. అది నశించేదిగదా. రాబోయే స్థితి విషయం! అదేలాటిది? కర్మ ప్రకారం కలిగేదంటారు. కర్మను మానవుడు అధిగమింపలే

ఉంటారు. తనకై తన శక్తితో అధిగమించలేదు. భగవంతుడి సహాయం పొందితే కర్మను దాటవచ్చు!! ఎలాగంటే చని పోయి ఏ లోకంలోనో తమ కర్మఫలం అనుభవించేవాళ్ళను దేవకీదేవికి పుట్టిన మొదటి ఆర్గురు కుమారుల్ని భగవంతుడైన శ్రీకృష్ణుడు తెచ్చి తల్లికిచూపి కొంత కాలమైన తరువాత వాళ్ళకు మోక్షమిచ్చాడు కూడా. ఇక పాత కర్మఫలం అనుభ వించడానికి నీలోకం రారుసుమా" అని బలిచక్రవర్తికి చెప్పి మరీ పాతాళ లోకంనుంచీ వారిని తెచ్చాడు. వారికర్మను హరింపు చేశాడు. అందుకని భగవంతుడు చేయజాలనిది లేదు.

అందుకని పరీక్షిత్తు ఏడు రోజుల్లో చనిపోవలసి ఉందనే నిశ్చయం ఎరిగినవాడై ఐహిక వ్యవహారాలు వదలి ఆస్తులు వదలి రాజ్యం వదలి బంధువుల్ని వదలి - స్వర్గం పోవాలని అప్సరసలను చూడాలని పెట్టుకోకుండా - గంగాజల గర్భం లోకి పోయి అక్కడ నిల్చాడు. అక్కడ ఏర్పాటు చేసికొని ప్రాయోపవేశంచేశాడు.

చిత్తము గోవిందపదా
యత్తము గావించి మౌనియై తనలో నే
తత్తరము లేక భూవర
సత్తముడు వసించె ముక్తసంగత్వమునన్.

(ప్ర.స్క.497)

ఇది సత్పురుషుల లక్షణం. ఈ సత్పురుషుని కలవడా నికి ఎందరో సత్పురుషులు వస్తారు. గురువు-కావాలి-కావాలి

అనుకొంటాం పురాణాలు చదివీ వినీని. గురువు సత్పురుషుడే. సత్పురుషుడు సత్పురుషుల్నే కలుస్తాడు గాని స్వార్థమయుని కలువడు. పరీక్షిత్తు సత్పురుషుడైన తరువాతనే ఆయన్ను కలువడానికి మహాఋషులు సత్పురుషులైనవారు వచ్చారు. అతడు సత్పురుషుడు కాకముందు శుకుడు రాలేదు. దేవుడు-దేవాలయం-నేను-నాకు ప్రసాదం - అనే భక్తి మాత్రాన సత్పురుషులు రారు మన వద్దకు, పరీక్షిత్తు దగ్గరకు బ్రహ్మర్షులు వచ్చారు. నారదాదులు వచ్చారు.

అప్పుడు వారిని పరీక్షిత్తు అడిగాడు-నేనేమి చేసినట్లయితే నా ప్రయాణంలో ముక్తిని పొందగలుగుతా సియేడు రోజుల్లో-నన్నాడు. భీకరమైన సంసార వ్యాకులతచేత ఎలా దేహంవదలాలా అనే నేను ఆలపిస్తున్న సమయంలో ఈ తక్షక విషానలం వచ్చి నన్ను కడతేర్చుతుందనేది ఆనందమైన విషయం. నేను అహంకారం కలిగి ఉన్న కారణాన భగవంతుడీ శాపంతో నాకు సంగాన్ని వదలింప జేశాడు. అందుచేత-

'హరి చింతా రతియున్ హరిప్రణుతి భాషా కర్ణనాసక్తియున్
హరి పాదాంబుజ సేవగల్గుటను మీరర్థిం బ్రసాదింపరే!'
(501)

అంటాడు. మీరంతా భక్తి కీర్తనలు పాడండి. నా కల్యాణంకోసం కీర్తనలు చేయండి నేను మోక్షానికి వెళ్ళిపోతాను. అంటాడు.

జనమేజయుని రప్పించి వానికి రాజ్యాభిషేకం చేశాడు-తాను ప్రాయోపవిష్టుడైనాడు. ఆకసంలో దేవతలుండి ఈయన ప్రవర్తన చూచి విస్తుపోయినారు. ఉన్న సంపదల్ని వదలి

వేయడం వారికి ఆశ్చర్యమైన విషయం. అక్కడున్న మహర్షులంటారు పరీక్షితుతో. "రాజా నీవు గొప్పవాడవనాలి. నీ తాతలు విష్ణు పార్శ్వన ఉండాలనే కామంతో రాజ్యాలను వదలివేశారు. నీవు అంతకంటె గొప్పవాడివి!" అని. అప్పుడు పరీక్షితు వారిని అర్థిస్తాడు.—

ఏడు దినంబుల ముక్తిం
గూడగనేర్చితివచ్చు గురు సంసార
క్రీడన మేక్రియ నెడతెగు
జూడుడు మా తండ్రులార శ్రుతి వచనములన్ (513)

ఆక్షణాన శుకమహర్షి అక్కడకు ప్రవేశించాడు. ఆయన శుద్ధ సత్వం చేరి పరమ భక్తిలో ఉన్నవాడు—

ప్రతినిమేషము బర బ్రహ్మంబు నీక్షించి
మఱిజూక్కి వెలుపల మరచువాడు
కమలంబుమీది భృంగములకైవడి మోము
పై నెరసిన కేశపటలివాడు
సంగికాదని వెంట జాటు భూతములునాఁ
బాలురహాస శబ్దములవాడు
మహితపద జానుజంఘోరు మధ్యహస్త
బాహువక్షోగళానన ఫాలకర్ణ
నాసికాగండ హసక నయనయుగళు
డైన యవధూతమూర్తి వాడరుగుదెంచె.

ఆ మహానుభావుడి గౌరవానికై అందరు మునులూ లేచి ఆహ్వానించారు. తాము పరీక్షితు అభ్యర్థనకు తగినట్లు సమాధానం చెప్పడానికి చాలాగా మనసులో పెనుగులాడుతున్నారు.

ఈ మహానుభావుడు రావటం పెద్ద సుఖమిస్తుంది. ఆ మునికి, ప్రశ్నకు సమాధానం చెప్పగలవాడని వారికి తెలిసింది.

పరీక్షిత్తు ఎదురువెళ్ళి నమస్కరించి [illegible] అడుగుతాడు—

"....ఎల్లి దేహంబు వర్జించు దేహధారి
కేమి చింతించిన నేమి జపించిన
నేమి గావించిన నేమి వినిన
నేమి సేవించిన నెన్నడు సంసార
పద్ధతి వాసిన పదవి కలుగు" — అని చెప్పమంటాడు.

ఈ ప్రశ్నతో భాగవత పురాణ ప్రథమ స్కంధం పూర్తి అయింది. ఈ స్కంధంలో అధికారి శీలం వర్ణించారు. శుకమహర్షి వక్తగా పరీక్షిత్తు శ్రోతగా ఎలా ఎలా కలిగిందో చెప్పడం వ్యాసమహర్షి సాధించాడు, వక్తశ్రోతలు అలా ఉండాలని బోధ.

ద్వితీయ స్కంధం నుంచీ- శుకుడు చెప్పిన జ్ఞానభక్తి విషయం ఉంటుంది.

ఇది ప్రథమ స్కంధం.

ద్వితీయ స్కంధము

21. మరణోన్ముఖుని కర్తవ్యం

కథల బాబాయి పిల్లలకు చెప్తున్నాడు :

శుకమహర్షి పరీక్షిత్తుకు చెప్పిన సమాధానం ఈ స్కంధం నుంచే మొదలు. ప్రథమ స్కంధంలో పరీక్షిత్తు ప్రశ్న, ఆయన వంశశుద్ధి మొదలైన విషయాలు మాత్రమే ఉన్నాయి. మరణం త్వరలో వస్తున్నదని వేగి కర్మశుద్ధి కోసం ప్రయత్నం చేస్తున్నాడా రాజు. కర్మ కేవలం శరీర కర్మ మాత్రమే కాదు. ప్రతి కర్మలోనూ మనసు చేరి వుంటుంది. అది ఏలాటి విధంగా చేరి ఉన్నదో దానిని బట్టి కర్మశుద్ధి ఆధారపడి ఉంటుంది. అందుకనే ఏ కర్మ చేయటం వల్ల సక్రమమైన స్థితికి పోగల్గవచ్చు" అని అడిగాడు. కర్మశుద్ధి కోసం ఆయన ఆర్తి!

శ్రీశుకుడు అంటాడు— "లోకహితమైన ప్రశ్న నడిగావయ్యా రాజా! లోకులలో ఎంతో మందికి ఈ ప్రశ్న తోచదు. అసలు ఆ శంకయే రాదు. తమ కుటుంబం— పోషణ— సంపాదన— రాగం— ద్వేషంతో కాలం సరిపోతూ ఉంటుంది. అవి అన్నీ నిజానికి మిథ్యలే అయినా అక్కడే ఉంటుంది వారి మనసు. నీ ప్రశ్నకు సమాధానం చెప్తాను. "తస్మాద్ భారత! సర్వాత్మా భగవాన్ హరి రీశ్వరః— శ్రోతవ్యః— కీర్తితవ్యశ్చ స్మర్తవ్యశ్చేచ్ఛతాఽభవన్" శ్రవణం మననం అభవుడైన ఆ భగవానుని కీర్తించటం— ఇదే చేయదగిన కర్మ! జన్మాంతరంలో నారాయణ స్మృతిని కలిగించుకోవడమే చేయదగిన

కర్మ! ఋషులు యజ్ఞాదుల్ని చేసి మనశ్శుద్ధి కలిగినప్పుడు ఆ పరమాత్మే శరణ్యమని ఎరిగి, ఈ విధుల్ని నిషేధాల్ని కూడ వదిలేసి హరిగుణాలనే ఎల్లప్పుడూ తలుస్తూ భజిస్తూ తరిం రాలను వదిలేస్తారు. సర్వ యజ్ఞాలనూ పర్యవసానం దైవ భక్తే. అదె నీవు చేయాల్సింది!

భక్తి చేయడమనే కర్మను నేను నీ చేత చేయిస్తాను. మా నాయనగారు భాగవత పురాణం రచించారు. నేను నిర్గుణ భక్తుడనే. ఐనా ఆయన చెప్పిన సగుణభక్తి నాకేలాటి అవధిగా గాని అవుపించలేదు- అందువల్లనూ, ఆ భగవానునిలో సత్త్వ రమె మనసు లగ్నం అయేటట్లు భాగవత రచనచేయటం వల్లనూ నేను దానిని ఆశ్రయించి అధ్యయనం చేశాను. నీవు మరణభయంచేత సర్వమూ వదలి ఈ దోవకు వచ్చావు గనుక- నీ మనసు కూడ అతడియందు పూర్తిగా లగ్నం అవు తుంది. సందేహంలేదు. భగవంతుని అనుగ్రహం నీపై ఉంది భక్తిలేని వారికి అలా మనసు లగ్నం కాదు. శ్రేష్ఠపదం దొరికినట్లే దొరికి వ్యథ పెట్టుతుంది. భగవంతుని అనుగ్రహం కలిగిన క్షణాన రక్షణ అందుతుంది. కాని, వారికి ఏ క్షణాన మనసు భగవంతుని యందు లగ్నమయినా చాలు! సత్ఫలం అందుతుంది.

ఖట్వాంగుడనే రాజర్షి ఉండేవాడు. ఆయన రాక్షసుల్ని జయించి దేవతలకు సహాయంచేసి వారిని సంతోషపెట్టాడు. వారు ఆయన్ను ప్రశంసించి, నీకేంకావాలో కోరుకో మంటారు. ఖట్వాంగుడు "నా జీవితకాలమెంత అది చెప్పండి" అన్నాడు. వారు అది తెలిసికొని 'అది చాల స్వల్ప

మాత్రమే' నన్నారు. ఖట్వాంగుడింకేమీ వద్దని స్వర్గంనుంచి భూమికి దిగి వచ్చేశాడు క్షణాల్లో. సర్వాన్నీ వదలివేశాడు. శ్రీకృష్ణ భక్తి నొక్కదాన్నే మనసులోకి గ్రహించాడు. ఆ పరమాత్ముని చేరాడు." కోరికలు భోగాయతనమైన శరీరం ఉన్నంతకాలానికేకదా పరిమిత మయేదిఅని అతడుతెలిసికొన్నా డనేది బోధ.

పరీక్షిన్మహారాజా ! నీకు ఏడు రోజుల సమయమున్నది! ఈ లోగానే నీవు ఆయన్ను గ్రహించి ముక్తిని పొందవయ్యా! నీవు చేయవలసిన కర్మ అదే. కర్మశుద్ధి అప్పటికి అవుతుంది!" అన్నాడు.

నీకే కాదు- లోకులకు కూడ మార్గం ఇదే! మరణం ఆసన్నమవుతోందనిపించినపుడు చావు అంటే భయం వదలి వేయాలి. దేహంమీదనూ దేహసంబంధులైన భార్యాపుత్రాదుల మీదనూ సక్తి వదిలివేయాలి. ఇల్లూ వదిలేయాలి. అనగా దానితోగల సంబంధం వదలాలి ముందు. గంగా స్నానం చేయాలి. అంటే పవిత్రుడై అని అర్థం- ఏకాంతంగా కూర్చొని పరబ్రహ్మ ప్రకాశ రూపమైన- నశింపులేని- 'ఓం' కారాన్ని ధ్యానించాలి. ఆ ఓంను మనసుతో వింటూ ఉండడమే ధ్యానం. ఆ ధ్యానంలో కూడ మనసు- ఆ ఓం చుట్టూరానే అవుగాక- తిరుగుతూ ఉంటుంది. దాన్ని కూడ జయించి బంధించాలి. ఈ బంధించేది ఎవరూ అనద్దు. అదీ మనసులో భాగమైన ధృతే! బుద్ధి సారధి. మనసు పగ్గం. ఇంద్రియాలు గుఱ్ఱాలు, విషయాలమీదకు పోకుండా బుద్ధి మనసును లాగి పట్టాలి. అప్పుడు కేవలం 'ఓం' కారం వింటూ సమాధి చేర

గలుగుతుంది. వినడం చేతగాని వాళ్లు సుందరమైన అంటే తనకిష్టమయిన రూపంలో భగవంతుని చూస్తూ సమాధి చేర వచ్చు.

అలా చేరేవరకూ ధ్యానం చేస్తూనే ఉండాలి- భక్తికి మనసు మళ్లేవరకూ యజ్ఞయాగాదులు చేస్తూనే ఉండినట్లుగా ధ్యానం కొనసాగేవరకూ ఆసన ప్రాణాయామాలు సమభ్యసూనే ఉండాలి. ధ్యానానికి- మనసు నిలిస్తే ఇక ఆసనాదులం పట్టుల్ని పట్టుక్కూర్చొని బానిస కానక్కర్లేదు.

మనకు ఐదు జ్ఞానేంద్రియాలున్నాయి, వీటి ద్వారా ఎలా ఆ భగవానుని హృదయంలోకి తీసికొన్నట్లు అనుభూతి చెంద గలిగితే అలా చేయాలి. ఎలా ఆ శ్రీకృష్ణునియందు తన మనసు లగ్నమవుతుందో అలా చేయచ్చు. ఆ భగవానుడైన వాని -నెలాంటి రూపంలో చూడాలి అనిపిస్తుంది. అయనది విరాట్ స్వరూపంగా చూడాలి. 'ఓం' యొక్క అర్థం అదే.

భగవంతుడికి రూపమా! అని ఆశ్చర్యపోవద్దు. ఈ ప్రపంచమంతా విరాట్ రూపమే. ఇదే భగవంతుడని చూస్తే అది పరమ సత్య విషయం. అది సగుణమా నిర్గుణమా అని మథనపడకు. నిర్గుణము కనుకనే అది సర్వమయుడైన భగ వంతుడు. నీకు అవుపడేది విరాట్ అయిన ఈ ప్రపంచమే భగవంతుడని తెలిసిన క్షణాన, సగుణానికీ నిర్గుణానికీ తేడా ఏమీ లేదు రాజా!" అన్నాడు శుకుడు.

22. విరాట్ స్వరూపం

విరాట్ అనటంలో భావం చెప్తాను వినుమన్నాడు

శ్రీశుకుడు. అతల, వితల, సుతల, రసాతల, తలాతల మహాతల పాతాళ లోకాలు ఆ పరమాత్మకు,- ఆ విరాట్ కు-అధోభాగం! నభస్థలం ఆకాశం! ఉరస్థలం నక్షత్రలోకం. ఆయన కంఠం మహర్లోకం. వదనం జనర్లోకం. లలాటం తపోలోకం- శీర్షం సత్యలోకం. ఇంద్రులు ఆయనకు బాహువులు. చేతులు దేవతలు. చెవులు దిక్కులు, ముక్కులు అశ్వనీదేవతలు. ముఖం అగ్ని.

ఈ నదీ నదాల్లో రసం ఆయన జిహ్వ. శిరసుపై ఛందస్సులున్నాయి. దంష్ట్రలూ హాసం దురంతమాయా సర్గం. అధర్మం ధర్మం అన్నీ ఈయనలో భాగాలే. అలా ఈ కన్పడే ప్రపంచం అయనే! ఆయన శ్వాస, వాయువు! గమనమే కాలం! కర్మమే గుణ ప్రవాహం! కేశాలు మేఘాలు! ఆయన వస్త్రాలు సంధ్యాకాలం! మనసే చంద్రుడు! మనం కలలో ఎన్నో ఊహించటం ద్వారా ఎలా సృష్టిస్తామో అలా ఆయన అందర్నీ సృష్టించి అనుభవిస్తాడు. మననును స్వప్నం ఎలా బంధించదో అలాగే ఈ సృష్టి ఆయన్ను బంధించదు. అందుకే ఆయన సత్యుడు ఆనంద రూపుడూను.

ఈ ఆకారం ఆయన రూపం అవటంలో ఆయన శరీర రూపం అని తెలియడం అవసరం. అది వేరు ఆయన వేరూ అన్న క్షణాన అదే ప్రపంచం! విరాట్ కాదు. మన స్వార్థ చింతలన్నీ చెప్పి ఆయన్ను పరిపూర్తి చేయుమని అర్థిస్తాం! ఆయన ఈ ప్రపంచం అనే తన శరీరం నుంచి మనకు వాటిని ప్రసాదిస్తాడు. ఆ కోరిన కోరిక పొందిన క్షణాన మనం- నేనే ఈ ప్రపంచంలో దాన్ని సాధించా"ననటంలో బురద

లోకి జారుతుంటాము. నిజాని కది ఆ విరాట్ వరం! ఆ భగవంతుడైన వానికి తన బుద్ధిని, మనసును, చేతనూ వేరుగా చేసి వాటికి ప్రత్యేక ప్రతిపత్తి నిచ్చి ప్రవర్తించటం తప్పు అనేది మతిలో ఉంచుకోవాలి. అది కొంచెం తెలియంగానే– "నేను తెలిసికొన్నా" నంటాడు చదువరి! అదీ తప్పే. ఆలోచనా శక్తికే అధ్యక్షుడు ఆ విరాట్! వానికిగాను భక్తి చేయుడంతప్ప ఇంకే భావమైనా తప్పేనని బోధ! కర్తృత్వం భోక్తృత్వం వదలడానికి ఈ విరాడ్విగ్రహ ప్రపంచభావనం ఒక దోవ! అది విగ్రహం కదా అని విలపించకు! అలా అన్న క్షణాన విరాట్ భావం విడిచి తప్పిపోతావు.

ఒక శంక రావడం కద్దు. "భక్తి" అంటే స్వామీ నాకు ధర్మార్థ కామ మోక్ష ఫల పురుషార్థాలీయుమనడం కదా వేదంలో చెప్పేది! అది నిర్మలమైన భక్తి అవుతుందా? అని. ఇలా తను చేయాల్సిన కర్తవ్యాన్ని గూర్చే తర్జన భర్జనం చేయటం బుద్ధికి ఒక మ్యానియా (mania) ఐనా సందేహాలు వదిలించుకోవటం అవసరమే. వేదం, శుభం పొందటానికి గాను మంచి పనులు చేయుమని చెప్పిన ధర్మం, మంచి పనులంటే యజ్ఞదాన తపోధర్మాలు. అవి ఎల్లప్పుడూ సర్వులూ చేయాల్సిందే శుభంకోసం! కాని శుభా శుభాలు వస్తూ ఉంటయి పోతూ ఉంటయి. శుభాలుకోరుతూనైనా నరే ఈ మంచి పనులు చేయటం మూఢ విధం! అంటే మంచి పనులు మంచివి కనుక చేయడం కలుగుతుంది– ఫలంకోసంగాక ఐహికం వదలి, ఆముష్మికం చేసిన వారవుతారు వారు. వారు జ్ఞానులు. దేహానికెంతవరకు కావాలో అంతవరకే వారికి ప్రసాదం

చాలు. ఆ పైన వారు కోరరు. అందువల్ల వారి అవిద్య వారి నుంచి తొలగిపోతుంది- కాంతి వస్తున్న కొద్దీ చీకటి దూరం వెళ్ళిపోతున్నట్లు!

23. ధ్యాన సంరంభం

ధ్యానమెలా చేయాలి? మనో నేత్రానికి ఈ పధ్నాలుగు ప్రపంచాల ఆకారం అందుతుందా? నేత్రానికి కాదు అంద వలసింది- గ్రహింపునకు అందాలి. ఎవరికివారు తమ హృద యాంతరాళాల్లో ఒక ప్రాదేశ మాత్రుడైన దివ్య విరాడ్దేహుని స్మరించాలి. నాల్గు చేతులవాడు-మన్మథుని అందానికి వేయి రెట్లు అందమైనవాడు, చంద్ర మండల ప్రకాశాన్ని కలిగిన ముఖంవాడు, కిరీటం కుండలాలూ ధరించినవాడు - శ్రీవత్స లక్షణుడు-వనమాలి-అలాంటివాణ్ణి అనుసంధానించాలి.

ప్రపంచమే విరాటయినపు డీరూపం ఎక్కడుంది అనద్దు. నీ భావనా పటిమ నీ వెరుగవు. ఇవన్నీ ఉన్నాయని యోచింపగలవు. ఎంతో సుందరుడంటే- ఎంత? అంటే- ఇక భావన ఎలా నిలుస్తుంది? నీకత్యంత ప్రియాన్ని పుట్టించే మాత్రపు సుందరతను భావన చెయ్యి. పరిపూర్ణ భక్తియోగం నిశ్చలమై లభ్యమవుతుంది, కాని తర్కం చేస్తే భావన చెదరు తుంది. భక్తి తప్పిపోతుంది ఫలితం ఉండదు.

అంతరంగంలో రెండున్నాయి-బుద్ధి అనీ మనసు అనీ. బుద్ధి చెప్పిన దానిలో మనసులయించాలి. బుద్ధి ఏం చెప్పాలీ అన్నప్పుడు ఆ భగవంతుని సంగతులు చెప్పాలి. క్షేత్రజ్ఞుడే నీ యందున్న భగవంతుడు ఇప్పుడతడు విరాడ్రూపంలోనూ,

ఇంకో క్షణం తరువాత ప్రసన్న వక్త్రాదులతో శ్రీ కృష్ణ రూపంలోనూ అగుపడుతూ ఉన్నవాడే. ఆయన చిరునవ్వులో అన్నీ లీనమై పోవాలి. కేవలం ఆయన సౌహార్ద్రతే లవ్వనను పడేదేదీ ఉండదు.

అది శుద్ధ సత్త్వం! అదే బ్రహ్మం!! అస్థితిలో కాలం లేదు- దేవతలు లేరు. గుణాలు లేవు. అహంకార మహా తత్త్వాలూ పనిచేయవు. ఇది కాదు ఇదికాదు న-యితి న-యితి అని ఎరిగిన స్థితి. ఇదే వైష్ణవ పదం. అదే విష్ణువు.

విరాట్, ప్రసన్న వదనరూపం, శుద్ధ సత్త్వం బ్రహ్మం అనే ఈ పదాల్లో తేడా ఏదీ లేదు. ఇది గ్రహించాలి. అందుకే ఆ ధ్యానం చేయాలి. ఇంతకంటె మాటల్లో చెప్ప కలిగింది లేదు. చెప్పినట్లు చేసినవారికి వారిలోనే వారికి అర్థం కావాలి.

మృత్యువాసన్న మయిన క్షణాన శ్రీ శుకుని దయవల్లా తన అనుసంధానం వల్ల పరీక్షితు అర్థంచేసికొన్నాడు. మనకు అలా అభ్యాసం చేస్తేనేగాని అర్థంకాదేమో. మృత్యు భయమన్నా మనను దగ్గరకు చేరాలి బహుశః!

ఈ సంగతులు మనసులో నిలువడానికి సాధనం చెప్తున్నాడు శ్రీ శుకుడు! నీవు బ్రహ్మ కథను జ్ఞాపకం చేసుకొనమని: "బ్రహ్మ, సృష్టిక్రమాన్ని మరచాడొకసారి. జ్ఞాపకం చేసికొనే ప్రయత్నంలో విరాడ్రూపుని ధ్యానించాడు. వెంటనే ఈ సృష్టి చేయగలిగాడు. అలాగే నీవు ప్రయత్నం చేయాలి. ప్రయత్నం చేయందే మోక్షమూ రాదు!

వేదాలు యజ్ఞకర్మలూ వాటికి ఐహిక ఫలితాలు చెప్పి దృష్టినాకర్షిస్తున్నాయి. ఎందుకంటే చిత్తశుద్ధి అయి భక్తి పెంపొందడానికే! ఐహిక ఫలాలు కొంచెంసేపు కలలో అనుభవించిన సుఖానికి సమానమైనవని తెలిసి కేవలం భక్తిమీదనే ఏకాగ్రం చేయాలి మనసును. అందుకు ప్రయత్నం చేయాలి. ప్రయత్నం చేయందే, ఏదీ లభించదు. భక్తికోసం ప్రయత్నం చెయ్యి. భక్తి కోసం ప్రయత్నం చెయ్యి. భక్తి చెయ్యి మోక్షం కలుగుతుంది.

భక్తి చేస్తే అవసరమయిన కాలంలో జ్ఞానం కలిగి, కర్మఫల త్యాగం సంప్రాప్తమై కేవల భక్తి మిగిలి మోక్షం కలుగుతుందనేది నిశ్చయం. భక్తి లేకుండా ఎంత జ్ఞానం నేర్చినా అది వట్టి వాచాలత తప్ప ప్రయోజనకారి కాదు. ఇంకొక కీలకం చెప్తున్నాడు శ్రీ శుకుడు- "భక్తికి వైరాగ్యం ముఖ్యం. ప్రపంచమనే భగవంతుడినుండి, బుద్ధిమంతుడైన వాడు తన బ్రతుకున కవసరమయినంత తీసికొంటాడు అతడికి పడుకోడానికి నేలచాలు. పరుపులక్కర్లేదు. తినడానికి చేతులుంటే చాలు చెంచాలక్కర్లేదు. తిండి వృక్షాల నాశ్రయించైనా పొందచ్చు. ఈ అక్కర్లేని వాటికై ప్రయత్నించక భక్తి చేయాలని బోధ. అప్పుడే సంసారం-పునర్జన్మ-నశించేది.

24. ధ్యాన విధానం

ధ్యానం విరాట్ అయిన ఈ ప్రపంచ రూపంలోనున్న భగవంతుని గూర్చి. అయినా ఎవరికి వారు తమ హృదయాంతరస్థుడైన చతుర్భుజుణ్ణి స్మరించాలి.

....హృదయావకాశే
ప్రాదేశ మాత్రం పురుషం వసంతం
చతుర్భుజం కజ్జరథాంగ శంఖ
గదాధరం ధారణ యాస్మరంతి
అధ్యా ౨-శ్లో ౮.

ప్రసన్న వక్త్రం నళినాయతేక్షణం
కదంబ కిం జల్క పిశంగ వాసనమ్
లసన్మహారత్న హిరణ్మయాగదమ్
స్ఫురన్మహారత్న కిరీట కుండలమ్ శ్లో ౧౦.

వికసించిన హృదయ పద్మ కర్ణికాలయంలో యోగీశ్వరులచే స్థాపింపబడ్డ పాద పల్లవాలు కలవాడినీ, లక్ష్మినే చిహ్నంగాగల వాడినీ కౌస్తుభధరునీ వనమాల కలవాడ్ని స్మరించాలి. మేఖల అంగుళీయకాలు నూపుర కంకణాలతో విరాజితుడైన వానిని నవ్వుముఖంతో నీల కుంతలాలతో వికసించియున్న వానిని ధ్యానించాలి. భ్రూ భంగంతో అనుగ్రహాల హేలలు వివిధాలై వెలుస్తున్న అతడ్ని మనోశక్తితో చింతలన్నీ పోయేదాకా చూడాలి. పాదాల మొదలు చిరునవ్వు వరకూ ఒకొక్కటిగా ఆయన అంగాలన్నీ మనసులో చూచి నిలిపి ధ్యానించాలి. సర్వవ్యాపి ద్రష్టా అయిన ఆ విశ్వమయుని యందు అనుసంధాన మయేవరకూ అలా ఆ విష్ణు రూపాన్ని ధ్యానం చేయాలి. ఆ రూపాన్ని ప్రయత్న పూర్వకంగా ధ్యానించాలి.

శరీర త్యాగం చేయాల్సిన సమయం ఆసన్నమయితే పుణ్య క్షేత్రాలు స్మరిస్తూ కూర్చొనవద్దు. ప్రాణాది ఇంద్రియాల్ని జయించు. మనసుతో ఇంద్రియాల్ని, బుద్ధితో మనసునూ జయించి, బుద్ధిని క్షేత్రజ్ఞునిలో నిలుపు. ఆతడ్ని శుద్ధ సత్త్వంలో లయం చెయ్యి అంటే బ్రహ్మలో లయం చెయ్యి. అందుకుగాను భక్తి పథంలో నడువాలి.

ఆ బ్రహ్మంలో కాలునికిగాని అనిమిషులకుగాని గుణాలకు గాని ఏ అధికారమూ ఉండదు. అదే వైష్ణవ పదం. ఈ స్థితిలో శాస్త్రజ్ఞానం కలుగుతుంది. అందువల్ల విషయ వాసనలు దహించుకుపోతాయి. ఆ ధ్యానం వల్ల మనసు అదుపులోకి రావాలి. అలా వస్తే ఇక శరీరం కూడ రేఖలోకి రావాలి.

అందుకు శరీరం సాధనం చేయాలి-గాలినే విష్ణువుగా ఆరాధించి శరీరం లోపలకు పీల్చు. శరీరంలో గుద ప్రదేశాన్ని మడిమతో నిరోధించాలి. బొడ్డు దగ్గరున్నగాలే-విష్ణు. దాన్ని హృదయానికి చేర్చి అక్కడినుంచి కంఠ మార్గానికి తేవాలి. తరువాత దవుడల మూల ప్రదేశం, కనుబొమల మధ్య ప్రదేశం వరకూ తేవాలి. అక్కడ ఏడు మార్గాలున్నాయి వాటినుంచీ గాలిని పోనీక బ్రహ్మరంధ్రం వైపునవు నడుపాలి. ఇదంతా మనసుతో చేయాల్సిన పనే. అయినా శారీరికమే. అక్కడినుంచీ ప్రాణవాయువు పోతే పోనిచ్చెయ్యి.

మనసే స్వర్గానికి పోయినా ఇటు ప్రపంచంలోకి పోయినా! తన్మాత్రలనే ఇంద్రియ శక్తుల్తో సహా వెళ్తుంది

మనసు-ఈ స్థూల శరీరం వదలిందంటే అలా వెళ్తుంది. అలా వెళ్ళటం వైశ్వానరుని లోకానికి! తరువాత శింశుమార చక్రాన్ని అతిక్రమిస్తుంది. మహర్లోకం చేరుతుంది. తరువాత బ్రహ్మలోకం చేరుతుంది. భక్తి కారణాన ఇలా వెళ్తుంది. అది మళ్ళీతే మళ్ళీమళ్ళీ ఈ లోకాలు తిరుగుతునే ఉంటుంది. బ్రహ్మలోకంలో కేవలం జ్ఞానభక్తులుంటారు, భగవద్భక్తి లేనివారిని చూచి వారు జాలిపడటం తప్ప వారికింకో బాధ ఉండదు. ఆ తరువాత ఆత్మ తత్త్వంలో లీనమవుతారు.

భక్తి కలుగడానికి విరాట్ పురుషుని అరాధనం ముఖ్యం వాని కథలు విన్నవారు మనసును పవిత్రం చేసికోగలుగుతారు. భక్తి చేయడమొక్కటే కర్తవ్యం. దాని ఫలం తీవ్ర భక్తి. అందుకు ఫలం మోక్షమనటం ఆ తీవ్రభక్తే మోక్షమని అర్థం! మోక్షం కావాలంటే భక్తిచేయాలి. బ్రహ్మవర్చస్సు కావాలంటె బ్రహ్మను పూజించాలి. ఇంద్రియ పుష్టికి ఇంద్రుని, సంతానానికిగాను ప్రజాపతిని, సంపదకుగాను దుర్గను, తేజస్సుకై అగ్నిని, ధనానికి వసువుల్ని, ధర్మాలకు విష్ణును, ఆరాధించాలి. అలా చేయడం వల్ల భగవంతునియందు భక్తిమార్గంలో మనిషిఉండగలుగుతాడు. మనుష్యులకర్తవ్యం ఇది-! అని శ్రీ శుకుడు చెప్పాడు.

25. భక్తి భగవానుని ప్రతిభ నెరుగడంతోనే మొదలు

పరీక్షిత్తు శ్రీశుకుని "భగవంతుడీ ప్రపంచ రచన నెలా చేశాడో చెప్పాల్సిందని అడుగుతాడు. పరీక్షిత్తుకు పూర్వమే వైరాగ్యం కలిగినా భక్తి నెరపందే జన్మ వృధా అని శ్రీశుకుడు చెప్పింతర్వాత "సుతుల హితుల విడిచి చుట్టాల విడిచి యిల్లాలి విడిచి బహుబలాశి విడిచి - రాజ్య హృదయ మిడియె రాజీవనయనుపై ధనము విడిచి జడ్డు దనము విడిచి- (5వ పద్యం) ధర్మార్థ కామాలు సన్యసించి పురుషోత్తముని మనసులో చేర్చాడు. ఇక హరిని తలుస్తూ ఉండటం కంటె వేరు పనిలేదని తెలిసి అందుకు ఏంచేయాలని ఆలోచించాడు. హరిలీలా లక్షణాలు వినాలి. తలవాలి. అందుకే ఆ విష్ణు భగవానుడీ ప్రపంచం ఎలా రచించాడో చెప్పనున్నాడు.

భక్తి ఏకాంతము. ఈశ్వరపరమైన ఆలోచనతో ఇతరాలన్నిటినీ అంతమొందించటమే ఏకాంతభక్తి. మనసులోని ఈశ్వరునికి నమస్కరించాలి. గానం చేయాలి. నృత్యం చేయాలి. ఈ క్రియలైతే పట్టి రొటీన్ కావచ్చుకాని అలా ఆయనతో తనను కలపటం ప్రధానం.

గాలి పీల్చుతున్నాం. దానివల్ల భగవంతుడి తేజోమయ స్వరూపం హృదయంలో అవతరించిందని భావించు. గాలిని కుంభించి అయిన్ను కౌగలించావు అనుకొను. గాలిని శరీరం అంతటా వాని తేజస్సుతో నింపడమే కుంభకం. రేచకంతో

వాసనలు, పాపాలు, మనో వికారాలు బయటకు వదలి వేశా వని భావించు.

విరాటు పురుషుని ధ్యానించడం వల్ల మనసు ఆనంద మయుడూ సుందరుడూ అయిన స్వామిని నిలుపుకోడానికి సిద్ధమవుతుంది. చిత్ర మేమంటే విశ్వసించేది నిర్గుణ పర బ్రహ్మనే. ధ్యానంలో కనపడేది సగుణుడైన భగవానుని. నిర్గుణ బ్రహ్మన్ని విశ్వసించకపోతే సగుణభావం అపరిపూర్ణ మే. విరాట్పురుషుడనేది సర్వ ప్రపంచాల కూడికే అనే భావన. ప్రపంచాలు నశించి భగవంతుడే మనసులో నిలిచే ప్రక్రియ ఇది. దీనివల్లనే మనసు అంతర్ముఖమయేది. భగవంతుడు మనసులో నిలిస్తే అతడు అత్యంత సుందరుడై నిలుస్తాడు. ఆయన్నే తలచుకొను సంసార విషయాలు వద్దిక. రేపు వదలి వెళ్ళక తప్పని ఈ సంసారా లింకెందుకు? ఈ మృత్యు భయం ఒక సాధనా మార్గం.

ఎల్లవుడూ భగవంతుడ్ని గూర్చి చింతిస్తూ ఉండు. భ్రమరకీటక న్యాయం దృష్ట్యా నీవు భగవంతుడివవుతావు. ఈ భక్తి తీవ్రమై ఉండాలి. తీవ్ర వైరాగ్యంతో మిగిలినవి త్రోసేసి అతడ్ని పట్టుకో. అందుకని వైరాగ్యం- భక్తిభావం- విరాట్ పురుషారాధన - సగుణారాధన - స్వ శరీరంలో భగ వంతుని ఆహ్వానం ఇది ఒక వరుస. ఆ తరువాత కథలు—— హరిలీలా కథలు విని అనుసంధానం చెయ్యటమే శరణ్యం. అందుకే పరీక్షితు ప్రపంచ రచన అనే భగవల్లీలను గూర్చి గానం చేయాల్సిందని కోరాడు. శ్రీ శుకుడు చెప్పబో తున్నాడు.

ముందుగా శ్రీ శుకుడు క్షణంలో ఏకాంతుడై పరమాత్మను తనలో తాను ధ్యానం చేస్తున్నాడు.

13. నమః పరస్మై పురుషాయ భూయసే
సదుద్భవ స్థాన నిరోధ లీలయా
గృహీత శక్తిత్రితయాయ దేహినామ్
అంత ర్భవాయానుపలక్ష్య వర్త్మనే

14. నమోనమస్తే స్త్వృషభాయ సాత్వతాం
విదూర కాష్ఠాయ ముహుః కుయోగినామ్
నిరస్త సామ్యాతిశయేన రాధసా
స్వధామని బ్రహ్మణి రంస్యతే నమః

15. యత్కీర్తనం యత్స్మరణం యదీక్షణం
యద్వందనం యచ్ఛ్రవణం యదర్హణం
లోకస్య సద్యో విధునోతి కల్మషం
తస్మై సుభద్ర శ్రవసే నమోనమః

16. విచక్షణా యచ్చరణోప సాధనాత్
సంగం వ్యుదస్యోభయ తోంతరాత్మనః
విందంతి హి బ్రహ్మగతిం గతక్లమాః
తస్మై సుభద్ర శ్రవసే నమోనమః

17. తపస్వినో దానపరా యశస్వినో
మనస్వినో మంత్రవిదః సుమంగళాః
క్షేమం నవిందంతి వినాయ దర్పణం
తస్మై సుభద్రశ్రవసే నమోనమః

18. కిరాత హూణాంధ్ర పుళింద పుల్కసా
ఆభీర కం కాయవనాః కషాదయః
యేఽ న్యేచ పాపాయ దుపాశ్రయాయాయ
తస్మై సుభద్రశ్రవసే నమోనమః

19. న యేష ఆత్మాత్మవతామధీశ్వర
స్త్రయీమయోధర్మమయ స్తమోమయః
గత వ్యళీకై రజ శంకరాదిభిః
వితర్క్య లిఙ్గో భగవాన్ ప్రశీదతు

20. శ్రియః పతి ర్యజ్ఞపతిః ప్రజాపతి
ర్ధియాపతి ర్లోకపతి ర్ధరాపతిః
పతి ర్గతి శ్చాంధక వృష్ణిసాత్వతామ్
ప్రసీద తాం యే భగవా న్సతాంగతిః

21. య న్యంఘ్రిభి ధ్యాన సమాధి ధౌతయా
ధి యానుపశ్యంతిహి తత్వమాత్మనః
పదంతి చైతత్కవయో యధారుచం
నమే ముకుందో భగవాన్ ప్రసీదతామ్

22. ప్రబోదితాయేన పురా సరస్వతీ
వితన్వతాఽజస్య సతీంస్మృతింహృది
స్వలక్షణా ప్రాదుర భూత్కిలాస్యత
స్సమే ఋషీణామృషభః ప్రసీదతామ్

23. భూతై ర్మహద్భిః య ఇమాం పురో విభుః
నిర్మాయ సేతేయద మూషు పూరుషః
భుం క్తే గుణా న్షోడశ షోడశాత్మకః
సోఽలం కృషీష్ట భగవాన్ వచాంసి మే.

"ప్రభో దేహంలో అంతర్యామివి. విరాట్‌గా విస్తృతి కలిగినవాడివి. భక్తుల్ని పాలిస్తూ భక్తిహీనులకందవు! నీకు నమస్కారములు. ఎవర్ని కీర్తిస్తే, స్మరిస్తే, చూస్తే, నమస్కరిస్తే వింటే పూజిస్తే పాపాలు నశిస్తాయో అలాంటి నీకు నమస్కారము. ఐహికాముష్మికాలు విడిచినా ఎవని చరణారవిందాలు మనసులో నిలిపితేకాని బ్రహ్మస్వరూపులుకారో అట్టి నీకు నమస్కారము. చేసిన తపసు దానం కీర్తిమనను మంత్రంను మంగళతను షేమంను అన్నీ ఎవరికి అర్పణ చేయకపోతే శ్రేయస్సు కాజాలదో అట్టి నీకు నమస్కారము. ఎవరి నాశ్రయించి పాపులు కూడ శుద్ధులవుతున్నారో అట్టి నీకు నమస్కారము. బ్రహ్మవేత్తలకు ఆత్మైనవాడూ త్రయీవేది, త్రిమూర్తులారాధించే స్వరూపుడైన నీకు నమస్కారము. శ్రియఃపతి-యజ్ఞపతి-ప్రజాపతి-ధియాపతి లోకపతి-ధరాపతి అంధవానులకు పతీ- గతీ- అయిన నీకు నమస్కారము. బ్రహ్మకు సృష్టించాలనే బుద్ధి ఎవరి సంకల్పంచేత కలిగిందో అట్టి నీకు నమస్కారము. సృష్టిని చేసి, అందులో తిరిగి 16 తత్త్వాలుగా ప్రకాశిస్తున్న నీకు నమస్కారము. నా వాక్కుల యందు నీవే అలంకరిస్తావుగాక."

ఈ స్తోత్రం పదపదానా ప్రపంచ రచనా విధానాన్నే స్ఫురింపజేస్తోంది-చెప్పబోయేదానికి ప్రాతిపదికగా!! ప్రపంచ రచనను కేవలం వస్తు సంకలనం ద్వారా ఎలా జరిగిందని కాదు-తెలియాల్సింది. భగవంతుని ప్రతిభను అవగాహన చేసికొనాలి. శ్రీ శుకుడు అందుకే పై స్తుతిని సభలో చేసి ఒకానొక ప్రశాంత మహాస్థితిని నెలకొల్పాడు-ముందుగా!

26 సృష్టి ప్రక్రియ

సృష్టి రచనకు సంబంధించి నారదుడు బ్రహ్మనడిగాడు ఒకసారి. "తండ్రీ! సాలెపురుగు తనగూటినిసృష్టిస్తున్నట్లుగా నీవే ఈ ప్రపంచాన్ని సృష్టిస్తున్నావా? దీనిని ఎవరు ప్రకాశింప చేస్తున్నారు? నీవు తపసు చేస్తూనే ఉంటున్నావు. ఎవరినిగూర్చి?-అలా తపసులోనే ఈసృష్టి ఎలా చేస్తున్నావు" అన్నాడు. అందుకు బ్రహ్మ.-"కుమారా! ఎవనిచేత ఈసృష్టి చేసేవని నాకప్పగింపబడిందో అతడ్ని గుర్తింపక నన్ను స్రష్టగా భ్రమిస్తున్నావా? ఈ ప్రకాశం-చేతనం-నాదికాదు-నారాయణునిది. మీరంతా నేను స్రష్ట ననుకోవటంకూడ ఆ నారాయణుని చెయిదమే! ఆ వాసుదేవునికి నేను నమస్కరిస్తున్నాను. అలా బ్రహ్మ పరమాత్మని ధ్యానంచేసి ఆ తరువాత నారదునకు సృష్టి ప్రక్రియను చెప్తున్నాడు.

"కుమారా! నారాయణుడు ఆత్మవంటివాడీ సృష్టికి. ఆత్మవేరూ శరీరంవేరూ అని విమర్శానసమయంలో చెప్పుకొన్నా రెండు లేవు. ఉన్నది ఒకటే ఆ భగవానుడు. ఒక్కే చైతన్యం. ఆ రెండూ వేఱనటం-నేనే ఈ సృష్టిని జేస్తున్నవాడిననటం ఒకటి. అది భ్రమ. మూర్ఖత. మాయ. ఆ భగవానుడు తప్ప మిగిలిన సృష్టి అనేదేదీ లేదని తెలిస్తే అస్థితే భగవంతుడు.

ఐతే మఱి మాయ ఎలావచ్చింది? అని తెలియడానికి విమర్శచేసి అన్ని భాగాలకూ వేర్వేరు పేర్లుపెట్టి నిర్వచనాలు చెప్పిచూడాలి. అలాచూస్తే ఈ ప్రపంచం విడివిడిగా అవుపడుతుంది. అదే మాయ. సత్ అసత్ కలిసి ఉన్నదన్న భ్రమాత్మకమైన భావమే ప్రపంచం.

అనుభవంలో చూడాల్సింది భగవంతుని మాయను కాదు. ప్రపంచాన్నికాదు. వేదాలు, దేవతలు, లోకాలు రాజసూయాశ్వమేధ వాజపేయాలు అన్నీ ఆ నారాయణునే ఆరాధించుతయి. భక్తి కర్మ జ్ఞానయోగ ఫలాలు ఆయన ఆధీనమే.

నేను ఆయన అనుగ్రహంచేత కొన్ని వస్తువుల (భావాల) సహాయంతో సృష్టిచేస్తునట్లు అనిపిస్తున్నాను. ఆ వస్తువులేమిటంటే 1. సత్త్వ రజస్తమోగుణాల మిశ్రమం. 2. కార్యకారణ సంబంధం. 3. కాలం. 4. మూలప్రకృతి ప్రపంచ రచన చెప్పుమన్నావని ఈ చేస్తున్నాను అనిపించటమనే భ్రమతోనే ఆరంభించి చెప్తున్నాను.

సత్త్వంవల్ల జ్ఞానం, రజస్సువల్ల కర్మప్రోద్బలం, తమసువల్ల తన్మాత్రలు కలిగినయి. వీటివల్ల జ్ఞానేంద్రియాలుతో గ్రహింపు కర్మేంద్రియాలతో క్రియ జరుగుతున్నది. ఈ సృష్టి కార్యకారణసంబంధానికి కట్టుబడివున్నట్లుంటుంది. కాలం కర్మకు ఉపకరణం. మూలప్రకృతి వల్ల స్వభావం స్థిరమై వెలిసింది. ఇవన్నీ జడస్థితే వీటికి చైతన్యంలేదు. వీటిని నారాయణుడధిష్టించినప్పుడే చైతన్యం కలిగింది. ఆ చిదానంద స్వభావమే మహత్ అనబడుతున్నది.

ఆ మహత్ దానిలోని రజస్సత్త్వతమోగుణాల కారణంగా సంవర్ధితమవుతున్నది. తమసు ద్రవ్యరూపంగా, రజస్సు క్రియారూపంగా, సత్త్వం జ్ఞానరూపంగానై ప్రకృతిని, స్వభావాన్ని, కాలాన్ని కూర్చుకొన్నవై మహత్ సృష్టి చేస్తోన్నయి.

పంలో భాగాలే. భూతభవిష్యద్వర్తమానాలు ఆయనలోనివే. యజ్ఞపాత్రలు, ఓషధులు నేయి తేనె బంగారం మంత్రాలు దక్షిణలు అన్నీ ఆయనలోనివే. ఆయన నాభిపద్మంలో జనించి నేనువచ్చాను. అలావచ్చి ఆయన శరీరంలో ఇవన్నీ ఉండటం చూశాను ఎన్నో ఏండ్లతరువాత. సర్వసృష్టిన్నీ ఇలా విరాట్ రూపమయింది.

27. పరాప్రకృతి

ఆ నారాయణమూర్తి విరాట్ స్వరూపమై ఎలా వెలసి ల్లాడో చెప్పానుకదా! ఆయన నాభినుంచి కమలం అందులో నేను ఉన్నట్లు హఠాత్తుగా తెలిసికొన్నాను. సృష్టికోసం పుట్టానని తెలుస్తున్నది నాకు. కాని ఎలా సృష్టించేది? యోగంలోకివెళ్ళి ఎంతోకాలమున్నా దానిని గ్రహించలేక పోయాను. ఆకాశం తన పరిమితి ఎక్కడో ఎలా తానే ఎఱుగలేదో పరమాత్మ తనమాయా వైభవాన్నికూడా ఎఱుగ లేడనిపించింది. తపసు చేశాను.

బుద్ధికి ఆయన అందలేదు. బుద్ధి రజోగుణంవల్ల పుట్టిం దిగదా! మనసు సత్త్వగుణంలో పుట్టింది కనుక ఊహగా కొంత శాఖాచంద్రన్యాయంగా ఏదో తెలిసింది. అలా కాదు. బాగా తెలియాలి. తెలియాలని వెంటబడినా ఆయన అంతర్ధా నమే అవుతున్నాడు. నామనసుకు ఆయన విరాట్ స్వరూ పంలో యజ్ఞ సంభారాలు వేద ఆదేశం అన్నీ కనబడ్డయి. వినపడ్డయి. వాటన్నిటితో కలిసిన ఆయన మహాశక్తిమనేగా తెలిసింది. ఆయన చైతన్యమే ఈ బ్రహ్మాండంలో నిండి.

మని, తల్లిగా పాలిస్తోంది. ఈ వస్తువులన్నీ యజ్ఞాలు చేయడా నికి ఉపయోగించాను. సర్వహుత యజ్ఞం చేశాను. ప్రజా పతులు వచ్చారు. అంతా అలా చేశారు. ఈ ఇంద్రియాధిభూత మైన విరాట్ ప్రకృతి అన్నప్పుడు అందు ఆ పరమాత్మ ఉంచిన చైతన్యం పరాదేవి అనిపించింది.

నారాయణుడు నిర్గుణుడు. సృష్టికోసం త్రిగుణాలను గ్రహించాడు. అవి ఆయన అప్పుడు చేసిన ఊహా ఫలాలు. ఆయనకు వేరై ఉన్నవికావు. నేను సృష్టించడానికి ఏర్పడ్డానని పించినట్లే ఈ ప్రపంచంలో ఇచ్ఛాక్రియా జ్ఞానశక్తుల విస్ఫు రణం ఒక ప్రత్యేక ప్రతిపత్తి కలిగి ఉన్నదనిపించింది. అదే పరాశక్తి అంటాము. ఆ తల్లి ఈ మనోబుద్ధులకు అందింది. అంత త్వరగా ఆ పరమాత్మ ఎలా అందేది? పరమాత్మకూ పరాశక్తికీ తేడా లేదు. నిజానికి ఆ పరమేశ్వరునికంటె వేరైనదేదీ లేదు. నాయనా, —

నభారతీ మే ఒంగ మృషోప లక్ష్యతే
నకర్హిచిన్మే మనసో మృషాగతిః
నమే హృషీకాణి పతం త్యసత్పథే
యన్మే హృదౌత్కంఠ్య వతాధృతోహరిః
(6వ అధ్యా-శ్లో 34)

ఆ పరమాత్మను భక్త్యుద్రేకాలతో హృదయపూర్వ కంగా ధ్యానం చేశాను కనుక నావాక్కు అసత్యం కాదు. నా మనసు అసత్య సంచారంకలదికాదు. నా ఇంద్రియాలు అసత్పథంలో చరించవు.

నేనే కాదు. శంకరుడు- విష్ణువు-నీవు-ప్రజాపతులు. అంతా ఆ నారాయణ స్వరూపాంశాలే. అలాగే గంధర్వులు, విద్యాధరులు, మునులు, అర్యముడు, ప్రహ్లాదులున్నూ ఎక్కడెక్కడ ఏఏ శ్రేష్ఠత ఉన్నదో ఆ శ్రేష్ఠత ఆ నారాయణుడే. దాన్ని ఎక్కడయినా ఇంద్రియాలద్వారా గ్రహిస్తే ఆయన దరికి చేరచ్చు.ఆయన అవతారకథామృతం వినటం అందుకే ముఖ్యం.

28. అవతార కథామృతం

భగవానుడే ప్రపంచంగా పరిణమించటం ఒక ఎత్తు ఈ ప్రపంచంలోని భూతాలను సంరక్షించడంలో ఆయన నిర్దిష్టభూతంగా అవతరించి భగవంతుడై సంకల్పించి రక్షణ చేయటం ఉన్నతినీయటం ఒకఎత్తు. అలా అవతరించటం మనకులా పూర్వకర్మఫలంగా కాదు. ఎందుకనంటే ఆయన అసక్త కర్మనే చేయటం సర్వదా నిజం కనుక ఆయన కర్మకు భౌతికేతరమైన కర్మఫలం అంటే పాపం-పుణ్యం అనేవి సంక్రమించవు. వాటి ననుభవించడానికి ఆయన పుట్టి వలసి రావడమనేది ఉండదు. ఆయన ఇలాగు అవి ఆశించి ఉద్భవించగలడు. ఆయన ఇష్టప్రకారంగా ఈసృష్టి ప్రపంచమూ కలిగిందన్నప్పుడు ఆయన తానై ఉదయించదలచి జీవిగా పుట్టటం ఏమంత ఆశ్చర్యం!

ఆయన యజ్ఞవరాహ మూర్తిగానై, భూమిని చాపలా చేసిన హిరణ్యాక్షుణ్ణి చంపి జలంలో మునిగిన భూమిని పైకి తీసి, జలాన్నే భూమిపై ఆధారపడి ఉండే విధంగా భూమికి

ఆకర్షణ శక్తి నిచ్చి బంతిగా చేసి భూతాలకు వాసయోగ్యంగా చేశాడు. అది మొదటి అవతారమని చెప్పచ్చు. తరువాత రుచిప్రజాపతికీ ఆకూతికీ సుయజ్ఞుడుగా పుట్టి సుయను అనే దేవతల్ని సృష్టించాడు. ముల్లోకాల్లోని మహాదుఃఖాన్ని హరించాడు.

కపిలుడై సాంఖ్య సూత్రాలు బోధించి జిజ్ఞాసువులకు మోక్షమార్గం చూపాడు దత్తాత్రేయుడుగా అవతరించి యోగ తత్త్వబోధకుడైనాడు. నాకు మానస పుత్రులుగా పుట్టిన సనకాదులు ఆ భగవానుడే. నరనారాయణులుగా అవతరించి క్రోధాన్నీ కామాన్నీ జయించి సంయమనం బోధించాడు. ధ్రువుడు, పృథువు, ఋషభుడు - వారూ అవతార పురుషులే. హయగ్రీవుడుగా నేను చేసిన యజ్ఞంలో ఉద్భవించి వేదాలు బహిర్గతం చేశాడు. మత్స్యావతారుడై వేదాలను ప్రళయ కాలంలో కాపాడాడు. కూర్మ రూపుడై క్షీరసాగరమథన సమయంలో దేవదానవులకు రక్షకుడైనాడు. హిరణ్యకశిపుని నృసింహావతార మెత్తి సంహరించాడు. గజేంద్రుని హరియై రక్షించాడు. బలి ధర్మబుద్ధి నాదరించి పాతాళలోకానికి ప్రభువును చేసి ఇంద్రునకు స్వర్గాన్ని ఉంచివేసిన వామనావతారు డతడే.

హంసావతారుడై నీకు భక్తి తత్త్వాన్ని ఉపదేశించిన యాత డతడే కదా! మనువుగా, ధన్వంతరిగా, పరశురాముడుగా శ్రీరామచంద్రుడుగా, బలరామ కృష్ణులుగా అవతరించిన ఆ పరమాత్మునకు నమస్కారము.

వేదవ్యాసుడై ఆ పరమాత్మ వేదాలను విభజించి కలిసి పోకుండా కాపాడాడు. వేదమార్గమేనంటూ రాక్షస స్వభా

వాస్ని కలిగిన ప్రజలకు సమ్యక్ప్రవర్తన బోధించిన బుద్ధుడూ పరమాత్మే. సత్ప్రవర్తన యజ్ఞాలకంటె గొప్పదని బోధించిన మహనీయుడు. భగవత్ప్రకృతిని వేధించే వారిని నిరోధించే సమయంలో కల్కి రూపంలో అవతరించబోయేదీ పరమాత్మ.

ఆ పరమాత్ముని ఎవరు వర్ణింపగలరు? ఆయన మహిమ మితి యేదో నేనెరుగను. ఋషులూ ఎరుగరు. మిగిలినవారికెలా తెలుస్తుంది? ఆదిశేషుడు వేయి తలలతో చెప్పినా ఆయన గుణగణాది శక్తులు పూర్తిగా చెప్పడూ!

నిష్కపటులై ఎవరు త్రికరణశుద్ధిగా ఆయనను ఆశ్రయిస్తారో వారే తరింపరాని దేవమాయను దాటగలరు. వారి కథలను ఆ దృష్టితో విని తెలియటం కర్తవ్యం వ్యక్తికి. యతులు నియమం కర్మం అన్నీ వదలి “అగ్నౌ బ్రహ్మణి జుహ్వతి”గా వదలివేస్తారు-ఇంద్రుడు వృత్రసంహారం తరువాత వజ్రాన్ని వదలినట్లుగా! పరమాత్ముని కొనియాడి భక్తి చేయకపోతే, ఈ ప్రకృతికి వశమయిన మనుష్యుల చిత్తాలు చేరలేవు. నాయనా,-

‘వనజాక్షు మహిమ నిత్యము
వినుతించుచు నొరులు పొగడ వినుచున్ మదిలో
ననుమోదించుచు నుండెడు
జనములు తన్మోహవశత జనదు మునీంద్రా’



29. బ్రహ్మ పుట్టుక

నారదునకు బ్రహ్మ భాగవత వ్యాప్తి చేయాల్సిందని చెప్పాడు. ఐతే నారదుడు ఆ భాగవతాన్ని ఎలా వ్యాప్తి చేశాడని ప్రశ్నిస్తూ ఈ ఆత్మకూ పంచభూతాలకూ ఈదేహ సంబంధం ఎలా కలిగింది అంటూ ఎన్నో ప్రశ్నల్ని సందేహాలుగా పృచ్ఛిస్తాడు పరీక్షితు శ్రీ శుకుని . అందుకు శ్రీ శుకుడు సమాధానం చెప్తున్నాడు.

మహాభూతాలకూ ఆత్మకూ సంబంధం ఏమిటన్నప్పుడు స్వప్నానికీ నీకూ గల సంబంధ మెలాటిదో అదేననాలి. ఇద్దరు పిల్లలు నిర్మలమైన నిష్కల్మషమైన ప్రేమతో నవ్వుకొంటుంటే చూచి "ఆహా ఏలాంటి మంచిస్థితి" అనుకొంటాం. అది మిగతా ప్రపంచం మరచిపోయినప్పుడు! మళ్ళీ అలోచిస్తాం. అదే స్వప్నం! తానే ఇద్దరు పిల్లవాండ్రై రమిస్తున్నాడు. ఒకరెవరో రమించిన దాన్ని నేనూ అనుభవించాలి అనుకొనే "ఇచ్ఛ" ఆ స్వప్నానికి మూలం.

జాగ్రతలో అతడు అనుభవిస్తున్నాడు. నేను కాదు-అని నాకు కావాలి అనటంతో ఇచ్ఛ కారణాన మమత్వం తార సిల్లుతున్నది. మనసు క్షణక్షణానికీ మారుతుంది. కాని అది ఆత్మవైపు మారాలి. పరమాత్మవైపు గమించాలి, అప్పుడు మమకారం తగ్గుతుంది. ప్రపంచంవైపు పోవదుగదా! అందుకే శ్రీకృష్ణుడు "మామేవ యే ప్రపద్యంతే మాయామేతాం తరంతితే" అన్నాడు.

పరమాత్మ సృష్టి నిచ్ఛగించాడు. అతడి బొడ్డునుంచీ కమలం ఉద్భవించింది. అందులో బ్రహ్మ పుట్టాడు. ప్రపంచాన్ని సృష్టించాలనుకొన్నాడు. చేతకాలేదు. 'త' 'వ' అనే అక్షరాలు వినపడ్డయి తాను పలుకలేదే అనుకొన్నాడు. అది భగవంతుడన్న పదమని తెలిసింది. భగవంతుడు వేరు తను వేరు అయి తెలుస్తున్నది. అదే సృష్టికి మొదలు. సమాధి స్థితినందాడు. తానే భగవస్థితి నందాడు. సమాధిలో తానూ భగవంతుడూ ఒకరే! తిరిగిరాబోయిన క్షణాన వైకుంఠం శేషశాయి అయిన నారాయణమూర్తి లక్ష్మి కనుపడి బ్రహ్మను ఆదరించారు. ఆ వైకుంఠంలో రజస్తమో గుణాలూ సత్త్వమూ కాదున్నది. శుద్ధ సత్త్వమున్నది. అలా బ్రహ్మకు అవగత మవుతున్నది. అక్కడెంతోమంది ఉన్నారు. అంతా నారాయణమూర్తి రూపులే! వారంతా పరమాత్మే నని ఆయనకు విశదమయింది. చక్షువులద్వారా పరమాత్మ అనుభూతి అవుతున్నాడు.

పరమాత్మలో 25 తత్త్వాలూ ఉన్నట్లు బ్రహ్మకు అవుపిస్తున్నయి. ఈ తత్త్వాల కూడలి అయిన జీవుని చూచి జీవుడనుకొనక పరమాత్మ అనుకోవటం ఎలాగో బ్రహ్మ తెలిసికొంటున్నాడు. పరమహంసలు అలా చేయగలరు. సర్వసమయాల్లోనూ వారు ఆయనకు నమస్కరించేదలాగే! వైకుంఠుడు బ్రహ్మను ఆదరించి ఆయనతో అంటున్నాడు. "నీవు నా స్వరూపమే. సృష్టి సంకల్పం నాదే! నిన్ను "తపను చేయుమన్నది నేనే. ఆ తపనుతోనే చూడు- ఈ వైకుంఠాన్ని సృష్టించాను. రక్షిస్తాను. సంహరిస్తాను. ఇదే సృష్టి స్థితి ప్రళయాల వరవడి" అన్నాడు.

బ్రహ్మ చెప్పున్నాడు: సూక్ష్మ రూపంలో ఉండి నాకు ఇంతవరకూ అవుపడనివాడవై ఉన్నావు. ఇప్పుడు అవుపడుతున్నావు. సాలెపురుగు నోటినుంచి వచ్చినగాలే ఇల్లై బ్రతుకుతెరువై నశించడానికి వీలై ఉంటున్నట్లు 'బుద్ధి' లేదా 'ఆలోచనా' అనే స్థితిలో ఉండే నీవే ఇలా ఇన్ని తత్త్వాలై ఉన్నావు! ప్రభో నమస్కారము. నీ ఆదేశంతో సృష్టి చేస్తానుగాక. కాని ఒక ప్రార్థనమున్నది "అహంకారం, మమకారం వీటిచేత నేను ఆవరింపబడకుండా కాపాడు. నేను స్వతంత్రుడ ననే ఉత్కటాహంకారం పొందకుండా నేనుండేటట్లు ఆశీర్వదించు." అన్నాడు.

30. చతుశ్శ్లోకి భాగవతం

అందుకు పరమాత్మ చెప్పాడు: నా అనుగ్రహంవల్ల నీకు నా పరిమాణం గుణ కర్మలూ అవగత మవుతాయిగాక. సృష్టికి పూర్వం నేను ఏకుణ్ణి, స్థూల సూక్ష్మ కారణాలు వేర్వేరుగా ఉండేవి కావు. ప్రళయానంతరంకూడ ఉండేది నేనే. కారణరూపంలో ఉన్నవాణ్ణి కనుక ఈ కార్యం - ప్రపంచోద్భవ కార్యానికి కారణం నేను. కారణరూపంగా ఉన్నప్పుడు కార్యంలేదు. అది వ్యతిరేకం. కార్యం కలిగితే కార్యంతో కలిసే ఉంటూ ఉంటాను- పువ్వూ కాయా కలిసి ఉన్నట్లుగా. అది అన్వయం. అన్వయం వ్యతిరేకం రెండూ నేనే. ఈ తత్త్వ విధానాన్ని గూర్చి ధ్యానం చేయి. అలా ఉంటే అహంకారాది భావాలు నిన్ను చేరవు. నీవు మోహాన్ని పొందవు. ఈబోధే చతుశ్శ్లోకి భాగవతం (సంస్కృతంలోని శ్లోకాలు క్రింద వ్రాయడమైంది)

1. యావానహం యథాభావో యద్రూపగుణ కర్మకః
తథైవ తత్త్వ విజ్ఞాన మస్తుతే మదనుగ్రహాత్ 32

2. అహమేవ సమేకోఽగ్రే నాన్యద్యత్సదసత్పరమ్
పశ్చాదహం యదేతచ్చ యోఽవశిష్యేత సోఽస్మ్యహమ్

3. ఋతేర్థం యత్ప్రతీయేత నప్రతీయేత చాత్మని
తద్విద్యాదాత్మనో మాయాం యథాఽఽభాసో యథా తథా.

4. యథా మహాంతి భూతాని భూతేషూచ్చావ చేష్వను
ప్రవిష్టా న్యప్రవిష్టాని తథాతేషు నతేష్వహమ్

ఇలా చెప్పి పరమాత్మ తన స్థూల రూపాన్ని అంతర్ధానం చేశాడు. బ్రహ్మ ఆయన్ని స్మరిస్తూ నమస్కరించి గుణాలూ కాలమూ పంచభూతాలతో ఈ ప్రపంచ సృష్టి చేశాడు. బ్రహ్మ ఈ భాగవతాన్ని నారదుడికి చెప్పాడు. నారదుడు వ్యాసమహర్షికీ, ఆయన నాకు చెప్పారు. నేను అధ్యయనం చేశాను అన్నాడు శ్రీ శుకుడు!

అధ్యయనం చేసింది భాగవతం. భాగవత ప్రధాన లక్ష్యం భగవదాశ్రయం. భాగవతమంటే భగవదాశ్రయ విధానమే. భాగవతానికి పది లక్షణాలున్నాయి. అందులో చివరిది భగవదాశ్రయం. దానికోసమే మిగిలిన తొమ్మిదిన్నీ. అవేమంటే- 1. సర్గము - అంటే పంచమహాభూతాలూ శబ్దాది మాత్రలూ మహత్ అహంకారం వీటి పుట్టుకను గూర్చి చెప్పేది. ఇది బ్రహ్మములో ఉన్నవని తెలియడము. 2. విసర్గము-త్రిగుణాల పాళ్ళు మారుస్తూ విరాట్ పురుషునిద్వారా చరాచర సృష్టి ఉత్పత్తి కావడంవిసర్గం. 3. స్థితి: అలా

ఉత్పత్తి అయినవి, వాటి వాటి ధర్మాలకు అంటిపెట్టుకొని ఉండటమైన స్థితి. భగవంతుడు దుష్టశిక్షణ శిష్ట రక్షణ చేసి ఈ స్థితిని సాధిస్తున్నాడు. 4. పోషణం: భగవంతుడికి భక్తులయందుండే అనుగ్రహమే ఈ పోషణం: 5. ఊతులు: అంటే కర్మ వాసనలు 6. మన్వంతరాలు: అంటే మన్వాదులాచరించిన సద్ధర్మాలు. 7. ఈశానుకథలు: భగవదవతార గాథలు 8. నిరోధం: భగవంతుని యోగనిద్రలో జీవుడు ఉపాధితో సహా ఆయనయందు లయమవడమే నిరోధం. దీనిని అవాంతర ప్రళయమంటారు. 9. ముక్తి ఈ శరీరాదుల్లో నేననే భావం వదలి స్వస్వరూపం పొందడమే. సాధర్మ్యం సారూప్యం పొందడమే ముక్తి. 10. భగవదాశ్రయం. ఉత్పత్తి స్థితి లయములకు ఆశ్రయమని పేరు అదే పరమాత్మ. ఈ 10వ దానికి పైవన్నీ సహాయకారులు.

భగవంతుడే (ఆ పరమాత్మే) విరాట్‌కీ శరీరానికీ అధిష్ఠాత. అధ్యాత్మికుడు. ద్రష్ట. జీవుడు కూడ, శరీరాభిమానిన్నీ. అధిదైవికుడున్నూ. సూర్యాదుల రూపంలో ఉన్నవాడన్న మాట. విరాట్ పురుషుడే అధి భౌతికుడు. భౌతికం దైవం, అనుభవించేవాడూ- అధివృత్తుల తత్త్వం తెలిసికొంటున్నవాడూ అతడే-ఆత్మ.

పురుషుడనబడే ఆ పరమాత్మ నారాయణమూర్తిగా లక్ష్మీ సహితుడై సముద్ర మధ్యమంలో శేషశాయిగా బ్రహ్మకు సాక్షాత్కరించడానికి పూర్వం సర్వమూ ఏకమయిన స్థితిలో ఉన్నాడు. ఈ పంచమహాభూతాలు, పుణ్యపాపాలు, కాలం, స్వభావం జీవుడు ఆ నారాయణుని అను

గ్రహముంటే కానవస్తవి. లేకపోతే ఉండనే ఉండవు. ఆ సర్వేశ్వరుడు యోగనిద్రనుండి మేల్కొన్నాడంటే అర్థం, సర్వం నేనే అనే స్థితినుంచీ ఏభావానికాభావం "నేను" నేనూ" "ఆశక్తి కలిగినవాణ్ణి" అనుకొంటూ తన తన శక్తుల ప్రతిభను ప్రకటితం చేయడం అయింది అని అర్థం.

ఉపసృష్టి

నారాయణుని శక్తిరూపమైన అండము మూడు విధాలయింది. నారాయణుడే ఆ మూడు విధాలనాలి. అధిభూతం అధిదైవం, అధ్యాత్మం. అవే దేహ శక్తి. ఇంద్రియ శక్తి, మనశ్శక్తి అయినయి. ప్రాణం ఆకాశం నుంచి పుట్టింది. ప్రాణాన్ని అనుసరించి ఇంద్రియ శక్తి ఉంటున్నది. జీవుని అనుసరించి ఈ మూడూ ఉంటయి. అతడు ఆజ్ఞ యిస్తే ఇవి తప్పకొంటయి. అంత కాలం మాత్రమే అవి పనిచేసేది. ప్రాణం కదులుతుంటేనే ఆకలి దప్పికలు పుట్టినయి. వాటి తృప్తికి ప్రయత్నం వల్లనే నోరు పుట్టింది. నాలుక నోటిలో పుట్టింది. రసాస్వాదనం చేస్తోంది. అలాగే విరాట్ పురుషుడు మాట్లాడ గోరంగానే అగ్ని వాగింద్రియాలూ పుట్టినయి. మాట కలిగింది. అలాగే విరాట్‌నుంచీ శ్రోత్రత్వక్ చక్షులూ పాణి పాద పాయూపస్థలూ కూడ పుట్టినయి. ఇవన్నీ ఆ పరమాత్మ జంతురతుడైనపుడు- అంటే జీవుడైనపుడు ఆయన్ను అనుసరిస్తూ ఉంటాయనేది మరువరాదు.

ఆత్మ మాయను అధ్యయనం చేయాలని కోరింది. వెంటనే హృదయం పుట్టింది. మనసే అంతరింద్రియం.

దానికి చంద్రుడు అధిష్ఠాన దేవత. ఇలాగే భూమి రాపోఽనలో వాయుఃఖం మనో బుద్ధులుదయించి బయటి శక్తులుగా (పరాశ క్తులుగా) ఉన్నాయి. ఇదే భగవంతుని స్థూల రూపం. మన ఊహల్లో మనకు సూక్ష్మ రూపం అనబడేది. అపరాశక్తి అదే!

ఇలా కర్మ అనేది లేని భగవంతుడు మాయ అనే మెలిక పెట్టి రూపం ధరించి నామరూపాత్మకుడైనాడు. 'వాడువేరు వీడు వేరు' అని వ్యవహరించడమే ప్రపంచ రూపం. దీన్ని రక్షిస్తున్నాడాయన. తరువాత నశింపు చేస్తాడు. ఇలా ఆయన చేస్తున్నట్లు చూడగలగడం విజ్ఞానం.

ఈ సృష్టి కర్తృత్వం పరబ్రహ్మకు లేదనాలి. లేదన డానికే బ్రహ్మ అనేవాడు సృష్టి అయింది. కాలం, సూక్ష్మ పరిణామాలు, అవాంతర కల్పిత మన్వంతరాది రూపం, దాని విభాగం మొదలైనవి తరువాతి స్కంధాల్లో వివరించుతారు.

ఇది ద్వితీయ స్కంధం.

భాగవత కథలు

తృతీయ స్కంధం

31. విదురుడు

కథల బాబాయి చెప్తున్నాడు :

సృష్టి మొదట్లో విష్ణుభగవానుడే బ్రహ్మకు భాగవతం చెప్పాడు. ఆ తత్త్వాన్ని శ్రీకృష్ణుడు భక్తులకు చిన్ని చిన్ని ముత్యాలుగా చెప్తూ వచ్చాడు- ఆచరణ వేదాంతిలాగా! ఆయన అవతారం చాలిస్తూ ఉద్ధవుడికి, చతుశ్శ్లోకీ భాగవతంచెప్పి స్ఫురింపజేశాడు. మైత్రేయుడు ఆ భాగవత తత్త్వాన్ని విదురుడికి చెప్పాడు.

ఇలా అని శ్రీశుకుడు చెప్పేటప్పటికి పరీక్షిత్తు అడుగుతాడు. "విదురుడు కౌరవసభలో ఉన్నవాడు ఎందుకు వెళ్ళిపోయినాడు వాళ్ళను వదిలి?" అని.

శుకుడు : "ఎందుకు వెళ్ళాడనేదానికి ఎన్నో కారణాలుండచ్చు. ధృతరాష్ట్రుడు అధర్మపరుడైనాడని కావచ్చు; పాండవుల్ని లక్కయింట్లో కాల్చినారని కావచ్చు; రజస్వలయి ఉన్న ద్రౌపదిని రచ్చకీడ్చి అవమానించినందుకు కావచ్చు; అరణ్యాలనుండి తిరిగివచ్చిన పాండవులకు వారి రాజ్యం వారికివ్వనన్నందుకు కావచ్చు; అన్నిటినీ మించి పరమాత్మే అయిన శ్రీకృష్ణుడు సంధిచేయాలని వచ్చి చెప్పిన మాటల్ని కౌరవులు పెడచెవిని పెట్టినందుకు కావచ్చు. విదు

డుడు మనసు విరిగిపోవడానికి ఇవన్నీ కారణాలు. ఇక శారీరకంగా అతడు నగరం విడిచిపోవడం ఎలా అయిందో చెప్తాను విను.

శ్రీకృష్ణుడు రాయబార సమయంలో చెప్పినమాటల్ని పాలించుమని విదురుడు ధృతరాష్ట్రుడికి బోధచేశాడు. "శ్రీకృష్ణుడు పరమాత్మ. జీవుడు ప్రపంచ విషయాలను విడిచి పరమాత్ముడ్ని ఆశ్రయించడం పరమధర్మం. అందు కని శ్రీకృష్ణుడి బోధనకు ప్రాధాన్యమియ్యి" అన్నాడు.

ఈ మాటల్ని ధృతరాష్ట్రుడు కేవలం చెవులతో విని ఊరుకొన్నాడు. దుర్యోధనుడు మాత్రం చీకాకుపడ్డాడు-విదు రుణ్ణి తిట్టటం ఆరంభించాడు. "మాసొమ్ము తింటూ మమ్మల్ను వ్యతిరేకిస్తున్నా" వన్నాడు. "నిన్ను దేశబహి ష్కారం చేశాం. పో" మ్మన్నాడు. విదురుడు తన మనసు అదివరకే తయారుచేసిన దోవనో శరీరాన్నికూడ ఆవెంటనే నడిపి రాజపేరోలగం విడచి-ధనుర్బాణాలను విడచి-బయటకు వెళ్ళిపోయినాడు. నగరం దాటిపోయినాడు.

మనో బుద్ధులు చెప్పిందల్లా చేయడానికి వీలులేదు శరీరానికి లోకంతో సంబంధం ఉండటంచేత లోకధర్మం పాటించాల్సిన అవసరం శరీరానికి ఉంటుంది. రాజు "పో వెళ్ళిపో-నిన్ను బహిష్కరించాను అనేవరకూ" అతడి శరీరా నికి స్వేచ్ఛ కలుగలేదు. ఇది ధర్మ విషయం.

ఎవడో దుష్టు డేదో అంటే సంసారం వదలివెయ్యాడ మేనా-తెలివి ఉన్నందుకు ఫలం?-అంటాము! విదురుడలా

పోయినవాడుకాదు. అతడిది జ్ఞానభక్తి. జ్ఞానంవల్ల పరమ సంతృప్తి కలుగుతుంది. విదురుడు అలాంటి స్థితిలోఉన్న వాడే! ఇప్పుడా మంత్రి ఉద్యోగం పోయింది. మనసులో కేవలం జ్ఞానం-భక్తి తప్ప మరేమీలేవుగనుక అలా వెళ్ళాడు. శాంతితో వెళ్ళాడుగాని, దుర్యోధనుడన్న మాటలకు ఉక్రోషంతో పోలేదు అనేది మర్చిపోకూడదు

అలా వెళ్ళి ఎన్నో పుణ్యక్షేత్రాలు దర్శించాడు. ఆశ అనేది వదలి ధనాన్ని తృణవతుగా చూశాడు. అవధూతవేషం సంప్రాప్తమయింది. అలా ఒక సంవత్సరం తిరిగి తిరిగి ప్రభాసతీర్థం చేరుకొన్నాడు.

ప్రభాస తీర్థంవద్ద ఆయనకు ఎవరో చెప్పారు-కౌరవ పాండవ యుద్ధం ప్రచండంగా జరిగిందనీ సర్వులూ సమసిపోయినారనీ శ్రీకృష్ణుడు ద్వారకకు వెళ్ళాడనీనీ. విదురుడు నిట్టూర్చి మళ్ళీ ప్రయాణంచేసి యమునానదికి వెళ్తాడు. అక్కడ శ్రీకృష్ణ భక్తుడూ ఆయన చెలికాడూ అయిన ఉద్ధవుడు కన్పిస్తాడు.

ఇద్దరు భక్తులు కలిస్తే భగవంతునిగూర్చే వారు మాట్లాడుతారు. ఉద్ధవు డెంత భక్తుడంటే చిన్నతనంలో శ్రీకృష్ణుని పూజిస్తూ తిండిసంగతే పూర్తిగా మర్చిపోయే వాడుట. తల్లి వచ్చి అన్నం సంగతి జ్ఞాపకం చేసినా అతడి మనసు దానిపైకి వెళ్ళేదికాదుట. అలాటి ఉద్ధవుని విదురుడు కలిసి నమస్కరించి ప్రశ్నిస్తాడు—

"శ్రీకృష్ణ ప్రియుడా! రామకృష్ణుల రూపంలో భగవంతుడు శూరసేనుడి ఇంట్లో ఉదయించాడుకదా-ఆ పహా

త్ముడు-సుఖంగా ఉన్నాడా? ఆయన మా కురు వంశానికి పూజ్యుడు. ఆ రుక్మిణీపతి క్షేమమా? ఉగ్రసేనుడికి రాజ్య మప్పగించిన ఆ నిస్స్వార్థుడు క్షేమమా? ఆయన కుమారులు, ప్రద్యుమ్నుడు, అనిరుద్ధుడు, సాంబుడూ క్షేమమా? సాత్యకి, సంకర్షణుడు, అక్రూరుడు దేవకి పాండవులు అంతా క్షేమమా? ధృతరాష్ట్రుడు క్షేమమా? అని అడిగాడు.

శ్రీకృష్ణుడు పరమాత్ముడేనంటూ ఆయన క్షేమం చెప్పమంటంలో అర్థమేమిటి అనద్దు. కర్మఫలంవల్ల ఆయనకు దేహం కలుగలేదన్న మాటేగాని, తానై దేహం కలిగించు కొన్నాడుగదా-అందుకని అడుగుతున్నానన్నాడు.

ఉద్ధవుడు శ్రీకృష్ణ నిర్యాణవార్త చెప్పడానికి దుఃఖంతో నిర్విణ్ణుడై సతమతమైపోయినాడు. కండ్లనీరు కారుస్తూ శ్రీకృష్ణ గుణగణాలనే స్మరిస్తూ ఆయన నిర్యాణ విషయం ఇలా చెప్తున్నాడు-"విదురా! యాదవులు దౌర్భాగ్యులు! శ్రీకృష్ణుణ్ణే పరమాత్మగా తెలియక కేవలం తమ లోనున్న ఒకానొక శ్రేష్ఠుడుగా మాత్రం మన్నించేవాళ్ళు. ఆ సర్వమంగళదాయకమైన శ్రీకృష్ణ పరమాత్మ స్వరూపం పరమాత్ముడే ఉపసంహరింప చేశాడయ్యా!"

విదురుడి శ్వాస క్షణం ఆగింది. కండ్లనీరు జారినయి. శ్రీకృష్ణుని విగ్రహాన్ని మనసులో చూస్తూ ఉండిపోయినాడు. ఉద్ధవుడు అది గ్రహించి, నిమీలిత నేత్రుడై-ధర్మరాజు రాజసూయంలో సర్వులంచే ఆశ్చర్యంతో ఆరాధింపబడిన ఆ శ్రీకృష్ణ లీలామానుష విగ్రహం మరచిపోలేను. నిజంగా బ్రహ్మ కౌశలానికి అది ఎంత కీర్తిని తెచ్చిపెట్టింది! ఆ చిరు

నవ్వు, సంతోషం, దివ్యత్వం గలిగిన ఆయన శరీరం ఇప్పుడు అంతర్ధానమయింది.... ఆ మహానుభావుడెన్నో మహత్కార్యాలు చేసికూడ స్వధర్మం పాటించాడు! తలిదండ్రులకు భక్తి చేశాడు-తనను ద్వేషించిన చైద్యుడికి మోక్షం ప్రసాదించాడు. పూతన ప్రాణాలను పాలతో కలిపి త్రాగి 'పూతపూతన'గా చేశాడు. యుద్ధంలో ఆయన్ను చూస్తూ చనిపోతున్న ఎదిరి సైన్యంలో వారందరికీ విష్ణులోకప్రాప్తి కలిగించాడు.

మధురలో జనించినా సత్త్వగుణాత్మకులైన గోపికల్ని ఉద్ధరించి శుద్ధ సత్త్వంలో చేర్చడానికి నందవ్రజం చేరాడు. నందవ్రజాన్ని వేణుగానంతో స్వర్గం చేశాడు. కాళీయుణ్ణి హ్రదంలోనుంచి వెళ్ళగొట్టి దాన్ని తీర్థంగా చేశాడు. తిరిగి మధురకు వచ్చి రజోగుణాత్మకులకు ధర్మం చెప్పాడు. కంసుణ్ణి చంపి ఉగ్రసేనుణ్ణి రాజుచేసి తాను ధర్మరక్షణకు నిల్చాడు. మృతుడైన గురుపుత్రుణ్ణి మానవాతీత శక్తులతో దర్శించి తెచ్చి గురుదక్షిణగా సమర్పించాడు. దేవలోకం నుంచి పారిజాత వృక్షం తెచ్చాడు. పదహారువేలమంది రాజపుత్రికల్ని ఆకర్షించి పెళ్ళిచేసికొని ఆనందపరిచాడు.

తమోగుణాత్మకులైన రాజుల్ని కౌరవ పాండవ యుద్ధరూపమైన రజోగుణంతో రూపుమాపి సాత్వికులైన పాండవుల్ని మాత్రం మిగిల్చాడు.

కౌరవులు నశించారని శ్రీకృష్ణునకు సంతోషమూ లేదు. దుఃఖమూ లేదు. ఆయనది అనాసక్తకర్మ! ధర్మరాజును

ప్రభువుగాచేసి వంశాంకురమైన పరీక్షితును రక్షించి చివరకు తనవైన యాదవ కులాన్నే నశింపు చేయడానికి సంకల్పించాడా పరమాత్మ!

విదురుడి కండ్లు చెమర్చినయి. "అది ఎలా జరిగింది" అన్నాడు

ఉద్ధవుడు చెప్పాడు. "ఒకప్పుడు కొందరు మునులు ద్వారకకు వచ్చారు. కొందరు యదుకుమారులు ఒకడికి ఆడ వేషంవేసి తెచ్చి "ఈ పిల్లకు పుట్టబోయేది మగా? ఆడా? చెప్పండని వారిని ప్రశ్నించారు. మునులు అది గ్రహించి కోపించి "మీయాదవ కులానికి ముసలం పుట్టుతుంద"న్నారు. నిజంగా ముసలమే ఆ వేషంనుంచీ క్రిందపడుతుంది. దాన్ని అరగమారి నశింపుచేసి ప్రభాస తీర్థంలో కలిపేస్తారు.

కాని, శాపం రూపం ధరించాలికదా! పితృకర్మలూ పుణ్యకర్మలూ చేయడానికి యాదవులంతా ప్రభాస తీర్థంచేరి అక్కడ పుణ్యకర్మలెన్నోచేసి దానాలిచ్చి చివరకు వంటలు వండి తిని త్రాగి ఒకరినొకరు ఎకసక్కెలాడుకొంటున్నారు. దైవవశాత్తు క్రౌర్యాలు పెరిగి తానెదుర్కొంటున్న దెవరో తెలీకుండా చంపేసుకొంటారు. ఎవ్వరూ బ్రతకలేదు నేనూ శ్రీకృష్ణుడూతప్ప.

నేను ఆ మహాత్ముని అనుగమించి అరణ్యంలోవలి కెళ్ళాను. అక్కడ ఆయన వీరాసనంలో కూర్చొన్నాడు. మైత్రేయుడుకూడ అక్కడకు వచ్చాడు. శ్రీకృష్ణ పరమాత్మ మాకు 'భాగవతం' ఉపదేశించాడు. తాను అవతారం చాలిం

చిన తరువాత భాగవత తత్త్వ ప్రచారానికిగాను మమ్మల్ని మిగిల్చుతున్నట్లు చెప్పాడు. మైత్రేయుడితో నీ సంగతికూడ ఏదో చెప్పాడు. ఆతడిదయ నీపై ఉంది" అన్నాడు.

విదురుడు మనసు వ్యథచెందిపోయింది. ఐనా వివేకం చేత ఈ మానసిక స్థితిని జయించి ఉద్ధవుని ఆ భాగవత తత్త్వం తనకు చెప్పవలసిందని అడుగుతాడు. కాని అందుకు మైత్రేయుడొక్కడికే భగవంతుని ఆజ్ఞ అయిందని ఉద్ధవుడు తెల్పి తాను బదరికాశ్రమం వెళ్ళిపోతాడు.

విదురుడు ఉద్ధవుడు చెప్పిందంతా తలచితలచి, కన్నీళ్ళుకార్చి మళ్ళీ ప్రయాణం చేశాడు. చివరకు గంగా తీరంలో మైత్రేయుణ్ణి దర్శిస్తాడు.

మహాభక్తులిద్దరు మళ్ళీ కలిశారు. కాని, విదురుడు భాగవత తత్త్వాన్ని మైత్రేయునివద్ద నేర్వాలన్న కాంక్షతో ఉన్నాడు. మైత్రేయుడు [illegible] తత్త్వాన్ని శ్రీకృష్ణుడి ఆదేశం ప్రకారం విదురుడికి చెప్పాలని [illegible] ఉన్నాడు.

32. భాగవతతత్త్వం-సృష్టిభావన

విదురుడంటున్నాడు — మైత్రేయ మునీ! నీవు విష్ణు భక్తుడవు. నేను నీ భక్తుణ్ణి అనుగ్రహించి నాకు అధ్యాత్మ తత్త్వ రహస్యాన్ని తెలియజెయ్యి. మానవుడు లోక కర్మలను సుఖంకోసం చేస్తున్నాడు. అయినా [illegible] దుఃఖాన్నే

పొందుతున్నాడు. అందుకని యేది యుక్తమనే విషయం తెలిసేట్లు చెప్పాల్సింది. భగవంతుడు హృదయంలో ఉండి ఏ జ్ఞానాన్ని ప్రసాదిస్తాడో అది నాకు ప్రసాదించు. భగవానుడీ జగత్తునెలా సృష్టించాడు? ఎలా పోషిస్తున్నాడు? తిరిగి దీన్ని తన హృదయాకాశంలో నిలిపి ఎలా యోగమాయలో నిద్రిస్తున్నాడు? మళ్ళీ బ్రహ్మాది అనేక రూపాలుగా ఎలా అవుతున్నాడు? ఈ సంగతులన్నీ నాకు తెల్పాల్సింది" అన్నాడు. ఆ పరమాత్మ మానవుడిగా అవతారమెత్తి ఏఏ కర్మలు చేశాడో తెల్పాల్సింది" అన్నాడు.

మైత్రేయుడు విదురుణ్ణి ఈ ప్రశ్న నడిగినందుకు ప్రశంసిస్తాడు. తనకు భగవంతుడిచ్చిన ఆదేశాన్ని తలచి చెప్పటం ఆరంభిస్తాడు.

సృష్టికి 'పూర్వం' - అది ఎప్పుడని చెప్పను! ఇలా ప్రపంచం కనుపడకపూర్వం అనుకో. అప్పుడు ఇవన్నీ ఏవీ లేవు. ఉన్నది ఒక్కడే. రూపులేదు అతడికి. కనుపడటు కనుపడింది ఎవరికి? ఎవరూలేనేలేరు కదా! ఒకవేళ కన్నులున్నా కనుపడదనేది ఊహించు. దీనినే దృక్ లేదు దృశ్యం లేదు అనటం! దృక్ దృశ్యభేదం లేదు. అయితే ఆ దృక్ దృశ్యభేదం లేంది అప్పుడా? ఎప్పుడైనా? అప్పుడూ లేకపోతే ఇప్పుడూ అంతే అన్నానంటే "అలా ఎందుకవుతుందంటావేమొ!" ఆ మాటలా వుంచు.

ఈ దృక్దృశ్యభేదం లేని పరమాత్మ అప్పుడున్నాడంటే ఇప్పుడు లేడా అనబోకు ఆయన చిత్ స్వరూపంలో ఉన్నాడు. కేవలం భావ స్వరూపమే అది. తాను సత్. ఎందుకనంటే ఉన్నది తానుగనుక. ఇంకొకటేదీ లేదు-సర్వంలో తాను ఆవరించి-కాదు-తానే అయి ఉన్నాడు. ఇంకా సర్వమేమిటి తానుగాక నిజానికి! మనకు స్పష్టమైన భావం కలుగడానికి ఈ భాషలో అలా అంటాముగాక!

తాను సత్. అలాగే ఉండిపోయినంతకాలం సర్వమూ అనే మాట లేదు- సర్వమూ తానే. ఇలాటి స్థితిలో 'చిత్' అనే అతడి శక్తి యోచించుతోంది-"తన స్వరూపమేమిటి" అని. ఒకసారి కనుపించేది ఇంకోసారి మారిపోతూ ఉంటున్నట్లు భావన కలిగింది. అనగా సత్ అయిన తాను అసత్ అయినదాన్ని అనుభూతి చేస్తున్నాడు. ఇది మహత్ స్థితి. ఈ మహత్ కేవలం పేరు. ఉన్నది ఆ 'సత్' మాత్రమే. "సత్ ఇదీ"అని, దీని లక్షణమిది అన్నప్పుడు దానికి వ్యతిరేక భావం 'అసత్ కాదా? ఐతే సత్ అసత్‌లు రెండా? లేక ఒకటా? నిర్వచన మొకటే. స్థితులు రెండు! ఈ రెంటి కలయిక ఏదో అది మరొకపేరుతో ఉంటుంది. ఆపేరే మహత్. ఇది భగవంతుడే. ఇంకేదీకాదు.

ఈ 'మహత్' సృష్టికి ఆధారం! అందుకే దాన్ని గూర్చి ఈ పదాలు చెప్పటం! అయితే - సత్-అసత్ అనే వాటికి భేదం ఉందా? లేదా? మహత్ అని చెప్పుకొంటున్నంత వరకూ లేదు. ఈ మహత్‌లో అసత్ నిశ్చయమై రూపం ధరించే వరకూ తేడా రాదు.

చిత్ అనే లక్షణం కారణంగా ఆలోచనతో కూడిన బుద్ధి పరమాత్మయందు రూపొందుతోంది. దానికీ స్వరూపం లేదు. ఈ బుద్ధే అహంకారానికి కారణం కాబోతోంది అనేది మరు శబ్దం. ఏమిటీ అహంకారం?

సత్ అయిన పరమాత్మ-చిత్ కూడా అయిన పరమాత్మ కారణంగా "నేనెవరు?" అని ప్రశ్నించుకొని ఊహ చేయడం ఆరంభించాడు. ఇదే మహత్ స్థితే. కాని, ఆ సమయాన ఈ మహత్‌తో అసత్ కూడ చేరిందిగనుక, పరమాత్మలోని ప్రత్యణువూ (అప్పుడు అణువుమాత్ర మెక్కడుంది సర్వమూ అంటాం) ఎక్కడికక్కడ చిత్‌ను పరావర్తింపచేస్తూ నేను ఇదే- ఇంతవరకే-నేను అదే అంతవరకే అనే అబద్ధాన్ని అనుసంధానం చేయడం కలిగింది. ఇదె భ్రమ. నా కలం 'నేనే' ఈ వ్రాస్తున్నాను అనుకొంటే! నా నాలుక నేను వేరు ఈయన వేరు అనుకొంటే?-అనుకొంటె కొంపలు పోత వని కాదు చెప్పేది. దానిని జీర్ణం చేసుకోవచ్చు! కాని, అది అబద్ధం-భ్రమ-అని చెప్పటం! ఈ 'నేను' ఆ 'నీవు' ఆ 'వాడు' అనే ఈ పరిమితులు నిజమని భావించుకునే భ్రమే-అబద్ధమే అహంకారం! మహత్తు చిత్‌తో కలిసి బుద్ధిగానై ఆలోచన లతో అహంకారంగా మారి నడుస్తోంది పరమాత్మలో!

ఏమిటీ ఆలోచనలు? అవెందుకూ ఆ పరమాత్మకు? అది చిత్ లక్షణం!! ఆయన సత్ చిత్ ఆనందాల కూడలిగదా! రెండు చేతుల వ్రేళ్ళు దగ్గర దగ్గర పెట్టి రెంటికీ తేడా చూస్తే ఆనందిస్తాము. ఒక చేతిలో గీతలకూ రెండో చేతిలో గీతలకూ తేడా ఉన్నదని ఆనందిస్తాము. భగవంతుడి ఆనందమూ ఇలా

టిదే. స్వార్థం అనేది ఈ విమర్శలో- చేతుల తేడా చూడటంలో - ఉండదు. పట్టిగా ఫలాని తేడా అని చెప్పడమే అక్కడి ఆశయం! అందుకే ఆనందం!! అది కేవలం "లీల" అనడం అందుకే. శ్రీకృష్ణుడు చేసిన పని 'లీల' అనే కారణం స్వార్థ రహితమై, అది ఉంటున్నది గనుకనె ఈ అహం తత్త్వం నుంచి అంటే ఎక్కడి కక్కడ 'నేను' వేరు - ఇంతవరకే - అనుకొనే తత్త్వం నుంచే ఈ ప్రపంచం పుట్టింది. మహత్ అహంకు దిగటంతో పరమాత్మ ప్రపంచభావ మయినాడు. ఎలాగో విను.

అహంకారం మూడు రకాల గుణాలై కనుపించింది. అవి సత్త్వ రజ స్తమోగుణాలు. పరిమితి గలిగిన నేను, "నేనుకా" దన్న పరులు అన్న ఈ అందర్నీ జయించి - పరిపాలించి వాళ్ళందరి సుఖాన్నీ నేనే పొందుతాననుకొనే లక్షణం. ఇలా నేను ఒంటరినై 'అహం'గా ఉన్నాను మిగతా వారూ అలానే ఉన్నారు. ఈ పరిమితి నొదిలి పరమాత్మలో చేరుతా ననుకొంటే అది సత్త్వ లక్షణం, మీ బ్రతుకు మీరూ నా బ్రతుకు నేనూ బ్రతుకుదాము. నా సుఖం నేను చూసుకుంటాను అనుకోవటం రాజస లక్షణం. ఈ మూడు గుణాలూ కలగలుపై రకరకాల పాళ్ళు కలిగి కోటానుకోట్ల రకాల గుణాలుగా మారి పనిచేస్తాయి.

గుణాలు సృష్టికి మొదటి కారణమైతే 'కాలం' రెండో కారణం. ఒక సంఘటనకూ ఇంకో సంఘటనకూ మధ్యగల భావమేదో అదేకాలం - కాలభావం! మూడవ కారణం కార్య కారణ సంబంధం. వీటికి బద్ధమై ప్రపంచ సృష్టి స్థితీకూడ

నడుస్తున్నది. భగవంతుడు ప్రత్యేకంగా కోరి ఈ సూత్రాలను అధిగమించినట్లు భగవంతుని చెయిదాలు తెల్పుతయి.

అహంకారంలో మూడు గుణాలూ చేరినయి. అప్పుడు సత్త్వ గుణంవల్ల దేవతలు సృష్టి అయినారు. దేవతలంటే సద్భావనలు. రాజసంవల్ల మననుతోడై, జ్ఞానం స్ఫురిస్తోంది. మనసు అనుకొన్న పనిచేయడానికి అనువైన కర్మేంద్రియ స్ఫురణం కలిగింది. తామసగుణంవల్ల శబ్దభావం దానివల్ల ఆకాశభావం కలిగింది.అప్పుడు శబ్ద స్పర్శల భావాలూ, వాటివల్ల వాయుభావం, శబ్ద స్పర్శ రూపభావాలు వాటివల్ల తేజోభావం ఇలా కలిగినయి. శబ్దస్పర్శ రూప రస భావాలతో నీటిభావం, అలాగే శబ్దస్పర్శ రూప రస గంధ భావాలూ వాటివల్ల పృథ్వీభావం కలిగినయి. భగవంతుడు వీటికిభిన్నంగా ఎక్కడో ఒక మూల ఉన్నాడనుకోవద్దు. అతడు ఈ సర్వంలోనూ ఇంకా సర్వత్రాను ఉండి ఉన్నాడు. ఈ మార్పులన్నీ భగవంతుని స్థితిలోనే వచ్చినవంటే కొంత భావించటం తేలిక కావచ్చు! కాని ఈ సృష్టిగా అయినవన్నీ అప్పటికి తిరిగి సృష్టిని ప్రచోదయించ కలిగినవికావు. వాటి కేలాంటి స్వయం శక్తిగాని లేదు. సూక్ష్మ శరీరంలోని భాగాలు మాత్రమేగాని ప్రచోదయింపగలిగే శక్తి లేకుండా ఉన్నాయి.

ఆ కారణంచేత ఆ భావాలు పరమాత్మని ప్రార్థించినయి. "స్వామీ! మేము ఏమీ పని చేయలేని స్థితిలో ఉన్నాము. నీ అనుగ్రహం లేందే సృష్టి నడవదు. అనుగ్రహించు" మన్నాయి. అందుకని పరమాత్మ గుణాలూ, కాలం, కార్య కారణ సూత్రాలతోపాటు తానే 23 తత్త్వాలుగా ఐనాడు.

ప్రకృతి, నిర్ణయ శక్తి (బుద్ధి), గ్రహణశక్తి (మనసు) పంచ భూతాలు, దశేంద్రియాలూ ప్రాణాలయిదూగానై ఆ సూక్ష్మ శరీరంలోనే చేరాడు. మహత్‌లో పుట్టిన బుద్ధికీ ఈ బుద్ధికి తేడా ఏమంటే ఈ బుద్ధి గుణాలతో కూడిఉన్నదనేది తెలియాలి.

పంచీకరణ జరిగింది. ఐదు భూతాలూ పగిలిముక్కలై విడిపోయి మళ్ళీ కలగలుపు అయి బుద్ధీ మనసులు కోరినట్లుగా రూపొంది నిలిచినయి. అదే పదార్థ భావం. ఇంద్రియాలకు తెలుస్తున్నది! అదే విరాట్టు!!

అప్పటికి భూతాలు లేవు. తరువాత భగవంతుడు వాటిని గూర్చి తలచాడు. అప్పుడు ఆ విరాట్టుకు జ్ఞానశక్తి ఉన్నట్లు ప్రకటన మయింది. దేవతాదులు జ్ఞానవంతులయినారు. క్రియాశక్తి కలిగింది. దశ విధ ప్రాణ వృత్తులు కలిగినయి. అధిదైవిక శక్తి నందుకొన్నారు దేవతలు. ఆధ్యాత్మిక శక్తి అంతటా ఆవరించింది. అధి భౌతిక శక్తి ద్యోతకమయింది. భూతాల సృష్టి అయిందని తెలిసింది అలా.

పరమాత్మ ఇచ్ఛయైన సృష్టి పూర్తి చేయడానికిగాను, విరాట్‌కు ముఖం కలిగింది. అందులో అగ్ని ప్రవేశించాడు. ఆ ముఖానికి ఉచ్చారణ శక్తి కలిగింది. దవడలు విరాట్టుకు కలిగినయి. వరుణు డందులో ప్రవేశించి రసాస్వాదన నిచ్చాడు. అశ్వనీ దేవతలు నాశికలోచేరి గంధాస్వాదన మిచ్చారు. సూర్యుడు నేత్రంలో చేరి రూపం, వాయువు చర్మంలో చేరి స్పర్శలిన్ని కలిగించారు. దిక్కులు చెవుల్లో

జేరి శ్రుత జ్ఞానమిచ్చినయి. విషయాస్వాదన శక్తి ఇలా కలిగింది.

మనోబుద్ధుల్లో చంద్ర బృహస్పతులు చేరి ఊహించడం, తెలివి కలుగటం నెలకొల్పారు. రుద్రుడు అహంకారంలో ప్రవేశించి కర్తవ్యం తెలిసే యుక్తినిచ్చాడు. బ్రహ్మ చిత్తంలో చేరగానే విజ్ఞానాస్వాదనశక్తి వచ్చింది.

విరాట్‌లో స్వర్గ మర్త్య పాతాళాలు కలిగినయి. ముఖంనుంచీ వేదం, బ్రహ్మ పదార్థ చింతనులూ కలిగారు. భుజాది ప్రదేశాల్లో క్షత్రియాదులు ఆయా గుణాలతో కలిగారు. దేవతలు పరమాత్మను సేవించడానికే ఈ సృష్టి చేశారు గనుక ఈ బ్రహ్మక్షత్రియ వైశ్య శూద్రులుకూడ పరమాత్మ సేవకే ఉద్భవించి ఉన్నారు. సర్వ భూతాలు ఉద్భవించినదందుకే. ఇది విరాట్ స్వరూపం. విరాట్‌ను ఎవరు వర్ణింపగలరు? నాకు తెలిసినట్లు నేను వర్ణించానన్నాడు మైత్రేయుడు.

విదురుడు ప్రశ్నిస్తాడు తిరిగి: నిర్గుణుడైన పరమాత్మ ఇలా భ్రాంతికి లోనై జీవుడుగానైపోవటమెందుకూ? మోహితుడు కావటం అనేదాన్ని అతడి విషయంలో ఊహించేదెలా? అన్నాడు.

అందుకు మైత్రేయుడు: నిద్రించి ఈ శరీరాన్నీ అవయవాల్నీ మర్చిపోవటల్లేదా నీవు? స్వప్నంలో శిరచ్ఛేదం పొంది జాగ్రత కొచ్చి అంతా అబద్ధం అంటావే! అలాగే పరమేశ్వరుని మాయ ఆయన్ను ఆక్రమించిందంటమూ అబద్ధమే. ఆ మోహ సమయాన పరిమితుడై జీవుడైనాడు భగవంతుడ

నేది మాత్రం నిజం! ఆ మోహం పోగొట్టితే అతడు పర మాత్మే! ఆ భ్రమను వదలిన జీవుడు "నేను" అనే పరిమితి పోయి పరమాత్మతా ననిఅనుభూతి చేయడం కద్దు.

ఇదంతా సూక్ష్మ సృష్టి విషయం. స్థూల సృష్టి చేయ డానికి బ్రహ్మ ఉదయించాడు. హరి నాభి కమలంలో. పర మాత్మ యోగనిద్రలో ఉన్నప్పుడు ఆయన బొడ్డునుంచీ ఆ పద్మం పుట్టింది. అందులో నుంచీ వచ్చిన ఆయనకు ఏం చేయాలో తోచలేదు. ఆ పద్మనాళంలోకి వెళ్ళి నూరు సంవ త్సరాలు తిరిగాడు. ఏమీ తెలీలేదు. తిరిగి పైకివచ్చి చిత్త నిరోధం చేసి సమాధి చేరాడు. ఆ సమాధిలో శ్రీ మన్నారా యణమూర్తి రూపంలో ప్రపంచం దర్శనమై జ్ఞానబోధ అయింది.

ఆ నారాయణ మూర్తి ధరించిన పీతకౌసేయ వాసపు కాంతి ప్రపంచంలోని సంధ్యా కాంతిగా, కిరీటం మేరు శిఖరంగా ఆయన హారాలూ మాలికలూ దేశంలోని నదులుగా తులసీ దామాలు ఔషధ లతలుగా కన్పడుతున్నాయి. ఆయన రూపమే సర్వ ప్రపంచమనే జ్ఞానం బ్రహ్మకు తెలుస్తున్నది. బ్రహ్మ ఆయన్ను భగవంతుడని ఎరిగి స్తుతిస్తున్నాడు.

"ప్రభో! నీ విప్పుడు సృష్టి కర్తవై ప్రకాశిస్తున్నావు. దేహధారులకు నీ రూపం తలుచుకోవడంకూడ సాధ్యంకాదు. కనుపడింది ప్రపంచం మాత్రమేననుకొని వ్యవహరిస్తారు. భగవంతుడే ప్రపంచ రూపంలో ఉన్నాడన్న ప్రత్యక్ష జ్ఞానం తెలిసికోలేరు. నీదయవల్ల నాకే వివేకం కలిగింది.

సత్పురుషులకయితే ఈ రూపం గ్రాహ్యమవుతుంది. ప్రపంచ రూపం నీలో చూస్తూ దానిలోని కామక్రోధాదులచేత ఆకర్షితులై వాటిని ఆసిస్తూ అమంగళకరమైన పనులు చేయడానికే నిరీశ్వరవాదు లుపక్రమిస్తారు. తృష్ణచేత బాధలు పడుతుంటారు. నీ భక్తి చేయందే వారికి శమనం కలుగదు గాక, ఈ భయాలను పోగొట్టడానికే నీవు అవతరిస్తావని నాకు తెలుస్తోంది. అంతటి మహాత్ముడవయిన నీకు నమస్కారం

"ప్రభో! సృష్టించాలనే భావం నాకు ఉదయించింది. కాని, ఆ పని చేస్తూంటే నా మనసు ఆ సృష్టి కౌశలంలో తగుల్కొని నిన్ను మర్చిపోతుందేమోనని భయమవుతున్నది. అలా గాకుండ చూడాల్సింది" అని ప్రార్థించాడు. అందుకు శ్రీమన్నారాయణమూర్తి చెప్పిన మాటలు బ్రహ్మకు తోచినయి.

"నీవు చేసే కర్తవ్యం దాటిన వాడవై దుఃఖంలో పడకు. నన్ను భజిస్తూ కర్తవ్యంచేస్తూవుండు. తపస్సు చెయ్యి. ఇదే భాగవత తత్త్వానికి కీలకం". అన్న మాటలు విన్నాడు బ్రహ్మ! ఇంకా- "నీ చిత్తమెపుడు మత్పదాంబుజ యుగళంబు మరిగియున్న కతన రాజసగుణమున కలుగదఘము!!" అనటం విన్నాడు.

బ్రహ్మ నారాయణ మూర్తి చెప్పినట్లే ఎంతోకాలం సు చేసి, తపశ్శక్తిచేత అభివృద్ధి పొందిన విద్యాబలంతో వంతునిలో ముజ్జగాలూ చూడగలిగినవాడై, తిరిగి. జాగ్రత్తు వచ్చి పధ్నాలుగు భువనాలను సృష్టించాడు స్థూలంగా.

33. బ్రహ్మచేసిన సృష్టి

పరమాత్మ సర్వత్ర ఉన్నవాడు. ఈ పరమాత్మలో ఆయన సృష్టిలో నామ రూపాల భావనవల్ల భ్రమకలిగి అసత్‌కూడ ఉన్నట్లు తోచింది. ఆ సమయంలో సత్ అసత్‌లు రెండూ కలిసి మహత్ అని పిలువబడినయి. మహత్‌లో అహంకారం ఉద్భవించింది. దానికి గుణాలుతోడై పంచ భూతాలుద్భవించినయి. ఈ మహత్ అహంకారం పంచ భూతాలూ అనేవి మూడూ మూడు సర్గలయినయి-ఇలా మైత్రేయుడు చెప్తున్నాడు.

ఈ సృష్టి ఒక పెద్ద అండంగా ప్రళయ సమయంలో జలంలో తేలి కొన్ని వేల సంవత్సరాలున్నది. ఈ సమయంలోనే-త్రిమూర్తులలో ఒకడైన ఆ బ్రహ్మ, నారాయణమూర్తి నాభిలో జన్మించిన కమలంలో ఉద్భవించాడు. ఆ తరువాత మిగిలిన సర్గలు కలిగినయి.

నాల్గో సర్గలో ఇంద్రియాలూ, ఐదవ సర్గలో మనసూ ఆరో దానిలో ఆవరణ విక్షేపాలూ పుట్టినయి. ఇంతవరకూ ప్రాకృత సర్గలు అంటాము— ఏడో సర్గలో స్థూలసృష్టి-చెట్లూ - చేమలూ కలిగినయి. ఎనిమిదవది జంతు సర్గ-లొమ్మిదవది-మనుష్య సర్గ ఈ మూడు వైకృత సర్గలంటారు. ఆ తరువాత దేవసర్గలు. విబుధులు, పితరులు, సురలు, కిన్నరాదులు సృష్టి అయినారు. విశ్వసృష్టి అయింది. ఎలాగంటే –

బ్రహ్మ నారాయణమూర్తి ఆశీర్వచనంతో మిగతా సృష్టికి ఉద్యమించాడు. భగవంతుడు చేసిన సృష్టిలో తానే

అసత్‌గానై అనేకథా విడిపోయి పై సర్గలను సూక్ష్మ సృష్టిగా చేశాడు గదా! ఆ ప్రకారమే బ్రహ్మ తానూ అవిద్యను ఆధారంగా చేసి సృష్టించాలనుకొన్నాడు. అవిద్యకు 1) తామిస్రం 2) అంధతామిస్రం 3) మోహం 4) మహామోహం 5) మతి విభ్రమం అనే ఐదు భాగాలున్నాయి. తామిస్రమంటే దేహాభిమానం. అంధ తామిస్రమంటే భోగేచ్ఛ. మోహమంటే కామ్యం పూర్తి కానపుడు వచ్చేకోపం. నేడుగా మనసులో పుట్టేదీమోహం. ఇక మహా మోహమంటే నేను నశించిపోతున్నాననీ, కోరికలు పరిపూర్తి కాలేదనీ నా పనంతా నాశమనీ. వాపోయే స్థితి. చివరకు బుద్ధినాశమై చిత్తవిభ్రమం! ఇవన్నీ చాల క్రూరమైన మూలకాలు.

వీటితో సృష్టిచేసి ఆ తరువాత దానివంక చూస్తే బ్రహ్మకు అంతా రాక్షసులు కలిగినట్లు తెలిసింది. బ్రహ్మ చీదరించుకొని తన శరీరం వదలేశాడు. ఆ శరీరం స్థూలమైన ఒక లోకమై అందులో ఆ రాక్షసులూ యక్షులూ ఉండడానికి అనువైంది. ఆ లోకాన్ని వారు తింటూ జీర్ణించుకొంటూ ఉన్నారు. ఆయన కోపంవల్ల భ్రుకుటి నుంచీ నీలలోహితుడు జనించాడు. అతడే రుద్రుడు.

బ్రహ్మ మరొక శరీరంపొంది సత్త్వ గుణభావనతో సత్త్వగరిష్ఠులయిన సనక సనందాదుల్ని సృష్టించాడు. వాళ్ళను చూచి సంతోషించి ఇక సృష్టి వారిని చెయ్యమన్నాడు. వాళ్ళు "ఛీ-ఛీ ఆ పని మా కెందుకు పరమాత్మ ధ్యానమే మాకు శరణ్య"మంటూ వెళ్ళిపోయినారు.

బ్రహ్మ మరొక శరీరం ధరించి జఘనంనుండి అతి లోలుపులైన అసురుల్ని పుట్టించాడు. వారు పరమ కాముకులై బ్రహ్మతోనే మైథునమపేక్షిస్తారు. బ్రహ్మ ఆ శరీరం వదలగానే అది సంధ్య అయింది. ఆ సంధ్యను అసురులు పట్టుకొని ఆనందిస్తారు. "అందుకే సంధ్యాకాలం అసురులది-అంటారు.

ఈ విధంగా బ్రహ్మ సృష్టిచేస్తూ తన చేతి నాబ్రహ్మజించి గంధర్వుల్ని అప్సరసల్ని సృష్టించాడు. వారికొక శరీరం వదలి లోకంగా ఇచ్చివేశాడు. అది వెన్నెల రూపంలో ఉన్నది. తిరిగి బ్రహ్మ "ఆలస్యం, ఉన్మాదం జృంభికం, నిద్రామూషాలతో కూడిన శరీరం ధరించి సృష్టిచేసేటప్పటికి పిశాచాలు గుహ్యకసిద్ధ భూతగణాలుదయించినవి. వీళ్ళనసహ్యించుకొని బ్రహ్మ ఆ శరీరం వారికి వదలి అదృశ్యదేహుడై తన్ను ఆన్నవంతునిగా చింతించి సృష్టి చేయడమారంభించాడు. అప్పుడు పితృ సాధ్యగణాలు పుట్టారు. బ్రహ్మ శరీరం అదృశ్యమైన శరీరం కనుకనే పితృగణాలు కనుపడక దేవభాగం పొందుతున్నారు శ్రాద్ధ హవ్య కవ్యాలు పితృ సాధ్య గణాల నుద్దేశించి చేయటం అందుకే

ఆ తరువాత బ్రహ్మ తిరోధానమనే శక్తిని ఆధారం చేసికొని నర సిద్ధ విబుధ కిన్నరులను పుట్టించాడు. వాళ్ళు తిరోధానమనే ఆ దేహాన్ని పుచ్చుకొన్నారు. ఆ మీదట కిన్నరులను కింపురుషులను సృష్టించాడు. వాళ్ళు ఇద్దరిద్దరుగా కలిసి గీతాలు పాడుకొంటూ వెళుతున్నారు.

ఎంత చేసినా బ్రహ్మసృష్టి ఎక్కడి కక్కడ ఆగిపోతోంది. ఎలాగు అని చింత పడుతూ తాను శయనించినవాడై ముందర తనను తాను కృతకృత్యుడుగా భావించుకొని, ఆత్మతుష్టి కలిగించుకొన్నాడు. దాని ఆధారంగా మనుష్యుల్ని సృష్టించాడు. వారు త్రిలోక వరులు. ఋషులు. వారు బ్రహ్మను స్తుతించి యజ్ఞయాగాదులు చేయడమనేది కలిగింది గనుక హవిర్భాగాలను మేము పొందగలుగుతున్నామన్నారు. ఋషులకు హవిర్భాగాలు అలా కలుగుతున్నవి.

బ్రహ్మ చిటుక వేస్తే దక్షుడు మొదలైన పదిమంది కుమారులు కలిగారు. వారితోపాటు క్రోధం, లోభం, వాణీదేవి కూడ పుట్టారు. బ్రహ్మ వాణిని చూచి మోహించాడు. మరీచ్యాదులూ నారదుడూ అప్పుడా బ్రహ్మ వాలకం చూసి వావివరుసలు లేవా నీకు. అంతటివాడివి ఇలా ఎలా ప్రవర్తించాలనుకొంటున్నా"వన్నారు. వెంటనే బ్రహ్మ తన శరీరాన్ని వదలివేసి వేరొక శరీరాన్ని చేపట్టాడు. వాణిని తన భార్యగా చేసికొన్నాడు. విద్యను బ్రహ్మ సృష్టించిం తరువాత తిరిగి ఆమెను తాను స్వీకరించేవరకూ ఆయనకు జ్ఞాపకశక్తి నశించింది, అందుకని ఏ సృష్టి చేయడం కుదరలేదు – తిరిగి క్రొత్త శరీరం ధరించి ఆమెను స్వీకరించిన వెంటనే ఆయన నోటి నుండి వేదాలు, హోతాది కర్మకాండలు, స్తోత్రాలు, శాస్త్రాలు, వర్ణాశ్రమ ధర్మం మొదలైనవెన్నో దేవభాషలో వినవచ్చినయి. ఋషులంతా విన్నారు.

బ్రహ్మ తన సృష్టి వృద్ధికాకపోవడానికి చింతపడుతున్న సమయంలో స్వాయంభువుడు-శతరూప అనే ఇద్దరుగా

తానే అయినట్లు భావన అయింది. అదీ సృష్టి. పురుషుడూ స్త్రీ ఇద్దరైనారు. వారికి ప్రియవ్రతోత్తానపాదులు కుమారులుగానూ, ఆకూతి దేవహూతి, ప్రసూతి, అనేవారు కన్యలుగానూ ఉదయించారు. ఆ కన్యలను రుచికుడు, కర్దముడు దక్షుడు అనేవారికి ఇచ్చి పెండ్లి చేశారు. ఇలా ఈ స్త్రీ సంతానంవల్ల జగత్తు పరిపూర్తి కావడం ఆరంభించింది.

స్వాయంభువుడూ శతరూపలుగా బ్రహ్మ విడిపోయే వరకూ సృష్టి మానసికంగా విజృంభించి జరిగింది. ఆ తరువాత స్త్రీ పురుషుల కలయికవల్ల జరిగింది. జనసామాన్యమైన సృష్టి ఇలా కలిగి ప్రభావయుతంగా నడిచిపోతున్నది.

బ్రహ్మ వాణిని చూచి మోహపడడం ఎలా కలిగిందో ఆ మోహాన్నే స్త్రీ పురుషులమధ్యగల ఆకర్షణగా చేసి బ్రహ్మ సృష్టి చేయాలని అనుకొన్నాడు. దాన్ని శతరూప స్వాయంభువులకు అంతరణ చేసినట్లున్నాడు. వాళ్ళనుంచీ శరవరంపరలుగా వచ్చిన ప్రజలూ నేర్చారు సృష్టించటం-

34. శ్రీ యజ్ఞవరహావతారము

స్వాయంభువుడు శతరూప ఉదయించంగానే వారు బ్రహ్మదేవునకు నమస్కరించి "తండ్రీ మమేమ్మం చేయుమని ఆజ్ఞ" అన్నాడు. బ్రహ్మ "సృష్టి చేయండి మీరిద్దరు. అందుకే మీరు నా నుండి ఉద్భవించారని తోస్తోంది" అన్నాడు. కాని, స్వాయంభువుడు- "నాయనా! నేను మీ కుమారుణ్ణి కనుక మీకు సంతోషం దేనివల్ల కలుగుతుందో

ఇది నాకు తెల్పవలసింది. అదే సత్కర్మ నాకు. నే చేయా-
ల్సిన సత్కర్మ ఏది?" అన్నాడు

బ్రహ్మ సంతోషించి "అవును నాయనా - తండ్రి ఏ పని చెప్తే అది చేయటం తనయునకు విధి. అదే పుండరీకలోచనుని పదసేవ కూడా అవుతుంది. నేను ఆ పరమాత్ముడైన నారాయణ మూర్తి ఆజ్ఞ ప్రకారం సృష్టి చేయాలని ఆశిస్తున్నాను. నీవు నా కుమారుడవై ఆ సృష్టికే పరిపూర్తి చేయవలెనంటే ప్రత్యక్షంగా పరముడూ యజ్ఞమూర్తి అయిన ఆ పరాత్పరుడు చెప్పిన యజ్ఞ యాగాలు చేయాల్సింది. ఆ క్రతు శక్తి ఎలా చేయటమంటే-,

"అనుపమ భక్తి - కేశవ సమర్పణ బుద్ధి గతుక్రియల్
[illegible]

అటుగాక "విపరీతులై యముక రానులు దంచి ఫలంబు నిండ గాక పెనుకీతిగా చేయరాదు. విష్ణు పరాఙ్ముఖ క్రియలూ చేయరాదు.

[illegible] యజ్ఞమునే హరి [illegible] కారణ విమారు గురించి చేయు నీ
[illegible] సృష్టి జెందెదు నీ కుమారుడున్
[illegible] కారణము నెమ్మి వహింపుము సజ్జనావళిం
[illegible] కర్మ మార్గమున పుత్రక దోష లతాలవిత్రకా!
అన్నాడు.

యజ్ఞాలు చేయవలసిందని తండ్రియాజ్ఞ. యజ్ఞమంటే [illegible] కర్మ. భగవత్పరం కాకపోతే అది కేవలం

క్రతువే. కర్మ చేయటం - భక్తిపరంగా చేయటం ఇవీ బ్రహ్మ ఆదేశించిన పనులు! ప్రజా సృష్టేమిటికి? అది ఫలం.

కర్మను భక్తిపరంగా చేసేటప్పుడు భక్తిదేనిమీద. ఆ తత్ పదార్థంమీద! తత్ ఎవరో తెలియటం జ్ఞానం. ముందు జ్ఞాన మెరిగి భక్తి పెంచుకొని ఆ తరువాత కర్మచేయాలా? అయితే జ్ఞానం చెప్పగలిగిందెవరు? కాదు - తెలియగలిగిందెవరు? చిత్త శుద్ధి కలవారు మాత్రమే. చిత్తశుద్ధి ఎలా వస్తుంది? యజ్ఞాలు చేస్తేగాని రాదు. అంటే చేసే ప్రతి కర్మనూ భగవత్పరంచేసి యజ్ఞంచేస్తేగాని చిత్తశుద్ధి కలిగి జ్ఞానం ఎరుగటం కలుగదు. కర్మ కరచరణాలతో చేస్తాం. అప్పుడే మనోబుద్ధుల్ని ('తత్' అనే భావం తేలిక పోయినా) ఎవరో "భగవంతుడ" ని చెప్పి అతడిపరంగా కర్మ చేయడంలో కర చరణాలను అనుకూలింపచేయాలి. అలా చేస్తే చిత్తశుద్ధి ఎప్పటికో కలుగుతుంది. ఏమిటీ చిత్తశుద్ధి?

చిత్తశుద్ధి అంటే చిత్తం శుద్ధ సత్త్వాన్ని చేరగలగటం! చిత్తానికి మూడు రంగుల కల్మషాలుంటాయి. అవి వాటివాటికి వీలయిన పాళ్ళలో ఉంటయి. తామసగుణం పాళ్ళూ రాజస గుణం పాళ్ళూ తగ్గించి సాత్త్విక గుణపు పాళ్ళు పెంచేయటమనేది మన ప్రయత్నం. యజ్ఞాలు చేయటం ఆ ప్రయత్నంలో భాగమే. దానివల్ల సత్త్వ గుణపు పాళ్ళు పుష్కలమై చిత్తంలో కల్మషం నామ మాత్రమై జ్ఞానం ఎరుగటం కలుగుతుంది. "ఎలా? ఎవరన్నా చెప్పద్దా?" అని సందేహించద్దు. ఎవరో చెపుతున్నట్లే తెలుస్తుంటుంది. అదే గురువు. ఒకప్పుడు శరీరంతో సహా ఎవరోవచ్చి చెప్పినా ఆ మాటలు అంతస్సులో

జ్ఞానప్రకాశం వెలుగయినప్పుడే నిజంగా తెలిసేది అదే గురువు అని తెలియాలి. అలా చిత్త శుద్ధి కలిగితే జ్ఞానం కలిగితే అప్పటి ప్రయోజన మేమిటి?

తాను చేసే కర్మను జ్ఞాన పూర్ణుడై నడుపుతుంటే ఆ 'తత్' అవగతమై "తానే ఆ తత్" అనే అతీత జ్ఞానం అనుభవానికి వస్తుంది. కర్మ, భక్తి, జ్ఞానాలు ఇలా జీవునకు అవసరమైన సాధనాలు. కర్మ సాధనతో 'కామం' అడ్డురాకుండా భక్తిసాధనలో లోభం అడ్డు రాకుండా జ్ఞాన సాధనలో అహంకారం అడ్డురాకుండా చూసుకోవాలి. జ్ఞాన స్థాయిలో ఉండి ఇక ఆ తత్‌తో ఐక్యం పొందే స్థితిలో సనక సనందాదులున్నారు. ఇంకా ఇంకా వేర్వేరు స్థాయిల్లో దక్షుడు, రుచి మొదలైన వాళ్ళున్నారు. రుద్రులింకో స్థాయిలో ఉన్నారు. ఇప్పుడు స్వాయంభువుడూ శతరూపలు ఇంకో క్రిందిస్థాయిలో ఉన్నారు. అంతకు పూర్వం బ్రహ్మ పుట్టించినవాళ్ళు అనగా మోహ, మహామోహ, తామిస్ర, అంధతామిస్ర, చిత్త భ్రంశాలనే వాటి ఆధారంగా జనించిన వారంతా - భక్తినొదిలి లోభం పెంచుకోవటం చేత పాపిష్టివారై భూమికి భారమై మొత్తం భూమితో సహా రసాతలానికి దిగిపోయి ఉన్నారు. బ్రహ్మ సంతానపు స్థితి ఇలా ఉంది.

ఈ పరిస్థితిని స్వాయంభువుడు తెలిసికొని బ్రహ్మకు జ్ఞాపకం చేశాడు. భూమి నుద్ధరించే దెవరు? అని. బ్రహ్మ కప్పుడు జ్ఞాపకమొచ్చింది,- విష్ణు యోగ నిద్రలో ఉన్న సమయంలో భూమి రసాతలానికి కృంగిపోయింది నీటిలో. దీనిని తిరిగి తెచ్చి నీటిపై తేలేటట్లు చేయగలిగిందెవరు? ఈ ఆలోచనతో బ్రహ్మ తిరిగి విష్ణుపద ధ్యానంలో నిల్చిపోయినాడు.

భగవంతుడ్ని అడగటమే ఆలస్యం. ఆయన బ్రహ్మ ముక్కు రంధ్రం నుంచి అంగుష్ఠమాత్ర ఆకారంతో యజ్ఞ వరాహంగా బయటకు వచ్చాడు. ఆ క్షణాన్నే విజృంభించి ఏనుగంత అయినాడు. మేఘాలు కొట్టుకొన్నప్పటి ఉరుము ఒలా ఘుర్ఘురిస్తున్నాడు. దేవతలు ఇతర లోకాలనుంచీ వచ్చి చూస్తున్నారు. ఆయన నారాయణమూర్తేనని యజ్ఞవరాహ మూర్తి రూపంలో భూమినుద్ధరించాలని వచ్చాడని వారికి తెలి సింది.

క్షణంలో భయంకరాకారం దాల్చి యజ్ఞవరాహమూర్తి సముద్ర జలాలను చీల్చుకొంటూ లోపలికి వెళ్ళాడు. సము ద్రుడు ఈయన వేగాన్ని తట్టుకోలేనని భయపడి "స్వామీ రక్షించు - రక్షించు" మన్నాడు.

భూమిని అడుగున ఎక్కడో పెట్టుకొని హిరణ్యాక్షు డనే రాక్షసుడు కూర్చొని ఉన్నాడు. ఇతడు పరమలోభియై సర్వమూ తనదేనని భావించి ఇంకెవ్వరికీ ఉపయోగింప కుండా భూమిని అపహరించి తెచ్చి నీళ్ళల్లో దాచి పెట్టుకొని కూర్చొన్నాడు. లోభత్వమే పంచభూతాల సారాన్ని హరం చేసేది! ఈ లోభ గుణం ప్రపంచంలో ఎక్కువయినపుడే భూమి క్రుంగి భారంతో అణగిపోతుంటుంది. ఆకాశంలో అవకాశమే తగ్గిపోతుంది. వాయువులో సుఖస్పర్శ నశిస్తూం టుంది. తేజస్సులో మకిలతనం కలుస్తుంది. నీటి కాలుష్యం పెరుగుతుంది. అప్పుడలాగే అయింది. హిరణ్యాక్షుడు మొద లైన రాక్షసులు బ్రహ్మ సృష్టిలో పుట్టి మోహ, మహామోహ

తామిస్ర, అంధతామిస్ర, మతిభ్రమణాలనే అవిద్యతో ఉద్భవించిన కారణాన అలా భూభారం జాస్తి అయిపోయింది.

యజ్ఞవరాహమూర్తిని ఆ హిరణ్యాక్షుడెదిరించాడు. మహాయుద్ధం ఇద్దరిమధ్యా కలిగింది. హిరణ్యాక్షుడు నశించాడు. తిరిగి భూమిని తన కోరల మధ్యలో నుంచి ఆ పురుషోత్తముడైన యజ్ఞ వరాహమూర్తిని తెచ్చి నీటిపై నిల్పాడు. దేవతలంతా ఆ మూర్తి రూపుడైన పరమేశ్వరుని స్తుతించారు.

ఇప్పటివరకూ విరాట్ స్వరూపంలో ఉండినవాడై విరాట్ స్వరూపాన్నే యజ్ఞంలో పూజిస్తున్నారు దేవతలు. ఆ యజ్ఞంలో సర్వమూ హుతంచేస్తున్నా "యజ్ఞాత్సర్వహుతః ఋచ, స్సామాని జజ్ఞిరే ఛందాగ్ంసి జజ్ఞిరే తస్మాత్" అలా మానసికంగా చేస్తున్న యజ్ఞానికి బదులు ఈ యజ్ఞవరాహమూర్తి వారికి కనుపడి భూమినిచ్చాడు. వేదంలో చెప్పిన విధంగా యజ్ఞాలు చేయడానికి వారికి వీలయింది. వారెంతో సంతోషించారు. సర్వులూ ఆనందాన్ని పొందారు. ఇది యజ్ఞవరాహమూర్తి కథ అన్నాడు మైత్రేయుడు. విదురుడు తన్మయుడై విని మళ్ళీ మరొక ప్రశ్ననడుగుతున్నాడు.

హిరణ్యాక్షునికి విష్ణువుకూ ఎందుకొచ్చిందీ విరోధం? ఇలా యుద్ధం ఎందుకు చేయాల్సి వచ్చింది" అంటాడు. మైత్రేయుడప్పుడు జయ విజయుల కథ చెప్తాడు. దాన్ని నారదుడు ధ్రువుడికి చెప్పాడు. దాని ప్రభావం వల్లనే ధ్రువుడు యముని చులకన చేసి పైకి వెళ్ళాడుట!

౩౫. హిరణ్యాక్షుడు

మరీచి బ్రహ్మకు మానస పుత్రుడు. ఆయన కుమారుడు కశ్యపుడు. దక్షుడు బ్రహ్మ చిటుక వేయగానే ఉత్పన్నమైన వాడు. దక్షునికి చాల మంది పుత్రికలు వారిలో పదముగ్గురు ఆ కశ్యపుని వరించి పెండ్లాడారు. దితి వారిలో ఒకతె

మరీచి దక్షాదులు పుట్టిన రోజులు ఆదికాలం నాటివి. దితీ కశ్యపుల పెండ్లి నాటికి స్త్రీ పురుష సంయోగంవల్ల సంతానం కలుగడమనేది స్థిరమైంది. ఇలా సంతానం కలుగ డానికి ఎన్నో ధర్మాలు వేదప్రోక్తమైనయి.

సత్సంతానం కావాలంటే విద్యనెఱిగిన నియమవంతులైన తలిదండ్రులుండాలి. రుద్రుడు సర్వత్రా వెలసినవాడై ధర్మమనుసరిస్తున్న తలిదండ్రులకు సత్సంతానాన్నీ అధర్ములకు రాక్షస సంతానాన్నీ ప్రసాదిస్తూ ఉంటాడు.

ఒకప్పుడు ఒక సంధ్యాకాలంలో దితి కశ్యపునితో ఇలా అంటుంది! "ప్రభూ! నా శరీరం ఇప్పుడు అరటి కంబాన్ని ఏనుగు విదిలిస్తే అది ఆశ్రయంకోసం ఎలా అలమటిల్లి పోతుందో అలా ఉంది. నాలోని రక్తం తలవిసురుకొంటూ ప్రసరిస్తున్నదై నా మనో బుద్ధుల్ని చులకన చేస్తోంది. నా శరీరానికి నీవే ఆశ్రయమిప్పుడు. నా మనో బుద్ధుల్ని నీ మనః శరీరాలు రక్షించాలిప్పుడు. శరణు-శరణు" అన్నది. ఇంకా "తోటి సతులందరూ పుత్రవంతులైనారు. పుత్రుల్ని యజ్ఞాల నడుపడానికే కనాలిగనుక, అదే ధర్మం. సంతానాన్ని పతివైన నా యందు కలిగేటట్లు అనుగ్రహించాల్సింది. సతుల

ధర్మార్థ కామాలకు ఆధారంగా ఉండాలనేగదా పురుషుడు గృహమేధి అవడం!"

కశ్యపుడు విషయం తెలిసికొన్నాడు. ఒకదీపం ఇంకొక దీపాన్ని ముట్టించి కలిగించినట్లు 'ఆత్మావై పుత్రనామాసి' అనే విసర్గ కోసమే పురుషుడు గృహమేధి అయి, పురుషునికి లేదా జీవునికి కలిగే వ్యసనమనే సముద్రాన్ని తరిస్తాడు. ఇంద్రియాలనే శత్రువుల్ని భార్యద్వారా జయించగలుగు ాడు, లేదా స్త్రీ జీవుడు భర్త ద్వారా జయించగలుగుతాడు. ము చేసే భగవత్కైంకర్య సాధనలు ధర్మమైనవయితే, ర్తకు భార్య భార్యకుభర్త అర్థం అవుతారు. కామం శారీరక ఉద్రేకాలు శమించడానికి! ఈ కామానికి ఫలితమే పై చెప్పిన అర్థం. ఇప్పుడు భార్య అయిన దితి కామియై తనను చేరింది, ఆమె కామ పరిపూర్తి తన కర్తవ్యం. తాను కలిగిస్తే సంతానం కలుగటం అనేది అర్థం. ఈ స్థితిని ఆలోచించి కశ్యపుడు ధర్మవిషయం తలచి అంటున్నాడు.

"సంధ్యా కాలం అనేది సూర్యుడు అనే బుద్ధి కనుమొరగి చీకటి అనే అజ్ఞానం ఆవరించుకొనే సమయం. శివుడు వ్రత జరిగే ధర్మాఽధర్మాలకు ఫలితాలనిస్తూ ఎల్లప్పుడూ టాడు. అజ్ఞాన సమయంలో సంగమం చేయడం వల్ల అజ్ఞాన ఫలితంగా రాక్షస ప్రవృత్తి కలిగిన సంతానాన్ని ఆయన అనుగ్రహిస్తాడు. ఈ సంధ్యా కాలంలో సంగమాన్ని అందుకై ధర్మవ్యతిరేకమన్నారు. అందుకని ఒక మూహూర్త కాలమాగు" అన్నాడు కశ్యపుడు. ఈ సమయంలో కేవలం మనో బుద్ధుల్ని భగవంతుని చేర్చి ఉంచటమే కర్తవ్యం! ఆ

కారణ మాత్రానే అజ్ఞానం జొరకుండ చేయవచ్చు. మిగిలిన సమయాల్లో కూడ జ్ఞానం అభివృద్ధి కావడానికి" ఈ భగవద్భక్తే కీలకం అన్నాడు.

దితి తన మనో బుద్ధుల్ని జయింపలేక ఆయన శరీరాన్ని కౌగలించుతుంది. కశ్యపుడు ఈశ్వరునికి నమస్కరించి ఏకాంత స్థానానికి ఆమెను తీసికొని వెళ్ళి రమిస్తాడు. తరువాత వచ్చి భగవద్ధ్యానం చేసి గాయత్రి జపించాడు.

దితి గర్భవతి అయింది. కశ్యపుడు భగవంతుని అనుగ్రహం కలిగిందని ఎరిగి దితి కా విషయం చెప్పి, ఇద్దరు కుమారులు కలుగుతారనీ-కాని, వారు భూమికి భారాన్ని కలిగించేటట్లు బుధ జనుల్ని పీడించుతారనీ - ఐతే భగవంతుడే ప్రత్యేకంగా వచ్చి వారిని వధిస్తాడనీ చెప్పాడు. దితికి భయం కలిగింది. పుట్టబోయే కుమారులు లోకకంటకు లవుతారంటే మరి తల్లి భయపడదా?

కశ్యపు డప్పుడు ఆమెకు చెప్తాడు. నీ కుమారులు అసుర వృత్తివల్ల సుజనాపరాధులైతే, వారి ఆయువూ, సిరీ అవే నశించిపోతయి. అందుకు దుఃఖించవద్దు. వీరిని వధించడానికి భగవంతుడే అవతరిస్తే అదీ మంచిదే. సంతోషించు. అంతకంటె పరమ ముఖ్యమైన విషయం నీ కుమారునికి మహా భక్తుడైన కుమారుడు కలిగి, అతడి జీవన పద్ధతినే అనుసరించాలనే ఆశయాన్ని యోగీశ్వరులకే కలిగిస్తాడు. నీ గర్భమప్పుడు పవిత్రమైనట్లు! అందుచేత చింతచేయకు, అన్నాడు దితి మనుమని గొప్పతనంలో మనసుతో విహరించి శాంతి పొందుతుంది.

తరువాత దితికి హిరణ్యకశిపుడు, హిరణ్యాక్షుడూ అనే ఇద్దరు కుమారులు కలుగుతారు. ఒకడు కోపానికీ గర్వానికీ ప్రతీక. రెండవవాడు లోభత్వానికి ప్రతీక. జీవుడికి వేద బాహ్యమైనట్టి-నియమ నిష్ఠలు లేనట్టి-ప్రవర్తనవల్ల కలిగేవి ఈ లోభం, కోపమూ మాత్రమే. "కామాత్ క్రోధోభిజాయతే క్రోధా ద్భవతి సమ్మోహః సమ్మోహాత్స్మృతివిభ్రమః". అన్నట్లు ఈ లోభం, క్రోధం అనేవి క్రిందికి జీవుడు దిగిపోయే మెట్లు. హిరణ్యాక్షుణ్ణి యజ్ఞవరాహమూర్తి నిర్జించి భూమి నుద్ధరించింది అన్నాడు.

అప్పుడు మైత్రేయుని విదురు డడుగుతాడు. అసలు ఈ మాత్రపు రాక్షస ప్రవృత్తి కలిగిన ఈ పుత్రుల్ని చంప డానికి భగవంతుడే ఎందుకు అవతరించాల్సి వచ్చింది? కేవల కార్యకారణ సంబంధం అనుసరించి వారిద్దరూ నశించి పోరా? వీళ్ళిద్దరి చావుకోసం పరమాత్మ స్థితిలో ఉన్న నారా యణుడు దిగివచ్చి ఈపనిచేయడంలో విశేషమేమిటి అని అడి గాడు. దాన్ని పురస్కరించుకొని మైత్రేయుడు జయవిజ యుల కథ చెప్తాడు భాగవతంలో.

36. జయవిజయుల కథ

భాగవతంలోని కథలు ప్రొద్దుపుచ్చడానికి ఎంత బాగా నికి వస్తయ్యో, ప్రధానమైన మోక్షతత్త్వాన్ని తెలియడానికి అంతబాగా పనికి వస్తయి- ఈ హిరణ్యాక్ష హిరణ్యకశిపుల్ని వారి తల్లి వెంటనే కనలేదు. వారు దుర్మార్గులని తెలుసు కదా! అందుకని ఆమె వారిని తన గర్భంలోనే నూరు సంవ

త్స్వరాలు భరించింది. సూర్య తేజస్సుకూడ వెలవెలజేస్తున్న ట్లుగా ఈ దురాత్ముల తామసాంధత కనపడుతున్నదని దేవతలు భయపడి బ్రహ్మదగ్గరకు వెళ్ళి ఎవరు పుట్టబోతున్నారీ దితి గర్భంలో! ఎలా? ఏం చేద్దాం అని సంప్రదించారు. బ్రహ్మ కేవలం శబ్ద మాత్రుడై దేవతలకు కన్పడగలడు. ఆయన మాట వీరి హృదయాల్లో వినిపించటమే ఆయన అపుపడ్డా డనటం. అప్పుడు బ్రహ్మ ఈ జయ విజయుల కథ వారికి చెప్పాడు.

ఈ కథ జీవుని అంతరంగం శుద్ధి అయి వైకుంఠం చేర బోయి తొట్రుపడిపోయిన కథ నిజానికి!

బ్రహ్మ చెప్తున్నాడు "సనక సనందన సనాతన సన త్సుజాతులు మీ అందరి పుట్టుకకూ పూర్వము జనించిన వారు. మనిషికి మనోబుద్ధి చిత్తా హంకారా లనే వెలాగో ఆ కుమారులు నలుగురూ అలాటివారు. అవి శరీరం వదలి తత్ పదార్థంలో కలపటం మోక్షమెలా అవుతుందో ఈ కుమారులు వైకుంఠం వెళ్ళి నారాయణ మూర్తితో ఐక్యం కావటం కూడా అలాటిదే. యమ నియమ ఆసన ప్రాణాయామ ప్రత్యాహార ధ్యాన ధారణలు సాధనకు కెలాగో వైకుంఠానికి అలా ఏడు ద్వారాలున్నాయి. ఈ ద్వారాలను దాటి ఏడవ దరిలో చేరడమే. దానిని సాధనా భాషలో సమాధి అంటాము. ఈ కథ వినండి.

సనకాది కుమారులు వైకుంఠపురంలో ఆరు కక్ష్య లనూ దాటినవారే. ఏడవ కక్ష్యకు వెళ్ళారు. వారు తత్‌లో చేరి పోవాలంటే ఇక తామే ఆ తత్ అనే అనుసంధానంలో

నిల్చి ధారణచేయాలి. అక్కడ ఇద్దరు ద్వారపాలకులు వారికి అవుపడ్డారు. వారి పేర్లు జయ విజయులు. జయమంటే స్వదేశంలో ప్రతిష్ఠ అనీ, విజయం అంటే పరదేశంలో ప్రతిష్ఠ అనీ అర్థం ఉన్నది. వారూ తత్‌లో చేరి ధారణ చేయాల్సిన వారే! జయం విజయం ఆయనలో భాగాలేగదా! కాని, వారు ఈ కుమారులను లోపలకు పోనీయలేదు. సనకాదులకు ఈ జయవిజయులు తమకు అడ్డమున్నట్లు అనుభూతి అయింది. ఈ ద్వారపాలకులు తమను ఆహ్వానించి ప్రశంసించక అడ్డగించారు. ఇది వారి ప్రారబ్దం. ఆ కుమారుల ప్రారబ్ధం కూడాను. ఈ మునుల్లో ఇంకా క్రోధం జనించడముంది. మనిషి ఆధ్యాత్మికంగా వృద్ధుడై కామం తగ్గినా క్రోధం మాత్రం పూర్తిగాపోదు. నిష్కాములైన ఈ మునులకు క్రోధం చివరి మెట్టులో కూడ కలిగింది.

ఆ మునులు ఆ ద్వారపాలకులను లోభమోహాలతో అసురయోనిలో పుట్టండి" అని శపించారు. కామంవల్ల కర్మయోగ సాధనా-లోభంవల్ల భక్తి యోగసాధనా-క్రోధంవల్ల జ్ఞానయోగసాధనా నాశనమవుతయ్యంటారు. జ్ఞానులైన ఈ మునులకు క్రోధంవల్ల సాధనకు విఘ్నం కలిగింది. ఇక వారు ఏడవ కక్ష్య దాటి వైకుంఠంలో ముందుకు వెళ్ళలేదు.

తత్ అనే పరమాత్మ ఇదంతా చూస్తూనే నారాయణ మూర్తి రూపంలో ప్రత్యక్షమయినాడు ఆ సమయాన. శాపగ్రస్తులయిన జయవిజయులు సనకాదులకు వినమ్రులై "జరిగిన పొరపాటును క్షమింపుమంటున్నారు. తమకు లోభమోహాలతో కూడిన అసురజన్మ కలిగినా ఫరవాలేదుకాని,

నవకంజదళాక్షుని నామ విస్మృతిన్ బైకొనకుండ కాచవలసిం"దంటున్నారు. ఆయన్ని స్మరిస్తుంటే ఎన్ని విఘ్నాలైనా తట్టుకోవచ్చనిబోధ.

సనకాదులు నారాయణమూర్తిని ధ్యానిస్తూ నిల్చి స్తోత్రం చేస్తున్నారు, "ప్రభో! తుమ్మెద మొగ్గల కంచెలో ఎక్కడో ఉన్న ప్రసూనాన్ని ఎంతో ప్రయత్నంతో చేరినట్లుగా అంతటి శ్రమా సాధనలూ చేసి నీ చరణ పద్మాలు చేరాలని, ఎన్నో విఘ్నాలు దాటి వచ్చాము. కాని, ఇక్కడ "..................... భవత్పదాశ్రితుల నగ్గి శపించి భూరి దుష్కృత స్ఫురణ న నత్పథైక పరిభూసులమై నిజధర్మహానిగా నిరయము నొందగావలసె...." అన్నారు. క్షమించుమన్నారు. ఆయన పాద పద్మాలను ధ్యానం చేస్తున్నారు.

శ్రీమన్నారాయణమూర్తి జయవిజయుల్ని చూపుతూ "వీరు నా ద్వారపాలకులు. తత్ అనే నాలో భాగస్వాములే. అయినా మీయందు భేదబుద్ధి చేశారు. వారిని ఆ తప్పుకు శిక్షించటం ధర్మమే. శిక్షించకపోతే అధర్మమయ్యేది. ఆ అధర్మఫలం తత్‌నకు చెందేది! అన్నాడు. అప్పుడు సనకాదులకు కలిగిన క్రోధమనే అధర్మం కూడ శిక్షాత్మకమైనదేకదా! ఐనా స్వామి ఆ మాట చెప్పక అష్టాంగ యోగులైన బ్రహ్మ పదార్థ తత్త్వజ్ఞులైన మీవల్లనే గదా తత్ అయిన పరమాత్మకు యశోవిభవం! లోకులకూ ఈ శిక్ష సంగతి తెలిసినప్పుడే నియమాలు పాటించగలరు. ఈ సంగతి ప్రజలకు తెలియజెప్పండి అన్నాడు. సనకాదులు తత్‌ను చేరే సమయాన ఖ్యాతి పిఖ్యాతులడ్డువచ్చినయి. వారికి క్రోధం కూడ కలిగింది.

ఇది తలచి పరమాత్మ అంటాడు. బ్రహ్మ పదార్థ తత్త్వజ్ఞానుల అర్చనం నాకు పరమప్రీతి. యజ్ఞంలో అలాంటివారు వేల్చి నప్పుడే నేను పరమప్రీతి పొందుతాను". ఇలా చెప్తూ—

"ఎవ్వాడు బ్రాహ్మణ జనులు తమకు నపకృతుల్ జేసినా మారగలడో అతడూ, విప్రులను నన్నుగాగ భావించునతడూ ధర్మపద్ధతి, నా ప్రియతముడు వాడు (563).

"గోవితతిన్ ధరాదివిజకోటిని నన్నును దీనవర్గమున్

వావిరి భేదబుద్ధిగను వారలధోగతి బొందుదు (564)

రన్నాడు గోవితతినీ, దీనవర్గాన్నీ కూడ తననుగా భావించు మంటున్నాడు—అంతేకాదు—

ధరణిసురోత్తముల్ బహువిధంబుల తమ్ము బరాభ వించినన్
దరహసితాస్యులై యతి ముదంబున నిత్యలుపూజ సేయుచున్
వరనవచో విలాసముల నన్నుతిజేయుచు దండ్రి నాత్మజుల్
గర మనురక్తిబిల్చు గతిగైకొని బిల్చిన వారు నా నముల్

అన్నాడు. (565)

సనకాదుల సాధనను కేవలం ప్రశంసించి ఇక వెళ్ళండి అని పంపేశాడు పరమాత్మ. జయవిజయుల్ని చూసి పరమాత్మ, "మీరు వెళ్ళి లోభ మోహాలతో రాక్షస యోనుల్లో పుట్టండి. నేను అవతరించి మీ ధైర్యసాహసాల నెదుర్కొని చివరకు మిమ్ము నాతో కలుపుకొంటాను" అన్నాడు.

ఈ కథ చెప్పి, "జయవిజయులు దితి గర్భంలో జన్మించబోతున్నారు. ఈ ఉత్పాతాలు అంతటి ప్రభావం గల తత్ లో భాగమే. అదే లోభమోహాలతో కూడి ప్రభ

వించబోవడం వల్ల మనకి చిక్కులు కలుగబోతున్నాయి. తిరిగి ఆ పరాత్పరుడే ఉద్భవించి మనను రక్షిస్తాడు గాక ఓపిక పట్టండి" అన్నాడు బ్రహ్మదేవుడు.

ఈ జయవిజయుల కథలో సనకాదులు అష్టాంగ యోగాన్ని చక్కగా నడిపి వైకుంఠానికి వెళ్ళే చివరి కక్ష్య వరకూ ఎక్కినవాళ్ళై ఇంకా అక్కడ క్రోధాన్ని కలిగియున్న కారణాన వెనుకకు పంపివేయబడటం ముఖ్యంగా గమనింప వలసిన సంగతి. అంతేగాక విప్రులని, బ్రాహ్మణులని వేత్త లని చెప్పి వారివల్లనే తనకు అంత ఉన్నతి కలుగుతున్న దని అంగీకరిస్తూనే బ్రాహ్మణులయిన సనకాదుల్ని క్రోధం కలిగి ఉన్నారన్న కారణాన త్రిప్పిపంపించేశాడు నారాయణ మూర్తి. బ్రాహ్మణులంటే ఫలాని కులంలో పుట్టిన వాళ్ళనీ దేవుడంటే నాల్గు చేతులూ శంఖచక్రాలూ కలిగిన వాడేను అనే మనం అనుకొంటుంటే ఎలా అర్థమవుతాయి యీ కథలు? ఆజయవిజయులే హిరణ్యాక్ష హిరణ్యకశిపులుగా పుట్టితే హిర ణ్యాక్షుని పరమాత్మ యజ్ఞవరాహమూర్తిగా ఉదయించి సంహ రించాడు.

ఇది జయవిజయుల కథ

37. కర్దమ ప్రజాపతి - దేవహూతుల పెం

సృష్టి అనేది చేయాలనే సంకల్పంతోనే బ్రహ మానసికంగా దక్షాదులనూ కర్దమునీ సృష్టించాడు. తరువాత తానే రెండు రూపులైనాడు. ఒకటి స్వాయంభువమనువూ,

రెండవది శతరూప. వీరికి ప్రియవ్రత ఉత్తానపాదులనే కుమారులు గాక, దేవహూతి, ఆకూతి, ప్రసూతి అనే కుమార్తెలు కలిగారు. వారి నెవరికో యిచ్చి పెండ్లిచేసి, సృష్టి విజృంభించేటట్లు చేయాలని వారి సంకల్పం.

కర్దముడు తపస్వి. అయనకు నారాయణమూర్తి ప్రసన్నుడైనాడు. కర్దము డాయన్ను స్తుతించాడు. ప్రభో అనంతమైన ఈ కాలాని కతీతుడవు నువ్వు. సృష్టి చేస్తావు రక్షిస్తావు తిరిగి గ్రహించివేస్తావు ఊర్ణనాభిలా. ఇప్పుడు సృష్టికావటం నీ ఇచ్ఛ. నేనూ సృష్టికి దోహదం చేస్తాను. నీకు తృప్తి కలిగించాలని ఆసిస్తున్నాను. అలాంటి కోరికల్లో మునిగిపోయి నిన్ను విస్మరింపకుండా నేనుండగలిగేటట్లు చెయ్యి. అందుకోసం "తథాపిచాఽహం పరివోఢు కామ సమాన శీలాంగృహమేధధేనుం ఉపేయవాన్మూలి మశేష మూలం దురాశయః కామ దుఘాంఘ్రిపశ్య". 'నాతో బాటుగా నాతో సమానమైన శీలం కలిగిన గృహిణిని దయచేయువలసింది. ఆమెను చూచి నిన్ను స్మరిస్తాను. ఆమె నన్ను చూచి నిన్ను స్మరించాలి. నీ ఇచ్ఛకోసం మేము సృష్టిచేస్తాము, అనుగ్రహించాల్సింది' అంటాడు. "నీవు సృష్టించే ప్రపంచాన్ని నీ వెలా మనుపుతూంటావో అలాగే మేమూ మాసంతానాన్ని మనిపి, విస్తృతి నందాలి. ఈ సృష్టి ఇలా ఊర్ణనాభిలా వితతంఅవుతూ ఉండేట్లు అనుగ్రహించు'' అంటాడు.

అప్పుడు పరమాత్మ అనుగ్రహించి, "స్వాయంభువ మనువు తానై వచ్చి తన కూతురను నీకు పెండ్లి చేస్తాడు. నీవు సృష్టి చెయ్యాల్సింది. నేనే మీ గర్భంలో అవతరించి

పుట్టి తత్త్వబోధ చేస్తాను. అందుకు సాధనలనూ తెల్పుతాను" అన్నాడు. జన్మ కలిగితే ఇక మోక్షం సాధించడమే కర్తవ్య మని పరమాత్మ చేసిన బోధ.

దేవహూతి నారదుని ద్వారా కర్దముడి మాహాత్మ్యంవిని ఆయన్నే భర్తగా పొందాలనుకొన్నది. కర్దమునికి భగవంతుడు చెప్పినట్లుగానే స్వాయంభవ శతరూపలు దేవహూతిని వాని వద్దకు తెచ్చి ఆయనను ఆమెకు పతిగా పెండ్లిచేసి ఆమెను వదలి తిరిగి వెళ్ళిపోతారు. కర్దముడైతే - తనకు పుత్రుడుదయించేవరకూ కాపురం చేసి ఆ తరువాత సన్న్యసిస్తానని వారికి చెప్పి మరీ ఆమెను వివాహ మాడినాడు.

కర్దముడు యజ్ఞాలు చేస్తూ కాలం గడుపుతున్నాడు, దేవహూతి అత్యంత విధేయతతో శ్రమ అనుకోక బహుకాలం ఆయన్ను సేవించింది. ఎంతో సహాయపడ్డది. శరీరాతిశయ సౌందర్య బలాలను అలా ఖర్చుపెట్టింది.కృశించింది, కర్దముడది గ్రహించాడు. భగవంతుని స్మరించి దేవహూతిని మెచ్చుకొని, వరం కోరుకోవలసిందని అనుగ్రహిస్తాడు.

దేవహూతి సంతానం కావాలని కోరుకొని ఆయన్ను తనను పొంది సంతోషపెట్టవలసిందని కోరుతుంది. అప్పుడు కర్దముడు ఒక విమానం, ఒక పెద్ద భవనం, రత్నకాంచనాదులూ, పర్యంక ఆసనాదులూ పరిచారికలనెన్నో కల్పిస్తాడు. అన్నీ కామశాస్త్రానుసారంమై కామాన్ని ఉత్తేజపరుస్తున్నాయి. పరిచారికలు దేవహూతి కభ్యంగనం చేయిస్తారు. నగలూ, పుట్టాలూ కట్టబెట్టి అలంకారం చేస్తారు. మంచి

భోజనం పెట్టుతారు. తర్వాత దంపతులు సర్వ ప్రపంచాన్నీ చూస్తూ విమానంలో తిరిగి తిరిగి వస్తారు.

ఇలా కొన్నాళ్ళయింది. వారికి తొమ్మండుగురు కుమార్తెలూ తరువాత ఒక కుమారుడు పుట్టుతారు. ఆ కుమారుడే కపిలుడు. పూర్వం చెప్పినట్లే భగవంతుడు కపిలుడుగా వారికి జనించాడు.

అప్పుడు బ్రహ్మాది దేవతలు కర్దమునింటికి వచ్చి కపిలుడు పరమాత్మేనని చెప్పి కర్దమ దేవహూతుల భాగ్యాన్ని ుతిస్తారు. కర్దముడు ఆతరువాత తన కుమార్తెలను జితేంద్రి ులైన మహాఋషులకిచ్చి పెండ్లి చేశాడు. మరీచికి కళను, త్రికి అనసూయనూ, అంగిరసునకు శ్రద్ధనూ, పులస్త్యునకు హావిర్భువునూ, పులహుడికి గతినీ, క్రతువుకు క్రియను, భృగువునకు ఖ్యాతినీ, వశిష్ఠునకు అరుంధతినీ, అథ్వరునకు శాంతినీ ఇచ్చి పెండ్లి చేశాడు. కపిలుని జననంతో తనకు ఋణత్రయం తీరిందని సంతుష్టిపడ్డాడు.

కపిలుడుగా కేవలం పరమాత్మే అవతరించి వచ్చాడని ర్దముడెఱిగి ఉన్నాడు-అందుకని ఒంటరిగా కపిలుని కలిసి, మస్కరించి స్తుతిస్తాడు. ''యోగసమాధి పొంది నీ పాదార ందాల్ని హృదయంలో ధ్యానిస్తూ మనుతాను'' అంటాడు కపిలుడు. తాను పరమాత్మేనని స్పష్టం చేస్తూ, కపిలుడు ''ఇంకా ఎక్కువ నిష్ఠను కలిగి యోగమనుసరిస్తూ ఇతర కర్మలు చేయాలని తలబెట్టక-మోహం వదలి-భక్తితో మోక్షానికి గాను నన్ను భజిస్తూ కామం వదలు-నాయందు కర్మలు సన్న్యసించు-అనువుల్నీ మృత్యువునూ జయించు, నన్ను భజించు

అమృతత్త్వమందుతావు. నన్నే, నా ఆత్మనే, సర్వభూతాల్లో నున్న వానినిగా ఆత్మలోనే చూడు. అభయహస్తమిస్తున్నాను నీకు-" అన్నాడు.

కర్దముడు ఈ బోధ నర్థం చేసుకొని కపిలునకు ప్రదక్షిణ పూర్వకంగా నమస్కరిస్తూ తపసుకు వెళ్ళిపోయినాడు. తరువాత వ్రతచరుడై మౌనంతో ఆత్మే శరణమని నిస్సంగుడై "అనరగ్ని రని కేతనః" అయి కాలం గడిపాడు. మనసులో బ్రహ్మన్నే నిలిపి, ఆయన పాదపద్మాలే పరమమని ధ్యానిస్తూ నిరహంకారుడై నిర్మముడై నిర్ద్వంద్వుడై సమదృక్కు కలిగి మోక్షాన్ని గడించాడు.

38. దేవహూతికి కపిలుని బోధ- భక్తి జ్ఞాన పథాలు

కపిలుడు పరమాత్మేనని దేవహూతికి తెలుసు. ఆమె ఒకనా డాయన వద్దకువెళ్ళి, "పరమాత్మా! ఈ ప్రపంచం అసత్ అనిపిస్తోంది. ఇది ఇంద్రియ తృప్తికోసం వసరుతూ ఉంటున్నది. ఈ మోహ తమస్సు నెలా వదిలించుకోవాలో చెప్పు"మన్నది. అప్పుడు కపిలుడు జ్ఞానబోధ చేస్తాడు. అది ఈ స్కంధాంతం వరకూ సాగుతుంది. కపిలుడు చెప్తున్నాడు.

"జీవుడి చిత్తం భవబంధాలకూ కారణమే - మోక్షానికీ కారణమే. త్రిగుణాలతో కలిస్తే భవబంధాలూ-నారాయణునితో కలిస్తే మోక్షమూను. భగవంతుని నిర్హేతుకంగా ప్రేమించడమే సత్త్వం! దానివల్ల శరీరానికి జరగాని మరణంగాని

త్వరగారావు!! ప్రపంచంలో ఆ భక్తులకు విభూతి కలుగు తుంది. ఈ విభూత్యాదులు కేవలం మాయే। అది కలిగిందని నిస్పృహులు కారాదు."విసృజ్యసర్వాన నాంశ్చ మామేవం విశ్వతో ముఖం-భజంత్యనన్యయా భక్త్యా-తాన్ మృత్యో రతి పారయే! (అధ్యా25-శ్లో 40) నన్నే భజించేవారి వద్దకు మృత్యువు రాదు. భుక్తాన్నం జఠరాగ్ని వల్ల ఎలా జీర్ణమవు తుందో అలా భక్తుని లిఙ్గ శరీరం నశించిపోతుంది. కొందరు భక్తులు అవతార రూపాల్లోగల నా ప్రసన్న వదన లోచనా దులిని ధ్యానిస్తూ మోక్షమే అక్కర్లేదంటారు. ఐనా అలా ఉండి ఉండి నా ఇచ్ఛగా మోక్షాన్నే పొందుతారు. నేను సర్వత్ర ప్రవర్తించే దెలాగంటే-

సముడై స్నేహముచే సుఖత్వమును-విశ్వాసంబు చేతన్
సఖి

త్వముజాలన్ హితవృత్తి చేతను మహత్వంబున్-
నుమంత్రోపదే

శము చేతన్ నిజదేశికుం డనగ-నిచ్ఛల్ పూజ్యుడై ఇష్టదై
వముడై వారికి గాలచక్రభయముల్ వారింపుదున్
(గావునన్) (887)

వైరాగ్య కలితమైన భక్తియోగంతో మోక్ష పద మెక్కాలి." స్నేహసుఖంలో నన్ను చూడాలి. సఖీ విశ్వా సంలో నన్ను చూడాలి. హితాన్ని పొందుతూ నన్ను దర్శిం చాలి. సదుపదేశాల్లో నన్ను కనాలి. నేనే ఇష్టదైవం కావాలి. అప్పుడు నేను కాలభయాన్ని తొలగిస్తాను.

అంతే కాదు. మనిషి మనసు ధన, పశు, పుత్ర, మిత్ర వనితా రతుల్లో తగుల్కొంటే నాకు దూరుడౌతాడు. నన్నే అనన్య భక్తితో భజిస్తే మృత్యువుని తరించేట్లు నేను చేస్తాను, ఇదే భక్తి విధం.

ఇక జ్ఞాన పథం చెప్తాను విను :

"అమ్మా! ఆత్మ ఎల్లప్పుడూ ఉన్నదే. దానికి గుణాలు లేవు. అ శుద్ధ బుద్ధ ముక్త స్వరూపంలో పురుషోత్తము డనబడుతాడు. అతడిలోనె అతడి శక్తి లీనమై ఉంటుంది. అతడున్నది ఫలానిచోట అనే వీలులేదు. సర్వత్ర ఉంటాడు. అతడు లేనిచోటు లేదు. అంతటా లీలావశంగా యదృచ్ఛగా ఉంటున్నాడు.

ఈ ప్రకృతి ఆయనలోని పరాశక్తే. చిత్రాతి చిత్ర మహాచిత్ర విషయంగా త్రిగుణాలతో ఉండటమే దాని స్వభావం, దీనినే త్రైగుణ్యమని, అవ్యక్తమని, నిత్యమని, సదసదాత్మకమని, ప్రధానమని, విశిష్టమని, చతిర్వింశతి తత్వాత్మకమనీ అంటారు. ఈ ప్రకృతిలో కూడా సర్వత్ర ఆ పురుషోత్తముడు ఉన్నాడు. అంతే కాదు. దీని వెలుపల కూడ సర్వత్రా ఉన్నాడు - ఈ కారణం చేతనే ఆయనలో ఈ ప్రకృతీ మనం కూడ ఉన్నామనటం సరైన భావం. ఆ పురుషోత్తముడు అలా ఉండటం వల్లనే చైతన్యం ఈ శరీరాలకు కలుగుతోంది. చేష్టలు కలుగుతున్నాయి.

కాలమనే పేరొకటున్నది. ఈ చేష్టలు దేనివల్ల ఉత్పన్న మవుతాయో అదే కాలం. జీవరాశిలోపల అది ఉన్నప్పుడు

దాన్ని (పురుషోత్తముడని అనక) జీవుడంటాము. ఈ జీవుడు ఆ పరమాత్మలో అంశమే. ఎందుకు అంశ అనటం జీవుడనీ ఆత్మ అనీ ప్రత్యగాత్మ అనీ అనడం అని శంక వద్దు. అంతా ఆ పురుషోత్తముడే.

నిర్వృతి తత్త్వపరుడై సర్వత్ర నిత్య శుద్ధ బుద్ధపతుగా నుండినపుడు పురుషోత్తముడనీ-సర్వత్ర ఉంటూనే ఎక్కడి కక్కడ తాను వేరు అనుకొన్నపుడు ప్రత్యగాత్మ అనీ, మనసు బుద్ధులతో చేరి వాటిని సంప్రవసించి చైతన్యం కలిగి నవ్వాడు జీవుడని, అహంకారం కలిగి ఉంటాడు గనక జీవుడే మనుష్యుడనీ చెప్పిన ఇన్ని విధాలుగా అయినవాడు ఆ పరమేశ్వరుడే. వాసుదేవ వ్యూహం, సంకర్షణ వ్యూహం అనిరుద్ధ వ్యూహం ప్రద్యుమ్న వ్యూహమని నాల్గు రకాలైన పద్ధతుల్లో పరమాత్మ ఈ మనిషిగా నైవర్తిస్తున్నాడు.

వాసుదేవ వ్యూహం

పరమాత్మ పరిమితి నావహింపజేసికొని ప్రత్యగాత్మలుగానై ఉండడమనేదే వాసుదేవ వ్యూహం. ఒక్కడు సంఖ్యాత్మకంగా ఎన్నో అయి వ్యాపించి ఉన్నాడు. అలా ఆ ప్రత్యగాత్మ అనబడుతున్న ఆ పరమాత్మ శుద్ధుడు. షడ్గుణైశ్వర్యాలు కలవాడు. కాని, తాను సర్వత్ర ఉంటున్న సర్వుడనే భావం పోగొట్టుకున్న స్థితిని పొందాడు.

ఈ వాసుదేవవ్యూహంవల్ల కలిగిన పరిణామ మేమంటే అహంకార మనే పరిమితి క్రియాశక్తి రూపమై ఉండటమే. ఈ అహంకారం మూడు విధాలు. వైకారికం. తైజసం, తామసం.

వైకారికంవల్ల- మనసు, ఇంద్రియాలూ పంచ భూతాలూ పనిచేస్తాయి. తైజసం వల్ల బుద్ధి ప్రాణాలూ పని చేస్తయి తామసాహంకారంవల్ల- ఇంద్రియ మేళనం కలిగి అర్థమవు తుండటం కలుగుతున్నది.

సంకర్షణ వ్యూహం

ఈ అహంకారత్రయంతో పురుషుడు సహస్ర మండలాధిరా ముడై వెలిగి ఉంటూ మానసమయుడై కర్తృత్వం, కార్యత్వం, కారణత్వం ప్రకటత్వం శాంతత్వం, ఘోరత్వం, మూఢత్వం అనే లక్షణాలతో మహాసంతోషంతో ఉండ టూస్తాడు ఇదే సంకర్షణ వ్యూహం.

అనిరుద్ధ వ్యూహం

వైకారికాహంకారంవల్లనే మనస్తత్వం ఉద్భవమ యింది. దానిలో కామం పుట్టింది. ఇదే అనిరుద్ధ వ్యూహం. నవనవోన్మేషత్వం దీని లక్షణం.

ఇక తైజసాహంకారం వల్ల బుద్ధి తత్త్వం పుట్టింది. ఈ బుద్ధి ద్రవ్యాన్ని ప్రకాశింపజేసి జ్ఞానాన్నిస్తుంది-సంశయం తొలగిస్తుంది-నిద్ర, నిశ్చయం, స్మృతి ఇవన్నీ దానికి ఉద్భ వించేవే. అంతే కాదు-దశేంద్రియాలూ పని చేయటం దాని తాత్పర్యమే. అందుకే సాధన ఇంద్రియాంద్వారానే చేయాల్సి వస్తోంది.

తామసాహంకారంవల్ల శబ్దాది తన్మాత్రలు పుట్టినయి. అంటే శబ్ద స్పర్శ రూపరస గంధాల భావాలు పుట్టినయి. వాటి ననుసరించి పంచభూతాలయిన వ్యోమ వాయు అగ్ని జల భూముల భావాలు కలిగినయి.

అవన్నీ భావనామాత్రమై ఉన్నాయి. జడాలుగా ఏపనీ చేయలేని స్థితి అది. విద్యుత్తులేని బల్బులవి. కనీసం స్థూలమైనా కావు. కేవల భావాత్మకమైనవి. ఇవి పనిచేయడానికి గాను ఆ పరమేశ్వరుడు శక్తిగానై- (పరాశక్తి లేదా స్వభావమనే శక్తి)- వాటి యందు చేరాల్సివచ్చింది. అగ్నియై నోటిలో- ఆ విరాట్ భావ రూపంలోని నోటిలో చేరింది. సూర్యుడై కంటిలో చేరింది. హృదయంలో భగవంతుడేనని చేరింది. మనసులో చంద్రుడై చేరడమయింది. ఇలా అణు అణువునా పరమాత్మే- మనం పిలుస్తున్న వివిధమైన దేవతల పేర్లతో దీని లక్షణాలను దానిచేత చూపించేస్తూ వేరు వేరై అవుపడుతున్నాడు.

అలా ఉన్నప్పుడు నేనే ఇలా వీటిని కలిగినవాడనై శక్తి నిస్తున్నానంటూ ఉన్నట్లయితే అది బాగానే ఉండేది. కాని, పరిమితి అనే పొరపాటులో పడి ఉన్నాడుగదా పరమాత్మ వాసుదేవ వ్యూహంలో! అది పతనమైంది. దీని నెరుగడం ముఖ్యం. క్షేత్రజ్ఞు డెరగాలి దాన్ని, అలా ఎరుగగలిగితే మనిషి పరమాత్మ స్థితి నందుకోగలడు. ఇది మనం మరువ రానిది!

39. సాంఖ్యయోగ వివరణం

దేవహూతి కపిలుని ప్రశ్నిస్తుంది. "ప్రకృతీ పురుషుల లక్షణాలు తెలియాలని ఉంది. వారు సద్ అసత్‌లు ఎలా అయినారు?

అది సాంఖ్యం! త్రిగుణాత్మకులైన నరులు దాన్ని ఎఱిగినట్లయితే త్రిగుణాలు వారిని వదలుతయి. హృదయగ్రంథి

విచ్ఛేదమవుతుంది. ఈ జ్ఞానం మోక్షం కూడ ఇవ్వగలదు. చెప్తాను విను!

"ఆత్మకు గుణాలు లేవు. ప్రకృతికే ఉన్నాయి. ఆత్మ స్వయం ప్రకాశుడు. త్రిగుణాలతో కూడిన స్థూల ప్రకృతితో చేరి ప్రకట మవుతూ ఉంటాడు. ప్రకృతి కూడ - పరాశక్తి కనుక - అయన సంబంధే - సందేహం లేదు. అయినా పర మాత్మ అందులో చేరి దాన్ని నడిపిస్తున్నవాడవుతున్నాడు! అయినా దాన్ని భాషలో చెప్పకొనేటప్పుడు. ఆత్మ ప్రకృతిని చేరింది అంటాము.

ప్రకృతికి నిరంతరం మారే లక్షణముంది. అది గుణ త్రయమయము, వీటి పాళ్లు మారుతుంటయిగాక! ఆత్మ ఈ ప్రకృతిలో చేరి తాదాత్మ్యతనంది తన లక్షణమైన సత్ నూ ప్రకృతిదైన అసత్ నూ తానే అనుభవిస్తున్నది. ఈ సృష్టి సదసత్ రూపమైనదిగా అలా అవుతున్నది.

మాడ్పు తెస్తున్నది ప్రకృతి - అనుభవిస్తున్నది ఆత్మ! నేను చేశాను అనే కర్తృత్వ భావాన్ని పొందుతున్నాడు, అందుకని - వ్యక్తి (ఆత్మ) తాను ఈ ప్రకృతికి వేరనీ ఈ సుఖదుఃఖాలు దానివనీ, తాను యాదృచ్ఛికంగా - లీలగా - చేరి చూస్తున్నాడనీ అనుకోవాలి. అలా అనుకొంటే కొంత కాలానికైనా శ్రేయస్సాన్ని పొందగలడు.

ఈ ఆత్మ - మరి యీ సంగతిని తెలిసికోగలడా? కేవలం జడమైన మన ఈ బుద్ధి మాత్రమే తెలిసికొని ఊరుకొంటే ప్రయోజనమేముంది - అనిపిస్తుంది. ఆత్మకు చిత్ శక్తి కార ణంగా తెలిసికొనడమనే శక్తి ఉంది. ఆ విధంగా తెలిసికో

గలిగేవాడు కనుకనే క్షేత్రజ్ఞుడని అతడి నంటాం, ఆ తెలిసి కొనడం ప్రకృతి విషయం మాత్రమే గాక తాను దానిలో చేరి ఉంటూ పతనమైన విషయం ఎఱిగి తాను పరమాత్మలో తాదాత్మ్యం కావాలి. అలా తనయందు పరమాత్మనే అను-సంధానం చేయాలి. అందుకు ముందు ఇంద్రియాల్ని జయిం చాలి. అంటే మనోబుద్ధుల్ని జయించాలని అర్థం, అలా కాని పథం అసత్పథం! పురుషోత్తమునిపై భక్తి సత్పథం.

40. భక్తియోగం

దేవహూతి ఆశ్చర్యంతో కపిలుని అడుగుతుంది. "ప్రకృతీ- ఆత్మ- అన్యోన్యమై అవినాభావసంబంధంతో వుంటున్నాయి కదా! ఆత్మను వేరుగా చేసి భక్తి చేయడ మెలా ?" అని! ఎలాగంటే,—

బ్రహ్మచర్యాన్నవలంబిస్తూ, మౌనంతో ఉండి, సర్వ కాలమూ సంతుష్టుడై, మితాశనుడై, ఏకాంతుడై, మననశీలుడై వీతమత్సరుడై ఉండాలి- అంతేకాదు పరమాత్ముని చరణా లను సేవిస్తూ సర్వభూతసముడై ఉండాలి. పరమాత్మునికి చరణాలేమిటి ? ఇక్కడి జడాత్మకమైన ప్రపంచంలో మని షిని చూస్తున్నట్లు పరమాత్మను ఎలా దర్శిస్తాం ? లేవు. కను కనే ఆయన్ను నారాయణమూర్తిగా స్మరింపు మనటం, ఆయనకు పాదాబ్జాలుంటాయి. చిఱునవ్వు ఉంటుంది. అనుగ్రహ ముంటుంది.

ఆత్మవేత్తవైనట్లయితే- ఇంటి రంధ్రం నుంచి సూర్య కిరణం లోపలికి వచ్చినప్పుడు సూర్యుడడుగో ఆ చోట ఆకా

శంలో ఉన్నాడనేది ఎలా ఇంద్రియాలకి తెలుస్తుందో అలా నీకు భగవంతుడు తెలుస్తాడు. జాగ్రతలో ఎల్లప్పుడూ భక్తి చేయాలి. అలా చేస్తే అతడు సుషుప్తిలో ఉన్నప్పుడైనా "నిరాటంకమైన పరమాత్మానుభూతిని పొందుతూ ఉండగలడు" అన్నాడు కపిలుడు.

ఇంకా-ఆత్మవేత్త కానివాడైనా- స్వధర్మం చేస్తూనే, శుద్ధాంతఃకరణంతో, భగవద్భక్తి కలిగితే కూడ భగవంతుని చూడవచ్చు. కథాశ్రవణం వల్ల కలిగిన వైరాగ్యం, అధ్యాత్మ జ్ఞానం, చిత్తైకాగ్రత్వం వల్ల ఈ ప్రకృతి దహ్యమానమై పోతుంది. ఆత్మ వేరు అవుతుంది. అంతేకాదు- అధ్యాత్మ పరుడైనవాడు స్థూల శరీరం వదలి మరొకటి పొందేటప్పుడు కూడ వైరాగ్యపరుడుగానే జన్మిస్తూ చివరకు పరమాత్ముని చేరుతాడు.

యోగధర్మాచరణం వల్ల కూడ మనసును విమలం చేసికొని వ్యక్తి సత్పథాన్ని చేరగలడు. అందుకు చేయాల్సిన వేమంటే,- (1) స్వధర్మాచరణం (2) నిషిద్ధకర్మలు మానటం (3) దైవికంగా కలిగిన అర్థానికి సంతోషించడం (4) భాగవతుల నర్చించడం (5) మైథున కర్మ వదలటం (6) మోక్ష ధర్మం చేపట్టటం (7) మితాహారం (8) ఏకాంతం (9) అహింస (10) సత్యం (11) అస్తేయం (12) ఎంత అవసరమో అంతే స్వీకరించడం (13) బ్రహ్మచర్యం (14) తపోశౌచ స్వాధ్యాయాలు (15) సర్వేశ్వరార్పణం- (16) మౌనం (17) ఆసన జయం (18) మానస స్థయిర్యం (19) ప్రాణాయామం (20) ఇంద్రియాల నిగ్రహం

(ప్రత్యాహారం) (21) ఇంద్రియాలను హృదయాన నిలువడం (22) షట్చక్రాలలో ఒకచోట ప్రాణధారణం చేయడం (23) సర్వేశ్వరుని లీలాచరిత్ర ధ్యానం (24) పద్మనాభుని ధ్యానించడం, ఇవి చేయాలి.

ఆసనశుద్ధి కలిగి ఋజుకాయుడై ప్రాణాయామం చేసి చిత్తం స్థిరం చేసి ముక్కు చివర చూస్తున్నట్లుండి ఆ నారాయణ మూర్తిని ధ్యానించి ప్రార్థించాలి—

దర దరవింద సుందర పత్ర రుచిరాక్షు, సలలిత శ్రీవత్స
కలితవక్షు

నీల నీరద నీల నీలోత్పలశ్యాము, నలికులాలక
మాలికాభిరాము

కౌస్తుభ రుచిర ముక్తాహారయుతకంఠు, యోగిమానస
పంకజోరుకంఠు

సతత ప్రసన్న సస్మితవదనాంభోజు, దినకర కోటి
సందీప్తతేజు,

సలలితా నర్ఘ్యకుండల కిరీట, హారకంకణ కటక
కేయూరముద్రి

కాతులాకోటి భూషభక్త ప్రపోషు, కింకిణీయుత
మేఖలా కర్ణజఘను

(926)

శ్లో॥ ల సత్పంకజ కింజల్క పీత కౌశేయ వాస సం!
శ్రీవత్సవక్షసం భ్రాజత్కౌస్తు భా ముక్త కంధరం!
అధ్యా 28 శ్లో 14,

సీ॥ శత్రుభీకర చక్రశంఖ గదాపద్మ,
విహిత చతుర్బాహు విగతమోహు
నుత భక్తలోక మనోరథవర్ధిష్ణు. లాలిత సద్గుణాలంకరిష్ణు
వర కుమారత వయః పరిపాకు సుశ్లోకు, సుందరాకారు
యశోవిహారు :
సకలలోక నమస్కృత చరణ కమలు
భక్తలోక పరిగ్రహ ప్రకట శీలు
దర్శనీయ మనోరథ దాయి గీర్త
నీయ తీర్థయశో మహనీయ మూర్తి 928

అలాంటి వాణ్ణి తలచి ధ్యానానికి ఆరంభించాలి. ధ్యానమంటే ఆ మహామహుని ప్రత్యంగాన్నీ మనసా చూస్తూ నమస్కరిస్తూ ఒకదాని తరువాత ఒకదానికి వెళ్తూ నతి చేయటం. ఎలాగంటే-

చరణాలు :

సంచింతయే ద్భగవత శ్చరణారవిందం
వజ్రాంకుశ ధ్వజ సరోరుహ లాంఛనాఢ్యం
ఉత్తుంగ రక్త విలస న్నఖ చక్రవాళ
జ్యోత్స్నాభి రాహిత మహ ద్ధృదయాన్ధకారమ్. శ్లో 21

గంగా సలిలాలను ప్రసాదించి శివ జటాజూటాన్ని తీర్థప్రదం చేస్తున్న ఆ పాదాలను స్మరిస్తున్నాను అని ధ్యానించాలి.

జానువులు :

ఆ లక్ష్మీదేవి తన అంకముపై నుంచుకొని సేవించు తుండే ఆ పరమాత్మ జానువులకు నమస్కారము.

ఊరువులు :

చారు విహంగ వల్లభు భుజంబుల మీద విరాజమానసు
శ్రీరుచి నుల్లసిల్లి అతసీకుసుమద్యుతి జాల నొప్పు పం
కేరుహనాభునూరువు అకల్మిష భక్తి భజించి మానసాం
భోరుహ మందు నిల్పదగు....

నితంబాలు :

పీతాంబరమూ మేఖలాభరణాన్నీ ధరించిన నితంబాలను ధ్యానించాలి.

నాభి :

భువనాధార మనదగినట్టి పంకజానికి నెలవైననాభి సరసిని తలచాలి.

వక్షం :

కౌస్తుభం, శ్రీవత్సం, లక్ష్మీదేవి ముక్తాహారాలతో అల రారే ఆ విశాలమైన వక్షస్థలాన్ని ధ్యానిస్తాను అనాలి.

బాహువులు :

వైకుంఠానికి రెండు ప్రక్కల నున్న ద్వారపాలకులా అన్నట్లున్న భుజములను ధ్యానిస్తాను.

సుదర్శనం :

సహస్రారమై కలిగే సుదర్శనం నుంచి వెలిసే జ్యోతి స్సులకు నమస్కారం.

పాంచజన్యం :

సరస్సులోని పద్మాల మధ్య ఒయ్యారమొలికించే ఆ శంఖమనే హంసకు నమస్కారము.

కౌమోదకీ :

భగవత్ప్రీతికరమైన కౌమోదకికి నమస్కారము.

నందకము :

శార్ఙ్గము; వైజయంతిమాల; కౌస్తుభమణి, దివ్యమంగళ పూర్ణమైన ఆననము; నిర్మల గండ మండలాలు.

శ్లో॥ యచ్ఛ్రీ నికేత మళిభిః పరిషేవ్యమాణం
భూత్యా స్వయా కుటిల కుంతల బృందజుష్టం
మీనద్వయాశ్రయ మధిక్షిప దబ్జనేత్రం
ధ్యాయేన్మనోమయ మతంద్రిత ఉల్లసద్భ్రు -30

శ్లో॥ తస్యావలోక మధికం కృపయాతి ఘోర
తాపత్రయోప శమనాయ నిసృష్టమక్ష్ణోః
స్నిగ్ధస్మితానుగుణితం విపుల ప్రసాదం
ధ్యాయేచ్చిరం వితతభావనయాగుహాయాం -31

శ్లో॥ హాసం హరే రవన తాఖిల లోకతీవ్ర
శోకాశ్రు సాగర విశోషణ మత్యుదారమ్
సమ్మోహనాయ రచితం నిజ మాయ యాస్య
భ్రూమండలం మునికృతే మకర ధ్వజస్య -32

అలా ఆయన సర్వావయవాలనూ ధ్యానం చేయాలి. ఇలా చేస్తే సంతోషం కలుగుతుంది. శరీరం పులకిస్తుంది. ఉత్కంఠతో ఆనందబాష్పాలు వస్తవి-అప్పుడు-

సమహితధ్యానమున బరం జ్యోతి యందు
మనము జాల నియోగించి మహిమ దనరు
మోక్షపద మాత్మలోన నపేక్ష సేయ

వలయు(ను). అప్పుడు అతడి చిత్తం విషయాల నుండి విముక్తమవుతుంది. విరక్తి పొందుతుంది. నిర్వాణ పదం అయిన ఆ పరమాత్ముడనే అధిక తేజానికి 'నేను' అనే ఆత్మ తేజానికి గల తేడా నశించి అతడు పరమాత్మ తేజంలో చేరగలుగటం అవుతుంది.

ఈ స్థితి జీవన్ముక్త స్థితి. అతడు-

సుత దార మిత్రానుజుల కంటె మర్త్యుండు,
భిన్నుడై వర్తించు చున్నరీతి
విస్ఫులింగోల్ముఖ విపుల ధూమములచే
హవ్యవాహనుడు వేరైనరీతి
వలగొన్న దేహంబు వలన నీ జీవాత్మ
పరికింప భిన్నరూపమున నుండు
తలప భూతేంద్రియాంతః కరణంబుల
భాసిల్లుచున్న ఈ ప్రకృతిరూప
బ్రహ్మమున కాత్మ దా బృథగ్భావమగుచు
ద్రష్టయయి బ్రహ్మ సంజ్ఞచే దనరు చుండు
సకల భూత ప్రపంచంబులందు దన్ను
దలచి తనయందు నఖిల భూతముల గనును. 850

ఇలా ఆత్మ నిజస్వరూపంలో వర్తిస్తూ ప్రకృతిని తిరస్కరించగల శక్తితో ఉంటుంది.

అన్నాడు కపిలుడు.

అప్పుడు దేవహూతి "మహాత్మా ఇప్పుడు నాకు పరమాత్మ [illegible] చెప్పాల్సింది- భక్తియోగ మాహాత్మ్యమును

తెల్పవలసింది. భక్తియోగం వల్ల ఈ సంసార బంధం ఎలా విడిపోతుందో చెప్పకోర్తాను" అన్నది.

41. భక్తియోగ మహిమము

కపిలుడు చెప్తున్నాడు: తల్లీ భక్తి మనుష్యుల అంతస్సుననుసరించి అనేక విధాలై ఉంటుంది. స్థూలంగా సత్త్వరజస్తమస్సాత్మకములని మూడుగా చెప్పవచ్చు. భేద దర్శియై, హింసాదంభములతో భక్తిచేసేవాడు తామస భక్తుడు. విషయ ప్రావీణ్యాలతో దంభంతో కీర్తిని గడించాలని భక్తిచేసేవాడు, రాజసిక భక్తుడు. నిష్కామంతో అనిమిత్తమైన భక్తితో ఉంటే వాడు సాత్త్విక భక్తుడు.

నాగురించిన వ్రతాదుల్ని అందుచేత చిరతరమైన భక్తితో నిర్హేతుకంగా చేయాలి. ఏలాటి లౌకికమైన ఐశ్వర్యాలకు గాని నన్నర్థింపక అలా నిర్హేతుకంగా భక్తి చేసేవారు ఆత్యంతిక భక్తి చేసినవారవుతారు. సత్త్వగుణంకూడ దాటినవాడవుతాడు. అతడు మత్సమానుడయిపోతాడు.

అత డెలా ఉండాలంటే,-

1) నిజధర్మపరుడై 2) శ్రద్ధతో హరి సమారాధన చేస్తుంటాడు 3) విగ్రహపూజ చేస్తున్నా అకర్మ చేయటంలో సంగి కాక ఉంటాడు 4) సజ్జనుల కయినట్టి పరాక్రమాభిమానాలను కలిగి ఉంటాడు. 5) హీనజనుల దయజూస్తూ ఉంటాడు. 6) యమనియమాది క్రియాయోగం చేత ఆధ్యాత్మికాధిభౌతికాదుల నెరిగి తెలియబల్కుతుంటాడు 7) హరి

మంగళగుణ కీర్తనుడై 8) అహంకార రహితుడవుతాడు. 9) ఇతడ్ని సర్వులూ ప్రశంసతో చూస్తారు అతడికిగల గుణ గణాల కారణంగా. అప్పుడు గాలితో పూవుల వాసన వచ్చి ముక్కు నావరించినట్లు పరమాత్మ అతడ్ని ఆవహిస్తాడు.

సర్వభూత హృదయాంబుజ వర్తి నైన నన్ను ఉచిత భక్తితో భజింపకపోతే,- "అమ్మనుజుడు భస్మకుండమున మానక వేల్చిన యట్టివాడగున్". -868

కనుక నాయందూ, భూతగణమందూ ఏకతను గని భక్తి చేయాలి. అలాగాక భేదభావంతో ఉండేవారికి శాంతి లభిం చదు. నాకు తృప్తి కలుగదు. అందుకే సర్వభూతాల్లోనున్న నన్ను చూసి భజించిన భక్తుడు పరమాత్మను పొందుతాడ నటం. అలా ఉంటేనే ప్రకృతి పురుషాత్మకమైన రూపం భజించిన వాడౌతాడు. రెంటికీ భేదాన్నే అనుసంధానం చేసే భక్తుడు-కర్మవిచేష్టితమనే,-కాలమనే-వాని వశంలో ఉండి పోతాడు.

ఈ కాలమనే విష్ణువు యొక్క ప్రభావం వల్లనే సర్వ భూతాలూ తమ తమ నియమాలను పాటిస్తవి. అవి చేయవల సిన పనులు చేయనప్పుడు పాటింపవలసిన నియమాలు పాటింపనపుడు ఆ విష్ణువు సంహారకుడౌతాడు. అతడి భయం వల్లనే ఇంద్రుడు వర్షించటం, సూర్యుడు తపింపచేయటం నక్షత్రాలు వెలుగడం - చంద్రుడు ప్రకాశించటమున్నూ కలుగుతోంది. ఈ చరాచరాత్మకమైన ప్రపంచం అలా భగవదధీనమై ఉంటున్నది.

ప్రకృతి పురుషుల కభేదమనీ ఈ భూతాదులు భగవంతుడేననీ ఎఱిగి భజించటం సుఖహేతుక మవుతుంది ఆ వోవ ద్రొక్కనివారు మాయామోహితులుగానై పోతారు.

మాయామోహితులంటే,-

పూని యనిత్యంబులైన గృహక్షేత్ర పశుధనసుత
వధూబాంధవాది
వివిధ వస్తువులను ధ్రువముగా మది నమ్మి వరలి దుర్మ
తులగువారు ॥79

అని అర్థం. ఇతడు కాలం దాపురించినా తన దేహంపై ప్రేమ వదలక యమకింకరులు తీసికొనిపోయిన తరువాత కూడ నానా యాతనలు పడుతాడు. అన్ని యాతనలనూ తన పాపఫలంగా అనుభవించి పాపం క్షీణించిన తరువాత తిరిగి నరుడుగా జన్మిస్తాడు" అన్నాడు కపిలుడు.

42. పిండోత్పత్తి క్రమము

జీవుడు పాప ఫలం పరలోకంలో అనుభవించడం తన సూక్ష్మ శరీరంలోని మనో బుద్ధులకు వివేక బోధ చేయడ కొఱకు అనచ్చు. తాను కొన్ని ఆశలు కాంక్షలు పెంచుకొని వాటి సఫలతకు దుర్మార్గాలు చేయడంవల్ల ఈ శిక్షలనుభవిస్తున్నట్లు ఎఱిగి ఇక ఆ దుర్మార్గాలను చేయరాదని తెలిసికొంటాడు. కాని, కాంక్షలు ఆశలూ వాసనలుగా మిగిలి ఉండే ఉంటయి. వాటిని సాధించాలనే అహంకారం అతడి కింకా

ఉండే ఉంటుంది. ఆ సాధనకోసమే మళ్ళీ వచ్చి జన్మిస్తాడు స్థూల శరీరంతో.

ఆ జీవుడు పురుషరేతస్సులో చేరి వధూ గర్భంలో ప్రవేశిస్తాడు. ఒక రాత్రి కాలంపాటు మురికిగా ఉంటాడు. తరువాత అక్కడే ఐదు రాత్రుల్లు బుడగలాగై ఉంటాడు. పదిరోజులకు కర్కంధువుగా (గీతగా జావిగా) ఉంటాడు. ఆ తరువాత ఒక పిండిముద్దగా ఉంటాడు. ఒక నెలకు తలనూ రెండు నెలలకు చేతుల్నీ కాళ్ళనూ పొందుతాడు. మూడు నెలలకు గోళ్ళు, రోమాలు, చర్మం ఎముకలు పొడసూపి, లింగ ద్వారాలు కలుగుతయి. నాల్గవ మాసంలో సప్తధాతువులూ కలుగుతయి. ఐదవ మాసంలో దాహం, ఆకలి కలుగుతయి. ఆరవమాసంలో మావిలో ఇరుక్కొని ఉంటూ తల్లి తిన్న ఆహారం వల్లనే తానూ సంతృప్తిపడుతూ పరితప్తుడవుతూ క్రిములచేత కొరుకబడుతూ, తన అంగాలను తాను కదుపలేని స్థితిలో ఉండి నానా క్లేశములూ మనసులో పడుతూ ఉంటాడు. పూర్వజన్మల్లో తను చేసిన పాపాల ఫలితం ఆదేనని వాపోతూ ఉంటాడు.

ఏడో నెలలో కదలటం తెలుస్తుంది. భౌతిక జ్ఞానం కొంత కలుగుతుందని అర్థము. ఒక ప్రక్కనుంచి మరొక ప్రక్కకు కదుల్తూ గర్భంలోని వేడికి హడలిపోతూ మళ్ళీ ఇలా గర్భంలో పడకూడదనుకొంటూ చేతులతో అంజలి ఘటించి సర్వేశ్వరుని ప్రార్థిస్తుంటాడు. ఏమనంటే:

"ఈ భువన రక్షణకై స్వేచ్ఛ ప్రవసరించిన విధంగా జన్మించే ఆ భగవానుని పదాబ్జాలకు నమస్కరిస్తాను. పంచ

భూతాలకు ప్రత్యేకుడనై 'నేను' ఈ ఇంద్రియాలను ప్రకాశింప జేయగలుగుతున్నాననే జ్ఞానంతో ఈ పంచభూతాలచే కప్పబడిపోయి ఉంటున్నాను. ఈ ఒక్క ఇంద్రియ పంజరాన్ని కలిగి ప్రకాశింపజేస్తున్న 'నేను' ఇలా [illegible] పరిస్తుండగా నిఖిల భూతేంద్రియమయమైన మాయాశక్తి కలిగిన పరమాత్మ అవికారుడై, శుద్ధుడై, అఖండజ్ఞానంతో ఉంటున్నాడు. ఆ పరంజ్యోతికి, సర్వజ్ఞునకు, శాంతమూర్తికి, ప్రకృతి-పురుషులకు పరమైన పురుషోత్తమునకు నమస్కరిస్తాను. ఈ గర్భస్థ నరకవేదనను నాకు మాన్పించుమని ప్రార్థిస్తాను. అని ధ్యానిస్తున్నాడు.

ప్రభో! ఈ గర్భనరకం నుండి విముక్తి చేయాల్సింది. అందుకు నేను నీకు అంజలి ఘటించటం కంటె ఇంకేమీ చేయలేను. శమ దమాలతో శరీరాన్ని పొందినవాడనై బయట పడినమీదట విజ్ఞానంతో పురాణపురుషుడవైన నిన్ను ధ్యానిస్తూ ఉంటాను. సంసార సాగరం నుండి ఉద్ధరింప గలిగిన విజ్ఞానాన్ని సంతరించి ఆత్మను రక్షించుకొంటాను. నీపదపద్మాలను నా యీ ప్రస్తుత దుస్థితిని హరించడానికి గాను ప్రార్థిస్తాను.

అలా విజ్ఞానం కలిగి భగవంతుని ప్రార్థిస్తూ ఉంటాడు. తొమ్మిది నెలలు పూర్తి అయేవరకూ బయటకు రాలేడు గాక. పదవమాసంలో అధోముఖం కలిగినవాడై నేలపడతాడు. అప్పటికున్న విజ్ఞానం హీనమైపోతుంది. తనకై తాను ఏమీ యోచించలేడు. దోమలు నల్లులు శరీరాన్ని కుట్టుతుంటే ఏమీ చేయలేక ఉంటాడు. పక్కమీద పడిపోయి, ఏడుస్తూ ఉంటాడు.

పెద్దయినకొద్దీ ఆయా సమయాలకు తగిన వ్యసనాలు, ఆసక్తి పెంచుకొని శిశ్నోదర పరాయణుడై నిజనాశానికి హేతువయిన కర్మలు చేస్తూ ఉంటాడు.

అసత్సంగం వల్ల జీవుడికి ఈ స్థితి కలుగుతున్నది. భగవచ్చింతన వదలి విషయాలందు ఆసక్తుడవటం వల్ల అలాటి దుస్థితి కలుగుతున్నది. ఈ స్థితి లక్షణమేమంటే సత్యం, శౌచం, దయ, ధృతి, మౌనం, బుద్ధి, సిగ్గు, క్షమ, యశం శమం, దమం మొదలయిన గుణాలు పోవటమే దాని లక్షణం. ఈ గుణాలను అందుకే సంతరించుకొని భగవద్భక్తిని అనుసంధానం చేసికోగలుగటం వ్యక్తికి అత్యంత ప్రధానం. అవి నశించిపోవటం అసత్సంగం వల్లనేనని బోధ.

కపిలుడు తల్లికి ఇంకా చెప్తున్నాడు తల్లీ! ఈ సృష్టికి పూర్వం బ్రహ్మ సృష్టి చేస్తున్నప్పుడు వాణి ఉద్భవించింది. బ్రహ్మ ఆమెపై కామం పెంచుకొన్నాడు. అప్పటి నుంచి స్త్రీయందలి కామం పురుషుని పరిభ్రమించజేస్తున్నది. అలాగే ఈ కామం స్త్రీకి పురుషుని యందు విషయానుభవానికి గాను దోవచూపి తీసుకొని పోతున్నది. దీన్ని సృష్టికి కారణం చేయాలనే భగవదిచ్ఛ వల్ల అలా అవుతున్నది. దీనిని దాటగలిగినవాడు ఒక్క నారాయణమూర్తే - అతడ్ని భజించే వారున్నా.

సృష్టిలో ఉద్భవించిన జీవులు ఈ కామ సంబంధమైన వరువడిలోనే పడి నశించకుండా ఉండే దోవ చూచుకోవలసిన కర్తవ్యం చేపట్టాలి. అది వారి కర్తవ్యమంటున్నాను. ఆత్మోన్నతి వారి కర్తవ్యమని అర్థం. ఐతే సృష్టి అక్కర్లేదా అంటే

అది జీవుని ఆదర్శం కాదు. భగవంతుని కర్మమది. ఇచ్చు దానికోసం సతమతమై జీవుడు సద్గుణాలను నశింపజేసికొని అసత్సంగుడు కారాదని బోధ.

"స్త్రీపురుష సంబంధమైన కామం ఇంతవరకు అనుభవించింది చాలు - ఇక వద్దు అని పరమేశ్వరుని వైపు తిరిగితేనే అది వదలగలదు గాని - అలా దానిపైకి బుద్ధిపోవటం ఈ శరీరానికి సహజమనుకొంటే మాత్రం అసత్సంగంలో జీవుడెల్లప్పుడూ మునిగిపోయినవాడే అవుతాడు. మృత్యువునెలా జీవుడు కోరడో-అలాగే లైంగిక సుఖాన్ని కూడ - మృత్యువతుగా - చూసే స్థితి కలిగించుకోవాలి. ఆ స్థితి భగవదనుగ్రహం వల్ల కలిగినపుడే సత్సంగం కలుగుతుంది.

సత్సంగానికి మంచివారంటూ ఎవరైనా ఈ చుట్టుప్రక్కల ఉండటేకదా అని కొందరు అనుకొనటం కద్దు. మంచివారెవరూ కన్పడకపోవటం నీవు 'మంచి' కాకపోవటమే. ఒకసారి తుకారామును జనులు వేధిస్తూ గాడిదపై నెక్కిస్తామంటారు. ఆయన భార్యకు గాడిద అంటే అసహ్యం. ఈ స్థితి తుకారాముకు కలుగుతోందని పొంపొల దుఃఖిస్తుంది. అప్పుడు తుకారాము చెప్తాడు. "అయ్యో నేను ఎక్కవలసిన ఆ జీవిని ఏదో మృగమనుకొంటున్నావా గరుడ భగవానుడుకాదా అంటాడు. తుకారాము భార్యకు భవ సంబంధ ఆలోచన వెంటనే నశించి ఆ నారాయణమూర్తి గరుత్మంతునిపై వచ్చినట్లు ఆ గరుత్మంతునిపై అంతా తుకారాముని ఎక్కించుకొని ఊరేగింపునకు వెళ్తున్నట్లు తెలిసింది. ఆనందబాష్పాలు

ఆమెకు వచ్చినవి. తాను ముందు సత్పురుషుడైతే సత్సంగం వెంటనే కలుగుతుందనేది ముఖ్యం.

భక్తి చేయాలి. అది ఆత్మోన్నతి నందదలచినవారికి ముఖ్య కర్తవ్యం. జనులు ధర్మపరులై యజ్ఞయాగాదులు చేస్తూ సమాజ శ్రేయమయిన కర్తవ్యాన్నీ ఆత్మోన్నతికయిన కర్తవ్యాన్నీ కూడ చేస్తుంటాలి. యజ్ఞయాగాలు ప్రపంచం కోసం గాని భగవంతుని కోసం గాని గాక తమ ఐహిక కర్తవ్యాలను సఫలం చేయడానికి మాత్రం చేసేవారు శరీరం వదలినప్పుడు చంద్రలోకం వెళ్తారు. పుణ్యం అనుభవించి తిరిగివచ్చి మనుష్య లోకంలో పుట్టుతారు. కాని, అహంకార మమకార శూన్యులై సర్వేశ్వరుని భజించి వానిని పొందినవారు అపునరావృత్తి మార్గాన వానిని చేరిపోతారు.

అందుచేత, తల్లీ! నీవు సర్వభూత హృదయపద్మ నివాసుడూ శ్రుతానుభావుడూ నిష్కళంకుడూ నిరంజనుడూ నిర్ద్వంద్వుడూ అయిన పురుషుని భావముచేత శరణం పొందవలసిందంటున్నాడు కపిలుడు.

విను సర్వభావముల బర
ముని ననఘు ననంతు నీశు బురుషోత్తము ని
న్మనమున భజియింపుము ముద
మున పునరావృత్తిలేని ముక్తి లభించున్. 1028

భక్తి వల్ల అనువుగా వైరాగ్యం జ్ఞానం బ్రహ్మదర్శనం లుగుతయి. ఈ మాయా ప్రపంచంలోని విషయాల పై

ప్రియం నశించి పరమాత్మ వైపునకే ఇంద్రియాలు తిరుగు తాయి.

ఈశ్వరు డొక్కడే నిజానికి! కాని ఇంద్రియాలు అనేకా లుండటంచేత ఒక్కొక్క ఇంద్రియానికి ఒక్కొక్క విధంగా ఆయన స్ఫురిస్తుంటాడు. యోగి సర్వత్ర భగవంతునే చూడ గలుగుతాడు. అతడేవిధంగా ఉన్నాడనే ప్రశ్నరాదు. ఈ దృష్టిని అభ్యాసవశంచేత సమాహిత మనస్కుడై వైరాగ్యం చేత విరక్తుడైన వానికే కలుగుతుంది. భక్తి వేరు-జ్ఞానం వేరు అనుకొనకు- నీ స్వార్థం నీ ప్రపంచం వదలి వైరాగ్య మందటం జ్ఞానమార్గమయితే సర్వత్ర భగవంతుని సాక్షాత్క రించుకోవటం భక్తి. భక్తివల్ల జ్ఞానం, జ్ఞానమునకు భక్తి కలగాలి. మరొక రహస్యార్థం విను. సాధారణంగా భక్తి కలిగినవారికి జ్ఞానం, జ్ఞానం కలిగిన వారికి భక్తి కలుగుటం తథ్యమే. ఐతే, - నారాయణుడు

సీ॥ ....అఖిల శాస్త్రము
సమధికానుష్ఠిత, సవన. తీర్థ
దర్శన తప జపోఽధ్యయన యోగ క్రియా
దాన కర్మంబులు గానబడవు.

కాని,- ....ఏచిన మనము బాహ్యేంద్రియములం గెల్చి
సకల కర్మ త్యాగ సరణి నొప్పి
తలకొని యాత్మతత్త్వజ్ఞానమున మించి
యుడుగక వైరాగ్యయుక్తి మనిరి.

ప్రియం నశించి పరమాత్మ వైపునకే ఇంద్రియాలు తిరుగు తయి.

ఈశ్వరు డొక్కడే నిజానికి! కాని ఇంద్రియాలు అనేకా లుండటంచేత ఒక్కొక్క ఇంద్రియానికి ఒక్కొక్క విధంగా ఆయన స్ఫురిస్తుంటాడు. యోగి సర్వత్ర భగవంతుణ్నే చూడ గలుగుతాడు. అత డేవిధంగా ఉన్నాడనే ప్రశ్నకాదిది. ఈ దృష్టిని అభ్యాసవశంచేత సమాహిత మనస్కుడై వైరాగ్యం చేత విరక్తుడైన వానికే కలుగుతుంది. భక్తి వేరు-జ్ఞానం వేరు అనుకొనకు- నీ స్వార్థం నీ ప్రపంచం వదిలి వైరాగ్య మందటం జ్ఞానమార్గమయితే సర్వత్ర భగవంతుణ్ణి సాక్షాత్క రించుకోవటం భక్తి. భక్తివల్ల జ్ఞానం, జ్ఞానంవలన భక్తి కలగాలి. మరొక రహస్యార్థం విను. సాధారణంగా భక్తి కలిగినవారికి జ్ఞానం, జ్ఞానం కలిగినవారికి భక్తి కలుగటం తథ్యమే. ఐతే, - నారాయణుడు

సీ॥ ....అఖిల శాస్త్రము
సమధికానుష్ఠిత, సవన, తీర్థ
దర్శన తప జపోఽధ్యయన యోగక్రియా
దాన కర్మంబుల గానబడడు.

కాని,- ....ఏచిన మనము బాహ్యేంద్రియముల గెల్చి
సకల కర్మ త్యాగ సరణి నొప్పి
తలకొని యాత్మతత్త్వజ్ఞానమున మించి
యుడుగక వైరాగ్యయుక్తి దనరి.

భాగవత కథలు

చతుర్థ స్కంధము

43. ఉపక్రమణ

బాబాయి పిల్లలకు భాగవతం శాస్త్రంలా - కథలు చెప్తు న్నాడు: చతుర్థ స్కంధంలో వ్యాసుడు ధర్మార్థ కామమోక్షా లనే పురుషార్థాలను పుట్టిన ప్రతివ్యక్తి సంతరించాలనే బోధ చేస్తూ కథలు చెప్పాడు. ధర్మపరులై ధర్మసూక్ష్మం నెఱిగిన కర్దమ - దక్షప్రజాపతుల కథలూ, ఎన్నో అర్థాలను ఐశ్వర్యా లనూ పొంది తరించిన ధ్రువుని కథనూ సర్వ కామితాలనూ తాను, తన ప్రజలతో కూడ అనుభవించిన పృథు చక్రవర్తి కథనూ, మోక్షకాములయిన ప్రచేతసుల కథనూ వరుసగా చెప్తున్నాడు.

ప్రథమ స్కంధంలో వక్తయైన శుకుడూ, శ్రోతయైన పరీక్షిత్తూల వంశాది శుద్ధులను తెల్పారు, రెండవ స్కంధంలో విరాట్ అయిన భగవంతుని సృష్టికర్తగా, వేదవేత్తగా, అధ్యాత్మ సాధనా పర్యవసానంగా వివరించారు. మూడవ స్కంధంలో సృష్టి- పరమేశ్వరుడు చేసినదేది-బ్రహ్మచేసిన దేది-చివరకు స్త్రీపురుషులు సృష్టి-చేయడమెలా సంభవించింది అనే వివరణలు చెప్పాడు. ఇప్పుడిక పుట్టినవారు పురుషార్థాలు గడించడ మెలాగో వివరించడం ఎంతో సమంజసమైన విషయము.

44. సృష్టి విస్తరణ

పరమేశ్వరుడు అజ్ఞానం ఆధారంగా చేసి సృష్టినారంభించాడు. కొన్ని సర్గలయిన తరువాత, బ్రహ్మ సృష్టిని ఆరంభించి మానసికంగా మరీచి,, అత్రి, అంగిరస, పులస్త్య, హవిర్భువాదుల్నీ, సనకసనందనుల్నీ, వాణినీ, రాక్షసుల్నీ, పిశాచుల్నీ, యక్షుల్నీ ఎంతోమందిని సృజించాడు. చివరకు తాను స్వాయంభువుడూ శతరూపా అనే మిథునంగానై సృష్టిని స్త్రీ పురుషుల కలయికవల్ల అయ్యే యేర్పాటు చేశాడు. మానసికంగా సృష్టి అయిన సంతానంవల్ల ఆయనకు సంతోషం కలుగలేదు. ఇప్పుడీ స్త్రీద్వారా కలిగే సంతానంవల్ల బ్రహ్మకు సుఖం కలిగింది.

స్వాయంభువునకు ఆకూతి, దేవహూతి, ప్రసూతి అనే మూర్తెలూ ప్రియవ్రతుడూ ఉత్తానపాదుడూ అనే కుమారులూ లిగారు. కూతుండ్రను వరుసగా రుచికీ, కర్దముడికీ, దక్షుడికీ ఇచ్చి పెండ్లి చేశారు. రుచికి విష్ణుభగవానుడూ లక్ష్మీదేవి కవలపిల్లలై పుట్టారు. అందులో దక్షిణ అనే పిల్లను స్వాయంభువుడు పెంచుకొని యజ్ఞరూపుడయిన ఆ మగపిల్లవానికే ఇచ్చి పెండ్లి చేశాడు. వారు ఆదికాలంనాటి దంపతులే గనుక రి పెండ్లి నెవరూ నిషేధించలేదు. వీరు యజ్ఞాలు చేయడమే వ్యంగా మనినారు. వీరికి తుషితులనే దేవతలు పుట్టారు.

దేవహూతీ కర్దములకు కపిల మహర్షిగాక తొమ్మిదిమంది స్త్రీ సంతానం కలిగింది. కర్దముడు, వారిని ఋషులకిచ్చి పెండ్లి చేశాడు. కళను మరీచికి, అనసూయను అత్రికి, శ్రద్ధను అంగిరసుడికి, హవిర్భువను పులస్త్యునకూ, గతిని పులహునకూ.

క్రియను క్రతువునకూ ఊర్జను వశిష్ఠునకూ ఇచ్చి పెండ్లి చేశాడు.

వారందరికీ తిరిగి సంతానం కలిగింది. అత్రికి త్రిమూర్తులే వచ్చి అవతరించి చంద్ర దత్తాత్రేయ దూర్వాసులుగా పుట్టారు. అంగిరసునకు ఉతథ్యుడు, బృహస్పతులు పుట్టారు. ఇలా, రావణుడు కుంభకర్ణుడు మొదలైనవారంతా జనించారు. ఇంకా ఎంతోమంది పుట్టారు. వ్యాసమహర్షి తాను భారత భాగవత పురాణాల్లో చేర్చినవారి పేర్లు మాత్రమే చెప్పి ఊరుకొన్నాడు. మూడో కూతురు ప్రసూతికి దక్షునివల్ల సంతానం, వారికి తిరిగి సంతానం ఇలా సృష్టి అయిందని వివరించాడు వ్యాసమహర్షి. ఆ చెప్పటంలో శాంతికి సుఖమనీ, దయకు అభయమనీ పేర్లు చెప్పి పుట్టారనటంలో మనుష్యుడిలోని స్వభావాలూ వాటివల్ల కలిగే ఫలితాలూ సూచించాడనిపిస్తుంది- వ్యాసమహర్షి. సత్త్వసంబంధ వికారాలన్నీ మనుష్యుని స్వభావాల్లో కలిగినవని అర్థం.

అదే సృష్టి విస్తరణం. మూడవ స్కంధంలోనే కర్దముని కథ చెప్పడమయింది. ఇక దక్షప్రజాపతి కథ.

45. దక్షయజ్ఞం

యజ్ఞాలు చేయుమని నారాయణమూర్తి ఆదేశం. బ్రహ్మ ప్రజాపతులూ అంతా యజ్ఞాలు చేస్తుండేవారు. బ్రహ్మ సత్రయాగం చేస్తున్న సమయంలో దేవతలంతా హాజరయినారు. ఋషులు వచ్చారు. రుద్రుడూ వచ్చాడు. అసంఖ్యాకులైన బ్రాహ్మణులూ వచ్చారు. కొంతసేపటికి రుద్రునికి తన కూతు

రైన సతీదేవి నిచ్చి పెండ్లి చేసిన దక్షప్రజాపతి వచ్చాడు. ఆయన వేదవేది. కర్మకాండ విషయంలో బోధ చేయకల వాడు. అందుకని సభాసదులంతా లేచి ఆయన్ను గౌరవించి తిరిగి కూర్చున్నారు. ఆయన అల్లుడైన రుద్రుడు నారాయణ ధ్యానపరుడై ఉంటాడెప్పుడూ-అందుచేత-తన నిష్ఠను చెఱుపక మనసులో దక్షునకు నమస్కరించి ఉన్నాడు, దక్షుడది గ్రహించక కోపగించుకొన్నాడు.

దక్షుడు సభాసదులందరకూ రుద్రుడి దౌష్ట్యం చూడవల సిందని హెచ్చరించి, శపిస్తాడు "యజ్ఞాల్లో ఇంద్రోపేంద్రా దులతో బాటు ఈతడికి హవిస్సు లభించదుగాక" అని. నంద్యాది శివభక్తులకు కోపం కలిగింది. నంది దక్షుడికి ప్రతి శాపమిచ్చి అతడి తల మేకతల అవుతుందని తిట్టాడు. రుద్రు నకు కోపం రాలేదు. అలాగే కూర్చున్నాడు. బ్రాహ్మణులు కొందరు సభ విడిచి వెళ్ళిపోయినారు.

దక్షుడు శివుని వేదబాహ్యుడనీ-దిగంబరుడనీ-శ్మశానవాసి అనీ తిట్టుతున్నాడు. నంద్యాదులు "ఈ దక్షునికి శరీరమే ప్రధానం తప్ప- భగవంతుడైన రుద్రునిపై భక్తే లేదంటు న్నారు. పరమార్థం అతడికి తెలియదు అంటున్నారు. చివరకు పశుప్రాయుడని శపించారు. దక్షుని పక్షంలోనున్న భృగుడు శివార్చకులను తిట్టటమారంభించాడు. వారు వర్ణాశ్రమ ధర్మం పాటింపనివారు గనుక వారు పాషండులంటున్నాడు. అప్ప టికి లౌకికంలో వర్ణాశ్రమాలనే మాటను కులాది సంప్రదాయ మనే భ్రమ కలిగినట్లున్నది.

కొంత సేపటికి అంతా చల్లబడినవారై సత్రయాగాన్ని సాగించారు వేయేండ్లు సాగిం దా యాగం.

దక్షుడు రుద్రునిపై కోపం పెంచుకొని ఆతరువాత తానొక యాగాన్ని తలపెట్టి దానిలో రుద్రునికి హవిర్భాగం లేకుండ చేయడమేగాక ఆయన్ను ఆహ్వానింపనుగూడలేదు. తత్త్వం తెలియక కేవలం కర్మకాండ దక్షిణలు సత్కారాలనే నమ్మిన బ్రాహ్మణులు మాత్రం వచ్చారు. మా నాయనలు బ్రాహ్మణులు గనుక మేమూ బ్రాహ్మణులమనబడవలసిన హక్కు కలిగి ఉన్నామన్నవాళ్ళు బహుశః వీళ్ళు. ఈ స్పర్థాపూర్వకమైన యజ్ఞంలో ఏం జరుగుతుందో చూదామని, దేవతలు ప్రయాణమై విమానాల మీద ప్రయాణించి వస్తున్నారు.

సతీదేవి కైలాసంలో ఉండి ఈ పోయేవారెక్కడికి వెళ్తున్నారో తెలిసికొన్నది. తనతండ్రికీ భర్తకూ గల వైమనస్యం తెలుసు. తండ్రి ఆహ్వానమే చేయలేదు తమను! తానైనా వెళ్తే కొంత ఈ వైమనస్యం తగ్గింపవచ్చునుకొని వెళ్లదామక్కడికని భర్తను ప్రాధేయపడుతుంది. బంధువులం కనుక పిలువకపోయినా వెళ్ళటంలో అనౌచిత్యం లేదంది. శివుడు తాను రానంటూ సతీదేవిని కూడ వెళ్ళడం మంచిది కాదన్నాడు. సజ్జనుల ఇండ్లకు వెళ్ళటం తప్పులేదుగాని దుష్టులు దుర్భాషలాడితే శస్త్రం కంటె ఎక్కువగా గాయం పొందడమవుతుందన్నాడు. తాను వద్దనడం అభిమానం వల్ల కాదనేది ఇక్కడ గమనీయం. సతీదేవి మాత్రం కొందరు రుద్రానుచరులను తీసికొని బయలుదేరింది.

శ్రావ్యమైన వేదఘోష వింటూ వారు దక్షయజ్ఞశాలలో ప్రవేశించారు. సతీదేవిని తల్లీ సోదరులూ పలుకరించారుగాని దక్షుడు పలుకరించలేదు. ఇతర్లూ దక్షుని భయంచేత ఆమెకు గౌరవమైన ఆహ్వానమీయలేదు. రుద్రానుచరులు ఆయజ్ఞంలో రుద్రునికి స్థానం లేకుండటం చూసి, ఉగ్రులై దక్షుని చంపే స్తామన్నారు. సతీదేవి వారిని వారించి దక్షునితో అంటోంది-

"ప్రియాఽప్రియాల్లేని శివునికి దుర్గుణాలాపాదించటంలో ఎంత వివేకరహితమైన పని చేస్తున్నావో తెలుసుకో. ఇతరుల్లో దోషాల్నే చూసేవారు అధములు. నీవు వారిలో చేరటం జుగుప్సాకరంగా ఉంది. నీవల్ల వచ్చిన ఈ శరీరాన్ని ధరించడానికికూడ నేను ఇచ్ఛగించను" అంటూనే-కూర్చొని-యోగమార్గంలో శరీరత్యాగం చేయడాని కుపక్రమించింది-ఆమె ప్రకృతి స్వరూపిణి. అభిమానమున్నా ఆశ్చర్యంలేదు.

ప్రాణాపానములను నాభి దగ్గర ఏకంచేసింది. తర్వాత ఉదానం వరకు పంపి హృదయ పద్మంలోనూ తరువాత కంఠమార్గంలోనూ పెట్టి భ్రూమధ్యానికి చేర్చి - శివుని పాద పద్మాలు తలచి మనసు నింకో దిక్కుపోనీయక యోగాగ్నిని పుట్టించి దగ్ధమైంది. శివానుచరులు దక్షుని చంపేయ బోయారు. అప్పుడు భృగుడు అభిచార హోమం చేసి వేలాది దేవతల్ని సృష్టిస్తాడు. వారు రుద్రానుచరుల్ని పారద్రోలు తారు.

సతీ నిర్యాణం గూర్చినీ అసత్కృత సమాచారం గూర్చినీ వినడంతో పాటు దేవతలు అధర్మ - అసత్సభలో

శివ భక్తుల్ని పలాయనుల్ని చేసిన విధం విని శివుడు తన జట నొకదాన్ని విసరి వీరభద్రుణ్ణి పుట్టిస్తాడు. ఆ వీరభద్రుడూ రుద్రానుచరులూ వెళ్ళి యజ్ఞశాలను పడద్రోసి యజ్ఞపాత్రల్ని చెఱిపి అశుచిగా చేసి మునులను బాధించివేస్తున్నారు. దక్షుని వీరభద్రుడు పట్టి కొట్టి పొడిచి త్రొక్కి హింసించాడు. దేవత లంతా దెబ్బలు తిన్నారు. సూర్యుడికి పళ్ళూడినయి ఆ దెబ్బ లకు. చంద్రుణ్ణి నేలత్రొక్కారు. ఈవిధంగా యజ్ఞం ధ్వంసమై పోయింది. దక్షుని తల త్రెంచిపడేసి వీరభద్రుడు వెళ్ళిపోయి నాడు.

దేవతలు ఖిన్నులై బ్రహ్మను చేరి చెప్పుకున్నారు. బ్రహ్మ "దక్షుడు పొరపాటు చేశా"డంటూ "రుద్రుడు సామాన్య మనుష్యుడను కొనటం తప్పు. అతడూ నేనూ నారాయణుడూ సములం. ఇప్పుడు ఆ పొరపాటుకు గాను మనమంతా వెళ్ళి శివుణ్ణి ప్రార్థించడం తప్ప మార్గం లేదన్నాడు.

అంతా బయలుదేరి కైలాసం చేరుతాడు. అక్కడ శివుడు దత్తాత్రేయ రూపంలో సనకాదులు తనను సేవిస్తుండగా దర్భాసనం మీద ఉన్నాడు. రోషం లేదు. దుఃఖం లేదు. బ్రహ్మాదులకు ప్రతినమస్కారం చేశాడు. బ్రహ్మ శివుని స్తుతించాడు. "అభవ! నీవు నిర్వికార తత్వానివి. నీవే విశ్వ నాథుడవు. విశ్వాన్ని నడుపుతున్నవాడవు. వర్ణాశ్రమ ధర్మ మనేదాన్ని సముద్రానికి చెలియలి కట్టలా ఏర్పాటుచేసి అఖిల మైన ధర్మాల నిచ్చేటట్లు చేస్తున్నావు. మూఢులు సత్పురుష లకు ఒకవేళ హానిని కలుగజేసినా మాయామోహితులు కానట్టి నీవంటివారు వారిని రక్షించాల్సిందే. నీకు క్రోధమే లేదు.

వారు నీకు యజ్ఞభాగం ఇచ్చితీరాలి. ఆ యజ్ఞాన్ని తిరిగి ఉద్ధరించి పూర్తిచేయాలి. దక్షుడు పునర్జీవుడు కావాలి అన్నాడు. అప్పుడు శివుడంటున్నాడు.

"జరిగిన దండన పల్లవాళ్ళు సన్మార్గులు కావాలని అంత వరకూ అనుమతించాను. దక్షుడు చావడం నేనాసించలేదు. అతడు బ్రతుకుతాడుగాక. శాపవశంచేత మేకముఖాన్ని కలిగి ఉన్నా ఫరవాలేదు. పదండి ఆ యజ్ఞ పరిపూర్తి చేద్దాం అని బయలుదేరా దందరితో సహా.

దక్షుడు బ్రతికివచ్చి రుద్రుని పరమాత్మగా స్తుతిస్తాడు. తన పొరపాటుకు నొచ్చుకొన్నాడు. అనన్య భక్తితో యజ్ఞాలు చేయాలి. అనగా అందరిలో భగవంతుడైన ఒకనినే నారాయణ మూర్తినే చూడాలని అర్థం. అప్పుడు నారాయణమూర్తి ప్రత్యక్షమైనాడు అందరికు. అనుగ్రహించాడు అందరను.

దక్షాదులు నారాయణమూర్తిని స్తుతించారు. శివబ్రహ్మలకూ నీకూ తేడా లేదన్నారు. బ్రాహ్మణులు తమకు తగిలిన దెబ్బలను శమింపజేసికొని "ప్రభో నీ పదాబ్జాలు చూడగలిగి ధన్యులమైనా"మన్నారు.

రుద్రుడు "నిరీహుడవై ఈ యోగుల హృదయాల్లో నీవున్నావు గనుక నేను నా హృదయంలోనే నిన్ను నిల్పి అనుసంధానం చేస్తూ ఉంటాను. మూఢులయిన వీరు నన్ను అపంగపదంటారుగాక. అంటేమాత్రమేమి! నీ ధ్యానంలోనే ఉంటానుగాక ఎల్లప్పుడూ" అన్నాడు.

భృగుడు : ప్రభూ! నీవు నిత్యానంద సంధాయివి. ఒకా క్కవ్వడు నాకంటె గొప్పవారైన బ్రహ్మాదులే నీ మహిమ నెరుగలేరు. నేను లెక్కా. నేను నీకు భక్తిచేస్తున్నాను. నన్ను రక్షించు.

బ్రహ్మ : నిర్వికార, నిరంజన నిష్కళంక
నిరతిశయ నిష్క్రియారంభ నిర్మలాత్మ
విశ్వసంపాద్య నిరవద్య వేదవేద్య
ప్రవిమలానందసంసార భయవిదూర!

నమస్కారము అన్నాడు.

ఇంద్రుడు : ప్రభో! ఈ సర్వమంగళ కరమై అవుపడు తున్ననీ దేహం మాయామయమై అవుపడే ఈ ప్రపంచంలా మిథ్య కాదు! శాశ్వతము- అందుకని నిన్నే నమస్కరించి ప్రార్థిస్తాను.

ఋషిపత్నులు : ఓ ప్రభూ! నీ మన్ననకు గాను దక్ష ప్రారంభించిన ఈ యజ్ఞంలోని యాగశాల భస్మీభూతమై పోయింది భర్గుని కోపానలం వల్ల; నీ నేత్రపద్మాలతో దాన్ని ఒకసారి చూడవలసింది సర్వమూ చక్కబడేటట్లు.

అలా ఋషులు, సిద్ధులు, ప్రసూతి, లోకపాలకులూ యోగీశ్వరులు బ్రహ్మ అగ్నిదేవుడు దేవతలు గంధర్వులు విద్యాధరులూ స్తుతిచేశారు.

నారాయణమూర్తి ప్రసన్నుడై అంటాడు—నేనూ బ్రహ్మ శివుడు ఈ జగాలకు కారణభూతులం. గుణమయమైన ఆత్మీయ

మాయవలన జనవృద్ధి విలయాలకు హేతుభూతులవుతాము. అలాంటి మమ్ములను వేరువేరుగా చూచేవాడు మూఢుడు. మనిషి తన కరచరణాలు వేరు అని ఎలా అనుకోడో ఒకే ఒకడు తానని ఎలా అనుకొంటాడో అలా మాముగ్గురను ఒకటిగానే భావించటం అవసరం. అలా ఏకంగా చూడగలిగినవాడే కృతార్థుడు" అని వెళ్ళిపోయినాడు.

సతీదేవి తిరిగి హిమవంతునకూ మేనకకూ కూతురుగా జన్మించిందై రుద్రునే భర్తగా చేసికొన్నది.

ఈ ఆఖ్యానం విన్నవారికి ఐశ్వర్యయశః కీర్తులు కలుగుతయి. పరమాత్మని ఆరాధించడానికీ తపస్సు చేయడానికీ మాత్రమె మానవుడవతరించింది. తపస్సు ఎన్నో రకాలు. కష్టం సహిస్తూ సత్కర్మ చేయటం తపస్సు. గీత ఏమంటుందంటే—

"భావసంశుద్ధి రిత్యేత త్తపో మానస ముచ్యతే".

భావసంశుద్ధి గొప్ప తపస్సు. సమస్తంలో భగవద్భావన కలిగి ఉండటంకూడ తపస్సే. ఈ విషయాల నర్థంచేసికొనని వారు దక్షునిలా ప్రవర్తించి భంగపడతాడు అని బోధ.

దక్షుడు జీవునికి ప్రతీక. జీవునికి అశుభ లక్షణాలతో పదహారు మార్గాలున్నాయి ఉన్నతినందడానికి!! మొదట ధర్మం నడపాలి. అందుకు మొదటి 13 మంది కుమార్తెల్ని ధర్మునకు పెండ్లి చేశాడు అన్నది. 14వ కుమార్తెను అగ్నిదేవునకిచ్చాడు. అద్యంతాలు లేని అగ్నియునకు స్వాహాదేవినిచ్చాడంటే పరమాత్మ నిజరూపాన్ని ఇచ్చాడని బోధ. స్వధను

పితృదేవతకు ఇచ్చాడంటే—లింగ శరీరాన్ని
వించేందుకు వీలుగా ఇచ్చాడని అర్థం.
జన్మరాహిత్యమని అర్థం. పరమాత్మనుగూర్చి
అభవునకిచ్చాడని అర్థం. ఇంతచేసినా అహంకారం
చ్యుతుడు కావటం కద్దు. అందుకే దక్షునకు
ఉండే మేకతల పెట్టింది. అహంకారం కలిగిన
పడాలనటం!

46. అధర్మ జృంభణం

బ్రహ్మకు సనకాదులు నారదుడు
పుత్రులయినా వారివల్ల ఏలాంటి వంశ వృద్ధి
కలుగలేదు. వారు గృహస్థులు కారు.
కావటం వల్ల కూడ ప్రజావృద్ధి వారివల్ల కాలేదు.

మిథునక్రియ కారణంగా సృష్టి ఆరంభమయింది
ఆడ మగ అనే విచక్షణం ఆకర్షణం వృత్తి
రుని కొలకు సృష్టి చేయాలనే ఆశయం
వచ్చింది. కాముక సుఖం ధ్యేయమై ప్రజాసృష్టి
దైంది. అంటే స్వార్థం విజృంభించి పరార్థం
వచ్చింది. పాపం అనేది ప్రవర్తమానమయింది
ప్రవేశించింది. ఈ స్థితిని సూచిస్తూ వ్యాసుడు
చెప్పి వారు వుట్టారు అనటం భాగవతంలో
అధర్ముడనేవాడు పుట్టాడు అంటాడు. అతనికి —

అధర్ముడికీ అబద్ధమనే ఆడుదానికీ దంభుడనే
మాయ అనే అంగనా పుట్టారంటాడు.

శారు. నిర్బృతి వారిని తన సంతానంగా పెంచుకొన్నాడు. వారిద్దరికీ, లోభుడనే వాడున్నూ నికృతి అనేసతిన్నీ కలి గారు. వీరిద్దరూ మళ్ళీ మిథునమై క్రోధుడూ హింస అనే బాలుడూబాలికలను కన్నారు. వీరిద్దరూ తిరిగి మిథునమై కలి-దురుక్తి అనే వార్లను పుట్టించారు. ఈ కలి-దురుక్తులు మిథునమై భయ-మృత్యువులను కన్నారు. వీరిద్దరివలన యాతన నిరయములు పుట్టినయి. ఇవన్నీ శాఖలై నెగడినయి. అన్నీ అధర్మ శాఖలుగా పరిగణించారు పెద్దలు.

ఈ అధర్మ శాఖావ్యాప్తిని గూర్చిన ఈ కథనం విన్న వారికి పుణ్యం వచ్చినా రాకున్నా అతడు నిష్పాపి అవుతాడన్నారు. దీనిలో ఏదో అంతరార్థమున్నది. దానిని పట్టుకొన్న వాడు పుణ్యాత్ముడనీ లేదా నిష్పాపి అని బోధ!

అధర్మాన్నీ దాని సంతతి అయిన దంభ, లోభ, క్రోధాలను దూరంగా ఉంచాలి. కఠిన వాక్కులు పలికి దురుక్తులు చెప్పరాదు. ఒకరి కెవరికో దుర్మార్గం కలగాలను కొన్న క్షణాన అతడికి కూడ నీవల్ల దుర్మార్గం చేయాలని తోచటం అవుతుంది. కలి ఉత్పత్తి అయేది అప్పుడే.

ఈ చతుర్థ స్కంధంలో ఇంతవరకూ ధర్మం గూర్చి చెప్పారు. అధర్మం వేఱని సూచించారు. ధర్మం పురుషార్థాం నాల్గింట్లో మొదటిది. ఇప్పుడు అర్థవిషయం చెప్పబోతారు. ధ్రువచరిత్ర ఆ రెండవ పురుషార్థానికి చెందింది.

47. ధ్రువోపాఖ్యానం

స్వాయంభువ శతరూపలు బ్రహ్మ శరీరం ద్వైధావిడి పోయినపుడుతయించినవారు. వీరిద్దరకూ ప్రియవ్రతుడనీ ఉత్తానపాదుడనీ ఇద్దరు కుమారులున్నారు. ఉత్తానపాదునకు ఇద్దరు భార్యలు. సునీతి అనీ సురుచి అనీని. సునీతి కుమారుడు ధ్రువుడు. సురుచియందు ఉత్తానపాదునకు ప్రేమ పెరుగటం చేత సునీతినీ ధ్రువునీ నిరాదరించి అతడు సురుచితో ఉంటూ రాజ్యం చేస్తున్నాడు. సురుచికి ఉత్తముడనే కొడుకు పుట్టాడు. ఉట్ + తముడు అనగా భగవంతుని విషయమై తమస్సులో నుంతేవాదని అర్థం ఇక్కడ చెప్తారు.

ఒకసారి ఉత్తానపాదుడు ఉత్తముని దగ్గరకు తీసి సంతోష పెట్టుతూ సంతోషపడుతున్న సమయంలో ధ్రువుడు వచ్చి తను కూడ ఉత్తమునితో పాటు ఉత్తానపాదుని అంకంపై నెక్కి కూర్చుండటానికి యత్నించాడు. సురుచి అది చూసి వచ్చి ధ్రువుణ్ణి ఇవతలకు లాగి త్రోసివేసి,—"నీ వెవడురా ఆయన తొడనెక్కడానికి? అంతటి అదృష్టమే నీకున్నట్లయితే నాకడుపునే పుట్టి ఉండేవాడివి. ఇంత నికృష్టజన్మ నెత్తిన నీకు ఆ ప్రాప్తంలేదు పో పో" అన్నది. జీవుడు రుచిని- (కోరిక-ను) అనుసరించినపుడు ఫలితం భగవంతుని పట్ల తమను కలిగియుండటమే అవుతుంది. నీతి దూరుడవుతాడు. ధ్రువత్వం కావాలని ఆదరింపలేడు ఈ కథలో బోధ ఇదీ.

ఆమె పసివాడి "కింకర్త వ్యతాస్థితి"ని చూస్తున్న. దిక్కుముఖంతో నున్నవాణ్ణి చూచింది. అప్పుడు తానే ఆ పిన్న

వాడికి నిరసనపూర్వకమైన దోవచెప్తోంది. "తరువాతి జన్మలో నైనా నా కడుపున పుట్టించుమని ఆ దేవుని గూర్చి తపన్సు చెయ్యిపోయి" అంటుంది. నిజానికి దేవునే ప్రసన్నుని చేసి కొన్న తరువాత ఈమె కడుపునే ఎందుకు పుట్టాలి?"

మానధనుడైన ఆ రాజపుత్రుడికి కలిగిన రోషం శరీరాన్ని దహించివేస్తోంది. వెంటనే తన తల్లిదగ్గరకు రోదిస్తూ వెళ్తాడు. ఆమె అతడ్ని బుజ్జగించి ఎవరి ద్వారానో జరిగిన కథంతా విన్నది. ఆమె హృదయం కూడ బరువెక్కడమే గాని ఏం చేస్తుంది? చివరకు అంటుంది ఏడ్పును హృదయంలో కుక్కకుంటూ, కన్నీళ్ళతో. "రుచి చెప్పినదానికంటె నిజానికి ప్రత్యుపాయం లేదునాయనా! నిత్యసుఖాన్ని కోరటమే కర్తవ్యం పూర్వజన్మ కర్మల వల్ల పుణ్యపాపాలు వచ్చి ఉంటయి. వాటిని అనుభవంచేసి తరించవలసిందే. ధర్మ పూర్వకమైన కోరికలున్నపుడు అవి పరిపూర్తి అయే విధంగా తన పుణ్యపాపాలకు గల ఫలం కలగాలి. అందుకు హరిచరణ ధ్యానమే గతినాయనా!" అంటుంది.

"బ్రహ్మ ఆ పరమేశ్వరుని ఇచ్ఛప్రకారమే చేశాడు. నీ తాతయైన స్వాయంభువుడు సముచితమైన యజ్ఞాలను చేసి ఆ పరమేశ్వరుని యజించి సత్ఫలితాలను, దివ్యసుఖాలనూ మోక్షసుఖాన్నీ కూడ పొందాడు. లక్ష్మీదేవి కూడ ఆ పరమాత్మనే ఆశ్రయించి ఉంటుందికదా! అన్నది. ఆమె నిజంగా ఆ కుమారుడు వెళ్ళి పరమాత్ముని గూర్చి తపను చేయాలనే అన్నది! ఆ పసివాడు వెళ్తుంటే ఇక వద్దనలేదు. అతడు మధువనానికి బయలుదేరి వెళ్ళాడు.

"నాయనా నీవు ఎప్పుడూ ఒంటరివి అనుకొనకు ఎల్లప్పుడూ భగవంతుడే నీకు తోడై ఉంటాడు. అంతేగాక నీకు నా ఆశీర్వచనముంది కదా!" అంటూ కన్నీ తుడుచుకొన్నది.

ధ్రువుడు దృఢ మనస్సుతో మహారోషమనే శక్తి సహాయంతో అడవికి వెళ్తున్నాడు. ఈ సంగతి తెలుసికొన్న నారదునకు ఆసక్తి కలిగి ఈ పసివాణ్ణి ఉద్ధరించడానికిగాను వానికెదురుగా వచ్చాడు.

నారదుడంతటి వాడు ఎదురువచ్చి పలకరించడం ధ్రువునకు శుభమైంది. కేవలం రోషంతో కూడినవాడై తపసుచేసినట్లయితే ధ్రువుడెంతకాలం పాటు శ్రమపడవలసివచ్చేదో, నారదుడు ధ్రువుని మేధస్సులో జ్ఞాన బీజాలు కొన్ని వేశాడు. అది ఆ పిల్లవాని అదృష్ట ఫలం. నారదుడు ఆతణ్ని అడిగాడు "నాయనా! పసివాడివి నీవీ అరణ్యంలో కెందుకెళ్తున్నావు? నీ రాజ సౌధాన్ని వదలివేసి" మాతృ వాక్పారుష్యంచేత క్షతుడవై భగవధ్ధ్యానం చేదామనుకొంటున్నావా? ఆ క్షతిని బాపుకోడానికి అరణ్యాలకే వెళ్ళనక్కర్లేదయ్యా! పసివానికి కదా అంతేకాదు. నిజానికి ఎవరికయినా మానావమానాలనేవి లేవు. ఐతే నీకు తగినంత వివేకం కలిగినట్లయితే. ఒక విషయం తెలిసి అర్థం చేసుకోగలవు- విను :

"మనుషులకెప్పుడూ తమ కర్మ ఫలానుభవం అనుభవించటం తప్పదు. ఆ ఫలం ఒకప్పుడు సుఖంగా ఇంకొకప్పుడు దుఃఖంగా వచ్చి అనుభవింపజేసిపోతూ ఉంటుంది. ఎప్పుడేది కలుగుతుందనేది దైవమొక్కడికే తెలిసే విషయం. అలా

సుఖదుఃఖాలు వస్తూ పోతూ ఉండేవేననే వైరాగ్యాన్ని కలిగి వర్తించినట్లయితే, దుఃఖాలు మనుష్యుల్ని అంతగా బాధింపవు. నీవు భగవంతుని ప్రసన్నుణ్ణి చేసికొని సత్ఫలితాలు వెంటనే పొందాలనుకొన్నట్లున్నావు. కాని, భగవంతుడ్ని ప్రసన్నుడుగా చేసికొనకలిగేవారు నిస్సంగులు! నీవు చేసే ప్రయత్నం ఫలించేదెలాగ? నిశ్శ్రేయసమైన కామం కలిగి నీవు దేవుని ధ్యానించాలనుకొనేటట్లయితేనే మంచి అవకాశం కలుగుతుంది. భగవంతుడిస్తున్న సుఖాన్నీ దుఃఖాన్నీ కూడ రెంటినీ భగవంతుడిచ్చినవేనని తెలిసి సంతుష్టి పొందుతుంటే ఈ ప్రపంచంలో హాయిగా మనవచ్చు. అన్నాడు నారదుడు.

ధ్రువుడు మాత్రం నిశ్చలుడై "మునీశ్వరా! సురుచి వాక్బాణాలచే క్షతమైపోయిన ఈ హృదయంతో నీవు చెప్పిన శాంతిని పొందలేను. "నేను త్రిభువనోత్కృష్టమైన, అనన్యాధిష్ఠితమైన పదాన్ని పొందాలి" అందుకు సాధుమార్గమేదో తెలుపండి అన్నాడు.

నారదుడు ఆలోచించాడు– "ఓహో! త్రిభువనోత్కృష్టమైన పదము మోక్షంగాక ఇంకేమిటి? ఆ పరమాత్మే అందుకు ...ను ఇతడ్ని ఇలా ప్రేరింపించాడుగాక" అని. నారదుడు ...వుని మెచ్చుకొని,– "నీ ప్రయత్నం మానవద్దు నాయనా! ...ర్విధ పురుషార్థాల్లో ఏ పురుషార్థం పొందాలన్నా ఆ పరమే...రుని ఆరాధించడమే ప్రత్యుపాయం! అందుచేత నీవు ...యమునా తటాన ఉన్న మధువనానికి వెళ్ళి అక్కడ నిష్ఠతో నియమ పూర్ణుడవై నారాయణుని ధ్యానించు". ప్రశాంతమైన దృష్టులను, చక్కని ముఖాన్ని సుందరమైన కపోలాల్ని, నీల

వర్ణమునూ కలిగి ఎఱ్ఱని పెదవులపై చిరునవ్వొలి కలిగిన ఆ కరుణా సముద్రుని ధ్యానించు:

లలిత శ్రీవత్స లక్షణలక్షితుండు
సర్వలోక శరణ్యుండు సర్వసాక్షి
పురుషలక్షణ యుక్తుండు బుణ్యశాలి
యసిత మేఘనిభశ్యాము డవ్యయుండు 249

అయినవానిని ధ్యానించు.

కిరీటినం-కుండలినం-కేయూర వలయాన్వితమ్
కౌస్తుభా భరణగ్రీవం-పీత కౌశేయ వాససమ్
అధ్యా 8 శ్లో 50

స్మయమాన మభిధ్యాయే త్సాను రాగావలోకనం
నియతేనైక భూ తేన మనసా వరదర్షభమ్ శ్లో 53
ఏవం భగవతో రూపం సుభద్రం ధ్యాయతో మనః—
అన్నాడు.

"నాయనా! నేను నీ నోటికి పనిగా ఒక మంత్రం చెప్తా విను. ఆ మంత్రం [illegible] చెప్పి [illegible] భగవంతుణ్ణి పూజిస్తూ [illegible] పవిత్రమైన [illegible] జనులు [illegible]. అనేక దూర్వాలతో, కేసరాలతో, తులసీదళాలతో, వస్త్రాలతో అర్చించ-వాలి. మట్టితో లేదా, కొయ్యతో చేసిన విగ్రహ రూపంలో శుచియైన చోట, లేదా నీటిలో ఉండి- ధ్యానించు. భగవంతుడు ఫలాని వస్తు చేశాడని చెప్పే గాథలలోని విషయాల్ని యోచిస్తూ ధ్యానం చేయి.

ఆ మంత్రం "ఓం నమో భగవతే వాసుదేవాయ". అని బోధించి నారదుడు వెళ్ళిపోయినాడు.

ధ్రువుడికి అప్పటికిక ఏలాంటి ద్వేషం ఎవరిమీద లేదు. కేవలం విష్ణుభక్తి ఒకటే ఉంది. ఆతురతమాత్రముంది. ఆర్తితో నడిచాడు.

ధ్రువుడు మధువనం చేరాడు. యమునలో స్నాతుడై, నియతుడై చిత్తాన్ని నిరోధించి సర్వేశ్వరుడి జపం చేస్తూ ధ్యానం చేస్తున్నాడు. కొన్నాళ్ళు ఉపవాసాలు చేసి కొన్నాళ్ళు నీరు కూడ వర్జించి ఇంకా కొన్నాళ్ళు గాలి పీల్చటం కూడ మానేసి ఒంటి కాలిపై నిల్చి తపను చేస్తూ హరిచరణార విందాలపైనే ధ్యానముంచాడు.

ఐదుమాసాలు అయిపోయింది. భూమిదేవత ఈ పిల్లవాని కాలు ఆ బొటన వ్రేలి ఆధారంగా ఉన్నదని, ఆ చోట తానే వంగింది. ఈ కారణాన భూమిని మోస్తున్న ఏనుగు ఒరిగి తమాయించుకొన్నది. సముద్రం ఎగసి చూసి కల్లోలమందు తోంది. జగాలు మూడూ చంచలాలయినయి. వెంటనే దేవతలు నారాయణమూర్తిని ధ్యానించి ఈ విపత్తునుండి తమ్ము రక్షింపుమన్నారు. నారాయణమూర్తి సర్దిచెప్పి వారిని పంపి, గరుడ గమనుడై ధ్రువుని వద్దకు చేరాడు. ధ్రువునెదుట నిలచాడు.

ధ్రువుడు ఆ దివ్యమంగళ విగ్రహుడైన విష్ణువును కండ్లతో త్రాగుతున్న విధంగా ఆయన్ను ఆలింగనము చేసిన విధంగా తాను నమస్కృతులను చేశాడు. మనసా, కాయా చేయ

వలసిందయినా నోట మాటలురాని స్థితి కలిగింది. అందువల్ల విష్ణువు తన శంఖాన్ని ధ్రువుని తలపై ఉంచాడు. వెంటనే ధ్రువునికి స్తుతిచేయడము తెలిసిందై ఇలా అన్నాడు: (అతడు చేసిన స్తుతి 8వ అధ్యాయంలో 6 నుంచీ 17 శ్లోకాల్లో ఉంది).

త్వం నిత్య ముక్త పరిశుద్ధ విముక్త ఆత్మా
కూటస్థ ఆది పురుషో భగవాం స్త్ర్యధీశః
యద్బుద్ధ్యవస్థితి మఖండితయా స్వదృష్ట్యా
ద్రష్టా స్థితావధి మఖో వ్యతిరిక్త ఆస్తే —15 శ్లో 8 అధ్యా

యస్మి న్విరుద్ధ గతయోఽ ప్యనిశం పతంతి
భిత్యాదయో వివిధ శక్తయ ఆనుపూర్వ్యాత్
తద్బ్రహ్మ విశ్వభవమేక మనంత మాద్య
మానంద మాత్ర మవికార మహం ప్రపద్యే
—16 శ్లో 8 అధ్యా

సత్యాశిషో భగవతం స్తవ పాదపద్మ
మాశీ స్తథాను భజతః పురుషార్థమూర్తేః
అప్యేవ మార్యభగవా న్పరిపాతి దీనా
న్వాశ్రేవ వత్సక మనుగ్రహ కాతరోఽ స్మాన్
—17 శ్లో 8 అధ్యా

(నీవు నిత్యుడవు. ముక్తుడవు.... ధర్మార్థకామాలను కోరే వారినైనా నీవు పరిరక్షించినవాడవై గోవు వత్సాన్ని ఎలా కాపాడుకొంటుంటాడో అలా పాలించి మోక్షాన్నిస్తావుగాక అవిద్యాదులన్నీ ఏ భగవంతునిలో ఏకమవుతాయో ఆ అనంతుని ప్రార్థిస్తాను. సకాముల్ని కూడ పరిరక్షిస్తావు) అని ప్రార్థించాడు ధ్రువుడు.

భగవంతుడు ప్రసన్నుడై ధ్రువుడికి ఉత్తర ధ్రువపదాన్నిచ్చాడు. నీ చుట్టూ సప్తమహాఋషులు నక్షత్రాలు తిరుగుతూ ఉంటవన్నాడు. ఇక్కడ ఇహలోకంలో 26 వేల యేండ్లు రాజ్యమేలి ప్రఖ్యాతినొందవలసిందనీ ఆ తరువాత అంత్య కాలంలో తనను ధ్యానించినవాడై మోక్షాన్ని పొందగలడని దీవించి తిరోహితుడైనాడు.

ఇరవయి ఆరువేల సంవత్సరాలీ ప్రపంచంలో ఉండాలని విన్నవాడై ధ్రువుడు కించపడ్డాడు. "అయ్యో ఆరునెలలు తపసు చేసి పరమాత్మను దర్శించి కూడ మోక్షాన్ని ఒక్కదాన్నే కోరకపోయినానే" అనుకొన్నాడు.

ఉత్తానపాదుడికి ఆరునెలల క్రిందటే నారదుడు వచ్చి వాని కుమారుడు అత్యుత్తమస్థానం పొందటం నిశ్చయమనీ పరమాత్మనే ధ్యానించి ప్రసన్నుని చేసికోగలుగుతాడనీ తిరిగి తండ్రి వద్దకు రాగలడనీ చెప్పాడు. అప్పటి నుంచీ రాజూ, పరిపాలితులూ కూడ ధ్రువుని ఆగమనం నిరీక్షిస్తున్నారు. ఏనుగులతో రథాలతో ఆయన కెదురువచ్చారంతా.

ధ్రువుడు ఆహూతుడై సర్వులనూ దయతో వీక్షించి తండ్రికి నమస్కరించి తల్లులకు నమస్కరించి ఉత్తముని సగౌరవంగా ఆదరించి పురప్రవేశం చేస్తాడు. పురస్త్రీలు లాజలూ, దధీ మొదలైన మంగళకర పదార్థాలను జల్లారు. నవయవ్వనుడయినమీదట ధ్రువునకు రాజ్యపట్టాభిషేకం చేసి ఉత్తానపాదుడు వనానికి వెళ్ళిపోతాడు. ధ్రువుడు శింశుమారుడనే ప్రజాపతి కూతురును భ్రమిని పెండ్లాడాడు. ఇద్దరు కుమా

రుల్ని కంటాడు-కల్పుడు, వత్సరుడు అనేవి వాటి పేర్లు. ఇల అనే భార్యకు ఉత్కలుడనే కుమారుని పొందుతాడు.

కొన్నాళ్ళకు ఉత్తముడు వేటకు వెళ్ళి అక్కడొక యక్షుని వల్ల చచ్చిపోతాడు. అతడ్ని వెతుకుతూ సురుచి వెళ్ళి అడవిలో దావాగ్నిలో భస్మమైపోయింది. ఈ దుఃఖాలకు కారణం యక్షులని నిశ్చయించి, ధ్రువుడు కుబేరునిపైకి యుద్ధానికి వెళ్తాడు. మాయా యుద్ధం చేసి యక్షులు ధ్రువుని బాధిస్తున్న సమయంలో మునిసంఘాలు దర్శనమిచ్చినవై ధ్రువునకు నారాయణాస్త్రం చేత ఆ యక్షులను జయించవలసిందని బోధ చేస్తారు. ధ్రువుడు వెంటనే నారాయణాస్త్రం వేస్తాడు. యక్షు లెంతోమంది నశిస్తారు.

ఆ సమయాన స్వాయంభువుడు వానికి ప్రత్యక్షమై నాయనా, ఒక్క నీ భ్రాతుడు చనిపోయినాడన్న కారణాన ఇంతమందిని నశింపజేయటం మన వంశానికి తగనిది! అదీ గాక భూతహింస చేయడమనేది సాధువులకు తగనిది! నీవు సాధువువు. మహాత్ములందు తితిక్ష, సములందు మైత్రి, హీనులందు కృప ఉండాలి. సమస్త జంతువులందూ సమత్వం కలిగి ఉండాలి. అప్పుడు భగవంతుడు ప్రసన్నుడౌతాడు! —భగవంతుడు ప్రసన్నుడయితే లింగ శరీర భంగమై బ్రహ్మా నందం కలుగుతుంది. సర్వేశ్వరుడు మాయా గుణాలతో పంచభూతాల్ని సృష్టిస్తూనే మిథునాలచే ప్రజాసృష్టి చేయిస్తు న్నాడు. నిలుపుతున్నాడు. తల్లయం చేస్తున్నాడు. మృత్యు రూపం కూడ అతడే. అలాటప్పుడు ఈ కుబేరానుచరులు నీ సోదరుడ్ని హతం చేశారంటం ఎలాటి వివేకం? వీళ్ళంతా

ఆ సర్వేశ్వరుడనే మహాప్రవాహంలో అవశులై వెళ్ళిపోయే వారే. ఆ సర్వేశ్వరుని శరణు పొందటం మన ధర్మం.

నీవు 'సోహం మమేతి' అనే అవిద్యను త్రెంచివేయ వలసింది. సర్వ శుభాలకూ హానిరైన 'రోషం' వదలి వేయా ల్సింది. కుబేరుని ప్రసన్నుని చేసికొని మిత్రుడవు కావల సింది' అని చెప్పి అంతర్హితుడైనాడు మనువు.

వెంటనే ధ్రువుడు యుద్ధం ఆపుచేశాడు. తెల్లజండా ఎత్తించాడు. అప్పుడు కుబేరుడు వచ్చి నిలబడతాడు. ధ్రువుడు కృతాంజలియైనాడు. కుబేరుడు ధ్రువుని ఆదరించి, మనువు వచ్చి నీకు సదోపదేశం చేసినందుకు నాపట్ల విరోధభావం వదలి వేశావు. ధన్యవాదాలు. యక్షుడెలా నీ సోదరుడ్ని చంపిన వాడు కాడో అలాగే నీవున్నూ యీ చచ్చినవారినందర్నీ చంపినవాడవు కావు. అన్నాడు. "నాయనా! నీవు నేనూ అనే ఈ అజ్ఞానం స్వప్నం వంటిది. దానిని వదలి భగవంతుని సేవించటం కర్తవ్యం. నీకు నేను వరమిస్తాను కోరుకోవల సింది" అంటాడు. అందుకు ధ్రువుడు "హరిస్మరణము అచ లితమై నాయందుండేటట్లు వరమీయ"మంటాడు. ఆ వరాన్ని పొందుతాడు.

అప్పటి నుంచి ప్రవాహవిధంగా ధ్రువుడు భక్తి చేస్తు న్నాడు. కొంత కాలానికి పుత్రుడికి రాజ్యమప్పగించి వనా లకు వెళ్ళి విగతక్లేశుడై ముక్తలింగుడై తన్ను దాను మరచి ఉంటాడు. ఇంతలో దేవ విమానాన్ని విష్ణు కింకరులు తెచ్చి ఆయనను ఎక్కించుకొంటారు. ధ్రువుని తల్లి ముందే మరొక విమానంలో పైకి వెళ్ళటం చూచి సంతృప్తుడై ధ్రువపదం

చేరుతాడు. ఈయుపాఖ్యానం విన్నవారికి భగవద్భక్తి శీలాలు కలుగుతవి. కోరికలు తీరుతవి అన్నాడు మైత్రేయుడు విదురునితో.

వ్యాస మహర్షి ఈకథలో ఉత్తాన పాదుడనే సాధకుడు ముందు సునీతిఅనే బుద్ధితో సాధనచేస్తూ ఇంద్రియ రుచులవల్ల ఆకర్షింపబడినట్లు సురుచిని మరుగటం కద్దు అనీ అప్పుడు ధ్రువుడనే నిశ్చయబుద్ధిని చులకనచేసి తమోగుణాన్నే ఆదరించటం జరుగ గలదనీబోధచేయ జూశాడు.

ధ్రువుడనే నిశ్చయబుద్ధికి సునీతా (సద్బుద్ధి) నారదుడనేగురువూ పరిరక్షకులనీ భగవంతుని చేరేదోవల తెలుగచెప్ప గలరనీ చెప్పాడు. ధ్రువుడికి మొదట ఆర్థైశ్వర్యాలు కావాలని ఉన్నా పరమాత్మను చూసేటప్పటికి ఏ కోరికగాని అడుగలేదు. ఐనా పరమాత్మ ఐశ్వర్యాలను 26 వేల ఏండ్లు అనుభవించుమన్నాడు. 26 అనేది దేహంలోని 24 తత్వాలు, జీవుడూ పరమాత్మ అనేవి. ఆ తరువాత ధ్రువపదం- ముక్తి కూడ ఇచ్చాడు అనేది తెలియాలి.

అర్థం కావాలన్నా భగవంతుని ప్రార్థించి తపస్సు చేసి పొందవలసిందే ననేది ఈ ఆఖ్యానంలో ముఖ్య విషయం. భగవచ్చింతనం చేసేటప్పుడు ఎవ్వరిమీద ద్వేషం ఉంచుకోరాద నేది కూడ ముఖ్యవిషయమే. ధ్యానమనేది మానసికం.

మానసిక సేవకు బ్రాహ్మ ముహూర్తం ఉత్తమమైన కాలం. నిద్రలేచి గంగాతీరంలో కూర్చున్నట్లు ధ్యానించాలి. మనసా గంగాస్నానం చేయాలి. గంగాజలాన్ని పవిత్రమైన

పాత్రతో తెచ్చి భగవంతుని నిద్రలేపి ఆచమింపజేయాలి. అర్పించాలి. హారతి నిచ్చి ఆ జలాన్నే నైవేద్యమివ్వాలి. బాల కృష్ణుడు నీ ధ్యానంలో ఉన్నట్లయితే అలంకరణలు చేసి వెన్న నివ్వాలి.

శివునకు జలంతో స్నానం ఇవ్వాలి. విష్ణువునకు అలం కరణం చేయాలి. అలంకరించినప్పుడు నీ మనసు కూడ సుందరమవుతుంది. భగవంతుని దర్శిస్తూ సేవించు. నారాయణ మూర్తి చతుర్భుజాలు గలవాడు. నీ మనసీ సమయంలో ఆయనున్నంచి తొలగరాదు. ఇది ధ్రువోపాఖ్యానంలో స్పష్టంగా చెప్పిన సంగతులు.

48. పృథు చక్రవర్తి

ధ్రువుని రెండవ కుమారుడైన వత్సరుని వంశంలోని వాడు అంగుడు. ఇతనికి కుమారులు లేరు. అతడు యజ్ఞం చేస్తుంటే దేవతలు తమ తమ హవిస్సు లందుకోడానికి ఆహ్వా నితులై కూడ రాలేదు. అందుకు కారణం ఆ రాజుకు పుత్రులు లేకపోవడమన్నారు.

ఆకారణంచేత అంగుడు పుత్రకామేష్టి యజ్ఞం ముందు చేస్తాడు. యజ్ఞపురుషుడు ప్రత్యక్షమై పాయస ప్రసాద మిచ్చాడు. అంగుడి భార్య మృత్యువు కుమార్తెయైన సునీథ. ఈమెకు ఆ ప్రసాద ఫలంగా అంగుని వల్ల వేనుడనే కుమారుడు కలిగాడు.

వేనుడు కఠినుడు. చిన్నప్పటినుండీ పసివాళ్లను పశు వుల్ని కసాయివాడు చంపుతున్నట్లు చంపేవాడు. అంగు డెంతో బాధపడిపోయి సన్న్యసించి అరణ్యాల్లోకి వెళ్ళిపోయినాడు.

భృగ్వాది వేత్తలకు వేనుణ్ణి రాజుగా చేయడం ఇష్టం లేకపోయినా అతడు "యజ్ఞ పరిరక్షకుడుగా ఉంటాననీ, భగవంతుణ్ణి సర్వరక్షకుడుగా నమ్మి సాధు రక్షణ చేస్తాన"నీ మాట యిస్తే రాజుగా చేస్తామన్నారు. వేనుడు 'ఛీ' నేను భగవంతుడ్నే అయి ఉండగా ఇంకొకడ్నెవర్నో మీరు భజించటం ఒప్పుకోనని దుర్భాషలు పలికాడు. భృగ్వాదులు అతడ్ని నిర్జించి అంతం చేశారు.

మళ్ళీ రాజు లేకపోవడమే అయింది. అంగుని వంశంలో వాళ్లనే రాజుగా చేయాలనే ఒక కాంక్ష ప్రజలకున్నది. అందుకని వేనుని శరీరాన్ని మధిస్తారు. వాని ఊరువునుండీ ఒక నిషాదుడు పుట్టుతాడు. అతడ్ని తరిమివేస్తారు ప్రజలు. కుడి భుజంనుంచీ పృథువనే సలక్షణుడు ఉద్భవిస్తాడు; అప్పుడే లక్ష్మికూడ అర్చిగా పృథువుతో పాటు పుట్టుతుంది. పృథువు విష్ణ్వంశ కావడంవల్ల వీరిద్దరికీ పెళ్ళి చేస్తారు. పృథువు రాజవుతాడు. భృగ్వాదు లాశీర్వదిస్తారు. ఇంద్రుడనే జయిస్తాడంటారు. అలాగే అయన తన జీవిత కాలంలో ఇంద్రుని జయిస్తాడు— భూమిని గోవుగా చేసి ఓషధుల్ని పిండి భూమిని సస్యశ్యామలం ఐశ్వర్యయుతంగా చేశాడు సనకాదుల సహవాసంతో మోక్షానికి వెళ్ళాడని విదురునకు మైత్రేయుడు చెప్పాడు. విదురుడు ఆ కథల్ని కూడ చెప్పవలసిందంటాడు.

పృథువుకు రాజ్యాభిషేకమయింది. కాని, దేశంలో ఓషధులు పండక క్షామం కలిగింది. దానికి కారణం పృథువు ఆలోచించాడు: బ్రహ్మ సృష్టించిన ఓషధులన్నీ యీ భూమి కడుపులో దాచిపెట్టుకొంది. ఈ భూమిని శిక్షించా లను

కొన్నాడు. విల్లూ అంబులు తీసికొని గోరూపంగా చరిస్తున్న భూమిని నిర్జింప చూశాడు: అప్పుడు పారిపోతూ ఉన్న ఆ గోవు వెంటపడుతాడు. ఆ గోవు ఆగి ఆయనతో ఇలా అంటుంది. "ప్రభో! నీవు నారాయణాంశతో జన్మించావు. నాకు తెలుసు! ప్రజలందరకూ ఆధారభూతమైన భూమిని నేను. నన్ను ఎందుకు వధించాలని చూస్తున్నావు? యజ్ఞ భాగాన్ని నేను పొందుతూ ఓషధుల్ని విస్తరింప జేయటల్లేదనుకొంటున్నావు. నా విన్నపం వినాల్సింది, వేనుని కాలంలో యజ్ఞాలు నశించినయి. యజ్ఞాలు నా పరంగా జరుగుతాయనేగదా నేను ఓషధుల్ని బ్రహ్మనుంచి తీసికొన్నది! అవి లేక నేను కృశించిపోయాను. కృశించిన నాలో అవి జీర్ణించినయి. వాటిని మీరు తిరిగి పొందాలంటే పూవులో తేనె ఎంత సున్నితంగా పొందుతారో అలా మీరు పొందాలి. వ్యవసాయం అగ్నిహోత్రం అనే కర్మలు మీరు చేయాలి నాకు ఒక వత్సాన్ని ఇచ్చి పాలు పిదికినట్లుగా సర్వ ఓషధుల్నీ పొందవలసింది: విషమ స్థలాలతో నున్న నన్ను సమస్థలిగా చేయాలి— వర్షించిన నీరు ఎక్కడకో పోకుండా! అప్పుడే నీరు నిలువగలిగి ఓషధులవృద్ధి అవుతుంది:" అన్నది.

పృథువు మనువును దూడగా జేసి సర్వౌషధాలనూ ఆ ఆవు రూపంలో నున్న భూమి నుంచీ పిండాడు. ఋషులు బృహస్పతిని వత్సంగా చేసి ఛందోమయమైన శాస్త్రాలను పిదికారు. దేవతలు ఇంద్రుని వత్సంగా చేసి ఓజోబలవీర్యామృతాన్ని పొందారు. ఇలా దైత్యులు గంధర్వులు కింపురుషులు పితృదేవతలు విద్యాధరులు, సిద్ధులూ అందరూ తమ తమ సిద్ధుల్ని పొందారు. సర్వమూ రాజ్యంలో సమకూరింది.

భూమి నందుకే తల్లిగా మన్నించడం! అవును పవిత్రంగా ఆరాధించడమున్నూ!! ఊరికె పితుకుతామంటే- వట్టి గొడ్డులు పాలనిస్తాయా ? తల్లి భావనలేందే !!

పృథువు భూమిని సమతలం చేసి వ్యవసాయం చేయించాడు. ఎన్నో గ్రామాలు, పట్నాలు, దుర్గాలు, ఖేటుల్ని కల్పించి వాడ వాడలా సంపత్తును విజృంభింపజేశాడు.

49. పృథువు- అశ్వమేధం

వేనుడు యజ్ఞవ్యతిరేకి. అతడి భావాలే ప్రజల్లో కొందరిని గ్రసించినయి. అతడు పోయి పృథువు రాజైన మీదట మళ్ళీ యజ్ఞాలు విజృంభించినయి. పృథువు 99 యజ్ఞాలు పూర్తిచేసి 100 వ యజ్ఞాన్ని అరంభించాడు. ఈ యజ్ఞం పూర్తయితే పృథువుకు ఇంద్రపదవి లభించే అర్హత కలుగుతుంది. అది ఇంద్రుడికి నరిపడలేదు.

ఆ యజ్ఞంలో వదలిన హయాన్ని ఇంద్రుడు ఆకాశ మార్గాన పట్టుకుపోతున్నాడు. దాని రక్షణలో నున్న పృథుని కొడుకుకు దిక్కు తోచలేదు. అప్పుడు అత్రి అనే ఋషి ఇంద్రుణ్ణి చూపి అతడే హయచోరుడని చెప్పి నిర్జించుమంటాడు. అంతలోనే ఇంద్రుడు బౌద్ధ సన్న్యాసి వేషంలో వచ్చి యజ్ఞాలు హింసాత్మకమైయ్యుండటం చేత చేయరానివని బోధ చేయవస్తాడు. కాని, పృథువు పుత్రుడు బాణంతో వేస్తే దానితో- ఇంద్రుడు హయాన్ని వదలి పలాయనం చిత్తగిస్తాడు.

తిరిగి యజ్ఞస్థలిలో యజ్ఞస్తంభానికి కట్టిన హయాన్ని, ఇంద్రుడు చీకట్లు కల్పించి మాయచేసి, ఆకాశ మార్గాన తీసి కొని పోతూ ఉంటాడు. జితాశ్వుడనే ఆ పృథుకుమారుడు దిగంబరుడూ సన్న్యాసి వేషధారీ అయిన ఇంద్రుని నిర్జించి హయాన్ని తేవలిసి వస్తుంది. దీక్షలోనున్న పృథువుకు రక్తం వేడెక్కిపోతుంది- ఇంద్రుని పైగల కోపంతో. కాని, ఋత్వి జులు- నీవు దీక్ష వదలరాదు. ఈ అశ్వహింస కానట్టి ఏ హింసనూ నీవు చేసే అవకాశంలేదు. ఈ పాషండుల్ని చంపే యత్నమనేది కుదరనివని- ఇప్పుడు! అంటారు. తామే ఇంద్రుని మంత్రాలతో ఆహ్వానించి హోమాగ్నిలో ఆతడ్ని హుతం చేస్తామంటారు.

వెంటనే బ్రహ్మ ప్రత్యక్షమై- "ఇంద్రకృతమైన మాయ నెఱిగి ధర్మమార్గాన్ని పాలించాల్సిందే కాని మన నును యజ్ఞసందర్భంలో కలుషితం చేసి అజ్ఞానానికి దారి తీయ"ద్దన్నాడు, "నీవు ఏదైనా కోరికతో ఈ యజ్ఞం చేస్తుంటే దానిని మేము నీకీయగలం. ఈ యజ్ఞం మాత్రం ఇక పూర్తి అయేటట్లు ముగించండి" అన్నాడు.

పృథువు రోషం వదలి అందుకు అంగీకరించాడు. వెంటనే నారాయణమూర్తి గరుడారూఢుడై వచ్చి- ఇంద్రుని చూపి సత్పురుషుడివైన నీతో సఖ్యం చేయాలని ఈతడు వచ్చాడు ఆదరించు, అంటాడు. అవిద్యవల్ల కలిగిన ఈ దేహంపై అనుషక్తుడు కావద్దు. నీలో నున్న "నేను" గుణా లకు భిన్నుడు; నిష్కాముడు, శ్రద్ధావరుడు, ధర్మపరుడూ అయిన పృథువు మనసుకు ఈ సంగతి తెలుస్తుంది. నీవు

అర్థాలనూ కామాలనూ ఈ యజ్ఞాల వల్ల పొందినా, వాటి యందు ఆసక్తి వదలాలి!.... ఇంద్రునిపై రోషం వదిలేశావు గనుక నేను సంతోషించాను. నీవేదైనా వరం కావాలంటే కోరుకొనవలసింది"— అన్నాడు పరమాత్మ. పృథువు భక్తి పరుడై, నిష్కాముడై "నీ చరణార్చనంగాక ఇంకేదీ వద్దు. నీ చరణాల్ని అర్చించే అధికారం నీవు లక్ష్మి కిచ్చినట్లుగా నాకూ ఇవ్వాల్సింది" అన్నాడు. భగవంతుడు అనుగ్రహించి అదృశ్యుడైనాడు.

50. పృథువునకు సనకాదుల బోధ

పృథువు సభచేసి పాషండ మతాలకంటె సనాతన ధర్మం ఎంత గొప్పదో చెప్తున్నాడు: "యజ్ఞాలు సనాతన ధర్మ చిహ్నాలు. ఆ యజ్ఞాలు నేను చేస్తూండటం చేతనే నేనూ నా ప్రజలైన మీరూ కామితాలన్నింటినీ అనుభవించగలుగు తున్నాం. ఈ యజ్ఞాలు చేసేటప్పుడయితే కామితాలకోసం చేయరాదు. వాసుదేవార్పణ బుద్ధితో చేయాలి. అదే సనాతన ధర్మం. భగవంతు డున్నాడా? అని సందేహించటం అజ్ఞానం. మా తాత ధృవుడు మొదలైనవారు ఆ భగవంతుని చూచిన వారున్నారు. ఈ యజ్ఞంలో యజ్ఞ పురుషుడుగా భగ వంతుడుద్భవించలేదా?

భగవంతుడు సత్పురుషుల్లో ఉన్నాడు. వారు బ్రహ్మ పదార్థ తత్త్వవేత్తలు. భూసురులు! వారు బుద్ధియుతులై హవి స్సుల్ని వ్రేల్చినప్పుడు పరమేశ్వరుడు సంతృప్తి చెంది ప్రత్యక్షమవుతాడు. ఈ ప్రపంచమంతా పరమేశ్వర స్వరూ పమే ననేది సనాతన ధర్మం చెప్తోంది." అన్నాడు.

సభాసదులు సందేహ నివృత్తి నంది పృథు చక్రవర్తిని భూషించారు. ఆ సమయంలో సనకాదులు ఆకాశ మార్గాన అక్కడకు వచ్చి సత్కృతులందుకొంటారు. పృథువు వారిని "సంసారం నుంచి విడివడి క్షేమానికి పోగల మార్గం చెప్ప వలసిం"దని కోరుతాడు. అప్పుడు సనత్కుమారుడు బోధి స్తాడు :

"రాజా ! మోక్షమందడానికి అవసరమైన వేమిటంటే- 1) నారాయణ చరణ ధ్యానాసక్తి 2) ఇతరములందు వైరాగ్యం 3) (అంతర్దృష్టితో) ఆత్మ యందే రతి కలిగియుండటం 4) ఇతరములయందనుభవం లేకుండటం !! శ్రద్ధ, శమాది ప్రధాన వృత్తి, కామరహితమైన నియమాలు, కామ సంకల్ప వర్జితమైన క్రియనే చేయడం, భగవద్గుణ కీర్తనం, భక్తి, అనాత్మతో సంగం లేకుండటం- ఇవన్నీ సంతరించాలి.

సుషుప్తిలో ద్రష్టకూ దృశ్యాలకూ ఎలా సంబంధమనే అహంకారం ఉండదో ఆ స్థితిని జాగ్రతలో సంతరించాలి. ఇంద్రియార్థ విషయాలు అంతరంగంలో లేనప్పుడే అది సంభవం. కేవలం శరీరాన్ని ప్రధానం చేసి స్వార్థనాశం చేశానంటే చాలదు. ఆత్మనే ఉపాధి చేసి స్వార్థ నాశం చేయాలి. "ఆత్మావహ్నవము" అని ఆ సాధనకు పేరు. మోక్షమే నాల్గు పురుషార్థాల్లో శిష్టార్థమని యెరగాలి ! ఈశ్వ రుణ్ణి తలవడమే అందుకు ప్రత్యుపాయం ! మోక్షానికి అదే ప్రత్యుపాయం మనుష్యులకు" అని సనకాదులు చెప్పి సత్కృతులంది వెళ్ళిపోయినారు.

ఇంతవరకూ కామితాలను సర్వాన్నీ గడిస్తూ వచ్చిన పృథువు ఇకమీదట అవాప్త కాముడయినాడు. కర్మలను

బ్రహ్మార్పణంగా చేయనారంభించాడు. ఆ కర్మల్ని ప్రకృతే చేస్తోందనీ తాను సాక్షి మాత్రమనీ నమ్మేడు.

తరువాత కొన్నాళ్ళకు సతీ సమేతంగా అడవులకు వెళ్ళి నారాయణుని భజించి అనన్యభక్తివల్ల గ్రంథిని ఛేదించి నిస్సందేహుడై బ్రహ్మభూతుడై శరీరం వదిలాడు. భార్య ఆయన ననుసరించింది.

51. రుద్రగీతలు

పృథ కుమారుడైన విజితాశ్వుడు రాజ్యం తమ్ములకు పంచి తాను యజ్ఞంలో నిమగ్నుడై అద్భుతమైన యోగ సమాధిని పొందాడు. అతడి ముగ్గురు పుత్రులు అగ్నులుగా నైనారు. హవిర్ధానుడనే మరొక కుమారునికి అర్గురు పుత్రులు. వారిలో బర్హిష్మదుడు తూర్పు దిశకు వంగి పెరిగిన దర్భ లతో యజ్ఞ సహస్రాలు చేసి ప్రాచీన బర్హి అనే పేరుతో పిలువబడుతున్నాడు.

ప్రాచీన బర్హి తాను యజ్ఞాలు చేస్తూ తన పదిమంది కుమారుల్ని వెళ్ళి తపసుచేసి ప్రజాసర్గ చేయాల్సిందని ఆదే శించాడు. వారు తపసుకు వెళ్ళి రుద్రుని అనుగ్రహంతో భగవంతుని గూర్చి తపసుచేసి ప్రత్యక్షం చేసికొంటారు. వారు తిరిగివచ్చేలోగానే నారదుడు ప్రాచీన బర్హికి జ్ఞాన యోగం తెలియ జేస్తాడు.

ప్రాచీన బర్హి కుమారులకు ప్రచేతసులని పేరు. వీరు ప్రశాంత మనస్కులై తపసుకు వెళ్తుంటే ఒక చల్లని చక్కని సరస్సునుండి రుద్రుడు వచ్చి వీరిని ఆశీర్వదించి పరమేశ్వ

రుణ్ణి ఎలా ధ్యానం చేయాలో బోధచేస్తాడు. అవే రుద్ర గీత అని పేరు పొందినయి. ఆయన ఇలా చెప్పాడు.

"నాయనాలారా! ఈ శరీరం క్షేత్రం. ఇదంతా ప్రకృతి. దీనికంటె ఇందులో ఉన్న జీవుడు (క్షేత్రజ్ఞుడు) వేరయినవాడు. ఆతడే ఒకప్పుడు పరమాత్మ! జీవుని స్వరూపంలో ఇప్పుడు పరిమితుడై ఉన్నవాడు. యజ్ఞాలు చేసి చిత్తశుద్ధిని పొంది జీవుడు ముందుగా బ్రహ్మపదం చేరుతాడు. అక్కడ ఇంకా పుణ్యం చేసికొన్నవాడై నన్నూ దేవగణాలనూ చేరుతాడు. అప్పుడు మేమంతా హరిపదాన్ని ధ్యానం ద్వారా పొందుతాము. హరి పాదాలను ధ్యానించడమే ప్రధానం. ఆలా చేస్తేనే భాగవత తత్వాన్ని పొందిన వారవుతారు. శ్రీహరి స్తోత్రం చెపుతాను వినండి. ఈ స్తోత్రాన్ని బ్రహ్మ తన మానస పుత్రులకు చెప్పాడు. దీన్ని మీరు మనసుకు పట్టించుకొని వివిక్త స్థలంలో ఉండి ధ్యానించండి. ఇది పవిత్రం! మంగళకరం!" అన్నాడు.

జన్మంతా విద్య నేర్వడంలోనే ఉండి భగవత్తత్వమేదో తెలియాలనే స్థితిదాకా పోలేని వాళ్ళు ఎంతోమంది ఉంటారు మనలో. జ్ఞానులం అనుకొని అక్కడకు ఆగిపోయినవాళ్ళూ ఉంటారు. దేవుణ్ణి కేవలం విగ్రహంలో చూస్తూ తీర్థ ప్రవాహాలలో తృప్తిపడేవాళ్ళూ ఉంటారు. పిల్లా భక్తులు. ఇక మనసు ఎలా లాగితే అలా పోతూ ప్రపంచంలో కేవలం బ్రతికుతున్న వాళ్ళూ ఉంటారు. మన శరీర బుద్ధుల్ని ఏక పథంలో పురోగమింపడానికి గురువు ప్రత్యక్షమై ఉద్ధరించాలి. ఆ మూడింటికీ గల సరళరేఖ ఏదో చెప్పాలి. ఆ గురువే భగవదనుగ్రహం!

ప్రచేతసులకు శివుడు ప్రత్యక్షమై దోవచెప్పాడు. అది భగవధ్యానం. అందులో స్థూలంగా మూడు విభాగాలున్నాయి. (1) భగవంతుడి గుణగణాలూ (2) నారాయణమూర్తి వర్ణనం (3) చివరిదిగా త్రిగుణాల మాయను విచ్ఛేదించి బుద్ధికి చెప్పిన తెలివి-ఈ మూడు లక్షణాలనూ గ్రహించి జీవన్ముక్తి నందాలి. ఈ ప్రచేతసుల కథ మోక్షం పొందటానికి మార్గమైంది. ఈ భాగవతంలో సృష్టి ప్రక్రియ మొదట చెప్పి, జన్మించిన వ్యక్తి ధర్మం గడించడం, అర్థం గడించడం, కామం పరిపూర్తి చేయడం అనే పురుషార్థాల సాధనం చెప్పి ఇప్పుడు మోక్ష విషయం అరంభించా రనేది తెలియాలి. మొదటి 3కి గాను, కర్దముడు, ధ్రువుడు, పృథువు అనే వారి కథలు చెప్పారు. ఈ ప్రచేతసుల కథను మోక్షప్రాప్తి ఎలాగో చెప్పడానికిగాను ప్రవచిస్తున్నది మోక్షానికి మనసును తయారు చేసి భగవంతు నెరిగి ధ్యానించి శరీర మనో బుద్ధుల్ని నరళ రేఖలోకి తేవటానికి. రుద్ర గీతలు ఈ ప్రక్రియను ప్రసాదిస్తయి.

శరీరధార్లుగా మనం ఆ పరమాత్మను ధ్యానించి ముందుగా - ప్రత్యక్షం కావలసిందని కోరడం మొదటి సాధన. రుద్రుడు ఆ సాధనను, బ్రహ్మ తన మానన పుత్రుల చేత ఎలా చేయించాడో ప్రచేతసులకు చెప్పి నేర్పాడు. అది ఈ క్రింది పది శ్లోకాల్లో వ్యాసుడు చెప్తున్నాడు.

శ్లో॥ "నమః పంకజనాభాయ భూత సూక్ష్మేంద్రియాత్మనే
వాసుదేవాయ శాంతాయ కూటస్థాయ స్వరోచిషే!

శ్లో॥ సంకర్షణాయ సూక్ష్మాయ దురంతాయాంత కానిచ
నమో విశ్వ ప్రబోధాయ ప్రద్యుమ్నాయాంత రాత్మనే

శ్లో॥ నమోఽనిమోఽ నిరుద్ధాయ హృషీకేశేంద్రియాత్మనే
నమః పరమ హంసాయ పూర్ణాయ నిభృతాత్మనే

శ్లో॥ స్వర్గాపవర్గ ద్వారాయ నిత్యం శుచిపదేనమః
నమో హిరణ్య వీరాయ చాతుర్హోత్రాయ తంతవే।

శ్లో॥ నమ ఊర్జ ఇషేత్రయ్యాః పతయే యజ్ఞరేతసే
తృప్తిదాయచ జీవనాం నమస్సర్వ రసాత్మనే

శ్లో॥ సర్వసత్త్వాత్మదేహాయ విశేషాయ స్థవీయసే
నమ సైత్రిలోక్యపాలాయ సహ ఓజో బలాయచ

శ్లో॥ అర్థ లింగాయ నభసే నమోఽంతర్బహిరాత్మనే
నమః పుణ్యాయ లోకాయ చాముష్మై భూరివర్చసే

శ్లో॥ ప్రవృత్తాయ నివృత్తాయ పితృదేవాయ కర్మణే
నమోఽధర్మ విపాకాయ మృత్యవే దుఃఖదాయినే

శ్లో॥ నమస్త ఆశిషా మీశ మనవేకారణాత్మనే
నమో ధర్మాయ బృహతే కృష్ణాయాకుంఠమేధసే

శ్లో॥ పురుషాయ పురాణాయ సాంఖ్య యోగేశ్వరాయతే
శక్తిత్రయ సమేతాయ మీఢుషేఽహం కృతాత్మనే
చేత ఆకృతి రూపాయ నమోవాచో విభూతయే

శ్లో॥ దర్శనంనో దిదృక్షూణాం దేహి భాగవతార్చితమ్
రూపంప్రియతమం స్వానాం సర్వేంద్రియ
గుణాంజనమ్

ఇలా "నీ స్వరూపం మా సర్వేంద్రియాలకూ అను భూతి అయేట్లు దర్శనమియ్యమని కోరాలి. ఇలాచేసిన ధ్యాన

ఫలంగా బ్రహ్మకూ వాని కుమారులకూ భగవంతుడు దర్శన మిచ్చాడు. అప్పుడు మళ్ళీ ప్రార్థన. ఇది విష్ణువు మనసుకు కనపడుతున్నప్పటి ప్రార్థన.

శ్లో॥ స్నిగ్ధ ప్రావృడ్ఘన శ్యామం సర్వసౌందర్య సంగ్రహమ్
చార్వాయత చతుర్బాహుం సుజాత రుచిరాననమ్

శ్లో॥ పద్మకోశ పలాశాక్షం సుందరభ్రు సునాశికమ్
సుద్విజం సుకపోలాస్యం సమకర్ణ విభూషణమ్

శ్లో॥ ప్రీతి ప్రహసితాపాంగ మలకై రుపశోభితమ్
లసత్పంకజ కింజల్క దుకూలం మృష్ట కుండలమ్

శ్లో॥ స్ఫురత్కిరీటవలయ హారనూపురమేఖలమ్
శంఖ చక్ర గదా పద్మ మాలామణ్యుత్తమర్ధిమత్

శ్లో॥ సింహస్కంధ త్విషో బిభ్రత్సౌ భగగ్రీవ కౌస్తుభమ్
శ్రియానపాయి న్యా ప్రత్తిని కషాస్మోరసోల్లసత్.

ఇదంతా ప్రత్యంగ వర్ణనం, ఆ విష్ణువును చూచి బ్రహ్మాదులు వర్ణించారు. ఆయన శ్వాస నిశ్వాసలూ, హృదయంమీది వనమాలికా కదలికలనూ పాదాలనూ వర్ణిస్తున్నారు.

శ్లో॥ పూరరేచక సంవిగ్న వళివల్గు దళోదరం
ప్రతి సంక్రామయద్విశ్వం నాభ్యావర్తగ భీరయా

శ్లో॥ పదాశరత్పద్మ పలాశరోచిషా- నఖద్యుభిః కాంతరఘం
విధున్వతా। ప్రదర్శయ స్వీయమ పాస్త సాధ్వసం-
పదంగురోర్మార్గ గురు స్తమోజుషామ్॥

రుద్రుడు చెప్తున్నాడు :

ఈ రూపాన్ని ధ్యానం చేయండి. ఆత్మశుద్ధి కలుగుతుంది. స్వధర్మ మధిష్ఠించి అభయం పొందండి. ఆయన- భక్తి వలన గాక- ఇతర విధంగా లభ్యం అయేవాడు కాదు. ఏకాంత మైన భక్తి పొందాలి.

ఇక మూడవ స్థాయిలో నీ భక్తివల్ల నాకు ఆనందం కలుగజెయ్యి. దానివల్లి తమోరజస్సత్త్వాలను నేను అతిక్ర మించాలి. మోక్షపద మెక్కాలి అంటూ ప్రార్థన చేయాలి.

అథా నఘాఙ్ఘ్రేస్తవ కీర్తి తీర్థయో
రంతర్బహిస్స్నాన విధూత పాప్మనామ్
భూతేష్వనుక్రోశ సుసత్త్వశీలినామ్
స్యాత్సంగమోను గ్రహ ఏషన స్తవ

యోమాయయేదం పురురూపయాసృజ
ద్బిభర్తి భూయః క్షపయత్య విక్రియః
యద్భేద బుద్ధిః సదివాత్మ దుస్థయా
తమాత్మ తంత్రం భగవన్ప్రతీ మహి॥

(ప్రభో మా బుద్ధుల్లో భేదం కొండవిస్తోంది. కార్యం వేరనీ కారణం వేరనీ- ఇలా! ఈ భ్రమను సత్యమన్నట్లు సృజించావయ్యా)

త్వమేక మాద్యః పురుషస్సుప్తశక్తి
స్తయారజస్సత్త్వతమో విభిద్యతే
మహానహం ఖం మరుదగ్ని వార్ధరా
స్సురర్షయో భూత గణాయిదం యతః

(మా బుద్ధికే గాక ఈ భేదబుద్ధికి కూడ నీవే కారణుడవు. మాయాశక్తి యుతుడవు. అందుకే నిన్ను దర్శనం చేసికొన్న ప్పుడే ఈ మాయ విడిపోతోందనే, "నీవే మాయకు కారణం" అంటూ ఉంటాము. పోనీ ఇప్పుడు మేమే మాయలో పడ్డాం ! నీవు మమ్ముద్ధరించు)

అలా ఉద్ధరించినట్లయితే పరమాత్మ తత్త్వం విశదమై ఇక విశ్వం ఉండదుగాక. అప్పుడే జీవన్ముక్తులమవుతాము. ఆ జీవన్ముక్తస్థితి నందితేగాని ప్రచేతసులు సృష్టి చేయలేరని ఇక్కడి బోధ.

ఈ స్తోత్రం మనం కూడ జపించి జీవన్ముక్తులం కావాలని వ్యాసుని ఆశయం. (వ్యాస భాగవతం- 4 స్కం- 24 అధ్యాయంలో ఈ పూర్తి స్తోత్రం చూడవచ్చును.)

ప్రచేతసులు పదివేల యేండ్లు, సముద్రంలో ఉండి తపను చేస్తారు. అప్పుడు నారాయణమూర్తి ప్రత్యక్షమై ఆశీర్వదించి, కండు మహామునికి ప్రమ్లోచన అనే అప్సర యందు పుట్టిన 'మారిష'ను పెండ్లాడండి అంటాడు. ఒక్కతెనే పదిమందీ వివాహమాడటం ఒక చిత్రమైన సంగతి. గార్హస్థ్యం మీ సాధనకు అడ్డురాదని కూడ పరమాత్మ వారితో చెప్పాడు. దానికి కారణం "వారియందు నేను ఎల్లప్పుడూ ఉంటాను గనుక గృహోపధులు వారికి బంధాలు కావు" అన్నాడు పరమాత్మ.

అప్పుడు ప్రచేతసులు నారాయణమూర్తిని స్తుతించి సముద్రంలో కాంచెమే నీటికి మాత్రం మేం అర్హులయి యున్నట్లు

నిన్ను ఒకే ఒక కోరిక కోరుతాము : ఏమంటే : "మేమీ భూమిపై ఉన్నన్నాళ్ళూ- భవదీయ జనంబులతోడి సంగతిన్ .... జన్మ జన్మములకున్ సమకూరగజేయు మాధవా !" అన్నారు.

వారు సముద్రం వదలి వచ్చేసరికి భూమి అంతా వృక్షాలతో నిండి దారడానికి వీలు లేకుండా ఉంది. వారు వాటిని దహించడ మారంభిస్తారు. బ్రహ్మ వచ్చి వారిని వారించాల్సివచ్చింది.వృక్షాలు తమతో ఉండి పెరిగిన 'మారిష' ను తెచ్చి వారికిచ్చి వివాహం చేస్తాయి. ఆమెకు దక్షుడే శాప వశం చేత గర్భుడై పుట్టి ప్రజాసర్గ చేస్తాడు.

నారదుడు మళ్ళీ వచ్చి ప్రచేతసుల్ని కలిసి వైరాగ్యం తత్త్వ విషయం బోధిస్తాడు. భగవంతుని భక్తి ఏ జన్మలో కర్మలో ఆయుష్షులో మనసులో మాటలో ఉండదో అది ఎంత వైరాగ్యాధిశ్రేయసాధనంతో కూడిందైనా వ్యర్థమేనని చెప్పాడు. భక్తి ఉంటే, మొక్క పెంచడానికి మొదట్లో నీరు పోసినట్లే నన్నాడు.

ఈ ప్రపంచం ఆ పరమాత్మలో ఉద్భవించి ఆయనలోనే లీనమవుతుంది. అందుకే ఆ విష్ణువును భజించాలి. మీరు ఆయన భజన చేయాల్సిందని బోధించి నారదుడు వెళ్ళి పోయాడు.

52. ప్రాచీన బర్హికి జ్ఞానబోధ

ప్రచేతసులకు ముక్తి మార్గం చూపిన నారదుడు వారి కేకాదు-ముల్లోకాల్లో వీలయిన వారికల్లా బోధ చేస్తూనే

ఉన్నాడు, ఈ ముక్తి ప్రాప్తికి సాధనంలో అనంతమైన స్థాయి లున్నాయి. కేవలం దేహాత్మ బుద్ధితో ప్రతికేవారికి ఈ ప్రచేతసులకు చెప్పిన జ్ఞాన భక్తి అలవడదు. వారి కది చెప్పి ప్రయోజనం లేదు కనుక వారికి కేవలం జ్ఞానం (సాంఖ్యం) చెప్పి వారి బుద్ధిని ముందు ఒప్పించాలి. ఈ దేహంకంటె ఆత్మపరంగా బ్రతకటం గొప్ప అని. ఆ తరువాతి స్థాయి-శరీరం తిరగబడి పోరాడకుండా వేదపరమైన క్రతువుల్ని కర్తవ్యాలుగా చేయడానికి ఉపక్రమించటం.కాని, దానివల్ల కేవలం చిత్త శుద్ధి కలిగి మనసు ఏకాగ్రమవుతుంది గాని నేను చేస్తున్నాను - నాకీ ఫలం వచ్చిందనే కర్తృత్వ భోక్తృత్వాలు పోవు. సర్వమూ భగవంతుడేనని ఎరిగి (ఏకాగ్రత కోసం నారాయణ మూర్తిని ధ్యానించుతూ మనసులోని సందేహాలు వదిలించుతూ ఉండి) చివరకు ఈ జగత్తేమీ లేని మాట వాస్తవమనీ కేవలం నారాయణమూర్తినే సర్వత్ర చూస్తూ ఉండటం చివరి సాధన అనీ అదే జ్ఞానం అనీ తెలియడం అవసరం.

రుద్ర సమాగమాన్ని ప్రచేతసులు పొంది తపసుకు వెళ్ళినప్పుడే నారదుడు ప్రాచీన బర్హివద్దకు వెళ్ళాడు. ఆయన నిరంతరం యజ్ఞాది క్రతువులు చేస్తూ భూమినంతనూ యజ్ఞశాల చేసి కాలం గడుపుతున్నాడు. ఆ రాజును నారదుడు ప్రశ్నిస్తాడు. ఈ యత్నాల్ని ఏ మాశించి చేస్తున్నావు రాజా" అని రాజు ఆ మహర్షితో "స్వామీ కర్మబంధ నాశకమైన జ్ఞానాన్ని నేను తెలిసికోలేదు కర్మను వేదకర్మగా చేస్తున్నాను. ఈ దేహం ఆత్మ కాదు - అనేది తెలుసు. బుద్ధికి

వేదకర్మ తప్పక చేయతగిందనీ తెలుసు. అందుకు యజ్ఞాలు చేస్తున్నాను" అంటాడు. అంటే ఈ రాజు రెండవ స్థాయిలో ఉన్నాడు ముక్తి సాధనల్లో.

అప్పుడు నారదుడు చెప్తాడు. "అయ్యోరాజా! వేద కర్మలను జీవుడు ఈ బ్రతుకులో చేయవలసిన కర్తవ్యాలుగా చేయడానికిగాను ప్రక్రియలుగా చెప్పారు. వాటినలా చేయడం వల్ల నీకు దేహాత్మబుద్ధి నడలి మనసు శుద్ధి అయింది. కాని ఈ కర్తవ్యాలు దేహమనోబుద్ధులకు మాత్రమే మేలు చేసేవయికాని శ్రేయస్సునిచ్చేవి కావు; నీవు వేరూ ఈ దేహ మనోబుద్ధులు వేరు అని తెలిసికూడా ఈ కర్మలనే నిరంతరం చేయడంవల్ల ఎక్కువ ప్రయోజనం లేదు. శ్రేయస్సు పొందడానికి మనిషి జ్ఞానం నేర్వాలి. తాను ఎలా ఈ ప్రపంచంలోకి వచ్చి ఎలాటి స్థితిలో పడిపోయినాడో తెలిసికోవాలి. కేవలం దేహ మనో బుద్ధులకు,అవసరమయే కర్తవ్యాలనే వేదం చెప్పిం దని చేస్తూ కూర్చుంటే "నీవు" అనే వివిక్తుడైన జీవునకు శ్రేయస్సెలా కలుగుతుంది? ఎల్లప్పుడూ ఈ శిథిలం అవుతుండే శరీర మనో బుద్ధులకు మరమ్మత్తుచేస్తూ కూర్చుంటే చాలదు దానివల్ల మనసూ బుద్ధులు నిరంతరం మారుతూనే ఉంటాయి గాక-శరీరం మారి క్రొత్త శరీరం వస్తుంది. మళ్ళీ మార్పు. మళ్ళీ జన్మ! ఇలా జనన మరణ ప్రవాహంలో పడిపోవడమే గాని మరొక తేడా ఉండదు. ఈ విధంగా కర్మలు చేస్తు ఫలితాలు అనుభవిస్తూ 'నే చేశాను అనుభవిస్తున్నాను' అంటూ 'హాయి హాయి' అని ఒకప్పుడూ 'అయ్యో' అని ఒకప్పుడు జీవితం నడవడం తప్ప శాశ్వతమైన ముక్తి కలుగదు. ఈ జీవు డిలా గాడిలోపడి వెళ్ళిపోతాడనేది తెల్పే కథ చెప్తాను విను. బాగా ఈ విషయం జ్ఞాపకం ఉంటుంది గాక-

53. పురంజనోపాఖ్యానము

విజ్ఞాతుడనే వానికి పురంజనుడనే ఒక స్నేహితుడున్నాడు. ఇద్దరూ కలిసి తిరిగినంతకాలం పురంజనుడికి ఎంతో ప్రశాంతి నిర్వ్యాపారత్వమూ సర్వజ్ఞత్వం కలిగి ఉండేవి. ఆతడు ఒకనాడు తనకు ఒక పురం ఉంటే తన మనోబుద్ధి చాకచక్యాలకు పరమార్థం సిద్ధిస్తుందని ప్రపంచమంతలోనూ ఏ పురం బాగుంటుందో చూస్తూ అన్వేషించడం ఆరంభించాడు. మనోబుద్ధుల్లో కలిగే కామితాలు తీర్చగలిగిన పురం చివరకు భారతదేశంలో లభించింది.

ఆ పురం ఎంతో అందమై ఉంది, ఇది చాలా బాగా ఉందనే సమయానికి ఒక కామరూపిణి అయిన నవోఢ మనోజ్ఞమై అవుపడింది, ఆమె ఒక భర్త కావాలనే అన్వేషణలో ఉంది. భర్త తన కామితాలను పరిపూర్తి చేసేవాడై యుండాలని వెతుకుతున్నట్లుంది. ఆమెకు పదిమంది అనుచరులున్నారు. ఐదు తలలతో ఒక సర్పం ఆమెకు ప్రతీహారిగా ఉంది.

ఆమెను పురంజనుడు పలుకరించి ఏపూరు? ఎవరి కూతురవు? ఎవరికోసం వెతుకుతున్నావు? అని ప్రశ్నించి ఆమె అందం పొగడి అనునయిస్తాడు. ఈ పురంలో ఉండి ఈమెకు అనుకూలంగా ఉంటే సుఖ సంతోషాలు పొందుతానంటాడు. ఆమె అంగీకరిస్తుంది. పురంజనుడు ఆ పురంలో ప్రవేశించి ఆ మనోజ్ఞలో కలిసి ఆలోచిస్తూ కలిసి తిరుగుతూ రాజ్యం పాలిస్తూ తన స్నేహితుడైన విజ్ఞాతుని సంగతే మర్చి

పోయినాడు. ఆమె ఏంచేస్తే తనూ అదే చేస్తూ వ్యక్తిత్వం కోల్పోయినట్లు మనుతున్నాడు.

ఆ పురానికి తొమ్మిది వాకిళ్ళు- తూర్పున ఐదు ఉత్తర దక్షిణాలలో రెండు పడమట రెండూ ఉన్నాయి. ఈ ద్వారాల ద్వారా అతడు చక్కని దృశ్యాల్ని చక్కని వాసనల్ని చక్కని రుచుల్ని తూర్పు ద్వారాల నుంచి పొందుతున్నాడు ఉత్తర దక్షిణ ద్వారాలనుంచి శ్రావ్యమైన సంగీతం వింటున్నాడు అధోముఖాలైన పశ్చిమ ద్వారం ఒకదానినుండి [illegible] గ్రామక నామకమైన విషయాన్ని అనుభవిస్తున్నాడు. చివరి వాకిలిద్వారా వైశసం అనే విషయాన్ని పొందుతున్నాడు. ఇద్దరు గుడ్డివాళ్ళను ఆసరా చేసుకొని గమనాన్ని సాధిస్తున్నాడు. ఇలా అతడు కర్మాసక్తుడై కామాత్ముడై మనుతున్నాడు.

ఒకసారి ఆ సుందరితో వనవిహారం చేస్తూ హఠాత్తుగా మృగయాసక్తి పెంపొందించుకొని ఆ అరణ్యంలోకి వెళ్ళి ఎన్నో మృగాలను వేటాడుతూ గడిపాడు. అతడికి ఎప్పుడేవైపు మనసు ప్రసరిస్తే దానివైపు మళ్ళుతున్నాడని అర్థం. ఆ తరువాత ఎప్పుడో తాను చంపిన మృగాలను కట్టించుకొని వచ్చి ఇల్లు చేరాడు. ఆయనకు అప్పుడా సుందరి జ్ఞాపకమొచ్చి వెదకటమారంభించాడు. ఆమె విమనస్కయై కోపంతో రోషంతో నేలమీద ఒకమూల పడిఉంది. పురంజనుడు వెళ్ళి ఎంతో సేపు అనునయిస్తాడు. తాను చెప్పకుండా వేటకు వెళ్ళటం తప్పయిపోయిందంటాడు. తాను ఆమెకు స్వజనుడు గనుక కఠినమైన శిక్ష తనకు వేయద్దంటాడు, ఆమె సంతోష సహిత పూర్ణమైన ముఖం చూడక తాను బ్రతుకలేనంటాడు.

అలాటి తప్పిదం మళ్ళీ జరుగనీయనంటాడు. కానివేట మీదకు మళ్ళిన సక్తి తిరిగి విజ్ఞాతుడైన స్నేహితుని వైపునకు మళ్ళలేదు. తిరిగి ఈ స్త్రీపై మళ్ళి ఆమె చెప్పినట్లె నడచుకోడానికి నిశ్చయించాడు.

ఒక క్రమానికామె కోపం తగ్గించుకొని వెళ్ళి స్నానాలంకారాలు చేసికొనివచ్చి అతడ్ని చేరుతుంది. ఇక మరొక వ్యావృత్తే లేక పురంజనుడు ఆమెతో కామకేళీ విలాసంలో మునిగిపోతాడు. తనయున్న నవయవ్వనం గ్రసింపబడి అయిపోవడం సంగతే వాడు ఆలోచించలేదు. వారికి వేయిపైన నూర్గురు మంది పుత్రులు కలిగారు. నూటపదిమంది ఆడపిల్లలు పుట్టారు. వారి ఆయుష్షులో సగం ఖర్చయిపోయింది పిల్లలందరకూ పెండ్లిండ్లు చేశాడు, ఒక్కొక్క పుత్రుడికి నూర్గురు చొప్పున వారికూడ పిల్లలను కన్నారు. అప్పుడిక ప్రాచీన బర్హికి లాగానే ఎన్నో యజ్ఞాలు చేస్తున్నాడు. ధర్మార్థ కామాల పరిపూర్తికోసం.

ఈ సమయంలో చండవేగుడనే గంధర్వరాజు ఎందరో గంధర్వులతోపాటు అంతేమంది గంధర్వీ జనాలతోను (వారు తెల్లటివాళ్ళూ మీగనల్లటి వాళ్ళు ఆనే మిథునాలుగానున్న అందర్నీ తీసికొని) ఆ పురాన్ని నిరోధించడం ఆరంభించాడు. ఆ పురాన్ని అపహరించాలని వాడు చేసే పనివల్ల పురంజనునకు వ్యాకులం కలిగించి. పురాధ్యక్షుడు ప్రగరుడు. అతడొక సంవత్సరంపాటు ఎలాగో ఆ పురాన్ని కాపాడాడు. తరువాత చీగిపోయినాడు. పురంజనుడు ఎదిరించి నిలుద్దామన్నా అంతశక్తి లేక భయంతో ఆర్తినొంది చింతాక్రాంతుడైనాడు.

కాలమనేదాని పుత్రిక ఒకామె వరుణ్ణి పొందాలని త్రిలోకాలూ తిరుగుతుంటుంది. ఆమె యయాతి కుమారుడైన పూరును ఒకవ్వుడు పొంది అతడు ముసలివాడైపోయి నందుకు ప్రపంచంచేత ఈమె తిట్టబడినామె. ఈమె నారదుని వద్దకు వచ్చి తనను పొందమంటే తాను నిరసించాడట. ఆమె అందుకని రోషించి నీ కెక్కడా ఒక స్థానమంటూలేక దేశాలు తిరుగుతావు పొమ్మన్నదట.

ఆమె ఇక యవనేశ్వరుడైన భయుని వద్దకువెళ్ళి తన్ను భరింపుమన్నది. భయుడు ఆమె ప్రార్థన విని తాను ప్రపంచాన్నంతనూ తిరుగుతూ సర్వులనూ భయావహులుగా చేస్తుంటాడనీ, తన సోదరుడైన ప్రజ్వారుడు తనకు సహాయుడనీ చెప్పి ఆ ప్రజ్వారుని పెండ్లి చేసుకొని అతడితో కలిసి భయుడికి సహాయంగా ప్రపంచంలో కర్మబద్ధులయినవారి నాక్రమించి భయావహులుగా చేసే కార్యక్రమం చేయాల్సిందన్నాడు. ఆమె ప్రజ్వారుని పెండ్లిచేసికొని భయుడికి సహాయపడుతుంటుంది.

పురంజనుడు ధర్మార్థకామాలనే పురుషార్థాలకు గాను తర్మానకుడైనాడు గదా. కొన్నాళ్ళ తర్వాత ఈ ప్రజ్వార-కాలపుత్రు లిద్దరూ ఆ పురాన్ని తిరిగి - అన్ని వాకిళ్ళనూ ఆక్రమించి పీడించారు. పురంజనుడెంతో బాధ పడిపోయినాడు. కుమాళ్ళు, కూతుళ్ళు, సతి కూడ తన కే సహాయం (ఈ బాధ పోగొట్టడానికి) చేయ నువక్రమించక నిరాదరించారను కొంటున్నాడు. ఇక ఈ పురాన్ని వదిలేస్తే బాగుంటుందను కొన్నాడు. చెట్టు తొఱ్ఱలో ఉన్న పాము, చెట్టు తగలబడుతుంటే

అయిష్టంతో బయటకు వెళ్ళిపోయినట్లుగా పురంజనుడు ఆ పురాన్ని వదలివేయాలి అనుకొన్నాడు. సతి ఏమైపోతుందో ననుకొంటూనే పురం వదిలేస్తానన్నాడు. తనతోపాటున్న భుజగం, ముందు ఆ పురాన్ని వదిలేసింది. ఆ క్షణానే లేదా ఆ వెంటనే పురంజనుడు తన శరీరాన్ని వదిలేసి స్త్రీయైన తన సతినే తలుస్తూ పోతాడు. అతడు ఆమెనే మెచ్చుతూ ఉన్న కారణంచేత వెళ్లి విదర్భరాజ గృహంలో ప్రమదోత్తమ అనే స్త్రీగా పుట్టాడు.

ఆ ప్రమదోత్తమగా పెరిగి పెద్ద అయిన ఆమెను స్వయంవరంలో ఇతర రాజుల్ని జయించి మలయధ్వజుడు పెండ్లాడి సుతధృత అనే కూతుర్ని ఏడ్వురు కుమారుల్ని కన్నాడు. సుతధృతను అగస్త్యుడు పెండ్లాడి దృఢచ్యుతుడనే మునీశ్వరుడ్ని కన్నాడు. ఆ మునికి ఇధ్మవాహుడనే కుమారుడు కలిగాడు. ఇక అప్పటికి మలయధ్వజుడు విరక్తుడై తన కుమారులకు రాజ్యం పంచియిచ్చి తాను పరమేశ్వర పాదభక్తితో తపను చేయడానికి కులాద్రి ప్రయాణమైనాడు. అయనతో ప్రమదోత్తమ కూడ ప్రయాణించి వెళ్తుంది.

వారు పుణ్య నదుల్లో స్నానాదులు చేశారు. కందమూల ఫలాలు తింటూ తపం చేస్తూ ఉన్న మలయధ్వజుని తపస్సుకు ప్రమదోత్తమ సహాయపడుతూ ఉండగా కాలం గడుపుతున్నారిద్దరూ. అయనకు కొంతకాలానికి సాక్షాత్కారం కలిగింది.

*పరబ్రహ్మమందు దన్నును దనయందు(దగ(బరబ్రహ్మంబు
నెనయ గన్గొనుచు దగ్ధేంధనాగ్ని

తే॥ భంగినీషణముల బెడబాసి భూరి
వ్యసన సాగర సంసృతి వలనజాల
నుపరతుండయ్యె నామహితోన్నతుండు——

అప్పుడతని భార్యకు తన భర్త ఉపరతి చెందినాడనే సంగతే తెలీలేదు. మామూలుగా వెళ్ళి ఆయన పాదాలు స్పృశించి నమస్కారం చేసిన క్షణాన ఆయన విగత ప్రాణు డైనాడని ఎఱిగి ఆక్రోసించి పోతుంది. కొంత సేపటికి, తానూ ఆయనతో సహగమనం చేయాలని అనుకొన్నది. తనకు ఆ వనంలో ఇక బ్రతకటం కంటె సహగమనమే మేలు అనుకొన్నది. ఏడుస్తూనే చితి పేర్చి భర్త శరీరానికి నిప్పంటించింది. ఆమెకు తాను నిజాని కెవరో తెలీదు. క్రిందటి జన్మలో పురంజనుడనీ ఎరుగదు. ఇక ఈ జన్మలో రాణీ అయినా ఇక ముందెలా బ్రతకాలో ఎరగదు. అందుకని దుఃఖిస్తోంది.

అప్పుడు మొట్టమొదటి స్నేహితుడైన విజ్ఞాతుడు అవు వద్దాడు. ఆయన పలుకరించి "నన్ను జ్ఞాపకం చేసుకొన్నావా? నేనూ నీవూ స్నేహితులం ఒకప్పుడు. మానస సరోవరంలో విహరించే వాళ్ళం హంసలుగా. నీవు భూ సంబంధమైన ఆసక్తిని గడించుకొని పంచారామాల మధ్య నవద్వారాలలో నున్న పురాన్ని స్త్రీ పరమై ఉన్న దాన్ని అనగా త్రిగుణాలతో నున్న దాన్ని ఎంపిక చేసి, నిరాశ్రయంగా ఉంటున్న నన్ను మరచి వెళ్ళావు. పురంజనుడుగా చాలకాలం గడిపి ఇప్పుడే విదర్భరాజ పుత్రిగా పుట్టి ఈ చితిపై పడిన వాని శరీరాన్ని పెండ్లి చేసికొని దుఃఖిస్తున్నావు. నిజానికి నీవు ఈ వైదర్భివీ కావు. పురంజనుడవూ కావు. జ్ఞాపకం తెచ్చుకొను. నిర్మలమై

మాయారహితమైన సరోవరంలో మనం హంసలుగా విహరి స్తున్నప్పటి స్నేహం అది మరువడం చేత ఇన్ని చిక్కులు కలిగినయి" అన్నాడు. అప్పటి సుఖస్థితిని చూపించాడు.

"ఆ స్థితిలో నేనూ, నీవూ వేఱుకాదు ఒకటే. నీవు భూ సంబంధ కామం వెనకకు తిరిగినపుడు వేరయిపోయినావు. నేను ఆవర్శ్య పరంగా నిల్చి ఉన్నాను. మనిద్దరికీ దృష్టిభేదం తప్ప ఇంకొకటి లేదు. భూ సంబంధ సుఖాన్ని మంచిదని నీవు చూడటం అది కాదని శ్రేయస్సునే నేను చూడటం కలిగింది. ఇదే నీకూ నాకూ తాత్కాలిక భేదం. ఇది తెలిసికొని కామితాల నాదలి పావం నుంచీ తరించి నాలో ఐక్యం కావాల్సింది" దని దివ్యదృష్టి నిచ్చి ముక్తి నిచ్చాడు.

ఈ కథతో నీకీ సృష్టి, మాయా విషయం ద్యోతకం కావాలని చెప్పాను దీన్ని- అన్నాడు నారదుడు ప్రాచీన బర్హితో. కాని, ప్రాచీన బర్హికి ఎంతవరకు తెలిసిందో! అంత రాంతర విషయం తనకు తెలీలేదనుకొంటున్నాడు నారదమ నితో అంటాడు. "మహాత్మా మేము కర్మ మోహితులం ! మాకెలా ఆర్థం తెలుస్తుంది సమగ్రంగా? అందుచేత తమ రనుగ్రహించి చెప్పాల్సింది" అని.

కర్మ మోహితుడంటే — కర్మ సిద్ధాంతం ప్రధానం చేసి మనేవాడని అర్థం. ఈ కర్మ చేశాం ఈ ఫలిత మొస్తుంది. ఈ కర్మ చేయడానికి కారణం ఈ యిచ్ఛ అని మాత్రమే నమ్ము తున్నవాళ్లు కర్మ మోహితులు.

అందుకని ప్రాచీనబర్హి తాను విన్నదాన్నే అర్థయుతంగా మళ్ళీ చెప్తే వినాలని కోరుతున్నాడు. నారద మహర్షి మళ్ళీ విడమర్చి చెప్తున్నాడు.

రాజా! విజ్ఞాతుడొకడే నిత్యుడై ఉంటున్నవాడు. అతడికి ఇదమిత్థమని రూపం లేదు. కేవలం మానసమాత్రుడు. మాయలో మునుగని మనను గనుక అది హంసమని చివరకు బ్రాహ్మణ రూపంలో వచ్చి వైదర్భికి చెప్పుకొన్నాడు. పురం అనేది శరీరం. అన్ని శరీరాల్లోనూ ఆ హంస ఉంటున్నదే. సుఖం కోసం ఆశిస్తూ సుఖదుఃఖాల్ని రెంటినీ అనుభవిస్తుంటాడు (జీవుడు), సక్తిలో పడిన పరమాత్మే జీవుడు.

తనకు దేనియందాసక్తి కలిగిందో దాన్నే శరీరంగా పొందటం ఆ జీవునకు పరమాత్మ నుంచి వచ్చిన శక్తి. పరమాత్మలో నున్న జీవుడే తనకు భూ సంబంధమైన సక్తి కలిగిన సమయాన విజ్ఞాతుని మర్చిపోయినాడు. అవిజ్ఞాతుడైనాడు ఈ అవిజ్ఞాతుడు తన సక్తికి అనుకూలమైనది ఏ శరీరం? అని దేశమంతా గాలించడమే పురంజనుడు పురంకోసం గాలించడం. చివరకు మనుష్య శరీరాన్ని ఎంపిక చేశాడు. అతడు చూచిన పురం మానవ శరీరమే. తొమ్మిది ద్వారాలూ కళ్ళు, ముక్కులూ, నోరూ చెవులూ పాయూపస్థలు. వీటిద్వార ఎన్నో అనుభవాలు పొందాలని పురంజనుడు కోరాడు. బుద్ధే అతను పించిన స్త్రీ. ఆమెను తన ఈ వివేచనకు సారథిగా చేసికొన్నాడు. అది ఎలాచేస్తే అలా నడుస్తున్నాడు. ఆమెకున్న సఖులు ఇంద్రియగుణాలు. సఖీజనాలు వృత్తులు. పంచముఖో రగం ప్రాణం. ఏకాదశ భటులతో బృహద్బలుడు అంటే ఇంద్రియ సమేతుడైన మనసు. పాంచాలదేశం పంచ విషయాలు. అంతఃపురమంటే హృదయం.

బుద్ధిచెప్పినట్లల్లా నడుచుకొంటూ జీవుడు విజ్ఞాతుడితో గల స్నేహ సంబంధం మాత్రం మర్చిపోయినాడనేది ముఖ్య

మైన మాట. శరీరం అనే రథంలో ఇంద్రియాలనే గుర్రాలు లాక్కుపోతుంటే, పాపపుణ్యాలనే చక్రాల తిరుగుడుతో బుద్ధిని సారథిగా సంవత్సరాలకు సంవత్సరాలు గడుపుతూ వయసును వృద్ధి చేసుకొంటున్నాడు జీవుడు. బుద్ధి ఆలోచించి ఇది మంచిది అనుకొంటున్నా పూర్వకర్మ వాసనల కారణంగా అది మారిపోతూ ఉంటుంది గనుక సంకల్పించింది వదలి వికల్పం కలిగించి మరొక దోవ త్రొక్కుతూంటుంది. దాన్ని నమ్ముకొని జీవుడు నడుచుకొంటూ ఉంటాడు. ఈ వాసనలు అక్షయ తూణీరాలు. బాహ్యంగా విక్రయింప చూడటం ఆసురీవృత్తి. అలా ప్రవర్తించుతూ జీవుడు జాగ్రత్స్వప్న సుషుప్తులనే మూడు స్థితుల్లోని విషయాలనూ అనుభవిస్తూ ఉంటాడు. నేను చేశాను. నేననుభవిస్తున్నాను' అనే అహంకార మమకారాలను కలిగి ఉంటాడు.

ఒకప్పుడు సాత్త్విక వృత్తి ఇంకొకప్పుడు రాజసవృత్తి మరొకప్పుడు తామస వృత్తితో మనుతూ శోకమోహాన్ని రాగమోహాన్ని కలిగించుకొంటూ ఉంటాడు. శరీరాల్ని ఎంపిక చేసికొంటూ ఒకసారి పురుషుడుగా, ఇంకోసారి స్త్రీగా నపుంసకుడుగా తిర్యగ్జంతువుగా చస్తూ పుట్టుతూ ఉంటాడు. ఒక బాధ తప్పించుకోవడానికి చేసే కర్మను మాని మరోకర్మ చేస్తాడు. కాని నెత్తిన భారమైందని భుజంమీదకు భారం మార్చుకొన్నట్లే ఆ భారం, దుఃఖం, తప్పని సరిగా ఉంచుకొంటూనే ఉంటాడు. వాసనల కారణానే దాన్ని అలా భరించుతూ ఉంటాడు.

ఈ దుఃఖానికి ప్రతిక్రియ కర్మమాత్రం కాదు-భక్తి ప్రతిక్రియ. కర్మ ఎందుకు కారాదు? బరువుగా వుంటే

డించినప్పుడా బరువు తగ్గటల్లేదా? తగ్గినట్లుండి తత్కాల సుఖాన్నిచ్చినా మళ్ళీ ఎత్తుకోక తప్పదు. ఆ విషయంమీద ఆసక్తి వదిలేవరకు. ఆ విషయాన్నొదిలి ఇంకో విషయాన్ని అందుకోరాదా అంటే-అదీ బరువే అవుతుంది ఒక క్షణంలో. అందుచేత కర్మకల్ల కర్మఫలం వదలటం అబద్ధం విషయాన్ని వదలితే ఏమవుతుంది? సగా పూర్తి వైరాగ్యంవల్ల ఏమవుతుంది? ఆ భగవంతుని ఆశ్రయించితేనే ఆ పూర్తి వైరాగ్యం అయినా - నిలిచేది అందుకే భక్తి కావాలి. ఏ కర్మయినా వాసన నుంచి పుట్టిందే అయి ఉండటంచేత కర్మఫలాన్ని కర్మత్రోసివేయజాలదనేది నిజమైనమాట.

మరోశంక-అజ్ఞానం చేతనే వచ్చింది దుఃఖం అంటున్నాం. అలాటప్పుడు ఇక వచ్చే దుఃఖఫలం కూడ అజ్ఞానజమే కనుక అబద్ధమేకదా- దానిని నివర్తింప చేయాల్సిన అవసరమేమిటి? సమాధానం ఏమంటే-స్వప్నం అబద్ధమేనని తెలుసు, జాగ్రతకు వచ్చి అలా అనుకొంటాముగాక. కాని స్వప్నానుభవం ఇంకా వేధిస్తూనే ఉంటుందే! అది ఎందుకనంటే స్వప్నంలోనూ జాగ్రతలోనూ కూడ అనుభవిస్తున్న జీవుడొక్కడే గనుక. జీవుడికి ఎలా అయితే భగవంతుని (విజ్ఞాతుని) విస్మృతి కలిగి ఉపాధిలో జేరి ఉపాధి సంబంధమైన వ్యసనాలు కలుగుతున్నాయో అలాగే ఈ దుఃఖాల నుంచి విడివడాలని తన్మార్గవర్తనుడు కావడానికి భగవదనుగ్రహమే కారణం. మరుపువల్ల సక్తి వచ్చింది. సక్తివల్ల జన్మ వచ్చింది జన్మవల్ల కర్మలొచ్చినయి. కర్మలవల్ల మళ్ళీజన్మలూ కర్మలు వస్తున్నాయి. ఈ కర్మలవల్ల దుఃఖాలొస్తున్నాయి! దుఃఖాల పోగొట్టుకోడానికి భక్తి మార్గమనుసరించాలి- ఈ "జ్ఞానభక్తి

మార్గమే పరమార్థం అనడమేగాని "భగవంతుని అనుగ్రహం వల్లనే మొదట్లో సక్తి కలిగింది. దానివల్లనే చివరలో భక్తి కలిగిందీ అనేది పరమమైన సంగతి.

ఐతే ఆ భక్తి ఎలా వస్తుంది?

దానికి గోవింద కథాకర్ణనమే కీలకం. ఆయన కథలను శ్రోత్రాలనే అంజలులతో పట్టి త్రాగాలి. భక్తుల సహవాసం ఉండాలి. ఆ సహవాసం లేకపోతే – కేవలం ఇంట్లో కూర్చుని భజిస్తామంటే–అది అభిప్రాయాన్ని బ్రతుకులోకి తోస్తుంది. సహజంగా ఈ శరీరానికిగాను ఇంద్రియాలు కోరే విషయ చింతనమే మనసును ముంచెత్తుతూ ఉంటుంది గాని సర్వేశ్వర కథామృత వాహినియందు మనసును రతి చేయనీదు.

నైష్ఠికులు వేద వర్తనులై నిరంతరం మంత్రాలు చదువుతూ కర్మమీదనే మనసుంచుతారు. వారు ఆ కర్మను చేస్తూ పరమేశ్వరుని మీదనే మనసుంచక పోయేటట్లయితే ఆ కర్మ, భక్తికి దారితీయదు. ఈ లోకాచారాన్ని పాటిస్తూ యజ్ఞ యాగాది కర్మలు చేస్తూ పురుషార్థాలపై బుద్ధిపెట్టుకొని ఉంటే చాలదు. వేదవాద రతులు అది చాలంటారు. కాని అది సరి కాదు. వారు తెలిసిన వారు కారు. వేదం చెప్పింది–ఆత్మ తత్త్వమేననీ పరమాత్మేననీ' ఏకర్మ చేస్తున్నా మతినావహించి ఉండదలిగిన భక్తే ముఖ్యమనీ.

అందుచేత ఓ ప్రాచీనబర్హి మహారాజా! ఈ జ్ఞాన మెరిగి భగవంతుని ఆశ్రయించి భక్తి మగ్నుడవు కావాల్సింది. ఈ కర్మలపై ఆసక్తి వదలు. ఫలంకోసం చేసే యజ్ఞాల్లో

వచ్చిన మేకలు నరకలోకంలో కొమ్ములు నవరించుకొంటూ ఉండి, నీవు వెళ్ళిన క్షణాన పొడిచి చీల్చివేయాలని చూస్తున్నాయి సుమా అని నారదుడు ప్రాచీన బర్హికి చెప్పాడు. పురంజనుడి ఆఖ్యానంతో సుదీర్ఘమైన ఈ జ్ఞాన విషయం తెలియ చెప్పాడు.

54. జ్ఞాన భక్తి

నారదుడు ప్రాచీనబర్హికి పురంజనుని కథగా జ్ఞాన విషయం అంతా బోధచేసి పరమ ముఖ్యమైన కొన్ని విషయాలు చెప్పడం అరంభించాడు. నారదుని యోగ్యత-గురువుగా-అత్యంతోత్కృష్టమైనదనే విషయం మనం ఎరగవలసి ఉంది. ఆయన హాస్యం మన తెలియని తనంవల్ల కలుగుతున్నది. మహా సముద్రం ప్రశాంతంగా ఉందంటే సముద్రం ఒకసారి చూచివచ్చిన వాళ్ళు హాస్యమని వక్కాన నవ్వుకొంటారు. వాళ్ళకు వాగలు మాత్రమే తెలునుగనుక ఆ ప్రశాంతత అంతరాంతరాల్లోకి ఓడల్లో వెళ్ళిన వాళ్ళకు మాత్రమే తెలుస్తుంది. అందుచేత నారదుని హాస్య పురుషుడుగా అనుకొన్నందువల్ల కేవలం వినోదమేగాని విజ్ఞానంరాదు. ఆయన అన్న ప్రతిమాట ఒకబోధ- అని తెలిసికొని అలా ఆలోచిస్తేజ్ఞానం ఎరిగి భక్తినిపొంది ఈ భవసాగరం తరింపవచ్చు. ఆయన చెప్తున్నాడు. రాజా! సున్నితంగా పుష్పం మీద వ్రాలిన తుమ్మెద గ్రహించేటట్లుగానే యజ్ఞ యాగాలు చేసి యజ్ఞ శిష్టామృతాన్ని పొందితేనేం? అనుకోవద్దు. ఒకటి తర్వాత ఒకటికి తుమ్మెద వెళుతున్న మాదిరిగానే జీవుడు మృగిని కలిసి పొందుదామని వెనుక ప్రక్కలు చూడకుం

డానే అడవినంతనూ తిరుగుతున్న మృగం వేటగాళ్ళ వల్ల చస్తున్నట్లు దుఃఖాల్లో కూరుకు పోవటంఅవుతుంది. అన్నాడు. ఈశ్వరునే ధ్యానించు అన్నాడు.

అందుకు ప్రాచీన బర్హి- ఋషీశ్వరా! ఒక సందేహముంది. వివరించాల్సింది. ఇంద్రియాలు ఆ భగవంతుడెవరు అనేది పట్టుకోలేనప్పుడు ఆయన ఉనికి సంశయాస్పదం కాదా? పురుషుడు దేహాన్ని పొంగి కర్మలు చేసి ఆ కాయాన్నక్కడే వదలివేసి వెళ్ళిపోతున్నాడు కదా! ఇక్కడి కర్మల ఫలాన్ని ఆ వెళ్ళిపోయిన వాడెలా ముందు జన్మల్లో పొందగలుగుతాడు? కర్మ ఇక్కడనే పూర్తి అయిపోతూ ఉండగా ఫలం ఎప్పుడో ఎలా కలుగుతోంది? అని ప్రశ్నించాడు. నారదుడు చెప్తున్నాడు.

అందుకే జ్ఞానమనే తత్త్వ విషయం ఎరిగి భగవంతుని పట్టుకోవాలి. జ్ఞానభక్తే ముఖ్యమైంది.

ఇక కర్మఫలం తరువాతి జన్మలో ఫలమివ్వటం ఎలాగనే సంగతి స్వప్నావస్థలో ఈ నిద్రించి ఉన్న శరీరం అవయవాలూ కదలికపడి ఉంటయి. మనసు క్రొత్త రూపాలు ధరించి ప్రయాణించి ఎన్నో అనుభూతుల్ని పొందుతూ ఉంటుంది. అక్కడకూడ శరీరం ఉండి పనిచేస్తున్నది కదా! అది మనసే అవుగాక-దాన్ని లింగ శరీరమంటారు. ఇక్కడ స్థూల శరీరం అక్కడ లింగ శరీరం ఒకే సమయాన ఉన్నా లింగ శరీరం అనుభూతుల్ని పొందుతోంది. స్థూల శరీరాని లేకేమీ లేదు. కనుక రెండు శరీరాలున్నవనేది నిజం. ఇక

ఇక్కడ చేసిన కర్మలకు లింగ శరీరం కొంత స్థూల శరీరం కొంతగా కారణమై ఉంటయి. లింగ శరీరం చేసిన మనః ప్రవర్తనవల్ల పుణ్యం అనీ పాపమనీ ప్రాప్తించడమే ఫలం. దానిని లింగ శరీరం స్థూల శరీరాన్ని వదలిం తర్వాతైనా అనుభవించాల్సిందే. భౌతికమైన కర్మఫలం అనగా-పుణ్యం పాపం-గాక మిగిలిన ఫలం అప్పటికప్పుడు స్థూల శరీరం పొందుతుంది.

ఐతే స్థూల శరీరం చేస్తున్న దానాని వచ్చే పుణ్యం, లింగ శరీరం తరువాతి స్థూల జన్మలో ఎలా అనుభవిస్తోంది అనే సందేహం వదకు. ఆ దానం చేయడంలో అహంకారం మమకారం కలిగింది లింగదేహమేగాని స్థూలదేహం కాదు. అందుకని తత్ఫలం ఈ జన్మలో అనుభవించకపోతే తరువాతి జన్మలోనైనా ఆ లింగశరీరం అనుభవించక తప్పదు. స్థూల శరీర మయితే నశిస్తోందిగాని ఎన్ని జన్మలెత్తినా లింగ శరీరం ఒకటే కదా! అందుకే ఆ తరువాతి జన్మలో కారణం తగినంత లేకుండానే - అంటే దానంచేసి పుణ్యం సంపాదించకుండానే పాత పుణ్యంవల్ల ధనం కూడి రావటం అనుభవిస్తాడు. లింగ శరీర కర్తృత్వం వల్లనే ఈ ఫలితాలు కలుగుతవని తెలిసికొను. అంతేగాక—

జ్ఞానేంద్రియాలూ కర్మేంద్రియాలూ కర్మలను చేస్తుంటే మనిషి చిత్తం అనుభవిస్తూ ఉంటుంది. ఉంటాడు. అలాగే చేసిన కర్మల నూర్చిన అహంకార మమకారాలు కూడ చిత్తం (మనిషి) మీద ప్రభావాన్ని కలిగి ఉంటాయి. ఆ ప్రభావం లింగ దేహంలో జితించటం కూడ కద్దు. అదే వాసనా

రూపంగా నిల్చిపోతుంది. ఇది ఎలా గ్రహించవచ్చునంటే ఒక్కొక్కచోటుకు మనిషి క్రొత్తగా వెళ్ళి క్రొత్తవాళ్ళను కలుస్తాడు. అయినా వాళ్ళందరు అదివరకు అచోట కలిసి నట్లుగా ఆ మాటలే మాట్లాడినట్లుగా జాగ్రతలో నుండగానే మనసులో (లింగ శరీరంలో) అనుభూతి అవుతుంది. అదివరకే ఇది ఒకసారి జరిగింది అనిపిస్తుంది. అది పూర్వజన్మకు చెందిన వాసనే సుమా. ఇది ఇలా ఎందుకు అనుభూతి అయింది అంటే ఈ జన్మలో సంభవించే ఏదీ కారణంగా అవగతంకాదు. ఆ అనుభూతి అప్పుడే కలుగదేమి అంతకు ముందు ఏల కలుగ లేదు మనసుకి బుద్ధికి తెలియ జెప్పదగిన కారణం. అది ప్రారబ్ధయోగంగా సంప్రాప్తించడమే.

కాని, సద్గురుబోధితుడై పరమాత్మ గురించిన జ్ఞానాన్ని సతతమూ కలిగి తత్త్వమును గ్రహించయితే.– చంద్ర కాంతి ఆకాశమంతటనూ విస్తరించి యున్నప్పుడు, రాహువు అడ్డు పడినట్లుగా కన్పించినా అలాంటివి కేవలం భ్రమ అని తెలుస్తుంటుంది.

ఇంకొక సందేహం రావచ్చు— స్థూల శరీరం లేకపోతే లింగ శరీరానికి ప్రత్యేకంగా కర్తృత్వమూ అహంకారం వచ్చే అవకాశం లేదుగనుక ముక్తిని పొందడానికి అవకాశముంటుంది కదా అనుకోవచ్చు. లింగ శరీరంతో ఉండినవి (చిత్తములో ఉన్న) కేవలం అహంకార మమకారాది వాసనలూ చైతన్యమైన జీవుడున్నూ, అహము మమత్వాదులూ నశిస్తే, చిత్తం నశించినట్లై అప్పుడే జీవునకు ముక్తి. అది

నశించటమెలాగ? కేవలం స్థూల దేహం ద్వారానే అది సంభోవం, అవి సంతృప్తిపడి నశించిపోవాలి. అందుకే లింగదేహమున్నంతవరకూ స్థూలదేహ సంబంధమైన అహంకార మమకారాలుంటూనే ఉంటయి.

ఉదాహరణకు సుషుప్తిలో నున్నవాడికి ఇంద్రియాలు పనిచేయటల్లేదు గనుక అహంకారం మమకారం పైకి కన్పించవు. బాల్యంలో అహంకారాదులు అగుపించవు. ఆ మాత్రం చేత అవి లేనే లేవనటం ఎలా సరికాదో లింగదేహంలోనూ అవి లేవనటం సరికాదు, అందుకే ఆ చిత్తమే సంసరణం అనేది,

విను మదిగాన భూవర యవిద్య లయించుటకై రమాపతిన్
ఘన జనదస్థితి ప్రళయ కారణభూతుని బద్మపత్రలో
చను బరమేశు నీశ్వరుని సర్వ జగంబు దదాత్మకంబుగా
గనుగొనుచుం దదీయ పదకంజములర్థి భజింపుమెవ్వడున్.

ఇదే జ్ఞానభక్తి, ఈ భక్తిని ప్రపంచంలోనే చేయాలి. సర్వప్రపంచం ఆ భగవంతుడేనని ఎఱిగి దర్శించాలి. ఇందువల్లనే ముక్తి రాగలదు గాని ఇతరాల వల్లకాదు.

భాగవత కథలు

పంచమ స్కంధము

55. ప్రియ వ్రతుడు

బాబాయి కథలు చెప్తున్నాడు!

భాగవతంలో ప్రథమ స్కంధంలో శ్రోత, వక్తల పరిశుద్ధత ఎలా ఉండాలో చెప్పారు. రెండవ స్కంధంలో వేదవ్యాసుడు భాగవతం వ్రాయడంలోని ఆశయం తెల్పి జ్ఞానభక్తి ముఖ్యమని చెప్పారు. అంతేకాదు, భగవానుని గొప్పతనం చెప్పడానికి విరాట్ పురుషుడి ఆకారం వర్ణించారు. వాని ఆరాధన నిర్గుణారాధనే నన్నారు. తృతీయ స్కంధంలో సృష్టితీరు ఎలాంటిదో వివరించి, మోక్షం పొందడానికి పరమాత్మను గూర్చిన అనుసంధానమే ప్రధానమన్నారు. చతుర్థ స్కంధంలో సృష్టిలో పుట్టిన వ్యక్తికి కర్తవ్యం ఉందనీ— అది ధర్మార్థ కామ మోక్షాలను గడించడమనీ చెప్పి- దానిని పాటించి గడించిన వారి కథల్ని వివరించారు. కర్దముడూ వానిసంతతి ధర్మవర్తనాన్ని, ధ్రువుడికథ, అర్థ సంపాదనాన్ని పృథు చక్రవర్తి కథ కామితాలను ధర్మం ద్వారా గడించి తరువాత మోక్షమందటాన్ని, ప్రచేతసులనూ ప్రాచీనబర్హికి మోక్షమార్గం నారదుడు బోధించటం పురంజనోపాఖ్యానం అనే కథల్ని మోక్షమార్గాన్ని చెప్పడానికి వివరించారు.

ఇప్పుడీ పంచమ స్కంధంలో- ఈ క్షరాత్మకమైన ప్రపంచంలో పుట్టిన మనకు- తక్షణం శరీరాల్ని వదిలేసి- అజ్ఞానం వదలి- జ్ఞానం పొంది మోక్షం గడించట మొక్కటే కర్తవ్యమా?" అన్న సందేహానికి అక్కర్లేదంటూనే ఈ

గృహస్థ జీవితమనే సంసారాన్ని నడుపుతూ ఎలా జ్ఞానాన్నీ- మోక్షాన్నీ- గడించేది? అనే సంగతిని చెప్పి శంక తీర్చడానికి ప్రియవ్రతుని కథ ప్రారంభిస్తున్నారు! మోక్ష సాధనలో మానవుడికి కలిగే చిక్కులు తీర్చడాన్ని వ్యాస మహర్షి చేపట్టి భాగవతం వ్రాశాడనేది స్పష్టమనిపిస్తుంది. పంచమ స్కంధంలో ఋషభుడుగా పరమాత్మ అవతరించి ధర్మార్థ కామాలను గడించి సర్వాతీత పరమహంస తత్త్వాన్నెలా అవలంబించాలో స్పష్టీకరించారు.

స్వాయంభువుని కుమారుడు ప్రియవ్రతుడు. ఇతడు మోక్షార్థి, అందుకని పెళ్ళి వద్దని అడవులకు బయలుదేరాడు. ఇది బ్రహ్మకు సరిగా అనిపించలేదు. తన మనవడి దగ్గరకు వచ్చి, గార్హస్థ్యం చేపట్టవలసిందని బోధించాడు. విష్ణుమూర్తే తనను ఈ ప్రియవ్రతునికా విషయం బోధ చేయుమని చెప్పడం చేత తాను వచ్చి ఆ సంగతి చెప్తున్నట్లు కూడ చెప్పాడు, భగవంతుడికి సృష్టి సరళి నడుస్తుండటమనేది ఇచ్ఛ అన్నాడు.

"నాయనా! ఈ విశ్వం ఆ విష్ణుమూర్తి అధీనం!! ఇక్కడి జీవునికి ఏ ప్రత్యేకాధికారం లేదయ్యా! నువ్వే కాదు- నేను కూడ ఈ ప్రకృతిలో పడుచుండి ఉన్న గుణాల వల్లనూ, వేదం వల్లనూ బద్ధుడనై ఉన్నాననేది తెలిసికొను. ఎద్దు 'ముక్కుత్రాటి'కి బద్ధమై ఎలా ఉంటుందో అలా!! ముక్తి పొందటానికి జితేంద్రియుడు కావటం ముఖ్యం, గృహస్థుగా ఉన్నా జితేంద్రియుడైతే, మోక్షం పొందగలడు. శ్రీనారాయణ చరణారవింద ధ్యానం అనే దుర్గాన్ని ఆశ్రయించి గృహస్థు

అరిషడ్వర్గాల్ని జయిస్తాడు. నీవూ అలాగే గృహస్థుడవై ప్రారబ్ధో పభోగాల్ని అనుభవించి ముక్తిని పొందు. ప్రారబ్ధం అనుభ వించక పోతే ముక్తి సంభవించటం ఎలా?" అన్నాడు.

ప్రియవ్రతుడు బ్రహ్మమాట ప్రకారం గృహస్థు అయి నాడు. పైగా "శ్రీహరి పాదాంబుజ చింతనం దగిలి- నిత్యా నందమున్ బొంది- దుర్భర రాగాదులం బారద్రోలి- ప్రజలన్ బాలించె నత్యున్నతిన్"

మనిషి కేవలం 'జ్ఞానిని' అనుకొని జడుడయినంత మాత్రాన ప్రయోజనం లేదు. నేను- పరమాత్మనూ- అను కొంటూ ఉన్నా చాలదు. నీవు వేఱుగా ఉండి పరమాత్మ వేరుగా ఉండటమే అవుతుంది. నేను అనే ప్రసక్తి లేదు "నీవు వున్నావనే భక్తి" ముఖ్యం. ఇది తెలియజెప్పటానికే ప్రియ వ్రతుని కథ వ్యాసమహర్షి చెప్పాడు.

ప్రియవ్రతునకు పదిమంది కుమారులూ ఒక కుమార్తె. అందులో కొందరు పరమహంస యోగమాచరించారు. ప్రియ వ్రతుడు మేరు పర్వత ప్రదక్షిణం చేశాడు. సూర్యుడు మేరు వుకు ఒక ప్రక్క నున్నపుడు రెండో ప్రక్క చీకటిగా ఉండటం చూసి, తాను భగవదుపాసన వల్ల ఒక కాంతివంత మైన రథం సంపాదించి రెండో ప్రక్క తాను దానిలో ఎక్కి తిరుగుతూ కాంతిని ప్రపంచానికి ప్రసాదించాడు. అలా తిరగ డం వల్లనే ఆ రథనేమి కారణంగా ఏడు సముద్రాలూ సప్త ద్వీపాలూ ఏర్పడ్డాయి, ఆ ద్వీపాలకు తన ఏడుగురు కుమారుల్ని రాజులుగా చేశాడు. ఆ తరువాత సన్న్యసించి భక్తి ద్వారానే ముక్తిని పొందాడు.

అరణ్యంలోకి వెళ్ళినా, కామక్రోధాదులు వెంటపడతాయి! గృహంలో ఉంటే వ్యవహారం చేయాల్సిందే! కాని ఆ వ్యవహారాలను- రాగద్వేష రహితంగా చేయడం నేర్వాలని బోధ! అలాంటి గృహస్థు అయినట్లయితే ప్రియవ్రతుడిలా ముక్తి నందవచ్చుననేది ముఖ్యమైన మాట! భగవంతు డాశించిన విధంగా నిర్మోహుడై భగవానుడే తన ద్వారా ఈ కార్యాలు చేయుమన్న అంతరంగ ప్రబోధం పొంది ప్రపంచంలో ప్రతి కాలి- భక్తుడై! ఇదీ ప్రియవ్రతుని కథలోని రహస్యం. భగవద్గీతలో చెప్పిన బ్రాహ్మీస్థితి ఇదే!!!

ప్రపంచంలో ఎన్నో రకాలవారుంటారనేది మరువ కూడదు. ఆ ప్రియవ్రతుడి కుమారుడు అగ్నీధ్రుడు. ఇతడు దేవుని గూర్చి తపసు చేసి- కుమారుని కనాలనుకొన్నాడు. బ్రహ్మ అప్పుడు పూర్వచిత్తి అనే అప్సరసను ఆయన ముందుకు పంపాడు. ఆమెను పెండ్లి చేసికొని భూస్వర్గ భోగాల ననుభవించి పిల్లల్ని కన్నాడు. తొమ్మండుగురు పుత్రులు కలిగారు. అగ్నీధ్రుడు యజ్ఞాలు చేసి చివరకు సత్య లోకం పోగలిగాడు. అప్పటికీ ముక్తి రాలేదని అర్థం. అనుభ వించి వేయటంవల్ల పాత వాసనలు నశించవచ్చు. కాని అప్సరను చూచిన అగ్నీధ్రుడులాగా- క్రొత్త వాసనల్ని తూర్చుకొంటే ముక్తి త్వరగా రాదు. ఇంతకూ ముక్తినందిన వాడు ప్రియవ్రతుడు గాని, అగ్నీధ్రుడు కాడు!

56. ఋషభావతారం

అగ్నీధ్రుడి కుమారుడు నాభి. ఇతడు పుత్రుడి కోసం యజ్ఞం చేశాడు. యజ్ఞగుండంలో నారాయణమూర్తి ప్రత్య

క్షమై తానే 'నాభి' కి కుమారుడై పుట్టబోతున్నట్లు చెప్పాడు. భగవంతుడు తానై అవతరించుతూ ముందే అలా తెలియజెప్పి పుట్టటం సర్వసాధారణమై ఉండటం చూస్తాము పురాణాల్లో. సామాన్య జనాలకు బోధలు చేయడానికి పూర్వం తానే భగవంతుడనే సంగతి చెప్పి అందుకు నిదర్శనాలు చూపితే గురి ఎక్కువగా వారికి కలుగుతుందని కావచ్చు! బోధ చేయడానికి అది ఒక మార్గం. నాభికి ఋషభుడుగా పుట్టే ముందు భగవంతుడు తానలా పుట్టుతానని చెప్పడం- శ్రీకృష్ణుడు పుట్టిందగ్గర్నుంచే, తాను భగవంతుడ్నని చెప్తూనే జీవితం నడుపటం తమ బోధలు పరమాత్మ సంబంధమైనవి గనుక - నిదర్శనాపూర్వకంగా ఉండాలనే ఆశయంతో అలా చేశారు అనిపిస్తుంది!

పరమహంస తత్త్వం ప్రజలకు తెలియజెప్పి తానలా ప్రవర్తించి ఆదర్శాన్ని తెలియజేయడమే ఋషభావతార ఉద్దేశ్యం.

నాభి ఋషభునికి పట్టంగట్టి రాజ్యం వదలివెళ్లి బదరికాశ్రమంలో భక్తిపరుడై కొంతకాలం గడిపి పరమపదం పొందాడు.

ఋషభుడు భక్తిమార్గాన్ని ప్రధానంచేసి చెప్పక పరమహంస మార్గం తెల్పాడు- ఎందుకంటే ఇది కర్మభూమి. కర్మలు చేసి భౌతిక ఫలితాల్ని పొందచ్చు. కాని, చేయాల్సిన కర్మలవల్ల ముక్తి పొందాలంటే ఏ కర్మలు చేయాలనేది ఆలోచించాడు. వేదాధ్యయనం చేశాడు. నూర్గురు పుత్రుల్ని కన్నాడు. తాను విశుద్ధుడై పుత్రులను సన్మార్గుల్ని చేశాడు. వారిలో తొమ్మండుగురు రాజరికం చేశారు. తొమ్మండుగురు మంత్రి

త్వం చేశారు. మిగిలిన ఎనభయి ఇద్దరూ బ్రాహ్మణోత్తములైనారు. ఇది ముఖ్యమైనమాట! ఒకే కుటుంబంలోనే పుట్టి వేరే కులంలోని వాళ్లుగా పరిగణించడం అసంభవమే గాని, ఉత్తమమైన జ్ఞానం పొందటం చేత బ్రాహ్మణవర్యులుగా- కులస్థులుగా కాదు- అవడానికి అభ్యంతరం లేదన్న మాట గొప్ప మాట కదా!

ఋషభుడు నూరు యజ్ఞాలు చేసినా ఐహిక ఫలం కోరలేదు. అలా అతడు సత్పథగామి అయినాడు చివరకు రాజ్యాన్ని పుత్రుల కప్పగించి బ్రహ్మావర్త దేశం వెళ్ళి మహాత్ముల్ని కలిసి, సభ చేసి, తన కుమారులందర్నీ పిల్చి తత్త్వబోధ చేశాడు. అందులో 1) మనిషి అనుసరించాల్సిన సూత్రాలూ 2) రాజ్యపాలనం ఎలా ఉండాలనేదీ 3) పరమహంస ధర్మమేమిటనేదీ— వివరంగా చెప్పాడు.

మనిషి అనుసరించాల్సిన సూత్రాలేవంటే- 1) కామాన్ని పెరగనీయక పోవటం 2) తపను చేయటం 3) వృద్ధుల్ని దీనుల్ని రక్షించటం 4) దుష్టుల్ని చేరకపోవటం 5) మహాత్ముల్ని చేరటం అనేవి. మహాత్ములంటే సమచిత్తులూ, శాంతులూ సకల భూత దయాపరులని అర్థం. అంతేగాక భక్తి, నిర్వైరత సౌమోపశమాలు ఉండాలి. ప్రాణేంద్రియాల్ని గెలవాలి. కర్తవ్య పరిత్యాగం చివరకు చేయాలి. చివరకు అంటే భక్త్యాదుల ననుసరించి ఉండటం వల్ల తనూ తన అవయవాలూ కేవలం ఆ పరమాత్మ భావించిన పనులకు సమర్పణమై పోయిన భావం ఒక్కటే నిలుస్తుంది, అప్పుడని అర్థం. అప్పుడు గాని విజ్ఞ దేహం పరమాత్మలో చేరలేదు. శిష్యుల్ని, యోగ

మతి కలవారుగా మలచాలి గాని, కర్మపరులుగా చేయటం కాదు! వారు మోక్షం పొందాలనడం గదా ఆశయం! నాయనా నీవింజినీరు కావాలి అనడం కంటే భక్తుడవు కావాలని పిల్లలకు బోధ చేయటం అవసరం. ఇంజినీరయినా సరే, భక్తుడవు మాత్రం అయి ఉండాలి అనేది కీలకం.

ఇక ప్రజాపాలనం విషయంలో—ఎక్కువ తక్కువల్ని పాలించాల్సిందే నన్నాడు. చెట్లు, పాములు, జంతువులు మనుష్యులు, ఇవి ఒకటి కంటె తరువాత వచ్చేవి గొప్ప. ఆ పైన మనుష్యుల కంటే సిద్ధులు, విబుధులు, గంధర్వులు, సురలు, ఇంద్రాది దేవతలు, దక్షాదులు, భర్గుడు, బ్రహ్మ. విష్ణు, వీళ్ళు గొప్ప, విష్ణువు బ్రహ్మ పదార్థ తత్త్వవిదుల్ని ఆదరిస్తాడు. అందుచేత పద్యుడైన విప్రుడు మీకు ఆరాధ్యుడు, అంతకుపై వాడు నిరాకారే! ఈ పద్యుల్నెరుగడానికి బ్రాహ్మ పదార్థ తత్త్వం ఎఱుగవలసిందే. శమదమాదుల్ని కలిగిన వారిని ఎఱిగి భజించాలి. అప్పుడే- మాయ- అనేది నశించేది.

పరమహంస తత్త్వం మాటల్లో చెప్తే చాలదు అన్నాడు ఋషభుడు. అందుకని తన కుమారుడైన భరతుని రాజుగా చేశాడు. తాను దిగంబరుడై పిశాచిలా అవధూత వేషంలో ఇల్లు వదలి వెళ్ళాడు. అదే మోక్షానికి మార్గమని సూచన. అలా దేశ దేశాలూ తిరుగుతున్నాడు: కొట్టినా తిట్టినా ఉమ్మినా లెక్క చేయడు; మాట్లాడడు, దేహాభిమానం కలగదు. కేవలం భగవద్ధ్యానపరుడై వెళ్తున్నాడు.

వెంట్రుకలు జడలు కట్టినయి, వంటినిండా ధూళి పట్టింది. అవికారియై ఒకచోట పడిఉన్నాడు. తింటూ త్రాగుతూ

మూత్ర పురీషాలు వదుల్తూ అందులో పడి దొర్లుతూ ఉంటు న్నాడు. చెడువాసన అతడ్ని ఆశ్రయించలేదు. అది చిత్రం! పైగా సువాసన పరిమళిస్తోంది. ప్రేక్షకులు అతడు మహాత్ము డనే భావం వ్యక్తం చేస్తున్నారు. అతడికి మాత్రం అన్న పానాలూ, మూత్ర పురీషాలూ ఒకే అనుభూతి నిస్తున్నాయి.

సిద్ధులు కలిగినయి ఆయనకు. కాని ఆయన వాటి నుప యోగించలేదు. ఎందుచేత అనే ప్రశ్నకు- శుకుడు చెప్పాడు: "మనసును నమ్మరాదయ్యా! వాటిని గ్రహిస్తే కామక్రోధా దులు పెరుగుతయి. అందుకే ఆయన గ్రహించలేదు" అన్నాడు. చిత్తమనేది, జారిణీ జారుల కెలా కామాన్ని కలిగిస్తుందో ఈ సిద్ధులనూ అంతే నన్నాడు. అయితే యదృచ్ఛాలాభ సంతుష్టి అనేది సాధనాంశమే గదా అనిపిస్తుంది! అది బలహీనులైన వారికి మొదట్లో చెప్పిన చిట్కా-గానీ, మహాత్ములకు కాదు- అని చెప్పాడు శుకుడు!

అవధూత సంతత ధ్యానపరుడు. అతడికి శరీరం సంగతి పట్టదు. మనసూ బుద్ధి అహంకారం- ఈ మూడూ విజ్ఞదేహం, అవి అతడిలో శరీరంమీది ఆశ నొదలి క్షేత్రజ్ఞుని ఆరాధిస్తూ ఉండిపోయినయి. కుమ్మరి చక్రం త్రిప్పి వదుల్తాడు. ఆ తర్వాత కూడ అది తిరుగుతూనే ఉంటుంది. అలాగే అతడి స్థూల శరీరం తిరుగుతూనే ఉంది! విజ్ఞదేహం ఆత్మలో జేరి పరమాత్మ స్థితిలో ఉంది. ఋషభుడా స్థితిలో నోట్లో రాయి పెట్టుకొన్నాడు. మాట్లాడే అవకాశం అలా తుడిచివేశాడు. అడవిలో వెళుతున్నాడు. బడబాగ్ని చుట్టు ముట్టింది. అందులో స్థూల శరీరం దగ్ధమైంది. అతడు ముక్తి నందాడు.

అవధూత ఆనందపూర్ణుడై ఉంటాడు. బయటి ప్రజలకా సంగతి స్పష్టంకాదు. మన వర్తనం వేరు. డబ్బు సంపాదించి నలుగురూ ఆ సంగతి తెలిసికొన్నారో లేదో అని పరీక్షిస్తాం!! అవధూత తన నిష్ఠ చూడాలనే అనుకోడు. అందుకని అతడి కంత ఆనందం! ఇతర్లకది తెలీకపోయినా సరే!!

ఋషభుడు కర్మత్యాగం చేశాడని మన మంతా ముందే కర్మ త్యాగం చేయరాదు. అవధూత స్థితికెక్కినప్పుడే కర్మ త్యాగం! అలా కాకపోతే కేవలం భ్రష్టుపట్టిపోవడమే అవుతుంది. ఈ కారణం చేతనే ఋషభుడు, అవధూత లక్షణాలను నోటితో చెప్పలేదు. నోటితో బహిర్గతం అయిన లక్షణాలు విన్నవారి మేథలో నిల్చిపోతయి. ఓహో పిచ్చివాడే అవధూత అంటే! అని అర్థమవుతుంది. కాదు లోపల నిరంతర భక్తి ఉండయ్యా అంటే "ఓహో అలా పీటకు అతుక్కుపోయి సమాధి చేయాల్నో" అనే అర్థమవుతుంది. అందుకని తాను పరమహంసగా ప్రవర్తించి చూపడమే ఋషభుడు చేశాడు!

క్రమబద్ధమైన సాధన చేయాలి. భక్తి కలిగాలంటే మనసును కామ వికారం కలుగని స్థితికి తేవాలి! అందాకా వైరాగ్యం అనే సాధన చేపట్టాలి. ఇదీ ఋషభుని కథలోని బోధ.

57. భరతుని కథ

ఋషభుని నూర్గురు కుమారుల్లో భరతుడు పెద్దవాడు. అతడు కొన్ని సహస్రాల సంవత్సరాలపాటు రాజ్యం చేశాడు

ధర్మాన్ని పాలించాడు. మహారా జనిపించుకొన్నాడు. ఆ రాజ్యం పేరు 'అజనాభ'మని పిలిచేవాళ్ళు. ఈ భరతుడు పాలించిన తరువాతనే దీనిని భారతమని పిలుస్తున్నారు- అంటారు.

భరతుడు కర్మ మార్గానుసారి. ఎన్నో యజ్ఞాలు చేశాడు ఎన్నో ధర్మాలు చేశాడు. ఆ చేయడంలో పురుషోత్తమార్పణంగా చేశాడు. అదే చిత్తశుద్ధికి ఆధారం. పూర్వం ప్రాచీనబర్హి కూడ ఎన్నో యజ్ఞాలు చేశాడు కాని, అతడు పురుషోత్తమార్పణంగా చేసినట్లులేదు. అందుకే నారదుడు వచ్చి ఆయనకు బోధచేయవలసివచ్చింది.

చాల కాలానికి తన పుత్రులకు రాజ్యం ఇచ్చి భరతుడు ఇల్లుపదలి పులహాశ్రమానికి వెళ్ళాడు. పులహాశ్రమంలోవి మునులకు నారాయణమూర్తి అగుపడుతూనే ఉంటాడుట. అంతటి మహాత్మ్యంల ఆశ్రమమది. అక్కడ ఒంటరిగా ఒకచోట నుండి ఆ వనంలోని పుష్పకందమూలాది ఫలపుష్పాలతోనూ తులసీ దళాలతోనూ శ్రీశుని పూజ చేస్తూ ఉన్నాడు. దీనివల్ల విషయాల్లో అభిలాష అతడికి నశించింది. సమాధియోగి అవడానికయిన ప్రయత్నమిది!

అభిలాష ఎలా నశిస్తుంది అనిపిస్తుంది! మనను నిరంతరం తాను చేసే పూజల్లోని సంతోషాన్ని ఆనందాన్ని పొందుతుండటం చేత నశాలి. ఎల్లప్పుడూ ఆనందం అనుభవిస్తూ ఉండాలి అనేది అందుకే. Optimist భగవంతుని దగ్గరకు త్వరగా పోగలడు Pessimist కంటె. తానే పని చేస్తుంటే

లోనే ఆనందం అనుభవించగల్గేవాడు గొప్పవాడు అవుతాడంటారు. ఆనందగాంక విషాదాన్ని అనుభవిస్తూ తన పనిని చేసేవాడిని దుఃఖం అప్పుడు కలుగదమనేదేగాక చింత వల్ల మనసు ప్రత్యుపాయాలమీదనే ఎల్లప్పుడూ పరుగెత్తిందై శాంతం కల్గడానికి అవకాశం దొరకదు. అందుకని అతడు పైకెక్కే అవకాశం ఉండదు. విషయాల్లో అభిలాష అలా పెరుగుతునే ఉంటుంది.

భగవత్సన్నిధానాన్ని ప్రేమించి అర్చన చేస్తూ అందులోనే ఆనందాన్నే గడిస్తూ ఉన్నాడు భరతుడు. మహానందంతో ఉన్నాడు. ఆయన ఒకనాడు సెలయేటికి వెళ్ళి ఉదయాన్నే స్నానం చేస్తూ ఓంకారం జపిస్తున్నాడు. ఆ సమయాన ఒక గర్భిణియైన జింక ఒకటి నీరు త్రాగడానికి వచ్చింది. ఆ క్షణానే ఎక్కడో దగ్గర్లో ఒక సింహం గర్జించింది. ఆ అరుపుకు జింక భయపడిపోయి నీళ్ళు త్రాగడ మాపి ఆ సెలయేటిని దాటాలని ఎగిరి, దుమికి దాటలేక, దాంలో పడిపోయింది. ఆ పడటంలో దాని గర్భం విచ్ఛిత్తి అయిపోయి దాని గర్భంలోంచి పిల్ల స్ఖలితమై పడిపోయింది. ఆ తల్లి జింక చనిపోయింది. ఈ విషాద సంఘటనకు భరతుని హృదయం ఆర్ద్రమైపోయింది. దయ పొంగింది. ఆ పిల్లను నీటిలోంచి తీసి బయటకు తెచ్చి ఆదరించాడు, పెంచాడు ఆ ప్రేమ మనసులోకి దిగి రాగం పుట్టించిందతడిలో. అతడు ఆ రాగాన్ని వదలలేదు. జింకపిల్లను తన కుటీరానికి తీసికొనిపోయి పుత్రుణ్ణి పెంచినట్లు పెంచడంమారంభించాడు.

ఏకాంతరంగా భగవంతుడిపై ఉండాల్సిన మనసు హరిణంపై ప్రేమ అనే రాగాన్ని అనుసరించింది. మనమూ ధ్యానం చేస్తాం భగవంతుణ్ణి. కాని, కొంతసేపటికి మనసు మళ్ళీ తిరిగి విషయాలమీదకు వస్తుంది. కొంతసేపట్లికి మళ్ళీ భగవంతుణ్ని తలుస్తాం. ఆ తరువాత సినిమా మీదకు పోతుంది రాగమనేది ఎలా లాగితే అలా పోయే మనసు వల్ల శాంతి కలుగదు. మనసు సినిమా మీదకు పోయినట్లే భగవంతుని మీదకు కూడ పోయినట్లైతే భక్తికి సినిమా చూడడానికి తేడా ఏమిటి? అందుకే భగవంతుడు గీత ఇంకొక దాన్ని ప్రేమించకు అనటం. అది శాంతి పొందడానికి మార్గం.

భరతుడికి హరిణం మీద మనసు మళ్ళడం చేత అశాంతి వచ్చి పడింది. జపం కోసం కూర్చుంటూ అర్చనకు వెళ్తూ దాన్ని చూచుకొని ముద్దాడి వెళ్ళేవాడు. అది బయటకు పోతే ఏమైపోతుందోననే భయం. అది ఎలా బ్రతుకుతుంది తన నుంచీ దూరం పోతేననే ఆలోచన. నిజానికి ధ్యానం చేయడానికే అతడి మనసుకు సమయం దొరుకటల్లేదు.

ఒకనాడా జింక పిల్ల వనంలోకి వెళ్ళిపోయి తిరిగి రాలేదు. అప్పటి భరతుని మనసుకు కలిగిన వ్యథ చాల ఎక్కువైపోయింది. పుత్రుల్ని రాజ్యాన్ని సహా అన్నీ వదలివేసిన మనసు హరిణ శాబకంమీదకు పోయిందంటే అది ఏమనాలి? అతడి సంయమనం ఆ క్షణానికి తగ్గిందనే అనాలి బహుశా, ప్రారబ్ధం లెమ్మని ఊరుకోతగింది కాదనిపిస్తుంది. ఎప్పటికో తిరిగి వచ్చిందా జింకపిల్ల.

ఎంతో కాలమిలా జరిగింది. చివరకు భరతునికి చివరి కాలం ప్రాప్తించింది. ఇంకా ఆ హరిణాన్ని అత్యాసక్తితో చూస్తూనే ఉన్నాడు. మనసంతా ఆ హరిణ రూపంతోనే నిండింది. మనసు లింగ శరీరంలోది గనుక లింగ శరీరం స్థూల శరీరాన్ని విడిచిన క్షణాన హరిణ రూపం అతడి లింగ శరీరంలో చేరింది. జింకా, ఆయన స్థూల శరీరం ఇక్కడే ఉండిపోయి నయి.

లింగ శరీరంలో హరిణి ఉన్న కారణాన ఆ భరతుని లింగ శరీరానికి హరిణిగా స్థూల రూపం వచ్చేసింది. ఆయన భరతుడుగా చేసిన సంయమనం కారణంగా అతడికి పూర్వ స్మృతి కలిగింది. అంటే పూర్వం జరిగిన సంగతులు ఈ జన్మలో జ్ఞాపకంలో ఉండటం పూర్వ స్మృతి.

తన స్థితి మార్పు జ్ఞాపకమొచ్చింది. "ఎంతో గొప్ప రాజు తాననుకున్నారంతా, గొప్ప సంయమి అనుకొన్నారు జనం. చివరకు దయ అనే మిషతో రాగంలో తగుల్కొని ఈ జింక శరీరంలో చేరాను" అనుకొన్నాడు. ఆ తర్వాత మనసును భగవంతునియందే అనుసంధానం చేశాడు. అక్కడ కాలాంజన పర్వతం దగ్గర ఏకాకిగా నుండి అంత్యంలో ఆ మృగ శరీరాన్ని రాగరహితమైన వైరాగ్య స్థితినే ఆలోచిస్తూ వదలివేశాడు.

ఆ తరువాత అతడి లింగ శరీరం ఒక బ్రాహ్మణుని యింట, కుమారుడుగా స్థూల శరీరాన్ని పొందింది. ఆ తర్వాత వాని మనసు,-

కర్మబంధంబుల ఖండింపజాలు నీ
శ్వరుని సత్కృతు నిజ శ్రవణమనన
తే.గీ. ములను హరిచరణ ధ్యానములను విఘ్న
భయమునను జేసి మనమందు బాయనీక
నిలిపి సంస్తుతి జేయుచు నిలిచియుండె
భరితయశుడైన భరతుండు పార్థివేంద్ర 118

ఇతర జనులతో సంగమే వర్జించాడాతడు. సంగం చేస్తే మళ్ళీ కర్మ బంధంలో తగుల్కొంటామనే భయంతో! అందుకని లోకులకు ఉన్మత్తుడులా జడుడులా మూక బధిర మాత్రుడుగా అవుపడ్డాడు. తండ్రి చెప్పిన కర్మలు తండ్రి కోసం చేస్తున్నాడు ఏలాటి ఆసక్తిని పెంచుకోనక. గాయత్రీ మంత్రోపదేశాన్ని పొందాడు వేదాధ్యయనం చేశాడు.

తండ్రి చనిపోయేటప్పటికి తన సవతి తల్లి కొడుకులు తొమ్మండుగురూ తనూ తనతోపాటు తన చెల్లెలూ ఉన్నారు. సవతి సోదరులకు ఇతడిమీద ఏలాటి ప్రేమా లేదు. ఇతడికి ఎవరిమీదా ప్రేమ లేదు. తింటున్నాడు. ఇంటా బయటా వాళ్ళు చేయించే పనులు చేస్తున్నాడు. తల్లి తండ్రితోపాటె సహగమనం చేసింది.

భరతుడికి వృషభంలా బలమైన శరీరం ఉంది. దాన్ని చూచి ఇతడెంతో తిండి తినేస్తున్నాడని సోదరులు అతడ్ని అడవికి పంపి పొలాల్లో పని అప్పచెప్పారు. అక్కడ ఏది దొరికితే అది తిని ఉంటున్నాడు. ఇతడ్ని అంతా మందుడ

న్నారు. అతడు ఆ పొలాల్లో వీరాసనంతో కూర్చుని నారాయణ మూర్తి పాదపద్మాలను ధ్యానం చేస్తూ ఉంటున్నాడు. నియమం ధర్మం అనుసరించి చిత్తశుద్ధి చేసికొన్నా-తన గమ్యం చేరడానికి భక్తి తప్పనిసరి అనేది-బహుశ-తెలిసికొన్నాడు.

ఇలాటి స్థితిలో వృషలరాజొకడు సంతాన వాంఛతో కాళికాదేవిని పూజిస్తూ ఆమెకు నరబలి ఇయ్యాలని తలపెట్టాడు భృత్యులు ఎవరినో బలికోసం తెచ్చినా అతడు పారిపోయి దొరకలేదు, వాళ్లు భయపడిపోయి వెతుకుతూ వెతుకుతూ ఈ మందుడైన బ్రాహ్మణుణ్ణి చూచి మంచి పశువు దొరికిందని పట్టుకుపోయినారు. భరతుడు అవుననీ కాదనీ అనలేదు. అతడికి వాళ్ళు మంగళస్నానం చేయించి కట్టు బట్టలిచ్చి మృష్టాన్న భోజనం పెట్టి అర్ధరాత్రి వేళకు కాళికాలయంలోకి తీసికొని పోయారు. అక్కడికి ఆ వృషలరాజు వచ్చి, బలినీయడానికి మంత్రదీప్తమైన కత్తిని పట్టుకొన్నాడు.

భరతునకు ఇదంతా తెలీక పోలేదు. కాని లెక్కచేయక భగవత్స్మరణలో నిమగ్నమైయున్నాడు. సంయమన కర్మ, భగవత్స్మరణ అనే కర్మ రెండే అతడు చేస్తున్న సాధన. అప్పుడు కాళికాదేవి వృషలాధిపతిని కోపిస్తున్నది. బ్రహ్మభూతుడైన ఈ భరతుడి తేజం ఆ కాళీమాత కళ్ళల్లో చేరి ఆమె శక్తిని ప్రబోధం చేసింది. ఆమెకెంతో కోపం ఆ రాజుమీద కలిగింది. వెంటనే హుంకారం చేసి అట్టహాసంతో ఆ రాజునీ ఆ భృత్యుల్నీ తలలు నరికివేసింది. ఇది ఎలా జరిగింది? ఎందుకు జరిగింది అనిపిస్తుంది. ఆ భరతుని స్థితి మరి ఎలా ఉంది?

అచ్చటి విప్రసూనుడు భయంబొకయించుకలేక చంపగా
వచ్చిన వారియందు గరవాలమునందును గాళియందు దా
నచ్యుతభావముంచి హృదయంబున బట్టదలాఘ

నెంతయున్

మచ్చికతోడ నిల్పియనుమానము నొందకయుండె
నెంతయున్ (136)

ఏలాటి ప్రతిచర్యగాని చూపని భరతుడు ప్రకృతి మాతయైన కాళికా విగ్రహం ఎదుట నమ్రుడై ఉన్నాడు. పరమ కాఠిన్యులై వృషల రాజూ భృత్యులూ కూడ దేవుని పేరు చెప్పి ఆ బ్రహ్మభూతుడ్ని నరికెయ్యాలని ప్రయత్నిస్తున్నారు. కాళికాదేవి విగ్రహం ప్రకృతిలో భాగమే. అయినా ఒకానొక దివ్య శక్తికూడ సర్వత్రానూ, ఆ విగ్రహంలోనూ కూడ ఉన్నది. ఆ శక్తి వల్ల ఆ రాజూ భృత్యులూ కూడ శరీరాల్ని పోగొట్టుకోవలసి వచ్చింది. కాళికాదేవే వాళ్ల శిరసులు ఖండించి భరతుని ఒంటరిగాణ్ణిచేసిందట. భక్తపరుని రక్షించాల్సిన బాధ్యత బహుశ ఉంటుంది భగవంతుడికి అంటే అర్థం ఇదేనేమో.

లౌకిక శక్తులు ఒక్కటే ప్రపంచంలో నడుస్తున్నపన లానికి వీల్లేదు. అతీంద్రియ శక్తులు కూడ పనిచేస్తుంటయి. కాళికాదేవి విగ్రహానికి కదిలేశక్తి ఎలావచ్చింది అనుకోవటం అజ్ఞానం. అతీంద్రియ శక్తి అనేది ఉంటే దానివలనే వృషలుని మతి హఠాత్తుగా మారి తనవాళ్ళనే చంపి తనను చంపుకొనటం జరిగే ఉండవచ్చు. కథలో కలిత బుద్ధి ఆధారంగా వృష

ఋడె అందర్నీ చంపేసి భరతుడ్ని వదిలేశారంటే బాగుండే దనుకుంటాం! కాని కొందరు దాన్ని నమ్మకపోవచ్చు.

ఇది సంస్కారాన్ని బట్టి తెలియాల్సిన విషయం!

భరతుడు తిరిగి వెళ్ళి పొలం దగ్గర కావలా కూర్చు న్నాడు. కొన్ని యేండ్లయిందలా. సింధురాజ్యం పాలించే రహూగణుడు బ్రహ్మ తత్త్వం తెలిసికోవాలని కపిల మహ ర్షిని చూడాలని ఇక్షుమతీ తీరానికి ప్రయాణమైనాడు. పల్లకీలో ఎక్కి వెళ్తున్నారు.

ఆ పల్లకీని భరతుడున్న దగ్గర్నుంచి తీసికొనిపోతు న్నారు శిబిక వాహకులు. వారికి ఈ మందుడ్ని చూస్తే ఒక ఆలోచన వచ్చింది. అతడ్ని తమలో చేర్చి శిబికను మోయిం చితే ఇతడేమీ అభ్యంతరం చెప్పడనిపించింది. వెంటనే అతడ్ని పట్టుకొని పల్లకీ కొమ్ము క్రిందకు త్రోశారు. భుజం మీద కనీసం గుడ్డనయినా పెట్టకుండా. భరతుడు అప్రయ త్నంగా నడుస్తూనె ఉన్నాడు. శిబిక కదలి లోపలున్న రహూ గణునకు బాధ కలిగింది.

రహూగణుడు అందర్నీ మందలించాడు. వారంతా ఈ ముందువాడు సరిగా అడుగు వేయటల్లేదన్నారు. మళ్ళీ శిబిక కదులాడింది. మళ్ళీ రహుగణునకు బాధకలిగింది. అతడు ఈ మందుణ్ణి తీవ్రంగా విమర్శించాడు. ఐనా భరతునకు అభి మానమనేది లేని కారణాన మరుమాట లేకుండా చేతనయినట్లు శిబికను మోస్తూనే ఉన్నాడు.

తనకయితే అభిమానం లేదు ఈ రాజు గుణత్రయాలతో కూడిన మనసు కలవాడు. శమ దమాదులతో మన్న తన స్థితినే ఎరుగలేకుండా ఉన్నాడు అందుకని ఆ బ్రాహ్మణ కుమారుడు అతడికి సాయం చేయాలని రాజుతో అంటున్నాడు

"రాజా! ఇంత బలంగా ఉన్నావు. 'నీకేం బరువుగా ఉందా ఈ శిబిక'! అన్నావు. నీ వన్నది నిజం నాకు బరువూ తేలికా ఏవీ ఉండవు. బరువీ శరీరానికేగాని 'నా'కేముంది. ఈ బరువూ, భారం, రోషం, అహంకారం-ఇవి శరీరానికుండేవి మాత్రమే. "జీవన్మృతుడా"!" అన్నావుగాని మృతి అనేది 'నా'కు లేదు అదీ ఈ శరీరానికి సంబంధించిందే. ఈ దేహంతోపాటే స్వామి భృత్య సంబంధం కలుగుతుంటుంది. అది స్వపరోపం మూలాన కలుగుతుంది. రాజాభిమానివై నీవు ఆజ్ఞాపిస్తున్నావు అది నీస్వభావాన్నిబట్టి వచ్చింది

దానికి నేనేమి చేయను—చేయలేనుగాక. నా స్వభావం ఉన్మత్త మూకాంధ-జడత్వం. నన్ను నీవు శిక్షచేసి ప్రయోజనమేముంది.?" అని శిబిక మోస్తూనే వెళ్తున్నాడు

రహూగణుడు తత్త్వ విషయం తెలియాలనే కపిల మహర్షి వద్దకు వెళ్తున్నవాడు! వెంటనే ఈతడ్ని తత్త్వవేత్తగా తెలిసి శిబికదిగి వెళ్ళి నమస్కరించి "స్వామి మీరు తత్త్వవేత్తలుగా తెలుస్తున్నది. ఇలా అవధూత వేషంలో ఎందుకున్నారు. అసలు మీరెవరు? కపిల మహర్షేనా" అంటున్నాడు

"స్వామీ,-ఈ శరీర బాధ్యత లేదంటం నాకు అర్థం వటల్లేదు. ఈలోక వ్యవహారమంతా ప్రత్యక్ష ప్రమాణమై ఉంటోంది. అది "సత్పథం"లో వెళ్తే అదె సర్వత్రా సమ్మతం. అంతేగాని తమరు చెప్పిన తత్త్వం తెలిసేదెలా సెలవివ్వండి" అన్నాడు. అందుకు జ్ఞాని చెప్పడమారంభించాడు.

"రాజా! లోక వ్యవహారమె ఔపాధికం. అంటే శరీరంతో కలిగేది. అది నిత్య మనుకోనకు. "నేను" అయిన వాడె నిత్యం. శరీరం కాదు. ఇది వాస్తవంగా నమ్మితే గాని అన్నం ఉడకడానికి మంట, కుండ, నీళ్ళు ఏమ్యంఎలా ఆధారమో అలాగేఇంద్రియాలూ, పెలివి ప్రాణాలూతో జీవుడున్నపుడు వ్యవహారం జరుగుతూందని తెలుసుంటుంది. దుష్టమైనవ్యవహారం వదలి "కంజాక్ష వదనేవ" చేస్తే తిరిగి పుట్టడమనేది ఉండదు. అన్నాడు. 'భక్తి' కావాలనిబోధచేశాడని అర్థం. కాని రహూగణుడికి 'భక్తి' అంటె ఏమిటో తెలీదు. వట్టి మంచిగా ఉండటం అనుకొంటున్నాడు. నిజానికి "సత్పథం అందరూ కోరేదని, అతడన్న మాటేగా! భరతుడింకా చెప్తున్నాడు.

"చిత్తం త్రిగుణాలతో కూడి ఉన్నంతకాలం-జ్ఞానం కర్మేంద్రియాల-కలయికతో "ధర్మం ఫలాన" అన్నప్పుడు "అధర్మం ఇతరమైన ఫలాన" అని ఎలా అవుతుందో అలాగే- ఈ దేహాలు పుట్టుతూ ఉంటయి. చిత్తమే వాటిని పుట్టిస్తూ ఉంటుంది. చిత్తం గుణ ప్రవాహంచేత వికారం పొందటం వల్లె ఈ దేహాలు పుట్టుతున్నాయి. జీవుడికి ఈ స్థూల సాక్ష్య

శరీరాల రూపంగా ప్రత్యక్షమవుతూనె ఉంటుంది చిత్తం! చిత్తమయితె వస్తుతః గుణరహితమె. నూనె దీపం, వెలుగుతుంటే మసిబారుతుంది. నూనే, వత్తీ అయిపోతె స్వచ్ఛమై ఉంటుంది. అలాగే చిత్తం గుణ తత్త్వాన్ని వదిలై పరతత్త్వాన్ని పొందుతుంది. అప్పుడుగాని అది గుణరహితమై ఉండదనేది జ్ఞాపకముంచుకో.

మనసుకు ఏకాదశ వృత్తులున్నాయి - జ్ఞానేంద్రియాలైదూ, విషయాలమీద తోచే బుద్ధులయిదు - అభిమానం ఒకటీ- మొత్తం 11 వృత్తులు. వీటివల్లనె అనేక జన్మలు కలుగుతున్నాయి. ఈ మనో వృత్తుల్ని అతిక్రమించిన జీవుడు నారాయణ స్వరూపుడే. ఈశ్వరుడే జీవుడుగానై ఉంటాడు. అతడు సర్వ భూతాంతర్యామి! "నేను నే"నంటూ ఉంటాడు. ఆదె మాయ! ఈ మాయ దాటితేనేగాని జీవుడు ముక్తనంగుడు కాడు. అరిషడ్వర్గాలు జయించుమన్నా వృత్తుల నొదలి నిర్వృతి నందుమన్నా, మాయను తరించుమన్నా, చిత్తం విషయాసక్తం కాకుండా చూడుమన్నా, మనసునరికట్టుమన్నా అన్నీ ఒకటే సాధన.

మనసు నిష్టంవచ్చినట్లు పోనిస్తె అది జీవుడికి శత్రువు అవుతుంది. అలాగాక మనసును కేవలం పరమ గురుడైన శ్రీహరి చరణోపాసనాస్త్రంతో గెలిస్తే పరతత్త్వం పొందే మార్గం అదే! అందుకె-

"కాన, వచ్చిన ఫలములు కర్మమూలమగుటజేసియు
సంసారమందు చిత్త మెపుడు వర్తించుచుండగా నెరుగలేవు
తత్త్వ యోగంబు మిగుల నిత్యంబటంచు. 159.

తత్త్వయోగం నిత్యమనీ దేహాదులూ వ్యవహారం అనిత్యమనీ తెలియాలంటే "భగవచ్ఛబ్దవాచ్యంబై విశుద్ధం, పరమార్థం, జ్ఞానరూపం, అయిన బ్రహ్మమొకే ఒకటి"ని తెలియాలి. ఈ భూమి ఎలా అయితే ఎన్నో పరమాణువులతో ఉన్నదో అలాగే- అవిద్యాపూర్ణమైన మనసు, ఆశయం, కాలం, నామం, బుద్ధి అనే రూపంలో నుండే ఈ మాయ వల్ల జగత్తు రెండవదిగా సృష్టి అయింది. ఈ మాయ (భ్రమ) పోతే ఇక నా జగత్తు ఉండదు. అది అందుకనే అసత్తు. అది సర్వమూ భగవంతుడేననే టట్లయితేఅది సత్తే. అన త్తే లేదిక!

సత్యంలో ఉండిపోవటం సర్వమూ (భగవంతుడని ఎరగటం) ఈ జగత్తు నుండి మోక్షమందటమే అవుతుంది. అందువల్ల ఆ సత్య స్వరూపుణ్ణి నిరంతరం ఆశ్రయించాలి. అది చేతకావడానికి బుధుల పాదసేవ చేయాలి. నరుడు వృద్ధసం సేవన చేసి సంసారంమీది మోహాన్ని వదలి, పుండరీకాక్షుడ్ని పూజించాలి. అప్పుడే పరలోకం వెళ్ళినపుడా పరమాత్మను పొందగలడు. కనుకనే సంసారంమీది మోహం పోయే జ్ఞానం హరిధ్యాన కథలవల్ల లబ్దమవుతుంది అనటం. పరలోకం వెళ్ళటమంటే అ స్థితిని పొందటమె. చచ్చిపోవాల్సిందేనా? అనేమాట లేదు. చనిపోవడమే జీవునకు లేదనేది అర్థమయితె ఆ సందేహమెరాదు.

జీవుడు మాయచే చుట్టబడి పరమేశ్వరుణ్ణి చూడలేక గుణకర్మల్ని చేస్తూ ఉంటాడు. లాభం ఆసిస్తూ ఉంటాడు.

బేహారిలా తిరుగుతూ ఉంటాడు. ఫలం కావాలి - ఫలితం కావాలి - అంటూ ఉంటాడు. కామం లోభం వంటి దొంగలు మనసులోచేరి - (ఆరుగు ఇంద్రియ విజయుడు కాకుంటె తన్ను ధర్మగుణాలనన్నిటిని దోచేస్తూ ఉంటాయి. పుత్ర మిత్ర దారా దులనే తోడేళ్ళు ఈ సంసార వనంలో నరుల స్వముల్ని భక్షిం చేస్తుంటాయి. మక్షికాలు గుబురు చెట్లున్న బావిలో పుట్టినట్లుగా దుర్జనులు దుర్దశలో పడేస్తారు. ఐనా అతడి మనసు మాత్రం విషయాల మీదకే పోతున్నదై ఈ విశ్వమే గంధర్వలోకం అని తలుస్తుంటుంది. కొరవి దయ్యాన్ని చూసి నిప్పుతెచ్చు కొందాం అని దూరదూరాలకు తిరుగుతుంటాడు జనుడు. చివ రకు ఎటుపోవాలో తెలీటల్లేకుంటాడు.

సంసారాటవి చిత్రమై ఉంటుంది. శత్రురాజులు తిర స్కరిస్తే దుఃఖపడుతూ ఇంకొకణ్ణి జయించగలననే ధైర్యంతో వాడిమీదకు వెళ్తాడు. ఒకచోట ఆ కలితో బాధపడి, ఇంకో చోట పాపకర్ముల్ని ద్రవ్యహీనుల్ని ఆశ్రయిస్తాడు. అప్పుడు అతడికి కలుగబోయేది ఆపదే!! దాహం దాహం అంటూ నీరు ...సి మడుగుల్ని వెతుకుతాడు. ఇహపరాలకు దూరులైన వారిని ...పిస్తాడు. ఇక్కడ నిప్పు ఉన్నదని ఇంకో ప్రక్కకు వెళ్ళి ...వాగ్ని నెదుర్కొంటాడు. అన్నంకోసం దాయాదుల్ని ఆశ్రయిస్తాడు. రాజ్యం పొందాలని పితృ పుత్ర భ్రాతృ శ్రేష్ఠుల్ని వధించడానికి వెనుదీయడు. ఇంత దుఃఖాన్ని అను ...స్తూ తాను గంధర్వ నగరంలోనున్న మనసుతో సున్న ...పై ప్రవర్తిస్తాడు షటకాలం. ఇం స్టంటు సినిమాలో ...ష్ట సంకటాల భూగృహంలోకి దిగి, తాను నాయకుణ్ణను

కొంటున్నట్లు అనుభూతి చేస్తాడు. ఇవన్నీ చూసి తెలిసి 'ఇవి నిజమా' అన్న ప్రశ్నకు "అంతా అబద్ధం వట్టి సినిమా" అనుకోవాలా? అవి నిజమనుకొంటే,..

అల్పధనుఁడు స్వశ్రమాస్థానముల దృష్టి
బొంద కరుల ధనము బొందగోరి
యడిగి వారివలన నవమానములబొంది
యధికమైన దుఃఖ మనుభవించు ౧౭.

మరి ఈ దుఃఖ మెలా పోయేది? అని ఆలోచించే అవకాశం లేదు. ఎందుకంటె అలాగ దాన్ని అనుభవిస్తాడు గాని దుఃఖమని నమ్మటంలేదు. అది దుఃఖం నాయనా అని ఎవరన్నా చెప్తే అది ఆ కర్మకు పరిణామం. ఇదిగో ఇప్పుడే కర్మ చేస్తాను చూడు అనే ప్రవృత్తిలోకి తిరుగుతాడు. ఎవ్వడో "అవును దుఃఖమె-అది పోయే విధముందా"? అంటాడు. "నారాయణమూర్తి ధ్యానమే దానికి మార్గమంటే- "సమయమేది" అంటాడు. సమయం లేకకాదు. తన ఇంద్రియాలు తన యీ సదాజ్ఞను పాటింపవు గనుక- అవి తన మాట పాలించటం లేదని అనుకోడు సమయం చాలటల్లేదని తిరిగి కాలమనే పాశంలో చిక్కిపోతాడు.

చక్రాయుధుణ్ణి కొలిస్తేగాని తరుణోపాయం లేదని ఎరక్క ప్రపంచంలో పాషండులచేత వంచింపబడి, బ్రహ్మ పదార్థతత్త్వ విదుల సేవనంలేక కేవలం శ్రౌత స్మార్త కర్మానుష్ఠాన పరుడనంటూ మైథున నిమిత్తం సుతదారాదుల్తో స్నేహం చేస్తూ నిమ్నకూపంలో బడినట్లు సంసారకూపంలో పడిపోతాడు.

కనుక నీవు హరిపాద భజన తత్పరుడవై ముక్తిని గడించాల్సింది" అన్నాడు భరతుడు రహూగణునితో. రహూగణుడు భరతునికి నమస్కరించి నీవు మహాత్ముడవని పొగడి తిరిగి వెళ్ళిపోతాడు. భరతుడిప్పటికీ జీవన్ముక్తుడు. సూక్ష్మ శరీరం వెనుక ఇక వాసనలులేవు. స్థూల శరీరంతో లిఙ్గ శరీరానికి గల సంబంధం చాల కొద్ది. అయనకు ప్రారబ్ధం పరిపూర్తి కాంగానే ఆ స్థూల శరీరం పోంగానే లిఙ్గశరీరంలోని మనోబుద్ధులు పరమాత్మ ధ్యానంలో ఉండిపోవడంచేత వాసనలు లేకపోవడంచేత ఆయనలో ఐక్యమయి పోయినాడు.

ప్రియవ్రతుడు ముందే జ్ఞాని. తరువాత గృహస్థు, తిరిగి జ్ఞానియై ముక్తిని పొందాడు. అగ్నీధ్రుడు ధర్మపరుడు. యజ్ఞాలెన్నో చేశాడు. పూర్వచిత్తి అనే పూర్వవాసనల వల్ల సంసారంలో దిగిపోయి భోగాదులనుభవించి చివరకు బ్రహ్మలోకం పోయినాడు. ముక్తినందలేదు. ఋషభుడు కర్మమెలా అనుసరించాలో చెప్పడానికి గృహస్థుఅయి, రాజయి, వేదపరుడై, యజ్ఞపరుడై చివరకు జ్ఞానియై అవధూత ఎలా ఉండాలి అని పరమహంస ఎలా ఉండాలి అనేది ప్రపంచానికి చూపి పరమేశ్వరునిలో ఐక్యం కావడమనే మార్గం చూపాడు. ఇయన అవతారమెత్తిన పరమేశ్వరుడే. ఇక భరతుడు ధర్మపాలనం ప్రశంసనీయంగా చేసి విరాగియై అన్నిటినీ వదలినా- పరమేశ్వరుని చింతలో నిమగ్నుం కాక- జింక పిల్లమీద ధ్యానం పెట్టుకొని పతితుడైనా తిరిగి జన్మనెత్తి చిక్కులు పడుతూ ఈ చిక్కులన్నీ శరీరానికేనని తెలిసికొని నిరంతర భగవధ్యానపరుడై వైరాగ్యాన్నీ భక్తినీ జోడు చేసిన మార్గం మనకు తెలిపాడు.

58. జంబూ నవద్వీపాల వర్ణన

వ్యాసమహర్షి- పూర్వులు, ఆధ్యాత్మికాన్నీ ఐహికాన్నీ ఎలా సంభాళించుకొన్నారో భాగవతంలో చెప్తున్నాడు. ప్రియవ్రతుడు ముక్తినే పొందాడు, అగ్నీధ్రుడు బ్రహ్మలోకానికి మాత్రం వెళ్ళాడు. ఋషభుడు పరమహంసై గురు స్థానం వహించి ముక్తిపొందాడు. భరతుడు భక్తిపరుడైనా మధ్యలో చిక్కులు పడి చివరకు మళ్ళీ ఉన్నత స్థానం చేరాడు.

అంతా ఒకేరకం వారుండరు ప్రపంచంలో ! భరతుడి కొడుకు సుమతి. ఇతడుబుద్ధికి ప్రాధాన్యమిచ్చిబుద్ధి ఎలా చెపితే అలానడుచుకొన్నట్లు అపువడుతుంది, "గౌతమబుద్ధుడు చెప్పినట్లు దేవుడున్నాడా లేదా అనే సంగతి మనకొద్దు, కోరికలు చంపు కొని ప్రపంచంలో మంచి అనిపించుకొంటూ బ్రతకటం పర్యవసానమన్నాడు. దీని ఫలం జీవికాంతం అలా ఉండి ఆ పేరు తెచ్చుకోవడం తప్ప మరొకటి లేదు, పరలోకమూ లేదు దానికి సాధనా ఇదమిత్థమని లేదు" కాని సుమతి ఈలాంటి సిద్ధాంతాలు అవలంభించాడు. ఈ సాధనకు ఫలం కూడ యీ స్థూల శరీరాంతంవరకె, ఆ పైన ఏమీ లేదు అనిపిస్తుంది.

ఐతె అతడి తరువాతి వారు అందు కంగీకరించలేదు. సుమతికి ఐదవ తరం మనుమడు ప్రతీహుడు. ప్రజలందరికి బ్రహ్మోపదేశం చేశాడు. వాని వంశంలోని గయుడు తత్త్వజ్ఞాని అయినాడు, వేదాలు అతడు కోరినవల్లా ప్రసాదించినవట!

ఉన్నాయి. ఇక్కడే వామనావతారుడు తన పాదంతో ఆకాశం కొలిచిన సందర్భంలో బ్రహ్మాండ కటాహం బ్రద్దలై అక్కడ బ్రహ్మ పాదాన్ని కడిగితే ఆ నీటితోపాటు గంగ వచ్చి హరిపాదోదధిగా ప్రసిద్ధి నొందింది. ఆ నీటిని ధ్రువుడూ సప్తర్షులూ తమ తమ శిరస్సులపై ధరిస్తున్నారు.

ఆ బ్రహ్మపురంనుంచి 'సీత' అనే ఒక మహానదం ఉదయించి నాల్గు ప్రక్కలకూ ప్రవహించి భారత వర్షాన్ని పావనం చేస్తున్నది. భారత వర్షంలో ఇంకా దక్షిణాన ఎన్నో గిరులున్నాయి. ఇవన్నీ మేరు పర్వతానికి పుత్రికలు.

ఈ విధంగా తొమ్మిది వర్షాలున్నాయి. ఇలావృతంలో శివుడు స్త్రీజితుడై యున్నాడు. జనులు, "ఓం నమో భగవతే వాసుదేవాయ సర్వగుణ సంఖ్యానాయావ్యక్తాయ నమః" అంటూ ఆ శివుడైన పరమాత్మను ధ్యానించి వారిలో ఐక్యమవుతున్నాడు. భద్రాశ్వ వర్షంలో హయగ్రీవ మూర్తిని జనులు స్తుతిస్తారు. "ఓం నమో భగవతే ధర్మాయాఽత్మ విశోధనాయ నమః" అని ధ్యానిస్తారు. హరి వర్షంలో ప్రహ్లాదులు నరసింహమూర్తిని స్తుతిస్తూ "ఓం నమో భగవతే నరసింహాయ నమ స్తేజ స్తేజసే. ఆవిరావిర్భవ వజ్రనఖ వజ్రదంష్ట్ర కర్మాశయాన్ రంధయ రంధయనమ ఉగ్ర స్వభావాయ మహాత్మనే తమోగ్రసగ్రసస్వాహా అభయమభయమాత్మని భూయిష్ఠా" అని ధ్యానిస్తారు. కేతుమాల వర్షంలో కామదేవ రూపంతో నారాయణుని సేవిస్తారు. రమాదేవి ఆయన్ను ఇలా ధ్యానిస్తుంటుంది "ఓం- హ్రాం- హ్రీం- హ్రూం- ఓం నమో భగవతే హృషీకేశాయ సర్వగుణ విశేష విలక్షితాత్మనే అకూతీనాం- చిత్తా

నాం- చేతసాంచ- విశేషాణాం బాధిపతయే- షోడశకళాయ-ఛందోమయాయ- అన్నమయాయ- అమృతమయాయ- సర్వమయాయ నమస్సే-తేజసేఓజసే-బలాయ-కాంతాయ-కామాయ నమస్తే ఉభయత్ర భూయాత్" అని జనులు అలాగే ఉపాసిస్తారు.

రమ్యక వర్షంలో మత్స్యరూపుడై హరి ఉంటాడు. మనువు "ఓం నమో భగవతే ముఖ్యతమాయ నమస్సత్త్వాయ ప్రాణాయౌ జసేనహసేబలాయ మహా మత్స్యాయ నమః" అని ప్రార్థిస్తూ ఉంటాడు. హిరణ్మయ వర్షంలో కూర్మావతారుడైన నారాయణమూర్తిని అర్యముడనే రాజపాలనలోని జనులు "ఓం నమో భగవతే అకూపారాయ సర్వసత్త్వగుణ విశేషణాయ నోపలక్షిత స్థానాయ నమో వర్ష్మణే నమో భూమ్నే నమోవ స్థానాయ నమస్తే- అని ధ్యానిస్తారు. ఉత్తర కురుభూముల్లో వరాహదేవుని ఉపాసిస్తారు "ఓం నమో భగవతే-మంత్ర తత్త్వ లింగాయ యజ్ఞక్రతవే మహాధ్వరావయవాయ మహీధరాయ మహా పురుషాయ నమః- కర్మ శుక్లాయత్రి యుగాయా గుణాయ నమస్తే" అని ధ్యానిస్తారు. కింపురుష వర్షంలో శ్రీరాముడు తపాస్యడు. సీతాదేవి ధ్యానిస్తూ "ఓం నమో భగవతే ఉత్తమ శ్లోకాయ నమః ఆర్య లక్షణ శీల వ్రతాయ నమః ఉపశిక్షితాత్మనే నమః ఉపాసితలో కాయ నమః సాధువాద నికర్షణాయ నమో బ్రహ్మణ్య దేవాయ మహాపురుషాయ మహా రాజాయ నమః" అని జపిస్తుంది.

ఇక భారత వర్షంలో బదరికాశ్రమంలో నారాయణ మూర్తి ఉపాస్యడు. సావర్ణమనువున కిక్కడ నారదుడుపదే

కించాదు॥ ఓం నమో భగవతే ఉపశమశీలాయ ఉపరతా-
నాత్మ్యాయ నమో [illegible] ఋషభాయ [illegible] నారాయ
ణాయ పరమహంస [illegible] గురవే [illegible] పతయే
నమో నమః॥ అని.

భారత వర్షంలో [illegible]
వేదగిరి శ్రీశైలం వేంకటాద్రి [illegible]
మొదలైన [illegible] పర్వతాలు [illegible]
చంద్రభాగ [illegible] మొదలై
యిన నదులున్నాయి.

భారత వర్షం [illegible] స్తుతిస్తారు.

ఉ॥ భారత వర్ష [illegible] నీమది దల్పవచ్చు, నీ
భారత వర్షమందు [illegible] బుట్టిన జీవకోటికిన్
[illegible] నీయును జిహ్వ నేయుచున్
[illegible] నీయుచుమందు నెంత
యున్ 70

ఇదంతా జంబూ ద్వీపవర్ణనం. మిగిలిన ద్వీపాలా
సముద్రాల [illegible] సగర సుతులు సము
ద్రం త్రవ్వినప్పుడు [illegible] ద్వీపాలు [illegible] చంద్రోపద్వీప, [illegible]
రమణక [illegible] సింహళ లంకా ద్వీపా
లనే ద్వీపాలు ఏర్పడ్డాయి.

ప్లక్ష ద్వీప వర్ణన

ఇంతకు ముందు వివరించిన జంబూ ద్వీపం గాక ప్రియ
వ్రతుని రథనేమి వల్ల ఇంకా ఆరు ద్వీపాలు ఏర్పడినాయి.

లవణ సముద్రం తరువాత ప్లక్ష ద్వీపం ఇక్షు సముద్రం వరకూ వ్యాపించి ఉంది దీనిని ఇధ్మజిహ్వుడనే ప్రియవ్రత పుత్రుడు పాలించాడు. దీనిలో ఏడు వర్షాలున్నాయి— శివ యశస్య సుభద్ర శాంత క్షేమ అభయ మృత్యులనేవి. ఏడు నదులు ఏడు పర్వతాలూ కూడ ఈ ద్వీపంలో ఉన్నాయి. ఇక్కడ సూర్యుడు అధిదేవత.

ఆపై ద్వీపం పేరు శాల్మలీ ద్వీపం. ఇక్షు సముద్రానికి వెలువల సురా సముద్రం వరకూ వ్యాపించి ఉంది. ఇదికూడ ఏడు వర్షాలుగా విభజనమైంది. ఇక్కడనూ ఏడు పర్వతాలూ ఉన్నాయి. ఇక్కడి అధిదేవత చంద్రుడు.

తరువాత, కుశద్వీపం. ఇక్కడి అధిదేవత యజ్ఞ పురుషుడు. ఈ ద్వీపం సురా సముద్రమునకు అవతల ఘృత సముద్రం వరకూ వ్యాపించి ఉన్నది.

తరువాతిది క్రౌంచద్వీపం. ఇది ఘృత సముద్రానికి వెలువలనూ పాలసముద్రం వరకున్నూ వ్యాపించి ఉంటుంది. ఇక్కడ వరుణ దేవుడు అధిపతి.

ఆ తరువాతి ద్వీపం శాక ద్వీపం. అందు మేధాతిథి అనేవాడు రాజ్యం చేశాడు. ఇక్కడి అధిదేవత వాయు దేవుడు. పెరుగు సముద్రం వరకూ ఈ ద్వీపం ఉంటుంది.

చివరది పుష్కర ద్వీపం. ఇందులో మర్యాదనగమనే పర్వత మున్నది. ఈ ద్వీపంలో రెండే వర్షాలున్నాయి. రమణక, ధాతక నామాలు కలిగిఉన్నాయి. కర్మ జ్ఞానాలు వేరు

వేరని నమ్మి, బ్రహ్మను సర్వారాధనతో అచంచలమైన బుద్ధితో ఆరాధిస్తారు.

ఇంతకు పూర్వం చెప్పిన ద్వీపాల్లో రకరకాలయిన చాతుర్వర్ణాలున్నా ఈ ద్వీపంలో జనులంతా సమంగానే ఉంటున్నవారు అక్కడ లోకాలోక పర్వతమున్నది. ఆ పర్వతానికి ఆవల ఏమీలేదు. దాన్ని దాటి వరకూ పోవడం జనులకశక్యం. దానిపై భగవంతుడే ఉన్నాడు. ఆ పైన ఉన్నది ఆకాశంలో సూర్యుడు నక్షత్రాలు చంద్రుడు మొదలైన ఖగోళ గ్రహతతి-నని శ్రీ శుకుడు పరీక్షితునకు చెప్పాడు.

59. ఖగోళ ప్రశంస

ఇంత భూమి సముద్రాలు అన్నీ కలిసి ప్రపంచమని ఐహికమని అంటే చాలదు. దీనికి పైన సూర్యుడు మూడు లోకాల్నీ కాంతితో ముంచి ఆతపంతో తపింపజేస్తూ ఉంటాడు. ఈతడు సంవత్సరంలో ఒకసారి ఖచక్రం అంతా తిరుగుతున్నాడనిపిస్తుంది. రాత్రిళ్ళూ పగళ్ళూ భూమికి ఈయనవల్లనె కలుగుతున్నాయి. ఆయన కాంతి ఒక్కటే భూమికి ఏకైకం కనుక ఆయన భూమికి ఏ ప్రక్కన ఉంటే ఆ ప్రక్కనే పగలు. రెండో ప్రక్క రాత్రి. అతడివల్లనే ఉత్తరాయణ దక్షిణాయనాలూ దినరాత్రుల వృద్ధిక్షయాలూ కల్గుతున్నాయి.

మేరు పర్వతంతో సూర్యుని రథపు ఇరుసు నిల్పి గిరున సూర్యుడి చక్రం తిరుగుతుంటే ఎక్కడో దూరాన

[illegible] పేముండ [illegible] వేద [illegible] నెలలు [illegible] ఉన్నవను [illegible] కాదు. [illegible] యూ నెంకొక్క [illegible]

[illegible] వదలివేసినప్పుడు చక్రం [illegible] ఉంటుందో అలా భగ వంతుడు [illegible] వదలిస్తే అవి [illegible] తిరుగు [illegible] ఎప్పుడా [illegible] చ్చు. [illegible] ముఖ్యమైన [illegible] గా ఉన్నాయి [illegible] త్రివ్య [illegible] తలిగి, క్రింద పడిపోకుండా ఉంటున్నాయి.

ఈ గ్రహాలన్నీ శింశుమార చక్రంలో ఉంటాయి. ఈ శింశుమారానికి పితం ధ్రువుడు. [illegible] అయిన పుర షుడి వెనుక ప్రజాపతి, అగ్నీంద్ర ధర్ములు, ధాత్ర విధా త్రులూ ఉంటారు. కటి ప్రదేశంలో సప్తర్షులు నక్షత్రాలుగా ఉంటారు. ఉత్తరాన పునర్వసు పుష్యమిలు - దక్షిణ వామ పాదాలుగా అభిజితూ ఉత్తరాషాఢలు నాసారంధ్రాలూ, [illegible], మఘాది ఎనిమిది నక్షత్రాలు - కుడి పార్శ్వము! కృత్తికాది నక్షత్రయం - శతభిషం జ్యేష్ఠలు ఎడమ కుడి

దిస్తూ రాజ్యమేలుతున్నాడు. వితలంలో పార్వతీ శంకరులు రమించగా తాటకి అనే కుమార్తె పుట్టి ఆమెయే బంగారమై జనులకుగా ఆభరణాలు అయింది.

సుతలంలో బలి చక్రవర్తి వామనునిచేత నిర్జించబడిన కథ జరిగింది. బలిఅక్కడిరాజు. తలాతలానికి ప్రభువుమయుడు. మహాతలంలో కద్రూ పుత్రులయిన సర్పాలు ఉంటవి. పాతాళంలో నాగులుంటారు.

పాతాళానికి క్రింద శేషుడు సహస్ర ఫణాలపై ఈ భూమిని భరస్తూ ఉన్నాడు. అతడికి అనంతుడని సంకర్షణుడని కూడ పేర్లు. పరమ సాత్త్వికమనే స్వభావంగా ఎంచుకొని యుండి ఈ భూచక్రాన్ని తలపై ధరిస్తున్నాడు.

ఇదంతా ఈ విశ్వ రచనా విశేషం. ధర్మం అధర్మం అనేవి ఉన్నయి. మనిషికున్న శ్రద్ధ త్రిగుణాత్మకమై ఉంది. ఆ శ్రద్ధ ఆధారంగా చేసిన కర్మ ఫలాలూ వేరుగానే ఉంటాయి. కొన్ని చెప్తాను విను. నరకం ఎక్కడుందని అడిగావు. చెప్తాను.

నరకం అనేది ఈ మూడు జగాలకు అవతల దక్షిణ దిశలో ఉన్నది. ఇక్కడ శమనుడు అధిపతి. వివిధమైన పాపాలు చేసే వాళ్ళకు వివిధమైన నరకాలున్నయి. ఇవి 28 నరకాలు, అక్కడ అనేక విధాలుగా పాపుల్ని శిక్షిస్తారు. అక్కడి శరీరం పగిలి ముక్కలైపోయినా మళ్ళీ వచ్చి కూడుకొంటుంది- ఇంకా శిక్షలు పొందడానికి వీలుగా! ఇది నరక వర్ణనం.

60 అజామిళోపాఖ్యానం

చతుర్థ స్కంధం నరకూ ధర్మార్థ కామ మోక్షాలను పొందగలగడం అవర్ణనీయం అర్థం ధ్రువుడూ, పృథువు ప్రచేతసుల కథల్లో చెప్పారు. పంచమ స్కంధంలో ప్రియవ్రతాది రాజులెలా తమ తమ ధర్మాలను వదలి పరమహంసాదుల మార్గాల ననుసరించారో చెప్పారు. ఇప్పుడీ షష్ఠ స్కంధంలో కర్మవశాన జీవుడెలా పతితుడౌతాడో తిరిగి ఉద్ధరితుడవటానికి ఏం చేయాలో తెలియజెప్తున్నారు వ్యాసులవారు.

నరకలోక వర్ణనం విన్న పరీక్షిత్తు రాజు చనిపోవలసిన సమయం ఎఱిగి ఉన్నాడు కనుక, ఆ తరువాత నరకబాధపడకుండా ఎలా తప్పుకోవాలో సెలవివ్వవలసిందని శ్రీ శుకుని అడుగుతాడు: దుష్టకార్యాలు చేస్తే ప్రాయశ్చిత్తం చెప్తారు - ప్రాయశ్చిత్తం చేసుకొన్నా తరువాత కూడ దుష్టకార్యం చేస్తుంటే ప్రాయశ్చిత్త ప్రయోజనమేముంటుంది గదా! ఏమిటి మార్గం? అంటాడు.

శ్రీ శుకుడు కరుణించి చెప్తున్నాడు:

అహను రాజా! త్రికరణాలు చేసే దురితాల్ని తనువు చాలకముందె తుడిచివేయాలి! అలా తుడిచివేయకపోతే నరక కూపంలో శిక్షలు పడాల్సిందే. అందుచేత ప్రాణం పోకముందే పాపాలన్న మొదల్ని తనలోనుంచి తొలగించాలి. రోగం వస్తే మందుతోనూ - ఆ తరువాత పథ్య పానాదులతోనూ, దాన్ని ఎలా తుడిచివేస్తామో - అలాగే పాపాన్ని తుడిచివేయాలి.

పాపం పోవడానికి పరమాత్మని ధ్యానం కావాలి. పాప మూలం నశించడానికి పావన చిత్తుడు కావటం, ధ్యానించటం ఈ రెండూ ముఖ్యమే. పాపం పోవటం భగవంతుని తలవడం వల్లనయితే, పావన చిత్తుడు కావటం మనః పరివర్తనం పొందటవల్ల అవుతుంది. ప్రాయశ్చిత్తం అనేదానివల్ల పూర్వ పాపం పోయినా పశ్చాత్తాపమనేది లేకపోతే - పాపమూలం నశించదు. తెలియక చేసిన పాపాలు పోవడానికి ప్రాయశ్చిత్త మనే ప్రక్రియ! తెలిసిచేసే పాపాలు పాపమూలం అవడం చేత అలానే ఉంటాయి! జన్మాంతాన-శిక్షార్హమయే ఉంటాయి!

కనుక పావన చిత్తుడు కావ[illegible] ప్ర[illegible]వే ప్రత్య[illegible] దానములన్ [illegible] సద్ధర్మంబులన్ జ[illegible] సత్[illegible]ముల నన్నియమాడియుమంబులన్ ధర్మాసక్తులై, ఆ విధంగా పాప మూలాన్ని [illegible] చేస్తా[illegible] [illegible] ఇంతా కొందరు. పుణ్యవ్రతములు గోవక[illegible] [illegible] పొందుగా నంద మరందపాన కలనారత షట్పదచిత్తులౌచు గోవింద పరాయ ణుల్ విమలవేషులు దోషకదంతులు [illegible] జెందిన భక్తి చేత- రవి [illegible] మంచు న[illegible] వడన్ ([illegible])

ఈ రెండు పద్ధతుల్లో [illegible] శమదమాలు [illegible] [illegible] [illegible] పాప మూలాన్ని దహించివేస్తే కాదు. [illegible] పరమేశ్వ రుని పాదపద్మ ధ్యానం చేయవలసిందే శుద్ధికోసం. ఆ ఈ రెండో ప్రక్రియలో [illegible] రెండవ ప్రత్యామ్నాయం గొప్పదనుకున్నాం.

అరయ నెన్నడు జేటు లేనట్టి ముక్తి
పర్తమీలోక మందు నెవ్వనికిని గలదు?
సాధులును బుణ్యశీలురు సజ్జనులును
హరి పరాయణ తత్పరులగుటగాక ! 56

ఈ అర్థం తెలియడానికి అజామిళోపాఖ్యానం చెప్తాను విను. ముక్తికి శమదమాదు లెంతవరకు ఉపయోగమో భక్తి ఎంత పనిచేస్తుందో ఈ కథవల్ల తెలిసికొను,

అజామిళుడనే ఒక బ్రాహ్మణుడుపాసియై ఉన్నాడు" ఎన్నో పాపాలు చేస్తూ దీర్ఘకాలం బ్రతికాడు. పదిమంది పిల్లల్ని జారిణియైన స్త్రీయందు పొంది చివరివాడిపై అత్యంత ప్రేమను పెంచుకొని చివరకు అతడ్నే పిలుస్తూ వాని పేరు నారాయణ" అయి ఉండటం చేత మృత్యువాత బడకుండా, తప్పుకొన్నాడు.

అవసాన కాలంలో యమదూతలు వచ్చి అతడి సూక్ష్మ శరీరాన్ని పాశంతో లాగి నరక లోకానికి తీసికొని పోవాలని ప్రయత్నించినా వారికంటె రెట్టింపు సంఖ్యలో దేవ దూతలు వచ్చి యమదూతల్ని వారించి వెళ్ళిపోయినారు. అందుకు కారణం అజామిళుడు కుమారుని పిలుస్తూ నారాయణా" అని ఉచ్చరించటమే.

అంత పాపాత్ముడికి "నారాయణ" అనే నాల్గక్షరాలు పలికిన మాత్రాన ముక్తివస్తే అందరికి రావచ్చుగా ముక్తి. ఈ ఒక్క అజామిళుని కథనే చెప్పటమేం? అనిపిస్తుంది.

దురర్థం తీసేవాళ్ళకి ఈ కీలకం తెలీదు. 'నారాయణ' నామ స్మరణంవల్ల దేవ దూతల సహాయం జీవునికి లభిస్తున్నది అనే సంగతి తెలియటం ప్రధానం. ఐతే యమ దూతలు హింసించటం అబద్ధమా అనిపిస్తుంది. కాదు. అజామీళుని కథ ఇంకా ఉంది. అది వినకుండానే ఇలాటి ప్రశ్నలు మనసులో ఉదయించటం అది మన దుర్దశ! యమదూతలు విష్ణుదూతలను అడిగిన ప్రశ్నలకు వారిచ్చిన సమాధానంవల్ల ఈ సందేహం తీరుతుంది.

యమదూతలంటున్నారు "ఇతడు వేద బాహ్యుడై ప్రవర్తించాడు. ఇతడి లిఙ్గ శరీరాన్ని యముని ఆజ్ఞ ప్రకారం మేము తీసుకొనిపోయి శిక్షించాలి. మీ రెవరు ఇలా వచ్చి అడ్డగిస్తారు. సూర్యుడూ, అగ్ని, వాయువూ, గోచయం, చంద్రుడూ సంధ్యలూ. రాత్రులూ, కాలం, భూమీ ఇవన్నీ మనిషి చేసిన పాపపుణ్యాలకు సాక్ష్యముంటాయి. అది ఎరిగి విధి ప్రకారం దండించాలి. కోరి కర్మ చేసేవారికి శుభం అశుభం కలుగుతుండటం న్యాయం.

ఈ అజామీళుడు బ్రాహ్మణ కులంలో పుట్టి సకల వేదాలు చదివి, ధర్మశీలుడై ఉండి శాంతుడై దాంతుడై మంత్ర సిద్ధుల్ని పొంది సత్య భాషణ నియమం జరిపి కూడ ఒకవేశ్యను తగుల్కొని అన్నిటినీ మరచి పాపకర్ముడైనాడు. పుత్రాగారాది మోహంలో మునిగిపోయినాడు. ఆ వేశ్య పేరు వృషలి. ఆమెతో ఒక విటుడు రమిస్తుండటం కళ్ళతో చూచినవాడై ఈ అజామీళుడు కాముకుడైపోయినాడు. ఆమెనే దగ్గర జేసికొని కాపురంపెట్టి పదిమంది పిల్లల్ని కని చివరకు

పుత్రుడిమీద మమకారంతో చచ్చేవేళ "నారాయణ" అని వాడి పేరే పలికాడు! అందుకని ఇతడ్ని మేము తీసికొని పోతాము" అన్నారు యమదూతలు.

అప్పుడు విష్ణుదూతలు సమాధానం చెప్తారు. "మీకు విధి ఏదో అది తెలియకుండాఉంది. తెలిసినవారం మనమే మన పిల్లలకు ఎగ్గుచేస్తే వాళ్ళు పాపం – ఎవరికి చెప్పుకో గలరు? మీరు చెప్పిందీ చేసిందీ సత్యమనుకొంటే–ఈ లోకు లెంత మోసపోయినవారౌతారు? మన [illegible] ప్రవర్తనలను నమ్మినవా[illegible] [illegible] తొడలమీద పడుకున్న బిడ్డకు [illegible] [illegible]? ఇతడి [illegible] [illegible] [illegible]టినీ [illegible] 'నారాయణ' నామస్మరణాన్ని అంత్య కాలంలో చేశాడు. [illegible] మనసు తన కుమారుని గదా తలచి[illegible] [illegible] శ్రీపతి [illegible] చందంలో పలికినా [illegible] [illegible] [illegible]. ఆ నామ స్మరణకు ఫలితమున్నది.

[illegible] గొట్టుబడి పండిననో [illegible]జ్వరాదులం
క్రందనవేళ సర్పముఖ పీడల నొందినచోట నార్తులై
తూలుచు [illegible] విష్ణు భవదూ[illegible] [illegible] మీదట
[illegible] యాతనా గతిగావరు పూనగ దుఃఖ
భావముల్ 122

[illegible] 'హరి [illegible]' [illegible] [illegible]
[illegible] నామ స్మరణం [illegible] [illegible] [illegible] అగి

పోతుంది. మునులు చెప్పిన ప్రాయశ్చిత్తాది ప్రత్యపాయాల వల్లనైతే తక్షణం ఫలం కలుగదుగాని, ఈ పరమాత్మని సేవ స్మరణ, నామాలవల్ల తక్షణమే ఫలం వస్తుంది.

కేవలం నామం జపిస్తే ఒక ఫలం భగవంతుడ్ని స్మరిస్తే మరొక ఫలం వస్తుందా? అని సందేహం! వస్తుంది గాక - విష్ణు దూతలంటున్నారు. "మనిషి మరణ సమయం లో ధృతి తప్పి ఉంటాడు. అలాటివాటికి మనసులో భగ వంతు డెలా ఉంటాడు? అంతటా నిండినవాడైనా ఆయనను గుర్తించడం ఎలా? నామ స్మరణం అలవాటుగా నోటినుండి రావాలి-అంతే. అది ఇతడికి కలిగింది. ఇది ముఖ్యమైన విషయం. ఇందులో మీకేమైనా సందేహముంటే మీ అధిపతి యైన యముని నడగండి" అంటారు.

అజామీళుని కున్న పాశ బంధం తొలగించి వెళ్ళిపోతారు విష్ణుదూతలు! దిగ్భ్రములై యమదూతలూ యముని వద్దకు వెళ్తారు.

ఇక్కడి ధర్మసూక్ష్మం కేవల నామస్మరణవల్ల తాను చేసిన పాపాల ఫలం వెంటనే వచ్చిపడకుండా జీవుడు అవు కోవచ్చునన్నది — ఆ స్మరణలో ప్రధానమైంది భగవంతుడు కాకపోయినాసరే! ఆ నామంవినంగానే విష్ణుదూతలు వస్తారు. పాప ఫలాన్ని తెచ్చి నెత్తిన కుమ్మరించే యమదూతల్ని తరుముతారు అని బోధ. ఎందుకని అంటే పాపమూలం మాట ఎలా ఉన్నా పాపం మాత్రం ఫలంకోసం అప్పటి! చిగురించదు. ఆ తరువాత పాపమూలాన్ని కూడ నాశనం

చేసికోతగిన సమయాన్ని ఇచ్చి మరీ వెళ్ళారు విష్ణుదూతలని అర్థం! చెప్పేవన్నీ నిజమై ఉంటవనే సౌహార్దిక బుద్ధిఉంటే తప్ప ఈ సూక్ష్మం అర్థంకాదనిపిస్తుంది. ఇవన్నీ కోతలూ అబద్ధాలూ అనుకొని వింటే ఈ మాటలు వారికి ఏలాటి ప్రభావాన్నీ ఇవ్వలేవు.

ఇక్కడ అతి ముఖ్యమైన ఒక సన్నివేశం ఈ అజామిళుని కథలో వుంది. దాన్ని మర్చిపోరాదు. ఈ విష్ణుదూతల యమదూతల సంవాదం సంకటంలో ఉన్న అజామిళుడు విన్నాడు. నారాయణమూర్తి అనే పేరు భగవంతుడిది గూడాననీ దాన్ని తాను పలుకడంవల్ల ఇంకా చావకుండా ఉండగలిగాడనీ లేకపోయినట్లయితే ఆ యమదూతలు ఈపాటికి తనను నరకంలో నిలిపేసేవారనీ అర్థమైంది. నామ మంత్ర ప్రభావం అతడికి తెలిసింది. తను తన బుద్ధ్యా- ఆ నామం స్మరించలేదు. పుత్రుని తలచి పిలిచాడు. ఐనా ఈ పేరు ఈ సంకట సమయంలో ఫలించింది. తన చావు అప్పటికిరాలేదు. ఈ సత్ఫలితం కలిగించే ఈ సన్నివేశం ఎలాకలిగింది? పూర్వ పుణ్యవశం చేత"—అనుకొన్నాడు.

పూర్వం తా నెంత నిష్ఠాపరుడు! వేదవిదుడు! ఆ అధ్యయనాది సత్కార్యాల ఫలం ఇప్పుడు తనకి కలిగిందిగాక-అనుకొన్నాడు. పాప ఫలం అనుభవించాల్సిన క్షణాన తన పూర్వపుణ్య ఫలాన్ని తెచ్చి అలవాటుగా 'నారాయణా' అని పిలవడమనేది అందించిందని తెలిసి కొన్నాడు.

ఇలా వితర్కించి,—అనుకొంటున్నాడు-

యత విత్తేంద్రియ మారుపుంచ నగుచున్ యత్నం
బొనర్తున్ హరి

వ్రత సంవర్తికి బుణ్యవృత్తికి జిదావాసోన్ముఖాన క్తికిన్
యుత నిర్వాణ పదానురక్తికి సుఖోద్యోగ
క్రియాశక్తికిన్
ధృతి లబ్ధోత్తమ ముక్తికిన్ సకలధాత్రీధుర్య
సద్భక్తికిన్ 147

అనుకొన్నాడు. పూర్వాధ్యయన మంత్ర ప్రభావం వల్ల జ్ఞానం కలిగింది. వెంటనే— బంధంబులన్
దెగ ఖండించి సబంధుమిత్ర సుత పత్నీ మోహవిభ్రాంతుడై
జగతీనాథు రమేశు గృష్ణుని దయైశ్వర్యంబులన్ గోరుచున్
151

తే.గీ. హరి భక్తులజో మాటలు ధర నెన్నడుం జెడని పుణ్య
ధనములం మూటల్
వర ముక్తికాంత తేటలు సరిషడ్వర్గంబు చొరని
యురుదగు కోటల్ 152

ఇలా తలుస్తూ గంగాతీరం చేరి యోగ మార్గాశ్రయించి సమాధినొంది విష్ణు పదం చేరాడు. అక్కడ ఆ పరుని పాద పద్మాలు సేవించి ముక్తి నందాడు. అందుచేత—

కర్మంబులెల్ల బాయను, మర్మముదలపంగ-లేదు
మధురిపు పే-
పేర్మిని నొడువుట కంటెను దుర్మదమున జిత్తమెని
దోషం బన్నన్ 15

ఆదీ సిద్ధాంతం ఐనా చచ్చేటప్పుడు 'నా . యణా' అనే విషయం జ్ఞాపకం పెట్టుకుందాములే ఇప్పుడెందుకు అని

పిస్తుంది దైవోపహతులకు. ఆ ప్రాప్త సమయమే అతడికి తెలీక పోవచ్చు. తెలిసినా భగవంతుని మీదకుగాని కనీసం నామం మీదకుగాని మనసు పోనేపోకపోవచ్చు- పూర్వజన్మ ఫలం ఏదైనా ఉంటే స్ఫురణకు వస్తే తప్ప. పూర్వజన్మ ఫలమంటే పూర్వపు స్థూల శరీర జన్మ ఫలమేనని కాదు. ఈ జన్మలోని 'సూక్ష్మ' శరీరంతోనైనా పుణ్యం చేయాలి కొంత. అది భగవధ్యానమే. జపం చెయ్య అక్షర లక్షలు అనేది ఎందుకు- ఇందుకే. 'శ్రీరామ, శ్రీరామ' అను నామునా ఎల్లప్పుడూ అనేది అందుకే. ఈలాటి ఏదో పుణ్యం చేస్తేనేగాని ఆ ఫలం అవసాన సమయంలో ఆదుకు వచ్చి నామస్మరణం కలుగదు. బహుశ. లేదా నామం వినబడదు - అనిపిస్తుంది.

యమదూతలు వెళ్ళి ఈ సంగతులన్నీ యమునితో చెప్పుకొన్నారు, యముడు విష్ణుదూతలు చెప్పింది నిజమనీ. నారాయణ నామ స్మరణ చేయుచున్న వారి ప్రాణాలను తీసికొని రావద్దనీ చెప్పాడు.

61. దక్షుడు ప్రజాసృష్టి చేయడం

పరీక్షిత్తు శుకమహర్షిని అడిగాడు సృష్టి నవవిధసర్గమన్నారుగదా అది ఎలాగో చెప్పండి అని.

శ్రీ శుకుడు, ప్రచేతసులు తపస్సుచేసి తిరిగి వచ్చిన తరువాత కథను ఇలా చెప్పాడు. సర్గమంటే జన్మించడం. ఆ సృష్టి ప్రచేతసులు చేసారు. ప్రచేతసులు నారాయణమూర్తిని దర్శనం చేసికొన్నారు గదా! ఆయన ప్రజాసర్గం చేయా

అన్నాడు. ఆ ఆదేశం పొంది సముద్రం దాటి వారు భూమి పైకి వస్తున్నారు. అప్పటికి భూమి మీద సర్వత్రా వృక్షాలు ఆవరించి ఉన్నాయి. తాము చేయబోయే ప్రజాసర్గాన్ని ఉంచ డానికి చోటు లేకుండా ఈ వృక్షాలు ఉన్నాయ్యని కోపించి, వారు అగ్నిని పుట్టించి వాటిని తగులబెట్టడం ఆరంభించారు.

ఓషధులకు అధిదేవత అయిన చంద్రుడు అప్పుడు వాళ్ళ దగ్గరకు వచ్చి "ప్రజాపతులుగా కానంబడిన మీవంటివాళ్ళిలా ఈ భూజనాశం చేయడం సరి కాదయ్యా. మీ తండ్రులెవరూ ఇంత కోపాన్ని పొందలేదు. తమోగుణాత్మకమైన ఈ కోపాన్ని మీరూ వదలండి. సత్త్వగుణులై ప్రజాసర్గం చేయండి" అన్నాడు. ఇంకా ఇలా అన్నాడు.

నాయనలారా! అన్ని భూతాల్లోనూ ఉన్న ఈశుడు నాశంలేని వాడని తెలియాలి. ఆ చూపుతో అతడ్ని మనసార చూస్తూ ఉండాలి. అప్పుడు శుద్ధాత్మను కలిగినవారవుతారు.

ఇక్కడ కర్మయోగంలోని కీలకమైన మాట చంద్రుడు చెప్తున్నాడు సర్వత్ర ఆ పరమాత్మ ఉన్నాడని ఎరిగి ఈ ప్రపంచ వస్తుతతినిచూచి అపరమాత్మ అని ప్రేమించి వర్తించు తుంటే చిత్త శుద్ధి కలిగి శుద్ధాత్మగా మార్పు చెందగలవని బోధ. "అప్పుడే ఆ పరమాత్మ మిమ్మల్ని మెచ్చుతాడు. కోపగుణం పోగొట్టుకోవాలి. ఇది సాధన. కనుక ఈ భూజాల్ని బ్రతుక నీయండి."

"ఈ వృక్ష సముదాయంలో పెరిగిన ఈ కుమారిని చూడండి. ఇది అప్సరస కూతురు. 'మారిష' అనేది. ఈమెను

మీ కిస్తాను. ఆమెను పెండ్లాడి భార్యగా చేసికొనండి" అన్నాడు. అప్పుడు వారు ఆమెను ఒక్కొక్కరే వరించి పెండ్లాడి రమించారు. ఆమెకు ప్రాచేతసుడుగా దక్షుడు పుట్టాడు.

ఆ దక్షుడు ఖేచరాలనూ భూచరాలనూ వనచరాలనూ రాత్రించరాలనూ దివాచరాలనూ సృష్టించాడు. ఐనా అతడికి తృప్తికలుగలేదు. వెంటనే అతడు వింధ్య పర్వతానికి వెళ్ళి, అక్కడ తపస్సు ఆరంభించాడు.

సృష్టి చేయడానికి ఆ పరమాత్మ సహాయం తప్పనిసరి అని గ్రహించి దక్షుడు తపను చేశాడు. కానరాని నెలవు వానిని (అనగా నిర్గుణ స్వామిని) భజించాడు. మొదట తానే ఉండి తరువాత ప్రజారూపుడైన వాణ్ణి ధ్యానించాడు. అందరిలో ఉన్నా తనను ఎవరు భజిస్తారో వారినే పొందేవాణ్ణి ధ్యానించాడు. సత్ అసత్‌ల స్థితికి ఆధారుడైనవాణ్ణి ధ్యానించాడు.

అలా ధ్యానం చేస్తే ఆయనకు "వినతానుత వాహనుడైన నారాయణమూర్తి" ప్రత్యక్షమై ఆదరించాడు. నిర్గుణ పరబ్రహ్మ ఈ రూపం పొంది వ్యక్తుడవుతాడనటం తెలుస్తుంది. నిర్గుణుడై-కనపడుట మనేది వీలు లేదుగనుక-సగుణుడై అగుపడతాడు. సగుణుడేను అనడానికి అలా యథాతథంగా ఒకచోట ఒకకాలాన ఒక ఆకారాన ఉండడు గనుక నిర్గుణుడని అనక తప్పదనిపిస్తుంది.

దక్షుడికి దర్శనమిచ్చి "తపం చాలించి ప్రజాసర్గం చేయాల్సిం"దన్నాడు. నారాయణ మూర్తి! ఆ సృష్టి చేయడానికి ఈ తపను అవసరం కనుక నీకు తపనుచేయక తప్పలేదు. పూర్వం బ్రహ్మకూడ సృష్టి చేయడానికి ముందు తపను చేశాడు ఇప్పుడీ అసిక్ని అనే పిల్లను నీవు పొంది ప్రజానర్గం చేయాల్సింది అని ఆసిక్ని అనేదాన్ని అతడిపరం చేశాడు పరమాత్మ. మైథున క్రియ ద్వారానే ప్రజాసర్గం చేయాల్సింది. ఆ తరువాత - తరువాత పుట్టేవారుకూడా మైథున క్రియ చేత ప్రజానర్గం చేస్తారుగాక. వారంతా నా మాయచేత మోహితులై ప్రజానర్గం చేస్తారు" అన్నాడు.

దక్షుడు అసిక్ని యందు ఎంతోమంది హర్యశ్వుల్ని కన్నాడు. వారిని ప్రజానర్గ చేయవలసిందని కోరాడు. వారు ముందుగా తపన్ను చేయాలి గనుక భారతవర్షానికి పశ్చిమాన ఉన్న నారాయణ సరస్సుకు వెళ్లి అక్కడ తపన్ను చేయనారంభించారు.

ప్రజానర్గం చేయాల్సిన కాలమది! భూమిమీద ప్రజలు తక్కువగానున్న రోజులు. అందుకని పరమాత్ముడు తాను సృష్టించిన వారిని తిరిగి సృష్టిప్రయత్నం చేయుమని ఆదేశిస్తున్నాడు. ఇప్పటి రోజుల్లో ప్రజలసంఖ్య చాలా ఎక్కువై పోయింది గనుక కుటుంబ నియంత్రణ ఉత్పాతప్రమాదాల్లో మరణాలూ నడిపిస్తున్నాడు భగవంతుడే.

ఐనా అప్పుడు కూడ "ఈ ప్రజాసర్గమెందుకు అసలు ఉన్నవాళ్లు ఆ పరమాత్మను చేరి మోక్షం పొందటం నేర్వాలి

గాని'' అంటూ ఉండేవారు. నారదు ండు లో ముఖ్యుడు. ఆయన ఆ తపస్సు చేయబోయిన బాక్షాంఖుల దగ్గరకు వెళ్లి పరమహంస మార్గం బోధించాడు. హార్యశ్వులు మోక్ష మార్గావలంబులై సృష్టి విషయం మాని మోక్షం అర్థించి వెళ్లి పోయినారు,

దక్షుడిది విని నారదుని శపించాడు. ''నీ వనులవల్ల మిత్రభేదం కలుగుతుంది గాన ఏకోపాని పొందుతావు'' అన్నాడు. నారదుడు శాంతంగా అలాగే కానిమ్మని దానికి సమ్మతించాడు. పైగా దక్షునికి పుత్రికా సంతతి కలగాలని ఆశీర్వదించాడు. దక్షుడికి అశిక్నియందు తిరిగి అరవయిమంది బాలికలుదయించారు. వారిలో ధర్మునకు 10 మందిని, కశ్యపునకు 17 మందిని, చంద్రునకు 27 గురను, భూతునకు, అంగిరసుడికి కృశాశ్వుడికి ఇద్దరిద్దరుగాను తార్క్ష్యునకు ఒకరినీ ఇచ్చి పెండ్లిచేశాడు.

వారికి ఎన్నో జీవరాసులు కలిగినయి. జలచరాలు, మహిషాది సురభులు పక్షులు అప్సరసల మూకలు పుట్టినయి. భూమియందంతటా పరమేశ్వరుని చైతన్యం వ్యాపించింది. అదితికి ద్వాదశాదిత్యులుదయించారు. వారి సంతతిలోవారే శ్రాద్ధదేవుడు యముడు, సంజ్ఞాదేవి, అశ్వినీదేవతలు అంతాను. అర్యముడని ఆ అదితి కుమారునకు చర్షణులు పుట్టారు. వారి మూలానే మనుష్యజాతి స్థిరంగా ఉండేటట్లు బ్రహ్మచేశాడు త్వష్ట అనే ముని కూడ అదితి నుండి కలిగిన వాడే. వ్యక్తికి ఇంకో వ్యక్తికి మధ్య ప్రేమతత్త్వం కలిగి సౌహార్దతను విరియ చేయాలని చేశాడు. సృష్టి అనే దాన్ని పరమాత్మ

దివ్యప్రేమను వర్తింప జేయటానికి చేశాడు. సౌహార్ద్రత ఎలా మనిషి కలిగించుకుంటాడో చూడటమే ఆయన లీల. తనను ఆశ్రయించి తన ఉనికిని సర్వుల్లో చూపి ఏకతను ఎరిగి సౌహార్దతను పొందటంకోసమే ఈ సృష్టిరచన చేశాడు.

త్వష్ట కుమారుడు విశ్వరూపుడు. అతడెంత గొప్పవాడంటే దేవతలు బృహస్పతిని ఒకప్పుడు అనాదరిస్తే ఆయనవారికి గురువుగానుండక ఎక్కడికో వెళ్ళిపోయినాడు. అప్పుడు వారు ఈ విశ్వరూపుని తమ పురోహితునిగా పెట్టుకొన్నారు. దక్షప్రజాపతి సృష్టి ఎలా నిర్వహించింది. అన్నారు శ్రీశుకుడు

అప్పుడు [illegible] బృహస్పతికి దేవతలకు కల్గిన విరోధానికి కారణమేమిటి? చెప్పుమంటాడు,

62 [illegible]

ఒక్కప్పుడు ఇంద్రుడు త్రిభువనైశ్వర్య మదంతో ఉన్నాడు. ఆదిత్య మరుదశ్విని దేవాదులు గంధర్వ రంభాద్యప్సరలతో సహా ఇంద్రుడు శచీదేవితో [illegible] సింహాసనాసీనుడై కూర్చొన్నాడు. ఆ సమయంలో బృహస్పతి అక్కడకు వచ్చాడు. అయితే ఇంద్రుడు చూశాడు. గద్దెదిగనూ లేదు- ఆసనాది గౌరవో. పచారాలకేర్పాట్లు చేయనూ లేదు. బృహస్పతి తిరిగి వెళ్ళి [illegible] ఇలా ఉపేక్ష [illegible] ఇంద్రుని కన్పడ లేదు. ఇది అబుద్ధిపూర్వకమైన పాపం బహుశః! [illegible] అప్పుడు గురువుకే [illegible]

స్పృహ తప్పిన-స్థితిలోనే ఇంద్రుడునకు కలిగినపాపం అది. మనం అలానే ఉంటాం దుష్టదినాల్లో. కాని తరువాత ఎప్పటికోగాని జరిగిన తనపొరపాటు ఇంద్రునకర్థం కాలేదు. గబగబా గురువుగారింటికి వెళ్ళి పాదాభివందనం చేసి క్షమాపణకోరాలని పరువెత్తాడు. కాని బృహస్పతి బుద్ధిపూర్వకంగానే అధ్యాత్మశక్తి కారణంగా, తాను ఇంద్రునకు అగుపడలేదు. ఇంద్రుడి పాలనం జరుగుతున్నాపురోహితుడైన బృహస్పతి లేనిపాలనం అయింది అప్పుడు!

దేవతలకూ రాక్షసులకూ సహజమైన వైరం ఉండేది రాక్షసులప్పుడు శుక్రుని గురువుగా కలిగి సర్వశాస్త్ర వర్తనులై సంపూర్ణులై ఉన్నారు. బలి నూరుయజ్ఞాలు చేసి ఉన్నాడు అతడికి ఇంద్రపదవి నెక్కడానికి అర్హత కలిగేఉంది. దాంతో ఉన్న ఇంద్రుని జయించి తానింద్రపదవి నెక్కాలనే దుర్బుద్ధి వానికి కలిగింది. పైగా ఇంద్రుడివద్ద అప్పుడు బృహస్పతి లేడన్న సంగతి తెలిసింది.దాని నాధారంగా-దేవతల్ని గెలువగలమని దేవతలపైకి రాక్షసులు దండెత్తివచ్చారు. దేవతల అస్త్రబలం రాక్షసుల ప్రబలానికి వీగి పోయింది. దేవతలు చిత్తుగాఓడిపోయి పారిపోవలసి వచ్చింది.

వారికి ఇక ఒకేదారి బ్రహ్మను శరణొందటం' ఇంద్రసహితులై దేవతలు బ్రహ్మను దర్శించారు. ఆయన వీరిమాటలువిని, ''మీరు పాపం చేసారు. బ్రహ్మవేత్త నవమానించారు. ఫలితమందుకొన్నారు. ఇప్పుడైనా ఒక పురోహితుని ఆశ్రయించండి. దితికి మనుమడైన విశ్వరూపుడు అందుకు తగినవాడు-ఆతడ్ని ఆశ్రయించి ఆయన చెప్పినట్లు చేయవలసిం'' దంటాడు.

దేవతలు అదితి సంతతి. దితి సంతతి రాక్షసులు. త్వష్ట అనే మనువు యొక్క పుత్రుడు విశ్వరూపుడు. ఆయన ముని. నిశ్చల తపోమహత్త్వ స్వభావుడు అతడికి ఈ దేవతలు పినతండ్రుల వరస అవుతారు. వీరు అతడిదగ్గరకు వెళ్ళి ''నీ పితృవర్గంలో చేరినవాళ్ళమయిన మమ్మల్ని ఉద్ధరించాల్సిందని ప్రార్థించారు.

ఆ విశ్వరూపుడు పితృబంధువులైన దేవతలు తనకు గురు సములు గనుక వారి ఆజ్ఞను తాను పాలించి వారికి గురువుగా నవుతానని చెప్పి అంగీకరించాడు.

ఇక రాక్షసుల్ని జయించడానికి మార్గం ఆలోచించి నారాయణ కవచాన్ని ఉపదేశించాడు. రాక్షసులు ఆయన మాతృవర్గ బంధువులే! కాని విశ్వరూపుడు సమదర్శనం కలవాడవటంచేత దేవతలకు గురువై ఉన్నాడు. భగవంతునిచే దేవాసుర యుద్ధాల్లో రక్షణ పొందారు.

నారాయణ కవచమనే మంత్రాన్ని విశ్వరూపుడు దేవతలకు చెప్పిన విధానాన్ని పరీక్షితునకు శ్రీశుకుడు చెప్పాడు. అదే నిజానికి మనకు అవసరం....

''ఇది ఒక మంత్రం దీన్ని జపించడానికి పూర్వం శుచియై ఉత్తర దిశవైపు తిరగి కూర్చొని ''ఓంనమో నారాయణాయ'' అనే అక్షరాలు పలుకుతూ అంగన్యాస కరన్యాసాలు చేసి శ్రీమన్నారాయణమూర్తిని తనయందు ఆవహింపచేసుకొనాలి. ''ఓం విష్ణవేనమః'' అనే మంత్రాక్షరాలతో

హృదయాదిన్యాసం చేయాలి. షట్చక్రాల్ని చింతించాలి. ఆ పిదప మంత్రం చెప్పాలి.

ఓమ్ హరి ర్విదధ్యా న్మమ సర్వరక్షాం
న్యస్తాంఘ్రి పద్మః పతగేంద్ర పృష్ఠే
దరారి చర్మాసిగదేషు చాప
పాశా న్దధానోఽష్ట గుణోఽష్ట బాహుః

స్క-ం.6-అ.8-శ్లో.12

పరమాత్మ నీటిలో ప్రమాదాల్నించి రక్షించడానికి మత్స్య [illegible] తుడై, ఆకాశంలో [illegible] భూమిపై వామన మూర్తి [illegible] రక్షించాలి.

రక్షత్వసౌ మాఽధ్వని యజ్ఞకల్పః
స్వదంష్ట్రయోన్నీతధరో వరాహః
రామోఽద్రికూటేష్వథ విప్రవాసే
సలక్ష్మణోఽవ్యాద్భరతాగ్రజోఽస్మాన్ 15

మాముగ్రధర్మాదఖిలాత్ప్రమాదా
న్నారాయణః పాతు నరశ్చ హాసాత్
దత్తస్త్వయోగాదథ యోగనాథః
పాయాద్గుణేశః కపిలః కర్మబంధాత్ 16

సనత్కుమారోఽవతు కామదేవాత్
హయాననం మాం పథి దేవ హేళనాత్
దేవర్షి వర్యః పురుషార్చనాంతరాత్
కూర్మో హరిర్మాం నిరయాదశేషాత్ 17

అభిచార ప్రయోగం నుంచీ నారాయణుడై, గర్వం నుంచీ నరుడుగానై ఆయన నన్ను రక్షించాలి. దత్తాత్రేయుడై యోగప్రభంశం నుంచీ, గణేశ్వరుడూ కపిలుడూనై కర్మబంధం నుంచీ, సనత్కుమారుడై కాముడి బారి నుంచీ రక్షించడానికి దిక్కు కావాలి. దేవాపచారాన్నుంచీ నారదుడై, పాపాం నుంచీ కూర్మదేవుడై, అపథ్యాన్నుంచీ ధన్వంతరియై, నన్ను రక్షించాలి. లోకాపవాదం నుంచీ యజ్ఞుడుగానై, లోకాపవాద దుఃఖంనుంచీ బలభద్రుడుగానై, సర్వభయంనుంచీ, శేషుడు గానై, సంప్రమోహం నుంచీ ద్వైపాయనుడు గానై, కలి నుంచీ కల్కిగానై రక్షించాలి.

మాం కేశవో గదయా ప్రాతరవ్యాత్
గోవిన్ద అసఙ్గవ మాత్త వేణుః
నారాయణ ప్రాహ్ణ ఉదాత్త శక్తిః
మధ్యం దినే విష్ణు రరీంద్ర పాణిః

దేవోఽప రాహ్ణే మధుహోగ్రధన్వా
సాయం త్రిధామావతు మాధవో మాం
దోషే హృషీకేశ ఉతార్ధరాత్రే
నిశీథ ఏకోఽవతు పద్మనాభః

శ్రీ వత్సాంకుడు నన్ను అపరరాత్రి రక్షించాలి. జనార్దనుడు ప్రత్యూషంలోనూ దామోదరుడు ప్రభాతంలోనూ విశ్వేశ్వరుడు సంధ్యలోనూ రక్షించాలి. చక్రాయుధం సహస్రధారలతో నా శత్రువుల్ని - ఎండుటాకుల్నిలా -

దహింప జేయుగాక రాక్షసాది భూత గ్రహాలను గదాయుధం పిండిచేయాలి.

త్వం యాతుధాన ప్రమథ ప్రేత మాతృ
పిశాచ విప్రగ్రహ ఘోరదృష్టీన్
దరేన్ద్ర విద్రావయ కృష్ణపూరితః
భీమస్వనోఽరేర్హృదయాని కంపయన్ 25

త్వం తిగ్మధారాసి వరారి సైన్య
మీశ ప్రయుక్తో మమ భిన్ధి భిన్ధి
చక్షూంసి చర్మఞ్ఛతచన్ద్ర ఛాదయ
ద్విషామఘోనాం హర పాప చక్షుషాం 26

తేనైవ సత్యమానేన సర్వజ్ఞో భగవన్ హరిః
పాతుసర్వైః స్వరూపైః సదా సర్వత్ర సర్వగః 33

ఈ మంత్రాలు దేవతలు ధ్యానంచేసి దేవాసుర యుద్ధంలో రాక్షసుల్ని గెల్చారు. ఈ మంత్రాలు నియమపూర్వంగా మనమూ చేస్తే మేలు కలుగుతుందని నమ్మకం. సంస్కృతంలో మొత్తం 18 శ్లోకాలున్నాయి. (మనలాటి వాళ్ళకు బోరు కొట్టుతుందేమోనని అన్నిటినీ చెప్పలేదు.) సర్వరోగాలనూ హరించి నిరామయ శరీరాన్ని పొందజేస్తుంది ఈ స్తోత్రం.

ఈ నారాయణ కవచ ప్రాభావ్యం వివరిస్తూ శుకుడు ఇలా చెప్పాడు. కౌశికుడనే బ్రాహ్మణు డొకడు ఈ విద్యను అనుసంధానంచేస్తూ శ్మశానంలోనే ఉన్నవాడై శరీరం వది

గాడు. ఆ తర్వాత చిత్రరథుడనే గంధర్వుడు విమానంపై ఆకాశంలో వెళ్తూ ఈ కౌశికుని కల్మాలకు సరిగా పైకి వచ్చిన క్షణాన ఆ అపచారానికి గాను విమానంతో సహా క్రిందకు పడి తిరిగి లేవలేకపోయినాడు. అప్పుడు వాలఖిల్యముని అత డికి, వాని అపచార మెరిగేటట్లు చెప్పి" ఆ కల్మాలను సర స్వతీ జలాల్లో కలిపి భక్తి చేసేటట్లయితే తిరిగినీకు శక్తి కలుగుతుం"దన్నాడు. అలా చేసి ఆ గంధర్వుడు పునశ్శక్తి మంతుడైనాడు.

63. వృత్రాసుర వృత్తాంతం

విశ్వరూపుడు దధీచి వల్ల నేర్చిన విద్యత్తు కలవాడే. అతడికి మూడు తలలున్నాయి. వాటితో సురాపానం, సోమ పానం, భుజించటం అనే పనులు చేస్తుండేవాడు. అతడి తల్లి రాక్షసుల ఆడబడుచు. అందుకని ఇతడికి రాక్షసులంటే ఆత్మీయత ఉన్నది. యజ్ఞాలు చేయించి యజ్ఞభాగాన్ని ఆ రాక్షసులతో పాటు భుజించేవాడు. అది దేవేంద్రునకు కష్ట మైంది. అతడు వారించినా విశ్వరూపుడు వినలేదు. అందు కని ఇంద్రుడు అతడి తలను నరికివేశాడు విశ్వరూపుడు చనిపోయినాడు.

అలా ఆ బ్రహ్మవిదుని హత్య చేసినందుకు ఇంద్రు నకు బ్రహ్మహత్య పాపం కలిగింది. అంతేకాదు విశ్వ రూపుడి తండ్రి అయిన త్వష్ట మహాముని కి కోపం కలిగింది. ఇంద్రుడీ బ్రహ్మహత్య దోషాన్ని ఒక సంవత్సరం భరిం చాడు. చివరకు భూమి, జలం, వృక్షాలు, స్త్రీలు వీరికి

కొన్నివరాలిచ్చి అందుకు బదులుగా ఊ పాపం భరించవలసిం దని కోరి వారికి దానిని పంచిఇచ్చాడు. భూమికి తనలో చేయ బడిన గోతులు తామే పూడుకొని పోగలశక్తినీ, జలానికి అందు ప్రక్షాళితమైన వాటిని పవిత్రం చేయగలిగేశక్తినీ, వృక్షాలకు అవి నరకబడినా తిరిగి ప్రరోహం అయేశక్తినీ, స్త్రీలకు కామసుఖంలో ఆసక్తి తరిగిపోవక ఎల్లప్పుడూ అది ఉండేటట్లూ ప్రసాదించాడు. వారందరికీ పంచిన పాపమే భూమియందు నెరియలు రావటం. సముద్రజలంలో నురుగు కలుగటం, చెట్లుకు బంక రావటం, స్త్రీలకు రజోదర్శన మవటం అనే రూపాల్లో అగుపడుతుంటుంది.

ఇంద్రుడి బ్రహ్మహత్యాదోషం అలా తొలగింది. కాని త్వష్ట మహాముని-కోపంతో ఇంద్రునిపై మారణహోమం చేశాడు. ఆ హోమ గుండంనుంచీ కల్పాంత కారకుడుగా వృత్రుడు పెద్దశరీరంతో పెద్దనోటితో మహాబలంతో భయం కరమైన ఆకారంతో ఉదయించాడు. అతడివడకకు భూమి కదలాడి గ్రహాలు కలుకు మంటున్నాయి. అతడఖిలలోకాలూ ఆక్రమించివట్లు అవుపడుతున్నది.

మహాయుద్ధం వానికీ దేవతలకూ మధ్య జరిగింది. కాని దేవతలు వేసిన సర్వాస్త్రాలతో సహా దేవతల భటచమూ వర్గాన్నంతనూ ఆ వృత్రాసురుడు పట్టి మింగివేస్తున్నాడు. ఏంచేయాలో దేవతలకు తోచలేదు. 'గో' మని దుఃఖించాడు ఇక ప్రయోజనం లేదని శ్రీమన్నారాయణమూర్తిని ధ్యానించి ఆయనను చేరారు. ఆయన్ను స్తుతిస్తున్నారు.

"శరణు శరణు" అన్నారు. ప్రభో! పూర్ణకాముడు అహంకారదూరుడూ అయిన బృహస్పతిని గురుని దూరం చేసికొని అంతర్యంత దోషాన్ని చేశాము. మత్స్యమూర్తిగా సత్య కాముని ప్రళయం నుంచి రక్షించిన ఈశుడవు నీవు ఇప్పుడీ వృత్రాసురుని బారినుండి మమ్ము రక్షించుఅన్నారు ఈశ్వరుడు జగన్మోహనాకారుడై నారాయణమూర్తిరూపంలో ప్రత్యక్షమైనాడు దేవతలు సాష్టాంగ దండ ప్రణామాలు చేసినవారై "ప్రభో మాకిప్పుడు నీవేదిక్కు. మాకు అభయ మిచ్చి రక్షించాల్సింది ఇలా ఎంతో సేవస్తుతించారు,

అప్పుడు నారాయణమూర్తి ప్రీతుడై వారితో అంటు న్నాడు. "దేవతలారా! ఈ వృత్రాసురుని చంపడానికి ఉపా యమున్నది. దధీచి అనే ముని సత్తముడున్నాడు. విశ్వరూ పునకు అభేద్యమైన నారాయణ కవచం ప్రసాదించిం దతడే. అతడు తత్త్వవిదుడు ఏకాంతుడై తనమతిని నాయందు నిల్పి ఉంటాడు. మీరు అతడి తేజో విశేషం సారమైయున్న ఆ శరీరాన్ని కోరండి నన్నుధ్యానించి ఎల్లప్పుడూ ఉంటూన్న కారణం చేత అతడి‌కి ఆ మహత్తరమైన శరీరం కలిగింది. అతడు అతి వదాన్యుడు. ఆ శరీరాన్ని ఆయన మీకిస్తాడు. అతడి ఎముకలను తెచ్చి విశ్వకర్మ సహాయంతో శతధారల ఆయుధంగా తయారు చేయండి. దానితో వృత్రాసురుని చంపండి అన్నాడు దేవతలు వినమ్రులై నమస్కరించి దధీచిమునివద్దకు వెళ్లారు.

ఇంద్రుడు ఆయన్ను అర్థిస్తున్నాడు. "మునివరా! దేహి దేహాన్ని విడువక దాన్నుంచి సుఖాన్ని కోరటం పరి

పాటి! మీరు మీ దేహంపై మమకారం లేక మనసులో పర మాత్మని మూర్తీభవింపజేసుకొనేవారు. కాని మేము మా దేహాలకోసం మీదేహాన్ని మాకీయవలసిందిగా కోరుతున్నాము ఎక్కడాలేని కోర్కెనే కోరుతున్నాముగాక. అడిగేవాడు తనకు నీచత్వమాపాదించుకొనే అడుగుతాడు. మేమిదెలా కోరుతున్నామనేది తమరు తలచవద్దు సత్కీర్తి కాములైన మీకు ఈయరానిదేముంటుందనేది గమనీయం!" అన్నారు.

దధీచి చిరునవ్వుతో "మీరు ఎవారి శరీరాన్ని అభ్యర్థి స్తున్నారంటే ఈ శరీరంతో నేను పుణ్యంచేయగలిగిన అవ కాశం తలచి సంతోషిస్తున్నాను." అని యోగమార్గంలో శరీరంవదలి వెళ్ళిపోయినాడు, దేవతలు ఆయన శల్యాలను వజ్రాయుధంగాచేసి వృత్రునిపై యుద్ధానికి వచ్చారు.

ఆకాశ మంతెత్తున్న శరీరంతో వృత్రుడు అసంఖ్యాకు లైన దానవులతో కదన రంగానికి వచ్చి తలబడ్డాడు. ఆ కద నగరమంతా ప్రళయ సంరంభవిజృంభిత మహోర్ణవంగా అగు పడింది. ఏనుగులు. రథాలు. గుర్రాలు, సారథులు, సైంధ వాలు అన్నీ తెగిపడి బీభత్సంగా ఉంది. దేవతల ఆయుధాలు రాక్షసుల్ని ముంచెత్తుతున్నాయి. రాక్షసులు పారిపోవనుంకిం చారు. కృతయుగంలో ఆరంభించిన ఈ దేవదానవయుద్ధం త్రేతాయుగం వచ్చేవరకూ జరుగుతున్నదని దేవతలూ దాన వులూ యోచిస్తున్నా రాక్షసులిక పారిపోవలసిందే అనే స్థితి దాపురించింది. ఆ క్షణాన వృత్రుడు విజృంభించాడు.

ఆ విజృంభణంలో బ్రహ్మాండ భాండాన్ని భగ్నంచేసిన మహాధ్వనిలా పెద్ద అరుపుతో యుద్ధం ప్రారంభంచేశాడు వృత్రుడు ఆకాశానికి గుండెలవిసి “కూలిరి-వియచ్చరులు సోలిరి-దిశాధిపులు ప్రాణసమరవ్రజము దూలిరురగేంద్రుల్” అది చూచి ఇంద్రుడు తన భారమయిన గదను వృత్రునిపై విసిరి వేశాడు అది ప్రళయకాల మార్తాండ పరివేష ప్రేరితంగా వస్తున్నది. దాన్ని ఆ వృత్రాసురుడు ఒక ఆటలో బంతిని పట్టినట్లు పట్టి దానితోనే ఇంద్రుని ఐరావతపు తలను బ్రద్దలు చేశాడు. ఇంద్రుణ్ణి మూపు. ఉంచుకొనే ఆ ఐరావతం పారిపోతున్నది వెంటనే ఇంద్రుడు అమృతంతో ఆ ఐరావతాన్ని సేదతీర్చి తిరిగియుద్ధంలో ప్రవేశపెట్టాడు. వృత్రుడు అతణ్ని చూచి చీవాట్లు పెట్టుతున్నాడు. “నీకు గురువైన వాణ్ణి, తమ్ముణ్ణి, నీవు దీనుడవై యున్న స్థితిలో రక్షించినవాణ్ణి చంపావు అవిశ్వాసియావుడు ఈ అన్న ఇప్పుడీ శూలంతో నిన్ను గుచ్చి ఎత్తి వగతీర్చుకొంటానుచూడు. అంతటి అధర్మ పరుడవు నీవు. నిన్ను ఇప్పుడెవరు రక్షిస్తారో ఎన్నుకో! అన్నాడు.

వెంటనే ఇంద్రుడు వజ్రాయుధాన్ని తీసి తలపై వేయబోవడం చూశాడు. వృత్రుడు తానే మహాభక్తుడు. నారాయణమూర్తి చెప్పిన విధాన్ననుసరించి ఇంద్రుడీ వజ్రాయుధాన్ని తన చావుకుగాను తెచ్చి యుండటం తెలిసికొన్నాడు ఇక సర్వేశ్వరుని పథాల్లో మనస్సును పదిలపరుస్తాననకొన్నాడు. విషయ భోగాల్ని మనసునుంచి వదలి భగవానుని ప్రార్థిస్తున్నాడు:

అరయగ భక్తి పాలనములైన భవచ్చరితంబు
లాత్మ నం

స్మరణము సేయు; వాక్కు నిను సన్నుతి సేయు;
శరీరమెల్ల గిం

కర పరివృత్తి సేయ మది గాంక్ష యొనర్పెదగాని
యొల్లని

న్నరిది ధ్రువోన్నత స్థలము నబ్జభవట్టము నింద్ర
భోగమున్ 404

ఆకలిగొన్న క్రేవులు రయంబున నీకలు రాని పక్షులున్
దీకొని తల్లికిన్ మరి విదేశగతుండగు భర్తకంగజ
వ్యాకులచిత్తయైన జవరాలును దత్తర మందు భంగినో
శ్రీకర! పంకజాక్ష! నిను జేరగ నా మది
గోరెడుంగదే!! 405

ప్రభో! నాకు పుణ్య శ్లోకులతో సఖ్యం అయేటట్లు చేయి. ఏ జన్మలోగాని సంసారైక విమోహులతో కలియకుండా అనుగ్రహింపవలసింది."

ఇలా ప్రార్థించి హుంకరించి కల్పాంతాగ్నిలా నున్న శూలంతో వజ్రాయుధాన్ని కొట్టాడు శూలం విరిగిపోయింది. వజ్రాయుధంతో ఇంద్రుడు అతడి చేతిని ఖండించాడు.

వృత్రుడుపరిఘతో ఐరావతాన్నిహింసించాడు. ఈ సంరంభం లో ఇంద్రుని ఆయుధం క్రిందపడిపోయింది.ఇంద్రుడు శిరసు వంచుకొని నిలుచున్నాడు-క్రిందపడిన వజ్రాయుధాన్నిచూస్తూ.

వృత్రుడు యుద్ధంలో వెంటనే కొంత విరమణ నిచ్చి ఇంద్రునితో అంటున్నాడు. "ఇంద్రా! ఆ కులిశాన్ని తీసి కొను. నేను నిన్ను చంపనుగాక! ఆయుధం వదలినవాణ్ణి చంపననే నియమం నాది. నిన్నెలా చంపగలను? దేహధారు లకు, సర్వేశుణ్ణి దూరం చేసికొంటే-జయాలు కలుగవయ్యా! సర్వేశ్వరుడు నీపక్షాననున్నపుడు నిన్ను జయించ కలిగేవాడే ఉండడు. యంత్రంలో ఉన్న మృగంలా నేను నిన్నేమీచేయ లేకనేపోతాను. ఈ భూతాలకేలాటి స్వతంత్రం లేదు. చెక్కతో చేసిన తరుణి బొమ్మలా ఈ భూత జాలాలన్నీ చేష్ట లేనివై ఉండిపోవాల్సిందే ఆ ఈశుడి ఆజ్ఞలేకపోతే! ప్రాప్త మెంతవరకో అంతే - ఆయువూ శ్రీ కీర్తి ఐశ్వర్యం అనుభ వానికొస్తయి.అందుకే అపజయాల్నీ కీర్త్యపకీర్తుల్నీ సమంగా అనుభవించాల్సి ఉంటుంది గాక. అజ్ఞానికి త్రిగుణాలుంటయి. అతడికి ఈ గుణమయాలైన ఇంద్రియాలె 'నేను'గా తోచు తయి. అందుకని వాటిచేత బద్ధుడవుతాడు. ఆ గుణాలు వేరూ శరీరం వేరూ తాను వేరూ అని తెలియదతడికి. అది తెలిస్తే అతడా గుణాలచేతనే బద్ధుడు కాకుండేవాడు. నిజానికి ఈ గుణాలూ, గుణీ, భోక్త, భోగ్యం, జయం అపజయం అంతా ఆ పరమేశ్వరుడే తప్ప ఇంకేమీలేదు.

"నన్ను చూడిప్పుడు! ఒకచేయి తెగిపోయినా ఆయు ధాలు లేకున్నా నిన్ను చంపగలిగినంతటి స్థితిలో ఉన్నాను

నేను! జయ మెవరిదో అపజయ మెవరిదో చెప్పగలిగేవారు లేరు. వజ్రం తెచ్చావు నారాయణుని మూర్తి అనుగ్రహంతో! “నీవే గెలువవచ్చు”! కానీ–చూద్దాం.

ఇంద్రుడు ఈ మాటలకు ఆశ్చర్యపడిపోయినాడు. తిరిగి ఆయుధం తీసికొన్నాడు. వృత్రాసురునితో అంటున్నాడు.

ఓ దానవేంద్ర! నీ మతి నేడాంచితమువో తత్త్వవిజ్ఞాన
కళామోదము; నీవతి భక్తుడ వాదిపురుషునకు హరికి
అబ్జాక్షునకున్ 421

అటువంటి నీకు ఈ రాక్షసరూపం ఎందుకు! ఈ రూపంమాని “సుశ్లోకు పురాణపూరుషుని శోభనగాత్రు భజింపుమింపునన్’ అంటున్నాడు.

వృత్రుడు ఎడమచేత్తో పరిఘమెత్తి ఇంద్రుని వేయబోయినాడు. ఇంద్రుడు ఆ పరిఘను పడగొట్టి ఎడమచేతిని గూడ నరికి వేశాడు. వృత్రుడు తన నోటిని భూమ్యాకాశాల వరకు అంత చేసి నాలుక చాచి ఇంద్రుని పట్టుకొని గుటుక్కున మింగి వేశాడు. లోపలికి వెళ్ళిన ఇంద్రుడు తన వజ్రాయుధంతో ఆ వృత్రుని పొట్ట చీల్చి బయటకు వచ్చాడు వృత్రుడలా చచ్చిపోయినాడు.

చనిపోతున్న వృత్రుని శరీరం నుంచి ఒక తేజస్సు వెలువడి లోకమంతా చూస్తూ ఉండగా లోకం చూడ వీలని లోకం చేరి విష్ణువునం దైక్యమయింది.

ఇక ఇంద్రుడ్ని బ్రహ్మహత్య, ఒక పాపపు రూపంతో ముసలితనం వల్ల ఒళ్ళంతా వణికిపోయే- క్షయ- కుష్ఠరోగాది సహితమయిన ఆకారంతో అనుసరించి- ఆవరించ వస్తోంది. ఇంద్రుడు ఎక్కడికి పారిపోయినా అక్కడికి వస్తోంది. అతడికి దిక్కుతోచక ఈశాన్య దిక్కునకు పోయి మానస సరోవరం చేరాడు. ఆ బ్రహ్మహత్యా మూర్తి ఈశాన్యాధిపుండే ఆ చోటికి వెళ్ళలేక అక్కడ ఆగి నిల్చింది. ఇంద్రుడు భోగాలు లేకుండా ఆ సరస్సులోని తామర తూడులో [illegible] సహస్ర వర్షాలున్నాడు. ఈ లోగా నహుషుడు స్వర్గరాజ్యం చేస్తూ శచీదేవి నాశించి బ్రహ్మవేత్తలచే పాలకి మోయించి ఎక్కి వెళ్తూ అగస్త్యుని శాపానికి గురి అయింతరువాత ఇంద్రుడు తిరిగి వచ్చి అశ్వమేధ యాగంచేసి పరమేశ్వరుని గూర్చి భజనచేసి తరింపబడ్డాడు.

64. చిత్రకేతూపాఖ్యానం

వృత్రుని శరీరం నుండి లేచిన జ్యోతి స్వర్గమనం చేస్తూ లోకులందరకూ కనపడింది. ఆ విధంగా వృత్రునకు సద్గతి కలిగినదాన్ని గురించి పరీక్షిత్తు ప్రశ్నిస్తున్నాడు: స్వామీ రజస్తమో గుణాలతో వర్తించిన ఈ వృత్రునకు మాధవుని పై భక్తి ఎలా కుదిరింది? సమున్నతులై, నిష్ఠ చేస్తున్న భాగ్యవరులకే అలాంటి భక్తి కలగటల్లేదు కదా! అది తెలుసుకోవాలసింది - అన్నాడు. రాక్షసుడు గనుక లోకాలకు అపకారం చేసి ఉంటాడు గదా వృత్రుడు! అతడంత సుజ్ఞాన నిరతుడెలా అయినాడనేది సందేహం! శ్రీ శుకుడు వృత్రాసురుని

పూర్వజన్మ వృత్తాంతం చెప్పి ఆ జన్మలో అతడు జ్ఞానం నేర్చినవాడనీ ఆ జ్ఞాన స్థితి ఈ జన్మలో కూడ సిద్ధమై ఉన్న దనీ చెప్తున్నారు:

పూర్వం శూరసేన దేశానికి చిత్రకేతుడనే రాజు కీర్తి కాముడై రాజ్యం చేశాడు. అతడికి కోటిమంది భార్యలు, తలనిండా తలపులే. కాని, అతడికి మోక్షాసక్తి కలుగలేదు, చాలా కాలం పుత్రులులేరు. పుత్రులు లేరనే చింత ఎక్కువై ఉంది. "పుత్ర" అంటే నరకం నుండి రక్షించేది అని అర్థం. ఐహికం నరకం అయితే ఆ స్థితి నుంచి దుఃఖంనుంచీ తప్పించే ఆలోచన మోక్షాలోచన. పుత్రుడు కావాలి అవటం వల్లి మోక్షకామనవల్లి, ఐహిక ఆలోచనల వైభవం తగ్గి భగవత్పరమయిన ఆలోచనలు రావటం లోక నహి.

చిత్ర కేతుడు మాత్రం కేవలం పుత్రుడ్ని పొంది అతడివల్లి ఐహిక సుఖాలను పొందాలని తపించిపోతున్నాడు, ఆ సమయాన అంగీరసుడనే ముని వానివద్దకు అతిథిగా వచ్చి, ఈతడి అభ్యర్థన విని పుత్రకామేష్టి యాగం చేయించు, నీకు, కుమారుడయితె కలుగుతాడు. వానివల్లి సుఖం దుఃఖం కూడ పొందుతావు అన్నాడు. చిత్ర కేతుడు మంచిదనుకొన్నాడు.

తర్వాత అతడు ఆ యాగం చేసింతర్వాత వానికి పట్టి మహిషి యందు ఒక పిల్లవాడు కలుగుతాడు. మమకారంతో రాజు ఇతర భార్యల విషయం పట్టించుకొనక పట్టమహిషితో మాత్రమే వసిస్తూ సుఖ సంతోషాలనుభ విస్తుంటాడు. ఆ భార్యలు ఈ కుమారుడిపై ఈర్ష్యను పెంచుకొని ఎవరో వానికి

విషమిచ్చి చంపుతారు. ఈ సన్నివేశంతో రాజుకు దుఃఖం ఆరంభమైంది. ఇతడు తనకు కలిగిన సుఖాలనెంత తీవ్రంగా అనుభవించాడో ఈ దుఃఖాన్ని కూడ అంత తీవ్రంగా అనుభవిస్తున్నాడు. తీరని దుఃఖంలో మునిగిపోయినాడు.

అలాంటి సమయంలో అంగిరసుడు మళ్ళీ అతిథిగా వచ్చి ఆ రాజు దైన్యానికి కారణం తెలిసికొని, చచ్చిన పిల్లవాని శవాన్ని చూపుతూ ఆ రాజుతో అంటున్నాడు.

"ఈ సృష్టిని గమనించురాజా. ఎందరో చనిపోయి మళ్ళీ పుట్టుతున్నారు. ఇతడస లెక్కడివాడో, ఇతడు సృష్టిలో భాగంగా ఇక్కడ పుట్టాడు గనుక నీకూ ఇతడికీ సంబంధం లేకపోతే మీ ఇద్దరకూ సంబంధ మేమిటి? ఇక్కడున్నన్నాళ్ళూ ప్రేమ అన్నావు. పోయింతర్వాత దుఃఖం అనవసరం. ప్రేమ మానేస్తే దుఃఖం పోతుంది.

అధ్యాత్మదృష్ట్యా పరమేశ్వరుడే నీలా, నాలా, వీనిలా సర్వప్రపంచంలా భాసిస్తూ ఉంటాడు. ఇది తెలిసి కర్తవ్యమైన ఆత్మోన్నతి నందాలి-మనుష్యుడు! ఇదె కర్మయోగానికి కీలకమైన సందేశం అని తెలిసికొను.

శరీరం వదలి పోయిన ఈ జీవుణ్ణి పిలిపించి మాట్లాడుదాము అతడివల్ల నీ కేమయినా సుఖం కలుగుతుందేమో చూడు-అన్నాడు. ఆ జీవుని ఉచ్చాటనం చేసి పలికించి,- "ఓ జీవుడా మీ తలిదండ్రుల్ని చూడవయ్యా! మీ తండ్రి సింహాసనం అధిష్ఠించు" అన్నాడు. ఆ జీవుడన్నాడు-

"ఓహో! నేను దేవ తిర్యఙ్మనుష్య జన్మలు నెన్నో ఎత్తి తిరుగుతున్నాను. వీరేజన్మలో నా తల్లిదండ్రులు? ఒక్కొక్క చోట ఒక్కొక్క సంబంధం జీవులమధ్య కలుగుతుంటుంది. ఈ జీవులంతా నావారన లేవిలేవు. ఆ పరమాత్మ ఒక్కడే జన్మలనేవి లేక ఒక్కడై నిత్యుడై సర్వంలోనూ ఉంటూ సర్వాన్నీ తనయందు కలిగి ఉంటాడు. సూక్ష్ముడు! స్వప్రకాశుడు సర్వమూ అతడిచేత చూడబడుతూనే ఉంటుంది! ఆయన నారాయణుడు! కనుక,-

నఘులెవ్వరు? సుతులెవ్వరు? పతులెవ్వరు మిత్ర శత్రు
సుజన ప్రియ సం
గతులెవ్వరు సర్వాత్మకగతుడై గుణ సాక్షియైన ఘను
డొక్కనికిన్ 471

నాకూ మీకూ ఏమీ సంబంధంలేదు. మీరు దుఃఖించాల్సిన పనిలేదే! అని ఆ జీవుడు వెళ్ళిపోయినాడు.

అప్పుడు చిత్రకేతునికి ఉదాశీనత నిల్చి దుఃఖం తొలగింది. అంగిరసుడు అతడ్ని నారదమహాముని వద్ద చేర్చి హితవు చెప్పించాడు. నారద మహర్షి ఉపదేశంతో చిత్రకేతుడు నిరాహారుడై సమాధి నియతుడై నారాయణ రూపమైన విద్య నారాధించి ఏడు రాత్రులు ఉపదేశిత మంత్రాన్ని జపిస్తాడు. ఆ శక్తితో అతడు అనుగ్రహం పొంది విద్యాధరుడై మనోగమనాన్ని పొందాడు.

విద్యాధరుడై యున్న జన్మలో ఇతడు సర్వలోకాలూ తిరుగుతున్న సందర్భంలో-అనంతుడు అవుపడతాడు. ఆయన

ఈ సర్వప్రపంచాలనూ తన శిరసుమీద మోస్తున్నవాడు. వెంటనే గంధర్వుడు మనసును సమంచేసి, బయట వర్తించే ఇంద్రియాలను ఆ అనంతుని వైపునకు త్రిప్పి మనసుతో చేర్చి మనసు, వాక్కులను నిశ్చలంచేసి ఆ సత్త్వ విగ్రహుడైన అనంతుని ధ్యానం చేశాడు "ప్రభో! నీవు పరతత్త్వమవు. విషయ కాములు కూడ నిన్ను సేవించి తిరిగి దేహ సంసృతిలో పడరు. నిన్ను భజిస్తే అది సగుణంగాని నిర్గుణం గాని మోక్షం ప్రసాదిస్తోంది. భాగవత ధర్మం నీ వెలా చెప్పావో అలా సనకాదులు సేవించి మోక్షాన్ని సంపాదించారు. ప్రభో! నా క్రిందటి జన్మలో నారదమహర్షి ఉపదేశించిన భగవద్ధర్మం, ఇప్పుడు నీవల్లనాకు దృష్టమవుతున్నది" అని స్తుతించాడు.

వెంటనే ఆ అనంతుడంటున్నాడు - 'నారదుడూ అంగీరసుడూ నీకు తత్త్వం చెప్పారు. గనుక నన్ను ఇప్పుడు నీవు చూడకలిగావు. నాదోవ ఎరుగకలిగావు. నీ బుద్ధికి ఇంతః పూర్వమే తత్త్వం తెలిసిపోయినట్లయితే ఈ 'పథం' (ఒక మార్గమనేదాన్ని) గమనించకనే పోయేవాడివి. నిద్రలో స్వప్నం కల్పించి ఎన్నో చూసినవాడు నిద్రలేచి ఒక స్థిరమైన చోటునే ఉన్నట్లు తెలుస్తాడు. అలాగే అనేక సంగతులు, విషయాలు, ధర్మాలు ఎరిగినవాణ్ని మోక్ష ధర్మం ఎరిగిన తరువాతనే జాగ్రతలోకి వచ్చినవాడుగా గణించవలసి ఉంది. స్వప్నమూ జాగ్రత్తా మూడావతిగి యున్న స్థితి అది. (అది మోక్షతత్త్వం) ఉత్తమ జ్ఞానం. అలాంటి నేను మనుష్యజాతిలోపుట్టి యీ తత్త్వం - కనీసం బుద్ధితో - తెలియని వాడు-ఎన్నటికీ ఈ స్థితిని పొందే అవకాశమేలేదు.

ఎందువల్లనంటే - మనుష్యులు విజ్ఞానాభిమానులు! ఆత్మ అతి సూక్ష్మమైనది. జాగ్రత్స్వప్న సుషుప్తి తురీయా వస్థలలో చివరది ఎరిగి ఉండాలి ముందు. బుద్ధికి తెలిసి ఉంటే ఆ తరువాత అనుభూతి. అనుభూతి సర్వేంద్రియా లకూ అవగతం కావడము. అతడి వివేకబలంచేత, జ్ఞాన విజ్ఞాన (అనుభవం) సంస్కృతుడైన వాడే నా భక్తుడు అయేది!

ఇది రెండవజన్మ చిత్రకేతునకు. మొదట అంగిరసుని ద్వారా విన్న తత్త్వం, నారదోపదేశం పొంది ఉపాసన చేయడంచేత, తరువాతి జన్మలో (భగవానుడు) అనంతుని రూపంగా వానికి అనుభూతి అయింది. అప్పటినుంచి ఆ విద్యా ధరుడు భగవన్నామ కీర్తనలు చింతనం చేసి కిన్నరాదులు చేత చేయిస్తూ ఉంటున్నారు.

ఈ సమయంలో అతడొకసారి కైలాసం వెళ్ళి గౌరీ యుతుడైన శివుని చూశారు. అక్కడ శివపార్వతులు ఏకమై ఒక పీఠంపై ఉన్నారు చుట్టూ నిజస్వరూపం తెలీకుండా వాదం చేస్తుండే వేదాలూ బ్రహ్మ సనకాదులూ, శివుడు తమను కరుణా దృక్కులతో ఎప్పుడు చూస్తాడా-అని ఆతృ తతో ఉన్నారు. ప్రమథగణం శివానందం గూర్చి ఆర్భాటా లతో వాద్యాలు మ్రోయిస్తున్నారు. ఆడవాళ్ళు చామరాలు వీస్తున్నారు.

ఈ విద్యాధరుడు ఆ శివుణ్ణి చూచి పక పక నవ్వి మాట్లా డుతున్నాడు. ఇతడికి శివునితో సమానమైన జ్ఞాన విజ్ఞాన శక్తు

ఉన్నాయిగనుక అలా అంటున్నాడు, ఈ చుట్టూ ఉన్న వారి
మధ్యలో శివుడు సతీ సమేతుడై ఉండటంవల్ల ఈ సభాసదు
లకేమి ఉపయోగము ? పైగా వారి మనస్థితి ఎక్కడైనా
కృంగిపదయినపుడు వారికి మనో వైకల్యాన్ని కలుగజేస్తుంది
కదా! అని భావించి మాట్లాడుతున్నాడు" ఈ ప్రాకృతమైన
చర్య వీరందరి సమక్షంలో ఈయన అంతవాడు చేయటం బాగా
లేదు. ప్రకృతి పురుషులేకమైనప్పుడే సంపూర్ణత కలుగుతుం
దనడానికయినట్లయితే అంతరంగికంగా అలా ఉండవచ్చుగాని
లజ్జవదలి సభలో ఇలా ఉండటం సమ్మతంకా"దన్నాడు.

శివుడు విని నవ్వి ఊరుకొన్నాడు. తన చుట్టూ ఉన్న
వాళ్ళు తన ప్రకృతైక్యాన్ని పవిత్రంగా చూడగలిగిన
సంగతి ఇతడికి తెలీదు లెమ్మనుకొన్నాడు. అందుకని సమా
ధానం చెప్పలేదు. కాని భవాని, శివునంత వానిని అలా
అన్నందుకు ఆ విద్యాధరునిపై కోపం తెచ్చుకొని "నీవు
అసురయోనిలో పుట్టు" అని శపించింది.

ఆ విద్యాధరుడు విమానం దిగివచ్చి శివపార్వతులకు
నమస్కరించి, అమ్మా మహాత్ముడైన శివుని మహత్తు నెరు
గక అనలేదమ్మా! ఈయన ఇలా ఉన్నా ఎలా ఉన్నా పరమే
శ్వర స్థాయిలోనివాడే. వానికి పత్నిబంధు శత్రుమిత్రోదా
సీనాలు లేవు. నిన్ను ప్రకృతిగా గాక కేవలం స్త్రీగా అర్థం
చేసికొనే వారిని, ఆయన మాయ ఆక్రమించుతుందిగాక!
జగన్మాతవైన, ప్రకృతివు తల్లివైన, నిన్ను చూచి ఆయన
పత్నివి అనే భావనను పెంచి అధిక ప్రసంగం చేశాను. నీ
శాపాన్ని నేను శిరసావహిస్తాను నీకు నమస్కరిస్తున్న నన్ను

అనుగ్రహించు, సుఖదుఃఖాలు రూపభేదాలు మాయ కారణంగా ఇలావచ్చి పడుతుంటయి, అని తెలుసు. నిశ్చింతగా అసుర యోనిలో పుట్టుతాను." అని వెళ్ళిపోయినాడా గంధర్వుడు.

శివుడు పార్వతి వంక చూశాడు. "చూశావా అతడి స్థాయి" అన్నట్లు. "నారాయణదాస దాసాను చరుల నిస్పృహ భావం గమనించావా? అతడియందు ద్వంద్వాలు నశించినయి, విద్యాధరులూ-అసురులూ-అనే తేడా లేదతడికి.

ఈ వృత్రునకు రాక్షసాకృతి కలిగిన కారణ మిదీ అన్నాడు.

65. మరుద్గణాల జననం

అదితి సంతానం దేవతలూ దితి సంతానం రాక్షసులూ, వారి వారి స్వభావాల్ని బట్టి అలా పరిగణింపబడుతూ ఉంటారు. ఇంద్రాది దేవతలు దితి పుత్రులయిన రాక్షసులను మట్టుపెట్టుతుండటం దితి తలచిందై దుఃఖించి తాను కశ్య పుని అనుగ్రహం పొంది ఇంద్రుని వధించ కలిగే కుమారుణ్ణి ప్రాప్తింపజేయుమని కోరాలనుకొన్నది. అలాగే ఆయన అను గ్రహాన్ని ఒకనాడు పొందిందై తన కలాంటి కుమారుని ప్రసాదింపవలసిందని అభ్యర్థిస్తుంది.

కశ్యపుడు దేవ విరోధిని పుట్టించాల్సి వచ్చింది. ఇంద్రుని వధింప కలిగేవాణ్ణి పుత్రుడుగా ఈయడానికి ఎంతో చింత పడ్డాడు. అందుకాయన చివరకు పుంసవనమనే ఒక వ్రతాన్ని దితిని చేయవలసిందిగా ఆదేశించాడు. ఎంతో కష్ట

మైన నియమాలతో కూడుకొన్న వ్రతం అది. సంవత్సరం పాటు అవిచ్ఛిన్నంగా చేయాలి. దితి అందుకు అంగీకరించి వ్రతమారంభించింది. గర్భవతి అయింది.

ఇంద్రుడికి సంగతి తెలిసి అదృశ్యంగా దగ్గరుండి ఆమె ఆ నియమాలెక్కడ అతిక్రమిస్తుందో అక్కడే-అప్పుడే ఆ గర్భంలోని పిండాన్ని నాశనం చేయాలని పొంచివున్నాడు సంవత్సర నియమం ఇంకా కొద్దిరోజులే ఉండనగా దితి, సంధ్యావేళ ఉచ్ఛిష్టయై పద ప్రక్షాళనాదుల్ని మరచి నిద్రించింది. వెంటనే ఇంద్రుడు ఆమె గర్భంలో ప్రవేశించి పిండాన్ని నలభైతొమ్మిది ముక్కలుగా చేశాడు. అవన్నీ ప్రాణాలను పోసుకొని ఉద్భవించినై. అవన్నీ ఇంద్రుణ్ణి ప్రార్థించినయి. "మేము నీతమ్ములం మమ్ము రక్షించు. నీకు పారిషదులమై మరుద్గణాలై నిన్ను సేవిస్తాము" అన్నారు. ఇంద్రుడప్పుడు దయతలచి వారికి యజ్ఞ భాగం కూడ కొంత ఇచ్చి ఆదరించాడు. వారికి సంతానం లేదు.

ఇది షష్ఠ స్కంధము



భాగవత కథలు

సప్తమ స్కంధం

66. భగవచ్చింత నాయహానకం

శుకుడు పరీక్షిత్తుకు మరుత్తుల కథ చెప్పి ఇంద్రుడు పిండాన్ని ముక్కలుగా చేసినా, అన్ని ముక్కలూ జీవించి మరుత్తులై నారనీ వాళ్ళు ఇంద్రుణ్ణి ఆశ్రయించి యజ్ఞభాగాల్ని పొందారనీ చెప్పాడు. ఇంద్రుణ్ని జయించాలనే ఆశయం అలా దితికి భగ్నమైపోయింది.

అప్పుడు పరీక్షిత్తు అడుగుతాడు: "స్వామీ! భగవంతుడు దేవతల పక్షాన్ని చేపట్టి దైత్యుల్నెందుకు చంపుతున్నాడు? వృత్రాసురుడు జ్ఞానైనా వాడ్ని వధించాడు. ఈ పుట్టబోయే పిల్లాడ్ని ముక్కలుచేసి ఇంద్రుడికంటె తక్కువ వాళ్ళుగా చేశాడు. భగవంతుడికి ఇలా సమత ఎక్కడ?" అని.

శుకుడు సమాధానం చెప్తున్నాడు: సమతా, అద్వైత భావం కేవలం భావంలోనే ఉండేది నాయనా! చేతల్లో యథాతథంగా ఉండవు. "భావాద్వైతం సదా కుర్యాత్ క్రియాద్వైతం న కర్హిచిత్" (శ్రీ శంకరాచార్య) అని జ్ఞాపకముంచుకో. ఒక్క ఇంట్లోనే తల్లీ, కూతురూ, భార్యా, చెల్లెలూ, కోడళ్ళూ ఇంతమంది ఉంటారు. గృహస్థు అందర్నీ ప్రేమిస్తూనే ఉంటాడు. అంతవరకే సమత. తల్లికి నమస్కరిస్తాడు చెల్లిని అదరిస్తాడు, బిడ్డల్ని వాత్సల్యంతో చూస్తాడు, కోడళ్ళను ప్రశంసిస్తాడు. ఈ చేష్టల్లో తేడా ఉంటుంది గదా; ఇది

సమతెలా అవుతుందండానికి వీల్లేదు. క్రియ వాళ్ళ వాళ్ళ అభి రుచిని బట్టి ఉంటుంది. అతడి హృదయంలో ఉండేది సమత!

పర్యవసానాన్నిబట్టి కాదు 'సమత'ను నిర్ణయించా ల్సింది! కారణ కారణుడైన వాని భావంలో ఏమున్నదనే దాన్ని బట్టి ఉండాలి. శరీరానికు కలిగే కష్టం, మరణం వీటిని ప్రమాణం చేసి మనుషుల దృష్ట్యా భగవంతుడి మంచీ చెడూలను నిర్ణయించడం తప్పు. "ఒకడు దొంగతనం చేయా లని వెళ్తుంటాడనుకొందాం. అది పాపం. దోవలో ప్రమా దంలో వాడి కాలు విరిగి ఆస్పత్రిపాలవుతాడు. 'అయ్యో పాపం' అంటాం మనం. అందుకు వెళుతున్నాడని తెలిసిన వాళ్ళు మాత్రం 'అంతేకావాలి శాస్తి – దొంగవెధవకు' అంటారు. ఇది మనుష్యుల దృష్టిలో తేడా నిజానికి భగ వానుడు సర్వసముదని శాస్త్రం చెపుతోంది. ఆ దొంగ పాపం చెయ్యకుండా తప్పించేశాడు పరమాత్మ. అది అతడికి జన్మ జన్మలకూ కలిగిన మేలు! విరిగిన కాలు మూడు నెలల్లో నయమవుతుంది. పాపప్రభావం లాగా కొన్ని జన్మలపాటు వేధించదు. ఇది తెలిస్తే భగవానుడు సర్వసముడనక పక్ష పాతి అంటావా? వృత్రుడు జ్ఞానే. అందుకే అతడు చచ్చి పోయాడు –

అతడి శరీరంనుంచీ తేజస్సు ఈశ్వరుణ్ణి చేరిం అలాంటి ముక్తిని ఇంద్రుడికీయలేదు భగవంతుడు – ఎం కని – అని శంక. అతడి ప్రకృతి దాన్ని కోరదు. ఎ ప్రకృతి వాళ్ళది. ప్రకృతి వేరు భగవంతుడువేరు. భగవ

తుడి దయను ఎవరికివాళ్ళు తమ ప్రకృతి ననుసరించి పొందు. తారు. ఆ తేడా వాళ్ళ ప్రకృతిలోనే ఉంది.

ప్రకృతి పేరు చెప్పి విభిన్నమైన ఫలితాలిస్తోంది అయ. నేగా?" అన్నాడు శంకరం. బాబాయి అన్నాడు : "అవును– ఆయనొక్కడే ఉన్నాడు-ఇంకే ప్రకృతీ వేరుగా లేదనగలి గితే ఆయనే ఆ విభిన్న ఫలితాలిచ్చినవాడనచ్చు. ఐతే ప్రకృతి వేరుగా ఉంటోందనే భావంలో ఉన్న మనకు ఆయనెలా కారణమవుతాడు? ప్రకృతే అవుతుంది ఈ విభేదానికి కారణం. మీ నాన్న నీకూ చిన్నికి నంతకెళ్ళి ఏమైనా కొనుక్కోమంటే నువ్వు ప్రూటీ కొంటివి-అది ఐస్‌ప్రూట్ కొనె! తేడాకు కారణం మీరేనా? లేకపోతే మీ నాన్నా?...."మేమే" నన్నారిద్దరూ!

అలాగే ఇంద్రుడు ఆయన దయ ఆధారంగా స్వర్గా న్నేలుకొంటాడు. వృత్రుడు మోక్షం పొందాలంటాడు. ఈ ఋష్టాయిష్టాలకు కారణం వారివారి ప్రకృతిగాని భగవం తుడుకాదు

"మనం ఫలానిది కావాలని ఇష్టపడితే అలా అవు తుందా"? అన్నాడు శంకరం.

బాబాయి క్షణం ఆగి అన్నాడు : "ఆఁ కాని ఒక్క మనసుతో ఇష్టపడి కోరితే చాలదు. మనోవాక్కాయ కర్మల- ప్రకృతి శక్తి నంతా కేంద్రీకరించి కోరితే భగవంతుడిదయ ఆ ఫలాన్ని ఇవ్వకపోదు. తన ప్రకృతిని పరమాత్మముందు సమర్పణం చేసినవాడికి ఇక ఉండేది ప్రకృతికాదు. పర మాత్మే. అలా ప్రకృతినే పరమాత్మ పరంగా చేయడమే

పోషన. దానికోసమె మన ప్రతి ఒక్కరూ ప్రతికటంలోని ఆశయం!

ప్రకృతిని అలా మార్చి సమర్పణానికి సిద్ధం చేయడ మెట్లా అని మళ్ళీ శంక. ప్రకృతిలో ముఖ్యంగా మూడు రకాల గుణాలున్నాయి. సత్త్వ రజ స్తమోగుణాలని, అవి వివిధమైన పాళ్ళలో కలిసి అనంతమైన రకాలుగా అవుపడ తయి. ఈ గుణాలతో కలిసి ఆలోచిస్తే అనేక రకాల ఆలోచ నలు. అలాగాక వాటిని వదలి పరమాత్మతోనే కలిస్తే ఒక ఆలోచన-భగవద్భక్తి!

ఈ క్లిష్టమైన తత్త్వం ప్రహ్లాద చరిత్రలో చేర్చి చెప్తాను విను : అంటాడు శుకుడు పరీక్షితుతో! ధర్మరాజుకు, రాజ సూయ యాగ సందర్భంలో శిశుపాల వధ తరవాత వాని లోంచి ఆత్మ తేజస్సు వెళ్ళి శ్రీకృష్ణుడిలో చేరిన సందర్భంలో నారదుడు చెప్పాడు. అది చెప్తాను విను :

నారదుడు ధర్మరాజుకు చెప్తున్నాడు :

"నాయనా! శ్రీకృష్ణుడు భగవానుడు! ఆయననెప్పుడూ ఈ శిశుపాలుడు తనను తిట్టుతాడు గనక తనకు విరోధి అని యోచించడు. మనుష్యుల్లాగా ఆయనకు దేహాభిమానంలేదు. అలుకవల్ల శిశుపాలుణ్ణి ఆయన చంపాడనుకోవద్దు. తనలో అతణ్ణి చేర్చుకోడానికే అలా సుదర్శనాన్ని ప్రయోగించాడు అతడిపై!

ఆజకనైన జెలిమినైన గామంబున
నైన బాంధవమున నైన భీతి
నైన దగిలి తలప నఖిలాత్ముడగు హరి
జేరవచ్చు వేరు సేయదతడు (14)

వైరం అనేది చాల ఎక్కువగా మనసుకు రాపిడి నిస్తుంది. నిరంతర వైరంతో శిశుపాలుడు శ్రీకృష్ణభగవానుడ్ని బ్రతుకుతున్నంతకాలం కూడ తలుస్తూ ఉన్నాడు. ఆ పరమాత్మ ఆలోచనం— అది వైరంతోనే అవుగాక- ఎల్లప్పుడూ అతడి మనసులో ఉండిందై అతడు పరమాత్మలో చేరడానికి దోవ చేసింది.

కీటకాన్ని తెచ్చి తుమ్మెద 'ఝాంయ్' అంటూ భయపెట్టుతూ ఉంటుంది. ఆ భయంచేతనే ఆ కీటకం తుమ్మెద రూపాన్ని పొంది ఎగిరిపోతుంది. అలాగే వైరంతో నైనా భయంతో నైనా ఆయన్ను నిరంతరం ధ్యానిస్తే ఆయన్ను చేరవచ్చు నిరంతర ధ్యాన మొక్కటే ప్రధానం—

కామోత్కంఠత గోపికల్, భయమునన్
గంసుండు వైరక్రియా
సామగ్రిన్ శిశుపాల ముఖ్య నృపతుల్,
సంబంధులై వృష్ణులున్
ప్రేమన్ మీరలు- భక్తి నేమునిదె
చక్రింగంటి మెట్లైనను

ధర్మరాజు హిరణ్యకశిపుడు పుత్రుణ్ణే హింసించిన కథను చెప్పమని అడుగుతాడు. నారదుడు చెప్తున్నాడు: దాన్నే శుకుడు పరీక్షిత్తుకూ, బాబాయి మాకూ చెప్తున్నాడు.

67. హిరణ్యకశిపుడు

హిరణ్యాక్షుడూ, హిరణ్యకశిపుడూ దితి పుత్రులు! హిరణ్యాక్షుడు లోభగుణాన్ని హిరణ్యకశిపుడు క్రోధ అహంకారాల్ని మూర్తీభవింపజేసికొన్నవాళ్ళు. అందుకే వాళ్ళ "రాక్షసులు" అన్నారు. శాపవశం చేత పుట్టిన వాళ్ళ కనుక వాళ్ళ విష్ణుభగవానుడి వైరగణంలో చేరారు. మొత్తం భూ ప్రపంచాన్నంతనీ తన వశంలో ఉంచుకొని ఇంకెవరికీ లేకుండా చేయాలనే లోభ గుణంతో హిరణ్యాక్షుడు భూమిని చుట్టగా చుట్టి తీసికొనిపోయి సముద్రంలో పెట్టుకొని దాక్కుంటే యజ్ఞవరహావతారమెత్తి విష్ణుభగవానుడు అతణ్ణి చంపేశాడు.

హిరణకశిపుడది తెలుసుకొని క్రోధాన్ని (మోహాన్ని) పెంపుచేసికొన్నాడు, తన పరివారాన్నందర్నీ పిలిచాడు. వాళ్ళందరకూ విష్ణుమూర్తి సూకరాకారంలో సముద్రం అడుక్కు వెళ్ళి హిరణ్యాక్షుణ్ణి దొంగ పోటుతో చంపాడనీ ఎదురుపడి తనను గెలవలేనివాడనీ చెప్పి- అహంకారాన్ని పెంచుకొన్నాడు. తన అనుచరులంతా కూడ ఆ విష్ణుమూర్తి ఎక్కడెక్కడ చేరినా వెదకి వెదకి ఎదిరించాల్సిందే నన్నాడు దేవేంద్రాదుల్ని జయించాలనే తన ఆశయం ముందుగా ఈ విష్ణుమూర్తిని తాను జయిస్తే తేలిగ్గా నెరవేరుతుందని ప్రకటించాడు. "విష్ణుమూర్తిని గుర్తించడానికి సూత్రం చెప్తాను వినండి" అన్నాడు.

"విష్ణువంటే యజ్ఞమే. వేదమే, వేరే ఎవరూ ఉన్నట్లు లేదు. అందుచేత యజ్ఞాల్ని ధ్వంసం చేయండి. వేదం చదివే స్వాధ్యాయ మౌన వ్రతుల్ని వెదకి ఖండించండి. ఎక్క డెక్కడయితే—"గో భూసురేంద్ర వేదవర్ణ ధర్మాశ్రమంబులు వరుసనుండు ఆ స్థలంబులకెల్ల మీరరిగి వాటిని చెఱచి దగ్ధం చేసి రావలసింది"- అన్నారు. వాళ్ళంతా మహోద్రేకంతో వెళ్ళి నాశనానికి అరంభించారు.

హిరణ్యకశిపుడు రజస్తమో గుణాల ప్రాతిపదిక కలవాడై కూడ జ్ఞాన మెరిగినవాడు. తన తమ్ముడు చనిపోతే తన తల్లి దుఃఖపడుతుంటే ఆమెకెంతో జ్ఞానపూర్ణమైన మాటలూ, వైరాగ్య భారమైన విషయాలూ చెప్తాడు. ప్రపంచంలో ఇలాంటి వేదాంత- అధ్యాత్మిక విషయాలు చెప్పే వాళ్ళు ఎంతోమంది ఉంటారు. వాళ్ళకు ఎంతో తెలివి అయితే ఉందిగాని దాని ఫలం పర్యవసానం- కేవలం భాషలో ఆ విషయాల్ని చెప్పటం తప్ప- స్వంతానికి ఆ తెలివి ఉపయోగింపదు. అది వారి రాజస, తామస గుణాల ఫలం. ఆ తెలివి పర్యవసానం పరమాత్మలో చేరటం అయియుండాలి. అప్పుడే సఫలత. కాని, వారికి ఆ భక్తి రుచించదు. భక్తి అద్వైత తత్త్వానికి వ్యతిరేకమని వారి భావం! దేవుడే తాను అని అనుకొనే భావన వారిది. తాను వేరనీ, సర్వమూ భగవామడే అని తలుచరు. అద్వైతుడైనవాడు తానేను అనుకొనే ప్రమాదంలో పడినవాడై, కేవలం అహంకారాన్ని అనుసంధానం చేస్తూ ఉంటాడు! హిరణ్యకశిపుడ లాంటివాడు. ఐనా అతడు తన తల్లికి వైరాగ్యం చెప్పటం ఎంత చక్కగా చెప్పాడో—

"అమ్మా! జీవులు జన్మిస్తుంటారు. ఇతరుల్తో కలుస్తుంటారు. చస్తుంటారు. నీ కుమారుడైతే, "శూరుల్ వోయెడి త్రోవబోయెను." వాడికోసం దుఃఖించడం అనవసరం కదమ్మా! సర్వజ్ఞత్వం సర్వవ్యాపకత్వం కలిగిన ఆత్మ సర్వత్రా ఉంటూ కూడ కదిలే నీటిలో సూర్యుడు కదులుతున్నట్లుగా ఉంటున్నాడు. అలా కనిపిస్తున్నాడు గాని అతడు నిజానికి కదలడమే లేదు. ఇలా జీవుడులా తోచడం, ఉండటం నశించినట్లవుపడడం అంతా అబద్ధమే. కర్మ ఫలం కారణంగా ఈ కదలిక అనే కార్యం అగుపడుతుంటుంది. పూర్వం సుయజ్ఞుడనే ఉశీనరరాజు చనిపోయినప్పుడు ఆ ప్రేతం చుట్టూ చేరి దుఃఖిస్తున్నవాని భార్యలందరికీ యముడు ఒక బాలుని రూపంలో అవుపడి, ఇలా చెప్పాడంటున్నాడు హిరణ్యకశిపుడు మచ్చిక వీరికెల్ల బహుమాత్రము జోద్యము దేహి పుట్టుచున్ జచ్చుచు నుంట జూచెదరు. చావక మానెడు వారి భంగి నీ వచ్చినవాని కేడ్చెదరు చావున కొల్లక డాగవచ్చునే! యెచ్చట బుట్టె నచ్చటికి నేగుట నైజము ప్రాణికోటికిన్. (46)

ఆత్మకు గుణాలు కలిస్తే జీవుడై ఉంటాడు. ఆ గుణాలు మనో బుద్ధుల్లో చేరి ఉంటున్నాయి. ఆత్మ వేరుగా గుణాలు వేరుగా చూడాలి. ఆత్మకు నాశం లేదు. చెడిపోయేది దేహం! దాన్ని వదిలేది మనో బుద్ధులు. వాటితో కలిసిఉన్న పురుషుడే ఆత్మ. దేహం కాదు. దారువులో అగ్ని ఉంటుంది. కాని అగ్ని దారువూ రెండూ వేరువేరే. శరీరంలో ప్రాణం ఉంది. శరీరం ప్రాణం రెండూ వేరువేరే. ఈ సంగతి తెలిసికోవాలి. "ఈ రాజు శరీరం, ఇంకా ఉండనే ఉంది. నిద్రపోతున్న

ట్లుంది. అందులో చేరి దాని నాడించిన ప్రాణం పోయింది. గాలి ఇంత పెద్దదిగా చుట్టూ ఉన్నా దాన్ని గ్రహించేవాడు గ్రహించటల్లేదు. ఆత్మ "ఈ శరీరం నేను" అనుకొని ఉన్నంత కాలమే కర్మ ఫలాలు ఆ శరీరంమీద ఫలించేది! అది మానేస్తే ఆ ఫలితం ఆగిపోతుంది. ఇలా ఆగనంతవరకే చెలులనీ, చుట్టాలనీ, తండ్రులనీ, ఆత్మీయులనే రాగాన్ని అనుభవిస్తుంటాం. ఆ తరువాత ఉండదా రాగం. తన మనసు-బుద్ధులతో కలిసి వాస్తవరూపమైన రాగంతో ఆత్మ ఉండి పోతుంది.

"ఒకసారి ఒక కిరాతుడు వనానికి వెళ్ళి ఉచ్చుపన్ని పక్షుల్ని బాణాలతో కొట్టి చంపాడు. మగపక్షి వాటి పిల్లలతో గూటి దగ్గరుండి ఏడుస్తోంది. "అయ్యో ఈ పిల్లలకు రెక్కలు రాలేదు రేపటినుంచి తినేందుకేమీ లేదని ఏడుస్తాయి ఎగురలేవు. తల్లి ఆ ప్రక్కనుంచి ఈ ప్రక్కనుంచీ వస్తుందని ఎదురుతెన్నులు చూస్తుంటాయి. ఈ దైన్యాన్ని నేనెలా భరించేది? అనుకొంటోంది. ఇంతలోనే బాణం వచ్చి దానికి తగిలింది. అదీ జీవితం చాలించింది. తానెప్పుడు చస్తాడో తెలిసికోలేని నరుడు ఎవరో చచ్చినందు కేడ్వటం చిత్రం కదా!

నరులెవ్వరు తామెవ్వరు పరికింపగ నేకమగుట భావింపరు త
త్పరమ జ్ఞానము లేమిని నరులును నే మనుచుదోచు
బ్రాణుల కెల్లన్. (69)

ఇలా చెప్పి హిరణ్యకశిపుడు తల్లి నూరడించి పంపాడు. ఇంత జ్ఞానం తెలిసిన అతడికి అహంకార మావేశించిన క్షణాన-

అజ్ఞానం తొలగిపోయి అతడు వేఱూ- నేను వేఱూ అని విష్ణు మూర్తిపై వైరం మనసును తొలుస్తూ ఉంటున్నది!! ఇదె జ్ఞానులమనే అనేకులకూ కలుగుతుంటుంది

అది కలుగకుండా ఉండాలంటే ఉన్నవాడొక్క భగవంతుడే గాని "నేను" అనే ఎవరూ లేరనే భావం స్థిరం కావాలి. అలాగాక 'నేను' నిత్యమేననీ ఆ భగవంతుడనే వాడు ఇంకొకడున్నాడనడమెలా అనీ అథవా అలా అన్నా అది తిరిగి ద్వైతం కాదా అనే సందేహం పొందేవారు అధః పతనానికి వెళ్ళే దోవ చూస్తున్నవాళ్ళవుతారు. ఆ రెండూ ఒకడే ననీ అతడు పరమాత్మతేననీ అనుభూతి అయ్యేవరకూ- తనే, "నేను" అనేవి లేవని ఒకే ఒకడు ఉన్నాడనే అనుభూతి కలిగే వరకూ,- జ్ఞానం పొందాను అనేవాడికి కలిగే ఫలితం కేవలం అహంకారమే ననేది తెలియాలి! "నేను లేను. ఉన్నది పరమాత్మే"ననేది స్థిరం కావాలని బోధ.

అంత జ్ఞానం తల్లికి చెప్పిన హిరణ్యకశిపుడికి పెద్ద ఐహికమైన కోరిక మిగిలిపోయింది. అదేమిటంటే "అజరామర భావంబును త్రిజగద్రాజ్యంబు నప్రతిద్వంద్వము దోర్వీజితాఖిల శాత్రవమును గజరిపు బలమును- హిరణ్యకశిపుడు గోరెన్. (71) "ఈ కోరికకూ జ్ఞానానికీ విరుద్ధం కదా అనిపిస్తుంది. ఈ కోరికలు ఉండరాదనేది ఒక సాధనా సూత్రం మాత్రమె కోరికల్ని నంతరించిన వ్యక్తి, జ్ఞానాన్ని బుద్ధితో తెలిసికొన్నా ఆ వెంటనే కోరికలు నశించిపోవు, వాటిని పోగొట్టుకోడానికి ప్రయత్నం అవసరం. ఈ ప్రయత్నం చేయకుండా కేవలం బుద్ధితో జ్ఞానం తెలిసిన మాత్రాన

అతడు జ్ఞాని అయిపోయినాడనటం భ్రమ! ఎరుక కావాలి. అంటే జ్ఞానం మనసులో జీర్ణించి మనసు కోరికల మీదకు పోవడం మానెయ్యాలి. అదే పరిపూర్ణుడైన జ్ఞానికి లక్షణం! ఆ లక్షణం అహంకారి అయిన హిరణ్యకశిపుడికి లేదు. బుద్ధి వృష్ట్యా జ్ఞానం తెలిసినవాడేగాని, దానిని జీవితంలో వర్తింప చేయడం అతనికి తెలీదు. ఎందుకనంటే వాని జీవితం రాజస తామస గుణమయం కావడంవల్ల!

అందుకని కోరికల్ని ఫలింపజేసి అనుభవించి సంతోషం పొందాలని తపసు ప్రారంభించాడు. బ్రహ్మదేవుని ధ్యానించాడు. అతడి ఈ తపో ప్రయత్నం అత్యంత అధికమే. ఒంటి కాలిపై నిలబడి, తిండి, నీరూ, గాలి తీయకుండా ఘోరమైన తపసు చేశాడు!

దేవతలు ఇది చూచి హడలిపోతున్నారు. ఎందుకు? తపసువల్ల ధ్యానం చేయడం అవుతుంది. ధ్యానం అంటే ఏకాగ్రమైన అభ్యర్థనా పూర్వకమైన ఉపక్రమణం, ఇందులో తానున్నాడని తను తీవ్ర ప్రయత్నం చేస్తున్నాడనీ ఆ బ్రహ్మ తనకు కన్పడేదాకా తాని ప్రయత్నం వదలడనే- అహంకార పూరితమయిన పట్టుదల ఉంటుంది. ఈ అహంకారం తపసు వల్లపోదు, కేవలం వైరాగ్యంవల్ల పోవాల్సిందె. హిరణ్యకశిపుడికి వైరాగ్యం వాదనలో వరకేగాని మనసులోకి ఇంక లేదు. అందుకే ఈ కోరికలూ అహంకారం, నిల్చి ఉండడానికి కారణం. ఈ తపసువల్ల బ్రహ్మవరాలిస్తె ఈ అహంకారి ఎలా జీవితంలో ప్రవర్తిస్తాడనేది సత్ప్రవృత్తులైన దేవతలకు ఆందోళన కలిగించటం సహజం! హిరణ్యాక్షుడు లోభ

గుణంతో భూమిని అపహరించి సముద్రంలో పెట్టుకొన్నాడు. అతడ్ని పరమాత్మ చంపేశాడు. అందుకు హిరణ్యకశిపు డహంకరించి సద్వృత్తులైన వారిని హింసించమని భృత్యులకు ఆజ్ఞచేశాడు కూడ. అందుకని దేవతలు భయపడుతున్నారు. ముందు ఏమవుతుందనే అసందిగ్ధస్థితిలో పడ్డారు దేవతలు. మహా భయాన్ననుభవిస్తున్నారు. ముందు తామే బ్రహ్మను చేరి చెప్పుకొన్నారు. అతడ్ని ప్రయత్నంమంచి తప్పించాల్సిందని ?

దేవతల మొరాలకించి బ్రహ్మ హిరణ్యకశిపుడ్ని చేరి చూశాడు. అతని తపసు కఠోరమై ఉన్నందుకు సంతోషించాడు. తన శరీరాన్ని కీటకాలు తింటున్నా తన చుట్టూ పుట్టలు పోసినా లెక్కచేయకుండా తపను చేస్తున్నారతడు. అతడ్ని అనుగ్రహించి తపసు ఇక చేయనక్కర్లేదని చెప్పి తపసు వారింప జేశాడు, అతడు కోరిన కోరిక లేమంటే,-

"గాలిం గుంభిని నగ్ని నంబువుల నాకాశస్థలిన్ దిక్కులన్
రేలన్ ఘస్రములం దమః ప్రభల భూరిగ్రాహ రక్షోమృగ
వ్యాళాదిత్య నరాది జంతుకలహ వ్యాప్తిన్ సమస్తాస్త్రశ
స్త్రాళిన్ మృత్యువులేని జీవనము లోకాధీశ ఇప్పింపవే. (90)

ఈ కోరికలన్నీ కేవలం దైహికమైనవె ఈ శరీరం నశింపకుండా ఉండాలనేదే ముఖ్యంగా భావించాడు హిరణ్యకశిపుడు. ఐతే యథాతథంగా ఆ వరం కోరినా బ్రహ్మ

దాన్నివ్వటం తనకు చేతకాదన్నాడు. అందుకని నిత్యమైన తాను ఈ శరీరం కోసం ఆ వరాన్నడిగాడు! శరీరం కంటే మనసు బలమైందని తన మనసు కింది స్థాయిలోకి దిగకుండా ఎల్లప్పుడూ పై స్థాయిలోనే,— అంటే పరమాత్మ పాదపద్మాలపైనే, నిల్చి ఉండేట్లు- ప్రార్థించాల్సింది నిజానికి. దానివల్ల అహంకారమేమైనా ఉంటే అది పోయేది. అలా చేయకపోవటం అసుర లక్షణమనటం అందుకే! బ్రహ్మ ఈ వరాలన్నీ ఇచ్చినవాడై, "నాయనా బుద్ధిసంపన్నత కలిగి ఉండి, సుమతివి కావాల్సింది" అన్నాడు. అంటే "నీ బుద్ధికి తెలిసిన జ్ఞాన వాతావరణంలోనే నీవు ఉండి, సుమతివై అంటే ఆ మంచి దోవలోనే మనసును నడిపించవయ్యా!" అని అర్థం. ఆ సంపన్నత్వం వదిలి మనసు పోయే - అహంకారపు దోవలో నడువకు అని అర్థం, బుద్ధిచేత మనసును నియమించి "మను" మని సూచన!

కాని హిరణ్యకశిపుడు ఆ సంగతి పాటించలేదు. అహంకారం చూపిన దోవలోనే మనసును పోనిచ్చాడు, మనసులో తోచిందంతా సరియైనదేనని అహంకారం 'డప్పు' కొట్టుతున్నది. ఇక బుద్ధికి ఏమాత్రం అవకాశం లేదు. మొద్దుబారింది. ఇక "బుద్ధి నాశాత్ ప్రణశ్యతి" అనే సూత్రం అన్వయం కావాలి. అతడు అన్ని వరాలు కోరి సంరక్షింప జూచింది. తన శరీరాన్ని!! మనసు సంగతే మరచాడు. ఆత్మ సంగతే మరచాడు

హిరణ్యకశిపుడు తపసు నుంచీ తిరిగివచ్చి భయంకరంగా రాజ్యం చేయడమారంభించాడు. "ఒకనాడు గంధర్వ

యూథాన్ని, ఒకనాడు భుజగుల్ని ఇలా సర్వులనూ, దేవతలనూ బాధించట మారంభించాడు. యక్ష కిన్నెర మరుద్గంధర్వాదులు అతడి కొలువులో భృత్యులై ఉంటున్నారు.

నారదుడీ కథను ధర్మరాజుకు చెప్తూ తానూ తుంబురుడూ కూడ ఆ హిరణ్యకశిపుని మెప్పిస్తూ వాని ఆస్థానంలో ఉన్నామన్నాడు.

అంత పెద్ద ఋషులు ఈ దైత్యుడి ఆస్థానంలో భృత్య సమానులై ఉండటమేమిటి' అనిపిస్తుంది. హిరణ్యకశిపుడి పూర్వ పుణ్యం అంత గొప్పది. జయ విజయుల పుణ్యం మరి సామాన్యమైందా? హిరణ్య కశిపుడు చేసిన తపసు సామాన్య మైందా? దాని ఫలం బ్రహ్మ అనుగ్రహించాడుకదా! ఒక్క నారద తుంబురులేమిటి పంటలాతడి రాజ్యంలో దున్నకనే పండుతున్నాయి. అడిగేవారికి కామధేనువు ఇచ్చినట్లే-ఆకాశం కోరికలను పరిపూర్తి చేస్తున్నది. స్వర్గతుల్యమైవుంది రాజ్యం. సర్వత్రా భగవంతుడ్ని చూడగలిగే నారద తుంబురులు అక్కడుండటంలో ఆశ్చర్యంలేదు.

ఇలా ఆ రాజ్యంలోనే ఉంటున్నా దేవతలు "ఎప్పటికి దాసత్వం వదిలేది?" అని చీకాకు పడుతూనే ఉన్నారు. దేవతలు అంటే సద్వృత్తులు! సద్వృత్తిలోనున్న వాళ్ళకు హిరణ్యకశిపుడు చేసినంతటి తపస్సు చేయాల్సిన అవసరం లేకుండానే పరమాత్మ అయిన నారాయణమూర్తిని ప్రత్యక్షం చేసుకోగలుగుతారు. ప్రత్యక్షం కావటమంటే చెవులకు విని

పించటం, కండ్లకు కనిపించడం వంటి స్థితి కలుగటం అని అర్థం. మనస్సుకు తెలియడం కూడ అలాంటిదే.

భగవంతుడు దేవతలకు ప్రత్యక్షమై ఇలా అన్నాడు. "బ్రహ్మ ఇచ్చిన వరాల మహిమచేత ఈ హిరణ్య కశిపు డింతవాడైనాడు. సద్వ్యక్తులయిన మీరుకూడ త్రిగుణాలతో మన్నవారే. మీరూ అతడూ నాకు సములే. మిమ్మల్ని అను బాధించాడని అతడ్ని నేను బాధించటం ఎలా? నిర్గుణుడైన నాకది భావ్యం కాదు. హిరణ్య కశిపుడికి ప్రహ్లాదుడనే కుమారుడు కలుగుతాడు. అతడు సర్వ భూతాల్లోనూ తనలోనూ కూడ భగవంతుణ్ని చూస్తూ సమహితత్వంతో ప్రవర్తిస్తాడు. అతడ్ని ఈ తండ్రి బాధపెట్టి పాపాన్ని ఆర్జిస్తాడు. అప్పుడు మహాత్ముడైన ఆ ప్రహ్లాదుడే త్రిగుణాత్మకమైన రూపంతో ఉద్భవించాల్సిందిగా నన్ను కోరుతాడు. ఎందుకంటే పరమాత్ముడైన నా ఉనికినే తండ్రి లేదని నిరూపించేస్తానన్నాడని! అప్పుడు ఆ రూపంతో ఆవిర్భవించి హిరణ్య కశిపుణ్ని చంపేసి ప్రహ్లాదుణ్ణి రక్షిస్తాను. అందాకా మీ పాప పుణ్య విశేషాల ఫలంగా అతడ్ని మీరు సహించవలసిందే-"నన్నాడు.

దేవతలు ప్రహ్లాదుడి జననంకోసం నిరీక్షిస్తూ ఉండిపోయారు. భగవంతుడి సమత్వ తత్వం ఇక్కడ స్పష్టం కావటల్లేదా? దుష్ట శిక్షణా శిష్ట రక్షణా అనేది సమత్వం కాదనే వాదన చేస్తే అది తర్కానికి ప్రమాణాత్మకం కాదు.

ప్రహ్లాదుడు కోరితే తాను వచ్చి హిరణ్య కశిపుణ్ని శిక్షించాడుగాని దేవతలడిగితే అలాచేయనన్నాడేమి అని మళ్ళీ

కంక. ప్రహ్లాదుడు పరమ జ్ఞాని దేవతలలా కానివాడు. "జ్ఞానీత్వాత్మైవ మేమతమ్" అంటూ జ్ఞానికీ తనకూ తేడా లేదనీ ప్రకృతిని నడిపే విషయంలో తనకు ఇద్దరూ ఒకటేననీ బోధ. అందుచేత జ్ఞాన మెరిగినవాడు పరమాత్మే అయి ప్రకృతిని వశంచేసికొని చరిస్తుంటే అజ్ఞానులు తమ తమ అనుభవాల్ని అనేక రకాలుగా అనుభవిస్తూ ఉంటారు! ఇంతేతేడా

68. ప్రహ్లాద చరిత్ర

ప్రహ్లాదుడు మహాభక్తుడు. సర్వత్రా భగవంతుడున్నాడని నమ్మాడు. అంతేకాదు- అలా అన్నిచోట్లా దర్శించి తన ప్రవర్తనను అందుకు అనుగుణ్యం చేసుకొన్నాడు. తన దేహం ప్రాణం జీవం సర్వమూ సహా-ప్రపంచంలో ఉన్న అన్ని భూతాల్లో ఎక్కువ తక్కువ లేని సమహితత్వం కలిగి వున్నాడు. ఇది భక్తుడి లక్షణం. హిందూ సంస్కృతి అనుసంధానం చేసికొన్నవాడతడు. అందుకే అతడు-

పెద్దల బొడగన్న భృత్యునికైవడి జేరి నమస్కృతుల్
సేయువాడు
కన్నుదోయికి నన్యకాంతలడ్డంబైన మాతృభావన చేసి
మసలువాడు
తల్లిదండ్రుల భంగి ధర్మ-వత్సలతను దీనులగావ
చింతించువాడు
సఖులయెడ సోదరస్థితి జరుపువాడు-దైవతములందు
గురువుల దలచువాడు
లీలలందును బొంకులు లేనివాడు- (116)

గా మెలిగాడు. ఇదే పూర్వ హిందూ సంస్కృతికి అర్థం. భక్తి, సంస్కృతులే కాదు. అతడికి అత్యంత వైరాగ్యముంది. ఎంతో అందం, గొప్పజన్మ, ఎంతో విద్య ఉన్నా గర్వం లేనివాడై ఉంటాడు. పంచేంద్రియాలు ఎలా చెప్తే అలా మాత్రం చెయ్యడు. కామం రోషం పొందడు. వ్యసనాలు లేవు. విశ్వంలోని వస్తువులన్నీ పరమాత్మ రూపమేనని అనుభూతి చేస్తుంటాడు. తానే ఆ భగవంతుని అంశ కనుక తనకు అనేది అక్కర్లేదు. ఇది వైరాగ్యానికి పరాకాష్ఠ.

అతడు సద్గుణాలగని. పగవారైనా ఇంద్రాదులైనా సభల్లో కూడ అతడి సద్గుణాలను మెచ్చుకొంటారు. అతడు ఎల్లప్పుడూ ఆ నారాయణ మూర్తినే తలుస్తూ ఉంటాడు. ఆ పరమాత్మ తన దగ్గరకు చేరినట్లు అనుభూతి చేస్తూ ప్రక్కనున్న స్నేహితుల్ని మరుస్తాడు. ఆయనతోనే ఆడుకొంటూ మిగిలినవారితో ఆటనాపేస్తాడు. ఆయనతోనే మాట్లాడుతుంటాడు. ఆయన్నే చూస్తూ తన్మయుడవుతాడు. ఆయన పాదారవింద ధ్యానంలో ప్రపంచ స్థితిని మర్చిపోతాడు. జడత్వం మాత్రం లేకుండా జడుడులా ఉంటాడు. ఇది అతడి బాహ్య ప్రవృత్తి.

తానేపని ఈ ప్రపంచంలో చేస్తున్నా - సంతత శ్రీ నారాయణ పాదపద్మ యుగళీ చింతామృతాస్వాద పంథానుండై ఉంటాడు. ఆయన చరణాబ్జాలు మనసులోకి క్షణం రాకుంటే ఒక్కడే ఏడుస్తూ ఉంటాడు. వస్తే - పాటలూ కీర్తనలతో తారస్థాయిలో పాడుతుంటాడు. తనకేం కనిపించినా అదే విష్ణువని నవ్వుకొంటాడు. ఆ స్థితివల్ల వానికి భగ

వంతుడు ఇంద్రియాలద్వారా అనుభూతి అవుతున్నాడు. ఇది నిర్గుణ భజనం. దేన్ని చూసినా పరమాత్మనని అనుభూతి చేయటం నిర్గుణ భజనం.

ఇలాంటి ప్రహ్లాదుడ్ని హిరణ్యకశిపుడు చదివించాలని సంకల్పించాడు. శుక్రుని కుమారులైన చండుడూ మార్కుడూ అనే వాళ్ళని పిలిపించి పిల్లవాడ్ని అప్పగిస్తూ, "ఇతడు గ్రుడ్డి వాడికి సమంగా లోకవిషయం అవగతం కాని స్థితిలో ఉన్నాడు. ఇతడికి నీతిని బోధించండి. నా ప్రతాపాన్ని యెరుగని వ్యర్థుడుగా ఉన్నాడు. అందుకని రాజనీతి గ్రంథాలు చదివించండి" అన్నాడు.

చండ, మార్కులు అతడ్ని తమ ఇంటికి తీసుకుపోయారు. అది గురుకులవాసం. అతడితో సరిసమాన వయస్కులై ఉన్న వాళ్ళతో కలిపి పాఠాలు చెప్తున్నారు. ప్రహ్లాదుడు అక్కడెన్నో గ్రంథాలు చదివాడు. ఎన్నో శాస్త్రాలు నేర్చాడు. ఏవి నేర్చినా విష్ణుభక్తి వానితో "లేదే" మనిగాని లేదా "వాళ్ళు విష్ణు భక్తికి వ్యతిరేకంగా ఎందుకు చెప్తున్నా" రనిగాని వాదన చేసేవాడు కాదు. ఈ శాస్త్రాలన్నీ లౌకికాలే. దేహమే ఆత్మ అని నమ్మేవారికి!- ఆ దేహమనే ఆత్మ రక్షణకోసం నేర్వాల్సినసంగతులు అవి అని అతడి నమ్మకం! తాను విష్ణు భక్తుడు తనకు అందుచేత అవేవీ ఆచరించనక్కర లేదు. వారెలా చెప్తే అలా విని తెలిసి ఉంటుకొన్నాడు. శాస్త్రం తెలిసిన వెంటనే- అది అనిత్యమైన శరీరపరం-ఆత్మకు దోవ చూపేది కాదు అనే స్థిరమైన భావం తనకు ఏర్పడింది! చదువల్లో మర్మమదేనని తెలిపిందనుకొన్నాడు.

కానాళ్ళయింది తండ్రి తన కుమారుడెంత అభివృద్ధిని పొందాడో తెలియాలని అతడికోసం కబురంపాడు. ప్రహ్లాదుడు తండ్రి ఇంటికి వచ్చి ఆయన దగ్గర చేరి కూర్చున్నాడు తండ్రి అతడ్ని దగ్గరకు తీసికొని చదివిన చదువు సంగతి అడగాలనుకొన్నాడు. "అన్నిటికంటె భద్రమైందేది నాయనా" అన్నాడు. ఎందుకలా అన్నాడు? అప్పటి చదువులు కేవలం అక్షరజ్ఞానం భాషా జ్ఞానాలకు మాత్రమే సంబంధించి ఉండేవి అనుకోవద్దు. విజ్ఞాన శాస్త్రాలు గణిత శాస్త్రాలూ సామాజిక మైన శాస్త్రాల మూలభావాలూ నేర్పేవాళ్ళు. ఏది నిత్యం ఏదనిత్యం-ఏది భద్రం ఏది కాదు?- ఏది ప్రధానం ఏది వ్యర్థం! అనే విషయాలు సమగ్రంగా తెల్పేవారు. అందుకని హిరణ్యకశిపుడు అలా అడిగాడు. ఏ శాస్త్రాలెలా చెప్పినా రాజైన తను సర్వాలకూ భద్రాసన్ని కూర్చుతున్నాడనే విషయం తాను నమ్ముతున్నాడు. ఆ మాటనే ప్రహ్లాదుడి నుంచీ సమాధానంగా ఆశించి అలా అడిగాడు. ప్రహ్లాదుడికి కేవలం దేశ భక్తి-అదె రాజభక్తి ప్రధానమని తెలిసిందా? లేదా అని అడిగాడు. కేవలం-ఇప్పటి మనలా అప్పుడు హిరణ్యకశిపుడు లౌకికమైన రాజ్యాంగాన్నే ప్రధానం చేసి నడుపుతున్నాడ నేది గమనీయం.

తండ్రికి ఇలాంటి అభిప్రాయం ఉన్నదని ప్రహ్లాదుడికి తెలుసు. అతడికి సర్వ శాస్త్రాలూ తెలుసనీ, కాని నిజం తెలిసికోడానికి తగిన వైరాగ్యాన్ని మాత్రం అతడు పొంద

లేదనీ తెలుసు. అహంకారమే; తానుగా తానే సర్వమహేశ్వరుడని భ్రమించి వర్తించు తున్నాడనీ తెలుసు. అతడికి కేవలం వైరాగ్య విషయమే భద్రమనీ విష్ణుభక్తే భద్రమనీ సమాధానం చెప్పాలి అనుకొన్నాడు. అప్పుడంటున్నాడు.

ఎల్ల శరీరధారులకు నిల్లను చీకటి నూతిలోపలం
ద్రెళ్ళక-"మీఱు-మే-మను" మతి భ్రమణంబున భిన్నులై ప్రవ
ర్తిల్లక-సర్వమున్ అతని దివ్య కళామయమంచు విష్ణునం
దుల్లము జేర్చి తానడవి నుండుట మేలు నిశాచరాగ్రణీ 142

"ఇల్లు భద్రమను కొంటాంగాని, నిజానికి కాదు. అంతా ఆ పరమాత్ముని లీల అని తెలిసి విష్ణుని మనసులో నుంచుకొని తాను అడవిలో ఉన్నా అది భద్రమే" అన్నాడు

ఇది హిరణ్యకశిపునికి మనశ్శరీరాల దృష్ట్యా అర్థం కాని మాట. పైగా విష్ణుని నమ్మి ఉండాలంటున్నాడు పిల్లవాడు. వెంటనే ఆశ్చర్యంతో- "ఎవరు చెప్పారు నీకీ పాఠాలు? ఆ వైకుంఠుడు వట్టి అపకారి అతణ్ణి తలుచుకొనే పని నీ కెందుకు? దేవతల్ని బాధించాలి. వారి అధిపతుల్ని నాశనం చేయాలి-అంతేగాని మోహాంధుడవై "హరీ-గిరీ" అనకు అన్నాడు.

ప్రహ్లాదుడికి తెలుసు-ఇప్పుడే చండామార్కులు నేర్పిన చదువు
వంటి [illegible] తాను నమ్మిన విషయం
తండ్రికి చెప్పాలనే అభ్యాసం ఆతడికి [illegible] ఉద్బుద్ధ
మవటం [illegible] అలా మాట్లాడాప్పుడు [illegible] గురువు
లకు [illegible] స్థితిని చెప్పుకొంటూ [illegible]

[illegible] సన్నిధి నెట్టు [illegible]
[illegible] కేశవ సన్నిధి నా [illegible]
[illegible] మన్నంద [illegible] చేసి
[illegible] మగుచు! 149

'నా భక్తిలో నేచెప్పలేదేమో నాయనా! నా మనసు
ఆ పరమాత్మలో నిల్చిన శ్రీహరి పద్ధాన్ని విష్ణుభక్తి తత్వం
నా నోటివెంట వచ్చేస్తోంది. మీరు ఆ విషయాలు మాట్లాడ
వద్దన్నా నాకు పలుకులు ఆగటల్లేదు. ఒకరు చెప్తే విష్ణువు
నందు మనసు తగుల్కొంటుందా? ఇంకొకరు చెప్తే అలా
తగుల్కొటం మానేస్తుందా?" తండ్రికి చెప్తున్నాడు:

"[illegible] ఇనుపం
ముక్క అలాగే పొందుతుంటుంది గాని ఇతర మట్టి పదార్థాల
మీదికి పోతుందా? ఆ దివ్య పాదారవిందాల అమృతపానంతో
మత్తెక్కిన నా చిత్తం ఇతరాల వైపు కెలా మొగ్గుతుంది?
నేను ఈ విషయం తప్ప మరొకటి చెప్పలేను గాదా" అంటాడు
అలా గురువుకు చెప్పిన మాటల్లోనే తండ్రి ప్రశ్నకు సమ
ధానం చెప్పేశాడు. చండామార్కులు వెంటనే ప్రహ్లాదుని
కోపించి తాను చెప్పిన చదువును చేసి తండ్రిదగ్గర చెప్పు!

తనకు తండ్రివత్సం చెప్పినట్లుండటకు కనపడకొంటాడు. ఇక మాకు నిన్నెట్లా రక్షించి పంపిస్తావో! అంటారు రాజాగారిని క్షమాపణ వేడి. తిరిగి ఆ పిల్లవాడ్ని తండ్రి వద్దకు పంపాల్సిందనీ తగిన శిక్షణను జాగ్రత్తగా ఇస్తామనీ చెప్పి తీసుకొని పోతారు.

మళ్ళీ వర్ణాశ్రమాలకి చెందిన పాఠాలన్నీ బోధించి ఇక విద్యపరిపూర్ణమైన మాటలు చెప్పి గట్టిగా చేశారు. కొన్నాళ్ళకు మళ్ళీ తండ్రి ప్రహ్లాదుణ్ణి చూడాలనుకొంటాడు. కనుకను తల్లి వద్దకు ముందుగ చేర్చి, అప్పుడు తండ్రి వద్దకు ప్రహ్లాదుణ్ణి తీసికొని వస్తున్నారు. అప్పుడు ప్రహ్లాదుడు — "ఇదుగో నా రక్షణాకర్తయైన మహా మందిరమంతా నేను మరచి" పోయాడు. గదియందు నారాయణమూర్తి ఉంటాడని చిత్తం చిన్నప్పటినుంచి లక్ష్యమునందే లగ్నమై ఉంది. సర్వ ప్రపంచమూ విష్ణుమయం అని అనుభూతి చేస్తున్నాడు. అలాంటి స్థితిలోనే వెళ్ళి తండ్రికి నమస్కరించాడు.

తండ్రి అతడ్ని దగ్గరకు తీసికొని "విద్యాసారం నీకేం తెలిసిందో చెప్పునాయనా" అంటాడు. అందుకు ప్రహ్లాదుడు "గురువులు నాచేత సర్వ శాస్త్రాలూ చదివించారు నాయనా! నేను చదువుల్లో మర్మమంతా తెలుసుకొన్నాను. పూర్వం "నీకేది భద్రం" అని అడిగావు. ఇప్పుడు "విద్యా సారమే" మన్నావు. రెంటికీ ఒకే ఒకటి సమాధానం తండ్రీ! ఏమిటంటే

తను హృద్భాషల సఖ్యమున్ శ్రవణమున్
దాసత్వమున్ వందనా
ర్చనముల్ సేవయు, నాత్మలో నెఱుకయున్,
సంకీర్తనల్ చింతనం

జనక నీ [illegible] భక్తి మార్గముల [illegible]
[illegible]

జ్ఞానమై [illegible] ద్రవించు [illegible] నవ్యంబు
దైత్యోత్తమా! 167

హరి [illegible] సంతోషాలు
తీర్థాలు [illegible] నాడేమిటి!

కమలాక్షు నర్చించు కరములు కరములు
శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ
సురరక్షకుని జూచు చూడ్కులు చూడ్కులు,
శేషశాయికి మ్రొక్కు శిరము శిరము,
విష్ణు నాకర్ణించు వీనులు వీనులు
మధువైరి దవిలిన మనము మనము,
భగవంతు వలగొను పదములు పదములు,
పురుషోత్తముని మీఁది బుద్ధి బుద్ధి,
దేవదేవుని జింతించు దినము దినము,
చక్రహస్తుని బ్రకటించు చదువు చదువు,
కుంభినీధవు జెప్పెడి గురుఁడు గురుఁడు,
తండ్రి హరిఁ జేరుమనియెడి తండ్రి తండ్రి 169

విష్ణు భక్తి చేయమనే గురువు గురువే కాదనే మాట అలావుంచి. అలాంటి తండ్రిమాత్రమే తండ్రి కానేకాదని ప్రహ్లాదుడు చాల కచ్చితంగా చెప్పాడు. ఆవేశంలో ఇంకా అంటున్నాడు. "విష్ణు అర్చన చేయని శరీరం గాలితిత్తికి, [illegible] పొగడని నోరు డోలు ఢక్కాకూ, అర్చించని చేయి కొయ్యముక్కకూ సమానం" అంటున్నాడు.

"సంసార జీమూతం కాంగానే - తాపత్రయాలు పోవాలంటే - పాపకారి ఇంద్రియాలంటే - విషయాలు పోవాలంటే ఆ చక్రధరుని పాద ప్రక్షాళనం, భక్తి దృష్టి - ఇవి ఉండి తీరాలి" అంటున్నాడు.

హిరణ్యకశిపుడికి మితిలేని కోపం కలిగింది. గురువయిన చండామార్కుణ్ని తిట్టాడు. ఇలాంటి బోధలు చేశావా? అంటూ. ఆ గురువు గడగడలాడి "అయ్యా, మేము చెప్పనే లేదు. మేము నీకు విరోధం కాదుగదా ఎందుకు చెప్తాము? ఇతరులెవరూ కూడా చెప్పలేదు. ఎవరో చెప్పారనే చింత చేయద్దు. మమ్మల్ని తప్పు పట్టద్దు. సహజంగా ఆ పిల్లవాని ప్రతిచింతగా తలంచాల్సిందని ప్రార్థిస్తున్నా" నన్నాడు.

వెంటనే హిరణ్యకశిపుడు ప్రహ్లాదుణ్ని ప్రశ్నిస్తున్నాడు: "గురువులు చెప్పని ఈ మాటల్ని ఎవరు నీకు చెప్పింది - వారి పేర్లు చెప్పు - ముందుగా శిక్షిస్తాను" అంటున్నాడు. అందుకు ప్రహ్లాదుడు.

"ఒకరెవరు చెప్తే మాత్రం ఏమిస్తే మాత్రం అనువుల్లో కెక్కే మాత్రం హరి ప్రబోధమనేది కలుగుతుందా? విషయాల్లో మునిగిన వాళ్ళకి అసలు కలగనే కలగదు తండ్రీ! సర్వమూ కర్మఫలానుసారం వెళ్తుంటుంది అంతే! అంధుడు అంధుణ్ణి పట్టుకొని దోవ వెతకటమే గాని విష్ణుపద ధ్యానం ఒకరు బోధిస్తే కలిగేది కాదయ్యా! సర్వ శాస్త్రాలనీ నేను శోధించి చెప్తున్నాను తండ్రీ,— "మూఢుల శేముషీ తరణి పొంగత్వంబునం గాక మహత్వమున్ దాటగ వచ్చునే సుత, వధూ, మిత్ర గవాంఛా మద క్రోధో లోభ విశాల సంసృతి మహా ఘోరా మితాంభో నిధిన్" (183)

హిరణ్యకశిపునకు క్రోధం పెరిగిపోయింది. అహంకారానికి తోడు దానవమైన తత్త్వం ఉప్పొంగింది. అందుకని, “చంపేస్తా” నంటూ మంత్రులతో “నిష్ఠ శిక్షించండి” అంటున్నాడు. శూలాలతో పొడిపిస్తున్నాడు. కొరడాలతో కొట్టమన్నాడు. ఈ శిక్షలన్నీ తానే స్వయంగా వేయిస్తున్నాడు కొడుకు “తండ్రి రక్షింపు” మంటాడేమోనని. కాని ప్రహ్లాదుడు మాత్రం కంగారుపడట్లేదు. భగవంతుని పిలుస్తూ నామస్మరణం చేస్తున్నాడు పసివాడు. తన్ను హింసించే వాళ్ళను కంటగించుకోడు! అతడికి ఏ దేహ స్ఫురణ లేదు.

దేహ స్ఫురణ లేకపోవటం సరే - దేహం లేదా? ఉన్నది కదా! దానికి బాధ అనేది లేదే? అది ఎందువల్ల? అనిపిస్తుంది. 1) అణిమా మహిమా చైవ గరిమా లఘిమా తథా ప్రాప్తిః ప్రాకామ్య మీశత్వం వశిత్వం అనేవి అష్ట సిద్ధులు. ఇవి ఉపాసనా పరులకు కలుగుతయి. ప్రహ్లాదుడికి సిద్ధులా కలగటం కావచ్చు. 2) బ్రహ్మ పదార్థ తత్త్వం జీర్ణించుకొన్న కారణంచేత బ్రహ్మ విద్బ్రహ్మైవ భవతి అన్న సూత్రం ప్రకారం ప్రహ్లాదుడు పరబ్రహ్మమే అయిపోయిన స్థితి పొంది యుండవచ్చు. ప్రహ్లాదుడు అన్నప్పుడు అతడిలోని ఆత్మ అని మాత్రమే కాదు. అతడి చుట్టూ ఉన్న వాతావరణం సహా అంతా బ్రహ్మ స్థితిని పొంది ఉండనీ అతడి శరీరం సహా కావచ్చు. అందుకని అతడి శరీరానికి క్షతి కలుగటల్లేదు. ఇదే కారణం కావచ్చు. 3) భక్తుడని ఆ విష్ణుమూర్తే, తన మహిమచేత ఇతడ్ని సంరక్షించుతున్నాడనేది చెప్పవచ్చు ఎవరి నమ్మిక వారిదే.

ఎవరి [illegible] కలుగుతుంది గదా!

భక్తుడైన [illegible] రక్షిస్తుంది [illegible] మాట నిజమే. [illegible] ప్రహ్లాదుడు [illegible] విధంగానూ [illegible] చేయడం [illegible] నరసింహ మూర్తిగా [illegible] దృష్టితో [illegible] చెప్ప లేడు. [illegible] ప్రహ్లాదుడు [illegible] కలిగి [illegible] మనసును [illegible] విద్యలు. ఆ [illegible] ప్రహ్లాదుడు [illegible] చెప్పనేలేదు. అందుకని [illegible] లేదు ఇక [illegible] అనే [illegible] అతని శరీరం [illegible] పంచభూతాలచే ప్రభావితం కావటం [illegible]. అదే [illegible] నుంచి.

ఈ స్థితిని హిరణ్యకశిపుడు అవగాహన చేసుకోలేక పోయినాడు. "ఇతడి శరీరం ఎందుకు క్షతి పొందటంలేదు? ఇదేదో ఆశ్చర్యాల్లో ఆశ్చర్యంగా ఉందే" అనుకొంటున్నాడు. "దీనికి కారణం ఏమిటి? దివ్యప్రభావం వీడికెలా కలిగింది" అనుకొంటున్నాడు. కానైతే తనసువల్ల [illegible] జయించాడు, అంతేకాదు ఇంత అపకారం నేను చేయుచున్న [illegible] కోపం తెచ్చుకోడే! దేహానికి బాధలేకపోయినా అభిమానం కూడ

పీడకే లేదా? [illegible]యున్నాడు. [illegible] ధర్మం అనేది లేదు. [illegible] [illegible]గుతున్నట్టుంది. [illegible] శరణ్ [illegible] కాదూ! [illegible] వని లేదు. [illegible] వాడెలా [illegible]? [illegible] ఉగ్రుడై [illegible] క్రోధుడై [illegible].

ఈ పరిస్థితిలో [illegible] నే చూస్తాను అంటే 'బాధ' లేదు [illegible] కొంత [illegible]మిస్తుంది. [illegible] అనవాళా [illegible] మేడపు సలహా. [illegible] [illegible]. [illegible] వాడి [illegible] బుద్ధి [illegible]. [illegible] కొంత [illegible] కుమారుణ్ణి నీతివంతుడ్నిగా చేయాల్సిందని చెప్పింది వారితో అతడ్ని పంపాడు.

69. గురుకులంలో ప్రహ్లాదుడి బోధలు

ప్రహ్లాదుడు తిరిగి గురుకులానికి వెళ్ళాడు. అక్కడ గురువులు కట్టడి చేయడం తగ్గించారు. [illegible] ఆగమనం కోసం చూస్తున్నారు. ప్రహ్లాదుడు తోటి విద్యార్థు

చతో గురుకులవాసం చేస్తూ ఉంటున్నారు. ఒకనాడు తోటివారి సందర్భం వచ్చిన, నారదుని (పరమార్థం) చెప్పుతున్నాడు.

ప్రహ్లాదుడు ఏకాంతంలో ప్రార్థించినా, సామూహికంగా కలిపించినా, హరినామస్మరణ జ్ఞానానికి తెలిసింది. ప్రహ్లాదుని దైవభక్తి యిదంతా గమనించి చూస్తున్నారు. కాముకుడు ఇద్దరు విద్యార్థులు నేర్పించిన విద్యయిలు కాదు. ఆ విషయాలన్నీ ఈ గురువులు చెప్పే పాఠాల్లో లేవు. ఈ ప్రహ్లాదునికే తెలుసు. అతను చెప్పేది చాలా విలువైంది అని ఆలోచించి అతడు చెప్పేది శ్రద్ధతో వినడమారంభించారు. ప్రహ్లాదుడంటున్నాడు:

"మిత్రులారా! అసలు వెన్నుని మహోజ్ఞానం చెప్తాను వినండి! మనము శరీరాల్లో ఉంటున్నవాళ్ళం. ఈ శరీరాలు మహా విలువైన- నూరేండ్లు మాత్రం! ఇందులో సగం నిద్రతో గడిచిపోతోంది. ఈ మిగతా విషయాలు తెలుసుకోడానికి బాల్యంలో ఆటపాటలతో గడుస్తుంది కౌమారం, యౌవనం ... పోతుంది. ... అవ్యర్థ దేహాన్ని ... ఇంద్రియాల తృష్ణతో పడి మనం వ్యర్థప్రవృత్తి నాశనం చేసేస్తాము. తృష్ణకూ, లోభానికీ, అహంకారానికీ ఇంద్రియలోలత్వానికి వశమై సమస్తంగా సంసారానికీ, స్త్రీల శరీరాలకీ దాసులమై పోతాము. పుత్రులు, మిత్రులు, సతులూ, ప్రేమించే జననీ జనకులూ వీళ్ళ జంజాటంలో పడి చుట్టూ దారంతో గూటిని నిర్మించుకొనే పట్టుపురుగు లాగా బంధింపబడిపోతాము. వాటిని వదిలించుకోవాలనే భావం పొందము. అందుకు మార్గం

తెలియం! 'నాది' 'వాళ్ళది!' 'అతడిది' ఇలా ఆలోచిస్తూ అంధకారంలో పడి కొట్టుకుపోరాదు. ఆ తరువాత వృద్ధాప్యంలో- శరీరం ఏ పనీ చేయదంటూనే- మనమూ ఏమీచేయం. అందుచేత ఈ కాలం నుంచే పరమ భాగవత ధర్మాన్ని అనుష్ఠించాలి. అందుకు మార్గం హరిభక్తియే. దానివల్లనే మోక్షం కలుగుతుంది. మనుష్యులైన ప్రతివ్యక్తి దేహావసానపర్యంతం నారాయణ పాదారవింద సేవనమే కర్తవ్యం!

మనవాళ్ళనెంతమందిని మనం చూట్టల్లేదు? భద్రత కావాలి-కావాలి అంటూనే సంసార పద్ధతినుంచిమాత్రం తప్పుకోరు! శరీరం వదలి మళ్ళీ ఇంకో శరీరం పొందటం మళ్ళీ చింతాసుఖాలు పొందటం - మళ్ళీ చావడం - ఇదే చేస్తుంటారు. మళ్ళీ పుట్టనివ్వనిదేదో- అదే మోక్ష మార్గం! దాన్ని మనం అనుసరించాలి. అందుకు ఆదిదేవుని విష్ణుని ఆశ్రయించాలి.అదే కర్తవ్యం!

పరమాత్మ సత్. ఈ కనుపడేది - వినపడేది-కరిగేది- రుచిగా అంటేది భావనగా కలిగేది సర్వం అసత్. అసత్ అంటే భ్రమవల్లే. 'ఇది పరమాత్మ కాదు' అనే భావాన్ని కలిగితేఇదే భ్రమఅని అర్థం. ఎలా కలిగించే కారణం-వాట్లల్లో లేదు-మన మనసుల్లోనే ఉంది. ఆ వాసన మళ్ళీ చూడాలి. ఆ రుచి మళ్ళీ చూడాలి. ఆ స్పర్శను మళ్ళీ చూడాలి. ఆ దృశ్యం మళ్ళీ చూడాలి. అనుకొంటూ 'అదే పరమేశ్వరు'డనే భావంమాత్రం వదిలేస్తాము. అందువల్లనే అది అసత్ అవటం. నిజానికి అదీ సత్ కానే. అసత్ అయిన ఈ సర్వ ప్రపంచం లోనూ సత్ అయిన పరమాత్మే ఎల్లెడలా ఉన్నాడనేది అనుభూతి

[illegible] చెప్పాడు. "నారద మహర్షితో [illegible] తయిన తపస్సు [illegible] దుఃఖ [illegible] తీసుకుపోవు [illegible] గమనిస్తూనే ఉన్నాను. [illegible] ఆయనతో "మహర్షీ! [illegible] [illegible] సంగాన్ని స్పష్టంగా [illegible] తొం [illegible] మహానుభావుడయ్యా! [illegible] న్నాము. [illegible] వచ్చే ఉపదేశాలు తెలిసి మా తల్లి [illegible] పోయాడు. నేను "అచ్యుత [illegible] అను సంకీర్తన చేస్తూ ఉండటాన్ని [illegible] కంఠాన్ని కట్టు కొన్న నారద మహర్షి [illegible] సాన్నిధ్యం చేతనే అభయం ఇచ్చాడు. నాకు [illegible] ఉద్దేశించి ధర్మతత్త్వం, నిర్మల జ్ఞానం ఉపదేశించాడు. నా తల్లి పెద్దదైన కారణం చేత అది [illegible] మరచిపోయింది. నారద మహర్షి దయ వల్ల [illegible] నేను మరచిపోలేదు. ఆ మహర్షి చెప్పింది. "[illegible] /వశనమైన తపసే మతము." దాన్ని మీ తెలిపిస్తాను. అని చెప్పాను.

"[illegible] పుట్టడం, ఉండటం, పెరగడం, పరిణామం చెందడం, [illegible] పోవడం నశించడం – అనే షడ్ భావ వికా

రాలు చూస్తాము. ఈ వికారాలు శరీరానికి ఉంటాయి - కాని ఆత్మకు లేవు. ఆత్మ 1) నిత్యుడు 2) క్షయం లేనివాడు 3) శుద్ధుడు 4) క్షేత్రజ్ఞుడు 5) పంచభూతాలకూ ఆశ్రయుడు 6) క్రియాశూన్యుడు స్వప్రకాశుడు 7) సృష్టికి హేతువు 8) వ్యాపకుడు 9) నిస్సంగుడు 10) పరిపూర్ణుడు 11) ప్రకాశుడు సృష్టికి హేతువు 12) ఒక్కడు. జీవుడు దేహంలో పుట్టిన మనోబుద్ధులతో పుట్టిన అహంకార మమకారాల్ని తన నెత్తిన వేసికోనకుండా ఉండాలి. బంగారు గనుల్లో రాళ్ళను నిగ్గొట్టి పుటం బెట్టి బంగారాన్ని పైకి తీసికొనే విధంగా అహంకారాది వికారాల్ని నాశనం చేసి కేవలం ఈ పన్నెండు లక్షణాల ఆత్మను అనుసంధానం చేసి బ్రహ్మభావాన్ని పొందాలి. ఈ బ్రహ్మ ఎనిమిది ప్రకృతుల్లో (పంచ తన్మాత్రలూ, ప్రకృతి, మహత్ అహంకారం) మూడు గుణాలు, పది ఇంద్రియాలూ పంచభూతాలు మనసు అనే 16 వికారాలతో కూడుకొని ఉంటాడు దేహంలో. ఈ ఆత్మకు జన్మ స్థితిలయాలు లేవు. జాగ్రత్ స్వప్న సుషుప్తులనే వృత్తుల్ని తెలిసికొంటున్నాడు కదా! వాటిని ఎవడు తెలిసికొంటున్నాడో అతడే ఆత్మ! బుద్ధి నాశనంగా ఈ స్థితిని తెలిసికోవచ్చు. సంసారము బుద్ధివల్ల సాధించబడింది. కల వంటిది. స్వప్నం ఎంతో జాగరమూ అంతే. ఆత్మ గుణ శూన్యుడైనా ఈ గుణాల గూటిలో ఉంటాడు. సర్వత్ర ఉంటు న్నాడె! ఈ సంసారాన్ని బుద్ధితో క్షణికంగా ఎరగక పోవటం అజ్ఞానం! ఈ అజ్ఞానాన్ని జ్ఞానంచేత నాశనం చేసి కర్మవిరహితుడు కావాలి. బుద్ధితో సంసారమనేదాని స్థితిని తెలియాలి. గురు శుశ్రూష చేయాలి. ఈశ్వరుని ప్రతిమలుగా ఈ ప్రపం

వంతోని వస్తువన్నీ అశాశ్వతాలని. హరికథా [illegible] కలిగి ఉండాలి. వాసుదేవుని మీద ప్రేమా, నారాయణ [illegible] కథా కీర్తనం, వైకుంఠుని [illegible] ఉండాలి. [illegible] స్నేహా భగవంతుని [illegible] సమర్పణ [illegible] ఉండాలి. కామ క్రోధ లోభ మోహ [illegible] మాత్సర్యాలనే [illegible] ఇంద్రియ వర్గాన్ని జయించి భక్తి చేస్తూ ఉండాలి. అప్పుడు విష్ణుదేవు నందే గతి సిద్ధిస్తుంది.

ఆ స్థితిలోని లక్షణాలు కొన్ని కొన్ని వస్తే వేరేవన్నీ తల్లో "షి" పిచ్చివాణ్ణయి పోతున్నానా? అనే స్థితిరావటం కద్దు. అలా అనుకోని [illegible] ఉండాలి" అన్నాడు ఆ లక్షణాలను [illegible] చెప్పాడు.

దనుజాధి[illegible]ంబు అందరి
శౌర్య కర్మంబులు సద్గుణములు
విని భక్తుడగువాడు వేడ్కతో బులకించి
కన్నుల హర్షాశ్రు కణములొలుక
గద్గద స్వరమున కమలాక్ష, వైకుంఠ,
వరద నారాయణ, వాసుదేవ
యనుచు నార్తిని పాడునాడు నాక్రోశించు
నగు జింతనము జేయు నతి[illegible]
మరుల గొనియుండు జనలోన మాటలాడు
వెఱ్ఱి సోకిన పురుషుని వృత్తి దిరుగు
బంధములు బాసి యజ్ఞాన పటలిగాల్చి
విష్ణు బ్రాపించు దుది భక్తి విభవమగుచు
(240)

[illegible] తెచ్చిపెట్టుకొంటే శ్రీహరి భక్తి కలిగించే [illegible] మంత్రం [illegible] పిచ్చికానేది విషయంలో [illegible] ప్రహ్లాదుడు స్నేహితులకు చెప్తున్నాడు.

[illegible] యుక్తమనుకున్నట్టయితే దానికి ప్రత్యేకించి [illegible] ఎంతవసరమనేది తెలియాలి. హరిచింతన మనేది కష్టమైనదేమీ కాదు. హరి సర్వాంతర్యామి ఆకాశంలా ఉంటున్నాడు. ఈ విషయాలు శాశ్వతాలు కావు. ప్రాణాలే శాశ్వతం. ఆ ప్రాణాలుపోయే లోపల శాశ్వతమైన [illegible] కోసం ప్రయత్నించాలి [illegible] స్వర్గాది భోగాలు కాదు. పుణ్యానుభవ [illegible] లేకుండా [illegible] చేయాలి. [illegible] ఏమి అంటే [illegible] ఇవి అన్నీ [illegible] దేహానికి సంబంధించినవి. దేహం నిత్యం కాదు. కోరికలు అనుభవించేవరకూ దేహం ఉంటుందనేలాగ? అదిపోతె ఇంకోదేహం వస్తుందిగాక. దాంతో ఎన్ని ప్రత్యే పాపపుణ్యాలు చెయ్యాల్సివస్తుంది? సంసారమే తప్ప ముక్తి ఎక్కడిది. ధర్మ అర్థ కామాలు [illegible] మోక్షం ఇచ్చేది శ్రీహరి. ఆయన శాశ్వతుడు [illegible] నిష్కాములై ఆయన్ని భజించాలి.

లక్ష్మీనాథుడి చరణకమల ధ్యానం వల్ల ఎవ్వరికైనా పరిపూర్ణత కలుగుతుంది. ఆయన భక్తితో చిక్కినట్లు ఇతరేవీ [illegible]. అందువేత రండి మిత్రులారా. "గూఢుడవు [illegible] భక్త కోటిన్ మాటిన్" ఇలా ప్రహ్లాదుడు తోటి మిత్రులకు చెప్పాడు.

"నా ఆదేశంలోనే రవి ప్రకాశించగలుగుతున్నాడు! గాలి వీస్తోంది అగ్ని మండుతోంది. యముడు ప్రాణాలు తీస్తున్నాడు, ఇంద్రుడు నాకు మొక్కుతున్నాడు. దేవతలంతా నే చెప్పినట్లు చేస్తారు. ఇంకా ఎవరురా నీకు దిక్కు? నా ఆజ్ఞ నుల్లంఘిస్తావేం? ఎవరి అండ చూసుకుని? ఆ వైకుంఠు డెక్కడా? నేను దేవతల్ని జయించిన పిమ్మట నా మీదకు రాడేం? యుద్ధం చేసే ధైర్యం లేక దాక్కున్నాడు" అన్నాడు. ప్రహ్లాదుడు సమాధానం చెప్పలేదు. హిరణ్యకశిపుడు మళ్ళీ అంటున్నాడు-

"నేను దిక్కులన్నీ గెల్చాను. సమస్త నాశనం చేసి కులాన్ని నిర్మూలం చేస్తాను. అప్పుడు నీకు ఇంకా దిక్కు ఎవడురా?" అంటాడు. అందుకు ప్రహ్లాదుడు

"బలయుతులకు దుర్బలులకు
బలమెవ్వడు నీకు నాకు బ్రహ్మాదులకున్
బలమెవ్వడు ప్రాణులకును
బలమెవ్వం డట్టి విభుడు బలమసురేంద్రా (264)

ఈ దిక్కు లెప్పుడినుంచి దిక్కులుగా తెలియబడ్డాయో అంతకు పూర్వం ఉన్నవాడే దిక్కు. దిక్కున్న వారికి లేని వారికి దిక్కైనవాడే "నాకూ దిక్కు" అన్నాడు. ఈ సమాధానం చెప్పిన వెంటనే హిరణ్యకశిపుడు కత్తి విసిరాడు. వాని అజ్ఞాన స్థితికి ప్రహ్లాదునికే జాలి కలిగింది. వెంటనే అతన్ని గురించి మాట్లాడుతున్నాడు ప్రహ్లాదుడు. "ఆ భగవానుడు

సర్వత్రా [illegible] జగత్తునూ కల్పిస్తూ [illegible] దూరాల్లో ఉంటున్నా [illegible] ఉన్నాడు గాని చిత్తాన్ని [illegible] కల్ల [illegible] దనేది [illegible] ఉన్నట్టుంది కదా! [illegible] ఎవరైనా సరే [illegible] ఉపయోగపడుతాడు!!

[illegible] జయించాలి కాని ఇంద్రియాలకు [illegible] మోహ, క్రోధ, లోభ, కామ [illegible] కారాలు గెలిస్తే నీ చిత్తం సరియైన స్థితికి వచ్చి [illegible] చూడగలుగుతుంది. ఇక నీ కవ్వుడు విరోధులెవరు [illegible] ఉండాలంటే మార్గం భగవంతుని [illegible] ధ్యానించుట. హృదయంలో భక్తిని గలించడమే మార్గం అన్నాడు.

దానితో హిరణ్యకశిపుని కోపం అవధులు దాటింది.— "చంపేస్తాను [illegible] తెలియకుండా ఉన్నావు! చూడు నిన్నెంతమా [illegible] ఎక్కడున్నాడు? ఎక్కడున్నాడు [illegible] చూపించు [illegible]. ప్రక్షేపు నకు [illegible] తరహా గ్రహించో అగ్రహించో [illegible]! వెంటనే మనసు [illegible] అగ్నిం [illegible]. సర్వత్రానూ భగవంతుడున్నాడు [illegible]. ఇందు-అందు-అనకుండా ఎక్కడెలా భగవంతుడిని చూస్తున్నాడు.

వేళగా భ్రమింపజేస్తూ [illegible] పటగతి వల్ల గానె [illegible] హిరణ్యకశిపుడు [illegible] విరిసిన [illegible] హృదయంలోనూ [illegible] స్థైర్యంతోనూ [illegible] నృసింహ శరీరం [illegible] తప్పి శరీరం [illegible]

శ్రీ నృసింహస్వామి [illegible] పావ హం కు లిశ [illegible] భాకాన్ని [illegible] అపుడు [illegible]. ఆ [illegible] ప్రదేశం [illegible] జనించిన [illegible] వులతో [illegible] మెచ్చి నయి. తెల్లగా వజ్రాయుధంతో సమానమైన [illegible] కల్గిన గోళ్లతో మెరిసే [illegible] మద్ద తోమర కుంత ప్రముఖ ఆయుధాలతో [illegible] భుజాలు [illegible] పడుతున్నాయి. హార కేయూర [illegible] కోపం చేత [illegible] అధరం [illegible] పొడవైన నాలుక పెద్ద నోరు పెద్ద రంధ్రాల గల ముక్కు అందులోంచి సప్త సాగరాల్ని కల్లోల పరిచే నిశ్వాసలూ [illegible] పడుతున్నాయి. తూర్పున ఉదయించిన అరుణ సహితమైన

కాని నూపర్ణాల [illegible] ప్రస్ఫుటింపజాలవుగా [illegible] సమ [illegible] మెన వదనం [illegible] శివుడు. [illegible] గర్జన చేస [illegible] మూ [illegible] తున్నట్లు న్నాయి. [illegible] హిరణ్యక శిపుడికే [illegible]

అతడొక్కడికే కనబడితే అది వానికి భ్రమ అనడానికి వీలు కాని ఆ ఆకారం [illegible] సభ్యులకే [illegible] ప్రత్యక్షమౌతూ అవుపడింది [illegible] ఇది సామా రుడైన భగ [illegible] అన్ని అణువుల్లోనూ [illegible] భగవానుడు ఇప్పుడు [illegible] విగ్రహంలో విశేషమేమిటి? [illegible] విగ్రహం అక్షరాన [illegible] అనే సమ్మతం కలుగజేస్తూ [illegible] ఒక్కడి [illegible] సుంది. ఐతే అది భగవంతుడు కాదా? భగవంతుడే! సర్వవ్యాపకుండే భగ వంతుడు-ఇక [illegible] ఒక్కచోట చూసి భగవంతుడని ఎలా అనటం? సాక్షి [illegible] ఎందుకు [illegible]? శరీరం అన్న ప్పుడు చేతిని [illegible] శరీరం అనటం [illegible]? ఆ విగ్రహ రూపంతో ఉన్నది భగవంతుడే [illegible] ఆ విగ్రహాన్ని-భగ వంతుడుగా [illegible] హిరణ్యకశిపుడు ఈ పరిస్థితిలో నృసింహుని చూచి దేహాభిమాన మానవుడైనాడు. విగ్రహం దేవుడు కాదన్న [illegible] అజ్ఞానం ఎల్లప్పుడూ [illegible] మనవానికి [illegible] హిరణ్యకశిపుని స్థితి

లో నృసింహ ఆకారం దేవుడు కాదనటానికెలా వీలు ఎవరికై యితే మాత్రం ఏమి? ఇంకా ప్రచ్ఛన్నమయిన స్థితిలో గాని హిరణ్యక శిపుని జ్ఞానం విజ్ఞానంగా మారక పోయిందనేది బోధ. అప్పుడు నాస్తికుడైన హిరణ్యకశిపుడంటాడు.

నరమూర్తి గాదు, కేవల
హరిమూర్తి యునుగాదు మానవాకారముగే
సరియాకారము నున్నది-
హరిమాయారచిత మగు యథార్థము సూడన్ ౨౮౬

భగవంతుడయితే ఏమి వచ్చాడు! హిరణ్యకశిపునికి భక్తి లేదు- కేవలం వైరం మాత్రం భగవంతుని యందున్నది ఈ ఆవిర్భావం చూస్తే ఎన్నో వరాలు పొంది ఇంతకాలం సంర క్షించుకొన్న ఈ దేహానికి చావు వచ్చినట్లే ఉంది. కానీ! ఈ శత్రువుని మర్దించడానికి ప్రయత్నిస్తాను! అని గదాయుక్తి ముందు కు వస్తూ హిరణ్యకశిపుడు ఆ గదను విసరినృసింహంపై వేశాడు. పడగున వచ్చి పడే సర్పరాజును గరుడుడు పట్టుకొ న్నట్లు నృసింహుడా గదను పట్టి విరిచి పారేసి చటుక్కున హిరణ్యకశిపుని పట్టుకొన్నాడు. కాని హిరణ్యకశిపుడు విజృంభించి పెనగి తప్పుకొని బయటపడి ఖడ్గాది ఆయుధా లతో పటాటోపం చేస్తూ డేగలా తిరుగుతున్నాడు అప్పుడు.

సింహాస్యం నుంచి వచ్చే మంటలు భూమినంతనూ దగ ద్ధగీకం చేస్తుంటే హిరణ్యకశిపుని కళ్ళు మూసుకుపోయి కను వర్తం మానేసినయి. ఆ నృసింహుని ముఖంపై వెంట్రుకలు నిక్క బొడుచుకొని ప్రళయార్క చంచలా ప్రతిమ భాస్వరాలై

ఉన్నాయి. ఆకాశం [illegible]. [illegible] గోళ్ళ [illegible] తరాలు! ప్రళయకాలపు [illegible] [illegible] [illegible] [illegible] పట్టు కొన్నాయి.

నటలా జరిసింది [illegible] సంగ్రామించి
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] 291

గోళ్ళతో హిరణ్యకశిపుణ్ణి చీల్చి చంపుతున్నాడు. తన తొడలమీద పడవేసి [illegible] [illegible] లాగుతున్నాడు. [illegible] [illegible] [illegible] వేస్తున్నాడు. ఇలా కేవలం పురుషరూపం [illegible] [illegible] మృగరూపంగాక, రాత్రి పగలూ కాని సమయంలో [illegible]. [illegible] [illegible] ద్వారంలో గాని [illegible] [illegible] [illegible] [illegible] భూమిపై గాక, తన తొడపై హిరణ్యకశిపుణ్ణి ఉంచి ప్రాణ సహితం కానట్టి ప్రాణ రహితం కానట్టి గోళ్ళతో చీల్చి హిరణ్యకశిపుడి దేహాన్ని చంపేశాడు. హిరణ్యకశిపుడు ఇప్పటికైనా ఇతడు [illegible] విష్ణుదే వచ్చి చంపేస్తున్నాడనుకో లేదు. ఏదో విచిత్రమైన ఆకారం వచ్చి నన్ను చంపుతోంది. అనుకొన్నాడు. అందుకే అతడికి మోక్షం [illegible]. మళ్ళీ రావణాసురుడుగా పుట్టాడు అనిపిస్తుంది.

హిరణ్యకశిపుడి సైన్యంకొంత వచ్చింది. వారిపై చక్రం ప్రయోగించి నరసింహమూర్తి వాళ్ళను నశింప చేశాడు. సాకారుడైన భగవంతుడు చేయాలనుకొన్న పని పూర్తి

చేశాడు. హిరణ్యకశిపుని మరొక విధంగా కావడు. బ్రహ్మ వరాన్ని వ్యర్థం [illegible] కలిగిన కాలం చేయటం అనేది ఆ నృసింహుని [illegible] సంబంధం నిలపడం, ధర్మం సంస్థాపించడం ఇవి అవతార ఆశయాలు. పుట్టిన దేహాలు [illegible]. దీన్ని (కావను) తపసు చేత బ్రహ్మను [illegible] ప్రత్యక్షం చేసి, [illegible] చేయమన్న [illegible] తానే ప్రపంచం నడిపించి స్థితిలో ఉంచటం వల్ల [illegible] లక్షణంకు విజ్ఞానం కలి గించటం [illegible] భగవంతుడి అనుగ్రహ ఫలము. అనుగ్రహా నికి ఆగ్రహానికి [illegible] తేడా లేదు. ఆగ్ర హంలో హిరణ్యకశిపు [illegible] జరిగియుంటే విష్ణువ [illegible] మింపజేయడమే ప్రధాన [illegible]. [illegible] హిరణ్య కశిపు [illegible] నృసింహుడై తరించేవాడు [illegible] చేవదేమంటే అర్థమదే! ఆ దర్శనఫలం [illegible] తెలియాలి.

71. [illegible]

అంత [illegible] రూపంలో ఒకానొక [illegible] బ్రహ్మాదులు స్తుతి చేయటం [illegible] విషయం! విగ్రహాన్ని [illegible] చూపించటం అవసరం. జ్ఞాని అయియుండినప్పటికి [illegible] హిరణ్య కశిపుడు నృసింహా రూపంలో [illegible] భగవంతుడేనని గ్రహించకనే

పోరు చేస్తుండి నట తీవ్రతో ప్రకాశిస్తున్నాడు. హిరణ్య కశిపుణ్ణి చంపడానికే స్వామి ఉద్భవించాడని ఎరిగిన బ్రహ్మాదులు అతణ్ణి భజించి శాంతపడ్డ దేవుణ్ణి ఎంతో ప్రయత్నం చేస్తున్నారు: వీరంతా దగ్గరకు పోవడానికి భయపడి దూరంగా ఉండే స్తుతిస్తున్నారు.

“ప్రభో నీవు శాంతుడవు కావాలని నిన్ను ప్రార్థిస్తున్నా”నని బ్రహ్మ అన్నాడు. “దుష్టుడు చచ్చిపోయాడు ఈ లోకుడైన ప్రహ్లాదుణ్ణి రక్షించు”మన్నాడు శివుడు. ఇంద్రుడు నీవీ దుష్టుణ్ణి సంహరించి మా హవిర్భాగాలు మాకు ఉండేట్లు చేశావన్నాడు. ఋషులు మా ధర్మాలు వర్ధింపజేశావు మహాత్మా!” అన్నారు. పితృదేవతలు, సిద్ధులు, విద్యాధరులు భుజంగులు మనువులు ప్రజాపతులు గంధర్వులు, చారణులు యక్షులు కింపురుషులు వైతాళికులు కిన్నరులు విష్ణు సేవకులూ తాము తమ తమ పొందాలని కర్మలను చేసుకొనే అవకాశం కలిగినందుకు కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు చెప్పారు. అయినా నృసింహుని ఉగ్రాకృతి శాంతి పొందక భయంకరమై ఉంది. జనులకు ప్రార్థనా మాటలూ వినబడలేదు. ఎవరో దగ్గరకు వెళ్ళి ప్రాధేయపడాలన్నారు. చివరకు లక్ష్మీదేవి వెళ్ళి శాంతింపజేయాలన్నారు బ్రహ్మాదులు. ఆమె కూడా చూసి “నేనెప్పుడూ ఈ కోపం చూడలేదు నాకోయి ఇప్పుడు స్వామి దగ్గరకెళ్ళ”నన్నది. చివరకు ప్రహ్లాదుణ్ణే వెళ్ళి స్వామికి శాంతం కలిగించమన్నారు.

ప్రహ్లాదుడు స్వామి దగ్గరకు వెళ్ళాడు. సాష్టాంగ నమస్కారం చేశాడు మాటలేమీ పలుకలేదు. తన హృదయం

లోని విష్ణుపదకమలాలతో నృసింహమూర్తి పదాలై కన్పడు తున్నాయి. భక్తచక్షువులకు. వాటి ననుసంధానంచేసి భక్తితో మునిగాడు. పరమాత్మ సంతుష్టుడై తన మంగళ హస్తాన్ని ప్రహ్లాదుని శిరస్సుపై నుంచాడు.

ప్రహ్లాదుని వాక్కు అప్పటికి పెగిలి బయటకు వచ్చింది. భజనలో కీర్తనం మనసుకు కట్టి అంటున్నాడు. ప్రభో నీపై భక్తిని తుంపులు తుంపులుగా - కష్టాలు తొలగడానికనీ, సుఖాలు చేకూరడానికనీ - అనుసరిస్తే సరిపోదు. "దంతి యూథంలా "భక్తి సేయువలయున్ తాత్పర్య సంయుక్తుడై అంటున్నాడు. మనసు, అర్థం, ప్రాణం, వాక్కు, కర్మలూ అన్నిటితో నిన్ను నయించాలి మహానుభావా! నిన్ను పూర్ణమైన మనసుతో వర్ణించితే చాలు- అవిద్యను వదలి మనుష్యుడు ముక్తి పొందుతాడు. నీవు కరుణామూర్తివి. సంతోష కారివి. పన్నగ వృత్తికాలను తొలగించి సుఖం కలిగించినట్లు నా తండ్రి దుష్టుడు కావటాన మర్దించావు. ఇంకా నీ కయం కర ప్రదర్శనమెందుకు? [illegible] నారసింహా భయపడిపోతున్నాను [illegible] నీ దర్శనం [illegible]! నేను ఎందుకు [illegible] ఆకారం చూసి భయపడటల్లేదు [illegible] సంసార దావాగ్నికి వెరచి ఉంటున్నాను మహానుభావా!

దేవా! సుఖం కూడ ఈ ప్రపంచంలో కలుగుతున్నా దేహాభిమానం చేత మోహితుడగుట చేత [illegible] దుఃఖ నివారణం కావటల్లేదు. నేనందుకని నీ భక్తులతో చేరి ఉంటాను. పిల్లవాణ్ణి- తల్లిదండ్రులు, రోగిని వైద్యుడు, నీటపడిన వాణ్ణి నావ మాత్రమే రక్షించలేవు. అలానే తమ

సంసార దుఃఖాన్నుంచి తరింపజేయ కలిగింది నీపాదుకే! నీ గుణ కీర్తనం చేసి, దుర్గమమయిన రాగాది దుఃఖాలను తరిస్తామగాక. ప్రభో! జనకులు. ఔషధం, నావ, ఇవి అపరాభావమైన నీవె! బ్రహ్మ భావం పరమైంది. ఈ భక్తిపరమైన భావం ఎరిగితేనే వేదకర్మల ప్రభావం పొందడానికిగాని ఈ సంసార చక్రాన్ని తరించడానికిగాని మనిషి సమర్థుడు అవుతాడు అందుకే నేను కేవలం భక్తితో నన్ను తరింపచేయమని ప్రార్థిస్తున్నాను.

ప్రపంచంలోని సంపదలు ఎంతవరకు సత్యమో తెలిడానికి క్షణంలో నాశనం అయిన నా తండ్రి సాక్షి. వాటిని నమ్ముకొన్న వాళ్ళు ఒడ్డుసేరటం కల్ల.

ప్రభో! నీకు పక్ష విపక్షాల భేదం లేదని స్పష్టమయింది బ్రహ్మ రుద్రాదుల్ని ఆదరించని నీ మంగళకరాస్త్రం నా మస్తకంపై ఉంచి రాక్షసుడైన నన్నాదరించావంటే నీ భావ గరిమ గొప్పదని తెలుస్తోంది. దాన్ని ఎరుగగలిగిన వాడికి కూడ పక్షపాతం ఉండదనిపిస్తోంది. నేను నిన్ను ఆశ్రయించానని నన్నువదలి నిన్ను నిరశించే నా తండ్రిని చంపడల పక్షపాత బుద్ధివల్ల కాదు. సర్వాన్నీ శిష్టంగా చేయడం నీ అలవాటు. దుష్ట శిక్షణా లక్షణాన్ని నీవు కలిగి ఉండడంచేత అలా అయింది.

దేవా! చిత్తం కామ పాశాలతో చుట్టుకొని ఉన్నప్పుడు నీ చింతన చేసే స్థితే రాదు. తిండి రసాలను కోరే నాలుక నీ వర్ణనం చేయలేదు. చూపు నీ ఆకృతులపై నిలువదు. ఇతర

దుర్భాషలు వినాలనే చెవులు నీ కథారచనలు వినలేవు. సవ
తులు భర్తను ఎలా వేధిస్తారో అలా కర్మేంద్రియాలు ఆ
చిత్తాన్ని వేధిస్తూ ఉంటయి. భక్తుల్ని నీవు రక్షించాల్సిందేగాని
లేకపోతే వారీ ఇంద్రియాలనుంచి విడివడేదెలా? అందుకే ము
నులు కామాలను వదలి నిర్జన స్థలంలో తపమాచరిస్తారు.
వారికి నీవే శరణ్యం. అందుకే. మౌనవ్రతం జపం, తపం
మననం అధ్యయనాలు, విజనస్థల నివాసాలూ, సమాధి ఇవి
మోక్ష హేతువులు. ఇంద్రియజయం పొందిన వారికి ఈ సాధ
నలు ఉపయోగించుతయి. మిగతావారికి ఉపయోగించవు. భక్తి
ఇంద్రియ జయానికి ముఖ్యం అదే నీ సంబధించిన జ్ఞానం
నిన్ను ఎఱిగి భక్తితో సేవించాలి. నీకు మ్రొక్కాలి. నీగృహాం
గణ భూమికి నిత్యమూ మ్రొక్కాలి నీ నామజపం చేయాలి.
అన్నివమలా నీ అధీనంగా సమర్పించాలి. నీ పదాబ్జాలు
నిర్మల హృదయంతో చింతిస్తూ ప్రేమలో వదాలి అందుకు నీ
దాస్యయోగం నాకు కృపచేయాల్సింది." అన్నాడు ప్రహ్లాదుడు.

నృశింహమూర్తి అప్పుడు రోషం చాలించి- "నీకు
భద్రమే అనుతుంటిని. నీకేంకావాలో అడుగు-ఇస్తాను"
అన్నాడు. ప్రహ్లాదుడు పుట్టినప్పట్నుంచే కామాదుల్ని దూరం
చేసి బ్రతుకుతున్నాడు ఇప్పుడు పరమాత్మ-నీకామం ఏదో
చెప్పు-అనడం ఏమిటి? మనసుకు ఆలంబనం కావాల్సిందే.
ఆ ఆలంబనం ప్రాపంచికమైతే అది ఆసక్త కోరిక. భగవంతు
డైతే అదినక్త కోర్కె. ప్రహ్లాదుడేమన్నాడో వినండి. తన
కప్పటి కున్న కామం-కామాలను పారద్రోలటమే నన్నాడు.
"కామాలు వృద్ధిపొందని మార్గం దయచేయాల్సిందని కోరాడు

ఈ స్థితి ఎల్లప్పుడూ ఉన్నవాడే తరించగలిగేది అనిపిస్తుంది. అప్పుడు నృసింహుడు తానై వరాలిస్తున్నాడు పూర్వం ధ్రువుడికిచ్చినట్లె. ఆ ఇచ్చింది వరమా? ఆశీర్వచనమా? లేక సాధనా మార్గమా? అనిపిస్తుంది– "రాక్షసులకు రాజువై ఒక మన్వంతరసమయం భోగాలనుభవిస్తూ కళ్యాణ బుద్ధితో నా కథలు వింటూ ఉండు. సకల భూతాల్లో ఉన్న నన్ను ఆత్మలో నిలుపుకొని కర్మల్ని ఈశ్వరార్పణంగా చెయి, అన్నాడు. ఇదే కర్మ యోగం భక్తియోగం కూడా! ఇలా అంటున్నాడు.

"అప్పుడు పాపసంచయాలన్నీ వదలిపోతాయి. తరువాత నన్ను చేరుకావుగాక. నీ కథా కథనాన్ని విన్నవారు కూడా కర్మ బంధాల్ని పోగొట్టుకుంటారన్నాడు.

ప్రహ్లాదుడు తన తండ్రి దుష్టాత్మ ప్రవర్తించినందుకు నొచ్చుకొంటూ "నీ శాంత దృష్టి చేతా నిర్మలత్వం చేతా నా తండ్రి పాపాల్ని కాల్చెయ్యమంటూ నృసింహుణ్ణు "నిన్ను తన్నుండుకు వారిని వస్తే [illegible]. పద్యలోకాంతే ప్రహ్లాదుడ్ని [illegible] అన్నాడు అప్పుడు ప్రహ్లాదుడికి పట్టం కట్టి [illegible] వెళ్ళిపోయాడు.

ఈ కథను చెప్తూ నారదుడు ధర్మరాజుతో– "ఆ జయ విజయులే హిరణ్యాక్ష హిరణ్యకశిపులు. మొదటి జన్మల్లో అసుర భావంతో జన్మించినా భగవంతుణ్ణే నిరంతరం ధ్యానించి పొంది వైర భావాన్ని తైలధారావతుగా అనుసంధానం చేసిన కారణాన ఇప్పుడు పూర్వస్థితిని పొందారు. వారు రెండో జన్మలో రావణ కుంభకర్ణులుగా పుట్టి శ్రీరామ

చంద్రునితో యుద్ధం చేసి చచ్చారు. మూడో జన్మలో శిశుపాల దంతవక్త్రులై పుట్టి ఇప్పుడీ పరమాత్మ అయిన శ్రీకృష్ణుడి వల్ల మోక్షం పొందుతున్నారు. అన్నాడు నారదుడు ఇంకా అంటున్నాడు-

జలజాత ప్రభవాదులున్ మనములో జర్చించి భాషావళిం
బలుకన్ లేని జనార్దనాహ్వయ పరబ్రహ్మంబు నీ ఇంటిలో
జెలియై మేన మఱందియై సచివుడై చిత్త ప్రియుండై మహా
ఫల సంధాయకుడై చరించుటది నీ భాగ్యంబు రాజోత్తమా
(387)

ధర్మరాజు కండ్లూ నారదుడి కండ్లూ శ్రీ కృష్ణుని యందు నిల్చి చూస్తున్నాయి. ఆనంద భాష్పాలు విడుతున్నాయి. ఓహో వారి భాగ్యం ఎంతటిది!

అప్పుడు నారదుడు కృష్ణుడ్ని చూపుతూ విష్ణు స్వరూపుడైన ఈ మహానుభావుని లీలాద్భుతం. శివుడి యశమే ఒకప్పుడు కుంఠిత మయింది. ఆ సమయంలో ఈ విష్ణుమూర్తే దాన్ని తిరిగి జయావహంగా చేశాడు -అన్నాడు.

ధర్మరాజు వెంటనే ఆ కథ ఏమిటో చెప్పవలసిందిగా కోరుతాడు. నారదుడప్పుడు త్రిపురాసుర సంహార కథను చెప్పాడు.

ప్రహ్లాదుడు నిర్గుణ భక్తుడు. హిరణ్యకశిపుడు- "ఆ దేవుడు నా కళ్ళ కపుపడడే"మని గద్దించడం దేవుడ్ని సగుణుడుగానే చూడగలిగిన స్వభావం వల్ల! నిర్గుణ వ్యవస్థకూ సగుణ వ్యవస్థకూ ఇక్కడ కలిగిన సంఘర్షణం ముఖ్యమైంది.

కాని చివరకు సగుణంగానే హిరణ్యకశిపుడికపపడ్డాడు. అతడు నిర్గుణుడే- ఇలా అవుపడుతున్నాడని ప్రహ్లాదుడనుకొన్నాడు. భగవంతు డతడని తెలియటం ప్రధానం! భక్తి నెరవడం ప్రధానం- నిర్గుణుడనీ సగుణుడనీ పేచీవడినా- చివరి పర్యవసానమిదె! ఆ దేవుని చూడగలిగాలి !! అంతే.

72. త్రిపురాసుర సంహారం

ఒకవ్వుడు దేవతలవల్ల చిత్తుగా రాక్షసులు ఓడిపోయి మాయామయుడూ దుర్జయుడూ అయిన మయుడనే వాణ్ణి శరణు జొచ్చారు. అతడు మహా మాయాబలుడు తన విద్యా బలంచేత వెండి బంగారాలతో నిండివ మూడు పురాలు నిర్మించాడు. ఆ పురాలకు కర్కశమైన వరిశ్చదాలున్నాయి. పురాలున్నాయి గాని అవి కనపడవు. బాధపెట్టుతయి గాని ఇదెలా జరిగింది అనేది తెలీదు. అందులోకి ఆ రాక్షసుల్ని ప్రవేశ పెట్టాడు మయుడు. ఆ పురాలు చేసే దుండగాలన్నీ ఆ రాక్షసులు తాము చేస్తున్నట్లే ఆనందిస్తూ ఉంటున్నారు. వాళ్ళూ ఆ పురాలూ కూడ కామసంచారులై ఉంటున్నారు అంతా కలిసి లోకాలకు కష్టాలను కలిగిస్తూ చరిస్తూన్నారు. దేవతలంతా కలగుండుపడినవాళ్లై మహేశ్వరుడ్ని శరణుజొచ్చారు. లోకాలన్నిటికీ కష్టాల్ని తెచ్చిపెట్టి లోకకంటకాలైన కారణంచేత మహేశ్వరుడు ఆ త్రిపురాలను దహించివేసి లోకుల కష్టాలు తీరుస్తానన్నాడు.

వెంటనే ధనుర్బాణాలు తీసుకొన్నాడు. ఒక దివ్య బాణం వేశాడు. ఆ బాణం దేదీవ్యమానంగా రెండో సూర్య

డిలా మంటలు రేపుతున్నాయి. భూనభోంతరాకాలను నింపేసే టన్ని బాణాలుగానై ఆ త్రిపురాలను చుట్టి దహించినయి. ఆ వేడికి అందులోని రాక్షసులంతా విగతాసువులై పోయినారు.

మయుడు ఇది గమనించి, వెంటనే ఆ చచ్చిన వారిని తెచ్చి సిద్ధరసంతో నింపిన కూపంలో ముంచి లేవనెత్తాడు. వాళ్ళంతా తిరిగి బ్రతికినవాళ్లై అత్యంతమైన కోపాన్ని ప్రదర్శిస్తూ మళ్ళీ లోకాల్ని బాధించడ మారంభించారు. మయుడు మహాయోగి కావడంచేత ఈ సిద్ధులు అతడి వశంలో ఉన్నాయి. సిద్ధరసంగల ఆ బావిని సంతరించ కలిగాడు కూడ. శివుడి పౌరుషం దెబ్బతింటున్నట్లు విష్ణు గమనించాడు.

వెంటనే తానొక కామధేను రూపాన్ని ధరించాడు. బ్రహ్మను గోవత్సంగా చేశాడు. ఆ బావి చుట్టూ మేస్తున్నట్లు తిరుగుతున్నాడు. రాక్షసులు ఈ అందమైన ఆవుని చూసి మోహంలో మునిగిపోతున్నారు. ఆ యావుని విష్ణుమూర్తేనని గోవత్సం బ్రహ్మే ననిగాని వారు శివుడికి సహాయం చేయ వచ్చారనిగాని తెలుసుకోలేదు. ఆ కామధేనువు ఆ సిద్ధరస కూపంలోని నీటిని, సిద్ధరసాన్ని త్రాగుతున్నా- వాళ్ళు తెలుసుకోలేదు. ఆ రసాన్నంతనూ పూర్తిగా ఆ యావూ దూడా త్రాగివేశినయి. వెళ్ళిపోయినయి.

అప్పటికి రాక్షసుల మనసులకు తట్టింది. ఇక రాక్షసులు చస్తే- వారిని బ్రతికించే ఉపాయం లేదని! మయుడి ఎదుటకు వెళ్ళి గోలపెట్టారు. మయుడు "దైవికార్థమయాన్ని

తప్పించేవారెవరూ లేరయ్యా!" అని ఊరుకొన్నాడు. అప్పుడు విష్ణువు శంభుడికి ప్రాధాన్యత నిచ్చి రథాన్ని మాతుణ్ణి కేతనాన్ని బాణాసనాన్ని ఇచ్చి యుద్ధం చేసి త్రిపురసంహారం చెయ్యమన్నారు. శివుడు వెంటనే మంటలతో కూడిన బాణం ఆ త్రిపురాలమీద వేశాడు. త్రిపురాలు మూడూ అల్లడిల్లి ఒకే ఒక్క సరళరేఖలోకి వచ్చినై. శివుడి శరం మూటిలో ఒక్కసారిగా గుచ్చుకొనిపోయి మండించింది. అవి, ఛటచ్ఛట ధ్వనులతో ఆకాశంలో కాలిపోయినయి. దేవతాదులు శివుని కీర్తించారు. ప్రజలు హర్షించారు.

ఈ కథ చెప్పి నారదుడు ఈ మహానుభావుడైన శ్రీకృష్ణుడి మహోజ్వల ప్రకాశానికి కొదవెక్కడ అన్నాడు.

మనోబుద్ధ్యహంకారాలు ఒకే సరళరేఖలో పెట్టి విష్ణువనే బాణానికి గుచ్చితే గాని సాధకుడికి మోక్షం కలుగదనేది— ఈ కథా ప్రయోజనం, వ్యాసమహర్షి ఈ సంగతి చెప్పడానికే మూడు లోకాలూ ఒకే సరళరేఖలోకి వచ్చినవంటున్నాడు అని తెలియాలి.

ప్రహ్లాద చరిత్రలో భగవంతుడెలా సమ్యగ్దర్శిగా సమత్వం కలిగి రాక్షసుల్ని దేవతల్ని మనుష్యుల్ని సమాదరిస్తాడో చెప్పారు. కథ విని, ధర్మరాజు, "మేం ఫలాని వర్ణం వాళ్ళం. వాళ్ళు, కాదు- మేం గొప్ప- వాళ్ళు తక్కువ- అంటూ బ్రతుకున్నారే జనం! సర్వలోకాధారుడైన ఈశ్వరుడు ఎంత సమతను పొందాడు? అసలీ వర్ణాశ్రమ ధర్మం ఎంతకూ మూలం కదా! ఆ మూల ధర్మాన్ని మాకు వివరించండి"

అని నారదుణ్ని అడిగాడు ధర్మరాజు. సకల వర్ణాశ్రమాచార ధర్మమేదో దాన్ని చెప్పమన్నాడు. అంటే ఏ ధర్మంలో నరుడుండి శుద్ధవిజ్ఞానాన్ని భక్తినీ పొంది తరించగలడని అడిగాడు. పైగా మీవంటి వాళ్ళు ఏ ధర్మాన్ని ఆచరిస్తారో దాన్ని తెలుపమన్నాడు.

73. సకల వర్ణాశ్రమాచార ధర్మం

నారదుడు చెప్తున్నాడు: సకల వర్ణాశ్రమ ధర్మమే సనాతన ధర్మం– దానికి ముప్పై లక్షణాలున్నాయి. వీటి వివరణం నీ వెప్పుడో వినే ఉంటావు. అందుకని స్థూలంగా వాటిని పేరుపెట్టి చెప్తాను జ్ఞాపకముంచుకొను. ఆ ముప్పయి లక్షణాలనూ వర్ణ ఆశ్రమ విచక్షణనేది లేకుండా సర్వులూ సంతరించాలి. ఇది ముఖ్యం. ఆలక్షణాలేవంటే,—

(1) సత్యం (2) దయ (3) ఉపవాసాది తపస్సు (4) శుచి (5) సైరణ (6) సదసద్వివేకం (7) మనోనియమం (శమం) (8) బహిరింద్రియజయం (దమం) (9) అహింస (10) బ్రహ్మచర్యం (11) దానం (12) యథోచిత జపం (13) సంతోషం (14) మెత్తనితనం (15) సమదర్శనం (16) మహాజనసేవ (17) లైంగిక వాంఛను మానడం (18) వ్యర్థమైన పనుల్ని మానటం (19) మితభాషిత్వం (20) 'నేను' అంటున్నదెవరనే అన్వేషణ (21) అన్నోదకాలను ప్రాణులకు ఇస్తుండటం (22) ప్రాణుల్ని చూస్తూ దేవతలే అని బుద్ధి చేయడం [23] శ్రీమన్నారాయణమూర్తి చరణ స్మరణ [24] వాని కీర్తన [25] శ్రవ

ణం [26] సేవ [27] అర్చన [28] నమస్కరించడం. [29] దాస్యం [30] ఆత్మ సమర్పణం సఖ్యంలు ఇవి !

వీటిని వర్ణ వివక్షత లేకుండా సర్వులూ సంతరించాలి. అదే మోక్షానికి మార్గం !

'ఐతే కులాలేమిటి ?' అన్నాడు శంకరం.

ఒకొక్క సమూహం వాళ్ళు కొన్ని కొన్ని ఆచారాల్ని పాటిస్తుంటే వారి వారి జీవనానికి వృత్తికి తగినట్లు చెప్పిన ఆచారాల్నికలిగి ప్రత్యేకమైన సమూహంగా ఉన్న జనులంతా ఒక కులంగా మన్నించారు. ఆ ఆచారాన్ని దాటి ప్రవర్తించిన వ్యక్తి ఉంటే అతడ్ని వెలివేసేవాళ్ళు. అంటే ఆ కులాచారాన్ని పాటించని మనిషికి కులం అనేది ఉండటం అబద్ధం అనేది అన్వయం చేసుకోవాలి మనం.

[భాగవతంలో 7 స్కం అధ్యా 11శ్లో 8-12వరకూ చూడుడు]

8) సత్యం దయా తప శ్శౌచం తితిక్షేక్షాశ్శమోదమః
అహింసా బ్రహ్మచర్యంచ త్యాగస్స్వాధ్యాయ ఆర్జవం.

9) సంతోషస్సమదృక్ సేవా గ్రామ్యేహో పరమశ్శనైః
నృణాం విపర్యయే హేక్ష మౌనిమాత్మ విమర్శనమ్.

10) అన్నాద్యాదేస్సం విభాగో భూతేభ్యశ్చ యథార్హతః
తేష్వాత్మ దేవతాబుద్ధి స్సుతరాం నృషు పాండవ.

11) శ్రవణం కీర్తనం దాస్య స్మరణం మహతాంగతేః
స్సేవేజ్యావనతిస్సఖ్య దాస్యమాత్మ సమర్పణమ్.

12) నృణామయమ్ పరోధర్మ స్సర్వేషాం సముదాహృతః
త్రింశ ల్లక్షణ వాన్ సాధు సర్వాత్మాయేన తుష్యతి !

కులానికి ఆ విధంగా ఆచారమే మూలంగా పూర్వం ఉండేది. ఇప్పుడు కులాచారం నడిపేవారికంటే భ్రష్టతే సమాజంలో ఎక్కువమంది, పోనీ- వీళ్ళు ఆ కులం అనే భావాన్నే వదిలేశారా అంటే- అది ప్రపంచంలో హక్కుల్తో కూడుకొని ఉండటం చేత వదిలివేయటల్లేదు. పరిపాలనా సౌలభ్యం కోసం మనువు కాలంనుంచీకూడ కులాచార హక్కు కూడ తండ్రినుంచీ సంక్రమించి, ఆస్తి హక్కుగా మన్నించటం జరుగుతోంది. [ఇది కేవలం ప్రాపంచికం మాత్రం] .

ఈ విభాగానికీ వర్ణ విభాగానికీ తేడా ఉంది. ఆధ్యాత్మికానికి మనం తెలియాల్సింది ఈ విభేదాన్నీ వర్ణాన్నే గాని, కులసంబంధమైన హక్కుల విభాగాన్ని కాదు.

వర్ణమనేది స్వభావాన్ని బట్టి చెప్పిన వివేకం, విభాగం కాదు. ఈ స్వభావాన్ని మనిషిగా పుట్టినవాడు అభివృద్ధి చేసుకోవచ్చు. మార్చుకొని సంస్కారి కావచ్చు. [కులం మార్చుకొనే వీలు లేదిప్పుడు- జన్మతో సంబంధించి ఉంది గనక]. కేవలం మనిషి అంతరాత్మలోని స్వభావాన్ని మార్చుకొని ఆధ్యాత్మికోన్నతి పొందడానికి ఈ వర్ణమనేది చెప్పారు. భారత భాగవత రామాయణాల్లో చెప్పిన అనంతమైన ఆధ్యాత్మికసాధనలు ఈ విభేదాన్ని మనం తెలిసి సాధన చేయాలి.

అయ్యో! బ్రతుకులో ఈ విభాగాలుగా అయిపోవటం వచ్చి కలతపెట్టుతోందే! ఎలా? అనిపిస్తుంది. ఇలా ఎందుకయింది? ఆ వర్ణాల పేర్లు తెచ్చి కులాలకు మూడింటికి పెట్టి నాల్గోపేరు మిగిలిన అన్ని కులాలకు కలిపి ఒకటిగా పెట్టడం

చేశ. అంటే అవి నాలుగే ఇవి నాలుగే చేసి ఆ పేర్లు ఈ పేర్లుగా చెయ్యడంవల్ల పెద్ద గందరగోళం కలిగింది వర్ణాలు నాల్గింటికి చెప్పిన - ఆధ్యాత్మికపు - సాధనావసమైన మాటలు ఈ కులాలకు అంటగట్టి పెద్ద పొరపాటు చేస్తున్నారు. ఇది అబుద్ధిపూర్వకమయిన పొరపాటు. అంటే కావాలని చేసింది కాదు. కాని సర్వజనులూ ఈ కలిరోజుల్లో అనుసంధానిస్తున్న భావమే ఇది. ఐనా దీనికి ఎప్పుడోగాని నిజం అవగతం కావటల్లేదు.

(కులాచారాలని భ్రమపడుతున్న) వర్ణలక్షణాలు ఏమిటంటే-
బ్రాహ్మణ వర్ణులైన వారి స్వభావం-

శమోదమ స్తప శ్శౌచం క్షాన్తి రార్జవమేవచ
జ్ఞానం విజ్ఞాన మాస్తిక్యం- ఇవి ఉండటం.
భ. గీ. అ. 18 శ్లో 42

ఇవి లేనివాళ్ళు బ్రాహ్మణ వర్ణులు కారు. బ్రాహ్మణ కులజులయితే కావచ్చు.

మరి బ్రాహ్మణ కులజులకు హక్కులేమిటి అంటే అది ప్రాపంచిక విషయమే. కాని ధర్మశాస్త్రాల్లో బ్రాహ్మణ వర్ణులయినవారికి చెప్పిన కర్మలున్నాయి. ఈ కర్మల్ని బ్రాహ్మణులు చేస్తూనే ఉండాలి- సమాజం కోసం గాని ఆత్మోన్నతికి గాని! గర్భాదానాదిషోడశ సంస్కారాలున్న వాడు బ్రాహ్మణుడు గనక, అవి ఉన్నవాడే- యజనం యాజనం, అధ్యయనం, అధ్యాపనం, దానం, ప్రతిగ్రహం అనే ఆరు కర్మలూ చేయటానికి అధికారం పొందాడు. మను ధర్మ

శాస్త్రంనుంచీ, ఈ నిబంధనం బ్రాహ్మణులకు పారంపర్యంగా—మను శాస్త్రంలోకోధార్యం కావటం వల్ల—వర్తిస్తోంది.

అలాగే రాజులు కూడ పైచెప్పిన ఆరిట్లో ఒక్క ప్రతిగ్రహం అనేదాన్ని తప్ప మిగిలిన ఐదు రకాల కర్మలూ చేయచ్చు. ఇక ఆరోది ప్రజాపాలనం. ఇదెందుపల్ల చేర్చారంటే, వారి స్వభావం ఈ క్రిందిది గనక—

శౌర్యం తేజో ధృతిర్దాక్ష్యం యుద్ధేచాప్య పలాయనమ్
దాన మీశ్వరభావశ్చ- క్షాత్రం కర్మ స్వభావజమ్.
భ. గీ. అ. 18 శ్లో 43

వైశ్యులకు, వారి స్వభావం బట్టి ఈ కింది కర్మలు చెప్పారు.
కృషిగోరక్ష వాణిజ్యం— అని, భ. గీ. అ. శ్లో 44

ఇక శూద్రులకు- కర్మలు ఇదమిత్థమని చెప్పే వీలులేదు. అవి అసంఖ్యాలు. కనక కేవలం సమాజానికి కావాల్సిన (Services, Professions) అన్ని వృత్తులూ అనటంతో-

పరిచర్యాత్మకం కర్మ- అన్నారు- భ.గీ. అ.18 శ్లో 44

ఎవరి తండ్రి నుంచీ కలిగిన వృత్తి వారిదే సర్వసాధారణంగా. వీళ్ళుగాని పైన చెప్పిన కులస్థులుగాని తండ్రి చేస్తున్న పనిగాక ఇంకే ఇతరమైన పనీ చేసే వీలులేదనికాదు చెపుతున్నది. అసలు స్వభావం తండ్రి స్వభావానికి వేరైపోతే

ఇక తనకు చేతకాకుండా తండ్రి చేసిన పనినే చేస్తానంటే ప్రయోజనమేమిటి? తనకు గాని, సమాజానికి గాని! ఈ కర్మలు చేయటం ప్రపంచపు నడకకు ఎంతో అవసరం, అది అందుచేత హక్కు అనటం యథాతథంగా సరికాదు.

ఐతే ఈ కులాల్లో లేదా వర్ణాల్లో ఎక్కువ తక్కువ లెందుకు చెప్పారు అందరూ తమ తమ డ్యూటీల్ని చేసుకొంటున్నప్పుడు? అని శంక ఆధ్యాత్మికోన్నతి నందడానికి బ్రాహ్మణుడుల స్వభావం ప్రతి ఒక్కడూ సంతరించాలి గనుక, దాన్ని ముఖ్యమైందని ప్రధానమైందని అనడంచేత-కాదు సర్వులూ అలా గమనించడం చేత - దాన్ని గొప్పగా మన్నించారు. ఏ ఒక్కరో మన్నించారనుకోవద్దు. నిన్నటివరకూ సర్వులూ మన్నించారు. ఇవాళ ఛళ్ళున తెల్లారిందంటే ఎందుకని? సంఘాలు పుట్టి ప్రత్యేక ప్రతిపత్తి పొందినవై ఆధ్యాత్మిక చింతన లేకుండానే ఆలోచిస్తూ-మేం గొప్ప మేంగొప్ప మా భౌతిక విగ్రహం చూడు. మా బ్యాంకు ఎకౌంటు చూడు మా పేదరికం చూడు అంటుండటంచేత. ఆధ్యాత్మికానికి బ్రాహ్మల స్వభావం గొప్పదంటాం ? వ్యవహారికంలో యాచించకుండా చేసే కర్షణాది వృత్తి గొప్పదంటాం. అది ధ్యాత్మిక చింతన దద్దురాదు కూడ. పోనీ యాచించినా చ్చింది పుచ్చుకొని సంతృప్తితో బ్రతకటం ఇంకా గొప్ప వంటాం. ఇంకా ఆలోచిస్తే యాయవారం కంటే పరిగేరుకొని బ్రతకటం మరీ గొప్పది అనాలి. ఆధ్యాత్మిక ఉన్నతికయితే ఈ గొప్పదనం ఇలా ఉంటుంది. మిగతా గొప్పలు ఆధ్యాత్మిక గ్రంథాల్లో చేర్చరు. ఒక్క గిన్నీస్ బుక్కులో చేర్చుతారు గాక :

ఇక ప్రత్యేక వర్ణ ధర్మాలేవంటే- కులమూ ఇతమిత్థమని లేక (ఆచారాలూ) తెలివు కనక వర్ణంనుంచీ భ్రష్టులైపోయి ఉన్న జనాలకు స్థూలంగా చెప్పాలనే పైన జాబితా చేసిన 30 లక్షణాల్ని సంతరించమన్నారు! ఐనా ప్రత్యేకంగా కూడ చెప్పాలంటే,—

1) శూద్ర వర్ణుల వారికి,—

స్తేయము లేని వృత్తియు శుచిత్వము, సన్నుతియున్ నిజేశులన్
మాయలులేక డాయుటయు, మంత్రము సెప్పక పంచయజ్ఞముల్
సేయుటయున్ ధరామరుల సేవయు గోవుల రక్షణంబున
న్యాయము లేమియున్ 415

కలిగియుండాలి. ధరామరుల సేవ అన్నందుకు బ్రాహ్మణ వర్ణ లక్షణాలు కలిగిన వారిని పూజించుమని అర్థం గాని పుట్టుకనే కారణంగా వర్గీకరింప బడిన వారనే అర్థం ఊహించరాదు.

2) రెండవ రకంవారు (వైశ్య వర్ణులు) —
ధర్మార్థ కామ వాంఛయు
నిర్మల గురుదేవ విప్ర నివహార్చనముల్
నిర్మత్సర భావము ప్రమదము
శర్మకరత్వమును (414) ఇవి వుండాలిట.

3) రాజసులయిన మానవవర్గంవారికి–

శౌర్యము దానశీలము ప్రసాదనమున్ నాత్మజయంబు
తేజమున్
ధైర్యము దేవభక్తియును ధర్మము నర్థము కామమున్
బుధా

చార్య ముకుంద సేవయును సత్కృతియుం బరితోషణం
బు సద్వీర్యము రక్షణంబు (413) ఇవి అవసరం.

4) ఇక ఆధ్యాత్మికంగా అగ్రస్థానం కలిగినవారైతే (బ్రాహ్మణులు)

దమమును శౌచము దపమును
శమమును మార్దవము కృపయు సత్యజ్ఞాన
క్షమలును హరిభక్తియు హర్షము [illegible] ములు
(412) కలిగి ఉంటాయి!

ఇవి లేనప్పుడు ఒకడు కేవలం పుట్టుకతో బ్రాహ్మణుడే గాని బ్రాహ్మణ [illegible] ప్రకారికి చెందినవాడనియూ ఉద్దేశం [illegible] సప్తమస్కంధంలోని ఏకాదశాధ్యాయం చివరి శ్లోకంలో వ్యాసుడిలా వ్రాశాడు.

యస్య యల్లక్షణం ప్రోక్తం పుంసో వర్ణాభివ్యంజకమ్
యదన్యత్రాపి దృశ్యేత తత్తేనైవ వినిర్దిశేత్ 35

శమాది వ్యవహారాలు ముఖ్యంగాని, కాని జన్మ మాత్రంచేత వర్ణం నిర్దేశించాల్సిన పనిలేదన్నాడు. ప్రతి

వ్యక్తి తన ఆధ్యాత్మిక స్థాయి నెరిగి ఆ విధంగా వ్యాస మహర్షి చెప్పిన సాధనలు చేయటం కర్మయోగానికి మూలము. ముక్తికి సాధన అని స్పష్టంగా తెలిసికొనాలి.

74. ఆశ్రమ లక్షణాలతో ఆధ్యాత్మికోన్నతి

వర్ణాల విషయం విన్నావు. ఇక ఆశ్రమ ధర్మాలు విను. బ్రహ్మచర్యాశ్రమం గృహస్థాశ్రమం, వానప్రస్థాశ్రమం, సన్యాసాశ్రమం అవధూత స్థితులను గురించి విను.

బ్రహ్మచారి మంచిశీలం కలిగి మౌనిగానుండి మూడు సంధ్యల్లోనూ బ్రహ్మ విషయకమైన ధ్యానం చేయాలి. సూర్య, అగ్ని గురు దేవతలను గూర్చి ఉపాసన చేయాలి. భిక్ష చేసి మితభోజనం చేయాలి. ఉపవాసాలూ చేస్తుండాలి. అదనుగ లేవాలి ఆసక్తి లేకుండాలి జితేంద్రియుడూ సత్యభాషణుడూనై విద్యయందే ఏకాగ్రత కలిగి ఉండాలి

భగవంతుడేగాని తాను కాదనే(జ్ఞానం) మనోవాక్కాయ కర్మల్లో ప్రకాశించేంతవరకూ ఆడ, మగ అనే విచక్షణ బుద్ధిని వదలరాదు. బ్రహ్మచారికాని గృహస్థుగాని యతికాని చిత్తం వశపడ్డం కాకపూర్వమే అద్వైతానుసంధానం చేస్తే కేవలం మూఢుడవుతాడు.

గృహస్థు డెలా ఉండాలంటే, శరీరంపై సంసారం [illegible] పై [illegible] ప్రసన్నకార్యం [illegible] పై [illegible] నిజ భార్య (భర్త) ను [illegible] పొందుతూ [illegible]

చూస్తూ వుండక - గట్టి వ్రతాన్ని ఆచరిస్తూ మధుమాంసాలను వర్జించి ఉండాలి. గురువుల దగ్గర త్రయీ వేదాలను పఠించాలి లేదా అర్థం తెలుసుకోవాలి. నిష్ఠతో ఉండాలి. సర్వభూతాల్లోనూ అచ్యుతుణ్ణి దర్శనం చేసికోవాలి. ఇంద్రియ వ్యసనం లేకుండ ఉండాలి.

వానప్రస్థుడు వనాలకు వెళ్ళి నివసించాలి. దున్నకుండా పండిన నీవారధాన్యం అగ్ని పక్వం చేసి తినాలి. లేదా సూర్యునివల్ల పక్వమైన ఫలాలు తిని బ్రతకాలి. చరువు పురోడాశం అనే క్రతువుల్ని చేస్తుండాలి. నిన్న గడించిన వస్తువులేవీ ఉపయోగించక ఏనాటికానాడు వస్తుసంచయాన్ని గ్రహించి పర్ణశాలల్లో పర్వత గుహల్లో ఉంటూ హిమవాయు వర్షాతపాలు భరిస్తూ క్షౌరాది కర్మలు చేయక 1,2,4 లేదా 8, ఏండ్లు మునియై చరించాలి.

దైవ వశంచేత శరీరం శక్తి లేనిదైనపుడు తన నిత్య ధర్మానుష్ఠానం చేయలేనపుడు, శరీర రంధ్రాలు కేవలం ఆకాశమేనని చూడాలి. నిశ్వాసమూ - గాలీ- ఒకటే. గాలే ఉన్నది. వేరే నిశ్వాసంలేదు అని ఎరుగాలి. వహ్ని వాక్కుగా వస్తున్నట్లు, చేతులు ఇంద్రుడైనట్లు ఇలా శరీరంలోని సత్వమూ ఆటి వాటి అధి దేవతలై యున్నట్లు తెలిసి, చెవులనూ వినటాన్ని, దిక్కుల్లో వదలి స్పర్శనూ చర్మాన్ని వాయువుగా వదలి చూపునూ కండ్లనూ సూర్యునిలో వదలి-ఇలా ఇంద్రియాల్ని తన్మాత్రలనూ కేవలం వాటి వాటి అధిదేవతలుగా మాత్రమే గ్రహించాలి. బుద్ధిని బ్రహ్మగా అహంకారాన్ని మమత్వాన్ని రుద్రుడుగా అనుభూతి చెయ్యాలి. క్షేత్రజ్ఞునితో సత్త్వ గుణాన్ని చిత్తాన్ని కూడ ఉంచెయ్యాలి.

తేజోపూర్ణమై ఉన్నాయి. అందుకని ఈయనెవరో తెలియాలను కున్నాడు.

దగ్గరకు వెళ్ళి నమస్కరించాడు. స్వామీ! ఇంత అందమైన శరీరం పొందికూడ కదలకనే పడివున్నావు. పనిచేసి ధనం గడించి భోగింపొంది సంపూర్ణమైన శరీరాన్ని పొందాలి ఇలా ఏ పని చేయని నీకు-నిద్రపోతుండే వాడికి-ఇంత నిరువమానమైన దేహం ఎలా కలిగింది? ఇంత నిద్ర నెందుకు సింపాల్సిన అవసరమొచ్చింది? అన్నాడు.

ఆయన ప్రహ్లాదుణ్ని చూసి "గొప్ప బుద్ధికలవాడైన నిన్ను చూచి ఎంతో సంతోషపడుతున్నాను. నీతో మాట్లాడిన క్షణాన నాకు ఆత్మశుద్ధి కలిగింది నా సంగతి చెప్తాను విను- ఎన్నో దేహాల్ని పొంది- వదిలి- తెలుసుకొన్నాను "మనిషిగా పుట్టటం మేలని! ధర్మం చేసి స్వర్గానికి పోవచ్చని! అధర్మం చేసి మళ్ళీ కుక్కగా పుట్టచ్చనీ తెలుసుకొన్నాను. సర్వ క్రియలూ చేయకలిగీ- చేయక మానడం- నివృత్తి సాధనం, అప్పుడే కేవలం స్వతం, కూడై ప్రకాశిస్తాడు- ఇక భోగాల సంగతి- అవి మనసుతో పుట్టేవేగాని శాశ్వతాలు కావు. అందుకని ఉద్యోగమేది మొదలుపెట్టక నిద్రిస్తున్నాను. దీనివల్ల ఆ మానస్థితి కలిగిన నాకు ఇది సుఖంగా ఉంది. సుఖరూపమైన పురుషార్థం కేవలం తనయందే ఉన్న సంగతి వ్యక్తి ఎరుగడు సాధారణంగా! దుఃఖనాశం చేయాలనీ సుఖార్జనం చేయాలనీ అసత్యమైన ద్వైతాన్ని గ్రహించి, చివరకు దుఃఖాన్ని సంతరిస్తాడు. ఎలా సహించదల్చుకోలేడు ఇలాయింపు ... వదవి అలాంటికే ... భయపడటం ఇలా దుఃఖాన్ని పెంచు

కొంటాడు! వాంఛ వదలితే శోక మోహ భయ క్రోధ రాగ శ్రమాదులు నశిస్తాయి. లోభుల విత్తాలు ఇతర్లకే ఉపయోగిస్తాయి తేనెలాగా.

అందుకనే మంచి వస్త్రాలు కట్టినా కట్టకున్నా కర్పూర చందన లేపనాలున్నా మట్టి ధూళియున్నా నాకు చింతలేదు.

"లేదని యెవ్వరడిగినను.. కాదని చింతింప బుధులు దప్పించి
నచో గాదని యెద్దియు మానను- ఖేదము మోదమును లేక
క్రీడింతు మదిన్" (439)

ఒకప్పుడు దిగంబరుడుగా, పిశాచంగా ఉంటాను. ఇది బాహ్యదర్శనం. మనస్సులో విష్ణువు నుంచుతాను! చిత్తాన్ని అర్థరూప విభ్రమం కలిగిన మనసులో వేస్తాను. అహంకారాన్ని మాయలో, మాయను ఆత్మానుభూతిలో లయమొందిస్తాను, సత్యాన్ని దర్శించి విరక్తితో ఆత్మస్థితుడై ఉన్నానివ్వాడు.

ఇదీ పరమహంస స్థితి. ప్రహ్లాదుడు ఆ అజగరంలా పడి ఉన్న మునికి పూజచేసి ఎంతో సంతోషంతో ఇంటికివెళ్ళిపోయాడు.

76. గృహస్థుకు మోక్షసాధనం

ధర్మరాజు నారదుడ్ని అడుగుతాడు. "స్వామి నాలాటి గృహస్థ-జనుడు- అలాంటి ఉన్నతిని పొందటమనేది ఉంటుందా? ఇకనెలా?" అంటాడు.

నారదుడు దయార్ద్రుడై గృహస్థు ముక్తిపొందటాని ఏ సాధనలు చేయాలో సెలవిచ్చాడు. అవేవంటే-

1) గృహోచిత క్రియలు వాసుదేవార్పణంగా చేస్తుండాలి.

2) నారాయణ దివ్యావతార కథను ఆకర్ణనం చేస్తుండాలి.

3) రోజులో ఒకొక్క సమయం కేటాయించి శాంత పరులతో మెలగాలి. (సత్సంగం)

4) పుత్ర మిత్రాది సంగం 'కల' వంటిదని అనుభూతి చేస్తూ సక్తి లేకుండానే సక్తి ఉన్నట్లవుపడుతూ వ్యవహారం చేయాలి. ఎందుకని? పురుష ప్రయత్నం తప్పదు కనక. అదిలేకపోతే కొందరికి తిండి కూడు దొరకదు. కాని దాని యందు ఆసక్తి/నిజానికి/ఉండరాదు అంటే అలా పురుష ప్రయత్నం చేయటంలో రెండు అంశాలున్నాయి. కేవలం తన ప్రయత్నం వల్లనే ఏదో పొంద జూడటం ఒకటి, కేవలం భగవదనుగ్రహంవల్ల పొందజూడటం రెండూ! ఈ రెంటినీ అనుసంధానం చేస్తూ అనుభవం కలుగుతున్న కొద్ది రెండోదాన్నే ఆశ్రయించడం - ఆసక్తి లేకనే ప్రయత్నం చేయడమవుతుంది. అలా లేనట్లవుపడితే కూడ ఇతర్లు నిన్నా పనిని చేయనివ్వరు. మళ్ళీ తిండి ఉండదు. కనుక సక్తి ఉన్నట్లె అవుపడుతూ కర్తవ్యం చెయ్యాలి. కర్తవ్యంలో ప్రయత్నం భగవదనుగ్రహం కావాలనటం రెండూ ఉండాలి.

5) ధనం ఇస్తూ దానితో తగులం పెట్టుకోకూడదు - అంటే సక్తి లేదా ప్రతిఫలం మాశించటం వంటివి కూడదు. బంధువుల్ని సమ్మదాయత్త చిత్తులుగా చేస్తూనే ఉండాలి.

6) అభిమానం పెంచుకోరాదు వస్తువు దొంగిలించినప్పుడు దండించాల్సిందే, కాని కేవలం ఉదరపూరణకు మాత్రం దొంగిలిస్తే క్షమించగలిగి ఉండాలి- నాది తీసుకుతిన్నా డనే అభిమానం ఉండరాదని బోధ. పాములు, మృగ, మూషిక మర్కట పక్ష్యాదుల్ని కూడ హింసించకూడదు. తాను సంపాదించిందాన్ని కనక, పతిత, చండాలాదుల కైనా సరె భోజ్యపదార్థాలుగా తగినట్లు ఇచ్చివేస్తుండాలి! దేవర్షి పితృభూతమానవులకు కూడ సంతర్పణ చేస్తుం డాలి.

7) తనకై ప్రాణమిచ్చే భార్యతో ఉన్నవాడై అతిథి శుశ్రూష చేయాలి, సర్వ వ్యాపియైన భగవంతుడు అతిథుల్లో ఉంటాడు కనుక- అతడ్ని పూజించి వారికిగాను సమర్ప ణం చేయాలి. అతిథుల్లో సత్ప్రవర్తకులు శమదమాది సాధనలు చేసే బ్రాహ్మణులు ముఖ్యులు. వారి ముఖంగా పరమేశ్వరుడందుకొన్న దానధర్మాలకు ఇనుమడించిన ఫలితాలు కలుగుతయి. సాధన చేతకాని బ్రాహ్మణ కులజుల మాటేమిటి అనిపిస్తుంది- ఇప్పటి పరిస్థితిని బట్టి నిజానికి ఆధ్యాత్మికంగా ఏమాత్రం మెట్టునెక్కని వాడ్ని బ్రాహ్మణుడనటమెలా. బ్రాహ్మణ కులజులకు పుట్టిన వాళ్ళకు ఆ కులమనే స్టేటస్ మాత్రమే వస్తుంది గాని ఆధ్యాత్మికంగా ఉన్నతి పొందితేనే పరమార్థానికి అతడు బ్రాహ్మణుడు.

ఐనా, నారాయణ పూజనం సంతర్పణం, గృహస్థు. చేయాలి. తిర్యగ్జంతుజాలాలకు కూడ పూజనం సంతర్పణం

చేసి అదే నారాయణునికర్పణ అని భావించాలి. భగవంతుడు సర్వత్రా ఉంటాడు, తిర్యగ్జంతువులకంటె పురుషులనూ పురుషుల్లో విద్యా తపోగరిష్ఠులైన బ్రాహ్మణులను వారిలో ఆత్మజ్ఞాన పరిపూర్ణుడయిన యోగినీ అర్చించాలి. ఒక మనిషి ఇంకొకన్ని నారాయణమూర్తిగా భావించి అర్చించటం కొందరికిష్టముండదు. అందుకే త్రేతాయుగంలో వారి ప్రతిమల్ని కల్పించటమయింది: మహాంధులైన - ఇతరుల గొప్ప గ్రహించక పూజించటానికి నిరాకరించే వారికి ఈ ఈ ప్రతిమార్చనమే శరణ్యమని నారదమహర్షి ధర్మరాజుకు చెప్పాడు. దానివల్ల వారికి పురుషార్థాలు కలుగుతవన్నాడు.

8) కర్మనిష్ఠులని, తపోనిష్ఠులనీ, వేదశాస్త్ర నిష్ఠులనీ, జ్ఞాన యోగనిష్ఠులనీ బ్రాహ్మణుల్లో ఉన్నారు. పెద్దఫలాన్ని కోరే గృహస్థు వారిలో జ్ఞాన నిష్ఠునికి పితృజనుల నుద్దేశించి కవ్యాలు, దేవతల నుద్దేశించి హవ్యాలూ పెట్టాలి.

9) యజ్ఞాలు చేసేటప్పుడు ఆత్మజ్ఞానదీపం వెలిగించుకొనటం ముఖ్యం. పశువిశసనం ముఖ్యంకాదు. నిత్యనైమిత్తిక కర్మలను కందమూలాదుల్తో సంతర్పణ పూర్వకంగా చేయాలి.

ఇన్నీచేస్తూ పాటిస్తూ, జిహ్వనూ ఉపస్థనూ జయించాలి వాటి సంతృప్తికి గాను కుక్కలాగ వేచియుండటం కూడదు. సంతోషించలేనివాని విద్యా తపో విభవ యశస్సులు నిరర్థకాలు

ఇంద్రియ లౌల్యంవల్ల అజ్ఞానం వస్తుంది. అనుభవించడంద్వారా కామాన్ని తరించడంగాని, హింసతో క్రోధాన్ని తరించటంగాని, అబద్ధం. కామాన్ని సంకల్ప

వర్జనంచేత జయించాలి. కామ వర్జనం చేత క్రోధాన్ని జయించాలి. అర్థానర్థ దర్శనంవల్ల లోభాన్ని జయించాలి. అద్వైతాను సంధానంచేత - భయాన్ని జయించాలి. ఆత్మానాత్మ వివేకంచేత వైరాగ్యం పొంది శోకమోహాలను జయించాలి. ప్రాణాయామంచేత మన్మథ వ్యథనూ సాత్త్వికాహారంవల్ల నిద్రనూ, సత్త్వగుణం చేత రజస్తమాలనూ జయించాలి.

చివరకు చేయాల్సిన సాధన ఏమంటే, చిత్తాన్ని జయించడానికి ఆకర్షించే వస్తు-పశు-పుత్ర గృహ సముదాయాన్ని వదలి వెళ్ళాలి. భిక్షాన్నం మితంగా తింటూ ఏకాంత ప్రదేశంలో కూర్చుని ప్రణవోచ్చారణ చేస్తూ రేచక పూరక కుంభకాలతో ప్రాణాన్ని నిలుపు చేయాలి. ముక్కు చివరనే చూస్తున్నట్లుగా చలించని చూపుతో ఉండి నారాయణమూర్తిని చూస్తుండాలి. అప్పుడా చిత్తం కాలిపోయిన కట్టెలో అగ్నిలా, కామం లేని పవిత్రతతో వెలుగుతుంది.

ఇవన్నీ సాధనలు! అవిచేసి తరించాలి. గృహస్థుకు కూడ తరించడమనేదేమీ అసంభవం కాదు!

77. భక్తి

శరీరమే రథం. సారథి బుద్ధి. ఇంద్రియాలే గుర్రాలు అవే ఈ శరీరాన్ని లాక్కుపోతూ ఉండేవి. ప్రాణమే ఇరుసు ధర్మం అధర్మం అనేవి ఆ రథానికి రెండు చక్రాలు. చిత్తమే బంధం. అది లాగుతుంటుంది. ఆ బంధం తయారుచేసే తాడెంతదూర మొస్తుందో ఆ లోపలే తిరుగుతుంటుంది రథం. ఆ రథం తిరిగే ప్రదేశం శబ్దాది విషయాలు. జీవుడే రథికుడు.

ఇలా ప్రయాణించే జీవుడు బ్రహ్మను లక్ష్యంగా పెట్టు కోవాలి. ప్రణవమే కార్ముకం. అంటే విల్లు! శుద్ధ జీవుడే బాణం. దీనికి అడ్డం వస్తూ కొన్ని ఉంటయి. వాటిని లక్ష్యం నుంచి దూరంగా ఉండేట్లు చూడాలి. అవే రాగం, భయం, మదం, ద్వేషం, శోకం, లోభం, ప్రమోహం మానవ మత్సరం మొదలైనవి.

ఈ శరీర రథంలో, శ్రీమన్నారాయణమూర్తి కరుణావ లోకనం అనే బలంతో మహాభాగవత చరణ కమల సేవా నిశితమైన విజ్ఞాన ఖడ్గం ధరించి శత్రు నిర్మూలనం చేయాలి. రాగాదులే శత్రువులు. వాటిని విజ్ఞాన ఖడ్గంతో నిర్మూలించాలి. బాణమయిన శుద్ధ జీవుణ్ణి శత్రువుల మీదికి రాగాలమీదకూ పోనీరాదుగాని, విజ్ఞానమనే ఖడ్గాన్ని మాత్రం వాటిపై నుప యోగించాలి. జీవుడు రథికుడు అన్నాము శుద్ధ జీవుడు బ్రహ్మాన్ని చేరే బాణం అన్నాము. జీవుడంటే అహం కారంతో చేరి ఉన్నవాడు. ఆ అహంకారం వదలిన క్షణాన శుద్ధ జీవుడై బ్రహ్మను చేరుతాడనేది తెలియాలి.

ఈ లోపల గుర్రాలు రథికుని అభిమానమనే మత్తును గమనించి తనకిష్టమైన గడ్డి గుంటల్లోకి లాక్కుపోతయి. బుద్ధికూడ పనిచేయక ఇంద్రియాలు లాగినట్లె రథాన్ని పోని స్తుంది. దాంతో రథ సహితంగా రథికుడు వెళ్ళి సంసార కూపంలో పడిపోతాడు.

మరి అలా పడిపోకుండా ఉండాలంటే ఎలా? వేదంలో ఆ సంగతులున్నయి. వైదిక కర్మల్ని చెయ్యమన్నారు.

వైదిక కర్మలు ప్రవృత్తి అనీ, నివృత్తి అనీ రెండు రకాలు. ప్రవృత్తి కర్మల్లో ఇష్టాపూర్తి అనే రెండు రకాల కర్మలు న్నాయి. యాగం, వైశ్వదేవం, ద్రవ్యరూపమైన కామ్య రూపమయిన కర్మలన్నీ, ఇష్టాలంటారు. దేవాలయాల్ని కట్టించటం, తటాకాలు నిర్మించటం అవి పూర్తాలు. ఈ వృత్తి కర్మలవల్ల పుణ్య పాపాలు కలిగే దేహాంతాన కూడ వాటిని అనుభవిస్తూ పితృలోకాల్లో కొంతకాలముండి జీవుడు తిరిగి వచ్చి భూమిమీద జన్మించి తనకిష్టమైన శరీరాన్ని పొందు తుంటాడు.

నివృత్తి కర్మనిష్ఠు డెలా ఉంటాడంటే-ఇంద్రియాన్ని జ్ఞానంతో ప్రకాశమావం చేస్తాడు. ఈ క్షణానికి కలిగే సుఖాల్ని వద్దని పరమాత్మ యందు సుఖం పొందింపజేయటమనే జ్ఞానం కలిగి ఉంటాడు. అదె జ్ఞాన యజ్ఞం. ఇది భావాద్వైతం క్రియాద్వైతమంటే పరమేశ్వరార్పణంగా పనిచేయటం. మనసు, వాక్కు, శరీరం చేసే కర్మలన్నీ బ్రహ్మవే వని బ్రహ్మార్పణం చేయటం. యజ్ఞాలు, త్యాగాలూ చేస్తారు. కాని వాటిని దర్శనం పొందాలని చేయాలి. అదే క్రియాద్వైతం అంటే 'న్వం' తానికి గాను వికారాన్ని పొందే మనసును "దర్శనం పొందా"లనే సంకల్ప మూలమైన మనసులో లయింపచేయాలి. లయింప చేయటమంటే కేవలం దర్శనాభి లాషను పెంపొందించి స్వార్థపరతను మానడమె! ఈ విధంగా స్వధర్మం చేస్తూ భక్తి చేయాలి గృహస్థు.

ధర్మరాజుకు నారద మహర్షి ఈ బోధ చేస్తూ - ఎలా భక్తి చేయాలంటే -

యథాహియూయం నృప దేవ దుస్త్యజా
నాపద్గణాదుత్తర తాత్మనః ప్రభోః
యత్పాదపంకేరుహ సేవయా భవా
నహోరిషిన్నిర్జిత దిగ్గజః క్రతూన్ శ్లో. 69

మీలా-ఆపత్తుల్లోంచి తప్పించుకోటానికి శ్రీకృష్ణపర మాత్మపైగల భక్తే కారణమై ఉండేట్లు భక్తిచేయాలి.

ఆ భక్తిని పూర్వరంగంగా మనసులో ఉంచుకొని, విద్యా విలక్షణమైన వాక్కు పొందాలి. వర్ణ సముదాయంలో వాక్కును నిలపాలి. వర్ణ సముదాయాన్ని అకారాది సర్వత్ర యమైన అ-ఉ-మ కూడికైన 'ఓం' కారమునూ ఓంకారాన్ని 'మ్'లోనూ ఆ బిందువును కేవల నాదంలోనూ, నాదాన్ని ప్రాణంలోనూ నిలపాలి. ప్రాణాన్ని బ్రహ్మయందు నిలపాలి. ఇది దేవమార్గం. దీనివల్ల మోక్షప్రాప్తి కలుగుతుంది.

పితృయానం, దేవయానం ఎరిగినవాడు దేహి అయినప్పటికీ మోహాన్ని పొందడు. బ్రహ్మలోకం చేరటం అంటే భోగాలమీద ఆసక్తి పోయిందని అర్థం. అతడు స్థూలోపాధియైన విశ్వుడు-అనబడుతుంటాడు. స్థూలాన్ని సూక్ష్మంలో లయించే తేజసుడవుతాడు. సూక్ష్మన్ని కారణంలో లయించి ప్రాజ్ఞుడవుతాడు. తరువాత కారణాన్ని సాక్షి స్వరూపంలో లయంచేసి తురీయుడవుతాడు. ఆ సూక్ష్మ లయంలోనే శుద్ధాత్ముడై ముక్తుడవుతాడు. ఇదీ ముక్తికి మార్గం గృహస్థుకయినా ఇంకొకరికైనా!!

ఎవరికి వారికి లోపల ఒక వస్తువున్నది. అదే పరమాత్మ అదే దేహానికి కారణం. దేహానికి అంతం కలుగటానికి అదే కారణం. బయట భోగ్యమై అంతరంగంలో భోక్త అయిందీ అదే. పరం, జ్ఞానం, జ్ఞేయం వాచ్యం అవాచ్యం, ప్రకాశం అప్రకాశం కూడ అదే. ఇంకేమీ లేదు. వస్తువూ ప్రతిబింబమూ అన్నప్పుడు వస్తువే నిజం. ప్రతిబింబం వికల్పితమే. ఇంద్రియ సంబంధమైనదంతా అర్థం చెప్పబడేసమయానికి వికల్పమై నిలుస్తుంది. అందుకనే ఈ ఇంద్రియాదులు పరమార్థం కావు అనటం! దేహాదికాలే మిథ్య అయినవుడు అవీ మిథ్యే కదా! ఈ వికల్పం తోచిందెవరికి? ఉన్నాడు అని చెప్తున్న - నిజమూ అని అంటున్న - ఆ పరమాత్మకు! నేను దేహం అనటం భ్రమ! ఆ భ్రమ పోతే అవిద్య నివృత్తి అయినట్లు అందుకే మిథ్య అనటం.

ఐతే ఈ శాస్త్రవిధీ-ఈ నిషేధాలు ఏమిటి? అవీ మిథ్యేనా? అవి ఎలాటివంటే కలగంటూ ఉంది తాను నిద్రపోతున్నట్లు అనుభూతి చేస్తూ ఆ కలలోనే నిద్ర మేల్కొన్నట్లు అనుభవి స్తాడు? ఇది నిజమా? మిథ్యా? జాగ్రత దృష్టాంత పనికిరాంది గనుక అది జాగ్రతను బద్ధమే. కాని అనుభూతి కలిగింది కదా అది అబద్ధమా? కాదే! ఆ అనుభూతిని జాగ్రతలో కూడ నెమరువేస్తాము కదా! కనుక ఆ కలలు కేవలం ప్రభావరహిత మైనవి అనటానికి వీలులేదు. శాస్త్రాలు కూడ ప్రభావం కలిగించేవే. ఆ విధి నిషేధాలు పాటించటం వల్ల కలిగే అనుభూతులు సత్యమైనవే కదా! [illegible] ఈ విధినిషేధాలన్నింటినీ వదలి పెట్టి [illegible] భక్తి మార్గంలో చెప్పాము.

ఆ మెట్టు నెక్కిన క్షణాన ఈ శాస్త్రాలూ నిషేధాలూ అన్నీ అధిగమించటమవుతుంది.

ఐతే అద్వైతం అనేది అనుసరించడమెలా సంభవం అనిపిస్తుంది. అది మూడు రకాలు (1) భావాద్వైతం (2) క్రియాద్వైతం (3) ద్వైతం. ధరించింది బట్ట. అందులో తంతువులూ - దారాలున్నాయి. ఆ దారాలు పత్తే-ఇంకేమీ కాదు. పత్తి కారణం తంతువులు కార్యం. తిరిగి తంతువులు కారణం బట్ట - గుడ్డ కార్యం. నిజానికి ఈ గుడ్డ పత్తే. వేరు కాదు. ఒకే ఒకటి అని స్పష్టంగా తెలుస్తుంది. ఇది భావాద్వైతం. సర్వ విధాలా పరమాత్మే ననటం భావాద్వైతం,

ఇక క్రియాద్వైతమంటే - మనసు వాక్కు శరీరాలలో ఎన్నో కర్మలు చేస్తాం. ఏ కర్మ కాఫలం కలుగుతుంది కాని సర్వఫలాలూ ఆ పరమాత్మవే అని తెలియటం క్రియాద్వైతం.

ద్వైతమైన అద్వైతమేమంటే - ఈ పుత్రులు మిత్రులు దేహం అన్నీ పంచభూతాత్మకమే గనుక వీటిని అనుభవించేది ఆ భూతాల్లో ఉన్న ఒకే ఒకడైన పరమాత్మేననటం. అందుకని అర్థకామాలయందు ఐక్యదృష్టి కలిగియుండటం ద్రవ్యాద్వైత సాధనం. ఈ మూడు రకాల సాధనంవల్లనే వస్తుభేద బుద్ధీ కర్మ భేదబుద్ధీ స్వ-పర బుద్ధి ఇవి వ్యాప్తాలుగా తెలిసి మౌనియై వాటిని మానేయాలి.

వేద ప్రకారంగా ఇలా చరించినవాడు గృహంలోనే నారాయణు చరణాల్ని కొలువు చేయటం వల్ల ముక్తి పదానికి వెళ్తాడు.

నారదుడు ధర్మరాజుతో చెప్తున్నాడు:

శా॥ భూపాలోత్తమ మీరు భక్తి గరిమ న్మూర్తిన్
సరోజేక్షణు
శ్రీ పాదాంబుజ యుగ్మమున్ నియతులై సేవించి
కాదే మహో
గ్రావత్సంఘములోన జిక్కక సమస్తారాంత నిర్జేత
విహారంగ ముఖంబు సేసితివి దేవేంద్ర
ప్రభావంబునన్ (471)

ఇంకా ఇలా చెప్పాడు "నేను పూర్వ జన్మలో ఒక సారి గంధర్వుణ్ణి. నా పేరు ఉపబర్హణుడు. ఒకసారి విశ్వ సృష్టలైన బ్రహ్మలు దేవసత్రమనే యాగం చేస్తున్నారు. అక్కడ నారాయణ కథాగానం చేయడానికి నన్ను పిల్చారు. అక్కడ విష్ణుకథల్ని గానం చేసి అప్సరసలు కూడ వచ్చి పాడుతుంటే మోహితుణ్ణై ఆ గానం వదలి అప్సరసతో వెళ్ళాను. దానికి బ్రాహ్మణులు కోపించి నన్ను శూద్రజాతి సతికి పుట్టాల్సిందని శపించారు. అప్పుడొచ్చి బ్రాహ్మణుని వద్ద పనిచేసే ఒక దానికి పుత్రుడై పుట్టాను. బ్రహ్మవాదులు యిన వారికి శుశ్రూషచేసి ఈ జన్మలో బ్రహ్మమానస పుత్రుడైనాను.

విష్ణుకథాగానం చేస్తూ బ్రహ్మసేవనూ మానడంచేత శాపం పొంది దిగిపోయాను. మళ్ళీ బ్రహ్మవాదులకు శుశ్రూష చేసి తిరిగి విష్ణుపదం పొందిం తరువాతనే ఈ ఉచ్చస్థితి కెళ్ళాను. మార్గం అనుసరించటంలో తెలివి కావాలి!

కాలంబున మోక్షగతికి గృహస్థుడే
ధర్మ మాచరించి తగిలిపోవు
నట్టి ధర్మమెంతయు విశదంబుగా
బలుకబడియె నీకు భవ్యచరిత 437

ధర్మరాజు మనోవాక్కాయకర్మల నారదునకు నతి సమర్పించాడు.

సప్తమ స్కంధంలో మనిషి బ్రహ్మజ్ఞానానుసంధానం ఎలా నిలుపుకోవాలి అనే సంగతి వివరించినారు. సద్వాసన కలిగినపుడే దాన్ని నిలుపుకోగలుగుతాం. హిరణ్యకశిపునకు అసద్వాసన కలిగింది. తాను తనకు కలిగిన భాగ్యాన్ని తనూ భోగాలకుగాను వినియోగించుకొన్నాడు. ప్రహ్లాదునికి సత్ వాసన ఉన్నది. అందువేత బ్రహ్మజ్ఞానాన్ని నిరంతరం నిలుపుకో కలిగాడు.

ప్రథమ స్కంధంలో బ్రహ్మజ్ఞానానికి అధికారి ఎవరనేది చెప్పి ద్వితీయ స్కంధంలో జ్ఞానం చెప్పారు. తృతీయ స్కంధంలో జ్ఞానాన్ని జీవితంలో ఆచరణలోకి ఎలా తేవాలో తెల్పారు. అలా ఆచరిస్తే పురుషార్థాలు సంప్రాప్తిస్తవి గనుక చతుర్థ స్కంధంలో వాటి విషయం వివరీకరించారు. పంచమ స్కంధంలో పరమ పురుషార్థమైన మోక్షానికి పరమహంస తత్త్వ మెలాటిదో చెప్పారు.

షష్ఠ స్కంధంలో భగవంతుని అనుగ్రహమెలా కలుగుతుంది [illegible] ? [illegible] చెప్పారు [illegible] పాపం చేసిన [illegible] ప్రతికినందికి

జరిగి బట్టికట్టడం చెప్పారు [illegible]
నారాయణ కవచం పఠించి [illegible]
ఇవి జనహోశనపు ప్రాశస్త్యం [illegible]
స్కంధంలో వాసవణ్ని బట్టి [illegible]
పోవటం కలుగుతుందని బోధించి భక్తి [illegible]
ప్రహ్లాదాఖ్యానం ద్వారా చెప్పారు. [illegible]
పోగొట్టుకోవడమనే దానికి కూడా [illegible]
స్కంధంలో చెప్పబోతారు.

ఇది సప్తమ స్కంధము

భాగవత కథలు

అష్టమ స్కంధము

78. మనువుల వృత్తాంతం

సృష్టి-జ్ఞానం, పురుషార్థాల సంగతిని చెప్పి పరమ హంస తత్త్వ మెరుగడం ఎలాగో పంచమస్కంధం వరకూ చెప్పారు, షష్ఠస్కంధంలో ఆ పరమాత్ముని అనుగ్రహం అవసరమనీ - అది కలిగితె ఈ సంసార బంధాన్ని వ్యక్తి తరించగలడనీ, అందుకని ఆ పరమాత్ముని నామస్మరణమే ఎంతో ఉపయోగమనీ (అజామీళుని కథలో) చెప్పారు. వృత్రాసురుని సంహారానికి ఇంద్రునికి నారాయణ కవచం ఉపదేశించారనటమూ అందుకే. పూర్వ సద్వాసన లేకపోతే కేవలం నామ స్మరణ కూడ చేయబుద్ధికాదు. అసత్ వాసన సద్ వాసన కలవారి జీవన పరిణామాలెలా ఉంటాయో సప్తమ స్కంధంలో చెప్పుతూ హిరణ్య కశిపుడూ ప్రహ్లాదుల కథను చెప్పారు. అసలీ వాసనల వరికట్టి కేవలం "కార్యమిత్యేవ యత్కర్మ" అనే విధంగా వర్ణాశ్రమ ధర్మాన్ని పాటించాలనీ దాన్ని పాటించి అవధూత స్థితినంది మోక్షం గడించాలనీ చెప్పారు.

ఇప్పటిక ఉన్నవాసనలు పోయేదెలాగనే విమర్శను అష్టమస్కంధంలో చెప్తున్నారు. వాసనలన్నీ పోయినప్పుడే శ్రీకృష్ణునితో ఐక్యమందగలిగేది. వాసనల్ని పోగొట్టుకున్న వాళ్ళే రాసలీలకు అధికారులు. దశమస్కంధంలో చెప్పబోయే రాసలీలకు షష్ఠ స్కంధంలోని కథలనుంచీ మెట్లు మొదలు.

మొదటినుంచీ ఐదు స్కంధాలవరకూ ఎన్నో జ్ఞాన విషయాలు చెప్పారు. భక్తి సంగతీ చెప్తూనే ఉన్నారు. ఈ

జ్ఞానయుతమైన భక్తి కావాలనేది షష్ఠస్కంధం వచ్చేటప్పటికి గాని స్థిరంకాదు. అసద్ వాసన వదలి సద్వాసన కలిగించు కోడానికి నామస్మరణం భగవంతుని గూర్చి చేయడంతో ఆరంభించాలి. సద్ వాసనను కేవలం బుద్ధిలోనేగాక జీవితంలో స్థిరం చేసికోవడమెలాగో సప్తమస్కంధంలో చెప్పి అసద్వాసనను ఎలా పోగొట్టుకోవాలనేదానికి అష్టమ స్కంధంలోని కథలు చెప్తున్నారు. భగవదనుభూతి ఉంటేనే వాసనలు పోతయి. గజేంద్రునిలా కష్టాలు అనుభవిస్తున్నప్పుడైనా భగవంతుని అనుభూతి చేస్తుంటేనే వాసనల్ని త్రోసివేయ కలుగుతాము. ప్రాణాయామం చేస్తే భగవంతునిపై మనసు నిలిపితె అప్పుడు వాసనలు పోతవనేది చెప్తారు.

పరీక్షితు ఏడు రోజుల్లోపల పూర్తి అయే ముక్తి మార్గమేదని అడిగినవుడు శ్రీ శుకుడు భగవచ్చరణాలను స్మరించటమేవనీ భగవత్కథా శ్రవణం చేయడమనీ చెప్పాడు. అప్పుడు పరీక్షితు భగవంతుడే యే మన్వంతరాల్లో ఎలా ఎలా ఆవిర్భవించి - అవతారుడై దుష్ట శిక్షణా శిష్ట రక్షణా చేశాడో చెప్పవలసిందన్నాడు.

ఆవిర్భవించాడు-అంటె పుట్టాడనే అర్థం. 'కాని మన శరీరం ఎలా పుట్టిందో అలామాత్రం భగవంతుడు పుట్టలేదు. మనమంతా సూక్ష్మ శరీరానికి చెందిన పూర్వకర్మల ఫలితంగా పుట్టాము, భగవంతుడు చేసే కర్మలకు తిరిగి పుట్టే ఫలితం ఉండదు. అవి లీలలు. ఫలాపేక్షలేని కర్మల్నే ఆయన చేస్తాడు. అంటే అనాసక్తి పూర్వకంగా - స్వార్థం లేకుండా

శిష్టులను రక్షించే సంకల్పంతో దుష్టుల్ని శిక్షించడానికి మాత్రమే అవతరిస్తాడు ఆయన. ఐతే కేవలం దుష్టులెవ్వరూ ఉండలేరా? వారిని శిక్షించడానికి రాడేం అని వెంటనే సందేహం రావడం కద్దు.

అలా అవతరించడు. అదుష్టులవల్ల శిష్టులు తాము తమను రక్షించుకోలేని స్థితిలో ఉండినప్పుడు ఆ భగవానుని ఆశ్రయించి ప్రార్థించి సమర్పణ బుద్ధితో కోరినప్పుడే అవతరించటం! ఈ ప్రక్రియ ఇంతవరకూ చెప్పిన కథల్లో కన్పడుతూ ఉంది. మరి కర్మఫలం అనేది లేకపోతే ఏకారణం వల్ల ఆయన పుట్టుతున్నాడూ అంటే, అతడు స్వతంత్రుడు కనుక పుట్టాలనుకొంటే పుట్టగలడు అనేది జవాబు. మనకా అవకాశం లేదు. చావాలంటేనూ చావలేము-మరో విధంగా పుట్టాలన్నంత మాత్రంచేత పుట్టనూలేము. జీర్ణించిన వసనం విసర్జించి మాత్రమే క్రొత్త శరీరాన్ని పొందటం మనకు తప్పనిసరి! అవశులమై అది అనుభవించాల్సిందే.

అవశులమై పుట్టి కర్మప్రకారం నడుచుకొంటామన్నప్పుడు ఇంకా పుణ్యం చేయలేదు పాపం చేశావు అని మననటం ఎందుకు? ఇక జన్మంతా ఇంతే కనక పాపమో పుణ్యమో ఇలానే చేస్తుంటామని ఒక విధమైన వైరాగిక సంతృప్తి పడితే మాత్రమేమి అని తిరిగి సందేహం! అలా కాదు. కర్మప్రకారం ఫలంపొందటమేగాని. ప్రపంచంలో నడుచుకొనే తీరుకు మాత్రం మనమే బాధ్యులం. పాపం చేయకుండా పుణ్యమేచేయాలి. మన వశమైయుండేది నడత. నడత

ఎప్పుడూ బుద్ధినిబట్టి ఉంటుంది. పుణ్యం చేయడం అందుకే-తప్పనిసరి అయి ఉంటోంది. పాపఫలం పొందటం కష్టం. పుణ్యఫలం అనుభవించటం కోరదగిందే కదా! ఫలానివాడు ఫలానివాట్టి చేసాడు—అతడికి ఐశ్వర్యమెత్తుకొచ్చిందిగాని అతడికి బాధేం కలిగింది? అంటాము. ఈ క్షణాన అతడికేమీ కాలేదని మనమేధకు అనిపించవచ్చు. కాని వాని పాపఫలం మాత్రం వాడనుభవించక తప్పదనేది నిశ్చయమైన మాట! ఎప్పుడూ?" అంటే అదిచెప్పే తెలివి ఎవరికీలేదు. కేవలం భగవంతుడొక్కడే తెలిసినవాడూ మార్చగలిగినవాడూను అందుకే అతడ్ని ప్రార్థించుమనడం. అతడేకర్మ ఫలప్రదాత.

ఆ భగవంతుడి అనుగ్రహం కలిగితే సంసారి అయిన గజేంద్రుడికి కూడ మోక్షం కలిగినట్లు ఎవరికైనా మోక్షం కలుగచ్చు. భాగవతం ఈ పర్యవసానాన్ని ప్రస్ఫుటీకరిస్తుంది. అంతకూ పరీక్షిత్తు - "ఏ ఏ మన్వంతరాల్లో భగవానుడు ఎలా ఎలా అవతరించి కథలను కలిగించి భాగవతుల శ్రవణంచేసి తరించడానికి వీలుగా ప్రవర్తించాడో చెప్పాల్సిం"దని శ్రీ శుకుడ్ని ప్రార్థించాడు. శుకమహర్షి చెప్తున్నాడు.

"ఈ కల్పంలో ఇంతవరకు ఆర్గురు మనువులయినారు. స్వాయంభువుడు, స్వారోచిషుడు, ఉత్తముడు, తామసుడు, రైవతుడు, చాక్షుసుడు' అని వాళ్ళపేర్లు. స్వాయంభువునికి ఆకూతి అనీ దేవహూతి అనే కుమార్తెలున్నారు. వారికి వరుసగా కపిలుడు యజ్ఞుడు అనే పేర్లతో భగవానుడు ఉద

యించాడు. భగవంతుడనే స్వతంత్రుడు అలా పుట్టి చేయ దలుచుకొన్న పనులు చేయడమే ఆయన అవతరించడం. శిష్ట రక్షణకోసం దుష్ట శిక్షణ చేపట్టి వచ్చి అవతరించడం ఆయన ఉద్యమం! కపిలుని కథ పూర్వమే విన్నావు. యజ్ఞుడు కూడ ఆ మనువు కాలంలోనే ఉదయించాడు.

స్వాయంభువుడు రాజ్యభారాన్ని వదలి వనాలకు వెళ్ళి భగవంతుని గూర్చి ధ్యానం చేస్తున్న సమయమది. యజ్ఞుడు అప్పటికే స్వాయంభువుడి కూతువకు జన్మించి ఉన్నాడు. అలా భగవధ్యానం చేస్తున్న స్వాయంభువుని, రాక్షసులు కొందరు భక్షించాలని చూచారు. అప్పుడా మను వును రక్షించడానికి యజ్ఞుడు వెళ్ళి చక్రధారలతో ఆ రాక్ష సుల్ని మట్టుబెట్టాడు, ఇదే శిష్టరక్షణా దుష్ట శిక్షణా ప్రదర్శనం. ఆ అవతారంలో స్వామి ఇంకేపనినిగాని చేసినట్లు చెప్పలేదు.

స్వారోచిష మనువు కాలంలో వేదశిరుడనే బ్రాహ్మ ణుడికి విభుడనేపేరుతో జన్మించి భగవానుడు కౌమారక బ్రహ్మచారిగా ఉండి, నిష్ఠను శిష్యులకు తెలిపి ఎరవయి ఎని మిదివేల మంది మునులకు మార్గదర్శకుడై విద్యా వ్యాపకం చేశాడు.

ఉత్తముడనే మనువు కాలంలో ధర్మునికి సూనృతకూ భగవానుడు కుమారుడుగా పుట్టి సత్యసేనుడనే పేరుతో దుష్ట శీలురనూ దనుజులనూ శిక్షించాడు.

నాల్గోమనువయిన తామసుని కాలంలో గజేంద్రుడిన్ని రక్షించడానికి మాత్రమే హరి గా ఉదయించాడు. విష్ణు

రూప సమాన మయిన శరీరం ధరించి ప్రత్యక్షమై "హరి" అనే పేరు పొందాడు.

ఐదవవాడైన రైవతుని కాలంలో శుభ్రుడనేవానికి వికుంఠ అనే యామెకూ భగవంతుడుదయించాడు. అతడే వైకుంఠుడైనాడు. ఈయనే వైకుంఠమనే లోకాన్ని కల్పించాడు. సర్వలోకాలూ ఈ లోకానికి నమస్కరించినవి. లక్ష్మీదేవి ఈయన్ని చేపట్టింది. ఆయనతోటి అనుభవం, ఆయన గుణాలు తెలియడం అసంభవం, ఈ భూ రేణువులైనా లెక్కించవచ్చుగాని ఆ గుణ గణాలెరుగటం చేతకాని పని!!

ఆరవ మనువైన చాక్షుసుని కాలంలో వైరాజు అనే వానికి సంభూతి అనే ఆమెకూ భగవానుడు అజితుడనే పేరుతో పుట్టాడు. అతడి ఆధ్వర్యంలోనే దివిజులు కోరిన కారణాన పాల సముద్రం మధించడం జరిగింది. కూర్మావతారం. మోహినీ అవతారం ధరించింది అయనే. ఆ తరువాతనే- ఇప్పుడు జరుగుతున్న వైవస్వత మనువు పాలనం వచ్చింది! అతడ్ని శ్రాద్ధదేవుడని కూడ అంటారు. గౌతమ, అత్రి, కశ్యప, భరద్వాజ, విశ్వామిత్ర, వశిష్ఠ, జమదగ్నులనేవారు ఋషులు. ఆదిత్యులు. మరుత్తులు విశ్వావసు రుద్రాదులు దేవతలు.

చాక్షుని కాలంలో పరమాత్మ హరియై వచ్చి గజేంద్రుడ్ని రక్షించాడు. వైవస్వతుని కాలంలో వామన మూర్తిగా అవతరించి బలిని అతలానికి పంపి అక్కడ స్వర్గ తుల్యమైన వైభోగాలనిచ్చాడు.

ఎనిమిదవ మనువు 'సావర్ణి' అవుతాడు. సూర్యుడికి పుట్టినవాడితడు. [illegible] సూర్యుడి [illegible] తపతి అనే [illegible] ఉంటారు. సంవరణుడు తపతిని వరించిన విషయం పూర్వం చెప్పుకున్నాం. ఆ సావర్ణి ప్రస్తుతం తపస్సు చేస్తున్నాడు. అతడే ఎనిమిదవ మనువు. బలి అప్పటికి ఇంద్రుడవుతాడు! ఇప్పటికి అర్హత ఉన్నా దేవుని అనుగ్రహం కలిగేదాకా అది రాదు. ఒకానొకప్పుడు చేటుపడిన వేళ [illegible] స్థితికెక్కుతాడు. ఎన్నటి సప్తఋషులు అప్పుడే. [illegible] అశ్వత్థామ, కృపుడు, [illegible] వేదవ్యాసుడూ, ఋష్యశృంగుడూ, పరశురాముడు, గాలవుడు దీప్తిమంతుడు [illegible] సప్తఋషులవుతారు. ఈ మనువు కాలంలోనే [illegible] స్వర్గంలో ఇంద్రుడుగా భగవంతుడు స్థాపించినాడు!

తొమ్మిదో మనువు దక్ష సావర్ణి. ఇతను వరుణుడి కుమారుడు. ఇతడి కాలంలో భగవంతుడు ఋషభుడనే పేరుతో అవతరించి త్రిలోకాలనూ రక్షించుతాడు. పదవవాడు బ్రహ్మ సావర్ణి. ఈ మనుకాలంలో భగవానుడు విష్వక్సేన నామంతో జనించి జగత్తును రక్షిస్తాడు! పదునొకండవవాడు ధర్మ సావర్ణి. అప్పుడు పరమాత్మ ధర్మసేతువనే పేరుతో సూనృత కుదయించి త్రిలోకాలనూ రక్షిస్తాడు. పన్నెండవ వాడు భద్ర సావర్ణి. భగవానుడు స్వధాముడనే పేరుతో అవతరించి భూమిని రక్షిస్తాడు. పదమూడవ వాడు దేవ సావర్ణి. అతడి కాలంలో భగవానుడు యోగేశ్వరుడనే నామంతో అవతరిస్తాడు. పదునాల్గవవాడు ఇంద్ర సావర్ణి. దేవుడు బృహద్భానుడన్న

పేరుతో జనించి అతని కాలంలో ధర్మరక్షణ చేస్తాడు. ఈ పద్నాలుగు మనువుల కాలమంతా– బ్రహ్మకు ఒక్క పగలు!

పరీక్షిత్తు అడిగాడు వీరంతా ఇలా ఇలా పదవులనధిష్ఠించ డానికున్న ధర్మమేమిటి? అని, శ్రీ శుకుడిలా చెప్పాడు.

"మనువులు, మునులు, మనుసుతులు, ఇంద్రులు, అమరులు వీరి యాజ్ఞను పాటించేవారు మాత్రమే. యాజ్ఞికు లందరు వారి పౌరుషాకృతులు. ఆ మనువులు వీరందరి శక్తి తోనే అవతారాది సహాయంతోనే జగాలను నడుపుతారు! ఆ నడుపడం వేదాల ననుసరించినే తమ తమ తపోబలాలపై ఆధారపడినే చేస్తాడు. నాల్గు యుగాలయిపోంగానే తిరిగి వారి వారి జ్ఞానాలను పుష్కలంగా పొంది వేదాల నెరిగి ధర్మం నాల్గు పాదాలను వర్తింప జేస్తాడు. ఈ చేయడం ఆ పరమాత్మ యజ్ఞుడై చేస్తూ ఉంటాడు ఇంద్రపదవి మొదలయిన వాటియందు ఆ వారే, ప్రాప్తంయిన వారిని ప్రతిష్ఠించుతూ ఉంటాడు. విహిత కర్మల ద్వారా, వారు లోకాన్ని పరిపా లిస్తూ ఉంటారు. విహిత కర్మలంటే భగవానుడు విహితం చేసిన కర్మలు. వాటిని వేదాల ననుసరించి ఆయన విహితం చేస్తాడు. ఆయన–

సీ॥ యోగీశ రూపుడై యోగంబు జూపుచు
మౌని రూపమున గర్మంబు దాఁ

సర్గంబు జేయు ప్రజాపతి రూపుడై
యింద్రుడై దైత్యుల నే పద

జ్ఞానంబు నెఱిగించు జతుర సిద్ధాకృతి-
గాల రూపమున బాకంబు సేయు

నానా విధాకార నామగుణంబుల
గర్మలోచనులకు గలడు, లేడు—

చనిన రూపములను జనురూపముల నింక
జనగసున్న రూపచయము నతడు
వివిధుడై యనేక వృత్తులు వెలిగించు
విష్ణుడవ్యయుండు విమలచరిత— (438)

—ఇదేమను పారిపాలనకు సూత్రం!

అప్పుడు పరీక్షిత్తు శుకుని అడుగుతాడు. కేవలం గజేంద్రుని రక్షించడానికి హరి అవతరించటం గొప్ప విషయం- ఆ కథను వివరించి చెప్పవలసింది- అని, శ్రీ శుకుడు చెప్తున్నాడు.

79. గజేంద్రుడు

గజేంద్రుని కథ అనకుండా పోతనామాత్యుడు గజేంద్ర మోక్షం కథ యనడం విశేష విషయం. మోక్ష మనే పదం పుట్టటం గిట్టటం అనే సంసరణం నుంచి విముక్తి పొందటానికి చెప్పే మాట. జీవుడు సంసారమనే ఆ చిక్కుల్లోనుంచి విముక్తి వందటం మోక్షం. కేవలం మకరం అనే భూతం నుంచీ తప్పించుకోవటం కాదని బోధ.

త్రికూటమనే పర్వతముంది. చాల పెద్దది. దానికి మూడు శిఖరాలున్నాయి. దానిలో రత్నాలూ విభవాలూ

ఆ సరస్సులూ అన్నీ తనకోసమే ఉన్నట్లే అహం—ఇతరు లెవ రికీ అవి ఉండాల్సిన పనిలేదనే ధోరణి—ఎవరయినా అడ్డు తగులు వస్తే వారిపై క్రోధం మాత్సరం కలిగి ఇలా నిరాటం కంగా విహరిస్తున్నాడు. జీవుడూ అలాగే తానే ఈ శరీరమనే భాండాన్ని పెంచుకొని చుట్టూ ఉన్న వస్తుపదార్థ సంచయం సర్వానికి తానే ప్రధానినని విర్రవీగి భగవంతుణ్ణి స్మరించా ల్సిన అవకాశం లేకుండా ఉంటాడు.

కాని ఒక ఎండ వేళ దప్పికై నీటికోసం వెళుతూ కీకా రణ్యం కావటంచేత దోవదప్పి ఆ ఏనుగు దాని కరిణీ సమూ హంతో సహా ఎంతోదూరం వెళ్ళింది. చివరకు ఒకానొక క్రొత్త సరోవరం చూసి వళ్లువిగాలి కమ్మనివాసన లొస్తుంటే తియ్యని నీరు త్రాగి అంతటితో దిగింది. పిదప తన తొండంతో పీల్చి పైకెత్తిపోసి విరజిమ్మి ఇతర ఏనుగులన్నీ ఆనందపరవి తనరొమ్ములు విరుచుకొన్నది. తన శక్తికి తానే ఉబ్బి పోయింది. వెంటనే ఆ కాసారంలో ఉంటున్న ఒక మొసలి వచ్చి ఆ గజేంద్రుడి కాలు పట్టేసింది. అలా పట్టుకొన్న క్షణాన గజేంద్రుడికి అహంకారమే పెరిగింది. ఈ సరస్సులో నేను విహరిస్తే నన్ను పట్టుకున్న ఈ మకరాన్ని ఇప్పుడే తుక్కు తుక్కుగా త్రొక్కేస్తానంటూ తందనాలాడాడు, మకరం కూడా మహా పట్టుదలతో పోరాడుతున్నది.

సంసారంలో కలిగే సుఖంలోనే దుఃఖంకూడ కలుగు తుంటే దాన్ని లెక్కచేయక సుఖాన్నే అనుసంధానం చేస్తూ చేసిన కర్మనే చేస్తూ ఉంటాడు జీవుడు! అలా చేయడంలోనే ఆయుర్దాయం గడిచిపోతుంటుంది. కాలం దాపురిస్తుంటుంది

ఐనా ఆ పనుల్లోనే నిమగ్నమైపోయి జీవుడు తన శరీర శక్తి తగ్గడం గమనిస్తూనే ఉంటాడు. సుఖాసక్తితో శరీరాన్ని కాంగహ్వరంలో ఇరికించి ప్రమాదం గమనించడం మాని సుఖాన్ని గ్రహిస్తూ ఉంటాడు.

మకరంవల్ల కలిగే క్షతి ఎక్కువవుతుంటె తన శరీర బలంతో గజేంద్రుడు సహిస్తూనే పోరాడుతున్నాడు. తన శరీర బలం చాలకపోతోంది. ఇలా గంటలకు గంటలు రోజులకు రోజులు నెలలకు నెలలు సంవత్సరాలూ కూడ గడచిపోయినయి అందుకే మకరం ఈ కథలో 'కాలా'నికి ప్రతీక అంటారు. భార్యా- సంసారంలోపడి ఏండ్లకు ఏండ్లు గడచిపోతుంటే ఇది తప్పేదేముంది అనుకొంటూ శరీరశక్తిని ఉడిగిపోయే వరకూ మనిషి ఖర్చు పెట్టటమే ఈ ఘట్టంలోని స్థితికి సమానమువచ్చు.

ఇంక చుట్టూ నిలిచి ఉన్న ఇతర ఏనుగులు పిల్ల ఏనుగులూ ఏవీ కూడ గజేంద్రునికి ఏవిధంగానూ సహాయపడలేక ఏమీ ప్రత్యుపాయం చెప్పలేక అక్కడ నిలిచి ఉండలేక మరలి వెళ్ళిపోలేక ఉన్నాయి. ఇలా కొన్నాళ్ళకు గజేంద్రుడు బహుళ పక్షంలోని చంద్రుడిలా క్షీణించిపోయినాడు.

ఎప్పటికో శోధించి- "దీన్ని ఇక నేను నా లావుతో గెలువడం అనేది ఉండదు." అనుకొన్నాడు, దీన్ని ఏవిధంగా గెలువగలుగటం అని యోచిస్తూ-

ఏ రూపంబున దీనిగెల్తు నిటమీదే త్రోవ జింతింతు నె
వ్వారిం జీరుదు నెవ్వ రడ్డ మిక నెవ్వారి
ప్రచారోత్తమున్
వారింపందగు వారలెవ్వరఖిల వ్యాపార పారాయణుల్
లేరే-మ్రొక్కెద దిక్కుమాలిన మొరాలింపం
బ్రపుణ్యాత్మకుల్ (77)

మనిషికి ఇక అది నేను చేయగలని పని అని తోచి నప్పుడే-ఇతర్లెవరు రక్షించేవాడు అని ఆలోచించటం అల వాటు. అప్పుడే భగవానుడనేవాడెవడైనా ఉంటే ఆతడు నన్ను రక్షించాలనేది! కాని ఎవరా దేవుడు? మనిషి ఎవరిని దేవుడని ప్రార్థించగలడు? గుళ్ళో దేవుడురాయి అనిపిస్తుంది. రాముడు భార్యనడవులకు పంపినవాడు శివుడు మోహిని భ్రమలో బడ్డాడు. కృష్ణునికెందరో భార్యలు. ఆంజనేయుడు రామునికి దాసుడు. ఇంకెవర్ని ధ్యానించాలి-అని ఇలా ఆలోచిస్తాడు వ్యక్తి. ఆలంబనమేదీ అతడికి దొరకనే దొరకదు. భక్తి చేయడానికి దొరికినా దాంతోనే తప్పులు పట్టే అహంకారం పోయేవరకూ అతడికి శరణ్యం ఎవరూ ఉండరు.

గజేంద్రుడి అహం తగ్గిపోయేవరకూ ఆ స్థితిలోనే ఉన్నాడు. ఆ తరువాత ఇలా ప్రార్థన చేశాడు:

ఎవ్వనిచే జనించు జగ-మెవ్వనిలోపల నుండు లీనమై
ఎవ్వనియందు డిందు-బరమేశ్వరుడెవ్వడు-మూల కారణం
బెవ్వ-డనాది మధ్యలయుడెవ్వడు-సర్వము దానయైనవా
డెవ్వడు-వాని-నాత్మభవు-నీశ్వరు నే శరణంబు వేడెదన్ 78

ఓహో అతడే ఈ జగాలను ఒకసారి తనలోపలికి తీసుకొని ఇంకోసారి బయటకు వదలి సాక్షిలా చూస్తుంటాడు. ఈ లోకాలూ లోకస్థులూ అంతా నశించి - సూర్యుడు నశించి పోయినప్పటికీ అంధకారాన్ని లెక్కచేయక వెలుగుతుంటే అతడే ఆ భగవానుడు అయన ఎన్నో విధాలుగా అవతరిస్తాడు. ఆయన్ను మునులూ, దేవతలూ నుతింపలేరు. అలాటివాని దివ్య పదాలను నేను కొలుస్తాను.

ఆయనకు పాపం, దోషం, రూపం, కర్మ, పేరు, గుణాలూ ఏవీ లేవు ఈ జగాలను కలిగిస్తాడు. నశింపజేస్తాడు. ఈ పను లన్నీ తన మాయ మూలకంగా చేస్తాడు. అలాంటి పరేశునికి అనంత శక్తికి, బ్రహ్మకు. ఇద్ధరూపికి, రూపహీనునికి సాక్షికి, ఆత్మరుచికి, పరమాత్మకు పరబ్రహ్మకు నమస్కారము. అతడు మాటల్లో తెలివితో మనసుల్లో చేరడు. ఆయనే శుచి. సత్య గమ్యుడు నిష్కర్మపరుడైన నిపుణుని మెచ్చుకోగలిగే వాడు, అతడొక్కడే! అతడికి నానమస్కారాలు.

శాంతున-కపవర్గ సౌఖ్య సంవేదికి-నిర్వాణ భర్తకు
నిర్విశేషు

నకు-ఘోరునకు-గూఢునకు-గుణధర్మికి-సౌమ్యున
కధిక విజ్ఞానమయున

కఖిలేంద్రియ ద్రష్ట కధ్యక్షునకు బహు క్షేత్రజ్ఞున
దయా సింధువు

మూల ప్రకృతి కాత్మ మూలునకఖిలేంద్రియజ్ఞానవరు
నకు దుఃఖాంతకృతికి

నెఱి నపవర్గమునెఱి నీకన్ వెలుగుమనోమయు నెక్కటికి
మహోత్తరునకు
నిఖిల కారణునకు నిష్కారణునకు నమస్కరింతు
నన్నుమనుచు కొఱకు (79)

సర్వాగమామ్నాయ జలధికి నపవర్గమయునికి నుత్తమ
మందిరునకు,

సకల గుణారణిచ్ఛన్న బోధాగ్నికి దన యంతరాజిల్లు
ధన్య మతికి
గుణ లయోద్దీపిత గుణమానసునకు సంవర్తిత కర్మ
నిర్వర్తితునకు

దిశలేని నాబోటి పశువుల పాపంబు లడచు వా
సమస్తాంత రాత్ము
డై వెలుగువాని నచ్ఛిన్నునకు భగవంతునకు దనుజ పశునివేశ
దార సక్తులయిన వారి కందగరాని వాని కాచరింతు
వందనములు. 81.

ఇలా నిరాకారుడైన వానినిగా భగవంతుని .. గజేం
ద్రుడు స్మరిస్తున్నాడు. ఇతడికి ఇష్ట దైవమెవరూ ఈ జన్మ
లో ఇంతకు పూర్వం లేరనిపిస్తుంది. ఇలాటి స్థితి ఇప్పటి ఈ
ప్రపంచంలో ఉన్న అధునాతన యువకుని స్థితికి సరిసమా
నంగా ఉందనిపిస్తుంది. ఇలాంటి అసహాయ స్థితి వచ్చినప్పుడు
ఈ నిర్గుణాత్మకమైన భగవంతుని ధ్యానించడమే తప్పనిసరి-
బహుశః ఎంతటివాంటే సగుణంగా కనపడే ఏదైనా-మనిషిలో
సమానమో అంతకు తక్కువో అనిపించదా అధునిక భావం!

ంతకు పైవాడెవడు కనుపడ్డ వాడు కాదాయె! తనను రక్షిం చాలంటే ఇంకెవడ్ని ధ్యానించగలడు. నిర్గుణుడూ అప్ర మేయుడూ అయినవాణ్ణి తప్ప! ఇంకా ఇలా అంటున్నాడు.

పావకుండర్చులఁ భానుండు దీప్తుల నెబ్భంగినిగిడింతు
రెట్లడంతు
రా క్రియ నాత్మ కరావళిచేత బ్రహ్మాదుల వేల్పుల
నఖిల జంతు
గణముల జగముల ఘననామ రూప భేదములతో
మెఱయించి తగనడంచు
నెవ్వడు మనము బుద్ధీంద్రియంబులు దానయై గుణ
సంప్రవాహంబు నెరపు

ఈ నపుంస: పురుషమూర్తియును గాక
తిర్యగమర నరాది మూర్తియును గాక
కర్మ గుణభేద సదసద్ ప్రకాశిగాక
వెనుక నన్నియు దానగు విభుదలంతు. (85)

అఖిల రూపములు తన రూపమైనవాడు
యాది మధ్యాంతములు లేక యలరువాడు
భక్తజనముల దీనుల పాలివాడు
వినడె చూడడె తలపడే వేగరాడె 87

విశ్వకరు విశ్వదూరుని
విశ్వాత్ముని విశ్వవేద్యు విశ్వుని నిత్యున్
శాశ్వతునజు బ్రహ్మప్రభు
నీశ్వరునిం బరమ పురుషు నే భజియింతున్ (88)

నిర్గుణ పరబ్రహ్మను ధ్యానించడం ఎలా ఎలా అనే వాళ్ళకి బమ్మెరపోతనా మాత్యుడు, వ్యాసుడు ఎంతో చక్కని ధ్యానం అందిచ్చారు.

ఓ ప్రభో! నీవు తప్ప ఇతర స్వతంత్రుడెవడుగాని ఉన్నాడనేది నే నెఱుగను! ఓ ఈశ్వరా నన్ను రక్షింపవయ్యా భద్రాత్మకా! అంటున్నాడు. నేను శరణార్థిని నన్ను రక్షింప వయ్యా! అన్నాడు. భగవంతుడు తనకంటే పైవాడనిపించి ఆకాశాన్నే చూస్తున్నాడు.

ఇది గజేంద్రుని స్తవం. దీనివల్ల పరమాత్మను మన స్ఫూర్తితో భజించినవారు సర్వసుఖాలూ మోక్షమూ కూడ పొందవచ్చునంటే ఆశ్చర్యమేమిటి?

ఎక్కడో చంద్రకాంతి శిలా పర్యంకం మీద రమా సహితుడై సరః ప్రాంతంలో నున్న ఆ నారాయణమూర్తి ఈ గజేంద్రుని ఆర్తనాదం విని ఫలాన అని ఎఱిగి క్షణంలో–ఉన్నవాడున్నట్లు ప్రయాణించాడు. రమాదేవి కొంగు పట్టు కొన్న మాటే మరచి వెళ్లాడట. అలా అని మహా భక్తుడైన పోతన అంటాడు. గుణరహితుడికి మరుపేమిటి? కాని ఆయన మరుపు వ్రాస్తున్నాడీ భక్తుడు. ఇది భక్తి పారవశ్యం. నిజానికి మరుపూ లేదు ఏమీ లేదు. ఆమె– శంఖం– చక్రం– గదా ఇవన్నీ ఎల్లప్పుడూ ఆయనతో ఉంటూండేవే. ఆయన నిర్గుణుడు కావాలని పట్టుకోడు. అవసరమయిన సన్నిహితంలో ఉండిఅవి ఆయన తరఫున ఆయన పనులు చేస్తాయి ఎల్లప్పుడూ ఈ పార

న్యమైన సన్నివేశమయితే వ్యాసమహర్షి వ్రాయలేదు. అయితే భగవంతుడికి తన భక్తుడ్ని రక్షించటంలో ఎంత సంభ్రమం తొందర ఉంటుందో చెప్తూ—

సిరికిం జెప్పడు శంఖు చక్ర యుగమున్ జేదోయి సంధివడే పరివారంబును జీర దభ్రగపతి న్నన్నింప డాకర్ణి కాంత రధమ్మిల్లము జక్కనొత్తడు, వివాదప్రోత్థిత శ్రీ కుచో పరిచేలాంచనమైన వీడడు గజప్రాణావనోత్సాహుడై. (98)

అయినా సిరీ ఆ ఆయుధాదులూ పరివారం అంతా ఆయన వెంట వంటీ వచ్చారు. ఈ హరి ఇలా రావడం సిరి వెంట నుండటం గదా శార్ఙ్గాదులు ఆయన వెంట రావడం దేవత అంతా చూసి సంభ్రములై నమస్కారాలు చేస్తున్నారు, అలా హరి ఆ సరస్సు దగ్గిరకు ఆకాశ మార్గాన వచ్చి నిల్చాడు. రావటం గజేంద్రుడు చూస్తున్నాడు. ఆ సరస్సులోని కమలాన్ని త్రుంచి ఆ వచ్చే హరికందించాడు, అతడు తనను రక్షించడానికి వస్తున్న వాడేనని ఆ గజేంద్రుడికి తెలిసింది. వస్తున్నవాడయితే నిర్గుణుడుకాడు. సగుణుడే. అతడు సుదర్శన చక్రాన్ని పంపాడు. ఆ చక్రం మకరాన్ని తల్రుంచి వేసింది. "సుదర్శనం" కలిగిందెవరికి? గజేంద్రునకూ మకరానికి కూడ!

గజేంద్రుడు సంసార దుఃఖం తీరిన జీవుడెలాంటి వైరాగ్య సౌభాగ్యంతో శాంతుడై ఉంటాడో అలా ఉన్నాడు. అతడికి విష్ణు సారూప్యం కలిగింది.

మనోబుద్ధులు ఐక్యమై-జీవుడు ఆత్మయై పరమాత్మలో కలు స్తాయి. అదే మోక్షం. స్తుతి ఇంద్రద్యుమ్నుని శరీరంలో ఉండి చేసినా, గజేంద్రుని ఉపాధిలోనుండి చేసినా అది ఆ మనోబుద్ధుల వాసనల కూడిక అయిన జీవుడు చేసినట్టిదే. ఆ జీవునకు ఈ శరీరంలో ఉన్నప్పుడు మోక్షం వచ్చిందంటే ఆమెట్టును ఇప్పుడే ఇక్కడే ఈ క్షణానే ఎక్కాడనటం బాహ్య ప్రపంచానికి అనుకోడానికయిన సంగతి మాత్రమె. ఎక్కువ భక్తి లేకపోయినా అతడికి వాసనలు నశించి మోక్షం వచ్చింది అని అంటూ పరమాత్మకు పక్షపాతం అపాదించటం తెలివైన మాట కాదు.

వాసనలు పోవడానికి "హరి భక్తి" ఒకమార్గం అనేది ఇక్కడ ప్రతిపాదిత విషయం! ఇది నాల్గు ఉపాయాల్లో మొదటిది. ఇంకా మూడు పాయాలు చెప్పబోతారీ అష్టమ స్కంధంలో!! అవేవంటే ఈ సంపద తనది అనుకొనక అని సర్వులదీ అనుకోవటం ఒకటి. తన అధీనంలో వున్నదాన్ని ఇతర్లకు దానంచేయటం తనమాట నిలబెట్టుకొవటం, శరణాగతి చేయటం ఇవి ఆ మిగిలిన మార్గాలు. బలిచక్రవర్తి కథలో అవి తెల్పుతారు.

80. క్షీరసాగర మథనం

సంసార సముద్రంలో అమృతమూ విషమూ కూడ ఉన్నాయి. అమృతాన్ని పొందటం కోరదగింది. ఏమిటీ యమృతం? భాగవత పురాణం, జ్ఞాన పూర్ణమైన భక్తిని పొందటమే అమృతాస్వాదన మంటుంది. భక్తి ఉండాల్సిందే

ి మూఢమై మాత్రముంటే చాలదు. మూఢభక్తి అంటే ఈ
ంసారంలో ఇదిగో ఈ ఇబ్బంది వచ్చింది దానిని పోగొట్టు
వానుడా అనడం వరకే భక్తి పరిమితమయితే అది మూఢ
క్తి. కేవలం భగవానుడెవడో ఉన్నాడు. ఎలా ఉన్నాడో
లీదు. నా కష్టాలు వచ్చినప్పుడు అతడ్ని ప్రార్థిస్తే ఆ కష్టాలు
రుతయి అన్నంతవరకూ తెలియడం మూఢ భక్తి. అలా తీర
ానికి కారణం సహో ఎరుగడానికి మనోమథనం బౌద్ధిక
బుద్ధిలో) మథనం కావాలి.

క్షీర సాగరమథనం ఈ పర్యవసానాన్ని చెప్తుంది.

కష్టాలూ సుఖాలూ మానవులకు కలుగుతూ ఉన్నట్లే దేవతలకూ రాక్షసులకూ కూడ కలుగుతూ ఉంటయి. వారిద్దరికీ పడదు, వాళ్ళ పోరాటాల్లో ఒకప్పుడొకరూ ఇంకొకప్పుడింకొకరూ గెలిచి సంతోషపడుతుంటారు. రెండవవారు దుఃఖిస్తూ ఉంటారు. ఈ సుఖం సంతోషం అనేవి పూర్వ పుణ్యాలు పూర్వ పాపాల ఫలితాలుగా శాపఫలాలుగా ఉంటయి. సంసారంలో విషయాలను అనుభవిస్తూ ఇంకే పాపం చేయకుండా ఉంటే పూర్వపుణ్య ఫలాల్ని అనుభవించేయడమే అది! ఈ అనుభవించడంలోనే పరపీడనం ఉంటే అది పాపం గనుక దాని ఫలాన్ని ఎప్పుడో మళ్ళీ అనుభవించకతప్పదు.

ఒకసారి దేవతల అధినేత అయిన ఇంద్రుడికి దూర్వాస మహర్షి ఒక పూవుల దండను కానుకగా ఇచ్చాడు. రత్నాల దండల్తో తులతూగే ఇంద్రుడు దానిని గ్రహించినా దానిని తన ఐరావతమనే ఏనుగు తుండానికి అలంకరించాడు. ఆ

ఏనుగు తన స్వభావంచేత దానిని లాగి త్రుంచి నేలవేసి త్రొక్కింది. ఋషి దూర్వాసుని అనాదరణతో చూసిన ఇంద్రుని పాపంగా భావించి. ఆ పాపానికి ఫలం పర్యవసానంగా కలిగి నప్పుడు ఏలాటి పరిణామం వచ్చేదో గాని. దూర్వాసుడిది గమనించి శాపం కూడ పెట్టాడు. "నీవు దరిద్రమనుభవిస్తా" వని.

ఆ తరువాత రాక్షసులు గెలిచారు. దేవతలు ఓడిపోయి స్వర్గం పోగొట్టుకొని కష్టాలనుభవించారు. కష్టాల్లో భగవంతుణ్ణి తలచి ప్రార్థించడం దేవతలకు అలవాటు. కష్టాలు కలిగేదాకా తలచక పోయినప్పుడే ఈ కష్టాలు తగ్గే పూర్వ పాప ఫలం అనుభవం కావటం అప్పుడే ఆరంభమవుతుందనేది సూత్రం. ఆ పాపఫలం అనుభవించినాకే పుణ్యఫలం వెంటనే దానంతట అది వస్తుందో రాదో తెలియదు. పాపం ఒక్కటే కాదు ఎన్నో ఉండి ఉండవచ్చు. పుణ్యఫలం కలగాలంటే పరమేశ్వరు డనుగ్రహిస్తే కలుగుతుంది. గనుక అతణ్ణి ధ్యానించడం అవసరం అనేది గమనీయం అందుకే కష్టాలు వస్తే భగవంతుణ్ణి ప్రార్థించాలి అనేది కొండగుర్తు అనటం! మూఢభక్తి అనటం!! ఇలా ప్రార్థించినా ప్రార్థించక భగవంతుడూ అనుగ్రహించకపోతే జీవితమంతా పాపఫలమె అనుభవించవలసి రావటం కద్దు.

ఇలా అనే దేవతలు బ్రహ్మను ముందుంచుకొని ఆ విష్ణు స్వరూపుడైన పరమాత్మను ధ్యానించారు. "ప్రభో! నీమాయ చేత ఈ ప్రపంచం కలిగింది. నీ మాయను దాటగలిగిన వాడులేడు. నీకు ఈ భూమి పాదాలు. చిత్తం చంద్రుడు.

అగ్ని ముఖం. కన్నులు సూర్యచంద్రులు. చెవులు దిక్కులు. నీకు మేము నమస్కరిస్తున్నాము. ఈ సర్వ ప్రపంచం నీవల్లె నడుస్తున్నది. మేము తృప్తులం కావాలంటే - వృక్షానికి వేళ్ళతో నీరుపోస్తే చెట్టంతటా శక్తి కలిగిన విధంగా - మాకు మొదలువైన నీవు సంతృప్తి పడాలి. మేము ఇప్పుడు స్వర్గభ్రష్టులమై నిరుపేదలమై యున్నాము. మాకు దర్శనమిచ్చి మమ్ము రక్షించాల్సింద" న్నారు. భగవానుడు వెంటనే వారికి నగుమోమున ప్రత్యక్షమైనాడు - ఎలాఉన్నాడంటే -

హార కిరీట కేయూర కుండల పాద కటక కాంచీకలా
కంకణాది

కౌస్తుభోపేతంబు గౌమోదకీ శంఖ చక్ర శరాసన
సంయుతంబు

మరకత శ్యామంబు సరసిజ నేత్రంబు స్వర్ణాభరణ
కాంతి సంయుతంబు

కనత్ కాంచన వర్ణ కౌశేయ వస్త్రంబు శ్రీవనమాలికా
సేవితంబు

నై మనోహరంబునై దివ్య సౌభాగ్యమైన యతని
రూపు హర్షమెసగ

జూచి బ్రహ్మ, హరుడు, సురలును దాను మ్రొంగి
సాష్టాంగముగ బొగడగనయె (౧౬౨)

వాంఛతో చూడకొన్న వ్యక్తులు భగవానుని ప్రార్థిం
చుతూ ప్రారబ్ధోగ్ర మహార్ణవోన్మథనము యుంటూ

రనేది సూక్ష్మమైన లక్షణ విషయం. వీరికి సగుణంగానే భగవానుడు అవుపడి అనుగ్రహించాలి. ఆయన అలా అవుపడిన వాడై దేవతలతో అంటున్నాడు:

“ఓ దేవతల్లారా ఇప్పుడు మీ ప్రారబ్ధంలో దుఃఖానుభవం కలిగిన రోజులు. దుఃఖాన్ని మాత్రం పోగొట్టుకొని సుఖంగా మనడానికి సంసార సాగర మథనం అవసరం. ఆ మథనం చేయడం వల్ల అమృతం పుట్టుతుంది. అప్పుడే విషం నా అనుగ్రహంవల్ల హరిస్తుంది. అప్పుడు ప్రారబ్ధంవల్ల కలిగే సుఖదుఃఖాలను సమదర్శనంతో అనుభవించ కలుగుతారు మీరు. మీ ప్రారబ్ధాన్ని నేను మార్పు చేయవలసిన సమయం కాదిది. మీరు జ్ఞాన భక్తిని (అమృతాన్ని) పొందినప్పుడు దానికి అర్హులవుతారు. ఇప్పుడు మీరు చేయవలసింది సంసార సాగర వివయ మథనం! అందులో కలిగే విషాన్ని నా అనుగ్రహం పొంది దూరం చేయాలి. చివరకు అమృతాన్ని పొందాలి. (అమృతమంటే జ్ఞానభక్తి) దానివల్లనే దుఃఖాన్ని మీరు తరించినవారవుతారు” అన్నాడు.

ఆ విధంగా ఒకానొక కర్మరూపంలో కర్తవ్యాన్ని భగవానుడు ఆదేశించాడు. ఇలా అంటున్నాడు. అలా చేయటంలో వస్తుచయంపైన కామాన్ని రోషాన్ని మాత్రం మీరు కలిగి యుండరాదనేది జ్ఞాపకం పెట్టుకోండి. పాల సముద్రంలో సర్వతృణ, లతౌషధాలూ తెచ్చివేసి మంథరమనే పర్వతాన్ని కవ్వంగాచేసి వాసుకిని దరితాడుగా చేసి నా సహాయంతో పాలమున్నీటిని తరచండి-అమృతం పుట్టుతుంది.

మీరు దానవులతో పోరాటం సాగిస్తూ ఈ కర్మ చేయలేరు. సత్త్వగుణాన్ని పెంపొందించుకొని గెలుపు పొందేదాకా శత్రువుల్ని జూచి శరీరంకవ్వుకొని దాగి ఉండాలి. జాగ్రత్త అణకువతనం కలిగించుకొని కామాన్నీ రోషాన్నీ వదలి మనటం ఈకర్మ పరిపూర్ణంగా చేయగలగడానికి దోహదమనే సూత్రం మరువద్దు" అంటాడు.

అలాచెప్పి అంతర్ధానమందాడు భగవంతుడు. దేవతలు అప్పట్నుంచీ రాక్షసరాజైన బలికి నమ్రులై నమస్కారాలు పెట్టుతారు. తమ్ము తాము అణకువకు లోనుచేసికొంటూ ఉన్నారు. బలిచక్రవర్తి సంతోషంగ రాక్షసులకు-దేవతల్ని బాధించవద్దని ఆదేశించాడు. దేవతలకు కొంత శమనం కలిగింది.

ఇంద్రుడు-బలిచక్రవర్తి కొలువులో ఉంటూనే అయ వతో పరస్పర వైరంమాని ఉభయ పక్షాలకూ మంగళకరంగా క్షీరసాగర మథనాన్ని చేసినట్టయితే ఎంతోమేలు ఉభయు లకూ కలుగుతుందనీ అది పరస్పర సహాయంతో చేయవలసిన వని అనీ ఒక్కరికే సాధ్యమయేది కాదనీ నచ్చచెప్పాడు! నిర్గుణ పరబ్రహ్మ తత్త్వాన్ని ఎరిగిన మహాభక్తుడయిన బలి విష్ణువంతటివాడు చెప్పిన ఈ తంత్రం తప్పక ప్రయోజన కారి అవుతుందనే నమ్మి దేవతలకు సహాయపడ్డాడు.

అంతట దేవదానవులు మంథర గిరి చుట్టూ చాలాశ్రమ పడి త్రవ్వి దానిని మోసి తేవాలని మహా ప్రయత్నం చేశారు. ఆ పర్వతం దేవతలపై బడి వారిలో ఎంతోమంది

నాశానికి కారణమైంది. ఒక క్షణాన వారు నిస్పృహ చెందారు. అయ్యో ఎందుకు వెళ్లాం ఆ విష్ణు దగ్గరకు? ఈ రాక్షసులతో ఇలాగే సంధి చేసుకొని బ్రతికేసిపోయేదే కదా! ఆయన ఇంతటి ప్రమాదకరమైన కర్మను చెప్పాడేమిటి? ఈ పర్వతాన్ని మోసి తీసుకొని సముద్రంలో వేసి చిలకడం అయ్యే పనా? అని సతమతమవుతున్నారు.

భగవంతుడు అంతా గమనిస్తూనే ఉన్నాడు. తాను ఆదేశించిన కార్యం చేయటంలో విసుగు చెందినవారికి అమృతమనేది ఒక పదార్థమని శ్రద్ధ కలిగి దానిని పొందాలనే కామం వారి యందు పెల్లుబికి ఉన్నది. కనుకనే వారు ఈ దుఃఖంలో పునఃపడుతున్నారని ఎఱిగి, గరుడారూఢుడై వచ్చాడు. ఆ మేరు పర్వతాన్ని ఒంటెత్తి పట్టుకొన్నాడు. నేరుగా సముద్రం వరకూ గరుడునితో పయనించాడు. అక్కడ వదలి వెంటనే వెళ్ళిపోయినాడు.

దేవదానవులు వాసుకి అనే మహానాగం దగ్గరకెళ్ళి అతడ్ని పొగడి "మహాత్మా నీవుగాక ఎవరు ఈ పని చేయగలరు? నీవు ఈ మంథరమనే కవ్వానికి పెనుత్రాడుగా ఏర్పాటు కావల్సింది, పాల సముద్రాన్ని చిలికి అమృతాన్ని మనం పొందుదామని ప్రార్థన చేసి ఒప్పించారు. వాసుకిని పర్వతం చుట్టూ చుట్టబెట్టి తలను ఒక ప్రక్కకీ తోకను రెండో ప్రక్కకూ చేసి రాక్షసులూ దేవతలూ పర్వతాన్ని సముద్రంలోకి లాగి త్రిప్పసాగారు. కానీ పర్వతమూ స్వభావాన్ననుసరించిన్ని కార్యకారణ సంబంధమనే సూత్రా

వృషమునరించిన్ని పర్వతం నీళ్ళలో క్రిందికి వెళ్ళిపోతోంది. దేవదానవులు దాని నెత్తి పట్టటానికి మథనం చేయడానికి అశక్తులయినారు. వాసుకి "అవండి- అవండి" అని గోల పెట్టారు. ఈ చిక్కుల దేవతలు పడుతున్నందుకు భగవానుడు తానొక కూర్మమై- మహాకూర్మమై- మేరు పర్వతంక్రిందకు చేరి తాను నీటిలో తేలుతూ పర్వతాన్ని మునుగకుండా, కదలి ప్రక్కలకు పడకుండా, రక్షించి నిలిచాడు.

ఇంద్రాది దేవతలు వంగినతి చేశారు పరమాత్మకు! వాళ్ళకు ఇవ్వాడు ఆ భగవానుడు తమలో ఒకడుగా పాల సముద్రానికే కుండవంటి కుదురుగా, కవ్వం త్రిప్పే త్రాడుగా ఆ కవ్వమే తానుగానై యుండటం విశదమైంది. పరమాత్మ ఈ సర్వత్రా సంస్థితమై ఉన్నస్థితి నెరుగటం అమృతమయిన జ్ఞాన భక్తిని పొందటానికి ప్రాతిపదిక కనుక దేవతలకిది గోచరమైంది. అమృతం పొందటానికిది దోవ. ప్రపంచంలో సర్వత్రా మనం పరమాత్మ స్థితిని చూచినప్పుడు మనకి స్థితి కలుగుతుంది.

మహా శక్తిమంతులై దేవదానవులు ఏకీకృతమైన బలంతో పాల సంద్రమనే దాన్ని మథిస్తున్నారు. పోతన ఆ మథనాన్ని ఎంత సారస్యంగానో వర్ణించాడు. గుడు గుడు చెడుగుడు ఆడుతూ గిర్రున తిరుగుతున్న ఆటగాడి ధ్వనిలా "వడిగొని కులగిరి దిరుగగ జలనిధి ఖగమకర కమఠఝష ఫణిగణముల్ సుడివడ దడదడ గెలకుల బడు భయపడి నెగసి జడుపుబడు సుడివివరదున్" అని వర్ణించాడు. (213)

పర్వతం కూర్మ రూపుడైన పరమాత్మపై తొణకని స్థితితో నిలిచి గుండ్రంగా అటూ ఇటూ తిరుగుతున్నది. చుట్టూ ఉన్న పాల మున్నీటిలోని నీళ్ళు గిర్రున తిరుగుతోందా లేక తిరుగుతున్న పర్వతస్థుడైన వ్యక్తికి అలా తిరుగుతున్నట్లవు పడుతోందా? ఇది సంసారమనే సముద్ర మథన మనుకొంటే కొండ స్థిరంగా ఉంటున్నదేనని భావిస్తే చుట్టూ వున్న ద్రవ పదార్థం అందులోని లతలూ, ఓషధులే, తిరుగుతున్నట్లు చెప్పాల్సి వస్తుంది. తారతమ్య సిద్ధాంతరీత్యా! ఇక్కడి సాధన మనసుణు మంథర గిరిలా స్థిరం చేయడమనే నియమం పాటించడం! మనసు నశించటం కాదుగాక. చుట్టూనున్న విషయాలు ఆ మనసు చుట్టూ భ్రమిస్తున్నట్లు అవుపడతాయి.

మనసు క్రిందకి ఒరిగి ఆ విషయాలను గ్రసించదు-గ్రసించరాదు. కేవలం అవి ఉన్నాయని తన కోసం ఉన్నాయనీ మనసుకు అనిపిస్తుంటుంది. ఈ పర్వతం స్థిరంగా తిరుగుతుండటంచేత ఒక ప్రక్క నున్న విషయాలే కాదు-విశ్వంలోని అన్ని పదార్థాలు, అనుకూలాలూ- తను అనుభవించడానికే సృష్టించబడినా-తనకు కాకుండా పోతూ తిరుగుతున్నాయి అనిపిస్తుంది. బహుశ ఈ స్థిరంగా ఉండాలనే నియమం పాటించకపోతే వాటిని అనుభవింప వచ్చునేమోనని పిస్తుంది. కాని ఒకప్రక్కకు అనుభవిద్దామని ఒరిగిపడిన మనసు ఆ చోటి పదార్థాన్ని కొంత అనుభవించగలదు గాని భగవానుడు సృష్టించిన ఈ సర్వమైన విషయాలమూ ఎలా అనుభంపగలిగేది ?

అంతేగాదు. చుట్టూ ఉన్న విషయాల్లో కొన్ని దుఃఖాలతో కూడ కూడుకొని ఉన్నాయి. ఆ దుఃఖాలు వదలి కేవలం సుఖాల ననుభవించడం కుదరని పని. ఐతె మరి ఎలా ?— కేవలం మనసులో కామనలు తీరక నిల్చి 'లోభంగా' ఉబ్బుతుంటయి పొగలాగా- అవి తీరేవి కావు. తీరకలిగేది,- కామం గాని, లోభం కాదు ! ఈ లోభ కారణంగా ఉద్భూతమైన కోపం సముద్రంలోని ఈ మహా వేగతుల్యమైన ప్రవాహ రూపంలో భుగభుగాయితమై మహావిషంగా లేస్తోంది. అనుభవించడంలోని సుఖ దుఃఖాలే అయితే మనసుకు ఇంత మహోజ్వలమైన విషదర్శనం కాకపోను. కాని మనసును స్థిరంచేసి ఉంచిన కారణాన మథనమనే రూపంలో సర్వవిషయాలనూ దర్శించిన కారణాన లోభపూర్ణమైన మనసులకే ఈ విషమ దర్శనమయింది.

ఆ విషమ దర్శనాన్నే మహానలాత్మకమైన విషంగా వర్ణించారు. దీనివల్ల దేవతలు నీరైపోతున్నారు. రక్కసులు నేలగూలుతున్నారు. గ్రహాలు చిందర వందరయినయి, సర్గాశ్రమాలు జిక్కుపడిపోయినయి యాటంబాంబులు పగిలినట్లయిందని అర్థం. ఇదంతా మానవుడి మనోమథనమే ననేది మర్చిపోవద్దు. క్షీరసాగరమథనం వల్ల మనసుకు ఈ అనంతమైన విషయాల భయంకర నృత్యం దర్శనమయింది. అదే ఈ విషావిర్భావమయిందనటంలోని ఒడుపు. వ్యాసమహర్షి భాషలోని నుడికారం !!

ఈ బాధనుండి తప్పించేవారెవరూ లేదు మనసును, మనతన్ను తాను సంబాళించుకోవాలి. మనసును సంబాళించు!

కలిగింది శివునకు. ఈశ్వరుడు ప్రకృతినంతనూ జయించి తనలో సగభాగంగా ఉంచుకొన్నాడు. విషయాలు ప్రకృతిలో ఉచ్ఛి ద్భాగం. ఆ సంగతి విష్ణురూపులైన మహాత్ములకెరుకే! అప్పుడు విష్ణువు వారికి ఆ రుద్రుని శరణాగతిగా మనసు నడుచుకోవాల్సిన అవసరం స్ఫురింపచేశారు. కలగుండుపడి విహ్వలులై పోతున్న దేవతలు రుద్రుని దగ్గరకు పరుగెత్తుకు వెళ్ళి ఆయన్ను శరణు జొచ్చారు. దీని అర్థం, ప్రకృతిని జయించిన రుద్రునిలా సంయమనం పాటించాలనదమే!!

శివుడు ప్రకృతి రూపియైన సతీదేవితో అంటున్నాడు: "ఈ దేవదానవులు ద్రవ్వి ద్రవ్వి విసుగు సాలకదలితో ప్రకృతి విషయాల్ని కామక్రోధ లోభాలతో జయిద్దామను-కొంటూ మహాజ్వర కారణమైన ఈ విషాగ్నిలో పడ్డారు వీళ్ళని రక్షించడానికి ఈ విషాగ్నిని నేను మింగేస్తాను" అని అంటే ప్రకృతివైన నీ మాయను నేను హరిస్తాను ఇష్టమేనా అని అర్థం! ఆ దేవి- ప్రకృతి- శివుని చూచింది. ప్రకృతి శివుని చూచిన క్షణాన మెత్తని తల్లి అయిపోతుంది. ఆయన తనదైన మాయనెప్పుడో మింగేశాడు. ఇప్పుడు దేవతల చుట్టూ గల ఈ విషమనే మాయను మింగేస్తానంటున్నాడు. నిజానికి ఆ పరమాత్మ ఇష్టమది! తల్లి ఎలా వద్దంటుంది! అలాగే కానిమ్మంది. ఆయన మింగనారంభించాడు: ఆ సమాయాన ఆయన ఎలా ఉన్నాడంటే—

కదలం బాడవు పాప పేరులాడంగ ఘర్మాంబు జాలంబువ
ట్టదు నేత్రంబులు కెంపుగాదు నిజజూటార్ధేందుడున్ గందడున్

వదనాంభోజము వాడ దా విషము నాహ్వానించె గోపాలుడున్
ఇదిలుండై కడసేయుచో దిగుచుదో భక్షించుడో మ్రింగుడో
(242)

ఆయన మ్రింగేశాడు. ఎంతో కష్టపడి పోయినాడని చెప్పి తేకథలో విషోగ్రతను వర్ణించిన దానికనుగుణంగా ఉండేది! కాని ఆయన ఏమీ కదలకుండా మ్రింగేశాడు. అలా అవధ మెందుకు! మాటాత్మగా ఆ శివుణ్ణి ఉత్ప్రేక్షించడానికి మాత్రమే అనుకోవడం సరికాదనిపిస్తుంది! స్థిరంగా నిలిచి తిరుగుతున్న మందరగిరిలా ఉంటున్న మనసే—విషం ఆవరించిన సమయంలో కూడ—కదలిక లేకుండా ఈ చుట్టూ ఉన్న విషయాల సంరంభమంతా లేదు, కాకకాలేని గమనం మాత్రమే అంటూ శివుని రూపమై నిలిచింది — అలా నిలిచాడని అర్థం! ఆ సంకటాన్ని శివుడు ఆహ్వానించి ఒక గుటక వేసి మ్రింగాడట. అది ఒక చిన్న విషయం. ఛీ—పో! అని దాన్ని ఉపేక్ష వేయకలిగినాడు శివుడు అని అర్థం. అలా దాన్ని మ్రింగేశాడు.

విషం మ్రింగితే చావదా? విష్ణు నారాయణగనుక అలా విషమే కాదేమో అంటాడు. అందుకే దాన్ని ఆయన మ్రింగలేదు— కంఠగతం చేసి ఉంచుకొన్నాడు—అన్నది! ఆయన— ఆ విషయాల కంగలువయిన విషయాన్ని, అణచి వించి పోగొట్టలేదు. కేవలం మనసును నియమించి, విషాన్ని తన మనసుకు చేరనీయక పోవటం ద్వారా ఆది కట్టాడు. దేవతలూ అలా తమ కామనలను—ఆయన్ను ఆరాధించక అది కట్టారను కోవాలి మనం!

ఆ 'విషం' అనే బెడదను దేవతలూ-అలాగే, దానవులూ అధిగమించారు! అప్పుడు మళ్ళీ మథనం ప్రారంభమయింది. ఇప్పుడు ఆ కవ్వం చుట్టూ ఉన్నది, ఏది? కేవలం క్షీరం కాదు. కొంత చిలుకబడి కేవలం విషయాలను దూరంగా ఉంచాల్సిన అవసరంచేత కలిగిన వైరాగ్యం! నైరాశ్యమా? ఐతే దాని ఫలిత మేమిటి? సర్వకామనలూ మనసుకు దర్శనమిస్తున్నాయి. వాటి అనుభవం ఫలావ అని ఎరిగిన స్థితి. అది. ఆ విషయాల పర్యవసాన మేదో మనసుకందిన స్థితి వాటిని ఇక శారీరకంగా అనుభవించ బుద్ధికాదు. అవి నిష్కృష్టమైన అనుభవాలుగా-మనసు, పైకెక్కిందై చూస్తున్న స్థితి! అలా సర్వమైన కామనలూ విడివిడిగా తూలిపడి పోయిన స్థితి! మనసుకు కామధేనువే అనుగ్రహించిన స్థితి!

ఈస్థితిలో కామధేనువే అసముద్రంలో పుట్టిందనికూడ చెప్పారు దేవతలూ దానవులూ పై మెట్టులో ఉన్నవారై ఆ కామధేనువును గూడ ఒక విషయమేననే భావనతో ఋషుల పరంగా దాన్నిచ్చివేశారు. దాని సహాయంతో అగ్నిహోత్రాలు క్షీర తర్పణలూ చేసికోడానికి వారికి వీలయింది.

ఆ తరువాత-విషయాలలో ఒకటి విడైన ఒక ఉచ్చైశ్రవం ఉద్భవించింది. ఒక ఉత్కృష్టమైన గుఱ్ఱం. తెల్లనిది. అత్యున్నతమైనదాన్ని తీసికొంటే మాత్రమేమి కానివ్వండి మనసు మోహితం మాత్రం కారాదు-అనేది తలచి రాక్షసు రాజైన బలి దానిని తనకీయ వలసిందని గ్రహించాడు. ఇప్పుడూ తనకు కావాలనుకోలేదు. ఎందుకనంటే శివుని నియమం పాటించడాన్ని అను సంధానం చేస్తున్నారు.

ఆ తరువాత ఐరావతం తెల్లనిదై జనించింది. కల్ప వృక్షం ఉద్భవించింది. అప్సరసలు జనించారు. చంద్రుడు పుట్టాడు. ఇతడిదివరకే ఆకసంలో తిరుగుతున్నాడు. ఐనా అస్తమించడం ఉదయించడం అనే క్రమంలో తిరిగి ఉద్భవించాడు. ఈ ఐరావతం, కల్పవృక్షం మొదలయినవన్నీ స్వర్గంలోచేరినయి అప్సరసలూ అక్కడికే చేరారు. స్వర్గం ఎవరికొస్తే వారికి చెందుతాయి అవన్నీ.అప్పటికవి రాక్షసుల వైనై.

కొంతసేపటికి లక్ష్మీదేవి ఉదయించింది. విషయాలను కాదని నిల్చిన మనసుకు ఈస్వర్గ సంబంధమైన జంతువులు, అప్సరసలు కామ్యమైనవి సంతోషాన్నిస్తవని సూచన. లక్ష్మి అంటే సౌభాగ్య-అదృష్ట పూర్వమైన సత్ఫలమని అర్థం ఈమె ఉదయించడంతోనే ఇంద్రాదులామెను భజించి స్నానం, పీఠం, పాద్యం ఇచ్చి అర్చన చేశారు. ఆమె ఎక్కడ ఉంటుంది? [illegible] ఉదయించింది. అందరూ మనసును మందరగిరి [illegible] తో నుంచుకొన్న [illegible] నతమే అందుకని ఆమె [illegible] స్వయంగా వరుడిని ఎన్నుకొంటున్నది. నియ [illegible] మానియమైతే [illegible] నతమే-కాని అందరికీయామె [illegible] ఆమె సౌభాగ్యం తనకి వస్తే బాగుణ్ణ మనుకొంటూనే [illegible] విష్ణువు మాత్రం సర్వ సౌభాగ్యాలూ తనకున్నవాడై [illegible] నిర్లిప్తంగా ఉన్నాడు. లక్ష్మి ఇతన్ని గ్రహించింది. ఆమె [illegible] విష్ణువుకు పుష్పహారం వేసింది. భాగ్యం, సౌభాగ్యాలు [illegible] భగవంతుడి అనుగ్రహంతో చూసే ఇతర్లకు ప్రసాదిస్తూ ఉంటున్నవాడు. సముద్రుడు విష్ణువుకు కౌస్తుభమిచ్చాడు,

[illegible] అర్థాంగ[illegible] దానవులు [illegible] కలిగింది. ఇక ముందు వచ్చే కన్యను మేము గ్రహిస్తామన్నారు. అప్పుడు 'వారుణి' అనే యామె పుట్టింది. దానవులు ఆమెను గ్రహించారు. ఇంతమాత్రం కదలిక [illegible] పోలేం దిన దేవదానవులకు లక్ష్మీ దేవిని చూడడంతో మత్సరము [illegible] ఇది [illegible]? [illegible] లక్ష్మిని చూచి, తమ [illegible] దానవులు. [illegible] వారు గ్రహించి [illegible] తృప్తిచేసికొన్నారు. తబ్బిబ్బు లాంగానే మనుష్యులను [illegible] ఇక్కడా చూస్తాం.

సముద్ర మథనం సాగుతోంది. చివరకు ధన్వంతరి అమృత కలశంతో పాటు కడలిలో ఉద్భవించింది. అమృతం అందీనాడు దానవులకు [illegible] ఉన్న [illegible] కనుక [illegible] అమృతం కోసమే [illegible] చేసినంతో పాటు పడుతుండగా చేతి కొట్టుపోతే [illegible] ఐరావతా [illegible] గ్రహించుకు [illegible] సందేహంతో వెంటనే [illegible] పైన [illegible] మన కు అమృతమూ [illegible]

దేవతలు అయ్యో! అమృతం [illegible] పోయింది అని గోలపెట్టారు. ఇక భగవంతుడే [illegible] గ్రహించాలి అమృత [illegible] తప్పరక్షించే వాడెవరూ [illegible] ఇలాంటి సమయంలో అమృత కలశాన్ని నేను [illegible] చేసేను

పట్టుకొంటానని దైత్యులు చేతులు మార్చుకొంటున్నారు. భగవంతుడిచ్చిన జ్ఞానంతో కూడిన భక్తే అమృతమయి యుండగా భగవంతుని మాట విడిచి-నేను పట్టుకొంటాను-నేను పట్టుకొంటాననుకొని దూకుతున్న వాడికి ఆ అమృతం వని చేస్తుందా? ఉపయోగిస్తుందా? దేవతలను గూడ రావాలి దీని తో భాగం మనకే రాగదానికి సిద్ధమై అని కూడ వాళ్ళతో కొట్లాడుతున్నారు. అయినా సంకులం సందడి తగ్గుటలేదు.

శ్రీ మహావిష్ణువే మోహిని ప్రదానం

అందుకే విష్ణుమూర్తే మోహినీ స్వరూపుడై రావాల్సి వచ్చింది. కరకు తెలివిగలవారు మగవారు మాత్రమేనని మనం ఈ కథలో అనుకోవారు లేరు. ఈ భగవంతుడే వారంతా మగ వారే గనుక వారి నారు రంచి వారి వారి మనో దార్ఢ్యతను పరీక్షించ డానికి కవ్వట్లు, మోహినీ స్త్రీ వేషంతో వారందరి మధ్యనూ విష్ణు ప్రత్యక్షమైనాడు. ప్రత్యక్షమంటే పంచేంద్రియాలకు శృంగారం కావటం! కంటికి ఆ మోహిని అపుడు ఉన్నది. ఆమె మాటలు చెవికి వినిపిస్తున్నాయి. ఆమెనుంచి సువాసనలు ముక్కుకు తెలుస్తున్నాయి, తాకితే ఆమె శరీరం అత్యంత మైన స్పర్శ సుఖాన్నిస్తోంది. ఆమె అమృతాన్ని దానిస్తానం టోంది. ఆ దానికి పోటి ఏముంటుంది?

అత్యంత ముఖ్యమైన విషయం ఒకటుంది శ్రీలక్ష్మి సముద్రంతో ఉదయించినప్పుడు ఆమెకూడా ఈ మోహిని రూపానికి సరిసమానమైన అందంతోనే ఉదయించింది. దానా దేవదానవులూ మానవులూ ఎవరూ మోహినిని చూసిన దృష్టితో

ఆమెను చూడలేదు. ఆమెను అర్పించాడు, సభచేశారు. స్వయం వరమన్నారు. నాకు, నాకు, అని పోట్లాడుకోలేదు. కాని ఇప్పుడీ మోహినిని చూచిన క్షణాన వారి మనసులు చలిస్తున్నాయి ఎందుకని?

ప్రతి వస్తువును చూచే ఇంద్రియాలన్నీ ఒకే ఒక గుర్తి కాని ప్రతి వస్తువునూ యథార్థంగా చూసేది మనసు! ఈ చూడటంలో రెండు దృష్టులున్నాయి. ఒకటి-సర్వమూ భగవన్మయమై యుండటంచేత ఈ కనపడంది భగవంతుడేననీ అతడు ఈ వస్తురూపంలో కనుపడుతున్నాడనీ చేసే భావన. రెండోది- ఈ వస్తువ 'నా' కెంతవరకుపయోగిస్తుంది నా ఇంద్రియ తృప్తి నెంతవరకు కలిగిస్తుందని చూడటం! దేవదానవులు లక్ష్మిని చూచిన సమయాన, వారి మనసులు అమృతంకోసం జెంగ పెట్టుకొని వేచి ఉన్నాయి ఆ అమృత మేదో తమకు ఈ మథనం వల్లనే రావాలి. లక్ష్మి వచ్చిం తర్వాతు. అమృతం మరి-వస్తుందా అని యోచిస్తున్నారంతా మనసులు ఇంద్రియ తృప్తిమీదలేవు. భగవంతుడు చెప్పిన అమృత ప్రాప్తిపై ఉన్నాయి. అందుకని నిర్లిప్తంగా స్వయం వరంలో యెవరినామె వరిస్తే వారికే ఆమె చేరుతుంది అని ఊరుకొన్నారు

ఇప్పటి పరిస్థితి వేరు. మోహిని సముద్ర మథనం నుంచి వచ్చిందికాదు. అమృతం ప్రాప్తించిం తరువాత వచ్చిన జవ్వని. అమృతం తమకు కలిగించి గనుక ఇక తిరిగి ఇంద్రియాదుల తృప్తికి తంటాలు పడుతారు. మనసును

ఒకానొక ఆశయంపై-ఉత్కృష్టమైన, భగవత్పరమయిన లక్ష్యంపై నుంచినప్పుడు మనసు ఇంద్రియ తృప్తి విషయంపై లగ్నం కాదు. అందుకే ఎల్లప్పుడూ భగవన్నామ సంస్మరణం చేయుమనటం!

దేవతలు అమృతం తమ చేయి జారిపోయిందనంగానే తామెలాగూ రాక్షసులకు ఓడిపోతున్నవారేగనుక వారితో పేచీ పడి అమృతభాండం గ్రహించే అవకాశం లేదని తెలిసి, కేవలం ఆ నారాయణ మూర్తే వచ్చి తమను రక్షించాలి అనే భావనలో ఉన్నారు. మోహినిగా భగవంతుడవతరించిన క్షణాన దైత్యులు సుఖాన్ని ఆస్వాదిస్తూ అమృతం ఎవరికి వారు త్రాగెయ్యాలని కొందరూ దేవతలకు కూడ ఇవ్వాలి కదా అని ఎదుటివానినుండి ఆ భాండాన్ని గ్రహించేవాళ్ళు కొందరూగా ఉన్నారు. వారికి భగవదనుగ్రహమనేది అమృత ప్రాప్తికి అవసరమనే భావమే లేదు. దేవతలు మోహిని కేవలం విష్ణువేనన్న భావనను కలిగి ఉన్నారు. రాక్షసులకు ఆ భావనే రాలేదు. పైగా ఆమె శృంగార చేష్టలు తమ ఇంద్రియ తృప్తి కలిగించడానికేనని భావిస్తున్నారు.

రాక్షసులకప్పుడు కావలసింది ఈ మోహిని అనే సుందరాకృతి నుండి వచ్చే హావభావ విలాసమైన శృంగార రసమే కాని తమ కప్పటికే అంది తమ వశంలో ఉన్న అమృతంకాదు. భగవానుడు ఎవరికేవి అవసరమో వారికవి అనుగ్రహిస్తాడు. రాక్షసులు ఆ అమృత భాండాన్ని ఆమె పరం చేసి నీ చేతిమీదుగా మాకూ దేవతలకూ విభాగించేసి

ఉపదేశించదలచుకొన్నాడు. ఐతే రాక్షసులు ఆమెలో కూడిన శృంగారాన్ని మాత్రం కోరుకున్నారు అమృతం తమకు అక్కర లేదనే దృష్టి లేదు అమృతంపై ఆసక్తికంటే శృంగారంపై ఆసక్తి [illegible] కెక్కువై వారికి చేయి జార్చింది.

దేవతలకి అసలు ప్రధానమైన ఆధ్యాత్మిక దృష్ట్యా, భాగవత దృష్ట్యా నిరంతర భగవచ్చింతనా స్థితే. దేవతలు కష్టాల్లో ఉన్న కారణంగా "భగవానుడా! మా మొర్లు గమనించి మమ్ము ద్ధరింపుమంటున్నారు. రాక్షసులా స్థితిలో లేరు. వారికి భగవచ్చింతనం మనసులోంచి తప్పుకుపోయిందని అర్థం. ఇది పరమార్థైకత్వం! .... ఇదీ కథ.

మోహిని [illegible] శ్రద్ధగా [illegible] అంద జేస్తూ ఉంది. [illegible] రాక్షసులూ దేవతలూ [illegible]మై నిలిచారు. [illegible] అలా [illegible] ఉన్న దామె. [illegible] చూస్తున్నారు. దేవతలకు అమృతం పోస్తూనే ఉంది. దేవతలు ఆమెను విష్ణు భగవానుడేనని దోసిళ్ళు పట్టి త్రాగుతున్నారు. మోహినీ ఒక కాంత అను కున్న వాళ్ళకు పోయకనే, "దానవులకు పోయద్దా" అంటూ అటు ప్రక్కకు వెళుతున్నదామె. దానవులు ఆమె కుచ కుంభాల ఉన్నతికి వయ్యారాంగ దృష్టికి తామే విహ్వలులై దోసిళ్ళే పట్టలేదు. వారికి ఆమె మూల విరాట్టయిన భగ వంతుడనే దృష్టి లేంది అమృతమెలా చేతికొస్తుంది? అంటే, భక్తి ఎలా కలుగుతుంది. ఒయ్యారాలు చిలికించి పోన్యతనం శృంగారాన్ని చిమ్ముతుంటే ఆమె దేవతల్లో భక్తి చేస్తున్న

బ్రతుకగలిగిన ఆ తల 'రాహు' వనే పేరుతో తమస్సు రూపంలో వచ్చి తాను దైత్యుడని మోహినికి తెలియజేస్తూ తనపై ప్రకాశించిన సూర్య చంద్రుల్ని పర్వదినాల్లో నియమ ప్రకారం ఆవరించి బాధిస్తున్నాడు. అతడికి శక్తి-జ్ఞానశక్తి-ఉందా లేదా? ఉంది అనే అనాలి. అందుకే మింట వెలిగి-కాదు వెలగలేకపోయినా - ధూమరాకావల్లే ప్రకాశవంతుల్ని ఆవరించి ప్రకాశం తనలోనే ఉందని సంతృప్తి పడుతున్నట్లు అనిపిస్తుంది.'

ఓహో అమృతం అంటే జ్ఞాన శక్తి అనటంలో ఇంత భావమున్నదా?

82. దేవాసుర యుద్ధం

అమృతం లభించినందుకు దేవతలు తృప్తులై ఉన్నారు. కాని దానవులు ఆ అమృత భాండంలోని పదార్థం తమకు ఇవ్వలేకపోయిన ఆ మోహినిపై క్రోధం తెచ్చుకొన్నారు. ఆ మోహిని ఎవరోకాదు. కేవలం దేవతల్లో ఒకడనుకొనబడే విష్ణువని తెలిసి దేవతలంతా తమను మోసగించారనే అభిప్రాయ పడ్డారు. దేవతలపై యుద్ధం ప్రకటించారు.

దేవతలు అందుకు తామివ్వుడు సిద్ధం కాగలమని తలచి పెద్ద సేనతో దానవుల కెదిరిగా నిలిచారు. మహాహవం జరిగింది. సాధారణంగా తమతమ బలాలపై నాధారపడి యుద్ధం చేసినవంతసేపున్నా రాక్షసులు ఓడిపోతూ వచ్చారు. వారికి వ్యశక్తితో పోరే ధైర్యంలేక మాయా నిర్మాణం కలిగించిన

బ్రతుక గలిగిన ఆ తల 'రాహు' వనే పేరుతో తమస్సు రూపంలో వచ్చి తాను దైత్యుడని మోహినికి తెలియజేస్తూ తనపై ప్రకాశించిన సూర్య చంద్రుల్ని పర్వదినాల్లో నియమ ప్రకారం ఆవరించి బాధిస్తున్నాడు. అతడికి శక్తి-జ్ఞానశక్తి ఉందా లేదా? ఉంది అనే అనాలి. అందుకే మింట వెలిగి-కాదు వెలగకపోయినా - ధూమరాకావల్లే ప్రకాశవంతుల్ని ఆవరించి ప్రకాశం తనలోనే ఉందని సంతృప్తి పడుతున్నా డనిపిస్తుంది.'

ఓహో అమృతం అంటే జ్ఞాన శక్తి అనటంలో ఇంత భావమున్నదా?

82. దేవాసుర యుద్ధం

అమృతం లభించినందుకు దేవతలు తృప్తులై ఉన్నారు. కాని దానవులు ఆ అమృత భాండంలోని పదార్థం తమకు ఇవ్వకపోయిన ఆ మోహినిపై క్రోధం తెచ్చుకొన్నారు. ఆ మోహిని ఎవరోకాదు. కేవలం దేవతల్లో ఒకడనుకొనబడే విష్ణు వని తెలిసి దేవతలంతా తమను మోసగించారనే అభిప్రాయ పడ్డారు. దేవతలపై యుద్ధం ప్రకటించారు.

దేవతలు అందుకు తామివ్వుడు సిద్ధం కాగలమని తలచి పెద్ద సేనతో దానవుల కెదిరిగా నిలిచారు. మహాహవం జరిగింది. సాధారణంగా తమతమ బలాలపై నాధారపడి యుద్ధం చేసినవంత సేపున్నూ రాక్షసులు ఓడిపోతూ వచ్చారు. వారికి వ్యక్తితో పోరే ధైర్యంలేక మాయా నిర్మాణం కలిగించిన

ఈ మాయలకు కారణ మెవరివలనో - ఎవరు యుద్ధం చేస్తున్నారో తెలియక మాత్రతో ఎంత యుద్ధం పట్టుదలతో చేయగలిగారు.

ఇంద్రుడు బలితో పోరాడుతూ అతన్ని సంహరించాలని వజ్రాయుధాన్ని ప్రయోగించే ప్రయత్నం చేశాడు. దానవులంతా నివ్వెరబడి పడిపోయినారు. ఇంద్రుడు తన ప్రతాపాన్ని ప్రకటిస్తూ, "ఓ బలీ! సాహసించకు. కార్యవంతుడు పోరాటంలో పాటుపోలేడు. నీ తెలివి చూపుతాను. జాగ్రత్తపడు" అంటాడు. అందుకు బలి, "పిచ్చివాడా! గెలుపూ ఓటములు నీ చేతిలో ఉండవయ్యా! అవి భగవంతుని అధీనం. గెలిచినా సంతోషించను. నీ శక్తిసామర్థ్యాలవల్ల నువ్వు గెలవడు. ఓడిపోవటం నేను అవమానం అనను. గెలిచినందువల్ల నీకేమీ కాదు. దేవుడు వేయించే బొమ్మ అనుకొన్నావా? సుఖదుఃఖాలు దేవతలాంటి వాళ్ళకు కూడా ఉండేవేనా!! ఇలా అంటూ బాణాన్ని వేసి ఇంద్రుని శరీరంలో నాటించాడు. ఇంద్రుడు వజ్రాయుధాన్ని ప్రయోగించాడు. బలి నేలపై పడిపోయినాడు

అప్పుడు జంభుడు అడ్డువచ్చి ఇంద్రునితో పోరాట మారంభించాడు. మాతలి అనే రథసారథిని పడవేశాడు. ఇంద్రుడు మళ్ళీ వజ్రాయుధం ప్రయోగించి జంభుని చంపేశాడు. ఈ సంగతిని విన్న జంభుని సోదరుడు మహా వేగంతో వచ్చి దేవతలందరి ఒళ్ళు తూట్లు పడగొట్టాడు. రాక్షసులు బాణాలు వేసే వేగం అంతులేకుండా ఉంది. బాణాల్లో మొత్తం దేవవ్రాతం చిక్కుకొని పోయింది.

83. మోహినీ మాయా విభ్రమం

శివుడు జితేంద్రియుడు. జితేంద్రియుడెవరో అతడు వాస్తవాన్ని తెలిసినవాడు. ఎందువల్లనంటే ఇంద్రియాలు తనకు ఇష్టమైన యావతో మనసును లాక్కుపోతున్నప్పుడు మనసు కూడ ఇంద్రియాలు చూపుతున్న విధమే సరైందనే భ్రమలో పడిపోతుంటుంది. అలాగాకుండా ఉండాలంటే మనస్సు ఇంద్రియాల్ని జయించినప్పుడే సంభవమవుతుంది. శివుడు ఇంద్రియాలను జయించిన కారణానే అతడికి భ్రమ అనేది కలుగదని ప్రథ !

శివుడు ఒకసారి మోహినీ రూపంతో హరి దైత్యుల్నిం దర్శి విమోహింపజేసి అమృతాన్ని దేవతలచే సాన్పాటింప జేశాడన్న విషయం ఎవరో చెప్పారు. విషం త్రాగి దేవదానవుల్ని పరిరక్షించిన శివుడు అమృతం కోసం వచ్చి దేవతల్లో చేరలేదప్పుడు. అతడికి అమృతం స్వతస్సిద్ధమై ఉన్నదే. అతడి కెల్లప్పుడూ గంగ వద్దన్న మొక్కుతే పనిగా ఉంటున్నప్పుడు గంగకే అమృతం అవసరమే కానీ గనుక! ఇంతకూ విష్ణుభగవానుడు స్త్రీ రూపం ధరించి అంతటి మహాకార్యం చేశాడని వినేసరికి శివుడికి కుతూహలం కలిగింది. ఎంత ప్రమాదంవైన స్త్రీరూపం ధరించిన మోహినీ అయినా పరమాత్ముడే! ఓహో నేను చూడలేదే. నేను చూసినట్లయితే ఆ మహానుభావుని శక్తి లోటులా ధ్యానించవాని ననుకూలం కదా యేదే. అనుకొన్నాడు నేను వెళ్ళి ఆయన్ని అర్థించినచో తిరిగి నాకు ఆ సొగసు చూపడా? ఆ రూపం నన్ను విభ్రమపెట్టి వేసి వేయనీయనుగాక. స్థిర చిత్తంతో ఉంటాను. అనుకొన్నాడు.

చాలాసేపు ఆ మోహినీ మూర్తి హావభావాలు చూస్తూనే మెత్తనై పోయినాడు శివుడు. ఎగురవేసిన బంతి తిరిగి అందుకోబోయింది మోహిని. అడుగు ముందుకు వేసి దాన్ని పట్టుకొనే సమయాన గాలికి ఆమె పమిట జారింది. పమిటను సరిచేసుకుంటుండగా చీరముడి కూడ జారింది. అప్పుడు సిగ్గు అనేది రక్షణ కొన్నిచోట్ల ఆమె సర్వాంగాలపైనా ఆచ్ఛాదించింది. శివుడి మనసుకూడా ఆ ఆచ్ఛాదనను లోపలే చేరి పట్టుకొని గాఢ ప్రణయభావాలతో పాటు ఆయన మనసులో లేనేలేదు. మనసు ఎటు వెళ్తే అటే శరీరంకూడ వెళ్ళే కారణంవల్ల శివుడి పాదాలు ఆ మోహిని వెంటబడ్డయి. ఆమెవెళ్ళి చెట్టుచాటున దాక్కున్నది. ఆయన తనవెంట రావడం చూసి ఆమె దూరం పారిపోతోంది. అదేపనిగా వెనుకనే మగ పిచ్చిగా శివుడు ఆమె వెంట పరుగెత్తుతున్నాడు.

శివుడు తన స్వస్థితి నొదలి రూపం అనే ఇంద్రియాత్మకమైన భ్రమతో కూడి ఆమెను పట్టి కౌగలించే త్వగింద్రియం ద్వారా కూడ ఏదో సౌఖ్యమందాలనే భ్రమతో పడ్డాడు. ఇంతలో రేతస్ఖలనమైపోయింది శివునకు. మరి మోహినీ రూపం కనుమరుగై తప్పుకున్నట్లు అనిపించింది. శివుడు ఆగిపోయినాడు. నవ్వుకున్నాడు. ఓహో! ఆమె “శ్రీహరేను” అనే సంగతి క్షణంలో మరచానే! ఇదా మోహింపజేయటం! ప్రభో నమస్సులు అన్నాడు.

రేతస్సు పడుతూవెళ్తున్నప్పుడు క్రిందపడిన ప్రదేశాలు వెండి బంగారాలుగా గుర్తులు అవుతున్నాయి. జరిగింది నిజమా? కలా? జగత్తులో స్పష్టమైన సత్యంకాదా?

అయినా హరి, హరునితో అంటున్నాడు : దేవోత్తము డైన శివా ! నీ ఒక్కడవే నా మాయలో మునగక నిల్చి ఉన్నావు ఇతరులెవరూ తమకు ఉపయోగించే ఏ వస్తువునూ, మనిషిని కూడా, చూచి ఉపయోగించుకోవాలనే ఆసక్తితో ఉంటారు గాని ఆ వస్తువు సత్యాత్మకమైన వస్తువుగా గుర్తింపు కోరు. నీవొక్కడవె అలా తెలియగలిగావు అన్నాడు. కాని శివునకు తెలుసు ఆ పరమాత్మకు కూడ తన స్థైర్యమెలాటిదో తెలుసని! దానికి ఈ వెండి బంగారాలే సాక్షి!

ముగిస్తూ శుకుడంటున్నాడు :

ఎలమిన్ దైత్యుల నాడు రూపమున
మోహింపించి పీయూషముం
జలితాపన్నులకున్ సురోత్తములకుం జక్కన్ విభాగించి ని
ర్మల రేఖన్ విలసిల్లు శ్రీ విభుని దన్యాయాన ధూరావనుం
దలతున్ మ్రొక్కుదు నాత్మలోన దురితధ్వాంతోగ్ర
దీపంబుగన్ (412)

ఇంతవరకు ఆర్గురు మనువులూ- వారి కాలంలో పర మాత్మ అవతారాలూ శ్రీ శుకుడు చెప్పాడు. తమనాటి మనువు వైవస్వతుడు. అతడే కలియుగంలో ఇప్పుడూ మనువు వున్నాడు.

84. వామనావతార కారణం

పరీక్షిత్తు శ్రీశుకునితో— "బలిని భగవంతుడెందుకు అర్థించాడు పాదత్రయమాత్రపు భూమిని? చివరకు ఆ పర మాత్మ ఆ దానమిచ్చిన బలిని పాశబద్ధుణ్ని చేయడమెందుకు జరిగింది- అని ప్రశ్నిస్తాడు.

అందుకు శుక మహర్షి చెప్పారు: దేవదానవ యుద్ధంతో వజ్రఘాతం వల్ల బలి పడిపోయినా శుక్రుని అనుగ్రహం చేత బ్రతికాడు. అందుకు బలి గురువైన ఆ శుక్రునికి మహాభక్తి చేశాడు. ఆయనను సంప్రదించి విశ్వజిద్యాగం చేశాడు. ఆ యజ్ఞంవల్ల బలి ఒక గొప్ప రథం, సూర్యుని అశ్వాలతో సమానమైన గుర్రాలూ, కంఠీరవం గుర్తుతో ఉన్న ఒక ధ్వజం, ఒక దివ్యమైన ధనువూ, కవచం వీటిని అగ్నిద్వారా పొందాడు. ప్రహ్లాదుడే వచ్చి ప్రత్యక్షమై ఆయనకు ఒక పద్మాల మాలనిచ్చాడు. శుక్రుడే ఒక శంఖాన్ని ఇచ్చాడు.

ఆ బలిచక్రవర్తి విప్రులకు ఎన్నో దానాలు ఇచ్చి తృప్తి పొందించాడు, పెద్దలకు నతి చేశాడు. అంతస్సుతో అత్యంతమైన భక్తిని సంతరించి విశిష్టులయిన దేవతల్ని భజించాడు. ప్రహ్లాదుని సన్మానను పొందాడు. వీటితో అనంతమైన తేజాన్ని పొందాడు. ఇతడు చేసిన కర్మలన్నిటిలో అతడి అంతస్సు పవిత్రమై మెట్టు నెక్కింది. అగ్నిదేవుడి ద్వారా యాగ సందర్భంలో రథం గుర్రాలు ధ్వజ ధనాక

వల్ల పొందాలంటే అంతరంగికంగా ఉన్నతిని బలి చేసి హితంగా పొందాలని అర్థం.

కర్మలు చేసే అంతస్సు పవిత్రమై మెట్టు నెక్కాలంటే ఇక్కడ ప్రధానం కాదు. శుక్రుడ్ని పూజించటం బ్రహ్మచర్యాన్ని పాటించడం వంటిది. అతను నూరు అశ్వమేధయాగాలు చేశాడంటే అర్థం నూరుసార్లు అంతఃకరణశుద్ధిని పొంది ఉన్నతి పొందాడు అని.

నూరు అశ్వమేధాలు చేసిన వాడు ఇంద్రుడవుతాడని వాదముంది.

ఇంద్రపదవినందిన బలి, ప్రాప్తమైన స్వర్గాన్ని జయించాలని కోరి, స్వర్గరాజ్యాన్ని ముట్టడించాడు. దేవతలు భయపడిపోయి వెళ్ళి బృహస్పతిని ప్రత్యుపాయమేమిటని అడిగారు. ఇంద్రుడు బలి స్వర్గంపైకి వస్తుండగా చూశాడు. ఇంత తేజస్సుతో వచ్చాడని ఆశ్చర్యపోయాడు. తనను వేధించే శత్రువులు చేస్తూనే ఉన్నారు. ఇతడ్ని బ్రహ్మయినా గెలవలేడని అనుకొంటున్నాడు. ఏం చేయాలని ఆలోచిస్తున్నాడు. ఈ రాజ్యాన్ని ఇచ్చేయడమెలా - పోనీ యుద్ధం చేయడమెలా గెలవడం అసంభవమే! వస్తే బాగుండదన్నా కాదనే అవకాశం కూడా లేదే! అనుకొంటున్నాడు. అప్పుడు బృహస్పతి చెప్పాడు

ఈ బలికి భృగువంశ్యులైన బ్రాహ్మణులు బ్రహ్మతత్త్వవేత్తలు ఈ సంపదనిచ్చారు - బ్రహ్మతత్త్వవేత్తలు అంటే బ్రాహ్మణులే ("బ్రహ్మవిద్బ్రహ్మైవ భవతి")

ఆ బ్రాహ్మణుడిచ్చిన సంపద ద్రోహంగా ఉండే సంపదకాదు. ఇతరుల అంగళ్ళలో చేరి ఉన్న సంపద అది! అతడాస్థితిలో ఉన్నంతవరకూ నీవు గాని నీ కంటె గొప్పవాడు గాని అతని ఏమీ చెయ్యలేరు.

ఇప్పుడతడు నీ రాజ్యాన్ని కోరుతున్నాడు గనుక నీవు స్వర్గాన్ని వదలిపోక తప్పదు. ఆతడి స్థితి జారినదై అతడు బ్రాహ్మణ శ్రేష్ఠులను అవమానించినప్పుడే నువ్వు తిరిగి నీ రాజ్యాన్ని పొందడానికి అవకాశం! అని బృహస్పతి చెప్పాడు. ఆ సలహాప్రకారం స్థితిలో ఇంద్రుడూ దేవతలూ స్వర్గాన్ని విడిచి వెళ్ళి ఎక్కడో దాగి స్వరక్షణ చేసుకొన్నారు. బలి స్వర్గాన్ని ఆక్రమించుకొని రాజ్యం చేస్తున్నాడు.

అలా దైత్యులతో [illegible] జీవితాలు గడుపుతున్న దేవతల్ని చూసి అదితి ఎంతో గాఢంగా దుఃఖించింది. భర్త అయిన కశ్యపుడు ఎక్కడో సమాధిలో ఉన్నాడు. కొన్నాళ్ళకు ఆయన [illegible] తిరిగి వచ్చాక భార్య చిన్నవదనం తో ఉండటం గమనించాడు. అప్పుడామెతో అంటాడు కాశ్యపుడు [illegible] గ్రహించాడిప్పటి విషయాలన్నీ ఉన్నాయి.

"ఈ దైన్యస్థితి నీకెందుకు వచ్చింది? బ్రాహ్మణులకు లేక అతిథి సత్కారం జరగటంలేదా ఇంట్లో? దేవతల్ని పూజ చేస్తున్నారా? నీ బిడ్డలు ధర్మాన్ని నడుపుతున్నారా?

లాగు అనేకమైన [illegible] మనమీద వేసుకో నక్కర్లేదుట! ఎ[illegible] గనుక! వచ్చేపోయే ఈ కష్టసుఖాలకు చింతించవలసిన అక్కర్లేదుట! కాని ఆలోచితమైన కార్యం ఏమిటని అడిగావు కనక చెప్తాను విను: అన్నాడు.

ఏ కష్టాలకీ నా [illegible] సేవించడ మొక్కటే [illegible] ఇప్పుడు నీకు [illegible] వ్రతాన్ని ఉపదేశిస్తాను: దాన్ని ఫాల్గుణ శుద్ధ పాడ్యమినుండీ పన్నెండు రోజులు [illegible] సమర్పణంగా చెయ్యి. నారాయణుడు నీకు ప్రత్యక్షమవుతాడు. అన్నాడు కశ్యపుడు. ఆ వ్రత విధానం చెప్తున్నాడు.

౫౯ పయోభక్షణ వ్రతం

పయో భక్షణ [illegible] పూర్వం ప్రజాసృష్టి [illegible] చెప్పాడు. దాన్ని నీకు [illegible] ఫాల్గుణ [illegible] శుద్ధ పక్షంలో పన్నెండు [illegible] సాక్షాత్ భక్తితో పవిత్రతతో [illegible] చెయ్యాలి. ఆ సంబంధించిన మంత్రాలు నేను చెప్తాను విను.

శ్లో॥ తం దేవ్యాది వరాహేణ రసాయాః స్థానమిచ్ఛతా
ఉద్ధృతాసి నమస్తుభ్యం పాప్మానం మే ప్రణాశయ

శ్లో॥ నివర్తి తాత్మ నియమో దేవమర్చేత్ సమాహితః
అర్చాయే స్థండిలే సూర్యే జలేవహ్నౌ గురావపి.

ధ్యానమ్

శ్లో॥ నమస్తుభ్యం భగవతే। పురుషాయ మహీయసే
సర్వభూత నివాసాయ। వాసుదేవాయ సాక్షిణే.

శ్లో॥ నమోఽవ్యక్తాయ సూక్ష్మాయ ప్రధాన పురుషాయ చ
చతుర్వింశ గుణజ్ఞాయ గుణసంఖ్యాన హేతవే॥

శ్లో॥ నమోద్విశీర్ష్ణే త్రిపదే। చతుశ్శృంగాయ తంతవే
సప్తహస్తాయ యజ్ఞాయ। త్రయీ విద్యాత్మనే నమః

శ్లో॥ నమశ్శివాయ రుద్రాయ। నమశ్శక్తిధరాయచ
సర్వ విద్యాధిపతయే। భూతానాం పతయే నమః

శ్లో॥ నమో హిరణ్య గర్భాయ ప్రాణాయ జగదాత్మనే
యోగైశ్వర్య శరీరాయ। నమస్తే యోగహేతవే

శ్లో॥ నమస్తే ఆది దేవాయ। దేవ దేవాయతే నమః
నారాయణాయ ఋషయే। నరాయ హరయే నమః

శ్లో॥ నమో మరకత శ్యామ। వపుషేఽధిగతశ్రియే
కేశవాయ నమస్తుభ్యం। నమస్తే పీతవాససే

శ్లో॥ త్వం సర్వ వరదః పుంసాం॥ వరేణ్య వరదర్షభ
అతస్తే శ్రేయసే ధీరాః। పాదరేణు ముపాసతే

శ్లో॥ అన్వవర్తంత యందేవాః శ్రీశ్చ యత్పాద పద్మయోః
స్పృహయంత ఇవామోదం। భగవాన్ మే ప్రసీదతు

ఈ మంత్రాన్ని హృషీకేశుని ఆవాహన చేసినమీదట
ఆయనను ముందుంచుకొని శ్రద్ధతో ఆయన పాదాలను కాళ

ఉత్పలాలతో ఆ మీదట పాలతో స్నానం చేయించి ఆ విభు వుకు వస్త్రం, ఉపవీతం ఆభరణం గంధం మాల్యం వగైరా పాద్య ద్రవ్య పూజా ద్రవ్యాలు ఆ పద్ధతి ద్వాదశాక్షర మంత్ర మైన "ఓం నమో భగవతే వాసుదేవాయ" అను స్మరిస్తూ చేయాలి. పాయసాన్నం, శాల్యాన్నాన్ని నైవేద్యమివ్వాలి. (శాల్యన్నం=బియ్యం) అందులో నేయి, బెల్లంవేసి, పై మంత్రంతో (ద్వాదశాక్షరి) నైవేద్యం అగ్నితో ఇవ్వాలి. పరమాత్మునకు నేయి బెల్లం సహా నైవేద్యమివ్వాలని అర్థం తర్వాత ఆచమనం, తాంబూలం ఇవ్వాలి. అప్పుడు 108 నామాక్షరాలు చెప్పి ఆ ప్రభువును స్తుతిచేయాలి. ప్రదక్షిణం చేసి భూమిపై సాష్టాంగ ప్రణామం శిరసా చేయాలి. ఆ తరు వాత ఆ మూర్తికి ఉద్వాసనం చెప్పాలి. ఇది పూజ తర్వాత అగ్నిలో హోమం చేసి ఇద్దరు విప్రులకు యథోచితంగా భోజనం పెట్టాలి. వారి అనుజ్ఞ పొంది మిగిలిన భోజనం సకుటుంబంగా తినేయవచ్చును. ఆ రాత్రియందు బ్రహ్మ చర్యం అవలంబించాలి.

తెల్లవారి స్నానం చేసి శుచియై తిరిగి ఆ విష్ణ్వర్పణం పత్నివారితో స్నానం చేయించి ఈ వ్రతంచేయాలి.

ఆ వ్రతం చేసి పూర్తికాగానే అగ్నిని అర్చించి హోమం చేసి బ్రాహ్మణులకు భోజనం పెట్టాలి. ఇలాగ పయో వ్రతాన్ని పన్నెండు రోజులు చేయాలి. హరి ఆరా ధనం హోమం, తర్పణం, బ్రాహ్మణ భోజనం ఇవి. ప్రతి పద్దినం పాడ్యమినాడు ఆరంభించి అప్పటినుంచి శుక్ల త్రయో దశి వరకూ చేయాలి.

ఈ రోజుల్లో బ్రహ్మచర్యం, అస్వప్నం, స్నానం, శ్రీషవణం కలిగి ఉండాలి. అన దానాపాలు మానాలి. భోగాలు మానాలి. ఏ భూతాలనూ హింసించరాదు. వాసుదేవుడే పరాయణమని చరించాలి. మహాత్ములను గౌరవించి పూజిస్తుండాలి. మొండితనం - వ్యతిరేకత పనికిరాదు. గురువులయిన వారికి జ్ఞాన సంపన్నులకూ నైవేద్యయుత భోజనం పెట్టి వస్త్రాభరణాలు గోదానాలు చేయడం మేలు. ఋత్విజులను సంతోష పెట్టాలి, వారిని ఆరాధించాలి. హరినారాధించాలి. గుణవంతులైన వారికి శుచి శుద్ధమైన అన్నంతో సంతోష పెట్టాలి. ఇతర బ్రాహ్మణులకూ యుక్తులైన వారికి అక్కడ చేరినవారికి కూడ అర్హతను బట్టి భోజనం దక్షిణాదులు సహా ఇవ్వాలి. దీనులకు కృపణులకూ కూడ భోజనం పెట్టి సంతోష పెట్టాలి.

విద్వాంసులు బంధువులతోసహా భోజనం చేసి నృత్త వాద్య గీతాలతో స్తుతులనూ స్వస్తివాచకాలనూ పఠించాలి. ఈ కథలనే చెప్పుకొంటూ ఈ పయోవ్రతమనే పేరుగల వ్రతాన్ని చేయాలి.

దీన్ని పితామహుడు చెప్పినదాన్ని నీకు చెప్పాను. కనుక నీవు ఇలా చేయాల్సింది, అన్నాడు.

అదితి, చెప్పిన ప్రకారంగా ఆ వ్రతం ఆచరించి నారాయణమూర్తిని భజించింది. పరమాత్మ ప్రత్యక్షమై నీ గర్భాన ఉద్భవించి దైత్యుల చేతి రాజ్యాన్ని హరించి దేవ

తం చేస్తాను మీ సద్భక్తి మెచ్చాను గనుకనూ మీరు నన్ను అర్థించారు కనుకనూ దుష్టులై దైత్యులు యాగ హవిర్భాగాలు కూడ గ్రసిస్తున్నారు కనుకనూ అలా చేస్తాను.

దుష్టులూ శిష్టులూ రెండు విధాలు ఈ సృష్టిలోని ప్రజలు. దుష్టత్వంవల్ల దుఃఖం వస్తూ ఉంటుంది శిష్టత్వంవల్ల రక్షణ దక్కుతూ ఉంటుంది. అంతేగాని సృష్టికర్తనైన నాకు భేద బుద్ధి లేదు ఈ రెంటిమీ ఉంచిలేదు. కనుక.

నీ తనయుని సేవింపుము నా రూపము మానసించినవతి
నీ గర్భా
గారంబువచ్చి చొచ్చెద గారాముల బెంపవమ్మ కరుణన్
నన్నున్ (491)

అదితి సంతోషించింది. కశ్యపుని గలిసి భగవానుని గర్భంలో ధరించి నవమాసాలు భరించి శ్రావణ ద్వాదశినాడు ఒక మహాముహూర్తాన అభిజిత్ లగ్నంలో శ్రీ వత్సవక్షుడూ పద్మాక్షుడూనై మకర కుండలాలతో సహా అలంకారాలతో సహా ఉద్భవించాడు. సిద్ధచారణ మునీశ్వర బ్రహ్మాదులు భగవంతుణ్ణి చూసి సంతోషించారు. బ్రహ్మస్తుతి చేశారు. సురలు పుష్ప వర్షం కురిపించారు భగవానుడు తన రూపమార్చి చిన్న పిల్లవాడై ఏడేండ్ల ప్రాయ వంతుడైన విధంగా అవుపడు తున్నాడు. అదితి ఆశ్లేషించి చనుపాలిచ్చింది. కశ్యపుడు ఓహో ఈ సర్వాత్ముడు మహారూపుడూ అయిన పరమాత్మ ఇన్ని నెలలు ఈమె గర్భంలో ఎలా ఇమిడి ఉన్నాడు? అను

కొన్నారు. ఏడేండ్లు ప్రాయంకలవాడై ఉన్నాడు గనుక ఉపనయనం చేశారు.

సూర్యుడే సావిత్రి నుపదేశించాడు బృహస్పతి యజ్ఞోపవీతాన్ని ఇచ్చాడు. కశ్యపుడు మౌంజిని. అదితి కౌపీనాన్ని భూమి కృష్ణాజినాన్ని ఇచ్చారు. దండాన్ని చంద్రుడూ, ఆకాశం ఛత్రాన్ని ఇచ్చారు. బ్రహ్మ కమండలాన్ని. సరస్వతి అక్షమాలికను [illegible] సప్తఋషులు దర్భల పవిత్రాన్ని ఇచ్చారు. యక్షరాజు భిక్షాపాత్ర నిచ్చాడు. భవాని పూర్ణభిక్ష పెట్టింది. సర్వ సిద్ధుల శక్తి తత్వమైన వామనమూర్తి [illegible] చేస్తున్నాడు.

86. వామనుడు

వామనుడు బ్రాహ్మణుల్ని అడిగాడు-దేశంలో దాతలెవరైనా ఉన్నారా. దానం చేయడంలో పేరుపడ్డవారు? అ! బ్రాహ్మణు [illegible] భిక్షాగ్రహణం మనమని చెప్పిన కారణం చేత [illegible] ప్రశ్నించాడు. [illegible] వాడు ఉన్నాడన్నారు. [illegible] చెప్పారు. [illegible] బలి చక్రవర్తి వద్దకు భిక్షుకుగాను బయలుదేరాడు.

దానం చేయటంలో నేనింతదానం చేస్తున్నాను. ఎప్పుడైనా ఇలా చేశారా అని గమనిస్తూ చేయడం ఒక రకం. రెండోది దానం చేసేవాణ్ణి నేనా? కాదు పరమాత్మే. సర్వత్ర

ఉన్నవాడు. ఈ దానం ఇచ్చిన పదార్థమే పరమాత్మ. దీనిని గ్రహిస్తున్నది పరమాత్మ! ఈ యా[illegible] చే[illegible] పరమాత్మ అనే భావంతో [illegible] ఇచ్చే [illegible] ఇంకో [illegible] తెలియ[illegible] [illegible] [illegible] [illegible] చేసినట్లో గంటు.

వామనుడు నాలుగు[illegible] [illegible] ఉంది. ఆస్తిని తన వక్షస్థలంలోనే కలిగియున్నా [illegible] చేసేవాడవు అని అడిగి భిక్షకు వెళ్ళినాడంటే అర్థం [illegible] తరగటం దాన వస్తువుల్లో తెలియకుండా [illegible] [illegible] హరించి మోక్షాన్ని ఇయ్యాలనేది [illegible].

[illegible] కొరకు
[illegible]

[illegible]
[illegible] (530)

అలా వామనుడు వెళ్ళి నర్మదానదికి దక్షిణం నుంచి ఉత్తరానికి దాటాడు. అక్కడ నర్మదా నది దగ్గర యజ్ఞ వాటికతో అశ్వమేధ యాగం చేయడం చూశాడు.

మహాతేజో వ్యక్తమైన [illegible] [illegible] ప్రకాశమానమైన [illegible] [illegible] తేజస్సుతో వచ్చాడు. ఓహో! ఈ వచ్చినవాడెవరు? సూర్యుడా లేక హరియా అనుకొన్నారు. ఈయన [illegible] ఈ కొత్తవానితో అగ్రాసనాన్ని పొందగలిగేదెవరు అనుకొంటున్నారు.

వామనుడు వేదాలు పఠించేవారితో పాటు అధ్వర్యమం
చేశాడు మరల్చక మంత్రాలను వినిపిస్తున్న అర్థం వివరిస్తు
న్నాడు అధ్వర్యుల చిట్టాలను చెప్పినట్లు వింటూ విమర్శ
పూర్వకంగా వింటూ విశ్వమిత్రులతో గబగబ
వేస్తూ బలి చక్రవర్తి దగ్గరకు వెళ్ళాడు. నెమ్మదిగా దర్పాన్వి
తంతో తన హస్తాన్ని చాపి—

స్వస్తి జగత్త్రయీభువన శాసన కర్తకు హాసమాత్ర వి
ధ్వస్త నిలింప భర్తకు నుదారపద వ్యవహర్తకున్ మునిం
ద్రస్తుత మంగళాధ్వర విధాన సమాహర్తకు నిర్జరిగళ
న్యస్త సువర్ణసూత్ర సహితాంగిన దానవలోక భర్తకున్.
(549)

అని స్వస్తి చెప్పాడు. జగత్త్రయీభువన శాసనకర్త
భగవంతుడు. అట్టి భగవంతుడు మొదట్లో ఒక ఉన్నవాడై
ఇంతటి స్వర్గం ఆక్రమించాడు గనుక సర్వమానవులనే
ఉద్దేశ్యమే మొదలుగా ఎంతో ఆనంది వస్తుంది
తెల్పుతుంది ఇక్కడ పారమార్థికమైన వివరించింది. ఇంతకీ వామన భగ
వంతుడే ముందుకువచ్చి ఉండగా విరించిని విధ్వంసం
చేసేవాడయ్యే ఇతడనే భేదభావాన్ని చెప్పి చెప్పినట్లు
మన మనకొంటాం పాపం ఈ బలి ఏం చేశాడని అతని
సర్వస్వం ఈ వామనుడు కాజేశాడు? అని. వామనుడు అతని
భేదభావాన్ని సహించని కారణం వల్ల అతడి గర్వానికి సిద్ధం
చేయడానికి గాను అతడి సహాయం చేసి వచ్చింది

వాడు. బలి ముందుగా పొగడి వెంటనే ఆరడి పొరపాటును సూచించి సభలోని భృగ్వాది మునుల్ని పలుకరించాడు.

బలి వెంటనే లేచి వామనుని తగిన ఆసనంపైనుంచి, తన భార్య తెచ్చిన ఉదకంతో ఆయన పాదపద్మాలను కడిగి తుడిచాడు. ఆ కడిగిన నీటిని తలపై జల్లుకొన్నాడు. ఆ తరు వాత ఇలా అన్నాడు: "బ్రహ్మచారీ! ఎవ్వరివాడ వెక్క డుంటావు? మీరు రావడంవల్ల నా కోరికలు తీరినయి అన్నాడు. ఏమిటి ఆయన కోరికలు? నూరు అశ్వమేధ యాగాలు చేస్తే ఇంద్రపదవని అదించే మాట నా స్వంతమేగాని ఆ కోరిక ఇంకెవరికి ఉన్నట్లు నెవ్వరెరెక్కడా. యాగాలు అశ్వ మేధ యాగాలను అసురనేత చేయిస్తున్నమాట నిజం. రాక్ష సుల ప్రోత్సాహంతో స్వర్గాన్నైతే ఆక్రమించటం లేదా. ఆ కోరిక ఎప్పుడో తీరిపోయింటనాలి. ఐతే ఇంకా ఇంకా ఉన్న కోరిక లేవి? అది ఇప్పుడు తీరుతున్నట్లుగా బలి ఏం అనుభూతి చెందుతున్నాడు? లేక అవి వట్టిమాటలా- ఈ రోజుల్లో నడిచే నాటకంలా?! అనిపిస్తుంది!

కాదు. అత్యంత ఉన్నతస్థితి చెప్పిన అతడికి కావాల్సింది మోక్షం! ఆ కోరిక తీరుతుందని ఆశిస్తున్నాడు బలి, దానం చేస్తే చేతిలో ఉన్న వస్తువు, డబ్బు ఎదుటివానికి పోతుంది గాని మనసులో కోరికలు తీరుతవా అంటారు. అది ఒక ధర్మ సూక్ష్మం. నీ ఇచ్చిన వస్తువు ఎదుటివానికి పోయినా ధర్మం అనే భగవంతుడు నీకేమి తక్కువ చేయడు నీ ఇచ్చిన దానికి

సహజంగా అప్పటి మనఃస్థితిలోని పవిత్రత అనే ఫలాన్ని కన్ను లకు కనపడకుండా ఇస్తుంటాడు. బలి కోరింది మోక్షమే. అందుకే వామనుణ్ణి చూచి నా కోరికలు తీరుతాయి అన్నది.

“తమకేం కావాలంటే దాన్నిస్తాను. ధనం, భూమి, గ్రామాలు భండారాలు హారాలు రత్నాలు గోవులు ఏమయినా సరే కోరండి” అంటున్నాడు. వామనుడు వింటున్నాడు ఓహో ఈ బలి నాకు వేటినో ఇస్తానంటున్నాడు- పైగా వస్తు వు తన్నుకుని పెట్టుకుంటున్నాడు. ఇవ్వేమిటి నా తినకానేది నేనా! ఓహో ఇతడి అజ్ఞానం చూసింది ఎలా బయటపడేది! నేనెవరిని అడిగాను గనుక చెప్తాను ముందుగా” అనుకొన్నాడు. అప్పుడు చెప్తున్నాడు.

ఇది నాకు నెలవని యేరీతి బలుకుదు నాకలోకపు నెందు
నుండనేర్తు
ఎవ్వని వాడనం జెప్పుదు నుమ్మతముగ నొంటివాడనై నడువ
నేర్తు-
నీ వరవతి యని యెట్లు వక్కాణింతు బూని ముప్పొకలంబోవ
నేర్తు
పతి నేర్పునది నేర్పునది యేల జెప్పంగ నేరుపులన్నియు నే
నేర్తు

ఒకడుగాడు నాకు నొరుడింక నేనొడు,
నొంటివాడ జుట్ట మొకడు లేడు

వీరియు దొల్లి కలఁడు చెప్పెద నాచెంకి
మునుసులందు దనము సొమ్ముయందు (558) అన్నాడు.

ఓహో! దానవరా! అంతకంటె వివరంగా ఎలా చెప్పేది? ఇతడు కేవలం పరమాత్మేనని తెలిసి యుండదా బలికి! తప్పక తెలిసి ఉంటుంది.

తన సర్వస్వం తానుగానే ఇచ్చివేయటమే ఆ స్థితిలో కర్తవ్యం. అంతే తప్ప – ఓ వామనమూర్తీ నీకేమి కావాలో కోరుకో నేనిస్తా అనే మాట అప్రస్తుతం; వచ్చినవాడు భగవంతుడని తెలిస్తే నీకు ఇంకేమీ అక్కర్లేదు కేవలం మోక్షమే కావాలని నీ వరగాలిగాని. నీకేం కావాలో నీవు కోరుకొమ్మంట మేమిటి? బలి ఎలా మోక్షం కోరుకొనే స్థితిలో ఉన్నవాడే! కాని అంతకు పూర్వం 'మీరే మడిగినా ఇచ్చేస్తానని' నే మాట ఒకటి అంతరం సృష్టించింది. అయినదగాలి తెయనీయాలి. తానే మిచ్చినా సర్వస్వ మిచ్చినా – నేనడుగ గలిగిందేదిగానే నేనే మాట కాకూడదుగదా! అదీ బలి స్థితి !!

అప్పుడు వామనుడు బలి తాత అయిన ప్రహ్లాదుని భక్తి పొగడి, మీ వంశంలోని వాళ్ళంతా గొప్పవారు అన్నాడు. మీ ముత్తాత హిరణ్యకశిపుడు విష్ణుమూర్తిపై పగబట్టి ఆయన పైకి వెళ్ళిన క్షణాన ఆ పరమాత్మ సూక్ష్మరూపుడై హిరణ్యకశిపుని హృదయాంతరాళంలోనే దూరి దాక్కున్నాడు. మీ తండ్రి తన ఆయువునే ఇంద్రునకు దానం చేశాడు, నీవూ తక్కువ వాడివేం కాదు. అందుకే ఇలా "ఏమైనా అడుగు ఇస్తా" నంటున్నావన్నాడు. 'రాజా! నేను ఒంటరివాణ్ణి నాకు

రెండు లేదా మూడడుగుల మేర భూమి చాలు. ఆ మాత్రమే నా కివ్వాల్సింది' అన్నాడు.

[illegible] [illegible] వర మూడడుగుల [illegible] [illegible] నే [illegible] [illegible] అనే. [illegible] కివ్వడు [illegible] మూడడుగులు [illegible]! అనుకొన్నాడు. [illegible] వత్సా! [illegible] [illegible]! నాయంత వాని దగ్గరకు [illegible] [illegible]! [illegible] [illegible] [illegible]? ప్రభూ [illegible] [illegible] మూడడుగుల [illegible] [illegible] అంటున్నాడు.

అప్పుడు వామనుడు [illegible] [illegible] [illegible] సంతోషించకపోతే [illegible] [illegible] మైన [illegible] [illegible] [illegible] పెట్టాలా? [illegible] [illegible] వాడు. అతడికి ఎప్పుడూ [illegible] [illegible] ఉంటుంది. సంతోషం లేక పోవటమే [illegible] [illegible] సంతోషం వల్లనే ముక్తి [illegible] [illegible] [illegible] [illegible] పెరిగే [illegible] [illegible] కూడ నశిస్తుంది. [illegible] [illegible] [illegible]? [illegible] [illegible] [illegible] అని (అర్థం) అంటున్నాడు.

అప్పుడా బలి అడిగిన దానం ఇవ్వడానికి ఉద్యుక్తుడై నాడు. అప్పుడు [illegible] ఉపక్రమిస్తున్నాడు.

[illegible]! [illegible]! [illegible] వచ్చినవాని నాడు తెలి [illegible] సర్వస్వం- [illegible] స్వర్గాన్ని ఇంద్రుడికి [illegible] ఇచ్చేస్తా నన్నావు! [illegible] ఆయన క్షణంలో త్రివిక్రముడై [illegible] వ్యాపించి కాళ్ళ [illegible] కొత్తేస్తాడు. 'నీకు [illegible] దానం చేయ కూడనిది [illegible]"

"అంటే [illegible] దానం ఇవ్వనని ఆయనతో చెప్పు [illegible] నేనంగీకరించను అన్న" [illegible] అన్నీ [illegible] దోషం [illegible] అన్నీ [illegible] మూం [illegible] వంచేదే! కనక [illegible] న్నాడు.

[illegible] బలిచక్రవర్తి చూస్తున్నాడు [illegible] ఉండగా మూగ [illegible] "ఇస్తానని ఇవ్వకపో [illegible] ఉండనని శుక్రునకు బాలి గట్టిగా సమాధానం చెప్పాడు.

99. పూరువంశం

శ్రీ శుకుడు పరీక్షితుకు పూరువంశ్యుల కథలను చెప్తూ ఈ వంశంలోనే రాజర్షులూ బ్రహ్మవంశ్యులూ ఖ్యాతి కలిగారన్నాడు (అ. 20 శ్లో. 1). ఒకే వంశంలో వివిధ వర్ణస్థులు పుట్టటానికేలాంటి అభ్యంతరం లేదన్న సంగతిని తెలియజేశాడు. దీన్ని మనం మర్చిపోరాదు.

పూరువంశంలో పుట్టినవాడే కణ్వుడూ, వాని కుమారుడు మేధాతిథీని! వీళ్ళంతా బ్రాహ్మణజాతిగా మన్నింపబడ్డారు.

దుష్యంతుడు :

ఇతడూ చంద్రవంశపు రాజే. ఒకసారి వేటాడ్డానికి వెళ్ళి కణ్వాశ్రమం చేరుతాడు. అక్కడి జంతు సామరస్యం మెచ్చి ఆశ్రమంలోకి వెళ్తాడు. అక్కడ కణ్వుడు లేడు. శకుంతల ఉంటుంది. ఆమె విశ్వామిత్రునికీ, మేనకకూ కలిగిన పిల్లగా నెఱిగి ఆమె నలరించి గాంధర్వ వివాహం చేసుకుంటాడు. ఆమెను పొంది కణ్వుడు రాకముందే ఆమెనక్కడ వదలి వెళ్లిపోతాడు. శకుంతల గర్భం ధరించింది. కణ్వుడు వచ్చి ఆమె నాశీర్వదిస్తాడు. ఆమెకు సర్వగుణ సంపన్నుడైన కుమారుడు కలుగుతాడు.

కణ్వుడు తన శిష్యునిచ్చి శకుంతలనూ ఆమె కుమారుణ్ణి దుష్యంతుని వద్దకు పంపుతాడు. రాజు సభ చేస్తున్నాడు. రాజధర్మం జనరంజకమై ఉండాలని, తానే తప్పుచేస్తే జనులంతా అలాగే చేస్తారనీ రాజు వారెవరో తెలియనట్లు నటించాడు. ఆ రాజలక్షణాలున్న కుమారుడు యీ దుష్యంతుడి కుమారుడై ఉండా

ఏమి [illegible] ప్రదర్శనం! ఆ సమయాన పొట్టి [illegible] వ్యాపకుడు సూక్ష్మ రూపంలో ఒద్దికగా [illegible] వ్యాపించిన ధర్మకంటక ఉత్తరోత్తర [illegible] ఎదిగి ఒక తల్ప వృత్తితో ఆ [illegible] తనకు తెలిసిన బ్రహ్మాండాన్ని కన్న నాటకాన్ని [illegible] దీ[illegible] కేవలం ఒకే శారీరక దృష్టి కలిగి [illegible] అని అర్థం. ఒకే దృష్టితో [illegible] చూచు! వటు [illegible] తన చేయిజాపి ఆ [illegible] గ్రహించాడు దానం పూర్తి అయింది.

బలి చేసిన దానం – సర్వమూ తెలిసి చేసిన దానం. దశదిక్కులం [illegible] సంగతి తెలిసిపోయారు. దానం అలా ఇవ్వాలి! అలా ఇస్తే–

క్షితి దానమియ్యనిచ్చుచు సతికాంక్ష బట్ట గ్రహించు
నతడును దురిత
వ్యతుడై [illegible] లోకమున గ్రీడ
సంపదు డెలమిన్ (8.9)

అలాదానం ఇస్తే దాత స్వర్గాన్ని పొందుతాడు. అంతే కాదు ఏదో కాంక్షతో ఇచ్చి పుచ్చుకొనే గ్రహీత కూడా స్వర్గాన్ని అనుభవిస్తాడు. ఇది సమభావం గల పరమాత్మ అనే అగ్ని అయితే ఒకరికి వేడినిచ్చి ఇంకొకరికి చల్లదనియ్య దని బోధ.

నాశనం పోవడానికి ఈ దానం ఒక ప్రత్యేకమయింగా చెప్పుకోదగ్గ ముఖ్యం. కోరిన [illegible] వెంటనే ప్రతి కేవలం?" అనుద్ధృతం [illegible] అందాముంటే తోడుమూనుగొన్నాంటాం [illegible] బలి చక్రవర్తియొక్క మనస్థితిని సంకోచాన్ని [illegible] మర్యాదే అభ్యాగతునని దానం [illegible]. ప్రహ్లాద పౌత్ర [illegible] వచ్చి దానం గ్రహించటం [illegible] అంతరు [illegible] నులో [illegible] భూదానం చేసే బలిచక్రవర్తి [illegible] మోక్షం [illegible]!

అయితే బలిచక్రవర్తి కేమయింది [illegible] తెలియాలనుంది. పైగా ఆయన [illegible] వేయబడ్డాడటగా అంటారు. [illegible] అని రెండు దోషాలుంటాయి. అవతల దోషమంటే "[illegible] తెలీదు" అన్నస్థితి. ఇది కలిగింతరువాత మనసుకు ఊరుకో బుద్ధికాదు. ఎందుకంటే వెంటనే "విక్షేపదోషం పనిచేస్తుంది అంటే తనకు తోచినట్లు చెప్పేయ్యటం! ఆ తోచినదానికేది అతడివాడు [illegible] బుద్ధి [illegible], [illegible] జాగ్రత్తగానే వినాలి! అనిపిస్తుంది. [illegible] తెలివివాళ్లే చెప్పేది.

87. త్రివిక్రమావతారం

బలి వామనుణ్ణి పరమాత్మగా మనసులో తెలిసికొంటున్నాడు. ఆయన పాదాల్ని చూస్తున్నాడు. ఇతడు నగు

ఐదుగా వచ్చిన ఆ నిర్గుణ తత్త్వాన్ని! ఎందుకనంటే- పెద్దగా ఉన్న [illegible] పోతున్నాడు! ఓహో [illegible] ప్రవృత్తి [illegible] షణ్ణో ఇటు [illegible] ఏమీ కలిగి [illegible]? ఓహో ఏమి పెనుగుదం తల ఎత్తి [illegible] కొద్దీ ఇంకా [illegible] ముఖం చూస్తాడట!

[illegible] విధిపై
[illegible] పై
[illegible]
[illegible] పై
[illegible]
[illegible] (626)

[illegible] తో [illegible] ఇమిడి పోతున్నాయి నాకు [illegible]? మహా విష్ణువా సర్వగుణుడా నిర్గుణుడా? ఫలానా అని ఇతన్ని వర్ణించేదెలాగ! ఓహో రవి గొడుగైనా [illegible] శిరోరత్నంగా అయినాడే! అదుగో [illegible] క్రిందకే తన పథంలో వెళుతున్నాడే! [illegible] కేయూరంగా కంకణంగా కటి [illegible] పాదా[illegible] [illegible]గా దిగిపోయినాడే! [illegible] నా ఇలా మనసును మథించి [illegible] వర మాత్మ వామనుడూ సగుణుడైన [illegible] వేరువేరు గావు-అన్నీ ఒకటే! "సర్వస్థమై ఉన్న భగవత్తత్త్వానికి నమస్కార" మంటున్నాడు బలి.

నగుణంగా [illegible] ఒక్క [illegible] నాత్రమే అవుపడ [illegible] ప్రత్యక్షమైనాడు. [illegible] పాదం [illegible] మహాత్ [illegible] [illegible] మూడు పాదాల భూమి దానం [illegible] ఎక్కడ [illegible] [illegible] వారందరూ ఈ నగుణాన్ని [illegible] నన్ను [illegible] పాదం [illegible] ఈ భగవంతుని [illegible] దర్శన [illegible] [illegible] ఈ [illegible] ఉండకే [illegible] రాజు [illegible] అనుగ్రహించాడు.

[illegible] ఈ విష్ణువే [illegible] నారాయణుడు [illegible] కాదని [illegible] చెప్పాలని చెప్పాడు. అని [illegible]

స్వార్థం [illegible] అంటున్నాడు. బలి చక్రవర్తి అప్పుడు [illegible]

ఈ [illegible] సంపద నిచ్చినవాడు. [illegible] మనమేం [illegible]? ఏమీ [illegible] అనుసరించి సుఖ [illegible] ఎప్పుడో దైవం అను[illegible] అప్పుడు గెలవ్వాలి గాక [illegible].

ఈ బలికి సంపద పోయిందనే దైన్యం లేదు. ఎలుక [illegible] ధైర్యం ఉంది. [illegible] తన [illegible] తానె నెగ్గించుకొన్నాననే గర్వం ఉందా? [illegible] ఎవరు దానం చేసినా వారికి [illegible] ఉండాలి. అందుకని ఈ బలిని [illegible] పరమాత్మ భావించాడు [illegible] బంధించాడు. బలి [illegible] అన్నాడు. పరమాత్మ [illegible]!

[illegible] ఎందుకని? [illegible] బలి [illegible] ఎలా [illegible] మూడు పాదాలమేర ఇస్తానన్నావు [illegible] రెండు పాదాలమేర మాత్రమిచ్చావు [illegible]? అన్నాడు. [illegible] నాకిమ్మన్నది గదా! [illegible] ఉంది మూడవదిగా గ్రహించు

వామనమూర్తి శాంత వచనంలో చెప్తాడు. ఇతణ్ణి ప్రత్యేక నన్మానితుణ్ణిగా చేయాలని సంకల్పించాను. అలాంటి కరుప నాకు ఎవరిమీద కలుగుతుందో వాని సమస్త సంప దల్నీ హరిస్తాను. అతడు సంసారంలో పడరాదని నా ఆశయం! దుఃఖ సమయంలో కూడా గురుమనస్సుద్ధుడై కూడ నన్నుధిక్కరించని వాడవునా కాడా? విమలుడా కాడా? అనేది ఈ విధంగా పరీక్షిస్తాను. అంతేగాని ఇది అతడికి శిక్ష కాదు. సావర్ణి మను కాలంలో ఇతడ్ని నేను ఇంద్ర పదవిలో ఉంచబోతున్నాను. అప్పటిదాకా ఇతణ్ణి సుతలంలో ఉంచి రక్షిస్తూ ఉంటాను. సుతలంలో రాక్షసులంతా ఉంటారుగాక! వారికి ఎలాంటి వ్యాధులు, దప్పులు, నొప్పులు బాధలూ లేకుండా చేస్తాను. వారు మంచివారిని హింసించేవారుగా తయారయినప్పుడే వారిని నేను శిక్షిస్తాననేది నిశ్చయంగా చెప్తున్నాను." వారికుండే పాపపుణ్య ఫలాలు వారే అనుభ విస్తారు. అన్నాడు.

బలి ఒకవేళ అనుకుంటాడేమొ- మంచివారిసాంగత్యం వదలి రసాతలంలో దైత్యుల సాంగత్యంలో తానుండాల్సి వస్తున్నదని! దానికి ఉపాయమున్నది. ఆ అసురభావాన్ని "సాధ్యాసం" చేసి దాటవచ్చునేది మరువద్దు," అన్నాడు.

బలి మహాభక్తితో పరిప్లుతుడై నమస్కరించాడు. అప్పుడంటున్నాడు- మామూలు మనిషిలా-

సర్వగతుడవయ్యు సమదర్శనుడవయ్యు
నొకట విషమవృత్తి నుండు దీవు!
నిచ్చలేని వారి కీవు- భక్తులఁగోరు
తలపు లిత్తు, కల్పతరువుమాడ్కి! (878)

కాని, ఇచ్ఛలేనివారి కివ్వవు - అన్నప్పుడు అది తప్పు పట్టటానికి తగిన సందర్భం కాదు అనిపిస్తుంది భక్తులకిస్తావు అనటంలో వారి ఇచ్ఛలు తీరుస్తావు అనడమే కదా, కాని, భక్తిలేనివారి కోర్కెలు యథాతథంగా భగవంతుడు- ఉద్యుక్తుడై తీర్చడు, వారివారి పుణ్యఫలాల కారణంగా అవి తీరవలసిందే! భక్తులకు అయనంతట అయన కరుణిస్తాడనటమే బలిచక్రవర్తి చెప్పే విషయం!! అనిపిస్తుంది.

వామనుడప్పుడు శుక్రుని పిల్చి "బలి నేడో అన్యాయం చేసినట్లు బలబలాడావు- ఇప్పుడేమయిందతడికి? ఏం చేదు మ్రింగాడు? రసాతలాధిపతి!! అని చెప్పి- ప్రహ్లాదుడితో "బలిని తీసికొని వెళ్ళి అక్కడ అతడ్ని రాజు చేయాల్సింది. అతడి రాజ్యాన్ని నేనక్కడ పురద్వారం దగ్గరుండి గద చేబూని రక్షిస్తాను" అన్నాడు. అంటే సరూపుడై ఎల్లప్పుడూ బలికి దృగ్గోచరమవుతాడట! బలి "ఇంద్రపదవిని వహించి తరువాత మోక్షాన్ని పొందుతాడు" అన్నాడు. ఓహో ఏమి భాగ్యమతనిది!! అప్పుడు బలిచేత మిగిలిన యజ్ఞంపూర్తిచేయిస్తాడు శుక్రుడు బలి నెత్తిన కాలు పెట్టి వామనుడు త్రొక్కాడనటం వ్యాసుడుగాని బమ్మెరగాని వ్రాయలేదు. మనం అనుకోవటంలో అర్థంలేదు! అది మన ప్రారబ్ధం

మహేంద్రుడిన్ని స్వర్గరాజ్యానికి పట్టాభిషేకం చేస్తారు. అంతా వెర్రి! భగవానుడి దయకలిగితే, వానికి రాజ్యాల కేమి? భోగాలకేమి? అమృతం పొందాలి. జ్ఞానభక్తిని పొందాలి. అదే సర్వమూను!

బలి కథలో దానం చేయటంలో "బ్రహ్మార్పణం బ్రహ్మహవి- బ్రహ్మాగ్నౌ బ్రహ్మణాహుతం బ్రహ్మైవతేన గంతవ్యం బ్రహ్మకర్మ సమాధినా." అనే తత్త్వాన్ని అనుసంధానం చేస్తూ యజ్ఞంగా దానంచేస్తే వాసనలు నశించి మోక్షం కలుగుతుందనేది బోధ.

88 మత్స్యావతార కథ

ఈ అష్టమ స్కంధంలో కూర్మావతారము వామనావతారం అనే అవతారాలు వర్ణించారుగదా అనుకొంటూ శౌనకాదులు సూతునీ, పరీక్షిత్తు శుకునీ మత్స్యావతార కథను చెప్పమంటారు. ఈ అవతారాన్ని పరమాత్మ బ్రహ్మదేవుని రాత్రికాలమంతమయిన సమయంలో హయగ్రీవుడనే రాక్షసుణ్ణి చంపడానికి ధరించాడు.

జుగుప్సాకరమయిన మత్స్యరూపాన్నెందుకు చేపట్టాడన్నారు శ్రోతలు. అందుకు శుకుడు చెపున్నాడు, పరమేశ్వరుడు వేదాల్ని బ్రహ్మతత్త్వజ్ఞుల్ని సాధువుల్ని సురలనూ రక్షించడానికి సగుణ శరీరం పొందుతాడు. అన్ని స్వరూపాలూ అతడికి సమానమే. జుగుప్సాకరమైన చేపఅని మనలో

కొందరి మంటాము ఈ ఘన పదార్థాల్లో మాత్రం పరమాత్మ లేదనుకొన్నారా? ఆకాశరూపంగా ఉండనే ఉన్నాడు. ఆయన నిర్గుణుడనేది మరువవద్దు! ఆయన మత్స్యరూపుడై ఎలా అవతరించాడో చెప్తాను విను.

బ్రహ్మకు పగటికాలమైపోయి రాత్రికాలం వచ్చినప్పుడు ప్రపంచమంతా ప్రళయవశమై జలరాశిలో మునిగిపోతుంది. తిరిగి పగలు కలిగేటప్పటి వరకూ బ్రహ్మసృష్టి చేయడు. పగలు రాంగానే బ్రహ్మవేదాల ప్రకారం తిరిగి సృష్టికి ఉపక్రమిస్తాడు! ఈ సమయమంతా బ్రహ్మ కన్నొరిగి ఉంటాడనచ్చు ఆ సమయం రావటం గమనించి, పరమాత్మ చిన్ని మత్స్యరూపంలో ఒక ఏరులోని నీటిలో ఉదయించి ఉన్నాడు.

ఆ ఏరు దక్షిణదేశమైన ద్రవిడదేశంలో ఉన్నది. ఆ దేశపు రాజు సత్యవ్రతుడు. ఆయన నిష్ఠతో ఆ యేటి దరినే ఉండి తపసు చేస్తున్నాడు. ఆ ఏరు పేరు కృతమాలిక. అక్కడ ఆయన ఒకసారి హరి సమర్పణంగా జలతర్పణం చేస్తున్నాడు. హఠాత్తుగా తన దోసిట్లోకి ఒక చిన్న మత్స్యం రావటం గమనించి తిరిగి దాన్ని ఏట్లోకి వదలివేశాడు. వెంటనే ఆ మత్స్యం ఆయనతో అన్నది :-

"అయ్యో! పెద్ద చేపలు మింగివేస్తవేమోనని భయపడి నీ దోసిట రక్షణ కోసం జేరితే నన్ను మళ్ళీ ఈ సింధిలో పడేస్తున్నావు! న్యాయమా రాజా" అన్నది. సత్యవ్రతుడు దయాళువు వెంటనే ఆ చేపను తిరగి నీటితో పట్టుకొని తెచ్చి

తన కమండలువులో వేశాడు. ఇంటికి తీసుకొని పోయాడు. ఆ రాత్రి గడిచింది. ప్రొద్దుపొడిచేసరికి ఆ చేప చాల పెద్దదై తానున్న స్థలం చాలటల్లేదన్నది! అందుకని సత్యవ్రతుడు దాన్ని ఒక పెద్ద పాత్రలో నీట పడేశాడు.

అది ముహూర్తమాత్రంలో ఇంకా పెద్దదైపోయి రాజును పిల్చి తనకు స్థలం చాలేదంటుంది. ఆయన దానిని ఒక మడుగులో వదలుతాడు కాని క్షణంలో ఆ చేప ఆ మడుగంత పెద్దదై ఇంకా స్థలం కావాలంటుంది. ఆ సత్యవ్రతుడు దానినొక హ్రదంలో వదలుతాడు. అది కూడ కొంత సేపట్లో తనకు చాలనంత పెద్దదయిపోతుంది ఆ మీనం! సత్యవ్రతుడు దానిని సముద్రంలో వేస్తాడు. అలా వేసి,- దానితో అంటాడు!

"ఒక్క రోజులో శతయోజనాయతమైన శరీరాన్ని పెంపొందించుకొన్నావు. నీవు, అపన్నుల్ని- రక్షించవలసిన హరివని నేననుకొంటున్నాను- అన్నాడు. నీవే నారాయణుడవనిపిస్తున్నది! భక్తులమైన మాకు నీవే దిక్కు కాగలవు! ఇలా వామనరూపమైన ఈ మీనంగా నీవెందుకు వచ్చావు మహానుభావా!" అన్నాడు. ఇదే శరణాగతి.

పరమాత్మ నిలిచి సమాధానమివ్వాల్సివచ్చింది. చెప్తున్నాడు "ఇంకొక ఏడు రోజుల్లో ప్రళయం రాబోతోంది! ఈ త్రిజగాలూ నీటిలో మునిగిపోతాయి. బ్రహ్మకు పగలు పూర్తి అయ్యే కారణాన, ఇలా అవుతుంది. రాత్రి కాలమంతా పెంజీకటిలో నమసిపోతుంది సర్వమూ. నేను తప్ప! నా ఆజ్ఞ మీదట ఒక నావ వస్తుంది. ఇందులో నీవు ప్రస్తుతమున్న

ఓషధుల్నీ బీజరాసుల్నీ వేసి నీవూ సప్త ఋషులూ అందులో చేరి సురక్షితంగా ఉండండి. ఆ వడప కల్లోల సాగరారంలో మునగకుండా నాకున్న ఈ కొమ్ముకు త్రాటితో కట్టి జాగ్రత చేయించు. నేను పరమాత్మ భావమునే. నాకేమీ ఈ ప్రళయం అడ్డురాదు. నేను నిన్నూ, సప్తర్షుల్నీ ఆ నావనూ ఓషధాదుల్నీ రక్షించి, తరువాత సృష్టిని పదిలం చేస్తాను." ఇలా చెప్పి పరమాత్మ తిరోహితుడైనాడు. సత్యవ్రతుడు అలానే చేశాడు.

ఆ ఏడురోజాలూ సత్యవ్రతుడు పరమాత్మను తలుస్తూ తూర్పు తలబెట్టి దర్భశయ్యపై ఉన్నాడు. ప్రళయకాలం వచ్చింది. మహావృష్టి కలిగింది. సముద్రం పొంగింది. బ్రహ్మకు నిద్రమైకం కలిగి నిద్రించాడు. జగాలు మునిగి పోయినై. బ్రహ్మ ముఖంనుంచి శ్రుతులు బయటకు మూర్తి మంతమై వచ్చినయి. ఆ క్షణాన హయగ్రీవుడనే ఒక దైత్య భటుడు ఆ వేదాల్ని హరించాడు.

అతడికి ఈ ధర్మసంహితలు పనికిరావు. అవి తన స్వార్థపూరితమైన నడతకు అడ్డంవచ్చినయి ఇన్నాళ్ళున్నూ, బ్రహ్మ మెలకువగా ఉన్ననాళ్ళున్నూ "ధర్మం ఫలాన" అని చెప్పేవాడు! ఇప్పుడు నిద్రపోయినాడు గనుక ఆ వేదాలు తప్ప ఇక ధర్మం ఫలాన అని చెప్పగలిగిన ప్రామాణికుడు లేడు ! ఆ ప్రమాణాన్ని హరించి తన ఇష్టంవచ్చినట్లు, దుష్ట శక్తితో చరిద్దామని ఆ హయగ్రీవుడి ఊహ.

కాని పరమాత్మ మత్స్యరూపంతో ఓషధుల్నీ, అవిఉన్న నావనూ, సత్యవ్రతాదుల్నీ రక్షించటమేగాక ఈ వేదాల్ని

కూడ రక్షించాల్సి ఉన్నాడు. అందుకని మహాబలంతో సముద్రమంతా తిరుగుతున్నాడు. సముద్రంలోని ఇతర జలచరాలు- సంసార సముద్రంలో సతమతమయే జీవునిలా కల్లోలం పడిపోతున్నాయి. సత్యవ్రతుని నావ మాత్రం తదేక దీక్షతో పరమాత్ముని స్తవంచేసే తపసిలా ఒడుదుడుకులేక మత్స్యపు కొమ్మున అంటకట్టబడి ఉంది. సముద్రమంతా లోపల తిరుగుతుంటే మత్స్యపు కొమ్ము స్థిరంగా ఎలా ఉంటుందనే శంక అర్థం లేనిది. అదే వాని శక్తి! సంసార సంభ్రమమునైన జీవి పరమాత్మ యందు భక్తిని పొంది యున్నప్పుడెలా ఆ సంసారం అతడ్ని బంధించవో అలా ఆ నావను సముద్రకల్లోలం ఏమీ చేయలేకపోయింది.

లక్ష కోర్కెలుండంగా ఒకే ఒక భగవద్భక్తిని పొందవలసిందని సంసార నిమగ్నుడయిన జీవునకెందుకు చెప్పాల్సి వచ్చిందో సత్యవ్రతుడు ఆ పరమాత్మను గూర్చి చేసిన ధ్యానంలో తోస్తుంది.

చెలివై చుట్టమవై మనస్థ్సితుడవై చిన్మూర్తివై యాత్మవై
వలనై కోర్కుల పంటవై విభుడవై వర్తిల్లు నిన్నొల్లకే

భజించకపోవటం. చుట్టాన్ని ఒకసారి, స్నేహితునొకసారి ఇతర కోర్కెల్ని ఇంకోసారి ఇలా పట్టుకో ప్రయత్నిస్తాడు సంసారి. అదే దుఃఖద మంటున్నాడు

పలు వెంటంబడి లోకమక్కట వృథాబద్ధాశమై పోయెడిన్
నిలువన్ నేర్పునె హేమరాశి గనియున్ సిర్భాగ్యుడం
భశ్చయా. (733)

అని సత్యవ్రతుడు స్తుతిస్తాడు. ఆ స్తుతికి పరమాత్మ సంతోషించి సాంఖ్యయోగ క్రియా సహితమైన పురాణ సంహితను సత్యవ్రతునికుపదేశిస్తాడు. ఆ సంహితే సనాతన బ్రహ్మస్వరూపం! ఆ ప్రభావంచేత సత్యవ్రతుడు తరువాత, సూర్యునకు శ్రాద్ధదేవుడనే పేరుతో పుట్టి ఏడవ మనువుగానైనాడు. ఇప్పుడే కలియుగంలో అతడే మనువు.

ఆ తరువాత బ్రహ్మ యొక్క రాత్రి అంతా నారాయణుడు జలచరాకారంలో సంచరించుతున్నాడు. ఆ రాత్రి అంతమయ్యే సమయాన-

ఉదకంభోనిధి లోని, వేదముల కుయ్యున్.
దైవ్యమున్ జూచి వే
గరుల్లార్చి ముఖంబు సాచి బలువీకం దోకసారించి మే
న్నెడయన్ దౌడలు దీటి మీసలందరన్ మీనాకృతిం విష్ణుడ
క్కుటిలున్ దాకి వధించె ముష్టిదళిత గ్రావున్ హయగ్రీవుని!
(737)

ఆ తరువాత బ్రహ్మ నిద్రనుండి లేచాడు. భారత దేవీ నిద్రనుంచీ లేచింది, బ్రహ్మకు పూర్వం ప్రళయంతో మునిగిపోయిన జీవజాలాల సంచిత పాపపుణ్య ఫలాలు స్పష్టమై తెలియసమారంభించింది. వాటిని సృష్టించాలని బ్రహ్మ అనుకొంటున్నాడు సృష్టికి ముందు ధర్మ ప్రతిపాదింపబడాలి. వేదాలు హయగ్రీవుడు తీసికొనిపోయి చిక్కులు పడేట్లు చేశాడు గదా! అందుకని విష్ణుమూర్తి హయగ్రీవుని చంపి వేదకోటిని తెచ్చి చిక్కువిచ్చి ఇచ్చాడు బ్రహ్మకు.

ఇలా చెప్పి శ్రీశుకుడు అంటున్నాడు:

ప్రళయాంభోనిధిలోన మున్నురచి నిద్రం జెందు వాణీశు మో
ముల వేదంబులు గొన్న దైత్యుని మృతిం బొందించి
సత్యవ్రతుం
డలరన్ బ్రహ్మము మాటలం దెలిపి సర్వాధారుడై మీనమై
జలధిన్ గ్రుంకుచు దేలుచున్ మెలగు రాజన్మూర్తికిన్
మ్రొక్కెదన్ (746)

వ్రాత అప్పట్లో లేదుగదా! వేదాల్ని దొంగిలించడమనీ మళ్ళీ వాటిని తెచ్చి బ్రహ్మకివ్వడమనీ ఇవి ఎలా జరిగాయి! అని శంక కద్దు! బ్రహ్మ నిద్రించిన సమయాన అప్రాచ్యుడైన హయగ్రీవుడనే రాక్షసుడు వేదాలు వల్లించి దురర్థం చేశాడనాలి. అతడిని చంపింది అవరోధం వేదాలకు లేకుండా చేయడానికే!! శంకను తీర్చుకొని గ్రంథంలోని భావాన్ని గ్రహించటమనేది మతగ్రంథాల్లోనే కాదు - ఎక్కడయినా సూత్రమేనని మరువరాదు.

షష్ఠ స్కంధంలో భగవన్నామ జపం చేయాలనీ- సప్తమ స్కంధంలో అసద్వాసన వదలి సద్వాసనవే సంతరించుకోవాలనీ చెప్పి ఈ అష్టమ స్కంధంలో ఆ అసద్వాసనలు పోవడానికి 1. కష్టాల్లో గజేంద్రుడిలా ప్రార్థించడం 2. సంపద కలిగినప్పుడు బలిలా దానం చేయడం 3. మాట నిలబెట్టుకోవడం 4. సత్యవ్రతుడులా శరణాగతి చేయడం అవసరమని వ్యాసమహర్షి తరుణోపాయం చెప్పారు!

ఇతి అష్టమ స్కంధం

నవమ స్కంధం

39. సూర్యవంశరాజుల కథలు

బాబాయి చెపుతున్నాడు : "పరమాత్ముడైన శ్రీకృష్ణుడితో ఐక్యం కావడమే భాగవత ధర్మం- మోక్షానికదే దోవ. దాని ఫలం భాగవతానికి ఫలం. దాన్ని దశమ స్కంధంలో వింటాం. దానిని అర్థం చేసుకోడానికి స్థూలవాసన్లూ సూక్ష్మవాసన్లూ కూడ పడిపోయేంత భగవంతుడి వైపుకు త్రివృదం అనే వస్తు చెయ్యాలి. అప్పుడే సూక్ష్మవాసనలు శక్తిగా మారిపోయి దాన రంలో చేరి పరమేశ్వరుడితో సమ్మేళవించగలిగేది.

వాసన్లు బుద్ధిలో సూక్ష్మరూపంలో నిక్షేపించుకుని ఉంటూ ఉంటాయి. బుద్ధికి శరీరంతో సూక్ష్మ సాంగత్యముంది. సూర్యుడు బుద్ధీంద్రియానికి అధిదేవత. అందుకే వ్యాసమహర్షి సూర్యవంశ్యుల కథలు చెప్పి బుద్ధికి మరమ్మతు పెట్టుకున్నాడు. తరువాత మనసును ఉద్ధరించడానికి చంద్రవంశ్యుల కథలు చెప్తాడు.

శ్రీశుకుడు పరీక్షిత్తుకు అంటున్నాడు : నీకు ఏదో మనువు చరిత్ర చెప్తాను, సత్యవ్రతుడే శ్రాద్ధదేవుడై సూర్యుడూ శ్రద్ధ అనే వాళ్ళకు పుట్టాడు. అతణ్ణి వైవస్వతు డంటాం. ఈ మన్వంతరం మనదే!

సూర్యవంశ్యులు ధర్మశాస్త్రమెరిగి అనుష్ఠించేవారు.

వైవస్వతుడు పుత్రుడు కావాలని యజ్ఞం ఆరంభిస్తాడు. కాని మనువు భార్య ఆడపిల్ల కావాలని హోతనూ అధ్వర్యుడ్ని ప్రార్థించింది. ఆ యజ్ఞంలో ఆడపిల్లకోసమైన మంత్రాల్ని చదివిస్తుంది, అందుకని ఆడపిల్ల పుట్టుతుంది. మనవుకు అసంతృప్తి కలిగి వశిష్ఠుని శరణు వేడుతాడు.

వశిష్ఠుడు తపసుచేసి వరం పొంది "ఇల" అనే ఆ ఆడపిల్లను మగవాడుగా చేసేస్తాడు. కాని దురదృష్టవశాన యీ పిల్లవాడు సుద్యుమ్నుడుగా పెద్దవాడై వేటకువెళ్ళి కుమారవనంలో చేరి రుద్రుడి శాపవశాన స్త్రీ అయి పోతాడు. కాని అతడు తిరిగి వచ్చి వశిష్ఠుణ్ణి ప్రార్థించి తన స్థితి చెప్పుకొని గోలపెట్టుతాడు. వశిష్ఠుడు రుద్రుణ్ణి గూర్చి తపస్సు చేసి తగినట్లు వరాన్ని పొందుతాడు. ఆ వరం ప్రకారం సుద్యుమ్నుడొక నెల మగవాడుగానూ తరువాతి నెల స్త్రీగాను ఉంటాడు.

స్త్రీగా ఉన్నప్పుడు చంద్రవంశ్యుడయిన బుధుని కలిసి పురూరవుణ్ణిన్నీ మగవాడుగా ముగ్గురు కుమారుల్ని తన భార్యలకూ కంటాడు.

ఈలోగానే వైవస్వతుడు తపసుచేసి పదిమంది కుమార్ళను కంటాడు : వారు, ఇక్ష్వాకుడు బృహాధ్రుడు నృగుడు శర్యాతి, దిష్టుడు ధృష్టుడు కరూశకుడు, అరిష్యంతుడూ. నభగుడూ కవి అనేవారు.

బృహాధ్రుడు తండ్రి పశువుల్ని రక్షిస్తూ చీకటిరాత్రి వేళ మందమీద కొచ్చి పడిన పులిని నరకబోయి ఒక ఆవును

వరికి కెప్పుడు తరవాత పులిని చంపినా, వశిష్ఠుడు అతణ్ణి రాజ్యాధికారం లేనివాడుగా శపించాడు. బృహద్ధ్రుడు తిరిగి వశిష్ఠుడిని ప్రసన్నుణ్ణి చేసుకొని, ఊర్ధ్వరేతస్కుడై, ప్రాణులకు ఆప్తుడై, శాంతుడై జడునిలా అంధునిలా చెవిటిలా అవధూత అయి బ్రహ్మత్వాన్ని పొందుతాడు.

కవి, కరూశరుడు విరాగులై పరమపదం పొందారు. ధృష్టుని వంశంలో బ్రహ్మణ్యులు కలిగారు.

నృగమహారాజు దానవరుడైనాడు. ఈయన వంశంలోనే ఓఘవతి అనే ఆమెను సుదర్శనుడు పెండ్లాడి ఆమె సహాకారంతో ముక్తిని పొందాడు.

అరిష్యంతుడి వంశంలోవాడు శర్యాతి. దిష్టుని కొడుకు నాభాగుడు. ఇతడు స్వభావవశం చేత వైశ్యవర్ణానికి చెందినవాడైనాడు. ఇతడి వంశంలోవాడే మరుత్తుడు. గొప్ప యజ్ఞపరుడు. యజ్ఞాప్రాబల్యం వీళ్ళ కాలంలోనే వృద్ధి అయింది.

ఈ సూర్యవంశ్యులు ధర్మసూక్ష్మాల్ని బుద్ధితో ఎరిగి వర్తించారు. ఎవరిబుద్ధి వాళ్ళకు ప్రమాణమని కాదు చెప్పేది! ధర్మసూక్ష్మమెరగాలంటే బుద్ధి నుపయోగించి ఎరగాలి అని బోధ.

90. చ్యవనముని - నాభాగుల కథలు

ఈయన ముని, శర్యాతి అనే సూర్యవంశరాజుకు అల్లుడు.

ఈయన మహావృద్ధుడై తపసు చేసుకొంటుంటే చుట్టూ చెద పుట్టలు పోస్తాయి. రెండు రంధ్రాల్లోంచి ఆయన కళ్ళు తళతళా మెరుస్తూ ఉంటాయి. ఒకసారి ఆ వనానికి శర్యాతి పరివారంతోనూ కుటుంబంతోనూ వస్తే శర్యాతి కూతురైన సుకన్య ఆ మెరిసే వేమిటో తెలీక పుల్లతో పొడిచేస్తే రక్తం బయటకు వస్తుంది. ఆమె భయపడిపోయి తండ్రికి తను చేసిన అపచారం చెప్తుంది.

రాజు విషయం తెలిసి చ్యవనుణ్ణి శాంతపరచి ఆ సుకన్యను ఇచ్చి పెండ్లి చేసి వదలి వెళ్తాడు.

సుకన్య చాలా అందమైంది, అశ్వనీదేవతలు ఆమెపై మోహపడి వచ్చి ఆమెకు తమ కోర్కె చెప్తారు ఆమె వారిని చీదరించుకొని వెళ్ళి చ్యవనునికి చెప్తుంది. ఆయన అప్పుడు వాళ్ళు అశ్వనీదేవతలనీ అందుచేత మనిషి అత్యంత యవ్వనుడు కావాలంటే ఔషధం ఏమిటో చెప్పమని అడుగుమనీ ఆమెను పంపుతాడు. అలా అడుగుతుంది. వెంటనే ఆ అశ్వనీ దేవతలు ఓషధులు తెచ్చి ఒక మడుగులో వేసి అందులో స్నానం చేసి వస్తాము మే మెంత యవ్వనులమవుతామో చూడుమంటారు. కాని వారు వెళ్తుంటే వారితోపాటు చ్యవ

నుడు కూడ వెళ్లి ఆ మడుగులో మునిగి అత్యంత యవ్వనుడై తిరిగి వస్తాడు. సుకన్య చ్యవనుణే వరించింది.

ఈ మేలు పొందిన చ్యవనుడు అశ్వనీదేవతలకు శర్యాతి చేసే యజ్ఞంలో హవిర్భాగాల్ని ఇస్తాడు. ఇంద్రుడు చ్యవనుని ఏమీ భయపెట్టలేక రాజీ పడిపోతాడు.

నభగుడి కొడుకు నాభాగుడు. వీని కుమారుడు అంబరీషుడు.

నాభాగుడికి వాని సోదరులు తండ్రి ఆస్తిలో భాగమీయలేదు. అతడు సహనంతో తండ్రిని సంప్రదించి సోదరులు చేసే యజ్ఞంలో ఆ రోజు ప్రక్రియ ఎవరికీ తెలీని స్థితిలో తాను చెప్తాడు. అప్పుడు సోదరులు సంతోషించి వానికి యజ్ఞశేషంలోని ఆస్తినంతా ఇచ్చామంటాడు, కాని అది శివుడికి చెందింది. నాభాగుడు శివుణి స్తుతిచేసి మెప్పించి ఆ ఆస్తిని పొందాడు. ఈ సహనాన్ని నాభాగుడు సూర్యవంశజుడు కావటంవల్ల పొందాడనవచ్చు, బుద్ధితో విమర్శిస్తే ఈ సహనం ఎంతో మేలని తెలుస్తుంది మనకయినా.

91. అంబరీషుడి కథ

అంబరీషుడు పరమభక్తుడు. అతడు విరాగి. అంబరీషుడికి హరి తన చక్రాన్నే ఇచ్చి ప్రజాపాలన చెయ్యమన్నాడు.

అంబరీషుడు కర్మయోగి. తాను చేసే సర్వ కర్మలకూ పరమాత్మే కర్త అని భావిస్తుంటాడు. "భగవతను భూతిని పొందాలనేదే ఆయన లక్ష్యం.

ఒకసారి అంబరీషుడు ద్వాదశీ వ్రతం చేస్తున్నాడు. కార్తికమాసంలో మూడు రాత్రులుపవసించి, కాళిందిలో స్నానమడై మధువనంలో శ్రీహరికి అభిషేకం చేసి అర్చించి పూజించి గోదానాలు చేశాడు.

ఆ సమయాన దూర్వాసుడు అతిథిగా వచ్చి భోజనం చేస్తానని అనుగ్రహించి ధ్యానం చేసి వస్తానని కాళిందికి వెళ్ళాడు. ఆనాడు ద్వాదశీఘడియలు కొద్దిసేపే ఉన్నాయి- అవి గడించేలోపల పారణ చేయాలి అనేది శాస్త్రం. బ్రాహ్మణుడైన దూర్వాసుని వదలి భోజనం చేయటం పాపం, అదీ శాస్త్రమే చెప్పుతూంది. అప్పుడేం చేయాలనే ధర్మసూక్ష్మం సభాసదుల సమక్షంలో పెట్టాడు. వారు ధర్మసూక్ష్మం ఎరిగినవారై భోజనం చేయక - పారణమాత్రం చేయాల్సింది సమయంలోపల- అన్నారు.

అంబరీషుడలానే చేశాడు. తరవాత దూర్వాసుడొచ్చి ఉగ్రుడై పోయాడు. తాను రానందుకు వ్రతం విఫలం అయితే తిరిగి ఫలాన్ని తన తపశ్శక్తిచేత అనుగ్రహిద్దామనుకొన్నాడు అది విఫలమైంది. అందుకు కోపించి తన జటను పీకి కింద కొట్టి కృత్య అనే భూతాన్ని సృష్టించి అంబరిషునిపైకి పంపాడు.

వైకుంఠంలో హరి వెంటనే అంబరీషుణ్ణి కాపాడాలను కొన్నాడు. అంతే ఆ క్షణాన ఆయన చక్రం సహస్ర భాను తేజంతో విరిసి వచ్చి కృత్యను నశింపజేసి దూర్వాసుని వెంటబడింది. దూర్వాసుడు భయపడి పలాయనం చేపట్టి బ్రహ్మ, మహేశ్వరుడు ఇంద్రాదులూ విష్ణువు ఉండే చోట్లకు పలాయనుడై వెళ్ళి శరణు కోరాడు. చక్రం వెంటపడుతోంది. వారు ఇతణ్ణి రక్షించ లేకపోయారు.

అంతటి గొప్ప తపస్విని హరి చంపాలనుకొన్నాడా? అని మనకు శంక! కర్మ ఫలప్రదాతైన పరమాత్మ ఆదేశంతో ముని అంబరీషుణ్ణి హింసించబోయిన పాప ఫలాన్ని అనుభవించాల్సి వచ్చింది. భగవానుని ఆదేశం గొప్పదిగాని కర్మఫలం తత్సంబంధ శాస్త్రం గొప్పది కాదనేది మనం గుర్తుంచుకోవాలి!

ఇంతకూ బ్రహ్మగాని, మహేశ్వరుడుగాని చివరకు హరిగాని "నీవు ముందు పశ్చాత్తాప పడితేనే నీకు పరిహారం అన్నట్లూరకున్నారు. హరి చక్రాన్నుంచీ మేము రక్షించ లేమన్నారు ఇతర్లు. హరి నిన్ను అంబరీష డొక్కడే రక్షించాలి అన్నాడు.

ముని అక్కడ్నుంచీ మళ్ళీ పరుగెత్తుకొని వచ్చి అంబరీషుణ్ణి ప్రార్థిస్తాడు. అంబరీషుడు "బ్రాహ్మణుడికీ ఇక్కట్టు వచ్చింది తనవల్లనే" నంటూ నానావ్యథా చెందుతూ ఉన్నాడు. అందుకని వెంటనే అతడిప్పుడు సుదర్శన చక్రాన్ని ప్రార్థిస్తున్నాడు. "అయ్యా! నీవు సూర్యుడవు-చంద్రుడవు-అగ్నివి

వంత భూతాలవు!- బ్రహ్మవు! కాలం జగం తేజస్సూ నూవ
నీవే! కనుక నేను విహితధర్ముడై చరిస్తుండటం నిజమయితే
ధరణీసురుడు నాకు దైవమే కనుక ఈతడికి శుభం కలుగు
తుంటిగాక' అంటున్నాడు.

చక్రస్వామి అనుగ్రహించి వెళ్ళిపోయినాడు. అంబరీషుడు భూసురుణ్ణి ఆదరించి భోజనం పెట్టించి తానూ భోజనం చేశాడు. దూర్వాస మహర్షి కోపం తగ్గిందనీ భగవంతుని అనుగ్రహం వల్ల తాను తరించడమైందనీ అంబరీషుడు అనుకొన్నాడు.

దూర్వాసుడు శాస్త్రం చెప్పింది అక్షరాలా అమలు చేయలేదని అంబరీషుని కోపించాడు. అంబరీషుడు శాస్త్రమెరిగి బుద్ధిచేత దానిలోని సూక్ష్మవిషయాన్ని అవగాహన చేసుకొని వర్తించాడనేది బోధ!

దూర్వాసుడు హరి మాటల్ని తలచి తలచి బాష్పవారిని కళ్ళనుంచి కురుస్తున్నాడు. హరి తనతో ఇలా అన్నాడు.

"తనువు మనువు విడిచి తనయుల జుట్టాల
నాలి విడిచి సంపదాలి విడిచి
నన్నెకాని యన్య మెన్నడు నెరుగని
వారి విడువనెట్టి వారినైన (121)

కర్మయోగి ప్రపంచాన్ని భగవంతుడుగా దర్శించి ప్రపంచాన్నే మరచి ఉంటాడనీ అంబరీషుడలాంటివాడనీ

మనం చెప్పుకోవాలి. అట్లాగే భగవంతుడి స్థితి ఏమిటో భగవంతుడే దూర్వాసునికి చెప్పినట్లు ఉంది. "సాధుం హృదయమే నాది" అన్నాడుట. ఇదే కర్మయోగి మనసు!

దూర్వాసుడు అంబరీషుడి దగ్గరకు రావటమే, ఆ రాజుకు మంచి ఫలం ఇప్పించటానికి! అలాంటి స్థితిలో అంబరీషుడిచేత అభయం పొందుమని పంపాడే ఆ హరి! "ఓహో అంబరీషుడు ఎంత భక్తుడు! ఏదో వ్రతాలూ కర్మలూ చేస్తుంటాడే ఇతడికి జ్ఞాన బోధ లేదే అనుకొన్నాను! ఇతడు కర్మయోగి. ప్రతికర్మ పరమాత్మని కర్మగా చేసి - ఏ ప్రేమ చూపినా దివ్య ప్రేమనుగాచేసి ఏ బుద్ధినెరిగినా దివ్య జ్ఞానాన్నె కలిగి మనుతున్నాడితడు! అది తెలుస్తోంది!! ఇలాంటి సాధకుడు కనుకనే—, ఆ పరమాత్మ ....

............"తానై యుచ్చుటల్ కాచుటల్
సొరిదిన్ నైజ గుణంబులై నడనవచ్చుంగాదె
మిత్రాకృతిన్ (140)

అనుకొన్నాడు అంటే అలాంటి కర్మయోగికి సహాయంగానే భగవానుడు రక్షణ ఇస్తూంటాడనేది నిజమని అర్థం. ఇంకా అనుకొంటున్నాడు: దేవదేవేశుం దా తలంచ స్థితి గొల్చు భక్తులకు లేదడ్డంబు!"

కర్మయోగ స్థితే అకలంక స్థితి! ఆ స్థితి ప్రభావాన్ని దూర్వాస మహర్షి ప్రశంసించాడు. అంబరీషుని కథ వింటే శ్రేయుక్తులవుతారట. భోగపరులవుతారట!

ఈ యంబరీషు చరితము
దీయుంబున విన్న జదువ ధీనులవన్యం
డై యుండును భాగవతుం
డై యుండును నరుడు పుణ్యుడై యుండున్నృపా! – 58

వినటమంటే చెవులతో విని ఊరుకోవటం కాదు అంబరీషుని భక్తిని సాధించి కర్మయోగి కావాలి. అప్పుడు. భగవంతుని రక్షణ పొందగలుగుతాడు మనిషి. అప్పుడిక సంపత్తేమి! భోగాలేమి!! విజ్ఞానమేమి!! అన్నీ సమకూరుతయి అని బోధ.

92 ఇక్ష్వాకు వంశ్యులు

మనువు తుమ్మితే ఆయన ముక్కునుంచి పుట్టినవాడు ఇక్ష్వాకు. ఇతడికి నూర్గురు కుమారులు. పెద్దవాడు వికుక్షి. ఇతడ్ని తండ్రి ఒకసారి, శ్రాద్ధం పెట్టే నిమిత్తమై పవిత్రమైన మాంసం తెమ్మంటాడు. వికుక్షి వేటకు వెళ్లి తిరిగి తిరిగి వేటాడి చివరకు ఒక కుందేటిని పట్టి తెస్తూ తనకు ఆకలైతే, దానిలో కొంత భాగం తీసికొని తనకుపయోగించుకొంటాడు మిగతాదాన్ని పవిత్రమైన మాంసఖండంగా తెచ్చి తండ్రికిస్తాడు.

వశిష్ఠుడది గమనించి ఇక్ష్వాకు చేయాల్సిన పైతృక కర్మను దానితో చేయనీయక వికుక్షిని బహిష్కరింపిస్తాడు ధర్మాన్ని సక్రమంగా ఆచరించాలనటం ఇక్కడి బోధ. ఆతడు తిరిగి వచ్చి చేయతగిన కర్మలన్నీ చేసి యోగియై వనాలకెళ్ళి ముక్తిని పొందాడు.

ఆ తరువాత వికుక్షి తిరిగివచ్చి వశిష్ఠాశ్రమంలో ధర్మ ప్రకారం చేస్తాడు హరిని గూర్చి యజ్ఞయాగాలు చేస్తాడు. పురంజయుడనే కుమారుని భగవదనుగ్రహం [illegible] పొందుతాడు పితృ క్రతు విషయకమైన శ్రద్ధ ఎంతో గొప్పదనీ అది ధర్మ ప్రకారం ఎలా చెప్పారో అలా చేయడమే తప్పనిసరిగాని, మిగిలిన మాంసం పవిత్రంగానే ఉంచాముగదా అనే వాదం వల్ల ఏ కాటి ప్రయోజనమూ ఉండదనేది తెలియడానికి కథ గీటురాయి.

పురంజయుడు పుణ్య పురుషుడు. దేవాసురుల యుద్ధం కలిగిన సందర్భంలో పురంజయుడ్ని ఇంద్రుడే వచ్చి సహాయం తీసికొనిపోతాడు. ఇంద్రుడు ఒక ఎద్దుగానై తన మూపుమీద ఈ పురంజయుని మోస్తూ ఉండగా పురంజయుడు దానవుల్ని చిత్తుగా జయిస్తాడు విష్ణువే ఈ పురంజయునిలో తన తేజస్సును జొనుపుతానని మాటయిచ్చి అలా చేశాడు. ఆ దానవుల పురాలను నశింప జేసిన వాడుగనుకనే అతడికి పురంజయుడనే పేరు సార్థక నామమయింది. జయించిన రాక్షస ధనాలనన్నిటినీ ఈ పురంజయుడు దేవతలకు ఇచ్చివేశాడు. ఇక్ష్వాకు వంశ రాజులందరిలా ఇతడూ ధర్మపరుడూ శౌర్య ధనుడున్నూ అయినాడు.

ఈ వంశంలో యువనాశ్వుడు ఒకడు. అతడు నూర్వురు భార్యల్ని కలిగికూడ కుమారులు లేనివా[illegible] వాడు. అతడు కుమారుల కోసం ఐంద్రయాగ చేస్తాడు. ఆ యాగంలో వాని భార్య త్రాగడానికిగాను ఇయ్యాల్సిన నీరు మంత్రించి ఆనాటి రాత్రి ఒకచోట ఉంచారు. కాని యువనాశ్వుడు రాత్రిలో దాహంపొంది

[illegible] యాగశాలలో రాత్రి ఉంచిన ఆ మంత్ర జలాన్ని త్రాగే [illegible] పొట్టను చీల్చుకొని చక్రవర్తి లక్షణాలతో మాంధాత పుట్టాడు ఆ మాంధాత గొప్ప చక్రవర్తి అయి ఎన్నో క్రతువులు చేశాడు.

మాంధాతకు ముగ్గురు కుమార్లూ, ఏబదిమంది కుమార్తెలున్నూ.

ఒకసారి సౌభరి అనే ఒకముని నీటిలో మునిగి తపం చేస్తూ ముసలివాడైపోయినాడు. అక్కడ ఒక పెద్ద చేప దాని భార్యలూ సంతానమూ సంతతితో కేళీవిలాసంగా తిరుగుతోంది. సౌభరి తానుకూడ అలాంటి విలాసంలో బ్రతకాలని ఆశ పడ్డాడు. ఆయన వెంటనే మాంధాత వద్దకు వచ్చి తనకు పిల్లనిచ్చి పెండ్లి చేయుమంటాడు.

మాంధాత వృద్ధత్వంతో వణుకుతూ ఉండే ఈ ముసలి వాడికి పిల్లనీయటం సమంజసం కాదని బుద్ధితో ఆలోచించాడు "ఇవ్వనంటే ఈ తపస్వితో పేచీ వస్తుందనుకొన్నాడు. అందుకని తన పిల్లలు ఎలాగో ఈ ముసలివాణ్ణి చేసికొనమంటారుగదా అని యోచించి, మునితో "పెండ్లి కూతురు ఇష్టపడితే పెండ్లి చేయడానికి అభ్యంతరం లేదంటాడు. ఆ మునిని అంతఃపురంలోనికి పంపి పుత్రికల్ని చూసుకోవలసిందని ఆదేశిస్తాడు.

ఆ సౌభరి తన తపశ్శక్తిచేత ఎంతో అందగాడైన నవ యవ్వనునిగా వారి కనుపించి, వారందరిచేతా వరింపబడు తాడు. మాంధాత అందరనూ వానికిచ్చి పెండ్లి చేయాల్సి

వచ్చింది! సౌభరి మహా మహిమాత్ముడై - సౌధాల్లో - రాజ ప్రాసాదాల్లో తోటల్లో - వనాల్లో - అందరితోపాటు విహరించి వారందరినీ ఎంతో సంతోషపెట్టుతాడు. అది ఎరిగి సిగ్గుతో మాంధాత వెళ్లిపోతాడు. "బుద్ధి ప్రమాణం కాదు - ధర్మశాస్త్రమే ప్రమాణం" అని తెలుసుకొంటాడు.

కొంత కాలానికి ఒంటరిగా ఉండి సౌభరి ఆలోచిస్తాడు. "నేను చేస్తున్న ఘనకార్యం ఏపాటిది? నేతిని ధారలుగా అగ్నిలో పోస్తున్న కొద్దీ ప్రజ్వరిల్లింది వెలిగే అగ్నిలా నా ఏబదిమంది భార్యల్తో కామభోగాన్ని అనుభవిస్తూ కూడ నాకు తృప్తి నేను పొందలేక పోతున్నానే! నా తపసంతా ఇలా వెచ్చించానా? ఈ కపటులైన స్త్రీలేమిటి వీళ్ళ సాంగత్యం చేయాలనుకోవడమేమిటి! ఐదువేంటుంది సంకాశమా! ఎంత నీచానికి దిగాను." అనుకొన్నాడు. సర్వమూ పరమాత్మే అయి ఉండగా వీళ్ళను స్త్రీలుగా భావిస్తూ వాళ్ళను సంతానంగా భావిస్తుండటం కపటమనేది బోధ. ఇలా ఆలోచించి భార్యలతో చెప్పి అందరితో సహా వానప్రస్థానికి వెళ్ళి తిరిగి ఘోర తపస్సు చేసి చివరకు ముక్తి పొందాడు.

మాంధాత వంశంలోవాడే త్రిశంకుడు. ఇతడు [illegible] అన్నగత శరీరంతోనే స్వర్గానికి పోవాలని యత్నం చేశాడ చివరకు విశ్వామిత్రుని సహాయంతో వెళ్ళాడుకూడ. ఐతే [illegible] అతడ్ని పడల్లేదు. అతడికి గురుశాపముంది. అందుకని అతడ్ని దేవతలు క్రిందకు తోసేశారు. విశ్వామిత్ర మహర్షి తన తపోబలంచేత అతడ్ని ఆకాశంలో ఒక మధ్య లోకంలో ఉంచేశాడు.

హరిశ్చంద్రుడు : త్రిశంకుని కుమారుడు. ఇతడికి పుత్రులు లేరని వరుణుని గూర్చి స్తుతి చేస్తాడు. వరుణుడు పుత్రుణ్ణి కలిగిస్తాను గాని అతణ్ణి యజ్ఞ పశువుగా వేసి తనకు ఇచ్చెయ్యమంటాడు. హరిశ్చంద్రుడు 'సరే' నంటాడు.

రోహితుడనే కొడుకు పుట్టంగానే వరుణుడు వాణ్ణి తన కిచ్చెయ్యమంటాడు యజ్ఞపశువుగా. హరిశ్చంద్రుడు "ఇంకా పురుడు వెళ్ళలేదనీ - పళ్ళు రాలేదనీ - వచ్చిన పళ్ళు గట్టివి కాదనీ ఇలా వాయిదాలు వేశాడు. ఈ సంగతిని రోహితుడు గ్రహించి అడవులకు వెళ్ళి శునశ్శేపుడనే బ్రాహ్మణ బాలుని వాని తలిదండ్రులనుంచి తెచ్చి తనకు బదులు యజ్ఞంలో బలి ఇవ్వాలి అని ఆశించాడు.

దోవలో శునశ్శేపుడు విశ్వామిత్రుని ఆశ్రయించి వరుణ సూక్తాలు ఉపదేశం పొంది పఠిస్తు ఉంటాడు, యజ్ఞంలో అతణ్ణి బలికి గాను కట్టేసినప్పుడు ఆ సూక్తాల్ని పఠించగానే వరుణుడు అత్యంతమైన సంతోషాన్నిపొంది యజ్ఞపశువు కట్లు తెంచేస్తాడు. శునశ్శేపుడూ, రోహితుడూ కూడ బ్రతికి పోయినారు.

హరిశ్చంద్రుడు సత్యవ్రతుడా అని మనకు అనుమానం! సత్య మన్నదాని అర్థం ఎరుగని వాళ్ళం కావడంచేత ఇలాటి అనుమానాలు మనకు వస్తయి భారతం శాంతిపర్వంలో 417 పద్యంలో సత్యమంటే ఎలాంటిదో చెప్పాడు. (వ్యాసుడు) తిక్కన.

క. సమతయు దమము తితిక్షయు
సమత్సరము హ్రీయు ధృతియు ననూయార్య
త్వములు నహింసాదాన
క్షమార్య జనసూనృతము సత్యము మూర్తుల్ (338)

హరిశ్చంద్రుడికి ఈ లక్షణాలన్నీ ఉన్నాయి.

సగరుడు :

ఇతడు బాహుకుడి కుమారుడు. బాహుకుడికి నూర్గురు భార్యలు. అందులో ఒకామె ఔర్వుడనే ముని దయ వల్ల గర్భం ధరిస్తుంది. కాని మిగిలిన వాళ్ళందరూ కలిసి ఈర్ష్యతో ఆమెకు విషం పెట్టారు. అయినా సగరుడు ఆ విషంతో బాటు బయటకు వస్తాడు. అతడు చక్రవర్తి అయి ఎన్నో అశ్వమేధాలు చేస్తాడు.

కాని ఒక యజ్ఞాశ్వాన్ని ఇంద్రుడు హరించి నాగలోకంలో కపిలుడి ప్రక్కనుంచి వెళ్ళిపోతాడు. దాన్ని వెదకుతూ సగరుడి కొడుకులు అరవై వేల మంది తమ గోళ్ళతో భూమిని త్రవ్వి నాగ లోకం వెళ్ళి కపిలుడి ప్రక్కన యజ్ఞాశ్వాన్ని చూసి— అవివేకం వల్ల కపిలుణ్ణి తిట్టుతారు. వెంటనే భస్మమయిపోతారు.

సగరుడు అది విని తన పెద్దకొడుకు కుమారుడైన అంశు మంతుని పంపితే అతడు వెళ్ళి గుఱ్ఱాన్ని కపిలుడ్ని భస్మరాసుల్ని చూసి కపిలుని స్తుతిస్తాడు. కపిలుడి అశ్వాన్ని తీసుకొనిపోయి తాతగారి యజ్ఞం పూర్తిచేయించుమనీ వియద్గంగను తెచ్చి ఈ భస్మ రాసులపై పారిస్తే తండ్రులకు శుభలోకాల ప్రాప్తి అవుతుందనీ చెప్తాడు. అంశుమంతుడు గుఱ్ఱాన్ని తెచ్చి యజ్ఞం పూర్తి చేసి వియ ద్గంగను గూర్చి తపసు చేస్తూ చనిపోతాడు.

అంశుమంతుడి కుమారుడు దిలీపుడు. అతడూ అలాటిఫలం కోసం తపసు చేస్తూనే చనిపోతాడు. వాని కుమారుడు భగీరథుడు. ఇతడు గంగామ తల్లిని ప్రత్యక్షం చేసుకొన్నాడు,

గంగ లోకపావని. విష్ణు పాదాల్లో ఉద్భవించిన తల్లి. ఆమె భగీరథుడి ప్రార్థన విని "ఇక్కడ్నుంచీ నేను భూమి కొచ్చేటప్పటికి నా గమన బలాన్ని భూమి తట్టుకోలేదు. అక్కడ నన్ను ఆపే వారెవరూ" అన్నది. ఇంకా "అథవా అక్కడెలాగో ఆగినా - మనుషులు నాలో స్నానం చేసి పాపాలన్నీ నాలో వదిలేస్తే వాటిని నేను వదిలించుకొనే దెలా" అంటుంది.

భగీరథుడు ఆమెను భరించేందుకు ఆమె మరదిగారైన శివుని ప్రార్థిస్తాననీ— పాపాలు ఆమెను చేరినా ఆమె యందు పవిత్రులయిన మునులు స్నానం చేస్తారు గనక, "ఆ పాపాలు పారిపోతాయమ్మా" అనీ సమాధానం చెప్తాడు.

భగీరథుడు శివుని గూర్చి తపసు చేసి మెప్పించి దివ్య గంగను ఆతడి జటాజూటంలో భరించడానికి అంగీకరింపజేశాడు. గంగ మహా వేగంతో వచ్చి శివుని జటాజూటంలో ఉండి పోయి చిన్ని చిన్ని రంధ్రాల్లోంచి వచ్చి హిమాలయం మీదపడి భారతదేశం పవిత్రం చేస్తూ సముద్రం నింపి నాగలోకం వెళ్లి సగర కుమారుల అస్తికలపై పొంగి వారికి సద్గతిని కలిగించింది.

భగీరథుడి వంశంలో వాడే ఋతుపర్ణుడు. ఇతడే నలుడికి అక్ష విద్య నేర్పి అశ్వహృదయం ఆతడి నుంచీ తెలుసుకొన్నవాడు. నివా మనుమడు కల్మాషపాదుడు.

సగరుడి కథలో ప్రపంచాన్ని నడిపే విశ్వశక్తిని అనుసరించి పుట్టటం, పెరగడం, చావడం ఉంటూనే ఉన్నా మనిషి "ధృతిని" స్థిరం చేసుకొని నియమం వ్రతం సాధనలను ఆశయంగా పెట్టుకొని భగీరథ ప్రయత్నం చేసి మెట్టు నెక్కవచ్చు అనేది కీలకమయిన విషయం. దానివల్లనే జీవుడు Supramental స్థాయి కెక్కగలడంటాడు అరవింద. నిజానికి ఇదే సూర్యవంశ్యుల కథల్లోని సారం.

కల్మాషపాదుడు :

ఇతడి మొదటి పేరు సుదాసుడు. శత్రుశేషం ఇతడు వదలటం చేత ఒక రాక్షసుడు రహస్యంగా వచ్చి ఈ రాజుగారి వంటశాలలో నౌకరుగా చేరి ఎలా రాజును వంచించాలా అని చూస్తాడు. ఒకసారి వశిష్ఠుడికి మంచి భోజనం పెట్టాల్సిందని రాజు ఆజ్ఞాపిస్తే, ఆ వంటవాడు నరమాంసం తెచ్చి వడ్డిస్తాడు. వశిష్ఠుడు రాజును రాక్షసుడు కమ్మని శపిస్తాడు.

రాజు తిరిగి వశిష్ఠుని శపించబోయి భార్య ఆతడ్ని వారించడం వల్ల అది మాని ఆ శాపజలాన్ని తన కాళ్లమీద పోసుకొన్నాడు. కాళ్లు నల్లబడిపోయినయి. అందుకే అతడ్ని కల్మాషపాదుడంటాం. వశిష్ఠుడు శాపాన్ని పన్నెండేళ్లకు మాత్రం పరిమితం చేశాడు. కాని రాజు ఆ పన్నెండేండ్లలోనే రాక్షసుడుగా ఒక విప్రుణ్ణి చంపి తింటాడు. ఆ విప్రుడి సతి పతివ్రత. ఆమె శపిస్తుంది— నీవు నీ భార్యను కలిస్తే చస్తావని. రాజు పన్నెండేళ్ల తరువాత మళ్లీ రాజ్యాన్ని చేపట్టినా భార్యను కలవరాని శాపంవల్ల వశిష్ఠు నాశ్రయి భార్య మదయంతికి క్షేత్రజుడైన కుమారుణ్ణి పొందుతాడు. అ నశ్మకుడు. అలా కల్మాషపాదుని వంశం నిలిచింది.

ఖట్వాంగుడు :

ఇక్ష్వాకు వంశజుడితడు. దేవతల ప్రక్క నిల్చి రాక్షసుల్ని జయించాడు. దేవతలు అతడ్ని మెచ్చి వరం కోరుకో ఇస్తామన్నారు. అతడాలోచించాడు. ఏ వరం ఇచ్చినా అది ఈ స్థూల శరీరమున్నంత వరకే భోగించగల్గేది.—కనక ఈ స్థూల శరీరం ఇంకా ఎన్నాళ్లుంటుందో చెప్పమని అడిగాడు. దేవత లాశ్చర్యపడి ఇంకో ముహూర్తమాత్రం అని చెప్తే (1½ గంట ముహూర్తం) వెంటనే ఖట్వాంగుడు తన పురానికి తిరిగి వచ్చి తపసు చేసి ముక్తిని పొందాడు. అతడి మనుమడే రఘువు. రఘువు మనుమడు దశరథుడు. వాని కుమారుడే శ్రీరామచంద్రుడు.

93. శ్రీరాముడు

శ్రీరాముడు వీర్యవాన్ ధర్మవాన్ అయినవాడు. సద్గుణ పరుడు. కర్మయోగి.

శ్రీరాముడు తాను భగవంతుడ్నని శ్రీకృష్ణుడిలా చెప్పుకో లేదు. ధర్మమూర్తిగా సత్యపరాక్రముడుగా జీవితం నడపి మనుష్యు లందరికీ ఆదర్శవంతుడైనాడు.

దశరథుడికి చాలకాలం సంతానం లేదు. ఋష్యశృంగుణ్ణి పిలచి పుత్రకామేష్టి చేస్తే యజ్ఞేశ్వరుడు పాయసపు కలశం ఇస్తాడు. దశరథుడు దానిలోని అమృతాన్ని తన ముగ్గురు పట్టమహిషులకూ పంచితే వారికి భగవానుడే నాల్గు రూపాల్లో శ్రీరామ భరత లక్ష్మణ శత్రుఘ్నులుగా పుట్టాడు.

అక్కణ్ణుంచి అయోధ్యకు శ్రీరాముడు పత్నీ యుతుడై ప్రయాణమై వస్తుంటాడు. దోవలో పరశురాముడెదురై తనచేత నున్న విష్ణు చాపం ఎక్కు పెట్టితే శ్రీరాముని గొప్పవాడుగా నమ్మి తాననీ లేకపోతే అతడ్ని నరికేస్తాననీ అంటాడు. శ్రీరాముడు విష్ణు చాపం ఎక్కు పెట్టి, పరశురామునికి పుణ్యలోకాలకు పోయే అవ కాశాన్ని నాశనం చేశాను పొమ్మంటాడు. రాముడు పరమాత్మ కాకపోతే అలా ఎలా చేస్తాడు? తరవాత ఆ విష్ణుచాపాన్ని వరుణుణ్ణి పిలచి వానికి అప్పగిస్తాడు.

అయోధ్య చేరి రాముడు వశిష్ఠుడి శిక్షణలో ఆధ్యాత్మిక విద్యను సంపాదిస్తాడు. కొన్నాళ్లకు దశరథుడు రామునకు యువ రాజ్యాభిషేకం చేస్తానంటే ప్రజలంతా అవునవునంటూ సంతో షిస్తారు.

కాని యువరాజ్యాభిషేకమివ్వాల్సిన స్థితిలో దశరథుడు తన భార్య అయిన కైకేయికి పూర్వం తానిచ్చిన రెండు వరాలు-అప్పటి కప్పుడు-ఇవ్వాల్సి వస్తుంది. కైక ఆ రెండు వరాలనూ, భరతుడికి యౌవరాజ్య పట్టాభిషేకమూ, రామునకు వనవాసమూనని చెప్పింది. దశరథుడు హతాశుడౌతాడు, రాముడైతే కేవలం సంతోషం తృప్తిలతో వనాలకు బయలుదేర్తాడు. సీతా లక్ష్మణులతో సహా వెళ్ళిపోతాడు.

అరణ్యంలో ఎంతో మంది దుర్మార్గులైన రాక్షసుల్ని ఖరాదూషణ త్రిశిరుల్ని సహా చంపేస్తాడు. రావణుడి చెల్లెలయిన శూర్పణఖకు ముక్కు చెవులూ కోసేస్తాడు లక్ష్మణుడు. రావణుడికిది ప్రకోపనంకాగా మారీచుడ్ని బంగారు వన్నెల లేడిగా

కర్తవ్యమే లేదు కదా? హనుమ దాదులు దక్షిణ దిశకు వెళ్లారు. ఆంజనేయుడు సముద్రం దాటి సీతను చూసి రావణుడికి బుద్ధిచెప్పి లంకను తగలబెట్టి తిరిగి వచ్చి శ్రీరామునికి సీత ఇచ్చిన చూడా మణిని ఇస్తాడు. ఇంత పని భగవదను స్మరణ కారణంగా చేయ కలిగాడతడు అనేది ముఖ్యమైన మాట.

ఆ మీదట శ్రీరాముడు వారిధికి సేతువు కట్టించి విభీషణు నాదరించి లంకచేరి రావణ కుంభకర్ణాదుల్ని చంపి విభీషణుని రాజుగా చేసి, సీత చేసిన అగ్ని ప్రవేశాన్ని తిలకించి పవిత్రతను తెలిసి పుష్పక విమానంలో అయోధ్య చేరాడు. వనవాసం పధ్నాలు గేండ్లలో శ్రీరాముడు పట్నాలు త్రొక్కలేదు, లక్ష్మణుడు నిద్ర పోలేదు, సీత రామనామస్మరణ మానలేదు.

అయోధ్యలో శ్రీరాముడు పట్టాభిషిక్తుడైనాడు. - సిగ్గు పడుట గల్గి, సింగారమును గల్గి, భక్తి కల్గి, చాల ప్రియము కల్గి, నయము భయము కల్గి నరనాథు చిత్తంబు సీత తనకు వశము చేసికొనియె (338). తొమ్మిది వేల యేండ్లు రాజ్యం చేసింతర్వాత ప్రజల్లో కొందరు, రావణుడు ఎత్తుకుపోయిన సీతను మళ్ళీ తెచ్చి రాముడు కామానికి ప్రాధాన్యమిచ్చాడన్నారని ప్రజాభిప్రాయాన్ని ఆదరించి తీరాలని, శ్రీరాముడు జానకిని వనాలకు పంపి తాను భార్య లేకుండా మిగతా జీవితం గడిపేశాడు.

సీత వాల్మీకాశ్రమం చేరి అక్కడ ఇద్దరు కవలల్ని ప్రస విస్తుంది. వారు వాల్మీకి గురుపుగా, 12 సంవత్సరాలుంటారు. ఆ తరువాత శ్రీరాముడు చేసే యజ్ఞానికి వెళ్ళి సీతా కథను గానం చేస్తారు. శ్రీరాముడాహ్లాదపడిపోతాడు. అప్పుడు వాల్మీకి లవకుశుల్ని

శ్రీరామునికుమారులుగా పరిచయం చేస్తాడు. సీత మాత్రం తన తల్లి అయిన భూదేవిని ప్రార్థించి భూవివరం కల్పించి అందులో దిగిపోతుంది. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకమని శ్రీరాముడు సీతను తిరిగి గ్రహింపలేదు.

శ్రీరామునిది ఒక మాట - ఒక బాణం - ఒక పత్ని. ఇదే ధర్మపరునకు ఆంక్ష.

నిమి కథ :

శ్రీరాముని కుమారుడైన కుశుని సంతతిలో పుట్టినవారు క్రమాగతంగా రాజ్యం చేశారు. వారిలో నిమి అనేవాని కథ చిత్రమైనది.

వేదవిదుడైన నిమి ఒక యాగం చేయాలని సంకల్పించి, దాన్ని చేయింపుమని వశిష్ఠుణ్ణి అడుగుతాడు. వశిష్ఠుడు ఇంద్రుడొక యాగం చేస్తున్నాడనీ దాన్ని తాను నడిపింపబోతున్నాననీ చెప్పి వెళ్ళిపోతాడు. నిమి తాను యజ్ఞం తరవాత చేయిద్దామంటే - తన జీవితకాలమెంతో తెలీదు గనక వెంటనే చేయాల్సిందేనని ఇంకొక పురోహితునితో యజ్ఞం ఆరంభిస్తాడు. వశిష్ఠుడు కోపించి "నీశరీరం పడిపోతుంది గాక!" అని శపిస్తాడు. నిమికూడ వశిష్ఠుని అలాగే శపిస్తాడు. వశిష్ఠుడు తన శరీరం పడలి, తిరిగి ఊర్వశికి కుమారుడై పుట్టుతాడు. నిమి బ్రహ్మజ్ఞాని. అతడు సత్‌తో అయిక్యమైనాడు.

అతడారంభించిన యజ్ఞంచేయించే మునులు నిమి శరీరాన్ని భద్రం చేశారు. యజ్ఞాంతాన దేవతలు తృప్తులైవస్తే, వారు నిమి శరీరాన్ని చూపి అతడ్నెలాగైనా బ్రతికించండి అంటారు. దేవత

లందుకంగీకరించినా నిమి సూక్ష్మశరీరంతో అక్కడకు వచ్చి ఆ దేహం తనకు వద్దంటాడు

అందుకని దేవతలు "అయితే, ఈ శరీర ధారులంతా కళ్ళు మూస్తూ తెరుస్తూ ఉన్నప్పుడు నిమి కన్పడతాడు గాక!" అన్నారు. మునులు నిమి శరీరాన్ని మథిస్తే జనకుడనే వాడు పుట్టుతాడు. విగత దేహుడికి పుట్టాడు గనక అతడు వైదేహుడనీ, మథనం వల్ల కలిగాడు గనక మిథులుడని అన్నారు. ఆతడి వంశీకు లందరకూ అదే పేరు.

ఈ జనకులు యోగీశ్వరేశ్వరుల ప్రసాదం కారణంగా గృహస్థులయ్యుండి కూడ బంధ నిర్ముక్తులై ఆత్మ జ్ఞానం కలిగి నిరంత బ్రహ్మానుసంధానం చేస్తుంటారు.

ఈ కథలు వినడ మందుకే! బుద్ధికి, కార్యకారణ సంబంధం తెలుసు గనక సముచితమిదీ అని చెప్తే బుద్ధి దారిలోకి వస్తుంది. మనసుకలాంటి ఇంగితం లేదు. బుద్ధితో మిత్రత్వం చేస్తూ ఉంటుంది గనక మనసును బుద్ధే వంచాలి. నియంత్రించాలి. శరీరం అభ్యాసం వల్లతప్ప మరో విధంగా లొంగదు. ముందు బుద్ధి వికాసానికి కథలు వినాలి.

94. చంద్రవంశపు రాజుల కథాప్రసక్తి

సూర్య వంశపు రాజుల కథల్లొ ధర్మం, అనుష్ఠానం, ధర్మ సూక్ష్మం అనేవి తెలిపి శాస్త్రసమ్మతమైన ప్రవర్తనమేదో చెప్పారు. ఇప్పుడీ చంద్ర వంశపు రాజుల కథలల్లో ఉపనిషదనుభూతి ముఖ్య

మని చెప్పబోతున్నారు. భగవత్తత్వానుభూతే ఆ అనుభూతి అని తెలియాలి. ఇంద్రియానుభూతికాదు. ఆ అనుభూతి కలగాలంటే ధర్మం ముందనుసరించాలనేది సూత్రం.

ఉన్నది భగవంతుడే. వాని నుంచీ మహత్ అహంకారం కలిగినయి. తరవాత 24 తత్త్వాలూ కలిగినయి. ఈ 24 తత్త్వాల్ని సమస్థితిలో ఉంచడానికే ధర్మశాస్త్రం చెప్పింది ఈ సూర్య వంశపు రాజుల కథల్లో. ఇప్పుడు చంద్ర వంశపు రాజుల కథల్లో మహత్తత్వమనే స్థితిలో నున్న ప్రబుద్ధుడికి భగవదనుభూతినీ, నిర్విషయానందానుభూతినీ గూర్చి చెప్పబోతున్నారు.

95. తారాశశాంకం

అత్రికి పుత్రుడు చంద్రుడు. అత్రిఅంటే త్రిగుణాలు లేని వాడు. చంద్ర అన్న దానిలో 'చది' అనే పదానికి ఆహ్లాదం అని అర్థం. త్రిగుణాతీతుడికి ఎల్లప్పుడూ ఆహ్లాదమని అత్రి కొడుకు చంద్రుడనడంలోని భావం!

పూర్వమీమాంసకు అధిపతి బృహస్పతి, ఉత్తర మీమాంస అంటే ఉపనిషత్తుల పంథా. ఈ రెండు శాఖల్లో వారూ మాది గొప్ప అంటే మాది గొప్ప అని వివాదంలోకి దిగారు.

తార బృహస్పతి శిష్యుల్లో ఒకరు. అలా అనక తార బృహస్పతికి భార్య అన్నారు. చంద్రుడు కూడ కొన్నాళ్ళు బృహస్పతికి శిష్యుడే. తార చంద్రుడి ఉపనిషదనుభూతిపై ప్రేమ పెంచుకొని బృహస్పతిని వదలి చంద్రుని వద్ద ఉపనిషద్బోధ పొందింది. ఇది

సర్వోపచారం అని వ్యభిచారమనీ బృహస్పతి బృందం బ్రహ్మకు యాగీ చేశారు. బృహస్పతి తారను తిరిగి తన వద్దకు పంపుమని చాలసార్లు కోరాడు. తార తిరిగి రాలేదు.

బృహస్పతికి శివుడూ దేవతలూ మద్దతునిచ్చారు, చంద్రునికి శుక్రుడూ రాక్షసులూ మద్దతు నిచ్చారు. పెద్ద రగడ అయింది. ఈ సమయంలో తారకు జ్ఞానోదయం అయింది. తార బుధుని కన్న దంటే అర్థం అదే. జ్ఞానోదయ మయిందని. అయినా సరేననీ తారను తెచ్చి గురువు వద్ద చేర్చుతారు.

బుధుడు (అంటే తారకు కలిగిన జ్ఞానం) తన వద్ద పూర్వ మీమాంసాచరణకు ఫలమంటాడు గురువు. ఉపనిషదనుభూతి నావద్ద పొందటం వల్ల నంటాడు చంద్రుడు. ఈ వాదం మళ్ళీ రచ్చ కెక్కింది. ఎవరి వల్ల నిజానికి బుధుడుదయించింది? చివరకు బుధుడే తార నడుగుతాడు. ఆమె చెప్ప లేకపోతుంది - బ్రహ్మ వచ్చి రహస్యంగా తార నడుగుతాడు అదే ప్రశ్నను!

పూర్వ మీమాంసాచరణం వల్ల తనకు చిత్తశుద్ధి అయింది. తరవాత ఉపనిషదనుభూతి ఉపనిషద్విద్య నేర్వడం వల్ల కలిగింది. చిత్తశుద్ధి లేకపోతే ఈ అనుభూతి కలిగేదికాదు. ఇలా ఆలోచించినా చివరకు తార, ఉపనిషద్బోధకుడైన చంద్రునివల్లనే జ్ఞానం కలిగిందని చెప్తుంది.

బ్రహ్మ బుధుడ్ని చంద్రుడి కిచ్చి, తార వచ్చి గురుకులంలో సంప్రదాయానికి కట్టుబడి ఉండాలని తీర్పు నిచ్చాడు. లోక సంగ్ర

హార్థం ఇది అవసరమన్నాడు. ఈ కథలో, నిజానికి భార్యభర్తల సంబంధంగాని, పిల్లవాడనేవాడు పుట్టటంగాని ఊహలు!

ఈ ఆంతర్యం మనం తెలుసుకోవడం అవసరం.

96. ఊర్వసీ పురూరవం

ఈ కథ వట్టి గ్రామ్యమైన కథ అనిపిస్తుంది- అంతరార్థం తెలీకపోతే. ఈ కథలో ఉరుకాంక్షల్ని అసంగమనే కత్తితో కోయాలి అనే సాధనను చెప్తున్నారు. ఊర్వసి అంటే ఊ + ఉరు + అసి సూక్ష్మశరీరంలోని వృత్తులకు కత్తివంటిదని అర్థం. ద్వంద్వాలే వృత్తులు. వాటిని నరకాలి. అవి వదలనంత వరకూ సాధకుడు విషయాల్లో పడికొట్టుకుంటాడు. —ఇక కథ:

పురూరవుడు చాల అందగాడు. ఇంద్రసభ వదలి ఊర్వసి వచ్చి ఇతడ్ని మోహింపజేసి, రెండు షరతులు పాటిస్తే తాన పురూరవుడితో ఉండిపోతానంటుంది - (i) ద్వంద్వాలు అనే తః రెండు మేకల్ని తనవిగా కాపాడుతుండాలి రాజు. (ii) ఎప్పుడూ తనను తాను పరికించుకుంటూ నగ్నుడై పోరాదు. పురూరవుడు అందు కొప్పుకున్నాడు. ఇద్దరూ వివాహితులవుతారు.

ఊర్వసి సభకు రాలేదని ఇంద్రుడు విచారణ చేసి విషయం తెల్సుకొంటాడు. వెంటనే ఎవర్నో పంపి ఆ మేకల్ని తెమ్మంటాడు. వాళ్ళొచ్చి మేకల్ని తీసుకుపోతుంటే అవి ఏడుస్తయి. ఊర్వసి పురూరవుని నిష్ఠురాలాడుతుంది. "నా మేకలు ఏడుస్తుంటే నీవూరికే సుఖాల్లో మునుగుతున్నావు. నే వెళ్ళిపోతా" నంటుంది.

పురూరవుడు వెంటనే కత్తి తీసుకుని చీకట్లో పరుగెత్తుతాడు. అప్పుడు తాను నగ్నుడు. అది చూసుకోలేదు దేవతలు ఆ క్షణాన కాంతిని తెప్పిస్తారు. అప్పుడు రాజు తన్ను తాను చూసుకొంటాడు. అంతే - ఊర్వసి వెళ్ళిపోతుంది.

ఏమిటీ కథ అంతరార్థం? సాధకుడు ద్వంద్వాలను వదిలితే తన్ను తాను తెలుసుకొంటాడు. ఆమీదట ఇక వృత్తు లుండవు. ఇక కత్తీ అక్కర్లేదు. అందుకని ఆ ఉరు+అసి వెళ్ళిపోయింది. గుడ్డలు మాయకు గుర్తు. అవి లేనప్పుడు జీవుడు కేవలు డవుతాడు.

తారాశశాంకం, ఊర్వసీపురూరవం రెండు కథలూ ధర్మ సూక్ష్మాలనే తెలుపుతున్నయి.

రాసక్రీడామృతాన్ని త్రాగించడానికి ముందు వేదాంత శిక్షణ నివ్వడానికిగాను వ్యాసుడు ఈ కథల్ని చెప్పాడనేది తెలియాలి.

97. పరశురామచరిత్ర

పురూరవుడి వంశములోనివాడే గాధి. ఈయన కొాక ఆడపిల్ల. ఆమెను ఋచీకుడనే ముని అడిగి పెళ్ళి చేసుకొంటాడు. అందుకుగాను నల్లని చెవులు కలిగిన తెల్లని వేయి గుఱ్ఱాల్ని వరుణుడి నడిగి తెచ్చి అరణమిచ్చి పెళ్ళిచేసుకొంటాడు.

ఆయన శక్తిసామర్థ్యాలు గసునించి వాని భార్యా, అత్త గారూ, ఆయన్ను తగిన పుత్రులు తమకు ఉదయించే వ్రతం

చెప్పమంటారు. ఆయన బ్రాహ్మమంత్రాలతో ప్రేల్చి ఒక చరువును భార్యకనీ, క్షాత్రమంత్రాలతో ప్రేల్చిన ఇంకో చరువును అత్తగారికనీ తయారుచేసి, అలా ఉపయోగించుమని ఇచ్చి నదికి స్నానానికి వెళ్లాడు. దురదృష్టవశాత్తు - లేదా - విధివశాత్తు ఒకరు తాము అనుసరించాల్సిన ప్రక్రియకు బదులు ఇంకొకరికైన ప్రక్రియ ననుసరిస్తారు.

ఆ కారణంగా భార్య అయిన సత్యవతికి కఠినత్వం కలిగిన వాడు పుట్టుతాడనీ, క్షత్రియ స్వభావంతో పాటు బ్రాహ్మ స్వభావం కలిగినవాడు అత్తగారైన గాధిభార్య కుదయిస్తాడనీ తెలిసి, సత్య వతి మళ్ళీ ఋచీకుని ప్రార్థిస్తుంది- తనకు క్రూరత లేనివాడు కలి గేట్లు చేయుమని. మహాత్ముడైన ఋచీకుడు ఆమెకు క్రూరత అనేది లేని జమదగ్ని కలిగేట్లూ - ఆ తరువాత జమదగ్నికి మాత్రము కఠినతతో కూడిన స్వభావం గలవాడు పుట్టుతాడనీ అనుగ్రహిం చాడు. అందుకని పరశురాముడు సత్యవతికి మనుమడై పుట్టాడు.

కులం బ్రాహ్మణ కులమయితేనేమి? పరశురాముడి స్వభా వంలో క్షత్రియుడి కుండాల్సిన కఠినత చేరి ఉంది. ఎవరి స్వభావం వారిదే. కులంతో సంబంధం లేదు.

హైహయాధీశ్వరుడైన కార్తవీర్యుడనే రాజు దత్తాత్రేయో పాసకుడు. మహాబలుడు. అతడికి వేయిచేతులు. అణిమాది సిద్ధులూ ఉన్నాయి. రావణాసురుణ్ణే భంగపరచినవాడు. అతను ఒకసారి జమ దగ్ని ఆశ్రమానికొచ్చి ఆయన వల్ల ఆతిథ్యం పొంది ఆయన వద్ద

ఉన్న కామధేనువును చూసి దాన్ని తీసుకపోతాడు. అందులకు పరశురాముడు ఉగ్రుడై వెళ్ళి గొడ్డలితో ఆ రాజు చేతులు నరికి చంపేస్తాడు. జమదగ్ని రాజుని చంపినందుకు కొడుకును మందలించి సంవత్సరం పాటు తీర్థయాత్రలు చేసిరమ్మని శిక్షనిస్తాడు.

కార్తవీర్యుడి కుమాళ్ళు 10,000 మంది. వాళ్ళు ఆశ్రమంలో జమదగ్ని ఒక్కడే ఉండటం చూసి అతణ్ని చంపేసి రాముడు వస్తే తమ బ్రతుకులుండవని పిరికివాళ్ళై దేశదేశాలు పారిపోయి రాజులవద్ద దాక్కొని బ్రతుకుతుంటారు. పరశురాముడు వచ్చి మరణించిన తండ్రిని చూసి కోపించి వెతికి వెతికి "రాజు" అన్న వాడినల్లా చంపేస్తాడు.

వీని కఠినత్వం గూర్చిన కథ మరొకటుంది. జమదగ్ని యజ్ఞానికి గాను నది నుంచీ నీళ్లు తేవాల్సినదై జమదగ్ని భార్య నదికి వెళ్ళి అక్కడొక గంధర్వుడు భార్యలతో జలక్రీడలాడుతుంటే చూస్తూ కాలయాపన చేసింది. జమదగ్ని ఆమె ప్రకృతికి దాసురాల యిందని చెప్పి తన కొడుకులతో, ఆమెను "చంపివేయు" మంటాడు. ఇతర్లు అందుకిష్టపడలేదు గాని పరశురాముడు ఆమెను చంపి తండ్రికి నమస్కరిస్తాడు. తండ్రితో, "తన తల్లిని తిరిగి బ్రతికించు" మని ప్రార్థించి అలా బ్రతికించుతాడు. కఠినతా, దయా రెండూ ఉన్నాయి వీనికి. పురూరవుడి వంశంవారే నహుషుడూ, యయాతీ కూడ.

98. యయాతి చరిత్ర

నహుషుడి కుమారుడు యయాతి. యయాతి శుక్రుడి కుమార్తె అయిన దేవయానిని పెండ్లాడుతాడు. ఇది ప్రతిలోమ వివాహం. శాపకారణాన జరిగినట్టిది. ఈ కథాసమయానికే వర్ణం కులం కలగలుపు అవడం ఆరంభించింది.

శుక్రుడు రాక్షసరాజుకు పురోహితుడు. రాజు కూతురు శర్మిష్ఠ. శర్మిష్ఠా, దేవయానీ వనవిహారానికెళ్ళి ఒక సరస్సులో స్నానం చేసి బయటకు వచ్చి తమతమ చీరలు కట్టుకోవడంలో శర్మిష్ఠ దేవయాని చీరను కట్టుకొనడం తెలుసుకొంటారు. దేవయాని తాను గొప్ప కులానికి చెందినదనీ తనను తక్కువ కుల జన్మురాలు అవమానించిందనీ పోట్లాడింది. అప్పుడు మిగతా వాళ్ళంతా ఆమెను ఒక పాడుబావిలోకి తోసి వెళ్తారు.

కొంత సేపటికి అక్కడకు యయాతి వచ్చి ఆమెకు చేయూత నిచ్చి బయటకు లాగుతాడు. దేవయాని తనను పాణిగ్రహణం చేశాడు కనక యయాతి తనను పెళ్ళి చేసుకున్నట్టేనని చెప్పి తండ్రినీ యయాతినీ ఒప్పించుతుంది. శర్మిష్ఠ దౌష్ట్యాన్ని తండ్రికీ రాజుకూ ఫిర్యాదు చేస్తుంది దేవయాని. శుక్రుడు వెళ్ళిపోతానంటాడు. అప్పుడు రాజు తన కూతుర్ని దేవయానికి అరణమిచ్చి శుక్రుణ్ణి పురోహితుడుగా ఉండేట్లు చేస్తాడు.

దేవయానికీ శర్మిష్ఠకూ కూడ పిల్లలు పుట్టారు. దేవయాని తండ్రికి భర్తపైనా శర్మిష్ఠపైనా ఫిర్యాదుచేసి శర్మిష్ఠను భర్త పొందినందుకు శిక్షింపుమంటుంది. శుక్రుడు యయాతిని ముసలివాడవు కమ్మని శపిస్తాడు.

తిరిగి యయాతి అర్థించితే "నీ జరను నీ కొడుకుల్లో ఒకడికిచ్చి వాని యవ్వనం తీసుకో. అందుకుగాను వానికే రాజ్యం పట్టం కట్టు" అని అనుగ్రహిస్తాడు. యయాతి శర్మిష్ఠ కొడుకయిన పూరువునుంచీ యౌవనం గ్రహించి కొన్ని వేలయేండ్లు దేవయానితో సుఖమనుభవిస్తాడు.

యయాతి ఎన్నో యజ్ఞయాగాలు చేశాడు. సురతసుఖంపై చివరకు విసుగెత్తి అది వద్దనుకొన్నాడు. మహాతృప్తి కలిగింది. భార్య అయిన దేవయానికి బోధచేసి, ఆమెను ఒప్పించి రాజ్యం పూరువునకిచ్చి తపస్సుచేసి ముక్తిపొందాడు. రాజ్యం వదలి సురత సుఖమొదిలి రెక్కలొచ్చిన పక్షిలా వెళ్ళాడు యయాతి.

ఈ కథలో సాధకులకొచ్చే అడ్డంకుల సంగతిని వ్యాస మహర్షి చెప్పాడు. యాతి అంటే నడుస్తూ ఉన్న సంసరణానికి అర్థం. మనిషికి సుఖం కావాలి. అది భూసంబంధమైందైతే జనన మరణాల్నే అనుభవిస్తాడు. అది మోక్షసుఖమూ కావచ్చు. మోక్ష సంబంధమైన దాన్ని ప్రేమించడం యయాతి చేసినపని.

99. పూరువంశం

శ్రీ శుకుడు పరీక్షితుకు పూరువంశ్యుల కథలను చెప్తూ ఈ వంశంలోనే రాజర్షులూ బ్రహ్మవంశ్యులూ ఖ్యాతి కలిగారన్నాడు (అ. 20 శ్లో. 1). ఒకే వంశంలో వివిధ వర్ణస్థులు పుట్టటానికేలాంటి అభ్యంతరం లేదన్న సంగతిని తెలియజేశాడు. దీన్ని మనం మర్చిపోరాదు.

పూరువంశంలో పుట్టినవాడే కణ్వుడూ, వాని కుమారుడు మేధాతిథీని! వీళ్ళంతా బ్రాహ్మణజాతిగా మన్నింపబడ్డారు.

దుష్యంతుడు :

ఇతడూ చంద్రవంశపు రాజే. ఒకసారి వేటాడ్డానికి వెళ్ళి కణ్వాశ్రమం చేరుతాడు. అక్కడి జంతు సామరస్యం మెచ్చి ఆశ్రమంలోకి వెళ్తాడు. అక్కడ కణ్వుడు లేడు. శకుంతల ఉంటుంది. ఆమె విశ్వామిత్రునికీ, మేనకకూ కలిగిన పిల్లగా నెఱిగి ఆమె నలరించి గాంధర్వ వివాహం చేసుకుంటాడు. ఆమెను పొంది కణ్వుడు రాకముందే ఆమెనక్కడ వదలి వెళ్లిపోతాడు. శకుంతల గర్భం ధరించింది. కణ్వుడు వచ్చి ఆమె నాశీర్వదిస్తాడు. ఆమెకు సర్వగుణ సంపన్నుడైన కుమారుడు కలుగుతాడు.

కణ్వుడు తన శిష్యునిచ్చి శకుంతలనూ ఆమె కుమారుణ్ణి దుష్యంతుని వద్దకు పంపుతాడు. రాజు సభ చేస్తున్నాడు. రాజధర్మం జనరంజకమై ఉండాలని, తానే తప్పుచేస్తే జనులంతా అలాగే చేస్తారనీ రాజు వారెవరో తెలియనట్లు నటించాడు. ఆ రాజలక్షణాలున్న కుమారుడు యీ దుష్యంతుడి కుమారుడై ఉండా

సభాసదులకు తోచింది. ఆకాశవాణిగా ప్రజాభిప్రాయం విన బడింది. అప్పుడు దుష్యంతుడు వారిని స్వీకరిస్తాడు.

ఆ పిల్లవాడే భరతుడు. ఆతడెన్నో వేల యేండ్లు రాజ్యం చేయడంవల్లనే యీ దేశానికి భరతఖండమని పేరు కలిగింది.

ఈ భరతుడికి ముగ్గురు భార్యలు. వారు సత్వ రజ స్తమో గుణాలు కలిగినవారు. భరతుడు గుణాతీతుడు. అందుకని వారు కన్నపుత్రుల్ని గాక భరద్వాజుడనే పిల్లవానిని రాజు, మరుత్తుల నుంచి తెచ్చి పెంచి రాజుగా చేశాడు.

భరద్వాజుడు :

బృహస్పతి ఒకసారి తన అన్న భార్య అయిన మమతను గర్భవతిని కామంతో పట్టుకొంటాడు. సురతసమయంలో ఆమె గర్భంలోని పిల్లవాడు "వద్దు-వద్దు" అన్నాడు. బృహస్పతి అతడ్ని 'దీర్ఘతముడా' అని తిట్టి- అందుకు ఇష్టంలేని మమత యోనిలో తన వీర్యం వదలుతాడు. ఆ పిల్లవాడా వీర్యాన్ని బయటకు తన్నే స్తాడు. అది పిల్లవాడౌతుంది. అతడ్ని భరద్వాజుడంటారు. అతడ్ని మరుత్తులు తీసుకుపోయి పెంచి భరతుడికి పెంపునిస్తారు.

ఈ కథలో అంతరార్థముంది. అజ్ఞానం పరమాత్మకు అన్న గారు. బృహస్పతి పరమాత్మకూ ఉతథ్యుడు అజ్ఞానానికీ ప్రతీకలు. మమతను చెరపట్టడమంటే పరమాత్మ ప్రకృతిని అధిగమించి స్వాధీనం చేసుకోవడం అని అర్థం. అజ్ఞానంవల్ల దీర్ఘతమసు త్రోసేసినా బ్రహ్మవృత్తి నశించదు అనియే పిల్లవాడైంది అనటం.

రంతిదేవాదులు :

భరద్వాజుడి అయిదో తరంవాడు రంతి దేవుడు. ఇతడు తన సర్వస్వాన్నీ దానం చేశాడు. ఎక్కడో ఎడారిలో నివసిస్తూ తింటానికి కూడా యేమీలేనిచోట ఉంటున్నాడు. ఎన్నాళ్ళకో ఒకనాడు కొంచెం తిండీ కొద్ది నీళ్ళూ దొరెకినాయి ఆ సమయంలో ఒక బ్రాహ్మణుడూ ఒక శూద్రుడూ ఒక కుక్కల కాపరీ ఒక చండాలుడూ -ఇలా ఒకరి తరవాత ఒకరు వచ్చి ఆహార మడిగితే - రంతిదేవుడు తనకున్నదానిలో వారిని తృప్తి పరుస్తూ చివరకు దగ్గరున్న నీళ్ళు కూడా వారికే దానం చేసి తను మిగుల్తాడు. ఈ బ్రాహ్మణ శూద్ర చండాలురనే బాహ్య భేదం పరిగణించకుండా వాళ్ళ పరమాత్మ అని భావించి దానం చేశాడు.

నిజానికి వాళ్ళు దేవతలు. వాళ్ళు అప్పటికప్పుడు ప్రత్యక్షమై రంతి దేవుడికి విజ్ఞానంతో కూడిన భక్తిని ప్రసాదిస్తారు. దానివల్ల మోక్షాన్ని గడిస్తా డాయన.

ఈ రంతిదేవుడి వంశంలోవాడే గార్గ్యుడు. ఇతడు బ్రాహ్మణుడుగా మన్నింపబడ్డాడు. ద్వాపరయుగం వరకు ఈ కులం అనేదీ వర్ణం అనేదీ వేర్వేరుగా పరిగణింపబడినా చివరకు రెంటినీ ఒకదాంతో ఒకటి గంద్రగోళం చేయటం ఈ కలియుగంలో కలిగింది భారత భాగవత రామాయణాలు అందుకే అర్థం కావటం మానేస్తున్నాయి. పుట్టుకతో తండ్రిజాతి కొడుక్కు రావటం అనే ఆ స్త్రిహక్కు వంటి యీ మొండి నియమమే కలి!

రంతిదేవుడి వంశంలో శుకుడు అనేవాడున్నాడు. వాని కూతురు బిడ్డ బ్రహ్మదత్తుడు. హస్తి, భర్మాశ్వులూ అ వంశజులే.

ధర్మాశ్వుని కుమారుడు ముద్గలుడనేవాడు బ్రాహ్మణ వంశకర్త అయినాడు. సత్యధృతి ధర్మాశ్వుడి మనుమడు. అతడికే కృపి, కృపుడూ జనించారు. కృపి ద్రోణాచార్యుని పెళ్ళి చేసుకొని అశ్వత్థామను కన్నది. మహాభిషుడీ వంశజుడే. అతడి కుమారుడే. శంతనుడు. శంతనుడి కుమారుడు భీష్ముడు. పాండవులూ ధార్తరాష్ట్రులూ శంతనుడి మనుమలు. పాండవుల్లోని అర్జునుడు నీకు (పరీక్షిత్తుకు) తాతగారు. పాంచాలురూ భోజులూ కూడ యయాతి వంశంలోవారే. ఆ వంశంలోని శూరుని కొడుకు వసుదేవుడు. ఆ శూరుని కూతుళ్ళు కుంతీ, శ్రుతకీర్తి, శ్రుతదేవి మొదలైనవారు. కుంతిని పాండురాజు పెండ్లాడాడు. ఆమెకు మంత్రసిద్ధివల్ల పాండవులు జన్మించారు.

ధృతరాష్ట్రుని గాంధారి పెళ్ళాడింది. ఆమెకు నూర్గురు కుమారులూ ఒక కుమార్తె కలిగారు. పాండవులూ వీరూ చేసిన యుద్ధవిషయంగా వేదవ్యాసుడు భారతం వ్రాశాడు. అదే పంచమ వేదమయింది.

100. పరమాత్మ అవతరించడం తరువాతి స్కంధంలో

దేవకీ వసుదేవులకు శ్రీకృష్ణుడు అష్టమగర్భ ముక్తాఫలంగా పుట్టాడు. ఆ తరవాత దేవకికి సుభద్ర పుట్టింది. ఇదంతా దశమస్కంధంలో చేరివుంది.

శ్రీ కృష్ణుడి కథానుకీర్తనం వల్ల మోక్షం కలుగుతుంది. ఆయన జ్ఞానఖని. ఆయనయందు జ్ఞానపూర్ణమైన భక్తిని కలిగి ఉండాలి. జ్ఞానము వల్ల సంచితం నశిస్తుంది. 'అకర్మ' సాధనవల్ల మనిషికి ఆగామి కర్మఫలం అంటదు. ప్రారబ్ధం అనుభవించితే తీరిపోతుంది. అందుకే జ్ఞానభక్తి కలిగిన సాధకుడు పరమాత్మతో చేరిపోతాడు. అదే మోక్షం. జ్ఞానంతో కూడిన భక్తి ద్వారానే శ్రీకృష్ణుణ్ణి భజించాలి.

తరువాతి స్కంధంలో కేవలం శ్రీకృష్ణుని కథానుకీర్తనం చేయబోతున్నారు. దానిలోని పరమమైన అర్థాన్ని మనం అనుసంధానం చేయాల్సి ఉంది. అందుకు అధికారాన్ని ఇవ్వాలనే, వ్యాస మహర్షి యీతొమ్మిది స్కంధాల ప్రణాళికనూ చేపట్టి వ్రాసింది.

ఇది నవమ స్కంధం.

—: o :—

(ఈ రచన నవంబరు 1988 న పూర్తి అయింది.)

గ్రంథకర్త ఇతర రచనలు

మహాభారత కథలు

అరణ్యపర్వం	16.00
విరాటాది 8 పర్వాలు	28.00
శాంతిపర్వం	16.00
అనుశాసనికాది 6 పర్వాలు	24.00
శ్రీమద్భగవద్గీతామననం (7-18 అధ్యా.)	15.00
భాగవత కథలు (10-12 స్కం.)	50.00

వలసిన యెడల,—

కె. రామచంద్రరావు, B.A.,B.L.,
194/2RT, సైదాబాద్ కాలనీ,
హైదరాబాదు-500 659.

లేదా—

C/o Sri Yaddanapudi Subba Rao
2/2/1144/24, New Nallakunta.

లేదా—

Gita Gnanaseva Samajam
Madhavanagar, Hyderabad-500659.

అని వ్రాయనగును.